
రామాయణసారోద్ధారము

బాలకాండము
(ద్వితీయభాగము)



ములుకుట్ల నరసింహావధానులు



చీరాల గ్రామవాసులును, పౌరాణిక విశారద, రామాయణసుధాసాగర, అభినవవాల్మీకి, విమర్శకాగ్రేసర,
బాల సరస్వతీ త్యాది బిరుదాంకితులు నగు,
పండిత, బ్రహ్మ శ్రీ॥ ములుకుట్ల నరసింహావధానులు గారును, వారి దేవతార్చనయును.

శ్రీరామశ్శరణంమమ

శ్రీరామాయణ సారోద్ధారము

బాలకాండము

(ఆంధ్రతాత్పర్యసహితము)

ద్వితీయభాగము

ప్రారంభము.



ములుకుట్ల నరసింహావధాని

వెల రూ॥ 3—8—0

బాలకాండే,

షష్ఠ స్సర్గః

కుశీలవౌ:—

1భూమి ర్భారేణ మగ్నా దశవదన ముఖాశేష రక్షో గణానాం,
ధృత్వా గోరూపమాద్యా దివిజమునిజనై స్సాక మబ్జాసనస్య,
గత్వా లోకం రుదంతీ వ్యసన ముపగతం బ్రహ్మణే ప్రాహ సర్వం,
బ్రహ్మ ధ్యాత్వా ముహూర్తం సకలమపి హృదా వేవ శేషాత్మ
కత్వాత్.

2 రావణేన తప స్తప్తం సర్వేషామపి దుస్సహం,
తపోధిపో మహాదేవ స్తుతోష చ తదా భృశమ్.
వరా న్ప్రాయచ్ఛత తదా సర్వేషామపి దుర్లభా
జ్ఞానం విజ్ఞానసహితం లబ్ధం తేన సదాశివాత్.
అజేయత్వంచ సంగ్రామే ద్వైగుణ్యం శిరసామపి,
♦పంచవక్త్రో మహాదేవః దశవక్త్రోహి రావణః,

♦ పంచవక్త్రో ఇతి— ఆనంద రామాయణే సారకాండే 3 సర్గే శివః "మత్తోషార్థం త్వయా వీర దశవారం నిజంశిరః, ఖడ్గేన ఛేదితం యస్మాత్తస్మా త్తేద్య శిరాంసిహి. దశ వింశ ద్భుజాస్సాపి భవిష్యంతి గిరా మమ" ఇతి. మహాభారతే అరణ్యపర్వణి ౨౭౭ అధ్యాయే శివః "యద్య దగ్నౌ హుతం సర్వం శిర స్తే

---

1 ధ్యానశ్లో. ౪ శ్లో. 2. స్కాందే మాహేశ్వరఖండే ౭ అధ్యా

ఆరవ సర్గము.

కుశలవులు చెప్పుచున్నారు:—

౧. రావణుఁడు మొదలుగాఁగల సమస్తరాక్షసులభారమును సహింపలేక భూమి గోరూపధారిణియై మునిజనులతోఁగూడ బ్రహ్మలోకమును బొంది బ్రహ్మదేవునకు నాభూదేవి తనకు సంభవించిన విపత్తును రోదనజేయుచుఁ జెప్పఁగా నాబ్రహ్మయొకముహూర్తకాలము ధ్యానించి యావిపత్తు కలుగుటకుఁ గారణమును దన్నివారణోపాయమును సకలాంతర్యామిగనుక సమస్తమును తెలిసికొనెను.

౨. మఱియు బ్రహ్మ యిట్లుతలఁచెను.—రావణుఁడితరులకుఁ జేయ శక్యముకాని తపస్సును శంకరునిగూర్చి చేయఁగా నాశంకరుఁ డాతపస్సునకప్పుడు మిక్కిలి సంతసించెను.

3. అట్లు శివుఁడు సంతసించి యితరులకు దుర్లభములగువరముల నారావణున కిచ్చెను. 1సదాశివునవలన విజ్ఞానసహితమగు జ్ఞానమును రావణుఁడు పొందెను.

౪. మఱియు రావణుఁడు యుద్ధమునందుఁ దన కజేయత్వమును శివుని శిరస్సులకంటె ద్వైగుణ్యమును (రెట్టింపుశిరస్సులను) శివుని వేఁడెను. అతఁ డవ్విధముగా నిచ్చెను. కాన శంకరుఁడు † పంచముఖుఁడు, రావణుఁడు దశముఖుఁడు నయ్యెను.

---

† పంచవక్త్రో యను శ్లోకమునకు వ్యాఖ్యానము- ఆనందరామాయణమున సారకాండమున 3 సర్గమున- శివుఁడు రావణునితో నిటులఁ జెప్పెను. ఓరావణా! నాకు సంతోషము కలుగఁజేయుటకు నీవు పదిపర్యాయములు నీదుశిరమును ఖడ్గముచేత ఛేదించి పూజించితివి కాన నీకు పదితలలు నిఱువది బాహువులును నానావాక్యపరికారము కలుగుగాక యనెను. మహాభారతమున వరణ్యపర్వమున ౨౭౭ అధ్యాయమున శివుఁడిటుల జెప్పెను:—ఓరావణా!

దేవా నృషీ న్పితౄంశ్చైవ నిర్జిత్య తపసా విభుః, ౫
మహేశస్య ప్రసాదాశ్చ సర్వేషా మధికోఽభవత్.
తపస్వినాం పరీక్షార్థమై యదృషీణాం విహింసనం ౬
కృతం హ్యభూ త్సదా యేన రావణేన తపస్వినా.
అహంచ విజితో యేన తపసా పరమేణహి, ౭
ఐశ్వర్యేణ జిత శ్చేంద్రో విష్ణు స్సర్వగత స్తథా.
లింగార్చ నప్రభావేణ త్రైలోక్యం చ వశీకృతం, ౮
సంవత్సర సహస్రాచ్చ స్వశిరోహి మహాభుజః.
ఛిత్వా కరేణ లింగస్య పూజార్థం చా సమర్పయత్,
ఏవం శిరాంస్యేవ బహూని తేన సమర్ప్య తాన్యేవ శివార్చనార్థే,
అభూత్కబంధోహి పునఃపునశ్చ తదాశివోఽస్యావరదోబభూవ. ౯
[1]ఏవం ధ్యాత్వా యయౌ బ్రహ్మ కైలాసం త్రిదశైస్సహ,
తస్య శైలస్య పార్శ్వేతు వైచిత్ర్యేణ సమాకులాః. ౧౦
స్థితా స్సంతుష్టువు ర్దేవా శ్శంభుం శక్రపురోగమాః. ౧౦½
[2]తదా నందీ సమాగత్య బ్రహ్మాదీ నిద మబ్రవీత్. ౧౧
భవదాగమ వృత్తాంతో మయా జ్ఞాత శ్శివాజ్ఞయా. ౧౧½

మహాదీప్తయా, తథైవ తాని తే దేహే భవిష్యంతి యథేప్సయా. వైరూప్యంచ నతే దేహే కామరూపధర స్తథా, భవిష్యసి రణేఽరీణాం విజేతాచ నసంశయ ఇతి.

1. పద్మపురాణే పాతలఖండే ౭ అధ్యా. 2. నానారామాయణసారః.

౫. సమర్థుఁడగు రావణుఁడు దేవతలను ఋషులను దిక్పాలకులను తపస్సు చేత జయించి మహేశ్వరుని యనుగ్రహమువలన నందఱకంటె యధికుఁడయ్యెను.

౬. తపస్సంపన్నుఁడగు రావణుఁడు ఋషిహింసను జేయుట యనునది ఋషులపరీక్షార్థమై యని యెఱుఁగ నయ్యెడిని.

౭. బ్రహ్మ యివ్విధముగాఁ దలఁచుచుండెను.–నేను రావణునిచేత దీర్ఘ తపముచే జయింపఁబడితిని. ఇంద్రుఁడు నైశ్వర్యముచే జయింపఁబడెను. అవ్విధముననే సర్వగతుఁడగు విష్ణువును జయింపఁబడెను.

౮-౯. లింగార్చనప్రభావముచే నతఁడు త్రిలోకములను వశముచేసికొనెను. వెయ్యిసంవత్సరముల కొక్కొకశిరస్సును ఛేదించి తనచేతితో శివపూజకు సమర్పించెను. ఇట్లు బహుశిరస్సులను శివపూజకొఱకు సమర్పించెను. శిరస్సులను ఛేదించి మొండె మయ్యె. శివుఁడు వరము నిచ్చుటవలన తిరిగి జాతశిరస్కుఁడు నగుచుండెను.

౧౦-౧౦½. ఇవ్విధముగ బ్రహ్మ యాలోచించి దేవతలతోఁగూడ కైలాసమున కేగెను. బ్రహ్మయు నింద్రుఁడు మొదలగు దేవతలను కైలాస పార్శ్వమునం దుండి శంకరుని స్తవము చేసిరి.

౧౧-౧౧½. ఆసమయమున నందివచ్చి బ్రహ్మాదులనుగూర్చి యిట్లు పలికెను– ఓ దేవతలారా! మీరు వచ్చినవృత్తాంతమును నేను శివాజ్ఞచేఁ దెలిసికొంటిని.

యేయే శిరస్సు నగ్నియందు మహత్త్వకామఃచే హోమముఁజేసితివో యాయా శిరస్సులు నీదేహమునందు వెంటనే యుదయించుఁగాక. వైరూప్యము నీదేహమునందు లేకపోవునుగాక. కామరూపము గలవాఁడవును శత్రుజేతవు నగుదువుగాక.

[1]క్వ యూయం క్వ శివ శ్శంభు స్తపసా పరమేణ హి. ౧౨
దృష్టవ్యో హృది మధ్యస్థః సోఽద్య ద్రష్టుం నశక్యతే. ౧౨½
విష్ణురేవ మహాభాగా స్తస్మా త్సర్వం విధాస్యతి. ౧౩
దేవదేవో మహాదేవో విష్ణురూపీ మహేశ్వరః. ౧౩½
అర్చితం కేవలం లింగం రావణేన మహాత్మనా. ౧౪
పీఠికారూపసంస్థేన వినా విష్ణుం సురోత్తమాః. ౧౪½
సర్వే యూయం ప్రార్థయధ్వం విష్ణుం సర్వగుహాశయం. ౧౫
మహేశవాక్యం వో వచ్మి యూయం శృణుత భక్తితః. ౧౫½
[2]రామోఽహం తు భవిష్యామి విష్ణ్వంశేన సమన్వితః. ౧౬
దశానన పురోగాంశ్చ హనిష్యే సర్వ రాక్షసాన్. ౧౬½
♦ [3]ఉత్పత్స్యతి హితార్థం వో నాకీ రక్షో భయావహా. ౧౭
ఇత్యువాచ మహేశస్తు మమ చేతసి నిష్ఠితః. ౧౭½

♦ ఉత్పత్స్యతీతి-వాల్మీకి రా. యుద్ధకాం. ౯౫ సర్గే రాక్షస స్త్రీప్రలాపే-పీడ్యమానస్తు బలినా వరదానేన రక్షసా, దీప్తై స్తపోభి ర్విబుధాః పితామహ మపూజయన్. దైవతైస్తు సమాగమ్య సర్వై శ్శైంద్రపురోగమైః, వృషధ్వజ స్త్రిపురహా మహాదేవః ప్రసాదితః. ప్రసన్నస్తు మహాదేవః దేవా నేతద్వచోఽబ్రవీత్, ఉత్పత్స్యతి హితార్థం వో నారీరక్షో భయా

1. స్కాందే మాహేశ్వరఖండే ౮ అధ్యాయః. 2. భారతే ఆశ్చర్యపర్వణి శేషధర్మే ౪౬ అధ్యా. 3. నానారామాయణ సారం.

౧౨-౧౨½. ఓ దేవతలారా! మీ రెక్కడ? శంకరుఁ డెక్కడ? పరమతపస్సుచే నాశంకరుఁడు హృదయపుండరీకమునందు ద్రష్టవ్యుఁడు కాని యిట్లు దర్శనము చేయుటకు నశక్యుఁ డని నంది దేవతలతోఁ బలికెను.

౧౩-౧౩½. కావున నో దేవతలారా! విష్ణువే మీకు సమస్తమును సమకూర్పఁగలఁడు. దేవదేవుఁ డగు మహాదేవుఁడు విష్ణురూపిరైయుండెను.

౧౪-౧౪½. మహాత్ముఁడగు రావణుఁడు కేవల లింగము నర్చించెను. ఓ దేవతలారా! పీఠికారూపముననున్న విష్ణుని విడిచి కేవలశివుని పూజించెను.

౧౫-౧౫½. కావున మీ రందరు సర్వాంతర్యామియగు విష్ణుని బ్రార్థింపుఁడు. మహేశ్వరుఁడు చెప్పినవాక్యమును మీకుఁ జెప్పెదను. భక్తిచే మీరలు వినుఁడు.

౧౬-౧౬½. నేను విష్ణ్వంశముతో రాముఁడనై యవతరింపఁగలను. రావణుఁడు మొదలగు సర్వరాక్షసులను జంపఁగలను.

౧౭-౧౭½. † మీ హితముకొఱకు రాక్షసభయంకరియగు స్త్రీ జనింపఁగలదని మహేశ్వరుఁడు నామనమునం దుండి పలుకుచుండెను. అని నంది దేవతలతోఁ బలికెను.

† "ఉత్పత్స్యతి" యను స్థలమునందలి వివరణము - వాల్మీకిరామాయణమున యుద్ధకాండమున ౯౫ సర్గమునందు రాక్షసస్త్రీప్రలాపమున నిటులఁ జెప్పఁబడియె. ఏమనగా-వరములనిచ్చుటచేఁ దపముచేత బలవంతుఁ డగు రావణునిచేఁ బీడింపఁబడినవారలై దేవతలు బ్రహ్మను బూజించి తమకష్టములను నివేదించినందున నాబ్రహ్మదేవుఁడు మహేంద్రాదిదేవతలతోఁ గలసి త్రిపురారియగు మహాదేవుని బ్రసన్నునిగాఁ జేయ నాతఁడు ప్రసన్నాంతరంగుఁడై దేవతలతో నివ్విధముగఁ బలికెను.- 'ఓ దేవతలారా! రాక్షస భయం

అస్యత్రి కారణం వచ్మి రావణస్య వధోద్యమే. ౧౮

శివేన దత్తం సారూప్యం నగృహీతం మయా తదా. ౧౮½

♦యాచితంచ మయా శంభో ర్వదనం వానరస్యచ. ౧౯

తదావదన్మయాసార్థం రావణ స్తపసో బలాత్,
మయాచ యాచితాన్యేవ దశవక్త్రాణి ధీమతా. ౨౦

సన్ని కృష్టేన భవతా వానరాస్యం కథం వృతం,
ఇత్యుక్త్వా వానరముఖ మవిజ్ఞాయ స రాక్షసః. ౨౧

పరిహాసం ముముచే మూర్ఖ్యా ల్సంతోయ ఇవ తోయదః. ౨౧½

వహ. ఏషా దేవైః పరియుక్తాతు క్షుద్యథా దానవా న్పురా,
భక్షయిష్యతి న స్సీతా రాక్షసఘ్నీ సరావణాన్.

♦ యాచితమితి- వాల్మీక్యుత్తరకాండే ౧౬ సర్గే- నందీశ్వర మథాపశ్య దవిదూర స్థితం ప్రభోః, దీప్తం శూల మవష్టభ్య ద్వితీయ్యమివ శంకరం. నందీ శ్లో॥ యస్మాద్వానరరూపం మా మవజ్ఞాయ దశానన, అశనీపాతసంకాశ మపహాసం ప్రయుక్తవాన్. తస్మా న్మద్వీర్యసంపన్నా మద్రూపసమతేజసః, ఉత్ప త్స్యంతి వధార్థంహి కులస్య తవ వానరాః. నఖదంష్ట్రా యుధా శ్శూరాః మన స్సంపాత రంహస ఇతి.

౧౮-౧౮½. రావణవధోద్యమమువిషయమై మఱియొక కారణము జెప్పెదను. శివుడునాతపస్సునకు సంతసించి నాకుఁ దనసారూప్యము నిచ్చెదనని చెప్పఁగా నపుడు నేను దానిని గ్రహింపక పోతిని.

౧౯-౨౦-౨౧-౨౧½. † అపుడు నేను వానరముఖమును శంకరుని యాచించితిని. అతఁ డపు డట్లేయగుగాక యనెను. అట్లు మహేశ్వరానుగ్రహముచే వానరముఖమును ధరించిన నాదుసన్నిధానమున కొకప్పుడు రావణుఁడు వచ్చి 'నందీశుఁడా! పంచవక్త్రుఁడగు శంకరునికంటె నధికుఁడనుగా నుండఁదలఁచి యాశంకరుని నాకుదశముఖములు కలుగునట్లుగా వరమును వేడితినిగదా! ఎల్లప్పుడు సన్నిహితుఁడవగు నీ విదివర కున్నముఖముకూడాఁ బోవునట్లు వానరముఖము నెట్లు వరించితివి' యని

కరి యగు నొకానొకనారి భూమియం దవతరింపఁగలదు. ఆమెవలన మీకు హితము కాగలదు.' అని చెప్పెను. ఆనారియే సీతగా నవతరించి, తుత్తుచేఁ బూర్వము దానవులను భక్షించినవిధమున నిపుడు రావణసహితముగ మనలను నశింపఁజేయుచున్నది యని రాక్షసస్త్రీలు విలపించి రని వాల్మీకిరామాయణ యుద్ధకాండమునఁ జెప్పఁబడెను.

† యాచితమను శ్లోకమునకు వివరణము— వాల్మీక్యుత్తరకాండమున ౧౬ సర్గమున శూలమును ధరించి రెండవశంకరునివలె నున్నవాఁడును ప్రభుసమీపస్థుఁడు నగు నందీశ్వరుని రావణుఁడు చూచెను. అపుడు నంది యిట్లు పలికెను. ఓరావణుఁడా! ఏకారణమువలన వానరరూపుఁడనగు నన్నవమానించి యశనిపాతముతో సమానమగు నపహాసమును జేసితివో యాకారణమువలన నావీర్యముతోఁగూడినవారును నాతో సమానమగు రూపతేజస్సులు గలవారును నఖాయుధులును శూరులును మనోవేగమువంటి వేగముగలవారును నగు వానరులు నీవంశముయొక్క నాశనముకొఱకు నుద్భవించెదరుగాక యని నంది శపించెను.

మయాతదాహి శప్తోసౌ రావణో లోకరావణః. ౨౨

ఈదృశాన్యేవ వక్త్రాణి యేషాం వై సంభవంతిహి,
తైస్సమేతో యదా కోపి నరవర్యో మహాతపాః. ౨౩

మాం పురస్కృత్య సహసా హనిష్యతి నసంశయః. ౨౩½

అహంహి సర్వదేవానాం పురోవర్తీ భవామ్యతః. ౨౪

గచ్ఛామో విష్ణుసాన్నిధ్య మిత్యుక్త స్తేన సంయుతః.
[1]తస్మాత్ క్షీరసముద్రతీర మగమ ద్బ్రహ్మాపి దేవైర్వృతో, దే
వ్యా చాఖిలలోకహృత్ స్థ మజరం సర్వజ్ఞ మీశం హరిం,
అస్తాషీ చ్ఛ్రుతిసిద్ధనిర్మలపదై స్తోత్రైః పురాణోద్భవైః, భక్త్యా
గద్గదయా గిరాఽతి విమలై రానంద బాష్పైర్వృతః. ౨౫

తత స్స్ఫురత్సహస్రాంశు సహస్ర సదృశ ప్రభః,
ఆవిరాసీ ద్ధరిః ప్రాచ్యాం దిశి వ్యపనయం స్తమః. ౨౬

కథంచి ద్దృష్టవా న్బ్రహ్మా దుర్దర్శ మకృతాత్మనాం,
ఇంద్రనీల ప్రతీకాశం స్మితాస్యం పద్మలోచనం. ౨౭

కిరీట హార కేయూర కుండలైః కటకాదిభిః,
విభ్రాజమానం శ్రీవత్స కౌస్తుభ ప్రభయాన్వితం. ౨౮

స్తువద్భి స్సనకాద్యైశ్చ పార్షదైః పరివేష్టితం,
శంఖ చక్ర గదా పద్మ వనమాలా విరాజితం. ౨౯

1. అధ్యాత్మ. 2 సర్గ.

యా రాక్షసుడు వానరముఖమును జూచి వర్షాకాలమేఘమువలె మూర్ఖత్వముచే నవ్వెను.

౨౨-౨౩-౨౩½. అప్పుడు లోకభయంకరుఁడగు రావణుని నేను శపించితిని. ఏమనఁగా ఇట్టి వానరముఖములుగలవారితోఁగలసి యొకమహాతపస్వి యగు నరవర్యుఁడు నన్నుఁ బురస్కరించుకొని వచ్చి నిన్ను వెంటనే సంహరింపఁగలఁడు. సంశయము లేదు.

౨౪-౨౫. నేను సమస్తదేవతలకుఁ బురోవర్తినై యుండెదను. విష్ణుసాన్నిధ్యమునుగూర్చి వెళ్ళుదమని నంది చెప్పఁగా నాతని వెంటనిడుకొని యచటనుండి సమస్తదేవతలతో బయలుదేరి బ్రహ్మ క్షీరసముద్రతీరమును బొందెను. దేవితోఁగూడ సకలహృదయస్థితుఁడును, జరామరణాదిరహితుఁడును సర్వజ్ఞుఁడును సర్వేశ్వరుఁడునగు శ్రీహరిని భక్తిభావముతో నానందబాష్పములతోఁగూడి గద్గదస్వరముతో శ్రుతిస్మృతిపురాణోక్తము లగు నిర్దుష్టగుంభితము లగు స్తోత్రములచే స్తుతించెను.

౨౬. పిమ్మట సహస్రసూర్యులతో సమాన మగు తేజస్సుగల శ్రీహరి సమస్తమైన తమస్సును బోఁగొట్టుచుఁ బ్రాచీదిక్కునం దావిర్భవించెను.

౨౭-౨౮-౨౯. అకృతాత్ముల కదృశ్యుఁడును, ఇంద్రనీలసమానదేహుఁడును, మందహాసములచేనొప్పుచుండెడి ముఖకమలముగలవాఁడును, పద్మనేత్రుఁడును హారములచేతను గిరీటముచేతను బాహుపురులచేతను కుండలములచేతను కంకణములచేతను నొప్పుచుండెడివాఁడును, శ్రీవత్సకౌస్తుభప్రభలచే భాసమానుఁడును, స్తవముచేయుచున్న సనకాది మహర్షులచేతను పార్షదులచేతను బరివేష్టితుఁడును శంఖచక్రగదాపద్మ వనమాలా విభూషితుఁడును నగు నాశ్రీహరిని బ్రహ్మ యతికష్టముచే దర్శించెను.

దృష్ట్వా తం దేవదేవేశం బ్రహ్మ లోక పితామహః,
హర్షగద్గదయా వాచా స్తోతుం సముపచక్రమే. ౩౦

నతోఽస్మి తే పదం దేవ ప్రాణ బుద్ధీంద్రియాత్మభిః,
యచ్చింత్య తే కర్మపాశా ద్ధృది నిత్యం ముముక్షుభిః. ౩౧

[1]యస్మా దిదం జగ దజాయత యత్ర తిష్ఠ, త్యంతే సమస్త మిద
ము స్త ముపైతి యత్ర, తస్మై నమస్సదసదాది వికల్ప శూన్య
చైతన్య మాత్మ వపుషే పురుషోత్తమాయ. ౩౨

[2]ఇతి స్తువంతం బ్రహ్మాణం బభాషే భగవా న్హరిః,
కింకరోమీతి తం వేధాః ప్రత్యువాచాతిహర్షితః. ౩౩

భగవన్ రావణోనామ పౌలస్త్య తనయో మహాన్,
త్రీన్లోకా న్లోకపాలాంశ్చ బాధతే విశ్వకంటకః. ౩౪

[3]నైనం సూర్యః ప్రతపతి పార్శ్వే వాతి న మారుతః,
చలోర్మిమాలీ తం దృష్ట్వా సముద్రోఽపి నంపతే. ౩౫

తేన గంధర్వ యక్షాణాం దేవ దానవ రక్షసాం,
అవధ్యోఽస్మీతి వాగుక్తా తథేత్యుక్తంచ తన్మయా. ౩౬

నాకీర్తయ దవజ్ఞానా త్తద్రక్షో మానుషాం స్తదా,
అత స్త్వం మానుషో భూత్వా జహి దేవరిపుం ప్రభో, ౩౭

1. విష్ణుపురాణే. 2. అధ్యాత్మ. ౨ స. 3. వాల్మీకి. ౧౫ స.

౩౦. దేవదేవుఁడగు నాశ్రీహరిని పితామహుఁడగు బ్రహ్మ చూచి గద్గద వాక్కులచే స్తవముచేయుట కారంభించెను.

౩౧. ఓ శ్రీహరీ! ముముక్షువులు హృదయములయందు నిత్యము ప్రాణబుద్ధీంద్రియాదులచే యేనీపాదారవిందముల ధ్యానించెదరో నాపాదారవిందములకొరకు నేను నమస్కరించుచున్నాను.

౩౨. ఈజగమంతయు నెవనివలనపుట్టెనో యీసమస్తజగత్తు నెవనియందుండుచున్నదో యీసమస్తము నెవనియం దంతమందు లయమగుచున్నదో యట్టి సదసద్వికల్పశూన్యుఁడగు చైతన్యరూపుఁడగు పురుషోత్తముఁడవైన నీకొఱకు నమస్కారము.

౩౩. ఈప్రకారముగా స్తవముచేయుచున్న బ్రహ్మనుగూర్చి భగవంతుఁడగు నాశ్రీహరి ఓపితామహా! నావలన మీకుఁ గావలసినకార్య మేమని యనగా నాబ్రహ్మ దేవుఁడు మిక్కిలి సంతసించినవాఁడై తిరిగిపలికెను.

౩౪. ఓభగవానుడా! పౌలస్త్యపుత్రుఁడగు విశ్వకంటకుఁడైన రావణుఁడు ముల్లోకములను బాధించుచున్నాఁడు.

౩౫. రావణునిసన్నిధిని సూర్యుఁ డెండకాయుటలేదు. వాయువు నతని భయముచేత పార్శ్వమునందు వీవఁడు. తరంగపంక్తిగణముచేఁ జలించెడి సముద్రుఁడు నతనిజూచి కంపింపఁడు.

౩౬. రావణుఁడు దీర్ఘతపస్సును జేసి నన్నుఁ బ్రసన్నునిజేయఁగా నేను వరమును గోరుకొను మని యానతీయఁగా నతఁడు దేవదానవరాక్షసులవలన నవధ్యత్వమును గోరఁగా నట్లే యగుఁగాక యని నేను వరమిచ్చితిని.

౩౭. ఆరావణుఁడు మానవులను దిరస్కారభావముచే లక్ష్యము చేయఁడు గాన వానివలన నవధ్యతను గోరియుండలేదు. కావున నీవు మనుష్యరూపమును ధరించి రావణుని సంహరింపు మని బ్రహ్మ వేఁడెను.

భగవా నువాచ—

[1]కశ్యపస్య వరో దత్తః తపసా తోషితోఽనఘ,
యాచితః పుత్రభావాయ తథే త్యంగీకృతం మయా. 3

స కదాచి ద్దశరథో భూత్వా తిష్ఠేత భూతలే,
తస్యాహం పుత్రతా మేత్య కౌసల్యాయాం శుభే దినే. 3

యోగమాయాపి సీతేతి జనకస్య గృహే తదా,
ఉత్పత్స్యతే తయాసార్థం సర్వం సంపాదయా మ్యహం. ౪

[2]పురా కైలాస గమనే నందీశో భవతః ప్రతి,
యత్రోవాచ దయావిష్ట స్త స్స్మృత్వా కథయామి హి. ౪

అస్మద్విరోధ కరణా ద్యూయం భవత వానరాః,
ఇతిశాపో మయా దత్తః యుష్మాకం రుద్రసంయుగే. ౪

నందీశాపశ్చ తస్యాసీత్ హరిభి ర్నశ్యసీతి చ,
[3]తపస్యతో నారదస్య భగ్నే తపసి జిష్ణునా. ౪3

స శశాప సురేంద్ర త్వం స దేవో కపి రూపవాన్,
తస్మాత్పూర్వం స్వాంశతశ్చ వానరత్వ ముపాగతాః. ౪౪

కురుధ్వం మమ సహాయ్యం సగంధర్వా స్సురోత్తమాః,
మానుషం వపు రాస్థాయ హన్మి దైవత కంటకం. ౪౫

---

1. అధ్యాత్మ, అస. 2. నానారామాయణసారః. 3. భారద్వాజరామాయణే,

భగవంతుఁడు చెప్పుచున్నాఁడు:—

3౭. కశ్యపసుహర్షి సంతానార్థియై నన్నుగూర్చి తపముఁజేయ నేను సంతోషించి వరమును వేఁడుకొను మని చెప్ప నన్నాతఁడు నీవు పుత్రుఁడవుగా నాకు జన్మింపు మని వేఁడఁగా నట్లేయగుఁగాక యని నే నంగీకరించితిని.

3౯-౪౦. అతఁడు (కశ్యపుఁడు) భూమియందు దశరథుఁడుగాఁ బుట్టఁగలఁడు. ఆదశరథునికిఁ గౌసల్యయందు నేను శుభదినమునఁ బుట్టఁగలను. యోగమాయయును సీతయను పేరుతో జనకునిగృహమునం దవతరింపఁగలను. ఆసీతతో సర్వమును సంపాదించెదను.

౪౧. ఇంతకుఁబూర్వము కైలాసపర్వతమునుగూర్చి మీరు వెళ్ళినపుడు దయామయుఁడగు నందీశుఁడు మీతోఁ జెప్పిన విషయమును స్మరించి చెప్పుచున్నాఁడను.

౪౨, మఱియుఁ బూర్వము మీరు శంకరునికిని నాకును విరోధమును బెట్టుటవలన నోదేవతలారా! మీరలు వానరులు కండు అని మీరు రుద్రునితో యుద్ధము సంభవించినపుడు నేను శాపమిచ్చియుంటిని.

౪3-౪౪-౪౫. ఆరావణునకు "వానరులచే నశించెదవుగాక" యని నందీశ్వరుని శాపముగలదు. మఱియు నొకప్పుడు తపమును జేయుచుండిన నారదునితపస్సును దేవేంద్రుఁడు భంగముజేయఁగా నానారదుఁడిటు శపించెను. 'ఓయింద్రుఁడా! నీవు దేవతలతోగూడ వానరరూపమును ధరించెదవుగాక' యని. కాన మీరలు వానరభావమునొంది గంధర్వులతో సహితముగా దేవతలయిన మీరందరు నాకు సహాయమును జేయుఁడు. మనుష్యరూపమును ధరించి దేవరిపు వగు నారావణుని సంహరించెదను.

1శైలాదంచ పురస్కృత్య సర్వే యూయం త్వరాన్వితాః, ౪౬
అవతారాన్ప్రకుర్వంతు వానరీం తను మాశ్రితాః.
ఏతేభ్యో వానరేభ్యస్సు ద్వానరీషు మహాబలాః,
బుద్ధి పౌరుష యుక్తాశ్చ సంతానా నర వర్చసః. ౪౭
తేషు మానవవ త్త్రైకశ్చి ద్రాజ్యతంత్రం కరిష్యతే,
దివ్యభాషాపి గృహ్యేత తాల్వాదిస్థాన జన్మతః. ౪౮
తాదృశా ఉపయోక్ష్యంతే పురస్తా ద్రిపు మర్దనే. ౪౯
జనకస్య గృహే సాక్షా ద్బ్రహ్మవిద్యా జనిష్యతి,
బ్రహ్మవిద్యా సహాయోఽహం భవతాం కార్య సిద్ధయే,
సం భవిష్యామ్యయోధ్యాయాం గృహే దశరథస్యచ. ౫౦
భక్తోహి రావణ స్సాక్షా చ్ఛివధ్యాన పరాయణః,
తపసా మహతా యుక్తో బ్రహ్మవిద్యాం యదేచ్ఛతి. ౫౧
తదా సుసాధ్యో భవతి పురుషో ధర్మనిర్జితః. ౫౧½
2పురా కదాచి త్తేనాపి కృతం యుద్ధం మహ త్తరం. ౫౨
నాగలోకం సమాగత్య నాగానాం విజయం వ్యధాత్. ౫౨½
ఏతస్మిన్నంతరే శేషో మద న్తిక ముపాగతః. ౫౩
నాగ సంరక్షణార్థాయ గతోహం తార్క్ష్య వాహనః,
తేనా సీజ్జన్య మతులం లోకక్షయకరం మహత్. ౫౪

1. స్కాందే మాహేశ్వరఖండే ౭ అధ్యా;
2. ఉమాసంహితాయాం ౫ అ.

౪౬. కావున మీరలందఱు నందీశ్వరుని బురస్కరించుకొని త్వరగా వానర రూపములతో నవతరించెదరు గాక.

౪౭-౪౮. ఈవానరులలోఁ గొందరు మహాబలవంతులును, బుద్ధిబలము గలవారలును, పౌరుషముతోఁగూడిన వారును గలరు. నరవర్చస్సుగలవారును శత్రువులను జంపగలవారును గలరు. వారిచేఁ దాల్వాదిస్థానములయందుఁ జనించు దేవభాష యుపయోగింపఁబడుచుండును.

౪౯-౫౦. జనక మహారాజభవనమున సాక్షాద్బ్రహ్మవిద్యయే జనింపఁగలదు. అట్టి బ్రహ్మవిద్యాసహాయుఁడనై భవత్కార్య నిర్వహణార్థమై యయోధ్యయందు దశరథగృహంబున నేను జనింపఁగలను.

౫౧-౫౧½ రావణుఁడు సాక్షాచ్ఛివభక్తుఁడును శివధ్యాతయును మహాతపస్వియును నైయున్నవాఁడు. అతఁడు బ్రహ్మవిద్య నెప్పుడు వాంఛించునో యపుడు రావణుఁ డధర్మజితుఁడై సుసాధ్యుఁడగును.

౫౨-౫౨½. పూర్వమొకప్పుడు రావణుఁడు పాతాళలోకమునకుఁబోయి యచ్చటి నాగులతో యుద్ధముచేసి విజయము పొందెను.

౫౩-౫౪. ఇంతలో నాదిశేషుఁడు నాయొద్దకువచ్చెను. గరుఁడవాహనాసీనుండనై నాగులఁ గాపాడుటకై నేను పాతాళమునకు పోయియుంటిని. లోకభయంకరంబగు యుద్ధము నాకువానితోఁ జరిగెను.

తస్మిన్ సుదారుణే యుద్ధే చక్రం కోటిరవిప్రభం,
తద్వధార్థం మహావీర్యం ప్రముక్తం రావణోపరి. ౫౫
తేన వక్షస్యభిహత శ్చచాల నమమార చ. ౫౫½
[1]బ్రహ్మాండాన్తర్గతా దేవా స్తం జేతుం శక్తయో నహి. ౫౬
వరదాన ప్రభావేన నోవధ్య స్సర్వ దైవతైః. ౫౬½
మహా వైకుంఠ నిలయం శ్రీరామం సీతయా యుతం. ౫౭
♦సంప్రార్థ్య తస్య వీర్యేణ ప్రాప్య పూర్ణతమ ప్రభాం,
తాదృశం సర్వ భూతానాం దుర్వినీతం మహా యుధి. ౫౮
హత్వాఽభయంప్రదాస్యామి రఘూణా మన్వయేమలే,
భూత్వా నరవరః కాలం సుచిరం పరి పాలయే. ౫౯
[2]శ్రీమద్రామావతారే స్మి న్నజ్ఞవత్క్రియతే మయా,
తత్ర శంకా నకర్తవ్యా సర్వజ్ఞేనాపి మయయా. ౬౦

♦ సంప్రార్థ్యేతి:— అతఏవ బ్రహ్మవైవర్తే శ్రీకృష్ణజన్మ ఖండే 110 అధ్యాయే. శ్లో॥ సర్వే చాంశ కలాః పుంసః కృష్ణస్తు భగవాన్ స్వయం పరిపూర్ణతమో రామః। ఇత్యాదినా శ్రీరామస్య పరిపూర్ణ తమత్వం మహా వైకుంఠ నిలయత్వం చోక్తం భవతి।

1. శివరామాయణే బృహద్బ్రహ్మసంహితాయాంచ.
2. స్కాందే ఉమాసంహితాయాం ౫ అ.

౫౫-౫౫½. ఆ రావణునిఁ జంపవలయునని తలంపుతో కోటిసూర్యసమప్రభంబగు చక్రింబను బ్రయోగించితిని. చక్రము వానివక్షఃస్థలము నొరయఁగా నాతఁడు కొంచెము చలించెను కాని మరణింపలేదు.

౫౬-౫౬½. బ్రహ్మాండమునందు దేవతలెల్లరు వానిని జయింపవలంతులు కానేరరు. వరదానప్రభావముచే నెల్లదేవతలకు జయింప నలవి కానివాఁడు.

౫౭-౫౮-౫౯. *మహావైకుంఠవాసియుఁ సీతాసమేతుఁడగు శ్రీరామచంద్రుని బ్రార్థించి యామహానుభావుని యనుగ్రహముచే బూర్ణమగు కాంతినిఁబొంది, సర్వభూతకంటకుఁ డగు రావణునిజంపి జనులకభయమివ్వగలను. నిర్మలమైన రఘువంశమున నరరూపమునఁబుట్టి చిరకాలము రాజ్యముచేసెదను.

౬౦. శ్రీమద్రామావతారకాలమున నేను తెలియనివానివలె సంచరించెదను. ఆవిషయమై మీరలు సందేహింపవలదు. నేను సర్వజ్ఞుఁడనైనను మాయచే నటుల సంచరింపఁదలఁచితిని.

* కనుక నేబ్రహ్మ వైశర్తమునందు శ్రీకృష్ణజన్మ ఖండమునఁ నూటపదియవ యధ్యాయమున నిట్లుగలదు. "అన్ని యవతారములు అంశావతారములు. శ్రీరాముఁడును శ్రీకృష్ణుఁడును భగవంతుని పూర్ణావతారములు" శ్రీరాముడు పరిపూర్ణతముడు ఇత్యాదికముచే శ్రీరాముఁడు పూర్ణావతారమనియు మహావైకుంఠనిలయుం డనియుఁ జెప్పఁబడినది.

మన్మాయా మోహితో రక్షో మనుష్యం మా మవేక్ష్యతి,
అన్యథా మరణం తస్య నభవే ద్యత్ర కుత్రచిత్. ౬౧
[1]గంధర్వీ దుందుభీ నామ్నా భూమ్యాం కార్యార్థసిద్ధయే,
మంథరాగ్రే భవత్యద్ధా రాజ్య విఘ్నార్థ సిద్ధయే. ౬౨
ఇత్యుక్త్వాంతర్దధే విష్ణు ర్బ్రహ్మా దేవా నథాబ్రవీత్,
[2]విష్ణు ర్మానుషరూపేణ భవిష్యతి రఘోః కులే. ౬౩
యూయం సృజధ్వం సర్వేపి వానరే ష్వంశసంభవాన్,
విష్ణో స్సహాయం కురుత యావత్ స్థాస్యతి భూతలే. ౬౪
ఇతి దేవాన్ సమాదిశ్య సమాశ్వాస్యచ మేదినీం,
యయౌ బ్రహ్మా స్వభవనం విజ్వర స్సుఖ మాస్థితః. ౬౫
దేవాశ్చ సర్వే వానరరూపధారిణః స్థితా స్సహాయార్థ మితస్త
తో హరేః, మహాబలాః పర్వతవృక్షయోధనాః ప్రతీక్ష
మాణా భగవంత మీశ్వరం. ౬౬
[3]వాలీ చేంద్రాంశసంభూతో సుగ్రీవోంశుమత స్సుతః,
తతో బ్రహ్మాంశసంభూతో జాంబవా నృక్ష కుంజరః. ౬౭
శిలాదతనయో నందీ శివస్యానుచరః ప్రియః,
♦ యోవై చైకాదశో రుద్రో హనూమాన్స మహాకపిః. ౬౮

♦ యోవైచేతి - తథాచ - వాల్మీకిరామాయణే సుం

1. ఆనందరా. సారకాం. ౨ స. 2 అధ్యాత్మ. ౨ స.
3. స్కాందే మాహేశ్వరఖండే ౮ అధ్యా.

౬౧. నామాయచే మోహితుఁడై యీరావణుఁడు నన్ను మనుష్యునిగాఁ జూడఁగలఁడు. మఱియొక విధముగ నతనికి మరణము కలుగదు.

౬౨. దుందుభి యనెడి గంధర్వాంగన భూమియందు రాజ్యవిఘ్నముకొఱకు మంథర యను పేర ముందుగా నవతరించునుగాత.

౬౩. అని దేవతల కివ్విధముగాఁ జెప్పి విష్ణుమూర్తి యంతర్ధానముకాఁగా నటుపిమ్మట బ్రహ్మ దేవతలతో నిట్లుపలికెను శ్రీవిష్ణుమూర్తి మనుష్యరూపముతో రఘువంశమున నవతరింపఁగలఁడు.

౬౪-౬౫. మీరలందఱు వానరాంశములను బొంది భూతలమునందుండి విష్ణుమూర్తికి సహాయమును జేయుఁడని బ్రహ్మ దేవతల కానతిచ్చి భూదేవి నోదార్చి తనలోకమున కేగి స్వభవనమునందు తాపోపశాంతినొంది సుఖముగ నుండెను.

౬౬. దేవతలందరు బ్రహ్మచేఁ బ్రేరితులై వెంటనే వానరరూపములను ధరించి యిటునటు దిరుగుచు మహాబలపరాక్రమశాలులై పర్వతములతో వృక్షములతో యుద్ధముఁజేయుచు భగవంతునిరాక కెదురు చూచుచుండిరి.

౬౭-౬౮. వాలి యింద్రాంశముతో, సుగ్రీవుఁడు సూర్యాంశముతో, జాంబవంతుఁడు బ్రహ్మాంశముతో హనుమంతుఁడు శిలాదపుత్రుఁడును, శివానుచరుఁడును, † పదునొకండవ రుద్రుఁడును నగు నందీశాంశముతో జనించిరి.

† గనుకనే వాల్మీకిరామాయణమున సుందరకాండమునందు సప్తమ సర్గమున రావణుఁడు తనముందట నిర్భయుఁడై తేజస్సంపన్నుఁడై యున్న

[1]వికల్పేన నరా ఏతే తస్మా ద్వానర సంజ్ఞితాః
తేషాం వాలీ మహేంద్రాంశ స్సర్వేషా మభవ త్ప్రభుః. ౧౯
సామంతా ఇతరే జాతా నానాగిరి నివాసినః
అనేకా నసురా ఞ్జఘ్నే జిగ్యే చాపి చ రావణం. ౨౦
అనుజోఽపి రుమానాథ స్సుగ్రీవ స్తత్సదృ గ్బలే
యువరాజః ప్రశాస్త్యేష కపిరాజ్యం నయేన సః ౨౧
నరా అపిచ శాస్యంతే ససుగ్రీవేణ వాలినా
సప్తాంగం రాజ్య మాబద్ధం మన్త్రిణో బహవః కృతాః ౨౨

దరకాండే ౨ సర్గే - త ముదీక్ష్య మహాబాహుః పింగాక్షం పురతః స్థితం, శంకాహతాత్మా దధ్యౌ స కపీంద్రం తేజసా వృతం. కి మేష భగవా న్నందీ భవే త్సాక్షాదిహాగతః, యేన శప్తోస్మి కైలాసే ఇతి. అపిచ నారదపురాణే ౨౯ అధ్యాయే నారదసనత్కుమారసంవాదే శ్రీరామవచనం-శ్లో॥ "ఏవం దత్తవరం ప్రాప్య మహేశేన హనూమాతా, ప్రత్యక్షం మమ విప్రేంద్ర సేవాకార్యం కరోతివై. అజ్ఞప్తో హనుమాం స్తత్ర మత్సేవాయై మునీశ్వర, మహేశే నాహ మప్యేనం శశిమౌళిమ్మవై మిచ" శ్లో॥ "సమస్తభూషాసు విభూషితాంగ స్స్వదీప్తి మంధీకృతదేవదీప్తిః, ప్రసన్నమూర్తి స్తరుణ శ్శివాంశ సంభావయామాస సమస్త దేవా౯" ఇతి.

---

1. శ్రీరామభాగవతే 10 అధ్యా.

౧౯-౨౦-౨౧-౨౨. వికల్పముగా నరులుగావున వానరులనఁబడుచున్నారు అందుమహేంద్రాంశసంభూతుఁడగు వాలియనువాఁడు వానరరాజుగా నుండెను. నానాపర్వతవాసులు వానరులు సామంతులుగా నుండిరి. వాలి యనేకరాక్షసులను జయించెను. రాక్షసరాజగు రావణుని జయించెను. రుమానాథుడగు సుగ్రీవుడు వాలి సోదరు డాతనితో సమానబలము గలవాడు యువరాజై కపిరాజ్యమును న్యాయమార్గంబున పరిపాలించుచుండెను. వాలి సుగ్రీవులు మనుష్యులను సైతము పరిపాలింపుచున్నారు. సప్తాంగములతోఁగూడిన రాజ్యమును స్థాపించిరి. అనేకమంది వానరులను మంత్రులనుగాఁజేసిరి.

పింగాక్షుఁడగు వానరుని జూచి యీవచ్చినవానరుఁడు నందియే సాక్షాత్తు వచ్చెనా యనియు, నందిచే నేను కైలాసమునందు శపింపఁబడితి ననియు నూహించెను. మఱియు నారదపురాణమున సనత్కుమార నారదసంవాదమున ౨౯ అధ్యాయమున శ్రీరామవచన మేనఁగా— "ఇవ్విధముగా నీయఁబడిన వరమును బొంది యోమునీశ్వరా! అంశమున మహేశ్వరుఁడైన హనుమంతుఁడు నాకుఁ బ్రత్యక్షముగా సేవాకార్యమును జేయుచున్నాఁడు. నా సేవకొఱకు మహేశునిచే హనుమంతుఁ డాజ్ఞప్తుఁడయ్యెను. నేనును వీనిని మహేశ్వరునిగా నెఱుఁగుదును. సమస్తభూషణభూషితశరీరుఁడును తనకాంతిచే నంధీభూతులగు దేవతలను బ్రకాశింపఁజేయువాఁడును బ్రసన్నమూర్తియును దరుణుఁడును శివాంశభూతుఁడును నగు హనుమంతుఁడు దేవతలందఱను సత్కరించెను".

[1]వాల్మీకి రభవ ద్బ్రహ్మ వాణీవా త్తస్య రూపిణీ ౨౩
కోసలేంద్రస్య దుహితా అదితి స్సమజాయత.
కశ్యపోఽభూ త్పం క్తిరథ స్స్వర్వేశ్యాః పరిచారికాః ౨౪
సుషేణః పాశహ స్త శ్చ నీల స్త్వగ్నిసముద్భవః.
[2]ఋషయశ్చ మహాత్మాన స్సిద్ధాశ్చ సహ కిన్నరైః ౨౫
చారణా శ్చ స్సృజ న్ఘోరా న్వానరా న్వనచారిణః.
యస్య దేవస్య య ద్రూపం వేష స్తేజ శ్చ యద్విధం ౨౬
అజాయ న్త సమా స్తేన తస్యతస్య సుతా స్తదా
[3]తాంశ్చ సర్వాన్మహాబాహు ర్వాలీ విపుల విక్రమః ౨౭
జుగోప భుజవీర్యేణ ఋష గోపుచ్ఛ వానరా న్.
తై రియం పృథివీ సర్వా సపర్వత వనార్ణవా ౨౮
కీర్ణా వివిధ సంస్థానై ర్నానా వ్యంజన లక్షణైః
[4]మైందాదయోఽథ కపయ స్తే సర్వే సురస త్తమాః, ౨౯
*ఏవం సర్వే సురగణా అవతేరు ర్యథాగతమ్.

* ౨౯ శ్లోకస్య విమర్శః

ఏవమితి-నైవంవిధం చతుర్వింశతిసహస్రాత్మక వాల్మీకి రామాయణే విద్యతే తత్రతు బాలకాండే పంచదశ సర్గే దశర

1 ఉమా సం ॥౧॥ అ 2 మహాభా ॥అ॥ ప॥ ।౨౨౫॥ అ
3 స్కాందే మహేశ్వర ఖండే. ౮॥ అ 4 వాల్మీకిరామాయణే ।౧౨ ॥స

౨౩-౨౪. బ్రహ్మదేవుండే వాల్మీకిమహర్షిగా నవతరించెను. సరస్వతియే వాల్మీకి వాగ్రూపమును దాల్చెను. అదితియే కోసలరాజనందనయగు కౌసల్యగా నవతరించెను. కశ్యపుండు దశరథుండుగా నవతరించెను. అప్సరస్స్త్రీలు పరిచారికలుగాను, వరుణుండు సుషేణుండుగను, అగ్నిదేవుడు నీలుండుగను అవతరించిరి.

౨౫-౨౬. ఋషులు, సిద్ధులు, కిన్నరులు, చారణులు భయంకరులగు వానరులను సృజించిరి. ఏ దేవత లెట్టిరూపము, ఎట్టివేషము, ఎట్టితేజస్సు కలిగియుండిరో వారి కుమారులును అట్టిరూపము, అట్టివేషము అట్టి తేజస్సు గలవారుగ నుండిరి.

౨౭. మహాపరాక్రమసంపన్నుడగు వాలి ఋక్షగోపుచ్ఛవానరరూపులగు నామహాత్ములను తన భుజబలముచే కాపాడుచుండెను.

౨౮. నానాచిహ్నధారులును, నానారూపులు నగు నా వానరపుంగవులచే నీభూమియంతయు వ్యాప్తమై యుండెను.

౨౯. * మైందుడు మొదలగు వానరులందరు దేవతోత్తములే. ఇవ్విధమున దేవతలందరు యథాయోగ్యముగ నవతరించిరి.

౨౯ శ్లోక విమర్శనము.

* ఇవ్విధముగ చతుర్వింశతిసహస్రాత్మకమగు వాల్మీకిరామాయణమున లేదు. అచ్చట బాలకాండమున పదునయిదవసర్గమున దశరథాశ్వమేధ

థాశ్వమేధ క్రతుహవిర్భాగగ్రహణార్థ మాగతవతం శ్రీమహావిష్ణుం
బ్రహ్మాదయోదేవా స్సంప్రార్థ్యతస్మాద్దాశరథి ర్భూత్వా
రావణం హనిష్యామీతి వరంలబ్ధ్వాతతో బ్రహ్మణా ఆదిష్టా
స్సంతః స్వస్వాంశాత్ వానరా నససృజు రిత్యనేన దశరథ యజ్ఞా
నంతరమేవ వాలిప్రభృతయో సంజాతా ఇతిద్యోత్యతే. తద్వి
రుద్ధతయా భవతా కథం తత్పూర్వమేవ బ్రహ్మాదీనాం క్షీరాబ్ధి
గమనం వానరోత్పత్తిశ్చ నిరూప్యత ఇతిచేత్ ఇతరార్ష రామా
యణేషు పురాణేషుచసమ్యక్ఛ్రవణాదితి వదిష్యామః కించ నహి
క్వచి దశ్రవణ మన్యత్ర శ్రుతం నివారయితు ముత్సహతే, శతే
పంచాశన్న్యాయేన హీనా ధికకథా విప్రతి పత్తౌ హ్యధికకథా
గ్రాహ్య భవతి తస్యాం హి హీనాంతర్భవతి అపిచ భవత్పక్షీ
యరీత్యా సమన్వయాభావా దిదం కాగ్రాహ్యాం కథమితిచేత్?
స్వస్యైకోనచత్వారింశే వర్షే రామేణ రావణోహత ఇతి సార్వ
జనీనః పంథాః.

ఏతన్మధ్యే వాలీ జాతోమృత శ్చాభవదితి భవదుక్తి
రసంగచ్ఛతే. వాలిసుగ్రీవయోః రావణదిగ్విజయకాలిక
త్వాత్" వక్ష్యతి వాల్మీకీయే ఉత్తరకాండే చతుస్త్రింశత్సర్గే.
శ్లో॥ "అర్జునేన విముక్తస్తు రావణో రాక్షసాధిపః" ఇత్యా
రభ్య "తతః కదాచి త్కిష్కింధానగరీం వాలిపాలితాం, గత్వా
హ్వయతి యుద్ధాయ వాలినం హేమమాలినం" ఇత్యాదినా

క్రతువునందలి హవిర్భాగమును గ్రహించుటకు వచ్చిన శ్రీమహావిష్ణుని బ్ర
హ్మాది దేవతలు ప్రార్థించి వారివలన నేను దశరథునికి పుత్రుఁడనై యవత
రించి రావణుని జంపెదనని వరమునుబొంది పిమ్మట బ్రహ్మచేత నాజ్ఞాపిం
పఁబడినవారై తమతమ యంశమునుండి వానరులను సృజించిరి. అని చెప్పుట
చేతను దశరథయజ్ఞానంతరమే వాలి మొదలగు వానరులు, పుట్టిరి అని తోఁచ
బడును. తద్విరుద్ధముగ మీరు తత్పూర్వమే బ్రహ్మాదులు క్షీరాబ్ధినిగూర్చి
వెళ్ళుట వానరోత్పత్తియు నెటుల నిరూపించితిరని యనినచో? నితరార్ష రా
మాయణములయందును పురాణములయందును బాగుగ వినఁబడుచుండుటవలన
నని చెప్పెదము. మఱియు నొకచో శ్రుతము కానంతమాత్రమున నితరస్థల
ములయందు శ్రుత మగునది నివారింపఁబడనేరదు. (శతే పంచాశత్—నూటి
లో నేబది) అను న్యాయముచేతను హీనకథకును నధికకథకును విప్రతిపత్తికలు
గఁగా నధికకథయే గ్రాహ్యమగును. అధికకథయందు హీనకథ యంత
ర్భూతమగును.

ఇంతియేగాక నీ వవలంబించిన పక్షమును విచారించినను సమన్వయము
సరిపడనందున, గ్రాహ్య మెట్లని యనెదవేని వినుము. శ్రీరాముఁడు తనకు
ముప్పది తొమ్మిదవసంవత్సరమున రావణుని సంహరించె నని సార్వజనీనమైన
పంథయైయున్నది.— ఈమధ్యమున వాలిపుట్టుటయు గిట్టుటయుఁగూడ
నయ్యెననెడి నీవచన మసంగతమగును. వాలి సుగ్రీవులు రావణదిగ్విజయ
కాలమునందున్నందున నసంగతమని వేఱుచెప్పనేల ? వాల్మీక్యుత్తరకాం
డమున ముప్పదినాల్గవసర్గమున 'కార్తవీర్యార్జునునిచేత రావణుఁడు విడువఁ
బడె ననియెడి కథ మొదలుకొని పిమ్మట నొకానొకప్పుడు వాలిచేఁ బరిపా
లింపఁబడిన కిష్కింధానగరమునుగూర్చి వెళ్ళి హేమమాలగల వాలిని యు

తథాచ కార్తవీర్యార్జునకాలికో వాలీ కథం రామస్
యస్కస్స్యాత్? కించ రావణదిగ్విజయవృత్తాంతే రా
పృష్ఠే అర్జునవాలిభ్యాం పరభూతః పంక్తికంఠ ఇత్యగస్త్యో
అర్జునవాలినో రేకకాలికత్వం దృఢీభవతి. అపిచ ఉత్తరకా
ద్వాదశసర్గే రావణాయ మండోదరీప్రదానకాలే రావణా
మయోక్తిః శ్లో॥ "హేమానామాప్సరా తాత శ్రుతపూ
యది త్వయా, ద్వౌసుతౌ తు మమత్వస్యాం భార్యాయాం
భూవతుః. మాయావీ ప్రథమ స్తావద్దుందుభి స్తదనంతరం, క
మండోదరీనామ పత్న్యర్థం, ప్రతిగృహ్యతా" మిత్యుక్త
తయోః ప్రథమోమాయావీహతో వాలినా గుహాయ
ద్వితీయ స్తావ ద్దుందుభి ర్యావన మదేన వరదానాచ్చమ
వాలినా హత ఇత్యుచ్యతే. ఏతత్సర్వం రావణవివాహాత్పూ
మేవేతి ద్యోత్యతే రావణ వివాహానంతరం దిగ్విజయకాలే
తయోః నామప్రసంగా భావాత్ అతశ్చ వాలిరావణయో
రేక కాలికత్వం వ్యజ్యతే. సుగ్రీవోఽపి వాలిభయా త్పరిభ్రమ
దుందుభికళేభర ప్రక్షేపకృత మతంగశాపానంతరం ఋష
మూకే ప్రత్యతిష్ఠత్. అత స్సుగ్రీవస్యాపి వాలి తుల్య కాలిక
మేవ వక్తవ్యం. వాలిసుగ్రీవోత్పత్తౌ సమకాలికత్వోక్తేః తథా
హి ఉత్తరకాండే 37 సర్గానంతర అధికపాఠ ప్రథమసర్గే
శ్లో॥ దృష్ట్వార్క్ష రజసం పుత్రం బ్రహ్మా లోకపితామహః, సాంత్వ

ద్ధమునకుఁ బిలిచెన నెడి కథదనుక నాలోచింప కార్తవీర్యార్జున సమకాలికుఁ
డగు వాలి శ్రీరామునితో సమానముగు వయస్సుగలవాఁ డెటులగును? ఇదియు
నుంగాక, శ్రీరాముఁడు రావణదిగ్విజయవృత్తాంతమును నగస్త్యుని నడుగఁగా
నాసంగతి, నగస్త్యుఁడు చెప్పుచూఁ గార్తవీర్యార్జునునిచేతను వాలిచేతను రావ
ణుఁడు పరాభవింపఁబడెనని యగస్త్యుఁడు చెప్పుటచేత కార్తవీర్యార్జునుఁడును
వాలియును నేకకాలికులనుట దృఢమగుచున్నది. మఱియు నుత్తరకాండ
మున ౧౨ సర్గమున రావణునికి మండోదరి నిచ్చుకాలమున మయవాక్యమే
మనఁగా— 'ఓరావణుఁడా! హేమ యను నప్సరసవృత్తాంతమును నీవు
వినియుండెదవు. నాకు నా హేమయందు నిద్దరుకుమారు లుద్భవించిరి. మా
యావి దుందుభి యని వారి నామములు. అనంతరము మండోదరి యను పేరఁ
బరగుచున్న యొకకన్యయు నాకుఁగలిగినది. ఆమెను. భార్యార్థమై నీవు గ్ర
హింపుమని మయుఁడు చెప్పెను—మయపుత్రులలో మాయావి యనువాఁడు
వాలిచే గుహయందు యుద్ధమున జంపఁబడెను. రెండవవాఁ డగు దుందుభి
యౌవనమదముచేతను వరదానముచేతను మత్తుఁడై వాలి నెదుర్కొని వాలిచే
జంపఁబడెను అని చెప్పఁబడియున్నది. ఈసమస్తము రావణవివాహమునకుఁ
బూర్వమే యని తోఁచఁబడుచున్నది. రావణవివాహానంతరము దిగ్విజయ
కాలమునందు వారలప్రసక్తియే లేదు. కాన వాలి రావణు లేక కాలికు
లనుట యుక్తమని తోఁచఁబడును. సుగ్రీవుఁడును వాలి భయమువలన
దిఱుగుచు దుందుభికళేబరమును వాలి మతంగాశ్రమమున జిమ్ముటవలన తమం
గశాపమును బొందిన పిమ్మట ఋష్యమూకపర్వతమునందు నివసించెను. కాన
సుగ్రీవుఁడును వాలి సమానకాలికుఁ డని చెప్పవలయును. వాలిసుగ్రీవోత్ప
త్తియు సమకాలిక మని చెప్పఁబడియుండుటవలనను యుక్తము. ఉత్తరకాం
డమున 37 సర్గానంతరము అధికపాఠప్రథమసర్గమున పితామహుఁ డగు
బ్రహ్మ ఋక్షరజసుఁడను పుత్రునిజూచి యోదార్చి పిమ్మట దేవదూతతో
ని ట్లాజ్ఞాపించెను. 'ఓదేవదూత! నీవు కిష్కింధాపురికేగి యచటునున్న

దేవదూత మథాదిశత్. గచ్ఛ మద్వచ
యిత్వాతతః, పశ్చా ద్దేవదూత మథాదిశత్. గచ్ఛ మద్వచ
ద్ద్వాత కిష్కింధాం నామవై శుభాం, తత్ర వానరయూథా
బహూని నివసంతిచ. దృష్టమాత్రాశ్చ తే సర్వే వానరేణ
ధీమతా, అస్యర్క్ష రజసో నిత్యం భవిష్యంతివశానుగాః. అభిషి
చయ రాజాన మారోప్య మహదాననం, ఇత్యాద్యుక్త్వా వా
సుగ్రివజననా త్ప్రాగేవ వానరయూథాని బహూని సంతీ
జ్ఞాయతే. కే తే వానరా ఇత్యాకాంక్షాయా ముచ్యతే. మై
దాదయఇతి తథాహి వాల్మీకి యుద్ధకాండే ౨౮ సర్గే రావణ
ప్రతి శుకః-మైందశ్చ ద్వివిదశ్చోభౌ తాభ్యా నాస్తి సమో
యుధి, బ్రహ్మణా సమనుజ్ఞాతా వమృతప్రాశనా వుభౌఇతి.
తదేవ ద్రఢయన్ వక్ష్యతి సుందరకాండే ౪౯ సర్గే రావణ
ప్రతి హనుమాన్ శ్లో॥ మైందస్య ప్రతియోద్ధారం శంస త ద్వివి
దస్యవా, అమృతప్రాశినా వేతౌ సర్వే వానరసత్తమా. ఇతిచ తేష
వాల్యాదయోః క్షీరాబ్ధిమథనకాలవర్తిత్వం ప్రతీయతే. క్షీరోదధి
మథనకాల శ్చాక్షుష మన్వంతరే ఇతి శ్రీమద్భాగవతే. అపిచ
యుద్ధకాండే ౨౯ సర్గే రావణంప్రతి క్రోధనం నిర్దిశ్య వక్ష్యతి
సారణః శ్లో॥ ఏష గంధర్వకన్యాయా ముత్పన్నః కృష్ణవర్త్మనః,
తథా దైవాసురే యుద్ధేసహాయార్థంది వౌకసామితి దేవాసుర
యుద్ధ కాలికత్వప్రసంగాత్ చిరంతనత్వం సుస్పష్టం క్రోధనస్య. అపి
చోత్తరకాండే "సూర్యోపి స్వసుత స్సైనం నియోజ్య పవనాత్మ

వానరసన్నిధిని సింహాసనమునందు వీనిని గూర్చుండఁబెట్టి పట్టాభిషిక్తుఁజేయుము. ఋక్షరజసుఁడు వానిని జూచినంతనే వారందఱు నీతనికి నిత్యము బరిచర్యచేయువార లగుదురు". ఇది మొదలుగాఁగల వచనములను జెప్పుటచేతను వాలి సుగ్రీవజననమునకంటెఁ బూర్వమునందే వానరయూథములు చాలగనున్నవని తోఁచఁబడును. ఆవానరు లెవరనిన మైందాదులని చెప్పఁబడుచున్నది. వాల్మీకిరామాయణమున యుద్ధకాండమున ౨౮ సర్గమున రావణునిగూర్చి శుకుఁడు చెప్పిన దేమనఁగా "మైందుఁడు ద్వివిదుఁడు నుభయులును బ్రహ్మయానతిని నమృతప్రాశనమును జేసినవారలు. వారితో సమానముగ యుద్ధమును జేయువారు లేరనిచెప్పెను. నావచనమునే దృఢపరచుచు సుందరకాండమున ౪౯ సర్గమున రావణునిగూర్చి హనుమంతుఁడు, "ఓరాజా! మైందునితోగాని ద్వివిదునితోగాని యుద్ధముచేయువానిని జెప్పుము. వా రుభయులు నమృతప్రాశనము చేసినవారలు, వానరోత్తములు నైయున్నవారు." కానవాల్యాదులు క్షీరాబ్ధి మథనకాలికులని తోఁచును. క్షీరోదధిమథనకాలము చాక్షుషమన్వంతరమునం దని భాగవతమున నుదహరింపఁబడియె. మఱియు యుద్ధకాండమున ౨౯ సర్గమున రావణుని నుద్దేశించి క్రోధనుని విషయమై సారణుఁడు చెప్పిన దేమనఁగా 'ఓయీ! ఈక్రోధనుఁడు గంధర్వకన్యకయందు వైశ్వానరునివలన జనియించినవాఁడు. దైవాసురయుద్ధమున దేవతలకు సహాయార్థమై సృజింపఁబడె" నని చెప్పఁబడెను. దైవాసురయుద్ధకాలికులని చెప్పఁబడుటవలన క్రోధనుఁడు చిరంతనుఁడని స్పష్టము. ఇదియునుంగాక ఉత్తరకాండమున సూర్యుఁడు, తనపుత్రుఁడైన సుగ్రీవునకు హనుమంతునిజూపి సకలకృత్యములయందును నీకు హనుమంతుఁడు సహాయుఁడై యుండఁగలఁడని చెప్పి సూర్యుఁడంతరిక్షమును బొందెను.

జాః,కృతేషు వ్యవసాయేషు జగామ సవితాంబర" మిత్యేవం తత్ర
యపతితానా మన్యేషామపి వాలిసుగ్రీవమంత్రిప్రభృతీనాం
హనుమదాదీనామపి సిద్ధం చిరంతనత్వం. తేషాం జన్మ న రా
సాహాయ్యార్థమితివక్తు మయుక్తం వాల్మీకి ౧౭ శ్లో॥ రూపద్రవి
సంపన్నా వశ్విసౌరూపసమ్మితౌ, మైందంచ ద్వివిదంచైవ జ
యామాసతు స్స్వయం. తే సృష్టా బహుసాహస్రాః దశగ్రీ
ధేరతాః" ఇత్యుక్తత్వాత్. తస్మాద్రామసాహాయ్యార్థమేవే
మంతవ్యం అన్యచ్చ రావణదిగ్విజయః కృతయుగ ఏవే త్యుత్త
కాండోక్త్యా నిశ్చీయ్యతే. తథాహి ఉ. కాం. ౧౭ సర్గే సీతా
స్వరూపకథనే శ్రీరామం ప్రతి అగస్త్యోక్తిః "ఏషా వేదవతీనా
పూర్వమాసీత్కృతేయుగే, ఇత్యారభ్య వేదవతీ ధర్షితా రా
ణేనేతి తంశప్త్వాప్రాయోపవేశ మకరోదితి కథయిత్వా తత్ర
శ్లో॥ ప్రవిష్టాయాం హుతాశంతు వేదవత్యాం స రావణః పుష్ప
కం తత్స మారుహ్య పరిచక్రామ మేదినీం, అథాయోధ్యాం
సమాసాద్య రావణోరాక్షసాధిపః, ప్రాహ రాజాన మాసాద్య
యుద్ధం దేహీతి రావణః. అనరణ్యాస్తు సంక్రుద్ధో రాక్షసేంద్ర
మథాబ్రవీత్ - ఇత్యాదినా రావణా యానరణ్యశాపదాన కథా
యాశ్చ ప్రతిపాదనాత్ వాలిసుగ్రీవప్రభృత యస్తత్పూర్వమే
వావతీర్య తత్కాలే యుద్ధకరణసామర్థ్యయుక్తా ఇత్యేత త్సత్యం
అత్రత్య తాదాత్వికానరణ్యనృపతిస్తు శ్రీరామస్య సప్తవింశతితః
పూర్వపురుషఇతి. బాలకాండే ౨౦ సర్గే శ్లో॥ బాణస్య తు

పై శ్లోకములసన్నిధిని పతితములగు నితరశ్లోకములను విచారించినను వాలి సుగ్రీవమంత్రులు మొదలగు హనుమదాదులు ప్రాచీనులగుట సిద్ధము. వారలజననము శ్రీరామసాహాయ్యార్థము కాదనిచెప్పుట యుక్తముకానేరదు. వాల్మీకిరామాయణమున ౧౭ సర్గమున రూపద్రవ్యసంపన్నులగు నశ్వినీకుమారులు మైందద్వివిదులను సృజించిరి. వేనకువేలు వానరులు రావణవధార్థమై సృజింపఁబడిరి. అని గలదు. అందువలన రామసాహాయ్యకొఱ కని తలంచ వలయును.

మఱియు, రావణదిగ్విజయము కృతయుగమునందే యని యుత్తరకాండోక్తిచేత నిశ్చయింపఁబడుచున్నది. ఉత్తరకాండమున ౧౭ సర్గమున సీతాస్వరూపమును నగస్త్యుఁడు శ్రీరామునితో చెప్పుటలో "ఓరాజా! ఈసీత పూర్వము కృతయుగమున వేదవతి యనుపేర నొప్పెను. అది మొదలుకొని రావణునిచే నావేదవతి యవమానింపఁబడి యామె రావణుని శపించి ప్రాయోపవేశమును జేసె"నని చెప్పి పిమ్మట వేదవతి యగ్నిప్రవేశము జేయఁగా నా రావణుఁడు పుష్పకవిమానము నెక్కి భూమినంతయుఁ దిరుగుచు నయోధ్యను బొంది యా యయోధ్యాపురికిఁ బ్రభువగు ననరణ్యుని యుద్ధమునకు రమ్మని పిలువగా నాయనరణ్యుఁడు కోపగించి రావణునిగూర్చి యిట్లు పలికెను. ఇది మొదలుగాఁగల వాక్యములచే రావణునకు శాపమును, అనరణ్యుడిచ్చిన కథ చెప్పబడుచుండుటవలన వాలిసుగ్రీవులు మొదలుగాఁగల వారలు తత్పూర్వమే యవతరించి, యుద్ధకరణసామర్థ్యము గలవా రని చెప్పుట సత్యము

ఆరావణుని కాలమందున్న యనరణ్యుఁడు శ్రీరామచంద్రమూర్తికి నిరువదియేడవ పూర్వపురుషుఁడని తెలియుచున్నది. బాలకాండమున ౨౦ సర్గ

మహాతేజాః అనరణ్యః ప్రతాపవాన్, అనరణ్యాత్ పృథుర్జజ్ఞే
శంకుస్తు పృథోస్సుతః ఇత్యాదినా రామాంతప్రవరదర్శ
దవగంతుం శక్యతే। ఏతేన వాక్యసందర్భేన వాల్యాదయో
వానరా అతి ప్రాచీనా ఏవేతి శ్రీరామేణ సహోత్పన్నా
ఇతి కంఠతః అభిహితం భవతి, దశరథ యజ్ఞానంతరమేవ
వాల్యాదయో జాతా ఇతి కేనాపి వక్తు మశక్యం. తస్మా
ద్రామాయణార్థోపబృంహక దుర్వాసోఽగస్త్యవిశ్వామిత్ర బ్రహ్మా
యన వాసిష్ఠాదిరామాయణావిరోధేన సర్వపురాణసామరస్యేన
సిద్ధాంతః క్రియతే. తథాహి బ్రహ్మాదయో దేవాః దశరథాశ్వ
మేధా త్పూర్వమేవ రావణదిగ్విజయకాలే కృతయుగే రావణ
బాధా మసహమానా క్షీరోదధిం గత్వా శ్రీమహావిష్ణుం స్తుత్వా
తస్మా ద్దశరథపుత్రో భూత్వా రావణం హనిష్యామీతి వర
లబ్ధ్వా పునర్దశరథాశ్వమేధే స్వభాగహరణార్థ మాగతాయ
విష్ణవే పూర్వం విజ్ఞప్తార్థమేవ తత్కాలే విజ్ఞాపయామాసుః. త
థాచ తత్పూర్వమేవోత్పన్నయోః వాలిసుగ్రీవయోః శ్లో॥ వాన
రేంద్రం నరేంద్రాభ మింద్రో వాలిన మూర్జితం, సుగ్రీవం జన
యామాస తపన స్తపతాం వరః- ఇతి ౧౭ సర్గే వానర జన్మవృ
త్తాంతకథనం కిమర్థ మితిచేత్ ఇంద్రపుత్రో వాలీ, సూర్యపుత్ర
స్సుగ్రీవః, వాయుపుత్రో హనుమా, నిత్యాదిప్రకారేణ తేషాం
పిత్రాది నామోల్లేఖనార్థం. శ్రీరామస్య సహాయా భవిష్యంతీతి
చ జ్ఞానార్థంచ ఇతి నకశ్చి ద్విరోధః. ఏతావత్కాలస్య మను

మున "బాణున కనరణ్యుడును, వానికి పృథువును, పృథువునకు త్రిశంకువును,
ఇది మొదలుగాగల ప్రవరదర్శనము రామునిదనుక యున్నదిగాన నైవిషయ
ము తెలిసికొనుటకు శక్యమగును. ఈవాక్య సందర్భముచేతను వాలి మొద
లుగాగల వానరు లందరు అతి ప్రాచీనులేయనియు రామునితోసహా పుట్టలే
దనియు కంఠతః చెప్పబడుచున్నది. దశరథ యజ్ఞానంతరమునందే వాలి
మొదలగు వానరులు పుట్టిరని చెప్పుటకు నెవరికిని శక్యముకానేరదు. ఆకా
రణమువలన రామాయణార్థోపబృంహకములగు దూర్వాసాగస్త్యాది రామాయ
ణముల కవిరోధముగను సర్వపురాణసామరస్యముచే సిద్ధాంతము చేయబడు
చున్నది.

అది యుక్తమే. బ్రహ్మాదిదేవతలు దశరథాశ్వమేధమునకు పూర్వమే
రావణదిగ్విజయకాలమునందే కృతయుగమున రావణుని బాధను సహింపలేని
వారలై పాలకడలికేగి శ్రీమహావిష్ణుని స్తుతించి యావిష్ణువువలన, నేను దశ
రథునకుఁ బుత్రుడనై యవతరించి రావణుని సంహారింపగలనని వరమునుబొంది
తిరిగి దశరథాశ్వమేధమున తమభాగమును స్వీకరించుటకు వచ్చిన విష్ణుమూర్తి
కొఱకు పూర్వము విన్నవించుకొనిన విషయముననే తిరిగి యాకాలమున విన్న
వించుకొనిరి. అట్లయినచో పూర్వమునందె పుట్టిన వాలిసుగ్రీవులకు దేవేం
ద్రుడు రాజతుల్యుడగు, వానరోత్తముడగు వాలిని సృజించెననియు సూ
ర్యుడు సుగ్రీవుని సృజించెననియు ౧౭ సర్గలో వారివారి జన్మవృత్తాంత
మును జెప్పుటయేల యనినచో ఇంద్రపుత్రుడు వాలి, సూర్యపుత్రుడు సుగ్రీ
వుడు, వాయుపుత్రుడు హనుమంతుడు యివ్విధముగ వారల పిత్రాదినామ
ముల యుల్లేఖనముకొఱకును శ్రీరామునికి సహాయార్థము కాగలరని తెలిసి
కొనుటకునని చెప్పిరనిన నేవిరోధములేదు. ఇంత పరిమాణముగల కాలము
మానవులగు మనల కతిదీర్ఘముగ నుండినవప్పటికిని రైవతుడు బ్రహ్మ

[1]ఇక్ష్వాకూణా మిదం తేషాం రాజ్ఞాం వంశే మహాత్మనాం
♦మహదుత్పన్న మాఖ్యానం రామాయణమితి శ్రుతమ్. ౮౦

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
షష్ఠ స్సర్గః.

జానా మస్మాక మతిశీఘ్ర త్వే ప్రదృశ్య మానేపి దైవతస్య బ్రహ్మలోకగమన వినియుక్త కాలవ ద్దైవమానేన అత్యల్పతయైవ భవే దితి సర్వ మనవద్యమ్.

♦ మహదితి శ్లోకస్థ రామాయణ శబ్ద వ్యుత్పత్తిరుచ్యతే। రామాయణంహీదం స్వనామ్నైవ స్వ మాహాత్మ్యం ప్రకటయతి తద్యథా రామ మయతి ప్రాపయతీతి రామాయణం" యద్వా రామః అయ్యతే ప్రాప్యతేఽనేనేతి వా, రామ మయతి ఖ్యాపయతీతి వా, రామకథాం అయతి జ్ఞాపయతీతి వా, రామస్యాయనం స్థానమితి వా, శ్లో॥ "కావ్యం రామాయణం కృత్స్నం సీతాయా శ్చరితం మహది" త్యుక్తత్వా ద్రామాయాః— సీతాయా శ్చరితం ఖ్యాపయతీ తివా, రామాయణం. ఇత్యాదివ్యుత్పత్తిభి శ్శ్రీరామతత్వ జ్ఞాన ప్రతిపాదకం రామాయణమితి సిద్ధమ్. అపిచ తత్పఠన పాఠన మాత్రా చ్ఛ్రీరామచంద్ర సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్య రూప పరమ పురుషార్థ ప్రాప్తి ప్రతిపాద

1. వాల్మీకి. ౫ సర్గ.

౮౦. విశేషమహిమాన్వితు లగు నిక్ష్వాకువంశపు రాజులయొక్క వంశము నందు జనించిన † శ్రీరామచంద్రుని చరిత్రమును దెలుపు శ్రీరామాయణప్రబంధము బ్రహ్మనుగ్రహమున నీలోకమున విస్తరిల్లె.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండయందు
ఆరవసర్గము ముగిసెను.

లోకమునుగూర్చి వెళ్ళుటకు వినియోగింపబడిన కాలమువలె దైవమానముచే నత్యల్పమే యగునని సర్వము నిర్దుష్టము.

† మహదను శ్లోకమునందుఁగల రామాయణశబ్ద వ్యుత్పత్తి వ్రాయఁబడుచున్నది. ఈరామాయణము, తన పేరుచేతనే; తన మాహాత్మ్యమును వెల్లడించుచున్నది. ఎట్లన? శ్రీరాముని బొందింపఁజేయుచున్నది గాన రామాయణము. రామాయణచే శ్రీరాముఁడు పొందఁబడుచున్నాఁడు గాన రామాయణము. శ్రీరాముని జెప్పుచున్నది కాన రామాయణము. శ్రీరామకథను జ్ఞాపనచేయుచున్నది కాన రామాయణము. రామునకు స్థానము కావున రామాయణము. రామాయణమునందంతటను సీతావృత్తాంతము చెప్పఁబడియున్నది. అన యుండుటచే రామాయాః=సీతయొక్క చరిత్రమును, అయతి= తెలియఁజేయుచున్నది కావున రామాయణము. ఇవి మొదలుగాగల వ్యుత్పత్తులచే శ్రీరామతత్వజ్ఞానమును బ్రతిపాదించునది రామాయణమని సిద్ధము. మఱియు రామాయణమును జదువుటచేతను, చదివించుటచేతను శ్రీరామచంద్రునియొక్క సాలోక్య, సామీప్య, సారూప్య, సాయుజ్యములను పరమ పురుషార్థములను గలిగించునది యనుటచే రామాయణము మోక్షఫలదమని సుస్పష్టము. మఱియు, ఎవ్వాఁడు రామాయణమునందలి శ్లోకపాదమును

సప్తమసర్గః

1తదిదం వర్తయిష్యావ సంగ్రహాత్సర్వమూదితః,
ధర్మకామార్థసహితం శ్రోతవ్య మనసూయయా. ౧
2♦.కోసలో నామ ముదితస్ఫీతో జనపదో మహాన్,
నివిష్ట స్సరయూతీరే ప్రభూత ధన ధాన్యవాన్. ౨

నా ద్విదితమేవ నిశ్శ్రేయస సాధన ద్వార రూపత్వం రామాయణస్య॥ తథాహి శ్లో॥ శ్రుణ్వన్ రామాయణం భక్త్యా యః పాదం పద మేవ వా సయాతి బ్రహ్మణః స్థానం బ్రహ్మణా పూజ్యతే సదా" ఇత్యాది పరశ్శత వచన దర్శనా ద్రామాయణ శ్రవణాదేవ మోక్షప్రాప్తిః॥

♦ కోసలఇత్యత్ర- ఉత్తరకోసలాః దక్షిణకోసలా ఇతి ద్వివిధాః కోసలాః తత్రాద్యానాం రాజధానీ అయోధ్యా (Oudh) ఔధ్. ద్వితీయానాన్తు (Gujarat) గుజరాత్ అన్తర్గతకుశస్థలీ సాచగంగాయాః దక్షిణతో (Nagpur) నాగపూర్ ప్రదేశాన్తరే విద్యతే, పూర్వం రామరాజ్యకాలే సరయ్వాశ్చోత్తరే కౌసల్యాపిత్రా భానుమన్తేన పరిపాలితా దేశా ఉత్తరకోసలా ఇత్యుచ్యన్తే. తత్కాలేఽయోధ్యా దక్షిణకోసలేష్వాసీత్. తదుత్తరకోసలా భారతకాలఏవ గౌడదేశా ఇత్యాసన్ తస్యప్రధానం నగరం శ్రావస్తి భారతకాలే గంగాయా దక్షిణ

---

1. నానారామాయణసారః. 2. వాల్మీకి ౫ స.

ఏడవ వర్గము.

౧.౨. *బ్రహ్మసంగ్రహమువలన బయలువెడలి చతుర్విధ పురుషార్థములను గలిగించు నీరామాయణమును మేము నిమిత్తమాత్రులమై వ్యాపింపఁ జేయుచు సంగ్రహముగా నాదినుండి చెప్పుచున్నారము. ధర్మార్థ కామములను పురుషార్థములు లభించును. కావున ననూయలేక విన వలయును. సంతోషయుతులగు జనులతో నిండినదియును, సమృద్ధము నగు కోసల మను దేశము ధనధాన్యములచేఁ దులఁ దూఁగుచు సరయూనదీతీరమున నుండెను.

గాని యొకపదమునుగాని భక్తితోఁ జదువుచున్నాఁడో వాఁడు బ్రహ్మస్థానమును జేరి యచ్చోట బ్రహ్మదేవునిచేఁ బూజింపఁబడుచున్నాఁడు." అను నట్టి ప్రమాణములు వేనవేలుగలవు. కావున రామాయణము నొకమాఱు చదివినంతమాత్రముననే మోక్షము చేకూరును.

* కోసలదేశములు. ఉత్తరకోసలములు, దక్షిణకోసలములు అని రెండువిధములు. అందుత్తరకోసలములకు ముఖ్యపట్టనమయోధ్య (Oudh) ఔధ్. దక్షిణకోసల దేశీయులకు గుజరాత్‌లోఁజేరిన కుశస్థలి రాజధాని యగుచున్నది. అయ్యది గంగానదీ దక్షిణతీరమున (Nagpur) నాగపూర్ ప్రదేశములయందుఁ గలదు. పూర్వము శ్రీరాముఁడు రాజ్యమును పరిపాలించు సమయమున సరయూనదియొక్క యుత్తరతీరమున కౌసల్యతండ్రియగు భానుమంతునిచేఁ బరిపాలింపబడుచున్న దేశ ముత్తరకోసల యనఁబడుచుండెను. ఆయుత్తరకోసలదేశమే; భారత కాలమున గౌడదేశమాయెను. దానికి ముఖ్యపట్టనము శ్రావస్తినగరము. భారత కాలమున గంగానదీయొక్క దక్షిణ

అయోధ్యానామ నగరీ తత్రాసీ ల్లోకవిశ్రుతా,

మనునా మానవేంద్రేణ యా పురీ నిర్మితా స్వయం. ౩

ఆయతా దశచ ద్వేచ యోజనాని మహాపురీ,

శ్రీమతీ త్రీణి విస్తీర్ణా సువిభక్త మహాపథా. ౪

రాజమార్గేణ మహతా సువిభక్తేన శోభితా,

ముక్త పుష్పావకీర్ణేన జలసిక్తేన నిత్యశః. ౫

[1]నాయోధ్యా శక్యతే యస్మాదయోధ్యాహి తతో విదుః. ౫½

[2]తాంతు రాజా దశరథో మహారాష్ట్రవివర్ధనః. ౬

పురీ మావాసయామాస దివం దేవపతి ర్యథా. ౬½

[3]వివస్వంతం సమారభ్య యావ ద్దశరథోఽభవత్, ౭

ద్విషష్టి పూరుషో జ్ఞేయ శ్లాఘ్య శ్శుద్ధో గుణోత్తరః. ౭½

వివస్వా న్మను రిక్ష్వాకుః కకుత్ స్థో రఘురి త్యమీ. ౮

మహాప్రభావ సంపన్నాః పంచ వంశ విశేషకాః. ౮½

ఏవం శ్లాఘ్యే మహావంశే జాతో దశరథో నృపః. ౯

కోసలేశసుతా మోఢుం నిశ్చికాయ గుణాన్వితాం. ౯½

తో విద్యమాన కోసలాన్నిమిత్తీకృత్య పూర్వాం దక్షిణకోసలా ఇతి ప్రసిద్ధం రాజ్యం ఉత్తరకోసలా ఇతి వ్యవహారః.

---

1. స్కాందే వైష్ణవీఖండే అయోధ్యా మహాత్మ్యే ౧ అధ్యా.
2. వాల్మీకి. ౫ స. 3. శ్రీరామభాగవతే కల్యాణ ఖండే. ౧ అ

౩-౪-౫-౫½. అందు లోకములందెల్లఁ బ్రఖ్యాతికెక్కిన యయోధ్య యను నగరంబొకటి భాసిల్లుచుండెను. పూర్వమునం దెల్లమానవులకు నాథుండై నెగడిన వైవస్వతమనువు స్వసంకల్పమున నాపురిని నిర్మించుచుండెను. పండ్రెండామడల పొడవు, మూఁడామడలు వెడల్పుం గలిగి గుప్పురం బనేక వీథులతో చక్కఁగ నేరవేర్పఁబడి మూఁడు పెద్దమార్గములు కలదియు, పరిమళార్థము వికసించిన పుష్పములచేఁ జల్లఁబడినదియుఁ జల్లదనమునకు నీటిచేఁ దడుపఁబడిన వీథులుకలదియునై యుండెను. యుద్ధముచేసి జయించుటకు శక్యము కానిదికావున నయోధ్య యని యాపట్టణమునకు పేరుగల్గెను,

౬-౬½. ధర్మమునఁ బ్రాప్యులకంటె నెక్కుడుగా రాజ్యమును వృద్ధిఁజేసి జనుల పరిపాలించిన దశరథమహారాజు పేరటి క్షత్రియుఁడు దేవేంద్రుఁడు స్వర్గమందువలె యానగరిని సౌఖ్యముగ వసించియుండెను.

౭-౭½. సూర్యుఁడు మొదలుకొని దశరథునివరకు గణనఁజేయఁగా నాదశరథుఁడు అఱువదిరెండవ పురుషుఁడని తెలియవలయును. అతఁడు గుణాధికుఁడును బరిశుద్ధుఁడును శ్లాఘ్యుఁడునై యుండెను.

౮-౮½. సూర్యుఁడు, మనువు, ఇక్ష్వాకువు, కకుత్స్థుఁడు రఘువు, వీరైదుగురును మహాప్రభావము గలవారును వంశవర్ధకులు నయియుండిరి.

౯-౯½. ఇవ్విధముగ శ్లాఘింపఁదగిన యామహావంశమున దశరథుఁడు జనించి యభివృద్ధినొందుచుండ నారాజన్యునకుఁ గోసలరాజు తనకొమరితనీయ సమకట్టఁగా నాదశరథుఁ శుభలక్షణములుగల కౌసల్యను బరిణము చేసికొనుటకు నిశ్చయించెను. (ఇంతలో)

తీరముననున్న కోసలదేశము ననుసరించి పూర్వ దక్షిణకోసలము యిప్పుడు ఉత్తరకోసల మాయెను.

1చోదితో నారదేనాథ లంకాయాం రావణః ఖలః. ౧౦
కౌసల్యాయాం దశరథా జ్జాతో మాం స హనిష్యతి. ౧౦½
ఇతి నిశ్చిత్య భీభ్రాంతిసందేహైః పరివారితః. ౧౧
కౌసల్యోద్వాహాంత రాయ మియేషా చరితుం తదా. ౧౧½
రావణః కోసలపతిం గ త్వోవాచ మయాసహ. ౧౨

యుద్ధం కురుష్వ యద్యస్తి శక్తి ర్నోచే త్సుతాం తవ,
దద స్వేతి వద త్యస్మిన్ రాజా భీత స్సుతాం దదౌ. ౧౩
పేటికాయాం హిరణ్మయ్యాం కౌసల్యాం వి నివేశ్య చ. ౧౩½
తదా ప్రతిజ్ఞాం సా కన్యా చేమాం కృతవతీ సతీ, ౧౪
యదా స్పృశతి మే భర్తా తదో ద్ఘాట్యేత పేటికా,
అన్యేషాం పేటికాం భేత్తుం న శక్యమితి భామినీ. ౧౫
రావణ స్తాం సమానీయ సాగరే వరుణాలయే,
చర న్తీం మకరీం పేట్యాః పాలనాయ నియుజ్య చ. ౧౬
2గత్వాఽయోధ్యాం దశరథం హంతుకామో నిరీక్షతే. ౧౬½
స కదాచి ద్దశరథ స్సాకేతే సరయూ జలే. ౧౭
నౌకా స్థో జలజాం క్రీడాం చక్రే వై మంత్రి బంధుభిః. ౧౭½
నిశాయాం సేనయా యుక్త స్తతో మాగధ వందిభిః. ౧౮
రత్న దీప ప్రకాశై శ్చ ననృతు ర్వారయోషితః. ౧౮½

---

1. నానారామాయణసారః.
2. ఆనందరా॥సారకాం ౪ స.

౧౦-౧౧½. కౌసల్యాదశరథుల వివాహవృత్తాంతమును నారదుఁడు చెప్పఁగా రావణుఁడువిని యాకౌసల్యాదశరథులకు జనించినవాఁడు తనను జంపునని పూర్వము సనత్కుమారునివలన వినియున్నందున భయభ్రాంతి సందేహములతోఁగూడి కౌసల్యా దశరథుల వివాహమున కంతరాయము జేయ నిశ్చయించెను.

౧౨-౧౩-౧౩½. రావణుఁడు కోసలరాజునొద్ద కేగి యోరాజా! నీకు శక్తి యున్నచో నాతోడ యుద్ధమును జేయుము. లేనిచో నీకొమరిత నీయుమని యనఁగా నారాజు భయపడినవాఁడై తనకుమార్తె నొక బంగరుపెట్టియయందుంచి రావణున కిచ్చెను.

౧౪-౧౫-౧౬-౧౬½. ఆసమయమునఁ గౌసల్య యిట్లు ప్రతినయొనర్చెను. "నాకు భర్త కానున్న దశరథుఁడనువాఁ డీపేటికను స్పృశించిన యెడల నప్పుడీ పెట్టె తెరువఁబడును. ఇతరులీ పేటికను తెరువం జాలరు" అనిచెప్పి పెట్టియలో ప్రవేశించెను. రావణుఁ డాపేటికను దీసుకపోయి సముద్రమునుచేరి యందు సంచరించు హింసికయను మకరి నా పేటికను గాపాడుచుండుమని చెప్పి యామకరి కప్పగించి సంతోషతోఁగూడినవాఁడై యయోధ్యాపురి కేగి దశరథుని జంపుటకు సమయమెప్పుడని నిరీక్షించుచుండెను.

౧౭-౧౮½. ఒకప్పుడు దశరథుఁడు సరయూనదిలో నావనెక్కి మంత్రుల తోడను రాత్రి రత్నదీపప్రకాశమున జలక్రీడా మహోత్సవము సలుపుచుండెను. ఆసమయమున వందిమాగధులు పొగడుచుండిరి వారకాంతలు నాట్యమాడుచుండిరి.

తస్మిన్కాలే తు లంకాయాం విధిం పప్రచ్ఛ రావణః. ౧౯
బ్రహ్మ
పంచమేహాని లగ్నస్య రాజ్ఞో దశరథస్య హి. ౧౯½
దివసో నిశ్చితో విప్రైః కోసలాఖ్యే రావణ. ౨౦
తద్విధే ర్వచనం శ్రుత్వా పుష్పకస్థో దశాననః. ౨౦½
తస్మిన్ కాలే సుమంత్రేణ నౌకయా సరయూజలే. ౨౧
విహరంతం పరిజ్ఞాత్వాఽపాతయ న్నావి పర్వతం. ౨౧½
తదా సర్వే మృతా స్తత్రసరయ్వా నిర్మలే జలే. ౨౨
సుమన్త్రాజసుతౌ నౌకా ఖండౌ పాశ్య సు రక్షితౌ. ౨౨½
దైవయోగా ద్దశరథో జీవిత్వా మంత్రిణా సహ. ౨౩
గంగా ప్రవాహ వేగేన సముద్రద్వీప మావిశత్. ౨౩½
తద్దైవ పేటికాపాలాం మకరీం యుద్ధకామ్యయా. ౨౪
ఆగతో మకరః కశ్చి దాహ్వాయ తాన్ గతా సతీ. ౨౪½
నిక్షిప్య పేటికాం ద్వీపే తే నాయుద్ధ్యత దూరతః. ౨౫
సాతు దైవా ద్విసస్మార పేటికాం ద్వీపసంస్థితామ్. ౨౫½
మకర స్త్విందరేవా సా తథా కృత్వా తిరోహితః. ౨౬
స్వస్వ రూపేణ చాగత్య సుమన్త్రాజ సుతా న్తికం,
నృపం సం చోదయామాస పేటికా స్పర్శనాయ చ. ౨౭
నృప స్తాం పేటికాం స్పృష్ట్వా ఘాట్యా న్త స్సంస్థితాం సతీం,
కౌసల్యాం వీక్ష్య చ జ్ఞాత్వా వృత్తం సర్వం సు విస్మితః ౨౮
ఏతస్మిన్న న్తరే దేవా నారదాద్యా మహర్షయః. ౨౮½

౧౯-౨౦½. అక్కాలముననే లంకలో రావణుఁడు బ్రహ్మదేవుని కౌసల్యా దశరథులకు వివాహలగ్న మెప్పుడని యడుగ నాబ్రహ్మ నేటికైదవ దినమున నని చెప్ప వెంటనే పుష్పకము నెక్కి దానవుఁ డయోధ్య కు చేరెను.

౨౧. ఆసమయమున సుమంత్రునితోఁగూడ సరయూజలమున దశరథుఁడు నావికావిహారముఁ జేయుచున్నట్లుగా రావణుఁడు దెలిసికొని యొ కానొక పర్వతమును నానావయందుఁ బడవేసెను.

౨౧-౨౨½. దానిచేనానావలోని వారెల్లరు సరయూనదీ నిర్మలజలమునందు మునిఁగిపోయిరి. దశరథ సుమంత్రులుమాత్ర మొకానొక నౌకాఖం డము నాధారముగాఁ జేసికొని బ్రతికిరి.

౨౩-౨౩½. దైవవశమున దశరథుఁడు సుమంత్రునితోఁగూడ జీవించియుండి యే సరయూప్రవాహముద్వారా గంగాప్రవాహములోఁబడి తద్వా రా సముద్రమున నొక దీవిని జేరెను.

౨౪-౨౫½. కౌసల్యను పేటికయం దుంచి రావణుఁడు సముద్రములోని మొసలి కీయఁగా నది యాపేటికను నోటఁగఱచుకొని సముద్రము లో విహరించుచుండఁగా మఱియొక మకరివచ్చి యాపేటికను ధరిం చియున్న మకరిని యుద్ధమునకుఁ బిల్వఁగా నది యాపేటిక నొకా నొక ద్వీపము నుండి యన్యమకరితో యుద్ధముచేయుటకు వెళ్ళి తీరముననుంచిన పేటికసంగతి నామకరి దైవవశమున మఱచిపోయెను. ఆపేటికయున్న ద్వీపముననే దశరథుఁడు సుమంత్రునితోఁ జేరెను.

౨౬-౨౭-౨౮½. ఆమకరమిందుఁడే. కార్యార్థమట్లయ్యెను. అతఁ డట్లొ నర్చి యంతర్హితుఁడై నిజరూపమున దశరథ సుమంత్రులయొద్దకు వచ్చి దశరథుని పేటికను స్పృశింపుమని ప్రేరేపించెను. దశరథుఁ డాపే టికను స్పృశింపగనే యయ్యది తెరువఁబడెను. అందున్న కౌసల్యం

తస్మిన్ ముహూర్తే కౌసల్యా మానాయ్యచ నృపాంతికం. ౨౮
తయో ర్బ్రహ్మాదయో దేవాః కృత్వా కల్యాణ ముత్తమమ్. ౨౯
$ యథావత్ప్రేటికాయాం తౌ దంపతీచ సుమంత్రికం. ౩౦
నిధాయ స్థాపయిత్వా తే నిజధామ యయు స్సురాః. ౩౦½
♦ వివాహకాలే బ్రహ్మోక్తి మోం ప్రతిష్ఠేతి రావణః. ౩౧
శ్రుత్వాశంక్య చ పృష్ట్వాచ జ్ఞాత్వా కారణ మాంతరం. ౩౧½

$ యథావదితి- అథాత్ర రావణ ఇత్యారభ్య యథావదిత్యన్తేన ప్రతిపాదిత కౌసల్యా వృత్తాన్తవిషయే గ్రంథాన్తరే ష్వప్యేవం పరిదృశ్యతే తథాహి కౌసల్యా-నామ ఉత్తర కోసలాధీశస్య భానుమత స్తనయా కదాచి దియ ముద్యానవనే విహరన్తీ మృగయా పరిశ్రాన్త విశ్రాన్త్యై గచ్ఛన్తం దశరథం దృష్ట్వా సఖీముఖేన తం జ్ఞాత్వా వవృణే.

సోఽపి దశరథ స్తాం దృష్ట్వా కోసలరాజ తనయేతి కతిపయై ర్లక్షణై ర్విజ్ఞాయ తామభిలషన్ స్వపోష్యమాణ శుకముఖేనైవ స్వీయోదన్తం కౌసల్యాయై ప్రేషయామాస సాపి స్వసమ్మతిం శుకాయన్యవేదయత్ తత్సర్వం విజ్ఞాయ భానుమాన్ కౌసల్యాం దశథాయెవ దాతుంనిశ్చికాయ కాలాన్తరే వక్ష్యమాణయా రీత్యా తయోర్వివాహస్సమజని.

♦ వివాహకాలేతి- అత్రైకస్యాపి దేవతా యుగపదనేకత్వ ప్రతిపత్తి స్సంభవతి యథా ఋగ్వేదే మహిమాన ఏవైషా

గని యామెను వృత్తాంతము నంతయు విచారించి యాశ్చర్యము నొందెను. ఇంతలో నారదుఁడు మున్నగు దేవర్షులచటికివచ్చిరి.

౨౮-౨౯. ఆముహూర్తమునఁ గౌసల్యను రాజసమీపమును బొందించి యాబ్రహ్మాది దేవతలు వారిద్వరకును వివాహమును జరిపిరి.

౩౦-౩౦½. ♦ ఇట్లు బ్రహ్మాదులు వచ్చి కౌసల్యా దశరథులకు వివాహము జరిపి యాదంపతులను, సుమంత్రుని బూర్వమువలె నాపేటికయం దుంచి మూసివేసి యాదేవతలు తమలోకమున కేగిరి.

౩౧-౩౧½. * అట్లు వివాహము చేయుచున్నప్పుడు 'ఓంప్రతిష్ఠ' అను నాశీర్వాక్యమును యాజ్ఞీకము చేయించుచున్న బ్రహ్మ పలుకఁగా

♦ యథావదను శ్లోకవ్యాఖ్యానము:— "అథాత్ర రావణః" అను శ్లోకము మొదలు "యథావత్ప్రేటికాయాం" అను శ్లోకమువరకుఁగల కౌసల్యా వృత్తాంత విషయమున గ్రంథాంతరములయందు నిట్లుగలదు. "కౌసల్య యను నామె యుత్తరకోసలాధీశుఁడగు భానుమంతుని పుత్రిక. ఒకప్పుడీయమ తన యుద్యానవనమున విహరించుచు వేటాడి యలసి విశ్రాంతినొందుటకై వెళ్ళుచున్న దశరథునిఁజూచి యాతనివృత్తాంతము నంతయు సఖీముఖంబున నెఱిఁగి యాతనిఁ బ్రేమించెను.

దశరథుఁడు ఆమెనుజూచి కొన్నిలక్షణములచేఁ గోసలరాజతనయ యని తెలిసిని యామెను బ్రేమించి తన పెంపుడు చిలుకచేఁ దన వృత్తాంతమునుఁ గౌసల్యకుఁ బంపెను. ఆమెయుఁ దనసమ్మతినిఁ జిలుకకుఁజెప్పెను. ఇది యంతయుఁ దెలిసికొని భానుమంతుఁడు తనకూతును దశరథున కిచ్చుటుల నిశ్చయించెను. కాలాంతరమునఁ జెప్పఁబోవురీతిని వారికి వివాహము జరిగెను.

* ఒకేదేవత యొకేపర్యాయము, అనేకస్థలములయందుండుట సంభవింపవచ్చును. ముప్పదిమువ్వురే దేవతలు (అష్టవసువులు, ఏకాదశరుద్రులు,

దంపతీహననే పుత్రః కథం స్యాన్నహి మే మృతిః. ౩౧
భావీ త్యాలోచ్య తౌ హంతు ముద్యుంజానో బభూవహ. ౩౧½
ఉభయో రభవ ద్యుద్ధం తుములం తత్ర చైవహి. ౩౨
బ్రహ్మాదయ స్త్రయో ర్భావ్యం కథయిత్వా న్యవారయన్. ౩౨½
తతో రక్షోపతౌ యాతే దైవా ద్గృధ్రి స్సఖా భవత్. ౩౩
♦యువా మయోధ్యాం నిన్యేయ మిత్యుక్త్వాంచజటాయుషా ౩౩½

మేతే త్రియస్త్రింశ త్త్వే దేవతా' ఇతి. శ్రీమచ్ఛంకరవ్యాఖ్యా ఏషాం త్రియస్త్రింశద్దేవతానాం అష్టౌ వసవః- ఏకాదశ రుద్రాః ద్వాదశాదిత్యాః- ఇంద్రః ప్రజాపతిశ్చేతి త్రియస్త్రింశద్దేవాః తథాచ మహాభారతే శ్లో॥ ఆత్మనాం వై సహస్రాణి బహూని భరతర్షభ, కుర్యా ద్యోగీ బలంప్రాప్య తైశ్చ సర్వై ర్మహీం చరేత్. ప్రాప్నుయా ద్విషయాన్ కైశ్చిత్ కశ్చి దుగ్రం తపశ్చరేత్, సంక్షిపేచ్చ పున స్తాని సూర్యో రశ్మిగణానివ. ఇత్యే వంజాతీయతాప్రాప్తాణిమాద్యైశ్వర్యాణాం యోగినా మపియు గప దనేకశరీరయోగం దర్శయతి కిము వక్తవ్య మాజాన సిద్ధానాం దేవానాం.

♦ యువామితిశ్లోకస్థ జటాయు ర్నామ ఆరుణస్య పుత్రః అరుణస్తు కశ్యపర్షే ర్జాయాయా వినతాయాః పుత్రః మహావిష్ణు వాహనభూతస్య గరుడస్య జ్యేష్ఠో భ్రాతా భా॥ఆ॥ 68-40 తస్యారుణస్య భార్యాహి తామ్రాయాః పుత్రీశ్యేనీ, తత్పుత్రౌ

రావణుని గృహమందు బ్రహ్మ ముఖమునుండియు నావచనము రాఁగా రావణుఁడు విని సందేహించి తన పురోహితుఁడగు బ్రహ్మ నడిగి కారణమును దెలిసికొని యాదంపతులను జంపుటకు నిశ్చయించుకొని వారిని జంపినచో వారికిఁ బుత్రుఁడే యసంభవముగాన నాపుత్రునివలన తనకు మృతికలుగుట యసంభవమగునని యాలోచించి వారిని జంపుటకు నచటికు వెళ్ళుటకు ప్రయత్నించెను.

౩౨-౩౨½. అట్లు రావణుఁడు వెళ్ళి పెట్టెను తెఱవగా నారావణ దశరథులకు నచట సంకులయుద్ధము జరుగఁగా బ్రహ్మాదిదేవతలు వారిని మంచిమాటలతో నివారించిరి.

౩౩-౩౩½. ♦పిమ్మట రావణుఁడు వెళ్లిపోఁగా నచటికి దైవవశముచే వచ్చిన

ద్వాదశాదిత్యులు, ఇంద్రుఁడు ప్రజాపతి) వీరివిభూతులే సర్వదేవతలని బుగ్వేదమునఁ జెప్పఁబడెనని దీనికి శ్రీమచ్ఛంకరవ్యాఖ్యానము.॥

అవ్విధనిమననే మహాభారతమునందును ఒకానొక యోగి యనేకసహస్రరూపములను ధరించి యాయాత్మలతో భూమియందు సంచరించుననియు, గొన్నిరూపములతో భోగముల ననుభవించుచుండుననియు, మఱికొన్ని దేహములతో నుగ్రమగు తపస్సును జేయుననియు, నొకేకాలమునందు యోగీశ్వరుఁ డనేకరూపములతో ననేక కార్యములనుజేసి తిరిగి సూర్యుఁడు తన కిరణసముదాయమును మరలించినట్లు నొకేపర్యాయు మాశరీరములనెల్ల మరలించునని యుఁ జెప్పఁబడినందున నణిమాద్యైశ్వర్యముగల యోగులకు నొకేపర్యాయ మనేక శరీరసంబంధమును స్మృతులు చూపుచుండ నాజానసిద్ధులగు దేవతలొకేకాలమునం దనేకరూపములను ధరించుటలో నాశ్చర్యమేమియని భావము. కాన బ్రహ్మదేవుఁడు బ్రహ్మలోకమునందును రావణుని గృహమునందును దశరథ వివాహస్థలమునందు నొకేపర్యాయము అనేకరూపములతో నుండవచ్చును అని పర్యవసానము.

♦ యువామను శ్లోకమునందున్న జటాయువు అనూరుని పుత్రుఁడు.

ఖగరాజం కరిష్యామి త్వామి త్యజసుతోఽబ్రవీత్. ౩౫

స్వప్రభు ర్భవితాచేతి గరుత్మా నుపేక్షితః. ౩౫½

తత స్సాకేత మగమ త్పక్షియానేన వై ప్రభుః, ౩౬

తయా గృహే మోదమాన స్సాగ్నిరగ్ని క్రియాశ్చరన్. ౩౬½

¹కోసలం చోత్తరం చాపి స్వీకృత్య శ్వశురాజ్ఞయా, ౩౭

[1]యథా మను ర్మహాతేజా లోకస్య పరిరక్షితా,

తథా దశరథో రాజా వసుం జగ దపాలయత్. ౩౮

రథికానాం దశానాంచ బలా ద్దశరథోఽభవత్,

జటాయు రథవత్త్వాచ్చ సవై దశరథ స్స్మృతః. ౩౯

దశది క్ష్వప్రతిహతరథగత్యా బభూవ సః. ౩౯½

సంపాతిర్జటాయుశ్చ. భా। ఆ। 67-74. పతౌ కామరూపిణౌ, నిశాకరనామ్నః మహర్షే స్సనిధే బాల్యే బ్రహ్మచారిణౌ వేద మధీయాతాం కార్యావసరేషు మనుష్యాది రూప ధారిణౌ అభూతాం ఇతరస్మిన్ కాలే పక్షిరూపిణౌ వాస్తాం॥ వాల్మీ। రా॥ కిష్కిం॥ 62 స.

¹ కోసలేతి- కౌసల్యావివాహకాలే కోసలరాజేన జామాత్రే దశరథాయ అర్ధరాజ్యప్రదానేన అయం దశరథోఽప్యుభయ కోసలరాజ ఇతి వక్తుం యుక్తమేవ.

---

1. వాల్మీకి. ౭ స.

జటాయువు స్నేహితుఁడయ్యెను. మిమ్ముల నయోధ్యకుఁ దీసికొని వెళ్లెదనని జటాయువును, నిన్ను పక్షిరాజునుగాఁ జేయుదునని దశరథుఁడును బరస్పరము ప్రతినఁజేసికొనిరి. తమకుఁ బ్రభువగు శ్రీమహావిష్ణువు రాగలఁడని గరుత్మంతుఁడును నుపేక్షించెను.

౩౬-౩౬½. అటుపిమ్మట జటాయువుచే నయోధ్యాపురిని బొందింపఁబడినవాఁడై దశరథుఁడు కౌసల్యతోఁగూడి స్వగృహమున సంతసముతో నగ్నిష్టోమాది శ్రౌతకార్యములను జేయుచుండెను.

౩౭-౩౮. * ఆదశరథుఁడు శ్వశురుని యానతిచే దక్షిణకోసలమును స్వీకరించి మహాతేజస్కుఁడగు మనువువలె జగమునుఁ బరిపాలించెను.

౩౯-౩౯½. పదుగురు రథికులబలముగలవాఁ డగుటవలనను, లేక దశముఅనఁగాఁ బక్షి- జటాయువు అని యర్థము; జటాయువు రథముగాఁ గలవాఁ డగుటవలనను, లేక పదిదిక్కులయం దప్రతిహత రథగమనముగలవాఁ

అనూరుఁడు కశ్యపమహర్షి భార్యయగు వినతానందనుఁడు. విష్ణువాహనభూతుఁడగు గరుఁడుని యన్నగారు. అని భారతమున నారణ్యపర్వమున 66 సర్గయందు 40 శ్లోకమునఁ గలదు. ఆయనూరుని భార్య తామ్రపుత్రి యగుశ్యేని యను నామె. వారిరువురి పుత్రులు సంపాతి, జటాయువు, అనువారలు. భా॥ ఆది॥ 67-74. వీరు కామరూపులు. బాల్యమున బ్రహ్మచారులై నిశాకరుఁడను మహర్షియొద్ద వేదముఁ జదివిరి. పనియున్నపుడు మనుష్యరూపములను సైతము ధరించుచుండిరి. ఇతర సమయములయందుఁ బక్షిరూపులై యుండిరి అని వాల్మీకి రామాయణమునఁ గిష్కింధాకాండమున 62 సర్గయందుఁ గలదు.

* కౌసల్యావివాహకాలమునఁ గోసలరాజు తనయల్లుఁడైన దశరథుని కర్ధరాజ్యము నిచ్చుటచేత నీ దశరథుఁడును దక్షిణోత్తరోభయ కోసల రాజని చెప్పుట యుక్తమే.

స్వకర్మనిరతా నిత్యం బ్రాహ్మణా విజితేంద్రియాః ౪౦
నాషడంగవిదత్రాసీ న్నావ్రతో నాఽసహస్రదః. ౪౦½
క్షత్రం బ్రహ్మముఖం చాసీ ద్వైశ్యాః క్షత్రమనువ్రతాః. ౪౧
శూద్రాః స్వధర్మనిరతా స్త్రీన్ వర్ణా నుపచారిణః. ౪౧½
అష్టౌ బభూవు ర్వీరస్య తస్యాఽమాత్యా యశస్వినః, ౪౨
శుచయ శ్చానురక్తాశ్చ రాజకృత్యేషు నిత్యశః. ౪౨½
ధృష్టి ర్జయంతో విజయ స్సిద్ధార్థో హ్యర్థసాధకః, ౪౩
అశోకో మంత్రపాలశ్చ సుమంత్ర శ్చాష్టమో ఽభవత్. ౪౩½
ఋత్విజౌ ద్వా వభిమతౌ తస్యాస్తా మృషిసత్తమౌ, ౪౪
* వసిష్ఠో వామదేవశ్చ మంత్రిణశ్చ తథాపరే. ౪౪½

---

* వసిష్ఠేతి- వసిష్ఠోత్పత్తి రుక్తా మత్స్యపురాణే ౨౦౦ అధ్యాయే శ్లో॥ ఏతస్మి న్నేవ కాలేతు మిత్రశ్చ వరుణ స్తథా, బదర్యాశ్రమ మాసాద్య తప స్తేపతు రవ్యయం. ఊర్వశీతు వరారోహా కుర్వతీ కుసుమోచ్చయం, తపస్యతో స్తయోర్వీర్య మస్ఖలచ్చ మృగాసనే. స్కన్నం రేత స్తతో దృష్ట్వా పాపభీతౌ పరస్పరం, చక్రతుః కలశే శుక్రం తోయపూర్ణే మనోరమే. తయోః ఋషివరౌ జాతౌ తేజసా ఽప్రతిమౌ భువి, వసిష్ఠ శ్చాప్యగ స్త్యశ్చ మిత్రావరుణయో స్సుతౌ. వసిష్ఠస్తూపమే యాథ భగినీం నారదస్యతు, అరుంధతీం వరారోహా తస్యాం శక్తి మజీజనత్ ఇతి.

దగుటవలనను దశరథుఁడను సార్థకమగు నామము గలవాఁడయ్యెను.

౪౦-౪౦½. ఆపురంబునఁ గల బ్రాహ్మణు లెల్లరు తమతమ నిత్యకర్మానుష్ఠానములఁ దత్పరులై యింద్రియముల జయించి విలసిల్లుచుండిరి. ఈ సాకేతనగరమున శిక్షాదిషడంగముల నెఱుఁగనివాఁడును, చాంద్రాయణాదివ్రతహీనుఁడును వేలకొలదిగా నొసంగనివాఁడును లేఁడు.

౪౧-౪౧½. ఆనగరమునందలి బ్రాహ్మ క్షత్రియ వైశ్యశూద్రులు తమ తమ ధర్మములందు నిరతులై యుండిరి. పైవర్ణములవారికిఁ గ్రిందివర్ణముల వా రుచితగౌరవము లొసంగుచుండిరి.

౪౨-౪౨½. పరాక్రమశాలియగు నా దశరథునకు స్వామిద్రోహచింతలేని వారు, తమకార్యమును విడిచి రాజకార్యమునందే సర్వదా నిమగ్నులు కీర్తిమంతులు నగు నెనమండ్రు మంత్రు లుండిరి.

౪౩-౪౩½. ఆరాజశ్రేష్ఠునకు ధృష్టి- జయంతుఁడు- విజయుఁడు- సిద్ధార్థుఁడు నర్థసాధకుఁడు- నశోకుఁడు- మంత్రపాలుఁడు- సుమంత్రుఁడు నను నెనమండ్రు గురుమంత్రు లుండిరి.

౪౪-౪౪½. ఆరాజోత్తమునకుఁ బూజ్యులగు * వసిష్ఠవామదేవులను నిరువురు ప్రధానపురోహితులును, జాబాల్యాదిమహర్షులు మఱికొందఱు

---

* వసిష్ఠోత్పత్తి మత్స్యపురాణమున ౨౦౦ అధ్యాయమునఁ జెప్పఁబడెను. ఏమన- ఆకాలమునందు మిత్రుఁడు వరుణుఁడు బదర్యాశ్రమమును బొంది తపస్సు చేయుచుండిరి. అచ్చట పుష్పములను గోయుచున్న యూర్వశి యను నప్సరసను జూచునంతలో వారిరువురకును నాసమయమునందు వీర్యము స్ఖలన మయ్యెను. స్ఖలితమయిన రేతస్సును జూచి వారు పాపభీతులయి దానిని జలపూర్ణమగు కలశమునం దుంచగా నందులోనుండి యగస్త్యుఁడును వసిష్ఠుఁడును నుదయించిరి. వారు తేజోనిధులైయుండిరి. వసిష్ఠుఁడు నారదుని చెల్లెలయిన యరుంధతిని పరిణయము చేసికొని శక్తి యను మహర్షిని నామెయందుఁ బుట్టించెను.

తత స్సమ్యక్స మాలోచ్య రావణో లోక రావణః. ౪౫
కౌసల్యాతు యదా గర్భ మాదత్తే తం తదా మమ.
ని బోధయత సుస్పష్ట మితి ప్రోవాచ రాక్షసాన్. ౪౬
తత స్తే యుత సఙ్ఖ్యాకా రాక్షసాః కామ రూపిణః,
స్త్రీరూప ధారిణ స్సర్వే వైద్యవిద్యా విశారదాః. ౪౭
తత్ర సాకేతనగరే కౌసల్యా న్తఃపురే తదా,
స్థిత్వా తత్రత్య వృత్తాంతం రావణాయ న్యవేదయన్. ౪౮
[1] తస్యా మసంతతే స్తస్య తయా సంచోదితా గతం,
♦ తదా మగధరాజేంద్రపుత్రీ సర్వాంగసుందరీ. ౪౯
సుమిత్రా ధవళాపాంగీ స్రక్పాణి స్సూక్ష్మమధ్యమా,
సర్వా న్విసృజ్య నృపతీ న్వవ్రే దశరథం నృపమ్. ౫౦

♦మగధా ఏవ మాగధాః। (గయా) "మాగధాః కీకటాః స్మృతాః" ఇత్యమరకోశ వచన పర్యాలోచనయా ఇమే ఏవ కీకటదేశాః ఏతేషాం పాళీగ్రంథకారా" "రాజగుహా" ఇతివద న్తి। పర్వత దుర్గత్వా ద్గిరివ్రజఇతిచ। తస్యైవ్రవేదానీం (గిరిబజ్జ) ఇతి నామా న్తరం। పురాతన శిల్పవిశేషా శ్చాత్ర శిలాభి త్తిషు ప్రకాశ్య న్తే। ప్రకృతే దక్షిణబీరార్ (South Berar) ఇతి వ్యవహార న్తి। తేషాంపశ్చిమ సీమా "శోణా" నదీ। రాజగిరి ర్ముఖ్యప త్తనమస్య। మధ్యమ ప్రాంతేషు దక్షిణతో౽ స్తి.

1. శ్రీరామభాగవతే కల్యాణఖండే.

ఋత్విక్కులుగ నుండి యమాత్యాదేశాది కార్యాచరణములను సైతము నిర్వహించుచుండిరి.

౪౫–౪౮. పిదప రావణుఁడు బాగుగా నాలోచించి పదివేల రాక్షసులను రావించి "మీరు సాకేతముననుండి కౌసల్య గర్భముధరించిన వెంటనే యావార్తను నాకుఁ దెల్పుఁ"డని పంపివైచెను. కామరూపులగు నా రాక్షసులు స్త్రీరూపములను ధరించి వైద్యవిద్యయందు గడుం గడు నేర్పరులమని కౌసల్యాంతఃపురమును జేరి యచ్చటనుండి ఆమె గర్భము ధరించఁగనే యావృత్తాంతమును రావణునకుఁ దెల్పిరి.

౪౯–౫౦. పిమ్మట నెంతకాలమునకును గౌసల్యయందు దశరథునకు సంతానము కలుగనందున నామెచేఁ బంపఁబడి దశరథుఁడు సుమిత్రా స్వయంవరమునకు రాఁగా * మగధరాజపుత్రియు సర్వాంగసుందరియుఁ గృశోదరియు నగు సుమిత్ర పుష్పహారమును జేతియం దుంచుకొని సభాస్థలమునకు వచ్చి రాజుల నందఱను విసర్జించి దశరథున వరియించెను.

* మగధదేశములే మాగధములనియుఁ జెప్పఁబడుచున్నవి. (గయ) "మాగధాః కీకటాః స్మృతాః" అని యమరమున నుండుటచే మాగధములే కీకట ములనియుఁ జెప్పఁబడుచున్నవి. ఈదేశములనే పాళీగ్రంథకారులు 'రాజ గుహ' యని చెప్పుచున్నారు. పర్వతదుర్గముగుటచే గిరివ్రజమనియు చెప్పఁ బడుచున్నది. ఆదేశమునకే యిప్పుడు 'గిరిబజ్జ' యని నామాంతరము. యిం దలి రాతిగోడలయందు ప్రాచీన శిల్పములఁ గానవగు. ప్రకృతమున దక్షిణ బీరార్ (South Berar) అని వ్యవహరింపఁబడుచున్నవి. ఆదేశమునకు పడమటియెల్ల శోణానది, రాజగిరి యీదేశమునకు ముఖ్యపట్టణము. మధ్య పరగణాలయందు దక్షిణమున నున్నది.

తత స్సమ్యక్స మాలోచ్య రావణో లోక రావణః.
కౌసల్యాతు యదా గర్భ మాదత్తే తం తదా మమ. ౮౬
ని బోధయత సుస్పష్ట్య మితి ప్రోవాచ రాక్షసాన్.
తత స్తే యుత సంఖ్యాకా రాక్షసాః కామ రూపిణః, ౮౭
స్త్రీరూప ధారిణ స్సర్వే వైద్యవిద్యా విశారదాః. ౮౮
తత్ర సాకేతనగరే కౌసల్యాన్తఃపురే తదా,
స్థిత్వా తత్రత్య వృత్తాంతం రావణాయ న్యవేదయన్. ౮౯
[1] తస్యా మసంతతే స్తస్య తయా సంచోదితా గతం,
♦ తదా మగధరాజేంద్రపుత్రీ సర్వాంగసుందరీ. ౯౦
సుమిత్రా ధవళాపాంగీ స్రక్పాణి స్సూక్ష్మమధ్యమా,
సర్వా న్విసృజ్య నృపతీ నవవ్రే దశరథం నృపమ్. ౯౧

♦మగధా ఏవ మాగధాః। (గయా) "మాగధాః కీకటాః స్మృతాః" ఇత్యమరకోశ వచన పర్యాలోచనయా ఇమే ఏవ కీకటదేశాః ఏతేషాం పాళీగ్రంథకారా" "రాజగుహా" ఇతివదన్తి। పర్వత దుర్గత్వా ద్గిరివ్రజఇతిచ। తస్యైవేదానీం (గిరిబజ్జ) ఇతి నామాన్తరం। పురాతన శిల్పవిశేషా శ్చాత్ర శిలాభిత్తిషు ప్రకాశ్యన్తే। ప్రకృతే దక్షిణబీరాక్ (South Berar) ఇతి వ్యవహారన్తి। తేషాంపశ్చిమ సీమా "శోణా" నదీ। రాజగిరి ర్ముఖ్య పత్తనమస్య। మధ్యమ ప్రాంతేషు దక్షిణతోఽస్తి.

1. శ్రీరామభాగవతే కల్యాణఖండే.

2]
బుద్ధిప్రకర్షలుగ నుండి యమాత్యాదికాది కార్యాచరణములను సైతము
నిర్వహించుచుండిరి.

౮౬-౮౭. పిదప రావణుఁడు బాగుగా నాలోచించి పదివేల రాక్షసులను
రావించి "మీరు సాకేతమునందుండి కౌసల్య గర్భముధరించిన వెంట
నే యావార్తను నాకుఁ దెల్పుఁ"డని పంపివైచెను. కామరూపులగు
నా రాక్షసులు స్త్రీరూపములను ధరించి వైద్యవిద్యయందు గడుం
గడు నేర్పరులమని కౌసల్యాంతఃపురమును జేరి యచ్చటనుండి ఆమె
గర్భము ధరించఁగనే యావృత్తాంతమును రావణునకుఁ దెల్పిరి.

౮౮—౯౦. పిమ్మట నెంతకాలమునకును గౌసల్యయందు దశరథునకు
సంతానము కలుగనందున నామెచేఁ బంపఁబడి దశరథుఁడు సుమిత్రా
స్వయంవరమునకు రాఁగా * మగధరాజపుత్రియు సర్వాంగసుందరి
యుఁ గృశోదరియు నగు సుమిత్ర పుష్పహారమును జేతియందుంచు
కొని సభాస్థలమునకు వచ్చి రాజుల నందఱను విసర్జించి దశరథుని
వరియించెను.

* మగధదేశములే మాగధములనియుఁ జెప్పఁబడుచున్నవి. (గయ) "మాగధాః కీకటాః స్మృతాః" అని యమరమున నుండుటచే మాగధములే కీకటములనియుఁ జెప్పఁబడుచున్నవి. ఈదేశములనే పాళీగ్రంథకారులు 'రాజగుహ' యని చెప్పుచున్నారు. పర్వతదుర్గముగుటచే గిరివ్రజమనియు చెప్పఁబడుచున్నది. ఆదేశమునకే యిప్పుడు 'గిరిబజ్జ' యని నామాంతరము. యిందలి రాతిగోడలయందు ప్రాచీన శిల్పములఁ గానవగు. ప్రకృతమున దక్షిణబీరార్ (South Berar) అని వ్యవహరింపఁబడుచున్నవి. ఆదేశమునకు పడమటియెల్ల శోణానది, రాజగిరి యీదేశమునకు ముఖ్యపట్టణము. మధ్యపరగణాలయందు దక్షిణమున నున్నది.

తా మాదాయ నిజావాసం ప్రాప పంక్తిరథః ప్రభుః,
కౌసల్యా ముముదే తస్యై పాణౌ జగ్రాహ తాం నృపః. ౧౧
తస్యాంచ నా ౽భవ త్పుత్రః మహా౯ కాలో ౽తిచ
క్రమే. ౧౧½
తదా కేకయరాజస్య దుహితా భూ త్సుయౌవనా.
తస్యా స్స్వయంవరోద్యోగః క్రియతేచ మహీభుజా, ౧౨
ఇతి తద్వచనం దేవ్యౌ శ్రుత్వా హర్షపురస్కృతే.
తతో గంతవ్య మిత్యేవం ప్రేష్యతాం తన్ప్రపంపతి, ౧౩
స గత్వా ప్రార్థయామాస కన్యాం కేకయవల్లభం.
వృద్ధత్వా త్సోపి స్వాభీష్టం వరం లబ్ధ్వా దదౌ సుతాం. ౧౪ ౧౪½
పాణౌ గృహీతా విధివ త్తస్వ భర్తార మన్వగాత్.
[1]తస్యామపి నసుతానం లేభే దశరథో నృపః. ౧౫
అర్థస ప్తశతాన్యస్య కళత్రాణ్యకరో న్నృపః. ౧౫½
తతః కోసల రాజస్య దుహితుః పరిచారికాః. ౧౬
రావణస్య చ నిర్బంధం సమాలోచ్య పరస్పరం. ౧౬½
షష్టిర్వర్ష సహస్రాణాం గతా దశరథస్య చ, ౧౭
కౌసల్యాయా అపి రజః సంతా నోత్పత్తి కారణాం. ౧౮

1. శివరామాయణే.

౧౦–౧౧½. ఆసుమిత్రను దీసుకొని యాదశరథుఁడు స్వయంవరమునకు చేరెను. కౌసల్యకు సంతసము కలుగుటకై యథావిధిగ నాసుమిత్ర ను వివాహమాడెను. ఆమెకును జిరకాలము గడచినను సంతానము లేకపోయెను.

౧౨–౧౪½. అంత కొన్నాళ్ళకు, కేకయరాజపుత్రిక యగు కైకేయి యౌవనవతియై స్వయంవరమునకు సిద్ధముగానున్నట్లు వారు విని సంతసించిరి. వారిరువురిచేఁ బ్రేరితుఁడై దశరథుఁడు కేకయరాజసమీపమునకు వెళ్లి యారాజపుత్రికను దన కిమ్మని కేకయరాజు నడిగెను. దశరథుడు వృద్ధుఁడగుటవలనఁ గొంతతడవు విచారించి యామగధరాజు శుల్కముగాఁ దన యభీష్టములగు వరముల నాదశరథునివలనఁ బొంది తనకొమరిత నిచ్చెను.

౧౫–౧౫½ యథావిధిగ వివాహము చేసికొనఁబడిన యాకైకేయి భర్తయగు దశరథునితో నయోధ్య కేగెను. దశరథమహారాజు చిరకాలము గడచినను నామెయందును సంతతిని బడయఁజాలఁడయ్యెను.

౧౬. దశరథునకు నా ముగ్గురు భార్యలే కాక మూఁడువందల యేబదిమంది భార్య లుండిరి.

౧౬½–౧౮. అటుపిమ్మట కౌసల్యాపరిచారికలగు రాక్షసులు రావణుని నిర్బంధమును పరస్పరమాలోచించి రావణున కిట్లు చెప్పి పంపిరి:— “దశరథమహారాజున కారు వేలసంవత్సరములు గడచిపోయినవి. కౌస

అక్షీయత తతో నాస్తి సన్తానో త్పత్తి రేతయోః,
ఇత్యేవం స సమాదిష్టః ప్రిత్యానయత రాక్షసాన్. ౫౬

ఇతి శ్రీరామాయణసారోద్ధారే, బాలకాండే
సప్తమసర్గః.

అష్టమస్సర్గః.

[1]స కదాచి న్నిశీథిన్యా మేకాకీ నిర్యయౌ నృపః,
కంబళాపిహితాకారో గూఢం బభ్రామ వీధికాః. ౧
క్వచి ద్ధర్మాలయస్యాన్తః శ్లోకం పఠతి కశ్చన. ౧½
సన్నికృష్య బహిస్స్థిత్వా శుశ్రావ స మహీపతిః. ౨
పాంథః॥ అపుత్రస్య వృథా జన్మ శ్రీర్భోగోవా నిరర్థకః,
మృతోఽపి శోభతే పుత్రీ నజీవన్నపి నిస్సుతః. 3
అగ్నిం పురస్తా దాదాయ యస్య గచ్ఛతి గర్భజః,
బంధుభి ర్నీయమానస్య మృతిర ప్యుత్సవాయ తే. ౪
ఇతి తద్వచనం శ్రుత్వా వ్యథితో గృహ మాగతః,
[2]తతో ఉబ్రవీ దిదం రాజా సుమంత్రం మంత్రిసత్తమం. ౫
శీఘ్ర మానయ మే సర్వాన్ గురూం స్తాన్ సపురోహితాన్.
తత స్సుమంత్ర స్త్వరితం గత్వా త్వరితవిక్రమః. ౬

---

1. రామభాగవతే కల్యాణఖండే.
2. వాల్మీకి రామాయణే ౮ సర్గ.

ల్యయొక్క రజస్సును గర్భధారణసమర్థముకానేరదు. కావున వీరికి సంతానము గలుగదు" అని సందేశమంపగా రావణుఁడు మరల వారిని లంకకు రప్పించెను.

ఇట్లు శ్రీరామాయణ సారోద్ధారమున బాలకాండయందు
ఏడవసర్గము.

ఎనిమిదవసర్గము

౧-౧½. అతఁడొకనాఁడు రాత్రిభాగమున నేకాకియై ప్రజలకుఁ దనయందుఁగల రాగద్వేషాదులను గనుగొనఁదలఁచి గూఢముగఁ బురములో సంచరించుటకు బయలువెడలెను. ఆదశరథుఁడు కంబళిని గప్పుకొని వీథులవెంట గూఢముగఁ దిరుగుచుండ నొక ధర్మసత్రమునొద్ద నొకఁడొక శ్లోకమును జదువుచుండెను.

౨-3. దశరథుఁ డాధర్మాలయ ద్వారసమీపమున వెలుపలనుండి వినుచుండెను. దానియర్థ మే మనఁగా:- పుత్రసంతతిలేనివాని జన్మ నిరర్థకము. సంపదయు భోగములును నిరర్థకములు. పుత్రవంతుఁడు చచ్చినను శోభించును. పుత్రహీనుఁడు జీవించినను శోభింపఁడు.

౪. పుత్రవంతుఁడు మృతినొందినప్పుడు పుత్రుఁ డగ్నిని ముందుఁదీసికొని వెళ్ళుచుండ బంధువు లనుగమించుచుండ నాపుత్రవంతుని మరణము నుత్సవముగాఁ బరిణమించును.

౫-౬-౬½. ఈవిధముగఁ బలుకుచుండిన మార్గస్థునివాక్యములను విని దశరథుఁడు తనకు సంతతిలేనికారముచేత వ్యథపడుచు గృహమునకు వచ్చి చేరెను. పిమ్మట మంత్రివర్యుఁడగు సుమంత్రునితో నిట్లుపలికెను:- ఓమంత్రివర్యా! మాకులాచార్యులగు వసిష్ఠాదులనెల్ల ఋత్విగ్గణము

సమానయ త్వతాం సర్వా న్సమస్తా న్వేదపారగాన్.
తా న్పూజయిత్వా ధర్మాత్మా రాజా దశరథ స్తదా. ౬½
ఇదం ధర్మార్థవచనం శ్లక్ష్ణం వచన మబ్రవీత్. ౭
♦మమ లాలప్యమానస్య పుత్రార్థం నాస్తి వై సుఖం. ౭½
తదర్థం హయమేధేన యక్ష్యామీతి మతిర్మమ. ౮
౮½

♦ మమేతి—అస్మిన్నర్థే మహాభారతేఽప్యేవం ప్రతిపాదితం। తథాహి— శ్లో॥ దేవర్ష్యతిథి భృత్యేభ్యః పితృభ్య శ్చాత్మన స్తథా ఋణవాన్ జాయతే మర్త్య స్తస్మా దనృణతాం వ్రజేత్ స్వాధ్యాయేన మహర్షిభ్యో దేవేభ్యో యజ్ఞకర్మణా పితృభ్య శ్శ్రాద్ధ దానేన నృణా మభ్యర్చనేన చ పాకశేషేణ భృత్యానాం పాలనే నాత్మనోపి చ॥ఇతి॥

అపిచ॥ పుత్రేణ లోకాన్ జయతి పౌత్రే ణానన్త్య మశ్నుతే। అథపుత్రస్య పౌత్రేణ నాకమే వాధిరోహతి ॥ఇతి। తత్రచ న పాత్యతే పితా పున్నామ నరకఇత్యపత్యమిత్యాద్యుక్త్వా అతస్య మత్యంతావశ్యక మిత్యుక్త్వా కుపుత్ర జననే వంశ పతన శంకయా పితృదేవతా ఇత్థం వదన్తీతి ప్రతిపాదితం॥ శ్లో। మాజనిష్ఠ స నో వంశే జాతోవా ద్రాగ్విపద్యతాం। ఆజన్మ మరణం యస్య వాసుదేవో న దైవత మితి। అతఏవోక్తం శ్లో॥ పుత్రార్థం నోద్వహే త్కన్యాం కర్మ పుత్రాహి యోగినః అపుత్రోఽపి పరం యాతి కర్మణా న్యోపి నిస్సృతః ॥ఇతి।

తోఁ దోడితెమ్మని యానతీయఁగాఁ బిమ్మట నాసుమంత్రుఁ డతిత్వరితగమనుఁడై యేగి వేదవేదాంగములను సమగ్రముగఁ జదివినవారును నొక్కచోఁ గలిసియున్నవారు నగు వసిష్ఠాదుల నెల్లర రాజగృహమునకుఁ దోడితెచ్చెను.

౬½-౭½ పరమధార్మికుఁ డగు దశరథమహారాజు వసిష్ఠాదిమునీంద్రుల నెల్లర యథాశాస్త్రముగఁ బూజించి సర్వజనమనోహరము ధర్మార్థకమునగు నొక వాక్యమును బలికెను.

౮-౮½. *పుత్రసంతానము కలుగనందునఁ బరితపించుచు నిందుకయు సుఖమె ఱుంగని నేను సంతానప్రాప్తికై యశ్వమేధమును గావింప సంకల్పించినాఁడను.

* మమయను శ్లోకవ్యాఖ్యానము— ఈయర్థమున మహాభారతమునందును గలదు. "మనుష్యుఁడు దేవతలకు, ఋషులకు, అతిథులకు పితరులకు తనకును ఋణముగలవాఁడై పుట్టుచున్నాఁడు. కావున ఋణములేనివాఁడు కావలయును. స్వాధ్యాయముచే దేవఋషి ఋణమును, యజ్ఞకర్మలచే దేవ ఋణమును, శ్రాద్ధదానముచే పితృఋణము, పూజలచే నతిథిఋణమును, పాకశేషముచే భృత్యఋణమును, పాలనముచే నాత్మఋణమును దీర్పవలయును. తరువాత పున్నామనరకమున బడవేయఁబడఁడు గాన పుత్రుఁడు. కావున పుత్రుఁ డవసరమనియుఁ జెప్పి పితృదేవతలు తమ వంశమునఁ గుపుత్రుఁడుజనించిన వంశపతనము గలుగునను సందియముతో నిట్లుచెప్పిరి. "ఎవ్వనికి వాసుదేవుఁడు దైవము కానేరఁడో యట్టివాఁడు మావంశమునఁ బుట్టకుండుగాక పుట్టినను వెంటనే మరణము నొందుఁగాక" అనిరి. కనుకనే యిట్లుఁ జెప్పఁబడియున్నది:— పుత్రులకై వివాహమాడరాదు. యోగులు కర్మపుత్రులు, పుత్రులు లేకున్నను కర్మచేతనే తరించిరి.

తదహం యష్టు మిచ్ఛామి శాస్త్రదృష్టేన కర్మణా,
కథం ప్రాప్స్య మ్యహం కామం బుద్ధి రత్ర విచార్యతాం ౮
ఊచుశ్చ పరమప్రీతా స్సర్వే దశరథం వచః. ౯॥
సర్వథా ప్రాప్స్యసే పుత్రా నభిప్రేతాంశ్చ పార్థివ. ౧౦
సంభారా స్సంభ్రియంతాం తే తురగశ్చ విముచ్యతాం. ౧౦
సరయ్వా శ్చోత్తరే తీరే యజ్ఞభూమి ర్విధీయతాం,
తథా ద్విజా స్తే ధర్మజ్ఞా వర్ధయంతో నృపోత్తమం. ౧౧
అనుజ్ఞాతా స్తత స్సర్వే పునర్జగ్ము ర్యథాగతం, ౧౧॥
[1]ఏత చ్ఛ్రుత్వా రహ స్సూతో రాజాన మిద మబ్రవీత్. ౧౨
సనత్కుమారో భగవా న్పూర్వం కథితవా న్కథామ్. ౧౩॥

అథాత్ర పుత్రార్థం నాస్తివైసుఖమితి దశరథ వచనేన పుత్రికాసుఖ మస్యాస్తీ త్యేవేతి ధ్వన్యతే॥

తదర్థం— పాప నివర్తనార్థం. సర్వం పాప్మానం తరతి తరతి బ్రహ్మహత్యాం యోశ్వమేధేన యజతే॥ ఇతిశ్రుతేః॥ బ్రహ్మహత్యా శ్వమేధాభ్యాం నపరం పుణ్య పాపయోః ॥ఇతి॥ మనుస్మరణాత్॥ బ్రహ్మ హాఽశ్వమేధికావభృథ మేత్యముచ్యత ఇత్యా పస్తంబోక్త్యాచ॥ సర్వ ప్రతిబంధ నివర్తనాత్మక మశ్వమేధేన పరమేశ్వరం యక్ష్యామీ త్యుక్త మిత్యర్థః॥

1. వాల్మీకి. ౮ స.

౮-౯॥. పుత్రార్థినగుటంజేసి యేను జన్నమొనర్ప దీక్షఁబూనితి. యథాశాస్త్రముగ నీసత్కర్మను గొనసాగించి యెట్లు సఫలుఁడ నగుదునో యట్టియుపాయ మాలోచింపుఁడు అని పలుకఁగా నామహర్షులందఱు ప్రీతితోఁ బలికిరి.

౧౦-౧౧॥. ఓరాజా! సర్వవిధముల నీవు పుత్రులను బొందెదవు. సందియములేదు. సంభారములు సిద్ధము చేయఁబడుగాక! అశ్వమువిడువఁబడుగాక! సరయూనదికి నుత్తరభాగమున యజ్ఞభూమి చేయఁబడుగాక యని ధర్మజ్ఞు లగు బ్రాహ్మణులు రాజు నాశీర్వదించి రాజువలన ననుజ్ఞను బొందినవారై తమతమ నెలవుల కేగిరి.

౧౨-౧౩॥. రథసారథియు మంత్రియునై యున్న సుమంత్రుఁడు దశరథవాక్యమును విని—రాజా! వసిష్ఠాదు లుపదేశించిన పుత్రోత్పత్తి విషయమును నేనును వినియుంటినని ఇట్లు రహస్యముగ దశరథునకు విన్నవించెను. త్రికాలజ్ఞుఁడగు సనత్కుమారుఁ డను బ్రహ్మమానసపుత్రుఁడు నీపుత్రోత్పత్తి విషయమునుగూర్చిన కథను బూర్వము వివరించెను.

మఱియు నిచ్చో "పుత్రార్థం నాస్తివై సుఖం" అను దశరథవచనమున దశరథునకుఁ బుత్రికాసుఖము గలదని సూచింపఁబడెను, తదర్థం= పాపముఁ బోఁగొట్టుకొనుటకు "సర్వం పాప్మానం తరతి, తరతి బ్రహ్మహత్యాం యోశ్వమేధేన యజతే" అని శ్రుతియందున్నది.

బ్రహ్మహత్యకంటెఁ బాపమును, అశ్వమేధమునకంటెఁ బుణ్యమును లేదు. అని మనువు వచించెను. "బ్రహ్మహాశ్వమేధికావభృథమేత్యముచ్యతే" అని యాపస్తంబుఁడు వచించెను. సర్వప్రతిబంధములనుఁ బోఁగొట్టునట్టి యశ్వమేధముచేఁ బరమేశ్వరునిఁగూర్చి యాగముఁ జేయఁగలనని చెప్పినట్లాయెను.

కాశ్యపస్యతు పుత్రోఽస్తి విభండక ఇతి శ్రుతః,
(ఋష్యశృంగ ఇతిఖ్యాత స్తస్య పుత్రో) భవిష్యతి. ౧౩

౧౩½

(ఋష్యశృంగః— అయం బ్రహ్మర్షిః కదాచి దుపస్పర్శనార్థం హ్రదం గతస్య విభండకర్షే రూర్వశీ దర్శన క్షుభిత రేతః జలే పపాత। తచ్చ ఋష్యనామకా కాచన మృగ్యపిబత్ తస్యా గర్భాజ్జాతః (అయ మయోనిజః. కథ మితిచే ల్లోకేతు మాతృ పితృ సంసర్గా జ్జాతస్యైవ యోనిజత్వం అన్యతరాపాయే త్వయోజత్వం కేవల వరాదినా వా అమోఘ వీర్యాది నా వోత్పన్నః అయోనిజ ఏవేత్యర్థః) మహాభార ॥వనప॥ ౬ స॥ తస్యాం గదేశ గమనేన తత్రత్యానావృష్టి నివృత్తిః మహాభా॥ వ॥ ప॥ ౧౧౭॥ ౨౦॥ శ్లో॥ తస్యరోమపాద పుత్ర్యా శ్శాంతయా సహ వివాహః తస్యజననీ ఋశ్యమృగ్యపి పూర్వం చిత్రరేఖా నామికా కాచనదేవకన్యా బ్రహ్మ శాపాన్మృగీత్వం పాప ఉపస్యుత్ర రూపేణైవ తే విముక్తిరితి బ్రహ్మను జగ్రాహ ఋష్యశృంగం ప్రసూయ విముక్తిం ప్రాప॥ తతో విభండకేన స బాలః పోషితః॥ వన॥ ప॥ ౧౧౭—౧౧.

తస్య ఋశ్యశృంగస్య తపసా తోషితేన బ్రహ్మణా వర ప్రదానం శివ ॥ రా ॥ శ్లో॥ ఋష్యశృంగస్య తపసి స్థితస్య నికటం స్వయం పితామహ స్సమాగత్య దత్వా ప్రీత్యావరాన్ బహూన్ యత్రత్వం సంస్థిత స్తత్ర సుభిక్షం క్షామ నాశనం పశు ప్రజాభివృద్ధిసాన్య త్తస్య త్సంకల్పః ఫలీ భవే దితి॥ ప్రతిపాదితం.

౧౩-౧౩½. †ఓరాజా! కశ్యపబ్రహ్మకు విభండకుఁడను నామముతోఁ బ్రసిద్ధినొందిన కుమారుఁ డుండెను. అవ్విభండకునకు ఋష్యశృంగుఁడను పేరుగల పుత్రుఁ డుదయింపఁగలడు.

† ఋష్యశృంగుఁడు:—ఇతఁడు బ్రహ్మర్షి. విభండకమహర్షి యొక్క పుత్రుఁడు. విభండకుఁ డొకప్పు డాచమనీయముఁ జేయుట కొక మడువునకుఁబోఁగా యచట నూర్వశినిఁజూడ నాతని రేతస్సు క్షుభితమై నీటియందు పడెను. ఆ రేతస్సును ఋశ్యమను మృగి త్రాగివైచెను. ఆమృగీగర్భమున నీమహాత్ముఁ డుదయించెను. ఇతఁడయోనిజుఁడు. ఎట్లనఁగా? లోకమునందు దలిదండ్రుల సంసర్గమువలనఁ బుట్టినవారు మాత్రమే యోనిజులు. ఈరెంట నొకటిలేనిచో నయోనిజులే. వరాదులచేఁగాని అమోఘవీర్యమువలన గాని పుట్టినవా రయోనిజులు. మహాభా॥ వనప॥ 6 సర్గ॥ ఈఋష్యశృంగుఁడంగ దేశమునకుఁబోఁగా నచ్చట కరవుపోయినది. మహాభా॥ వన॥ ప॥ ౧౧౭ సర్గ॥ ౨౦ శ్లో॥ ఇతనికి రోమపాదుని పుత్రికయగు శాంతతో వివాహముజరిగెను. అతని తల్లియగు ఋష్యమృగియుఁ బూర్వమునఁ జిత్రరేఖయను దేవకన్నియ. బ్రహ్మదేవుని శాపముచే నాయమ మృగీరూపమును బొందెను. నైనఁజెప్పిన విధముననే శాపవిముక్తియని బ్రహ్మ యనుగ్రహించి యుండెను. ఆమృగి ఋష్యశృంగునిఁగని శాపవిముక్తిఁగాంచెను. పిదప విభండకుఁ డాబాలునిఁ గాపాడెను. వన॥ ప॥ ౧౧౭-౧౧॥

ఆఋష్యశృంగుని తపమునకు సంతోషించి బ్రహ్మ వరమునొసఁగును. శివ రా॥ తీవ్రతపమున నున్న ఋష్యశృంగుని తపస్సునకు మెచ్చి బ్రహ్మ స్వయముగావచ్చి యనేకవరముల నొసంగెను. "ఓఋష్యశృంగుఁడా! నీవెచ్చోటనుందువో యచ్చట కరువులులేక సుభిక్షముగా నుండును. పశువులు ప్రజలు వృద్ధినొందుదురు. నీసంకల్పము నెరవేరును" అని చెప్పినట్లున్నది.

నాన్యం జానాతి విప్రేంద్రో నిత్యం పిత్రనువర్తనాత్,
ఏతస్మిన్నేవ కాలేతు రోమపాదః ప్రతాపవాన్. ౧౪

అనావృష్ట్యాం ప్రవృత్తాయాం రాజా దుఃఖసమన్వితః, ౧౪½
బ్రాహ్మణాన్ ఛ్రుతవృద్ధాంశ్చ సమానీయ ప్రవక్ష్యతి. ౧౫

వక్ష్యంతి తే మహీపాలం బ్రాహ్మణా వేదపారగాః, ౧౫½
విభండకసుతం రాజన్ సర్వోపాయై రిహానయ. ౧౬
౧౬½
ప్రయచ్ఛ కన్యాం శాంతాం వై విధినా సుసమాహితః. ౧౭

[1]ఏవ మంగాధిపేనైవ గణికాభి ర్ఋషేస్సుతః
ఆనీతోఽవర్ణయద్దేవశ్శాంతా చాస్మై ప్రదీయతే. ౧౮

ఋశ్యశృంగస్తు జామాతా పుత్రాంస్తవ విధాస్యతి
సనత్కుమార కథితమేతావద్వ్యాహృతంమయా. ౧౯
యథర్శ్య శృంగస్త్వానీత శ్శృంగమే మంత్రిభిస్సహ. ౧౯½

[2]గణికా స్తత్ర గచ్ఛంతు రూపవత్య స్స్వలంకృతాః. ౨౦
ప్రలోభ్య వివిధోపాయై రానేష్యంతీహ సత్కృతాః. ౨౦½

వారముఖ్యాశ్చ తచ్ఛ్రుత్వా వనం ప్రవివిశు ర్మహత్ ౨౧

1. వాల్మీకి 9 స॥ 2. వాల్మీకి ౧౦ స.

౧౪-౧౪½. తండ్రియగు విభండకుని ననుసరించినవాఁడగుటచే వనముకంటె నితరమగు నేమియు నెఱుఁగఁడు. ఈకాలమునందు శౌర్యవంతుఁడగు రోమపాదుఁడు రాజుగా నుండఁగలఁడు.

౧౫-౧౫½. దేశమంతట ననావృష్టి వ్యాపింప రోమపాదుఁడు పరితాపపడుచు శాస్త్రముల నభ్యసించిన బ్రాహ్మణోత్తముల రావించి యనావృష్టిదోష ప్రాయశ్చిత్తమును అడుగును.

౧౬-౧౬½. ఓరాజోత్తమా! రోమపాదుఁడా! విభండకపుత్రుని నిట కెట్లైయిన రప్పింపుమని వేదవేదాంగవేత్తలగు బ్రాహ్మణులు రోమపాదునితోఁ బలుకుదురు.

౧౭-౧౮. ఇవ్విధముగా నారోమపాదునిచే నప్సరస్త్రీలద్వారా ఋష్యశృంగుఁడు తెప్పింపబడెను. పిమ్మట నామునీంద్రుఁడు పెల్లుగ వర్షము గురిపించెను. శాంత నాతనికిచ్చి వివాహముఁజేసిరి.

౧౯-౧౯½. ఓరాజా! నీయల్లుఁడగు నామునిపుంగవుని యనుగ్రహముచే నీకుఁ బుత్రు లుదయింపఁగలరు. సనత్కుమారునిచే జెప్పఁబడిన నీ విషయమును నీకుఁ జెప్పితిని. ఋష్యశృంగుఁడు మంత్రులచే నెట్లు రప్పింపఁబడెనో చెప్పెదను వినుము.—

౨౦-౨౦½. మఱియు నాబ్రాహ్మణులు అంగరాజుతో నిట్లనిరి:— ఆమహర్షిని రప్పించి శాంతయను కన్యను శాస్త్రోక్తముగ స్వస్థచిత్తుఁడవై వివాహమొనరింపుము. సర్వాభరణభూషిత లగు వేశ్యలు విభండక మహర్షి పుత్రుఁడగు ఋష్యశృంగుని యాశ్రమమున కేగి నానా విధములయిన వస్త్రాలంకార భక్ష్యాదులచే నత్తాపసుని వంచించి యిటకుఁ దోడితేఁగలరు.

౨౧-౨౧½. అని యా రాజమంత్రులు బ్రాహ్మణులు చెప్పిన వాక్యములను విని, రాజు వేశ్యల నాజ్ఞాపింప వేశ్యలలో నుత్తమురాండ్రు వెంటనే

విభండకసుత స్తత్ర తా శ్చాపశ్య ద్వరాంగనాః. ౨౧½

న తేన జన్మప్రభృతి దృష్టపూర్వాం తపస్వినా. ౨౨

స్త్రీ ర్వా పుమాన్వా యచ్చాన్య త్సర్వం నగరరాష్ట్రజం ౨౨½

ఆగతానాం తతః పూజా మృషిపుత్ర శ్చకారహ. ౨౩

ఇద మర్ఘ్య మిదం పాద్య మిదం మూలం ఫలంచ నః. ౨౩½

తత స్తా స్తం సమాలింగ్య సర్వా హర్షసమన్వితాః. ౨౪

మోదకా న్ప్రదదు స్తస్మై భక్ష్యాంశ్చ వివిధా న్శుభాన్ ౨౪½

తాని చాస్వాద్య తేజస్వీ ఫలానీతి స్మ మన్యతే. ౨౫

ఉపసృత్య తత స్సర్వా స్తా స్త మూచు రిదం వచః,

ఏహ్యాశ్రమపదం సౌమ్య హ్యస్మాక మితి చాబ్రువన్. ౨౬

సోఽపి గంతుం మతిం చక్రేతం చ నిన్యు స్తదా స్త్రియః ౨౬½

[1]తా సాంవశ్యో మునిరభూదితరేషాన్తుకా కథా ౨౭

నజాతు తా సాంసంపర్కః పతనాయైవ కేవలమ్. ౨౭½

తత శ్చానీయమానేతు విప్రే తస్మి న్మహాత్మని. ౨౮

[2]తత్ప్రభావా దభూద్వృష్టిః పుత్రోఽపి నృపతే రభూత్. ౨౮½

1. ఉమాసం॥ ౫౯॥ అ॥
2. ఆనందరామాయణే సారకాం. ౧ స.

పయనమైపోయి యమ్మహారణ్యమునఁ బ్రవేశించిరి. విభండకపుత్రుఁడగు ఋశ్యశృంగుఁడు శ్రేష్ఠమయిన యావేశ్యాంగనలను జూచెను.

౨౨-౨౨½. ఆమహర్షి పుట్టుక మొదలు నగరమునఁ బుట్టు వస్తుజాలమును గాని గ్రామమునం దుదయించు జంతుజాలమును గాని స్త్రీలను గాని పురుషులను గాని మఱియేపదార్థమును గాని యింతకుమున్నెఱుగడయ్యె.

౨౩-౨౩½. పిమ్మట ఋశ్యశృంగుఁడు తనయాశ్రమున కేతెంచిన స్త్రీలకెల్లరకు 'నిదె పూజాద్రవ్యము! ఇదె పాద్యోదకము! ఇది మాయాహారమగు కందమూలఫలాదికము!' అని నుడువుచుఁ బూజించెను.

౨౪-౨౪½. పిమ్మట నావేశ్యలందఱు సంతోషమునొంది ఋశ్యశృంగుని గౌఁగిలించుకొని యాతనికి మోదకములు నానావిధభక్ష్యములు నొసంగిరి.

౨౫-౨౬-౨౬½. బ్రహ్మజ్ఞానియు నూర్ధ్వరేతస్కుఁడు నగుటచే వేశ్యాలింగనము చేసికొనినను హీనముకాని మహాతేజస్సుగల ఋశ్యశృంగుఁడు వనవాసుల కెఱుఁగరాని భక్ష్యముల నారగించి ఫలములనుగానే తలఁచెను. ఆస్త్రీలు ఋశ్యశృంగుని సమీపించి యిట్లనిరి:— ఓసాధూ! నీవు మాయాశ్రమమునకు రమ్ము అని పలికిరి. ఋశ్యశృంగుఁడు వారిపలుకుల నాలకించి వారితో నేగుట కంగీకరింప నావారాంగనలు ఋశ్యశృంగుని నంగదేశమునకుఁ గొంపోయిరి.

౨౭-౨౭½. మననశీలుఁడగు నామహర్షియే యాస్త్రీలకు లోబడెను. ఇక నితరులవిషయము జెప్పనవసరమే లేదు ఎప్పుడైన నట్టివారి సంపర్కము పతనహేతువుకా నేరదా? అగునని తాత్పర్యము.

౨౮-౨౮½. అంగదేశమునకు మహాపూజ్యుఁడగు ఋశ్యశృంగుఁ దోడితెచ్చిన వెంటనే యతనిప్రభావమువలన సువృష్టియు రోమపాదునకుఁ బుత్రసంతానమును గలిగెను.

తత స్తుష్టో రోమపాద స్తస్మై *శాంతాం దదౌ సుతాం. శ్లో
[1]స త్వం పురుషశార్దూల త మానయ సుసత్కృతం. శ్లో ౪

---

*అత్రేత్యా సా శాంతా కస్య పుత్రీతి నిశ్చయమ్‌:- కేచిదూచుః-దశరథ స్యౌరసీ హి శాంతా దత్తా రోమపాదా యేతి తదసంగత మితి పరే ప్యాహుః కుత ఇతిచేత్ గోవింద రాజేనాపి జామాతా ఇత్యత్ర రోమపాదస్యహి దశరథస్యవే త్యనియమేన వికల్ప్య ప్రోక్తత్వా త్సందిగ్ధతాపన్నై వాభూత్ నను కథం సందేహః శ్రీమద్భాగవతే "రోమపాద ఇతి ఖ్యాత స్తస్మిన్దశరథ స్సఖా. శాంతాంస్వకన్యాం ప్రాయచ్ఛత్ ఋష్యశృంగ ఉవాహతాం- ఇత్యుక్త్వా తత్సంగత మేవేతిచే న్నైవం తస్యాపి సందిగ్ధార్థతైవ ద్యోత్యతే. కథమితిచేత్_తత్ర పరీక్షితం ప్రతి వర్తమానరాజ ప్రపంచ ముక్త్వా- అథ మాగధ రాజానో భావినో యే వదామి తే- ఇత్యుపక్రమ్య తన్మ ధ్యే రోమపాద కథా ప్రసంగానుసరణాత్ కలియుగేపి భావి రాజవంశీయౌ దశరథరోమపాదౌ స్యాతా మితి ద్యోతనాత్ ఇతిచేన్న. తస్య కల్పాంతరవిషయత్వాత్. తీర్థీయేతు ఋశ్య శృంగం ప్రతి రోమపాదవచనే- అనేన మేఽనపత్యాయ దత్తే యం వరవర్ణినీ, యాచతే పుత్రతుల్యైషా శాంతా ప్రియత రాత్మజా. ఇతి శాంతా దశరథపుత్రికాత్వేన రోమపాదేనైవ

---

1. వాల్మీకి. ౧౧ స.

శ్లో-శ్లో౪. పిమ్మట రోమపాదుఁడు సంతసించి యామహర్షికి *శాంత యను తనకొమరిత నిచ్చి వివాహముజేసెను. ఓరాజా! నీవు ఋశ్యశృంగుని సత్కారపూర్వకముగాఁ దోడితెమ్ము అని సుమంత్రుఁడు చెప్పెను.

---

* ఇచ్చటనున్న శాంత యెవరి కొమరిత యనువిషయము నిశ్చ యించెదము. కొందఱు దశరథుఁడు తనయౌరసపుత్రికను రోమపాదునకు దత్తత నిచ్చినటులఁ జెప్పెదరు; మఱికొందఱు నైవిషయ మసంగతమనియె దరు; ఏల ననఁగా:- వ్యాఖ్యాత యగు గోవిందరాజును 'జామాతా' అను స్థలమున దశరథ రోమపాదులలో నెవనియల్లుఁడో నిశ్చయించి చెప్పనందు వలన సందిగ్ధతయే యేర్పడుచున్నదని వారివాదము. ఓయీ! సందేహమేల? శ్రీమద్భాగవతమున రోమపాదుఁడను దశరథునకుమిత్రుఁడొకఁడు కలఁ డనియు నతనికి దశరథుఁడు తనకొమరితను దత్తత నచ్చెననియు ఋశ్యశృం గుఁడు శాంత యనునాకన్యను వివాహము చేసికొనెననియు జెప్పఁబడినందున సంగతమే యనినచో నటు లనఁగూడదు. ఎందువలననఁగా- పరీక్షితునిగూర్చి శుకమహర్షి వర్తమానరాజలోకమును జెప్పి రాబోవు మగధరాజవంశమును జెప్పెద నని చెప్పి ముందు రాబోవు రాజులను చెప్పుచు, మధ్యమున రోమపాదునికథ ననుసరించుటవలనను, కలియుగమునందును భావిరాజవంశీయు లగు రోమపాద దశరథులు కల రని తోఁచబడుచుండుటవలన నది సంగతము కాదని యనినచో నది కల్పాంతరవిషయ మగుటవలన నట్లు గూడదు. మహేశ్వరతీర్థీయ వ్యాఖ్యానమందు ఋశ్యశృంగునిగూర్చి రోమపాదుఁడు చెప్పుటలో సంతానములేని రోమపాదునకు దశరథుఁడు తనపుత్రిక యగు

ప్రోక్తత్వాత్. అపిచ ఉత్తరరామచరిత ప్రస్తావనాయాం ‘కన్యాం దశరథో రాజా శాంతాం నామ వ్యజీజనత్, అపత్యకృతికాం రాజ్ఞే రోమపాదాయ తాం దదౌ’ ఇతి చిరంతన కవినా ప్రోక్తత్వాచ్చ భారద్వాజరామాయణేఽపి- ‘రోమపాదోఽనపత్యస్సన్ సుతాం దశరథస్యతు, స్వీకృత్య వైఖాండకాయ నీత్యై దత్తవాన్ ముదా’ ఇత్యుక్తత్వాచ్చ శాంతా దశరథస్యౌరసీ రోమపాదస్య దత్తేతి నిశ్చీయతే.

తథాచ రామాయణాన్తరేష్వేవం దృశ్యతే- శాన్తా నామ కాచిద్రమణీ సురభే రనుగ్రహవశా త్సంజాతా దశరథస్య పుత్రికా. దశరథ స్తాం రోమపాదాయ భార్యాబంధవే దత్తపుత్రికా రూపేణ ప్రాయచ్ఛత్. రోమపాదోఽపి కదాచి త్కాంచి ద్ధేనుం కస్మైచిద్ద్విజాయా దాత్ సద్విజ స్తాం గృహీత్వా స్వగృహం గతః. గతే బహుతిథే కాలే సాపిధేను- పునశ్చ రాజధేనుయూథే ప్రావిశత్. తదజ్ఞానా ద్రాజాన్యస్మై ద్విజాయ తాం ధేనుం దత్తవాన్। తతోన్యేనైవ బ్రాహ్మణేన నీయమానాం తాంధేనుం ప్రథమగ్రహీతా బ్రాహ్మణః దృష్ట్వారాజనికటే క్రోధేన వివదితవాన్. రాజాపి తత్ప్రతినిధిత్వేన సహస్రం గాః దాస్యామీ త్యవదత్. తథాపి తద్వాక్య మనాదృత్య స బ్రాహ్మణ స్తద్రాజ్యే ద్వాదశవర్ష క్షామో భవిష్యతీతి శశాప. రోమపాదస్తు తన్నివారణోపాయ

శాంతనిచ్చినట్లు చెప్పెనుగాన శాంత దశరథుని యౌరసి యనియు రోమపాదుని దత్తపుత్రికయనియు నిర్ధారణముఁ జేసెను. (రోమపాదుఁడే దశరథపుత్రిక యని చెప్పియుండుటవలన నిస్సందేహముగ శాంత దశరథపుత్రికయనియే నిర్ధారితము) ఇదియునుంగాక ఉత్తరరామచరితప్రస్తావనయందు దశరథుఁడు శాంత యనుకన్యను గనినట్లును రోమపాదునకు దత్తతనిచ్చినట్లును జిరంతన కవి యగు భవభూతి వర్ణించియుండుటవలనను, భారద్వాజరామాయణమునందును రోమపాదుఁడు సంతానములేనివాఁడై దశరథపుత్రికను స్వీకరించి యాతిబాధ తొలఁగగలందులకు నాకన్యను ఋశ్యశృంగున కిచ్చినట్లును జెప్పఁబడుటవలనను దశరథపుత్రికయే శాంత యనియు రోమపాదునికి దత్తయనియు నిశ్చయము.

ఈశాంతనుగూర్చి రామాయణాంతరములయం దిట్లు గలదు. శాంతయను రమణీమణి కామధేన్వనుగ్రహముచేఁబుట్టినది. దశరథుని కూఁతురు. దశరథుఁడు తనమడ్డకుఁడగు రోమపాదునకు దత్తపుత్రికగా నామెనిచ్చెను. రోమపాదుఁ డొకప్పు డొక గోవును బ్రాహ్మణున కిచ్చియుండెను. ఆబ్రాహ్మణుఁడా గోవుఁ దీసికొని తనయింటికిఁ బోయెను. చాలారోజులుగడువ నాధేనువు తప్పించుకొని మఱల రాజుగారి యాలమందలోఁ గలసిపోయెను. ఆవిషయము తెలియక రాజాధేనువును మఱియొక బ్రాహ్మణునకు దానముగా నిచ్చెను. అతఁ డాగోవును దీసికొని పోవుచుండఁగా మొదట దానముగాఁ దీసికొనిన బ్రాహ్మణుఁడాగోవుఁ జూచి యాతనివలన నావృత్తాంతమంతయు నెఱింగి రాజుగారితో వివాదమాడెను. రాజు నాగోవునకు బదులు వేయి యావులనిచ్చెదనని వేడుకొనెను. కాని యాబ్రాహ్మణుఁ డందు కంగీకరింపక యాతని రాజ్యమునఁ బదిరెండు వత్సరములు కఱవగునట్లు శపించెను. రోమపాదుఁడాద్వాదశ వర్ష క్షామనివారణోపాయము నాతనివలన నెఱింగి యా

వసిష్ఠేనాభ్యనుజ్ఞాతః రాజా సంపూర్ణమానసః. ౩౦
అభిచక్రామ తం దేశం యత్ర వై మునిపుంగవః ౩౦½
వనాని సరితశ్చైవ వ్యతిక్రమ్య శనైశ్శనైః. ౩౧
ఆసాద్య తం ద్విజశ్రేష్ఠం రోమపాదసమీపగం.
స్నేహా త్తుసత్కృత స్తేన రాజాన మిద మబ్రవీత్, ౩౨
అనపత్యోఽస్మి ధర్మాత్మన్ శాంతాభర్తా మమ క్రతుం
ఆహరేత త్వయాజ్ఞప్తః సంతానార్థం కులస్యచ. ౩౩
శాంతా తవ సుతా రాజన్ సహ భర్త్రా విశాంపతే,
మదీయం నగరం యాతు కార్యం హి మహదుద్యతం. ౩౪
తథేతి రాజా సంశ్రుత్య గమనం తస్య ధీమతః,
ఉవాచ వచనం విప్రం గచ్ఛ త్వం సహ భార్యయా. ౩౫
అనేన మే నపత్యాయ దత్తేయం వర వర్ణినీ
యాచతే పుత్ర తుల్యైషా శాన్తా ప్రియతరాత్మజా. ౩౬
సోయం తే శ్వశురో బ్రహ్మన్ యథైవాహం తథా నృపః
తస్మా త్త్వం భార్యయా సార్థం గచ్ఛాయోధ్యాం పురీం ప్రతి. ౩౭

మపి తేనైవ జ్ఞాత్వా తచ్ఛాంతయే ఋష్యశృంగ మానీయ క్షామబాధా రహితః స్వస్థోఽభవదితి. అపిచ రోమపాదస్యాపి దశరథ ఇతి నామాంతర మస్తీతి హరివంశగ్రంథేఽస్తి।

౩౦-౩౦½. సుమంత్రునిపలుకు లాలకించి దశరథుఁడు కులాచార్యుఁడగు వసిష్ఠుని సమ్మతింపఁజేసి యమ్మునియనుమతి వడసి సంతుష్టాంతరంగుఁడై ఋశ్యశృంగుఁ డున్న తావు కేగెను.

౩౧-౩౨. ఆదశరథమహారాజు వనములను నదులను వరుసగ గడచి స్వయముగా నంగదేశమున కేగి రోమపాదునిచెంత నున్న ఋశ్యశృంగుని బొంది ఋశ్యశృంగునిచేఁ బూజితుఁడై పిదప రోమపాదునితో నొకవాక్యమును బలికెను.

౩౩. ఓధర్మాత్ముఁడగురోమపాదుఁడా! నేను పుత్రసంతానములేనివాఁడను. నావంశమున సంతానముకలుగుటకొఱకు నీచే నాజ్ఞప్తుఁడయి ఋశ్యశృంగుఁడు నాక్రతువును జేయించుఁగాక యని దశరథుఁడు రోమపాదుని గోరెను.

౩౪. ఓరాజశ్రేష్ఠుఁడ వగు రోమపాదా! నే నొకమహాకార్యమును సంకల్పించితినిగాన ఋశ్యశృంగునితోఁగూడ నీపుత్రికయగు శాంతను మానగరమున కంపుమని రోమపాదునితో దశరథుఁ డనియె.

౩౫. రోమపాదుఁ డట్లే ఋశ్యశృంగుని బంపెద నని చెప్పి బ్రాహ్మణోత్తముఁ డగు నాఋశ్యశృంగునితో నీభార్య యగు శాంతతో సాకేతమున కేగు మని పలికెను.

౩౬-౩౭-౩౭½. దశరథుఁడు బిడ్డలులేనివాఁ డనగు నాకు నీమంచి కాంతి గల శాంతను పుత్రికగానిచ్చి యున్నాఁడు. ఆశాంత యిప్పుడు నీకు భార్యయైనది కావున నో ఋశ్యశృంగుడా! దశరథుఁడు నీకు నా వలెనే మామగారగుచున్నారు. నేనెట్లో యీతఁడును నట్లే యగు

క్షామశాంతికై ఋశ్యశృంగునిరావించి యాతని యనుగ్రహమువలన క్షామబాధారహితుండై స్వస్థుఁడుగా నుండెను. మఱియు రోమపాదునకు దశరథుఁడను నామాంతరము గలదని హరివంశమను గ్రంథమునఁ గలదు.

ఋషిపుత్రః ప్రతిశ్రుత్య తథేత్యాహ నృపం తదా. ౩౭
స నృపేణాభ్యనుజ్ఞాతః ప్రయయౌ సహభార్యయా. ౩౮
తత స్త్వలంకృతం రాజా నగరం ప్రవివేశహ,
ఉవాస తత్ర సుఖితా కంచిత్కాలం సహ ర్త్విజా. ౩౯
అన్తఃపురం స్త్రియ స్సర్వా శ్శాన్తాం దృష్ట్వా తథాగతాం
సహ భర్త్రా విశాలాక్షీం ప్రీత్యా నంద ముపాగమన్. ౪౦

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
అష్టమ స్సర్గః.

నవమ స్సర్గః.

[1]తతః కాలే బహుతిథే కస్మింశ్చి త్సుమనోహరే,
వసంతే సమనుప్రాప్తే రాజ్ఞో యష్టుం మనో ఽ భవత్. ౧
[2]తత స్సుమంత్ర మానీయ వసిష్ఠో వాక్య మబ్రవీత్,
నిమంత్రయస్వ నృపతీన్ పృథివ్యాం యేచ ధార్మికాః. ౨
బ్రాహ్మణా న్క్షత్రియా న్వైశ్యాన్ శూద్రాంశ్చైవ సహస్రశః,
సమానయస్వ సత్కృత్య సర్వదేశేషు మానవాన్. ౩
మిథిలాధిపతిం శూరం జనకం సత్యవిక్రమం,
నిష్ఠితం సర్వశాస్త్రేషు తథా వేదేషు నిష్ఠితం. ౪

1. వాల్మీకి. ౧౨ స. 2. వాల్మీకి. ౧౩ స.

చున్నాడు. కావున నీవు నీ భార్యతోఁ గూడ నయోధ్యకుఁ బొమ్ము. అని ఋశ్యశృంగుఁ డల్లై యనియెను.

౩౮-౩౯. రోమపాదు ననుజ్ఞవడసి భార్యయగు శాంతతో నయోధ్యకు వెడలెను. పిమ్మట రాజశ్రేష్ఠుఁ డగు దశరథుఁడు విప్రసత్తముఁ డగు ఋశ్యశృంగునితోఁగూడ నలంకరింపఁబడిన సాకేతనగరమును బ్రవేశించెను. శాంతయు ఋశ్యశృంగునితో సుఖముగాఁ గొంతకాల మచ్చట నుండెను.

౪౦. అంతఃపురమునందలి స్త్రీలెల్లరు అంగదేశమునుండి తనభర్తతోఁ గూడ తమ యింటికివచ్చిన శాంతనుజూచి యమందానంద మొందిరి.

శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమున
యెనిమిదవ సర్గము ముగిసెను.

తొమ్మిదవ సర్గము.

౧. ఋశ్యశృంగుని దోడితెచ్చినపిదప కొంతకాలమునకు సమస్తప్రాణులకు మనోహర మగు వసంతకాలము ప్రారంభింపఁగా దశరథుఁడు చైత్రపూర్ణిమాదినమునందు యాగమును జేయ నారంభించెను.

౨. పిమ్మట వసిష్ఠుఁడు సుమంత్రుని రావించి భూమియందుఁగల ధర్మశీలురగు రాజులనెల్లర రావించి పలికెను.

3. సమస్తదేశములందున్న బ్రాహ్మ క్షత్రియ వైశ్య శూద్రులను దదితరులను వారివారి నుచితరీతిగ గౌరవించి రావింపుము.

౪-౫. బీరువోని పరాక్రమముగలవాఁడును, షట్ శాస్త్రములయందును జతుర్వేదములయందును సంపూర్ణప్రజ్ఞగలవాఁడును, భాగ్యశాలియు

త మానయ మహాభాగం స్వయమేవ సుసత్కృతం,
*పూర్వసంబంధినం జ్ఞాత్వా తతః పూర్వం బ్రవీమి తే. ౫
తథా కాశీపతిం స్నిగ్ధం సతతం ప్రియవాదినం,
తథా కేకయరాజానం వృద్ధం పరమధార్మికం. ౬
శ్వశురం రాజసింహస్య సపుత్రం త్వ మి హానయ. ౬½
అంగేశ్వరం మహాభాగం రోమపాదం సుసత్కృతం. ౭
వయస్యం రాజసింహస్య సమానయ యశస్వినం. ౭½
తతః కైశ్చి ద హోరాత్రై రుపయాతా మహీక్షితః. ౮
♦తతో వసిష్ఠ ప్రముఖా స్సర్వ ఏవ ద్విజోత్తమాః,
ఋశ్యశృంగం పురస్కృత్య యజ్ఞకర్మారభం స్తదా. ౯

---

*పూర్వసంబంధినమితి- తిలకవ్యాఖ్యా పూర్వసంబంధినం పూర్వస్మిన్నేవ కాలే భావినం సంబంధినం యోగబలేన జ్ఞాత్వా తతః హేతోః భావిసంబంధిత్వా ద్ధేతోః సర్వేభ్యః పూర్వం త దానయనం బ్రవీమీ త్యర్థః.

♦తత ఇత్యాదినా - సంవత్సర ముఖోత్తరాయణ వసన్త చైత్ర శుక్ల పూర్ణిమాయాం చిత్రానక్షత్రయుక్త శుభలగ్నే సాంగ్రహణ్యేష్ట్యాత్మక అశ్వ విమోచనం కృతమి త్యవగమ్యతే సాంగ్రహణ్యేష్ట్యాయజత- ఇతి శ్రుత్యుక్త ప్రకారేణ తథాచ. "చిత్రా పూర్ణిమాసే దీక్షేరన్ముఖంవా ఏత త్సంవత్సరస్య యచ్చిత్రా పూర్ణిమాసః" ఇతి శ్రుత్యా చిత్రా

మిథిలాధిపతియగు జనకమహారాజును వారనుభవముల చేతను నీవే స్వయముగ నేగి తోడ్కొని రమ్ము. *రాజా అతఁడు పూర్వసంబంధిగాన రాజులందఱకంటె ముందుగాఁ బిలువుమని నేను నీకుపదేశించుచున్నాను.

౬-౬½. అవ్విధమువనే దయార్ద్రహృదయుఁడును ప్రియవాదియు నగు కాశీరాజును నవ్విధమునవే మిగుల బాజ్యుఁడును ధర్మశీలుఁడును దశరథునకు మామయు నగు కేకయమహారాజును కుమారునితో కూడ నీవే చని తీసికొనిరమ్ము.

౭-౭½. అంగదేశాధీశ్వరుఁడును మహాభాగ్యశాలియు దశరథునకుఁ బ్రియమిత్రుఁడును గీర్తిమంతుఁడు నగు రోమపాదు నతిగౌరవముతో నిటకుఁ దోడితెమ్ము. (అని వసిష్ఠుఁడు సుమంత్రునికిఁ జెప్పి పంపెను.)

౮. పిమ్మట కొన్నిదినములకు రాజులందఱు కానుకలను దీసికొనివచ్చిరి.

౯. †పిదప వసిష్ఠాది బ్రాహ్మణోత్తములందరు ఋశ్యశృంగునితోఁ గలిసి యజ్ఞశాల కేగినవారై యాగకర్మములఁ గావింపఁదొడంగిరి.

---

* తిలకవ్యాఖ్యానమునఁ పూర్వసంబంధి యనఁగా- పూర్వమునవే కాఁబోవు సంబంధికునిగా యోగబలముచేఁ దెలిసికొని యందఱకంటె ముందుగా వానిని దీసికొని రమ్మనుమని చెప్పుచున్నానని వసిష్ఠుని యభిప్రాయమని వర్ణింపఁబడినది.

† తతో వసిష్ఠమున్నగు శ్లోకములచే సంవత్సర ప్రారంభమును త్తరాయణమునఁ జిత్రానక్షత్రయుక్త మగు చైత్రశుక్ల పూర్ణిమయందు శుభలగ్నమున సాంగ్రహణ్యేష్ట్యాత్మకమగు అశ్వవిమోచనము చేయఁబడినది యని తెలియుచున్నది. "సాంగ్రహణ్యేష్ట్యాయజతే" అను వేదమునందు జెప్పఁబడిన రీతిగను, 'చిత్రాపూర్ణిమాసే దీక్షేరన్ముఖంవా ఏతత్సంవత్సరస్య యచ్చిత్రా పూర్ణిమాసః' అని శ్రుతియందుఁ జైత్రశుద్ధపూర్ణిమ సంవత్సర ప్రారంభ

1 అథ సంవత్సరే పూర్ణే తస్మిన్ ప్రాప్తే తురంగమే,
సరయ్వా శ్చోత్తరే తీరే రాజ్ఞో యజ్ఞో ఽ భ్యవర్తత. ౧౦

పూర్ణిమాయా స్సంవత్సర ముఖత్వేన ప్రశస్తతా ప్రతిపాదనాత్. అపిచ ముఖంవా ఏత దృతూనాం యద్వసన్త ఇతి శ్రుత్యా వసన్తస్య ఋతుముఖత్వేనాభిధానాత్ "యం కామ యేతవశీయా న్స్యా దితితం పూర్వ పక్షే యాజయే ద్వశీయా నేవ భవతి" ఇతి శ్రుత్యా శుక్లపక్షస్యైవ యాగ ముఖ్య కాలత్వేన ప్రతిపాదనాత్. "యా న్యేవ దేవ నక్షత్రాణి తేషు కుర్వీత య త్కారీస్యాత్" ఇతి శ్రుత్యా దేవ నక్షత్రస్య "సమాన మాహుః పంచ పుణ్యాని నక్షత్రాణి" ఇతి శ్రుత్యా చ దేవ నక్షత్రత్వేన పుణ్య నక్షత్రత్వేన చ ప్రసిద్ధ చిత్రా నక్షత్రయుక్త చైత్ర శుక్ల పూర్ణిమాయా మేవ సాంగ్రహణ్యేష్ట్యా ముఖ్య కాలత్వ ప్రతిపాదనా త్తథాకృతవన్త ఇత్యవగమ్యతే।

1 అథేతి-ఏవం ప్రథమవసంతే చిత్రాపౌర్ణమాస్యాం సాంగ్రహణేష్టిం విధాయ- ద్వితీయేహ్ని బ్రహ్మౌదనమేధ్యాశ్వబంధనస్నాపన ప్రోక్షణ విమోచనాదికం చత్వారఋత్విజ స్సముకుంతీత్యుక్తరీత్యా కృత్వా- సావిత్ర మష్టాకపాలం ప్రాత ర్నిర్వపతీ త్యుక్తరీత్యా ప్రతిదివసం సావిత్రాదిషు కర్మ

1. వాల్మీకి ౧౪ స.

౧౦. అశ్వమును విడిచి యేడాది నిండఁగానే యాయశ్వము మరల వచ్చినది. అంత సరయూనది యుత్తరతీరమందు దశరథుని యశ్వమేధము ప్రవర్తించెను.

మగుటచేతను ప్రశస్తమని చెప్పఁబడియున్నది. మఱియు "ముఖంవా ఏత దృతూనాం యద్వసన్తః" అని వసన్తర్తువు ఋతుముఖమని శ్రుతిబోధించుచుండుటవలనను 'యంకామయేత వశీయాన్స్యాదితి, తంపూర్వపక్షే యాజయే ద్వశీయానేవ భవతి' అని శ్రుతి శుక్లపక్షమే యాగముఖ్యకాలమని చెప్పుటచేతను "యాన్యేవదేవనక్షత్రాణి తేషుకుర్వీత యత్కారీస్యాత్" అని వేదమునందు దేవనక్షత్రములు పుణ్యనక్షత్రములని చెప్పియుండుటచే చిత్రానక్షత్రయుక్త మగు చైత్రశుక్ల పూర్ణిమయందే సాంగ్రహణ్యేష్టి చేయుట ముఖ్యమని చెప్పియుండుటచేతను అట్లే చేసిరని తెలియుచున్నది.

ఇవ్విధముగఁ బ్రథమవసంతఋతువునందుఁ జిత్రానక్షత్రయుక్త పౌర్ణమాస్యయందు సాంగ్రహణ్యేష్టిం జేసి రెండవదినమున బ్రహ్మౌదనమును మేధ్యాశ్వబంధనమును స్నాపనప్రోక్షణవిమోచనాదులను నల్వురు ఋత్విజులు నిర్వర్తింపఁజేయవలయు ననియెడి వచనములచే నా ప్రకారము చేసి "సావిత్ర్యష్టాకపాలమును బ్రాతఃకాలమునఁ జేయవలయు"ననెడి శ్రుతివచన ప్రకారము ప్రతిదినము సావిత్రాదికర్మము లనుష్ఠింపఁబడుచుండఁగా సంవ

*యథావిధి యథాన్యాయం పరిక్రామంతి శాస్త్రతః,
♦ప్రవర్గ్యం శాస్త్రతః కృత్వా తథైవోపసదం ద్విజాః. ౧౧
చక్రుశ్చ విధివ త్సర్వ మధికం ధర్మశాస్త్రతః. ౧౧½
ప్రాత స్సవన పూర్వాణి కర్మాణి మునిపుంగవాః. ౧౨
మాధ్యందినంచ సవనం ప్రావర్తత యథాక్రమం ౧౨½
తృతీయ సవనం చైవ రాజ్ఞో உస్య సు మహాత్మనః ౧౩
చక్రు స్తే శాస్త్రతో దృష్ట్వా తదా బ్రాహ్మణపుంగవాః ౧౩½
న చాహుత మభూ త్తత్ర స్ఖలితం వాపి కించన. ౧౪
దృశ్యతే బ్రహ్మవ త్సర్వం క్షేమయు క్తంహి చక్రిరే. ౧౪½

స్వనుష్ఠీయమానేషు సంవత్సరే పూర్ణే శాలాప్రవేశానంతర మశ్వమేధారంభ స్సంగ్రహేణ దర్శితః.

*యథావిధీతి- యథావేదోక్తం యథాన్యాయం యథామీమాంసం- శాస్త్రతః కల్పసూత్రానుసారేణ - పరిక్రామంతి ప్రచరంతి.

♦ప్రవర్గ్యమితి - అథ సోమక్రయణానంతరం సోమరాజాప్యాయనకర్మవిశేషాన్ దర్శయతి ప్రవర్గ్యమితి - ప్రవర్గ్యం= "దేవావై సత్రమాసత ఇత్యాది ప్రవర్గ్యబ్రాహ్మణోక్త కర్మ విశేషం శాస్త్రతః కృత్వా, ఉపసదం ఇష్టి విశేషం అధికం అతిదేశతః ప్రాప్తం సర్వధర్మశాస్త్రానుసారతః చక్రు రిత్యర్థః

౧౧-౧౧½. సమస్తవేదపారగులగు బ్రాహ్మణులు* వేదములందు విధింపబడినట్లును. మీమాంసాన్యాయములు నిశ్చితంబగునట్లును, కల్పసూత్రప్రకారముగ సంచరింపుచుండిరి. ♦ప్రవర్గ్యమును, ఉపసత్తును యథాశాస్త్రముగఁజేసి సమస్తకర్మమును వేదవిధిప్రకారముగఁ గల్పసూత్రప్రకారముగఁ గొఱతవడకుండఁజేసిరి.

౧౨-౧౨½. ప్రాతస్సవనము మొదలుగాఁగల కర్మములను మునిశ్రేష్ఠులందఱు యథాశాస్త్రముగఁ జేసిరి. యథాక్రమముగ మాధ్యందిన సవనము జరిగినది.

౧౩-౧౩½. ఆప్రకారము బ్రాహ్మణశ్రేష్ఠులు పూజ్యుఁడగు దశరథమహారాజునకొఱకు శాస్త్రప్రకారము నెఱిఁగి తృతీయసవనమును జేసిరి.

౧౪-౧౪½. ఆయాగమునందు, మంత్రప్రకారము వేల్వఁబడనిది కాని, వేఱువిధముగ వేల్వఁబడినదిగాని కొంచమైనను లేదు. విఘ్నములేక క్షేమముతోనే చేసిరి. కావున నంతయు మంత్రయుక్తముగానే కనుబడుచుండినది.

త్సరము పూర్ణముకాఁగా శాలాప్రవేశానంతరము అశ్వమేధారంభమని సంగ్రహముగాఁ జూపింపబడినది.

* వేదవిధిప్రకారము, మీమాంసాన్యాయము ననుసరించి, కల్పసూత్రోదితానుసారముగా యజ్ఞమును జేయుచుండిరి.

♦పిమ్మట ననఁగా సోమలతను విక్రయించుటైన తదుపరి సోమరాజున కాప్యాయనకర్మవిశేషములను జెప్పుచున్నాఁడు. ప్రవర్గ్య మన 'దేవా వై సత్రమాసత' యను ప్రవర్గ్యబ్రాహ్మణమందుఁ జెప్పబడిన యొక కర్మ. ఉపసదమన నొక ఇష్టి. అధికమనఁగాఁ తదితరకర్మలు ధర్మశాస్త్రానుసారముగా నాచరించిరని తాత్పర్యము.

*ఇష్టకాశ్చ యథాన్యాయం కారితాశ్చ ప్రమాణతః ౧౪
హోతాధ్వర్యు స్తథోద్గాతా హస్తేన సమయోజయన్,
మహిష్యా పరివృత్త్యాచ వావాతాంచ తథాపరామ్. ౧౫
పతత్రిణ స్తస్య వపా ముద్ధృత్య నియతేంద్రియః,
ఋత్విక్ పరమ సంపన్న శ్శ్రపయామాస శాస్త్రతః. ౧౬
ధూమగంధం వపాయాస్తు జఘ్రాతి స్మ నరాధిపః,
(యథాకాలం యథాన్యాయం నిర్ణుద న్పాప మాత్మనః. ౧౭
క్రతుం సమాప్యతు తదా న్యాయతః పురుషర్షభః,
ఋత్విగ్భ్యో హి దదౌ రాజా ధరాం తాం గ్రతువర్ధనః. ౧౮
[1]తేషాం సంపార్థనా ద్భూరి ధనం దత్వాగ్రహీత్పునః. ౧౯½
[2]తతః ప్రీతమనా రాజా ప్రాప్య యజ్ఞ మనుత్తమం. ౨౦

*ఇష్టకాఇతి యూపో చ్ఛ్రయపూర్వభావి చయనమాహ.

(యథాకాలమితి-మనుస్మృ॥ "బ్రహ్మహత్యాశ్వమేధాభ్యాం నపరం పుణ్యపాపయోః" ఇతి. తథాచాప స్తంబః-వా॥ "బ్రహ్మహాశ్వమేధికం వావభృథ మవేత్య ముచ్యతే" ఇతి. తత్రైవాన్యత్రాపి శ్రు॥ "యోఽశ్వస్య హుతస్య గ్రంధ మాజిఘ్రంతి సర్వే తే పుణ్యలోకా భవంతీతి విజ్ఞాయతే." అపిచాత్ర "నాశ్వస్యవపా విద్యతే." ఇతిశ్రుత్యా అశ్వస్యహృదయమేవ వపా ఇత్యుచ్యత ఇతిజ్ఞేయమ్.

1. శివరామాయణే. 2. వాల్మీకి. రా ౧౪ స.

౧౪-౧౫. శాస్త్రముసంగఁజెప్పబడిన కొలతను బట్టి యిటుకరాళ్ళు చేయింపఁబడినవి. దశరథుఁడివ్వగా హోతయును, అధ్వర్యుడును, ఉద్గాతయును, మహిషిని, బరివృత్తిని, వావాతను, ఇతరమగుదానిని, క్రమముగఁ బరిగ్రహించిరి.

౧౬. ఇంద్రియనిగ్రహముగలవాడును, సమస్తశాస్త్రముల నెఱిఁగినవాడునగు నధ్వర్యుడు, ఆయశ్వమునందలి వప నెత్తి యథాశాస్త్రముగ నవదానములను బక్వముఁజేసెను.

౧౭. (దశరథుఁడు తనపాపమును బోగొట్టుకొనుటకై కాలాతిక్రమణము శాస్త్రాతిక్రమణము లేకుండఁగ హోమముచేయఁబడిన వపాగంధము నాఘ్రాణించెను.

౧౮. అశ్వమేధము సమాప్తినొందఁగానే పురుషశ్రేష్ఠుఁడగు దశరథమహారాజు క్రతుఫలాభివృద్ధికై భూమినంతయు ఋత్విక్కులకిచ్చెను.

౧౯½. ఓదశరథమహారాజా! మేము భూమిని బాలింప సమర్థులము కాము. భూమిచే నేమియుఁ బ్రయోజనములేదు కానఁ గొంచము మూల్యము నిత్తువుగాక యని ఋత్విజులు ప్రార్థించుటవలన విశేషధనము నిచ్చి తిరిగియాభూమిని గ్రహించెను.

౨౦-౨౦½. అంత దశరథమహారాజు సర్వోత్తమంబును సకలపాపహరమును

(బ్రహ్మహత్యాశ్వమేధములకంటెను బాపపుణ్యకారణములు వేఱు లేవని మనుస్మృతి అటులనే యాపస్తంబుడును-బ్రహ్మహత్య జేసినవాఁడు అశ్వమేధావభృథమును సేవించి ముక్తుడగుచున్నాఁడనెను. శ్రుతియును "నెవడు తన యశ్వమేధయాగమందు హోమముచేయబడిన వపాగంధమాఘ్రాణించుచున్నాఁడో వానివే సర్వపుణ్యలోకము" లని వక్కాణించెను. మఱియు, "నాశ్వస్యవపా విద్యతే" అనువేదముచే నశ్వహృదయమే వప యనిచెప్పఁబడుచున్నవని తెలియనగును.

పాపాపహం స్వస్త్యయనం దుష్కరం పార్థివర్షభైః. ౨౦½
తతోఽబ్రవీ దృశ్యశృంగం రాజా దశరథ స్తదా. ౨౧
కులస్య వర్ధనం త్వంతు కర్తు మర్హసి సువ్రత. ౨౧½
తథేతిచ స రాజాన మువాచ ద్విజ సత్తమః. ౨౨
భవిష్యంతి సుతా రాజం శ్చత్వారస్తే కులోద్వహాః. ౨౨½
[1]ఇష్టిం తేఽహం కరిష్యామి పుత్రీయాం పుత్రకారణాత్. ౨౩
అథర్వశిరసి ప్రోక్తై ర్మంత్రై స్సిద్ధాం విధానతః. ౨౩½
తతః ప్రాక్రమ్యతా మిష్టిం పుత్రీయాం పుత్రకారణాత్. ౨౪
జుహావ చాగ్నౌ తేజస్వీ మంత్రదృష్టేన కర్మణా. ౨౪½
తతో దేవా స్సగంధర్వా స్సిద్ధాశ్చ పరమర్షయః. ౨౫
భాగప్రతిగ్రహార్థం వై సమవేతా యథావిధి. ౨౫½
ఏతస్మి న్నంతరే విష్ణు రుపయాతో మహాద్యుతిః. ౨౬
శంఖ చక్ర గదా పాణిః పీతావాసా జగత్పతిః ౨౬½
త మబ్రువన్ సురా స్సర్వే సమభిష్టూయ సన్నతాః ౨౭
రాజ్ఞో దశరథస్య త్వ మయోధ్యాధిపతేః ప్రభో,
విష్ణో! పుత్రత్వ మాగచ్ఛ కృత్వాఽఽత్మానం చతుర్విధం. ౨౮
తత్ర త్వం మానుషో భూత్వా ప్రవృద్ధం లోక కంటకం,
అవధ్యం దైవతై ర్విష్ణో! సమరే జహి రావణమ్. ౨౯

1. వాల్మీకి. రా॥ ౧౫ స.

స్వర్గప్రదమును నితరులకుఁజేయ వశక్యంబును నగు నశ్వమేధమును బొంది సంతుష్టుఁడయ్యెను.

౨౧-౨౧½. అంత దశరథమహారాజు ఋష్యశృంగుని జూచి దృఢవ్రతుఁడ వైన ఋష్యశృంగుఁడా! నీవుమాత్రము నాకు వంశవృద్ధికరమగు కర్మమును జేయింపవలయునని చెప్పెను.

౨౨-౨౨½. ద్విజవర్యుఁడగు నాఋష్యశృంగుడు దశరథా! అలాగే చేసెదను. నీకు వంశోద్ధారకులగు నలుగురు కొడుకులు గల్గెదరు అని దశరథునితోఁ జెప్పెను.

౨౩-౨౩½. నేను నీకుఁ బుత్రులుగలుగుటకై, శాస్త్రసిద్ధమై పుత్రోత్పత్తి నిమిత్తమైయున్న యొక యాగమును అథర్వశిరస్సనందుఁ జెప్పఁబడిన మంత్రములచేఁ జేసెదను అనిచెప్పెను.

౨౪-౨౪½. అంత పుత్రులనిమిత్తమును బుత్రజనకమునగు యాగము నారంభించి వేదమునందుఁ జెప్పబడినట్లు హోమముజేసెను.

౨౫-౨౫½. అంత దేవతలును, గంధర్వులును, సిద్ధులును, బ్రహ్మర్షులును పరమర్షులును నాయాగమునందు హవిర్భాగమును బుచ్చుకొనుటకై యచటికివచ్చిరి.

౨౬-౨౬½. ఇంతలో గొప్ప కాంతిగలిగి కరంబుల శంఖచక్రగదల ధరించుచు పీతాంబరుడును జగన్నాథుడు నగు శ్రీవిష్ణుమూర్తియే తెంచెను.

౨౭-౨౮. దేవతలందఱు విష్ణుమూర్తిని చక్కఁగాఁ బ్రస్తుతించి యిట్లనిపలికిరి. ఓవిష్ణుమూర్తీ! సమస్త ధర్మంబుల నెఱింగి మహాదాతయై ప్రభువై యున్న దశరథునకు నీవు నీస్వరూపమును నాలుగువిధములుగఁ గావించుకొని నలువురుకొడుకులుగా జనింపుము,

౨౯-౩౦. నీవుమనుష్యుఁడవై యవతరించి, వృద్ధినొందినవాడును లోకకంటకుఁ

[1]తమేవహత్వా సబలం సబాంధవం, విరావణం రావణ ముగ్రపౌరుషం, స్వర్లోక మాగచ్ఛ గతజ్వర శ్చిరం, సురేంద్రగుప్తం గతదోష కల్మషమ్. ౩౦

[2]ఇత్యేత ద్వచనం శ్రుత్వా సురాణాం విష్ణు రబ్రవీత్,
భయం త్యజత భద్రం వో కుర్యాం హత్వాచ రావణం. ౩౧
ఇత్యుక్త్వాంతర్దధే విష్ణు స్తదా దేవర్షి మధ్యగః. ౩౧½
[3]తతోవై యజమానస్య పావకా దతులప్రభం. ౩౨
♦ప్రాదుర్భూతం మహద్భూతం మహావీర్యం మహాబలం,
దివాకర సమాకారం దీప్తానల శిఖోపమం. ౩౩
తప్తజాంబూనదమయీం రాజతాంతపరిచ్ఛదాం,
దివ్యపాయససంపూర్ణాం పాత్రీం పత్నీమివ ప్రియాం. ౩౪

♦మహద్భూత మిత్యత్ర "ఏకోవిష్ణు ర్మహద్భూత" మిత్యుక్తేః శ్రీ మహా విష్ణురేవ ప్రాదురభూ దిత్యుక్తం భవతి. తదేవోక్తం పద్మపురాణే తస్మా దిత్యాదినా "తస్మా దావిరభూదగ్నే ర్యజ్ఞరూపో హరి స్తదా శుద్ధజాంబూనద ప్రఖ్య శ్శంఖ చక్ర గదాధరః వ్యాపిత్వా త్సర్వ భూతానాం విష్ణు రిత్యభిధీయతే యోఽసౌ సర్వగతో దేవ స్సఏవ పరమేశ్వరః"ఇతి॥

1. వాల్మీకి. ౧౫ స. 2. వాల్మీకిరామాయణసారమ్. 3. వాల్మీ. ౧౬.



భగవంతుఁడు యజ్ఞపురుషరూపమున దశరథునకు పాయసము నొసంగుట.

డను దేవతలకు నవధ్యుడును నగు రావణుని సంహరింపుము. వాని సంహరించుటలో బంధుమిత్ర పుత్రమిత్రాది పరివారయుతముగ సంహరించి నిరుపద్రవమై క్షుత్పిపాసాదిదోషరహితమును దేవేంద్రునిచే రక్షింపఁబడుచున్నదియునగు స్వర్గలోకమునకు రమ్ము అని దేవతలు ప్రార్థించిరి.

30-31. ఇట్లు దేవతలు ప్రార్థింపఁగా నావచనములను విని విష్ణుమూర్తి ఓ దేవతలారా! మీరు భయమును విడువుడు, రావణుని సపరివారముగా సంహరించి మీకు శుభముల నొసఁగూర్చెదను అని చెప్పి ఇంద్రాది దేవతలతోఁగూడ నంతర్ధానము నొందెను.

32-33-34-35. * అంత సూర్యునితోను, మండుచున్న యగ్నితోను, సచ్చునాకారమున దేజరిల్లు నొకగొప్పభూతము పురుషరూపముతో యాగము చేసెడు దశరథుని యాహవనీయాగ్ని హోత్రమువలన తప్తమగు సువర్ణముతోఁ జేయఁబడి, వెండిమూతగలిగి దివ్యపాయసపూర్ణమై

---

* మహద్భూతమనఁగ "ఏకో విష్ణుర్మహద్భూతి" మనువచనముచే శ్రీవిష్ణుదేవుడే యిట్లు ప్రత్యక్షమయ్యెనని తాత్పర్యము. పద్మపురాణమునందును ఇట్లే చెప్పబడినది. "అంతనా యజ్ఞపావకునుండి యజ్ఞరూపుఁడును, స్వచ్ఛమైన బంగారపు మేనిచాయగలవాఁడును, శంఖము, చక్రము, గదయను నాయుధములను ధరించినవాఁడునగు హరి ప్రత్యక్షమాయెను. ఏదేవుఁడు సర్వభూతములయందును వ్యాపించియుండుటచే విష్ణువనఁబడుచున్నవాఁడో! ఎవ్వఁడు సర్వగతుఁడైయున్నాఁడో యాదేవుఁడు ప్రత్యక్షమాయెను. అతడే పరమేశ్వరుఁడు" అని.

†పరిగృహ్య విపులాం దోర్భ్యాం స్వయం మాయామయీమివ,
సమవేక్ష్య బ్రవీ ద్వాక్య మిదం దశరథం నృపం. ౩౫

ప్రాజాపత్యం నరం విద్ధి మా మిహాభ్యాగతం నృప,
[1]ఇదం తు పాయసం దేహి పత్నీభ్య స్తవ పార్థివ. ౩౬

తస్మా త్తవ జని ష్యేఽహం మాం విభజ్య చతుర్విధం,
ఇత్యుక్త్వా పాయసే సాక్షా ద్విష్ణు రంతరధీయత. ౩౭

దివి దుందుభయో నేదుః పుష్ప వృష్టి రజాయత,
వామా న్యక్షీణి దేవీనాం తదా ప్రస్పందిరే ముహుః ౩౮

†పరిగృహ్యే త్యాది శ్లోకస్థ మాయామయీమివే త్యత్ర ఇవ శబ్ద ఏవకారార్థకః తథాచ భగవతో మాయైవ ప్రథమత శ్శ్రీ మహావిష్ణురూపేణ అనన్తరం ప్రాజాపత్య పురుషరూపేణ తదను పాయస రూపేణ తతః కౌసల్యాది గర్భస్థ శిశురూపేణ అన్తతః శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్న రూపేణ చ పరిణతిం జగామేతి ద్యోత్యతే. "తత్వ సంగ్రహ రామాయణే "ఇత్యుక్త్వా పాయసే సాక్షా ద్విష్ణు రంతర ధీయత ఇతి అధ్యాత్మ రామాయణే మాయా బాల వపు ర్ధృత్వా మాయయా మానుషాకారః" ఇతిచ స్మరణాత్. అత ఏవ మాయామానుష విగ్రహః శ్రీరామచంద్రః ఇతి లోకే ప్రథితః.

1. తత్త్వసంగ్రహరామాయణే బాలకాం. ౮ స.

మాయామయమో యన్నట్లు యూహఁజేయఁదగిన †యొకపాత్రమును ప్రియభార్యనువలె బాహువులఁ గదియఁబట్టి దశరథునిఁజూచి యిటుల జెప్పెను.

"రాజా! ఇచ్చటికివచ్చిన నన్ను ప్రజాపతియాజ్ఞచే వచ్చిన పురుషునిగాఁ నెఱుంగుము ఈపాయసమును నీభార్యల కొసంగుము.

వానినుండి నన్ను నాలుగు విధములుగ విభజించుకొని నేను నీకు జన్మింపఁగలను' అని చెప్పి విష్ణుమూర్తి యాపాయసమునందంతర్ధానమయ్యెను.

ఆసమయమున నాకాశమున నప్రయత్నముగఁ దేవదుందుభులు మొఱసెను. విచ్చలవిడిగఁ బుష్పవృష్టిగురిసెను. కౌసల్యా కైక సుమిత్రలకు వామనేత్రములు శుభసూచనార్థ మదరెను.

† పరిగృహ్య యనుశ్లోకమునందుగల మామాయామయీమనునప్పుడు గల ఇవశబ్దము ఏవకారార్థమునందుఁ బ్రవర్తించును. అట్లనుటచే భగవంతుని మాయయే మొదట శ్రీమహావిష్ణురూపముగను, పిదపఁ బ్రాజాపత్య పురుషరూపముగను, ఆటుపిమ్మట పాయస రూపముగను, తరువాతఁ గౌసల్యాదుల గర్భములయందుండు శిశువుల రూపముగను, పిమ్మట శ్రీరామలక్ష్మణ, భరత శత్రుఘ్న రూపముగనుఁ బరిణమించెనని నీక్రింది వచనములచే స్ఫురించుచున్నది. తత్వసంగ్రహ రామాయణమునందు "ఈవిధముగాఁజెప్పి పాయసమందు విష్ణువంతర్ధానమాయెను. అనియు, అధ్యాత్మరామాయణమునందు "మాయా బాలునిరూపముగలవాఁడై" అనియు, "మాయచే మానుషాకారముఁ దాల్చినవాఁడై" అనియునుండుటచే శ్రీరామచంద్రుడు మాయామానుష విగ్రహుడని తెలియుచున్నది లోకమునందుఁబ్రసిద్ధియుఁ నట్లెగలిగెను.

¹గృహీత్వా పాయసం రాజా పరమానంద నిర్భరః, [సర్గ
²వవందే మునిశార్దూలౌ రాజా లబ్ధమనోరథః.
*వసిష్ఠ ఋష్యశృంగాభ్యా మనుజ్ఞాతో దదౌ హవిః. 3శ్లో
3శ్లో 4

పరమాన్నవిభాగవిచారః.

*వసిష్ఠేతి-నను శ్రీమద్వాల్మీకిరామాయణే షోడశసర్గే వాల్మీకిమహర్షిణా పరమాన్నవిభాగః శ్లోకత్రయేణ కృతః. తథాహి- శ్లో॥ "తతో దశరథః ప్రాప్య పాయసం దేవనిర్మితం, బభూవ పరమప్రీతః ప్రాప్య విత్తమివా ధనః. సోఽంతః పురం ప్రవిశ్యైవ కౌసల్యా మిద మబ్రవీత్, పాయసం ప్రతి గృహ్ణీష్వ పుత్రీయం త్విద మాత్మనః. కౌసల్యాయై నరపతిః పాయసార్ధం దదౌ తదా, అర్ధా దర్ధం దదౌ చాపి సుమిత్రాయై నరాధిపః! కైకేయ్యై చావశిష్టార్ధం దదౌ పుత్రార్థకారణాత్। ప్రదదౌ చావశిష్టార్ధం పాయస స్యామృతోపమం, అనుచింత్య సుమిత్రాయై పునరేవ మహీపతిః. ఏవం తాసాం దదౌ రాజా భార్యాణాం పాయసం పృథక్" ఇతి. అస్యార్థః దశరథః ప్రథమతః తత్పరమాన్నం ద్విధా విభజ్య అర్ధం కౌసల్యాయై దత్వా తదనంతర మవశిష్టార్ధం పున ర్ద్విధా విభజ్య తత్రైకం భాగం (చతుర్థభాగ మిత్యర్థః) సుమిత్రాయై దత్వా అవశిష్ట

1. కవి. 2. అధ్యాత్మరా. 3స

3శ్లో 4. దశరథమహారాజు పరమానందభరితుఁడై పాయసపాత్రను గ్రహించి మునిశ్రేష్ఠులగు వసిష్ఠఋశ్యశృంగులకు నమస్కరించి సఫలమనోరథుఁడై, * యాఋషుల యనుమతిచే నాహవిస్సును ముందుఁ జెప్పఁబోవు విధముగఁ దనభార్యలకిచ్చెను.

పరమాన్న విభాగ విచారము.

* శ్రీమద్వాల్మీకి రామాయణమున షోడశసర్గమున వాల్మీకిమహర్షిచేఁ పరమాన్న విభాగము మూఁడు శ్లోకముచే జెప్పఁబడినది. "అంతదశరథుఁడు దేవనిర్మితమగు పాయసము నొంది ధనమునొందిన దరిద్రుఁడువలె మిక్కిలి యధికముగా సంతసించెను. అట్లు సంతసించి యాదశరథుఁడంతిపురము ప్రవేశించి "నాకు బుత్రప్రదంబగు నీపాయసమును దప్పక పుచ్చుకొనుము" అని కౌసల్యకుఁ జెప్పెను. అట్లుచెప్పి యపుడు దశరథమహారాజు సంతానము కొఱకై యాపాయసంబులో సగమును కౌసల్యకిచ్చెను. మఱల ...ములో :సగమును సుమిత్రకొసంగెను. సుమిత్రకివ్వఁగా మిగిలిన దానిలో సగము కైకేయికి పుత్రప్రయోజనార్థమై దశరథుడిచ్చెను. వెనుక సుమిత్ర, కైకేయికంటె నెచ్చుగా భుజింప సహనురాలని యాలోచించి మఱల నాకైకేయి కివ్వఁగాఁ మిగిలిన పాయసమును సుమిత్ర కొసంగెను. ఈప్రకారము దశరథమహారాజు భార్యలకుఁ బాయసమును పంచిపెట్టెను అనగా బాయసములో సగము కౌసల్యకును, నాల్గవపాలు సుమిత్రకును, ఎనిమిదవపాలు కైకేయికిని, మఱల నామిగత యెనిమిదవ

మేకభాగమపి ద్విధా విభజ్య ఏకాంశం (అష్టమభాగ మిత్యర్థః) కైకేయ్యై దత్వా అవశిష్టమపి అష్టమాంశం సుమిత్రాయై పునర్దత్తవా నితి, వ్యాఖ్యాతృభి రభిహితం స్వాభిప్రాయానుసారేణ. ఏతావతా తదభిప్రాయానుసారేణ పూర్వోక్తవిధపాయసవిభాగానుసారతః శ్రీరామ స్త్వర్ధాంశవాన్ లక్ష్మణ శ్చతుర్థాంశవాన్ భరత స్త్వష్టమాంశవాన్ శత్రుఘ్న స్త్వష్టమాంశవా నితి పర్యవసితం.

ఏవం వ్యాఖ్యాన కర్తృభి రభివర్ణితార్థస్యచ శ్రీమద్రామాయణార్థోపబృంహక వాసిష్ఠ దౌర్వాస బోధాయ నాగస్త్యాధ్యాత్మరామాయణ స్కాంద పాద్మా ద్యనేక గ్రంథ ప్రతిపాదిత సాంప్రదాయార్థస్య చ తేజ స్తిమిరయో రివ పరస్పరవిరోధ స్సంజాఘటీతి-తత్ర కథంవా సిద్ధాంత ఇతి విచికిత్సాయాం సత్యాం సప్రమాణకై ర్వచనై స్సాధక బాధక నిరూపణపూర్వకతయా సిద్ధాంతః ప్రతిపాద్యతే. శ్రీమదధ్యాత్మరామాయణే-"వసిష్ఠఋశ్యశృంగాభ్యా మనుజ్ఞాతో దదౌ హవిః. కౌసల్యాయై స కైకేయ్యై అర్ధ మర్ధం ప్రయత్నతః. తత స్సుమిత్రా సంప్రాప్తా జగృధ్నుః పౌత్రికం చరుం. కౌసల్యాతు స్వభాగార్ధం దదౌ తస్యై ముదాన్వితా. కైకయీచ స్వభాగార్ధం దదౌ ప్రీతి సమన్వితా, ఉపభుజ్య చరుం సర్వా స్త్రియో గర్భసమన్వితాః" ఇతి. తత్రైవ ద్వితీయసర్గే- "తస్యాహం పుత్రతా మేత్య కౌస

పాలును సుమిత్రకుని చ్చెనని తాత్పర్యమని వ్యాఖ్యాతలు తమయభిప్రాయానుసారముగావర్ణించిరి. ఈయర్థమున

శ్రీరామలక్ష్మణాదుల కంశభాగిత్వమిట్లుకలుగును. రాముఁడర్ధాంశము కలవాఁడును, లక్ష్మణుఁడు చతుర్థాంశము గలవాఁడును, భరతుండష్టమాంశము గలవాఁడును, శత్రుఘ్నుఁడష్టమాంశము కలవాఁడు నని తెలియనగునని వారి యభిప్రాయము.

ఇట్లు వ్యాఖ్యానకర్తలచే వర్ణింపఁబడిన యర్థమునకును శ్రీమద్రామాయణార్థోపబృంహకములగు వాసిష్ఠ దూర్వాసబోధాయన అగస్త్య అధ్యాత్మ రామాయణ స్కాందపాద్మాది పురాణాములలోఁ జెప్పబడిన సాంప్రదాయార్థమునకును దేజస్తిమిరములకువలెఁ బరస్పర విరోధము సంఘటించుచున్నది. అచట నెటుల సిద్ధాంత మని సంశయముకలుగగా సప్రమాణములగు వచనములచే సాధక బాధకనిరూపణపూర్వకముగ సిద్ధాంతము ప్రతిపాదింపఁబడుచున్నది.

అధ్యాత్మరామాయణమున "ఋశ్యశృంగవసిష్ఠులవలన ననుజ్ఞనుఁ బొంది దశరథుఁడు మొదటఁ గౌసల్యకుఁ బాయసములో సగమువీసి యిచ్చెనుఁ రెండవసగమును కైకేయి కిచ్చెనుఁ అనగాఁ బాయసమయంతయు సరిగా రెండుభాగములుఁజేసి దశరథుఁడు కౌసల్యాకైకేయిల కొసంగినట్లును అంతనాకౌసల్యాకైకేయిలు తమతమభాగములలో సగముసగము తీసి, సుమిత్రకిచ్చినట్లును వారందఱు ననుభవించి గర్భవతులైనట్లును" జెప్పఁబడియున్నది. ఆగ్రంథముననే రెండవసర్గమునందు ,తననుజతుర్విధముగా జేసికొని వేర్వేఱు

ల్యాయాం శుభోదయే, చతుర్ధాత్మానమేవాహం సృజామీతరయోః పృథక్." అత్రత్య చతుర్ధాత్మానమితి వచనేన భగవతో నారాయణస్య శ్రీరామావతారే చతుర్ధా పరిణామ ఏవ సూచితో భవతి. కించ తత్త్వసంగ్రహ రామాయణే బాలకాండే దశరథం ప్రతి విష్ణూక్తిః-"ఇదం తు పాయసం దేహి పత్నీభ్యస్తవ పార్థివ; తస్మాత్తవ జనిష్యేహం మాం విభజ్య చతుర్విధం." అత్రాపి 'మాం విభజ్య చతుర్విధ మిత్యుక్త్యా చతుర్ధా విభాగ ఏవ సూచితో భవతి.

అపిచ స్కాందపురాణే దేవాన్ప్రతి విష్ణూక్తిః"-ఆత్మానం చతురో భాగాంస్తుల్యరూపాన్మహాబలాన్, రామరూపమహం యామి లక్ష్మణశ్చ మహాబలః. భరతో నామ ధర్మాత్మా శత్రుఘ్నస్తదనంతరం. అనయా వ్యక్త్యా తుల్యత్వ చతుర్ధా విభాగ ఏవ స్పష్టతయా ప్రతిపాదితో భవతి." అగస్త్యరామాయణే చతుర్థాంశస్తు రామః స్యాత్ ఇతి." అత్రాపి చతుర్థాంశస్తు రామ ఇత్యాదికంఠోక్త్యా సర్వేషాం సమానాంశభాక్త్వం నిశ్చితం భవతి. శ్రీమద్విదర్భరాజకృత చంపూరామాయణేపి- "కౌసల్యాయై ప్రథమమదిశద్భూపతిః పాయసార్ధం, ప్రాదాదర్ధం ప్రణయమధురం కేకయేంద్రస్య పుత్ర్యై, ఏతే దేవ్యౌ తరళమనసౌ పత్యురాలోచ్య భావం, స్వార్ధాంశాభ్యాం స్వయమకురుతాం పూర్ణకామాం సుమిత్రాం- అత్రాపి భోజరాజేన అధ్యాత్మరా

గా బుత్రభావము నొందెద'నని భగవంతుడు చెప్పినవాక్యమువలన భగవంతుఁడగు నారాయణమూర్తి శ్రీరామావతారకాలమున జతుర్విధపరిణామవంతుఁడనియే సూచితమగుచున్నది.—ఇంతియేగాక తత్వసంగ్రహరామాయణమున బాలకాండమున దశరథునిగూర్చి విష్ణుమూర్తివచనము "ఓదశరథుఁడా! ఈ పాయసము నీభార్యలకొసఁగుము, నన్ను జతుర్విధముగ విభజించుకొని జనింపఁగలనని చెప్పి పాయసమునంగు సాక్షాద్విష్ణువంతర్హితుఁడయ్యెను." అచ్చటను (మాం విభజ్య చతుర్విధం) అనఁగా నన్ను నాలుగుభాగములుగా విభజించుకొని అని చెప్పుటచేత చతుర్థావిభాగమే సూచితమగుచున్నది.

ఇంతియే కాదు, స్కాందమున దేవతలనుగూర్చి విష్ణువచనము—"నన్ను సమానరూపములగు మహాబలశాలినులగు నాలుగుభాగములనుగా విభజించుకొని నేను శ్రీరామరూపమును బొందెద. నాసోదరులు లక్ష్మణుఁడు భరతుఁడు శత్రుఘ్నుఁడు అనువారలుసు భాగజన్యులనియు" జెప్పుటచేత దుల్యత్వము. చతుర్విధ విభాగము స్పష్టముగఁ బ్రతిపాదితమగుచున్నది. అగస్త్యరామాయణమున శ్రీరాముఁడు చతుర్థాంశమని కంఠోక్తిగఁ జెప్పియుండుటచేత నందఱకు సమానాంశభాగిత్వము నిశ్చితమగుచున్నది. శ్రీమద్విదర్భరాజకృత చంపూరామాయణమున దశరథమహారాజు కౌసల్యకుఁ బ్రథమమున బాయసములో సగభాగము నిచ్చినట్లును పిదప రెండవసగమును కైకేయి కిచ్చినట్లును వారిద్దఱు సుమిత్రకుఁ దమతమభాగములలో సగముసగము భాగములనిచ్చి యామెను బూర్ణమనోరథురాలునిగాఁ జేసినట్లును చెప్పి

మాయణ వద్విభాగ క్రమ ఏవా భ్యుపగతః.

శ్రీమత్కవిజనసార్వభౌమేన కాళిదాసేనాపి అయమే వార్థో రఘువంశాఖ్యకావ్యే దశమసర్గే కంఠోక్త్యా ప్రకటీకృతః. తథాహి "తే బహుజ్ఞ స్యచిత్తజ్ఞే పత్న్యౌ పత్యుర్మహీక్షితః, చరోరర్ధార్ధభాగాభ్యాం తా మయోజయతా ముభే".

ఏవంచ సతి పూర్వోక్తాశేషగ్రంథ ప్రతిపాదిత పాయస విభాగానుసారేణ రామాదీనాం చతుర్ణామపి సమానాంశ భాక్త్వం పర్యవస్యతి. కించ వాల్మీకిరామాయణే బాలకాండే ౧౮ సర్గే- "భరతో నామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః, సాక్షాద్విష్ణోః చతుర్భాగ స్సర్వైః సముదితో గుణైః. అథలక్ష్మణ శత్రుఘ్నౌ సుమిత్రా జనయ త్సుతౌ, వీరౌ సర్వాస్త్రకుశలౌ విష్ణో రర్ధసమన్వితౌ." అత్ర సాక్షా ద్విష్ణో శ్చతుర్భాగ ఇత్యనేన విష్ణో రర్ధసమన్వితా విత్యనేనచ వాక్యద్వయేన భరతస్య శ్రీమహా విష్ణో శ్చతుర్భాగభాక్త్వం లక్ష్మణశత్రుఘ్నయో రుభయోరపి విష్ణో రర్ధాంశభాక్త్వం చ కంఠోక్త్యా ప్రతిపాదితం భవతి. ఏవం నిఖిలవచనగ్రంథార్థే నిశ్చితే కథం వాల్మీకినా సర్వజ్ఞేన సర్వసిద్ధాంతవిరుద్ధతయా పరమాన్నవిభాగో విభక్త ఇతి పూర్వపక్షే ప్రాప్తే కేచి దూచుః - అధ్యాత్మరామాయణాది గ్రంథప్రతిపాదిత పాయసవిభాగస్య కల్పాంతర విషయకత్వేన, ప్రకృతే వాల్మీకిమహర్షి ప్రోక్తరామాయణ ప్రతిపాదిత పాయస విభాగస్యచ విరోధలేశాభావాత్. విదర్భరాజకాళిదాసాదివిభాగస్తు అధ్యా

అధ్యాత్మరామాయణమునందువలెనే విభాగక్రమము అంగీకరించెను.

కవిజనసార్వభౌముఁడగు కాళిదాసకవియును నీయర్థమునే రఘువంశమహాకావ్యమున దశమసర్గమున గంఠోక్తిగఁ జెప్పెను. "ఎట్లన - దశరథుఁడు పాయసమును రెండువిధములుగ విభజించి కౌసల్యాకైకేయుల కివ్వఁగా వారిద్దరును రాజు నభిప్రాయమును గుర్తెంగినవారై తమ తమభాగములలో సగభాగమును బ్రత్యేకముగ సుమిత్రకిచ్చిరి యని చెప్పుటచేతను, బూర్వోక్తములగు నశేషగ్రంథములయందుఁ జెప్పఁబడిన విభాగానుసారముచేతను విచారింపఁగా శ్రీరామాదులగు నల్వురును, సమానాంశభాగిత్వమునందే పర్యవసానము.

వాల్మీకిరామాయణమున బాలకాండమున ౧౮ సర్గమున ౧౩ శ్లోకమున "విష్ణుమూర్తియొక్క నాల్గవభాగమును సర్వగుణశోభితుఁడును, సత్యపరాక్రముఁడు నగు భరతుఁడు కైకేయియందు బుట్టెననియు, సర్వాస్త్రకుశలులగు విష్ణుమూర్తియొక్క యర్ధభాగముతోఁగూడిన లక్ష్మణశత్రుఘ్నులను, సుమిత్రాదేవి కనెననియు" చెప్పుటనుబట్టి భరతుఁడువిష్ణుమూర్తియొక్క చతుర్భాగ మని చెప్పుటచేతను, లక్ష్మణ శత్రుఘ్నులు విష్ణుమూర్తియొక్క యర్ధభాగముతోఁ గూడినవార లని చెప్పుటచేత నీ రెండువాక్యములచేతను భరతుఁడు విష్ణుమూర్తియొక్క చతుర్థభాగ భాజుఁడనియు లక్ష్మణశత్రుఘ్నులిద్దరును విష్ణుమూర్తియొక్క యర్ధాంశభాజులనియుఁ గంఠోక్తిగఁ జెప్పఁబడినది యగుచున్నది. ఇవ్విధముగ నిఖిలగ్రంథవచనార్థము నిశ్చయింపఁబడఁగా వాల్మీకి సర్వజ్ఞుఁడయ్యును సర్వసిద్ధాంత విరుద్ధముగ బరమాన్నవిభాగమును నెటులఁజేసెనని పూర్వపక్షమురాఁగా గొందఱిటుల సమాధానము చెప్పిరి. ఏమనఁగా- అధ్యాత్మరామాయణాది గ్రంథప్రతిపాదిత పాయస విభాగము కల్పాంతరవిషయమగుటచేత, వాల్మీకిమహర్షి ప్రణీత రామాయణప్రతిపాదిత పాయసవిభాగమునకు విరోధములేదనియు, విదర్భరాజ కాళిదాసాదికర్తృవిభాగము అధ్యాత్మరామాయణము నందున్న వి

త్మరామాయణస్థ విభాగప్రతిబింబభూత ఏ వేతి సుతరాం నతద్వి రోధ ఇతి. తన్న. తత్ర పూర్వోక్త కల్పాంతర విషయకత్వకల్పనే ప్రమాణాదర్శనాత్ అసంతుష్టి రేవ విదుషాం భవేత్. స్వవా క్యంతు నతత్సాధకం - పరంతు స్వాశక్త్యుద్బోధకం తథాచ- "శ్లో॥ రామాయణేతిహాసస్తు బహుధా ఋషిభిః కృతః, తథాపి వాల్మీకి కృతి స్త్వాధారో మానినాం కృతేః." ఇతి.

"రామాయణాదేవ నానా సంతి రామాయణానిహి, శత కోటిమితాదేవ విభక్తాని పృథక్పృథక్॥" ఇతి. "రామాయణా న్యనేకాని పృథ గగ్రే మునీశ్వరాః, భాగా ద్భరతఖండాన్తర్గతా త్కుంభోద్భవాదయః. కరిష్యంత్యత్ర శతశ స్తానిసర్వాణి పార్వతి, వాల్మీకీయాద్వినా దేవి నజ్ఞేయాని మనీషిభిః." ఇత్యా దివచనప్రమాణానుసారేణ సర్వరామాయణైకవిరోధ స్సంఘ టతే పునశ్చ విదర్భరాజాదయః శ్రీమద్వాల్మీకికావ్యం విహా య కి మర్థం కల్పాంతరీ యాధ్యాత్మరామాయణపక్షం స్వీకు ర్వంతి? తథైవోక్త మిత్యత్ర కింవా ప్రమాణం? కుత్రాపి మానా భావాత్, అస్మత్పక్ష మవలంబ్యైవ వాల్మీకిరామాయణరీత్యా విభాగోత్ర భోజరాజాదిభిః ప్రతిపాదితఇతి మానాచ్చ, తదుక్తి ర్నసంగచ్ఛతే.

వాల్మీకిమార్గ మవలంబ్యైవ భోజరాజాదయః స్వకీయ కావ్యం గ్రథితవంత ఇత్యత్ర ప్రమాణం - "వాల్మీకిగీత రఘుపుంగవ కీర్తిలేశైః, తృప్తిం కరోమి కథమ ప్యధునాబు

భాగమునకుఁ బ్రతిబింబమే యనియుఁ దద్విరోధము లేదనియు చెప్పెదరు: కాని యది సమీచీనముకాదు. అచ్చటఁ బూర్వోక్త కల్పాంతర విషయ కత్వమును గల్పించుటలోఁ బ్రమాణమును జూపక పోవుటవలనను బండితు లకు సంతుష్టికలుగ నేరదు.

స్వవాక్యము తత్సాధకమును గానేరదు. ఇక నేమన? తనయశక్తతను దెలియఁజేయును. "రామాయణేతిహాస మనేకమహర్షులచేఁ జేయబడినది. అట్లయ్యును నితరమహర్షులకృతులకు వాల్మీకికృతియే యాధారము" అని చెప్పబడియున్నది. "శతకోటిశ్లోకపరిమితమగు రామాయణమునుండియే నానారామాయణములు వేర్వేఱుగ విభక్తములయిన వనియు, ఓ పార్వతీ! భరతఖండాంతర్గతమగు రామాయణభాగమునుండియే యగస్త్యాదులు వేర్వేఱుగా ననేకరామాయణములను రచియింపఁగలరనియు, నారామాయణములన్నియు వాల్మీకి కృత రామాయణముకంటె వేఱుకాఁజాలవనియుఁ" జెప్పఁబడియుండుటచే నావాక్యములను విచారించిన సర్వరామాయణముల కైక్యవిరోధము సంఘటించును. మఱియు విదర్భరాజాదులు శ్రీమద్వాల్మీకి కావ్యమునువిడిచి యెందులకు కల్పాంతరీయమగు నధ్యాత్మరామాయణము ననుసరించెదరో యది సంశయాస్పదవిషయ మని తెలియనగు. ఆలాగుననే చెప్పఁబడినది యనుటలోఁ బ్రమాణమేమి? మాపక్షము నవలంబించియే వాల్మీకిరామాయణ రీతిచే విభాగము భోజరాజాదులచేఁ జెప్పఁబడినది యని ప్రమాణముండుట వలనను వారివాదము సరియైనది కానేరదు.

వాల్మీకిమార్గము ననుసరించియే భోజరాజాదులు స్వకీయకావ్యమును రచించిరి యనుటలోఁ బ్రమాణమును కలదు. ఏదియనగా - భోజరాజు ప్రథమమునఁ దనప్రతిజ్ఞలో "వాల్మీకిచే గానముచేయఁబడిన శ్రీరామచంద్రకీర్తి యొక్క లేశములచే నతికష్టముచే విబుధులకుఁ దృప్తినిఁ జేయుదు" నని చెప్పి

ధానాం-" ఇత్యాదినా వాల్మీకినాపి తత్కృతగ్రంథ ప్రశంసా దర్శనాత్ అధ్యాత్మగ్రస్య బోధాయనాది రామాయణాది కర్తృప్రోత్సాహభావాచ్చ పూర్వోక్తం దృఢంభవతి. తథాచ॥ పాయస విభాగస్య తత్కర్తృత్వస్య చ తత్ప్రాశన క్రమస్యచ తదుత్తరం శ్రీరామాదీనాం చతుర్ణాం భాగతారతమ్యస్య చ తత స్తదుత్పత్తిప్రయుక్త జ్యైష్ఠ్యకానిష్ఠ్యయోశ్చ శ్లో॥ "లక్ష్మణో రామచంద్రేణ శత్రుఘ్నో భరతేనచ, ద్వంద్వీభూయ చరంతౌ తౌ పాయసాంశానుసారతః" పాద్మేఽపి। "శ్లో॥ యుగంబభూవతు స్తత్ర సుస్నిగ్ధౌ రామలక్ష్మణౌ। తథాభరతశత్రుఘ్నౌ పాయసాంశవశాత్స్వతః" ఇత్యుక్తస్నేహసంబంధస్యచ యథాశ్రుతరీత్యావిరోధః ప్రతిభాతీతి. తత్పరిహారార్థం ప్రాచీనైః సర్వసమరసతయా సిద్ధాంతిశ్లోఽర్థః వర్ణితః తథాహి "శ్లో॥ కౌసల్యాయై నరపతిః పాయసార్థం దదౌ తదా, అర్ధా దర్ధం దదౌచాపి సుమిత్రాయై నరాధిపః. కైకేయ్యై చావశిష్టార్థం దదౌపుత్రార్థకారణాత్, ప్రదదౌ చావశిష్టార్థం పాయసస్యామృతోపమం. అనుచింత్య సుమిత్రాయై పునరేవ మహీపతిః." అస్యార్థః నరపతిః=దశరథః పాయసార్థం= ప్రాజాపత్య పురుషాల్లబ్ధ పాయసే సమాంశార్థం కౌసల్యాయై=కౌసల్యానిమిత్తాయ, దదౌ=అఖండయదిత్యర్థః- దోఽవఖండన ఇత్యస్మా ద్ధాతో ర్లిటి ప్రథమపురుషైకవచనే దదావితి రూపం నిష్పద్యతే. నతుఇదంరూపం డుదాఞ్ దానే

శ్రీవాల్మీకిమహామునియు తత్కృతగ్రంథ ప్రశంసయును జేయుటవలనను, నెచ్చటను దనగ్రంథమందు అధ్యాత్మగ్రస్థ బోధాయనాది రామాయణకర్తలను స్తోత్రము చేయకపోవుటవలనను పూర్వోక్తరీతిగా వాల్మీకిమార్గము ననుసరించి చేసిరనియే తెలియనగును. పూర్వపక్షీయమతరీతిచేఁ బాయస విభాగమునకును దత్కర్తృత్వమునకును దత్ప్రాశనక్రమమునకును తదనంతరము శ్రీరామాదులకు నల్వురకును భాగతారతమ్యమునకును ననంతరము తదుత్పత్తిప్రయుక్తజ్యైష్ఠ్యకానిష్ఠ్యములకును "లక్ష్మణుఁడు రామచంద్రునితోడను శత్రుఘ్నుఁడు భరతునితోడను ద్వంద్వీభూతులై పాయసాంశానుసారముచే సంచరించుచుండిరి" అనియు, పాద్మమునందు "వారిలో రామలక్ష్మణులన్యోన్యము మైత్రిగలవారై యొకజట్టుగానైరి. అట్లే భరతశత్రుఘ్నులును పాయసాంశవశమువలన నొకజట్టుగానైరి." అనియు చెప్పఁబడిన స్నేహబంధమునకు యథాశ్రుతరీతిగ విరోధము తోఁచుచున్నది. కానతత్పరిహారమునకై ప్రాచీనులు సర్వసమరసమగునటుల వాల్మీకిశ్లోకములకు సిద్ధాంతార్థము నిట్లు వర్ణించిరి. ఎట్లన -

నరపతిః-దశరథమహారాజు, పాయసార్థం=ప్రాజాపత్య పురుషుని వలన లభించినపాయసమునందలి సగభాగమును, కౌసల్యాయై=కౌసల్యాదేవి కొఱకు, దదౌ=విభజించెను" 'దో' అను ధాతువునకు నవఖండమని యర్థము. 'దో' అను ధాతువునకు లిట్ ప్రథమపురుషైకవచనమున (దదౌ) అను రూపమేర్పడును. (దదౌ) అనునది డుదాఞ్ దానే అనఁగా నిచ్చుట యను నర్థముగల ధాతువునుండి పుట్టినదికాదు. ఇట్లుచెప్పుటచేత కౌసల్యా

ఇతి ధాతో ర్నిష్పన్నం. ఏతేన కౌసల్యోద్దేశ్యకత్వేన పాయస్య సమార్ధవిభాగస్సూచితః. తథాచ యదర్ధం ప్రథమతో దశరథేన విభక్తం తత్కౌసల్యాసంబంధీత్యర్థో లభ్యతే. తథా విభాగావ్యవహితోత్తరకాలే అర్ధా దర్ధమితి ఏతస్మిన్నర్థే (చశబ్దాపిశబ్దయోః) ప్రయోగబలాత్ తయోరన్యతరావ్యయేన పూర్వోపాత్త కౌసల్యాయా ఇతిపదం. సముచ్చీయతే అర్ధాదర్ధమితి పదానిచ ఆవర్తితాని భవంతి. తథాచాయ మర్థః.

నరపతిః = దశరథః, కౌసల్యాయై = కౌసల్యాఖ్యజ్యేష్ఠభార్యాయై, అత్ర చతుర్థీ సంప్రదాన ఇతి సూత్రేణచతుర్థీ అర్ధాత్పూర్వం విభక్తసమాంశా దర్ధం సమచతుర్థభాగం దదౌ = దత్తవాన్, పునరప్యయమేవార్థ శబ్దః చ శబ్దేన సముచ్చీయతే. తథాచాయమర్థః అర్ధాదర్ధం సమచతుర్థాంశం సుమిత్రాయై ద్వితీయభార్యాయై దదౌ = దత్తవాన్। అత్రాపిదదౌ ఇతిపదం చశబ్దేన సముచ్చీయతే। (దశరథః ప్రథమతః పాయసం ద్విధా విభజ్య. తత్రైకంభాగం ద్విధావిభజ్యచతుర్థ భాగమేవ కౌసల్యాయై దత్వా ద్వితీయంభాగం సుమిత్రాయా అపి దత్తవానితి భావః। అవశిష్టార్థమిత్యత్ర షష్ఠీ తత్పురుషసమాసః। తథాచావశిష్టస్యార్ధాంశస్యార్థం సమచతుర్థభాగమిత్యర్థః కైకేయ్యై=తృతీయభార్యాయై దదౌ=దత్తవాన్। అమృతోపమం సర్వోత్తమరసవదమృతాఖ్య వస్తుసదృశం। అవశిష్టార్థం అత్ర కర్మధారయ

ద్దేశ్యకముగాఁ బాయసమున సమార్థభాగము సూచితమగుచున్నది. యదర్థమై ప్రథమమున దశరథుఁడు విభజించెనో యది కౌసల్యాసంబంధి యని యర్థము ప్రాప్తమగును. (తథా) విభాగా వ్యవహితోత్తర కాలమున (అర్ధాదర్ధమితి) ఈయర్థమున చ శబ్దాపి శబ్దముల ప్రయోగ బలమువలనఁ చ, అపి, యను నవ్యయములలో రెండవది, యగు అపి యను నవ్యయముచేత ముందుఁజెప్పబడిన కౌసల్యాయా, అను పదమునకు సముచ్చయము. 'దదౌ అర్ధాదర్ధం' అనుపదములు రెండుపర్యాయములు చెప్పదగియున్నది. ఇక నిష్కృష్టార్థ మేమన. నరపతిః=దశరథుఁడు కౌసల్యయను జ్యేష్ఠభార్యకొరకు. ఇచ్చట కౌసల్యాయై, అను చతుర్థీవిభక్తి. చతుర్థీసంప్రదానే॥ అనుపాణిని సూత్రముచేవచ్చినది. అనగాఁ బూర్వము విభజింపఁబడిన సమాంశములలో సగభాగము నాల్గవభాగము నిచ్చెను. మరల నీయర్థశబ్దము చ శబ్దముచే సముచ్చయింపఁబడుచున్నది. అట్లగుచో నీయర్థము అర్ధభాగమున సగము సుమిత్రయను రెండవభార్యకిచ్చెను. ఇచ్చోట నున్న "దదౌ" అనుపదము చశబ్దముతో సముచ్చయింపఁబడుచున్నది. దశరథుఁడు పాయసమును మొదట రెండుగా విభజించి యందొకభాగమును రెండుగా విభజించి నాల్గవభాగమును మాత్రము కౌసల్యకిచ్చి నాల్గవభాగమును సుమిత్రాదేవికిచ్చెను. "అవశిష్టార్ధం" అనునప్పుడు షష్ఠీతత్పురుష సమాసము. మిగిలిన సగభాగములోని సగము సమచతుర్థభాగమును కైకేయ్యై=మూఁడవ భార్యకొరకు. దదౌ=ఇచ్చెను. అమృతముతో సమానమును, సర్వోత్తమ రసముగలదియు అమృతమను వస్తువుతో సమానమైనదియు నగు, అవశిష్టార్థము.

సమాసః। అవశిష్టం యదర్ధం చతుర్థాంశ మిత్యర్థః। పునశ్చసుమిత్రాయా ఏవ=ద్వితీయభార్యాయా ఏవ అనుచింత్య=సమ్యగాలోచ్యేత్యర్థః. దదౌ=దత్తవానితిసర్వ మనవద్యం కతక తిలక వ్యాఖ్యాయామప్యేవ మంగీకృతత్వాత్. సర్వం సమంజసమ్.

"అపిచాత్రిస్య అనుచింత్య సుమిత్రాయై పునరేవ మహీపతి" రిత్యత్ర అనుచింత్య ఆలోచ్య "ఆత్మానం చతురో భాగాన్ తుల్యరూపాన్ మహాబలాన్" నిత్యాది ప్రాజాపత్య పురుష వచనం కౌసల్యా కైకేయ్యో రభిప్రాయం చ సమ్యగాలోచ్యే త్యర్థః. తథాచ దశరథః కౌసల్యోద్దేశ్యకత్వేన దత్తార్ధాంశస్యార్ధం స్వీకృత్య దత్తను భుక్త్వాఅవశిష్ట పాయసాంశం కింవాకరోతి పశ్యామీతి జిజ్ఞాసమానాం సుమిత్రాం దృష్ట్వా ద్వితీయ భార్యాయై అధికాంశదానం నైవ న్యాయ్యమితి కించిదాలోచ్య శ్లో॥ "లక్ష్మణశ్చైవ శత్రుఘ్నః సుమిత్రాయాం జనిష్యత" ఇతి ప్రాజాపత్య వచనం చ సమ్యగ్బుద్ధ్వా ఇయం చ దైవగతిరితి మనసి నిశ్చిత్య "ఆత్మానం చతురో భాగాన్ తుల్యరూపాన్ మహాబలాన్ భార్యాణా మనురూపాణా మశ్నీతేతి ప్రయచ్ఛే" త్యాది ప్రాజాపత్య పురుష వచనానురోధేన న్యూనాధిక భాగ కల్పన మనుచితమితి మత్వా తదవశిష్ట చతుర్థాంశమపితి సుమిత్రాయా ఏవ దదావితి దిక్.

౧]

ఇచ్చుట కర్మధారయసమాసము, అవశిష్టం—మిగిలిన, అర్ధం=నాల్గవభాగము, మరల సుమిత్రాదేవికొరకు, అనుచింత్య=బాగుగా నాలోచించి దదౌ=ఇచ్చెను. అనియర్థము చెప్పిన నంతయు నిర్దోషము. ఇట్లే కతక తిలక వ్యాఖ్యానములందునుండుటవలన అంతయు సమంజసము. – మఱియు దశరథుడాలోచించి మరల సుమిత్రకొసంగెను." అనుచోట 'అనుచింత్య=ఆలోచించి" అనగా "ఆత్మానంచతురో భాగాన్" అను ప్రాజాపత్యపురుష వాక్యమును కైకేయీకౌసల్యల యభిప్రాయమును బాగుగ నాలోచించి యని యర్థము. దశరథుడు మొదట కౌసల్యకొసంగిన సగభాగములో సగము (చతుర్థభాగమును) తాను గ్రహించియు, భుజింపక తక్కువగల పరమాన్న భాగము నేమి సేయుగలవాడో చూతముగాక యని యాలోచించు మన్న సుమిత్రను చూచి ద్వితీయ భార్యకధిక భాగము నొసంగుట యుక్తము కాదని యించుక యోచించి "సుమిత్రయందు లక్ష్మణశత్రుఘ్నులు జనింతురు" అను ప్రాజాపత్యపురుషుని వాక్యమును స్మరించియు, భగవదుద్దేశముగూడ నిట్టిదియే యని మనమున నిశ్చయించియు' "ఆత్మానంచతురో భాగాన్" భార్యాణామనురూపాణామశ్నీతేతి ప్రయచ్ఛవై" అనుప్రాజాపత్యపురుషవచనానుసారముగ న్యూనాధిక భాగకల్పనమనుచితమనియు దలంచి, మిగిలిన నాల్గవభాగమును, సుమిత్రకే యొసంగెను.

అన్యచ్చ పరమార్థ విచారణే "మాయా చావిద్యా చ స్వయమేవ భవతి." ఇత్యుక్త రీత్యా అవ్యక్తైకాంశ భూతాయాః మాయాయాః సత్వాంతరితే సత్వ తమస స్వరూపిణ్యౌ కౌసల్యా కైకేయ్యౌ. తయోః స్వరూపయోః సమానార్ధ భాగ ద్వయ మేళనే రజోగుణ మివ సుమిత్రాప్యావిర్భవిష్యతి కిల; తథా సతి సాత్విక స్వరూప స్త్వర్ధాంశ మేవం తథైవ తామస్యా ప్యర్ధాంశం రాజసస్య పూర్ణాంశత్వం స్పష్టమేవ, అతఏవ దశరథ స్సైత త్సర్వమప్యాలోచ్య కౌసల్యా కైకేయ్యోః పాదాంశ దానం సుమిత్రాయా స్త్వర్ధాంశ దానం కృతమితి సర్వం సుందరం.

ఉత్తరత్ర శ్రీరామజననే శ్లో. "కౌసల్యా జనయద్రామం దివ్యలక్షణసంయుతం విష్ణోరర్ధం మహాభాగం పుత్రమిక్ష్వాకు నందన" మిత్యత్ర అర్ధశబ్దస్య "పుంస్యర్ధోర్ధం సమేంశకే" త్యమరకోశ బలాత్ విష్ణు తుల్యార్థ పరత్వ మేవేత్యర్థం విహాయ శ్రీమహావిష్ణో రర్ధాంశ మితికేచిద్వ్యాఖ్యానం చక్రుః తన్న తత్ర పూర్ణావతారత్వ లోప దోషాపత్తేః. నేతి చేన్న. "అర్ధ స్తురీయ భాగేస్యా" దిత్యమర శేషోక్త్యా విష్ణోరర్ధ మిత్యత్ర విష్ణోః పాదాంశ ఇత్యపి వక్తుం శక్యత్వాత్. ఇద మేవ వాల్మీకి హృదయం అగస్త్య దుర్వాస వసిష్ఠ విశ్వామిత్ర ప్రభృతిభి స్తత్తత్కృతరామాయణే ష్వయమేవార్థః సుస్పష్టతయా ప్రకాశిత ఇతి సర్వం నిర్దుష్టమ్.

పరమార్థమును విచారింప "మాయయు. నవిద్యయు స్వయముగనే యగుచున్నవి." అనువచనానుసారముగ నవ్యక్తైకదేశమగు మాయయొక్క సత్వ, తమోగుణస్వరూపిణులు. కౌసల్యయు, కైకేయియును నైయున్నవారు. సత్వతమో గుణములయొక్క సమానార్థభాగముల మేళగించిన రజోగుణముద్భవించినటుల సుమిత్రియునుద్భవించును. దీనివలన సాత్వికస్వరూపమర్ధాంశమనియు, తామసస్వరూప మర్ధాంశమనియు; రాజసస్వరూపము పూర్ణాంశమనియు స్పష్టమగుచున్నది. కావుననే దశరథుఁడంతయు నాలోచించి కైకేయీ, కౌసల్యలకు పాదాంశమును. సుమిత్రికర్ధాంశము నొసంగెననిచో సర్వము సుందరముగ కుదురును.

మున్ముందు శ్రీరామచంద్ర జననఘట్టమునందలి కౌసల్యా......విష్ణోరర్ధంమహాభాగం పుత్రమిక్ష్వాకునందనమ్' అను శ్లోకమునంగల "యర్ధ" శబ్దమునకు "పుంస్యర్ధోర్ధంసమేంశకే" అనునమర నిఘంటువుననుసరించి విష్ణుతుల్యుడను నర్థమును వదలి విష్ణువు యొక్క యర్ధాంశము రాముఁడని కొందరు చేసినవాఖ్యానము సమంజసము కాదు. అట్లర్థముచేయుచో శ్రీరామావతారము పూర్ణావతారమని చేయు నిర్ణయమునకు భంగము వాటిల్లును. అర్థశబ్దమెట్లు కుదురుననినచో "అర్ధస్తురియభాగస్యాత్." యనునమరశేషవాక్యము ననుసరించి తురీయభాగమనపాదభాగముకనుక రామావతారము విష్ణువుయొక్క పాదాంశమనుటయు దోషముకాదు. కావున వాల్మీకిహృదయము పూర్వోక్తప్రకారమే యనవలయును. అగస్త్య, దుర్వాస, వసిష్ఠ, విశ్వామిత్ర ప్రభృతి ఋషిపుంగవులచే రచియింపబడిన రామాయణములందును నీయర్థమును స్పష్టముగ వెల్లడిచేయబడియున్నది. అని చెప్పబడిన, సర్వము, నిర్దుష్టముగను

మునిభావప్రకాశకారస్తు సర్వపురాణ రామాయణాదీనా మవిరోధా యాథో లిఖితప్రకారేణ సమీచీనతయా ఽక్లిష్ట కల్పనయా చ వ్యాఖ్యాతవాన్. (కథం) తదా తస్మిన్కాలే పుత్రార్థకారణాత్ = పుత్రప్రయోజననిమిత్తాయ నరపతిః = దశరథః, పాయసార్ధం = పాయసే అర్ధభాగం కౌసల్యాయై దదౌ = దత్తవాని త్యంతం సమానార్థకం, నరాధిపః = దశరథః, సుమిత్రాయైచాపి అర్ధాత్ = కౌసల్యాయాః దత్తాదర్ధభాగాత్, అర్ధం అర్ధభాగం = చతుర్భాగ మిత్యర్థః, దదౌ = దత్తవాన్, కైకేయ్యైచ అవశిష్టార్ధం = కౌసల్యా సుమిత్రయోర్దత్తా దర్ధభాగా దవశిష్టభాగేఽర్ధం, దదౌ = దత్తవాన్. మహీపతిః = దశరథః, అనుచింత్య = ఆలోచ్య, పునరేవ సుమిత్రాయై అవశిష్టార్ధం = అర్ధార్ధం కైకేయ్యాః దత్తాద్భాగా దవశిష్టం చతుర్భాగ మిత్యర్థః, ప్రదదౌ = దత్తవానితి. తథాచాయమత్ర నిష్కర్షః. తదా దశరథః ప్రథమం కౌసల్యాయై పాయసార్ధం దత్త్వా, తస్యై దత్తా దర్ధాదేవ అర్ధం సుమిత్రాయై దత్తవానితి, అవశిష్ట స్యార్ధస్య అర్ధం కైకేయ్యై దత్తవాన్, కైకేయ్యాః దత్తా ద్భాగా దవశిష్టం చతుర్భాగం పునః సుమిత్రాయై దదౌ. తథాచ కౌసల్యాయాః చతుర్థభాగం కైకేయ్యా అపి చతుర్థభాగం అవశిష్టచతుర్థ భాగంచ పునస్సుమిత్రాయై దదావితి పర్యవసితం మునిభావ ప్రకాశికారేణైవం వ్యాఖ్యాయ పాయసవిభాగవిరోధః పరిహృతః. నన్వేవం పాయసవిభాగ

మునిభావప్రకాశికాకారుఁడు సర్వపురాణరామాయణాములకు విరోధము కలుగకుండుటకై క్రిందివిధముగ సమీచీనముగ క్లిష్టకల్పనములేకుండగ వ్యాఖ్యానముచేసిరి. యేమున, తదా=అప్పుడు - పుత్రార్థకారణాత్-పుత్రప్రయోజననిమిత్తమై, నరపతిః=దశరథమహారాజు, కౌసల్యాయై=కౌసల్యకొఱకు, పాయసార్ధం=పాయసములోసగమును, దదౌ=ఇచ్చెను. ఇంతవరకు సమానమే. నరాధిపః=దశరథ మహారాజు, సుమిత్రాయైచాపి=సుమిత్రకొఱకును, అర్ధాత్=కౌసల్య కివ్వఁబడిన సగములో, అర్ధం=సగమును, దదౌ=ఇచ్చెను. కైకేయ్యైచ=కైకేయికొఱకును, అవశిష్టార్ధం=పూర్వము కౌసల్యామిత్రల కివ్వగా మిగిలిన సగములో సగమును, దదౌ=ఇచ్చెను. దశరథుఁడాలోచించి-తిరిగి-సుమిత్రాయై=సుమిత్రకొఱకు, అవశిష్టార్ధం=కైకేయికొఱకివ్వబడిన భాగముపోగా మిగిలినభాగమును, ప్రదదౌ=ఇచ్చెను. భావమేమనగా - నపుడు దశరథుఁడు మొదట గౌసల్యకుఁ బాయసంబులో సగమునిచ్చెను. కౌసల్య కిచ్చినసగములో సగమువీసి సుమిత్రకిచ్చెను. మిగిలిన సగములో సగమును గైకేయి కిచ్చెను. అంత నవశిష్టంబగు నాలవపాలును సుమిత్రకేయిచ్చెను. అనఁగాఁ గౌసల్యకు నాలవపాలును సుమిత్రకు నాలవపాలును గైకేయికి నాలవపాలును మిగిలిన నాలవపాలును మఱల సుమిత్రకునిచ్చెను. అని తాత్పర్యము. మునిభావప్రకాశికాకారులు నైవిధముగ నర్థమును బాగుగ వర్ణించి పాయసవిభాగవిరోధమును బరిహరించిరి. ఇవ్విధమునఁ బాయసవిభాగనిర్ణయమున విరోధము పరిహృతము. ఓయీ! ఇట్లు బాయసవిభాగనిర్ణయమున విరోధపరిహారము కలిగినను "పాయసప్రదాన

నిర్ణయే విరోధపరిహారేపి పాయసప్రదాన కర్తృత్వాంశే విరోధోప్యపరిహార్య ఏవ. కుతః అధ్యాత్మ రామాయణే కౌసల్యా కైకేయీభ్యామేవ దశరథః పాయసం దత్తవానితి, వాల్మీకి రామాయణే తు దశరథ ఏవ తిసృభ్య స్స్వయ మేవ పాయసం దత్తవానితి, స్పష్టోక్తత్వాత్. యద్వా దదావిత్యత్ర ణిజం తార్థం ప్రకల్ప్య దాపయామాసేత్యుక్తి రపి న సంగచ్ఛతే. "భార్యాణా మనురూపాణా మశ్నీతేతి ప్రయచ్ఛవై" ఇతి తిసృభ్యోఽ. విశేషేణ పాయస ప్రదా దానస్య ప్రాజాపత్య పురుష విహితత్వా దితిచే దుచ్యతే.

తతోఽయ మర్థః మహాప్రాజ్ఞో దశరథః సమభాగమేవ పాయసం విభజ్య కౌసల్యాయై కైకేయ్యైచ దత్వా తదనుమతి పూర్వకం సుమిత్రాయై తాభ్యా ముభాభ్యాం స్వార్ధభాగ ద్వయం గృహీత్వా స్వయం దదౌ సుమిత్రాయాః కౌసల్యాపేక్షయా సౌమనస్యం తతశ్చ చతుర్థాత్మానం తుల్యరూపేణ విభజ్య "భార్యాణామను రూపాణామశ్నీతేతిప్రయచ్ఛవై" తవపుత్ర "త్వం భవిష్యామీ" తి ప్రాజాపత్యపురుష వాక్యస్య సార్థక్యం చ నిశ్చిత్య చాతుర్యేణ తిసృభ్యోపి పత్నీభ్య స్సమ మేవ పాయసం తదా వితి. ఏవం చ, అధ్యాత్మరామాయణే సుమిత్రాయై ఇత్యత్ర చతుర్థ్యా ఉద్దేశ్యత్వం ప్రకల్ప్య దశరథా యేత్యధ్యాహృత్య చ, తస్యా ఏవ చరుం దశరథ హస్తే దదా విత్యర్థ ఏవ ఉచితః. అన్యథా కౌసల్యా కైకేయీ

కర్తృత్వమునంగల విరోధము పరిహరింపరానిది. అధ్యాత్మరామాయణమున దశరథుఁడు, కౌసల్యకును, కైకేయికిని, మాత్రమే పాయసమిచ్చినటుల కలదు. వాల్మీకి రామాయణమునందు కౌసల్యా, కైకేయీ, సుమిత్రలకు ముగ్గురకును దశరథుఁడే యొసంగినటుల కలదు. లేక (దదౌ) ఇచ్చెను అనుపదము ణిజర్థమును (ప్రేరణార్థమును) కల్పించి దాపయామాస (ఇప్పించెను) అని చెప్ప వచ్చుననినచో "ననురూపలగు భార్యలకు ముగ్గురకును నీపాయసము నొసంగుమ"ని ప్రాజాపత్య పురుషుఁడు సమానముగ ముగ్గురుభార్యలకు నివ్వవలసినదని చెప్పిన యాజ్ఞనుల్లంఘించిన దోషమును, దశరథునకంటుకట్ట వలసి వచ్చును. కావునది కుదరదనినచో నా వాదమున క్రింది రీతిని యధ్యాత్మ రామాయణ, వాల్మీకిరామాయణ వాక్యముల కర్థమును నిర్ణయించిన యెడల ప్రత్యుత్తర మొసఁగఁబడినట్లగును. అదెట్లన?

మహాప్రాజ్ఞుఁడగు దశరథుఁడు పాయసమును సమముగ విభజించి కౌసల్యకును, కైకకును చెరిసగ మిచ్చెను. పిదప వారి యంగీకారమును గైకొని వారికిదివరకొసంగిన భాగములనుండి సగభాగమును తాను గైకొని సుమిత్ర కిచ్చెను. "చతుర్విధముల దనను విభజించి యనురూపలగు భార్యలకు ముగ్గురకు భక్షింపుఁడని యీపాయసమునిమ్ము నీకు పుత్రుఁడనై జనింతును" అని నుడివిన యజ్ఞపురుష వాక్యమునకు సార్థక్యమును నిశ్చయించి నేర్పుమెయి మూవురకును సమముగ పాయసమునొసంగెను. అధ్యాత్మరామాయణమునందలి "(సుమిత్రాయై" (సుమిత్రకొఱకు) అను చతుర్థికుద్దేశ్యత్వమును కల్పించి "దశరథాయ" (దశరథునికొఱకు) అను పదము నొకదాని నధ్యాహారము తెచ్చికొని "సుమిత్ర నుద్దేశించి దశరథునికి పాయసమునొసంగిరని యర్థము చెప్పినయెడల నుచితముగ నుండును. లేనియెడల దశరథమహారాజు కౌసల్యకును, కైకేయికిని స్వయముగ పాయసము నొసంగెననుటవలన నాతనికి

భ్యాం సాక్షాత్స్వయ మేవ పాయసదానేన తద్విషయే గాఢానురాగం ప్రకటయతో దశరథస్య సుమిత్రావిషయే సపత్నీభ్యాం చరోర్దాపనే దాక్షిణ్య భంగ ఇతి మహదనిష్టం. అత ఏవ ప్రథమాంశ దానేన కౌసల్యా కైకేయ్యౌ, తాభ్యా మేవ సప్రణయం, స్వయం గృహీతస్య పాయసస్య స్వస్వాధికాంశ దానేన సుమిత్రాం చానందయతః పత్యుః పత్నీ సన్మాన చాతురీం సర్వేష్వపి రామచరిత్ర ప్రతిపాదక గ్రంథేషు "సంమానం మేనిరే సర్వాః ప్రహర్షోదితచేతస" ఇతి వాల్మీకీయే "తరళమనసః పత్యు రాలోచ్య భావ" మితి భోజరాజీయే, "బహుజ్ఞో చిత్తజ్ఞే" ఇతి కాళిదాసీయే చ ప్రసిద్ధిరస్తి. ఏవ మధ్యాత్మ రామాయణస్య వాల్మీకి రామాయణస్య చ పాయసప్రదాతృత్వాంశ విరోధో పి దూరాపాస్తః.

కైకేయీదానాంతర మేవ సుమిత్రాయాః పాయస ప్రదానం ప్రతీత్య సత్యా కౌసల్యాసంబంధ్యర్ధా దితి పదసంబంధ నార్థం తు మహర్షిణా ప్రతిపాదిత మితి నతావతా వ్యుత్క్రమ ఇతర గ్రంథానా మితి పూర్వోక్త సకల విరోధ పరిహార ఇత్యలం.

తథా పరమాన్న ప్రాశన క్రమేణైవ శ్రీరామ భరత లక్ష్మణ శత్రుఘ్నానా ముత్పత్తి క్రమః. తథాహిప్రథమం దశరథేన దత్తం స్వకరస్థం పాయస మర్ధాంశం కౌసల్యా నాభక్షయత్

వారియందనురాగము గాఢమనియు, సుమిత్రకు చవతులచే నిప్పించెననుట వారియందనురాగము సన్నమనియు నేర్పడును. ఇట్లనుట వలన నాతని యుదారతకు భంగమువాటిల్లుచున్నది. కనుక పైన వివరించిన రీతిని మొదట కైకేయీ కౌసల్యలకు సమభాగముల నొసంగుటచే వారియువురిని, వారల యనుమతిప్రకారము వారి భాగములనుండి సగభాగమును, తాను గైకొని వారికిచ్చిన దానికంటె నధిక భాగమును సుమిత్రకొసగుటచే నామెనుగూడ దశరథుడు సంతోషపెట్టినవాడగును. దీనివలన నాతనికి భార్యాసన్మానమునగల చాతుర్యము రామచారిత్ర ప్రతిపాదక గ్రంథములందన్నిటియందును ప్రదర్శింపబడినదగును. "భార్యలందఱును సంతసముతోగూడిన మనస్సు కలవారై సన్మానమును గైకొనిరి." అని వాల్మీకిరామాయణమునందును, "తరళమనస్కుడగు భర్తయొక్క యభిప్రాయము నాలోచించి" యని భోజరాజీయమునందును "బహుజ్ఞుడు నుచితజ్ఞుడు" నని కాళిదాసీయమునందును వాక్యములుకలవు. అధ్యాత్మరామాయణమునకును, వాల్మీకి రామాయణమునకును, పాయసప్రదాన కర్తృత్వమునందుగల విరోధము నీరీతిని పరిహారము జేయబడినది.

పరమాన్నప్రాశనక్రమము ననుసరించియే శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల యుత్పత్తి క్రమము నిర్ణయింపవలెను. ప్రప్రథమమున దశరథునిచే నొసంగబడి స్వహస్తగతమైన పాయసమును, (సగభాగమును) కౌసల్య భక్షిం

అవశిష్టం కింకరోతీ త్యాలోచ్యైవ స్థితవతీ తతో దశరథః అవశిష్టార్ధాంశం కైకేయ్యై దత్వా నేత్రాంతసంజ్ఞయా చంచలనేత్రాభ్యాం ముహుర్ముహు రాత్మానం పశ్యంతీం సుమిత్రా మింగితజ్ఞో దశరథో జ్ఞాత్వా, కౌసల్యాహస్తస్థితపాయసస్యార్ధాంశం తదనుమతిపూర్వకం గృహీత్వా సుమిత్రాయై దదౌ. తతః కౌసల్యా, స్వభాగం తత్క్షణమేవ భక్షితవతీ. సుమిత్రాఽపి కైకేయీ స్వకరస్థితార్ధం కింకరిష్యతీ త్యాలోచనేన స్వకరస్థపాదాంశం నాభక్షయత్. తథైవ దశరథః కైకేయీహస్తస్థితార్ధాంశా దర్ధం తదనుమతిపూర్వకం గృహీతవాన్ తతః కైకేయీ చ స్వభాగం భక్షితవతి. దశరథోఽపి కించిదాలోచ్యా వశిష్టాంశం సుమిత్రాయై దదౌ సుమిత్రాఽపి ప్రథమం కౌసల్యాతః ప్రాప్తభాగార్ధం జగ్ధ్వా కైకేయీభాగమపి ప్రాశనం కృతవతీతి తాత్పర్యం. తస్మాత్ప్రథమం శ్రీరామచంద్రోత్పత్తి స్తతః స్తస్మిన్దినే కల్యాం భరతోత్పత్తిః తతః పరస్మిన్ దినే లక్ష్మణశత్రుఘ్నయో రుత్పత్తిరితి న కోఽపి దోషః. అపి చాత్ర ఏకకాలజాతయో రపి లక్ష్మణశత్రుఘ్నయో ర్మధ్యే కతిచిత్క్షణేభ్యః పూర్వం జాతాచ్ఛత్రుఘ్నాదపి పశ్చాజ్జాతో లక్ష్మణ ఏవ జ్యేష్ఠః గర్భే ప్రథమం పతితేన వీర్యేణోత్పన్న శ్శిశు ర్జననే పశ్చాద్భవతి గర్భేపశ్చాత్పతితేన వీర్యేణోత్పన్న శ్శిశుర్జననే ప్రథమం భవిష్యతీతి శారీరకే, ఆత్రేయాదిభి రభిహితం. తస్మాత్సర్వ కనిష్ఠశ్శత్రుఘ్న ఇతి నిశ్చయః.

చేసెను మిగిలినదాని నేమిచేయగలదో చూతముగాకయని యాలోచించుచుండెను. తరువాత దశరథుడు మిగిలిన సగమును కైకకొసగెను. క్రీగంటి చూపులతో మాటిమాటికి తన్ను గాంచుచున్న యామెను, (చంచలనేత్రను,) సుమిత్రను గాంచి యింగితజ్ఞుడగు దశరథుడు కౌసల్యాహస్తగతమగు పాయసములో సగము నామెయనుమతిమెయి గైకొని సుమిత్రకిచ్చెను. పిదప కౌసల్య తన పాయసభాగమును భక్షించెను. సుమిత్ర, కైకేయి, స్వహస్తస్థితభాగము నేమిచేయగలదో తెలిసికొందమను నాలోచనతో తనకు భర్త యొసగిన చతుర్థాంశపాయసమును భక్షింపలేదు. దశరథుడు మరల పూర్వమువలె కేకయరాజపుత్రికా హస్తగతపాయసమునుండియు నర్ధభాగము నామె యంగీకారముతో గైకొనెను అంతట కైకయా పాయసమును భక్షించెను. దశరథమహారాజించుక యాలోచించి తాను కైకవద్ద తీసుకొనిన పాయసభాగమును సుమిత్రకే యొసంగెను. ఆమెయు, మొదట కౌసల్యవలన లభించిన భాగమును భక్షించి పిదప కైకేయి వలన ప్రాప్తించిన భాగమును భక్షించెను. అందువలన మొదట శ్రీరామచంద్ర జననము, నాటియుషస్సున భరతోత్పత్తి, యునా మరుదినమున లక్ష్మణ, శత్రుఘ్నుల జననము, జరిగినదని చెప్పినచో నిర్దుష్టముగ నుండును.

ఏకదిన సంజాతులగు, లక్ష్మణ శత్రుఘ్నులలో గూడ గొన్ని నిమేషములకుముందు జనించిన శత్రుఘ్నునికంటె వెనుక జనించిన లక్ష్మణుడే జ్యేష్ఠుడు. గర్భమున ప్రథమ పతితమగు వీర్యమువలన కలుగు శిశువు భూపతనమున (పుట్టుకలో) వెనుకపడును గర్భమున వెనుకపడిన వీర్యము వలన నుత్పత్తియగు శిశువు జననములో మొదటివాడగును, అనిశారీరక శాస్త్రమున నాత్రేయాది మహర్షులు పేర్కొనియున్నవారు. అందుచే శత్రుఘ్నుడందరికంటె పిన్నవాడనుట నిశ్చయము.

నను రామాదీనాం సమానపాయసభాగజన్యత్వే సమాన శక్తి ప్రతిపత్త్యాదిభిరేవ భవితవ్యం, న తథా దృశ్యతే. రామస్యైవ ప్రసిద్ధిర్నేతరేషాం లక్ష్మణాదీనాం. అపి చ సమచతుర్థభాగత్వే శ్రీమద్భగవతో రామచంద్రస్య భరతాదిభ్య ఉత్కర్షభంగః ఇతరావతారేభ్యః శ్రీరామచంద్రస్య పూర్ణావతారత్వ భంగప్రసంగశ్చ స్యాత్, తస్మాద్భాగాధిక్యం శ్రీరామచంద్రస్యేతి చేన్న. నను చతుర్ధా విభక్తేషు పాయసాంశేష్వేకైకస్మిన్ భాగే శ్రీమహావిష్ణోస్తదీయ తల్ప, శంఖ, చక్రాణాం చ పూర్ణత్వానామేవ ప్రవేశస్య శ్రుతత్వాత్, తథా హి. తత్త్వసంగ్రహరామాయణే దశరథం ప్రతి శ్రీవిష్ణూక్తిః॥ శ్లో॥ "ఇదం తు పాయసం దేహి పత్నీభ్యస్తవ పార్థివ, తస్మాత్తవ జనిష్యే௨హం మాం విభజ్య చతుర్విధం, జనిష్యే హంసపర్యంక స్సపత్నీక స్సహాయుధః" ఇత్యుక్త్వా పాయసే సాక్షాద్విష్ణు రంతరధీయత ఇతి. స్కాందే॥ "శ్లో॥ ఆత్మానం చతురో భాగాన్ తుల్యరూపాన్ మహాబలాన్ రామరూప మహం యామి లక్ష్మణశ్చ మమానుజః, భరతో నామ ధర్మాత్మా శత్రుఘ్నస్తదనంతరం" ఇతి. అగస్త్య రామాయణే॥ శ్లో॥ చతుర్థోంశస్తు రామస్స్యాద్విష్ణోస్తల్పం తు లక్ష్మణః, శంఖస్తు భరతో నామ చక్రం శత్రుఘ్న ఈరితః" ఇత్యాది వచనాన్యనుస్మృత్య. చతుర్థాంశే௨పి శ్రీమహావిష్ణుశక్తిః పూర్ణరూపేణ స్థితే௨తి తథైవే తరేష్వప్యంశేషు

"ఓయీ? రామాదుల యుత్పత్తి పాయస భాగముయొక్క తౌల్యము ననుసరించియే యగుచో వారికిగల గౌరవాదికముగూడ సమానముగనే యుండవలెను. అట్లుగాక శ్రీరామునకు ప్రసిద్ధ్యాదిక మధికముగానవచ్చుచున్నది. లక్ష్మణాదుల కంతటి గౌరవాదికము కానరాదు. నలుగురును సమచతుర్థభాగ సంజనితులగుచో శ్రీరామభద్రునకు భరతాదులకంటె యుత్కర్షతయు, నితరావతారములకంటె నీయవతారమునకుఁ బూర్ణత్వమును సిద్ధింపనేరవు. శ్రీరామచంద్రుఁడధికభాగ సంజనితుఁడనినయెడల నే తారతమ్యము సరసముగ కుదురుననినచో నట్లుకాదు. సమముగ విభజింపఁబడిన పాయసభాగములు నాలుగింటిలో నొక్కొక్క భాగమునందును, విష్ణువు, నతని తల్పమగు నాదిశేషుఁడు, శంఖము, చక్రముకూడ పూర్ణముగ ప్రవేశించినట్లుల వినఁబడుచున్నది. తత్త్వసంగ్రహ రామాయణమునందు దశరథుంగూర్చి శ్రీవిష్ణూక్తి, "ఈపరమాన్నమును నీభార్యలకొసంగుము. పత్నీతల్పాయుధసహితుఁడనై నేను చతుర్విధములుగ నీకుజనింతునని చెప్పి విష్ణువు పరమాన్నమునదే యంతర్ధానము నొందెను. స్కాందమునందు "నేను సమానరూపబలములుగల నాల్గురూపముల నొందుదును. నేను శ్రీరాముఁడనగుదును. లక్ష్మణ, భరత, శత్రుఘ్నులని మత్సోదరులు ముువ్వురుత్పన్నమగుదురు." అగస్త్యరామాయణమునందు "నారాయణునియొక్క చతుర్థభాగము శ్రీరాముఁడగును. అతని తల్పమగు శేషుఁడు లక్ష్మణుఁడగును. శంఖము భరతుఁడును చక్రము శత్రుఘ్నుఁడునునగును." ఈవాక్యములవలన పాయసముయొక్క చతుర్థభాగమున శ్రీవిష్ణుశక్తి పూర్ణముగనే ప్రవేశించినదనియు, అట్లే యి

తల్ప; శంఖ, చక్రాణాం పూర్ణశక్తిః ప్రవిష్ట ఇత్యేవ చ తాత్పర్యమ్.

ఏవం చాత్ర శ్రీరామ శ్శేషాంశ పూర్ణ దివ్య శరీర ధారీ, లక్ష్మణాదయ శ్శేషభూత తల్ప, శంఖ చక్ర పూర్ణ దివ్యశరీరధారిణః ఇతి జ్ఞాతవ్యం. అత్రాత్మాత్మక శబ్దస్య ఆత్మాత్మీయాన్యతర పరత్వమితి తాత్పర్యమ్, తేషామాయుధాదీనామపి త్రిపాద్విభూతివిశిష్టదివ్య వైకుంఠే విష్ణ్వంశత్వ మేవేతి, శ్రుతి. స్మృతి, పురాణేతిహాసాదీనాం తాత్పర్యమ్.

అపిచాత్ర శ్రీరామచంద్రస్య పూర్ణావతారత్వం చాన్యావతారేభ్యో ధికపరివారేణసహావతీర్ణత్వాదేవేతి జ్ఞాతవ్యమ్. నతు పాయస. భాగాతిశయేన “భరత లక్ష్మణ శత్రుఘ్నానాం చ సుగ్రీవప్రభృతి నిఖిలవానరాదీనాం చ జననం శ్రీరామచంద్ర సహాయార్థ మేవేతి సర్వత్రా భివర్ణితత్వాత్. అన్యేష్వపి మత్స్యకూర్మాద్యవతారేష్వేవంస పరికరస్య భగవతో నారాయణమూర్తేరవతార వైచిత్ర్యస్యా సంభవాచ్చ ఏతత్ప్రభృత్యనేక ప్రమాణైర్యుక్తిభిః శ్రీరామమూర్తే ర్లక్ష్మణాదిషు ప్రాధాన్యం చ అన్యేష్వ వతారాణాం మధ్యే శ్రీరామావతారస్య పూర్ణత్వ నిర్ణయశ్చ సర్వేష్వపి గ్రంథేషు పండితై రకుటిల దృష్టిభి రూహనీయ ఇతి సర్వం సమంజసం.

తర భాగములందు తల్పశంఖ, చక్రముల శక్తులు పూర్ణముగనే ప్రవేశించిన వనియుఁ దాత్పర్యము. దీనింబట్టి శ్రీరామచంద్రుఁడు శేషాంశముతో పూర్ణమగు దివ్యశరీరమును ధరించినవాఁడును, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు శేషభూత తల్ప, శంఖ, చక్ర పూర్ణమగు దివ్యశరీరముల ధరించినవారునగుదురు. “ఆత్మాంశంచతుర్భాగాన్” అను శ్లోకమునందలి యాత్మక శబ్దమునకు ఆత్మయు, నాత్మీయములుగూడ నర్థములగును. తల్పశంఖాదులును త్రిపాద్విభూతి విశిష్టమగు వైకుంఠమునందు విష్ణ్వంశములే యని, శ్రుతిస్మృతి పురాణాదుల తాత్పర్యము.

మఱియు శ్రీరామావతారమునకు పూర్ణావతారత్వ ప్రసిద్ధి ఇతరావతారములకంటె నధికముగ పరివారసహితముగ నవతరించుటవలననే కలిగినది. కాని పాయస భాగాధిక్యమునుబట్టి కాదు, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులయు, సుగ్రీవప్రభృతివానరులయు జననము శ్రీరామచంద్ర సహాయార్థమేయని సర్వగ్రంథములందును నభివర్ణింపఁబడియున్నది. మత్స్య, కూర్మాద్యవతారములీరీతి సపరివారముగ నవతరించినవి కావు. ఈ మొదలగు ప్రమాణములవలన శ్రీరామచంద్రునకు లక్ష్మణాదులకంటెఁ బ్రాధాన్యతయు, నన్యావతారములకంటె నీయవతారమునకుఁ బూర్ణత్వమును సర్వగ్రంథములందును నిర్ణయింపఁబడినది. కావున నకుటిల దృష్టియుతులగు పండితులూహింపవచ్చును.

అపి చ రామాయణార్థోపబృంహక పురాణరామాయణాదిషు "చతుర్ధాత్మాన మేవాహ మితి" "మాం విభజ్య చతుర్విధ మితి" "ఆత్మానం చతురో భాగా నితి" "కృత్వాత్మానం చతుర్విధ మితి" చ సర్వత్ర ఆత్మన్ శబ్దస్య శ్రూయమాణత్వేన శ్రీరామస్య చతుర్థాంశ భాగిత్వం నిశ్చీయతే సత్యం తథా శ్రూయమాణాత్మన్ శబ్దస్య కింభగవతః విష్ణోర్దేహపరత్వం? ఆహోస్విదవతారిత? శ్రీరామదేహపరత్వం వా? శుద్ధచైతన్య రూపాంతరాత్మ పరత్వం వాం నాద్యః? ఏకస్యైవ దేహస్య చతుర్ధా విభాగాసంభవేన తదుక్తేశ్శశ విషాణ సోదరత్వాత్. న ద్వితీయః శ్రీరామస్య శరీరసద్భావదశాయాం దేహాంతరస్యాప్రసిద్ధత్వాత్. నాపి తృతీయః. తస్య అపరిచ్ఛిన్నతయా విభాగప్రసక్తే రేవా నవకాశాత్. తస్మాత్కథమస్య విభాగ ఇత్యాక్షేపే ఉచ్యతే. ఆత్మన్ శబ్దస్య ఆత్మాత్మీయాన్యతర పరత్వేన ఆత్మా శ్రీరామః. ఆత్మీయాని తల్పశంఖ సుదర్శనాని, తదాత్మకత్వా ల్లక్ష్మణాదీనా, మపి ఆత్మత్వేన వ్యవహృతం భగవతా అథ వా ఆత్మలీలావిభూతిరూపాం శక్తిం పాయసే నిగూహ్య తాదృశ విభాగాంశేషు తత్తచ్ఛక్తిం నివేశ్య ప్రదర్శయితు మాత్మన్ శబ్దగ్ర ప్రయుక్త ఇత్యర్థో పపత్తి స్సంభవా దిత్యలం పల్లవితేన.

ఉక్త వ్యాఖ్యాన దోషోద్ఘాటనం కృత మిత్యాగ్రహా

"రామాయణార్థోప బృంహకములగు పురాణస్థరామ చరితములందును "చతుర్ధాత్మానమే వాహమ్" "మాంవిభజ్య చతుర్విధమ్" ఇత్యాది శ్లోకములందంతటను నాత్మన్ శబ్దము అస్మచ్ఛబ్దము వినఁబడుటవలన శ్రీరామచంద్రుఁడు చతుర్థాంశసంభవుఁడని నిశ్చయింపఁబడుచున్నది. సత్యమే? కాని అట్లు వినబడుచున్న "ఆత్మన్" శబ్దమునకు భగవంతుఁడగు విష్ణువుయొక్క దేహమర్థమా? లేకయవతార పురుషుఁడగు శ్రీరామచంద్రునియొక్క దేహమని యర్థమా? శుద్ధచైతన్య స్వరూపమగు పరమాత్మయని యర్థమా? ఒక్క దేహమును నాలుగువిధముల విభజించుట సంభవించదు. కనుక మొదటియర్థము శశవిషాణసదృశమగును. (కుందేటి కొమ్ముతో సమానము.) రెండవయర్థమును చెప్పవ మనిన శరీరము నొకదానిని ధరించియున్న రామచంద్రునకు వేఱొండు దేహము ప్రసిద్ధము కాదు. కాన నాయర్థము సరిపడదు. శుద్ధచైతన్య స్వరూపమపరిచ్ఛిన్నమగుటచే నద్దానికిని, భాగప్రసక్తియే లేదు. గావున మూఁడవ యర్థము కుదురదు." అనినచో సమాధానమీక్రింది విధమున నొసంగఁబడుచున్నది. ఇచ్చట "ఆత్మన్" శబ్దమునకు ఆత్మయు, (తాను) ఆత్మీయులు (తనకుసంబంధించినవి) అని కూడ నర్థములగుటంబట్టి "ఆత్మ" యన శ్రీరాముఁడు. ఆత్మీయములన "శేష, శంఖ, చక్రములును నర్థములగును. లక్ష్మణాదులాత్మీయములగు తల్పాది స్వరూపులుగావున "నాత్మన్" శబ్దముచే వారినిఁగూడ భగవంతుఁడు వ్యవహరించెను. లేదేని తనలీలావిభూతిరూపమగు శక్తిని పాయసమునందు దాచియాపాయసభాగములయందును నాయాశక్తులు కలవని ప్రదర్శించుట కాత్మన్ శబ్దము ప్రయోగింపఁబడినదను నర్థముగూడ సంభవించును.

పై సమన్వయమును దిలకించి ప్రాచీన వ్యాఖ్యానములందు దోషోద్ఘాటు

నకర్తవ్యః కింతు మునిభావ ప్రకాశికాకారాద్యనేక వ్యాఖ్యాన దర్శన శీలానాం రామాయణార్థోపబృంహకానేక పురాణ రామాయణ పరిశీలకానాం పండితానాం స్వయమేవ ఏతదర్థస్ఫురతీతి విశ్వసిమి॥ బ్రహ్మలోకస్థ శతకోటి ప్రవిస్తరస్య రామాయణస్యైవ వాల్మీకిర్నారద ముఖాత్ సంక్షేపేణ శ్రుత్వా చతుర్వింశతిసహస్రాత్మకతయా విస్తృతగ్రంథస్య ప్రణీతత్వాత్ తథైవ విశ్వామిత్రాగస్త్య వసిష్ఠాదిభిరప్యనేకధా అధ్యాత్మమిత్యాది నామాంతరైర్బహుధానిర్మితత్వాచ్చైవం గుణోపసంహార మవశ్యం కర్తవ్యమిత్యలంభాషాచంక్రమణేన అన్యత్సర్వం రమణీయం.

శ్రీ రామాదీనామప్యయోనిజత్వ నిరూపణం.

అథాతోక్త వక్ష్యమాణ సమూహ వచనార్థపర్యాలోచనయా శ్రుతి స్మృతి పురాణ వచన తాత్పర్యానుకూలతయా చ శ్రీరామాదీనాం జన్మలీలా విచారః క్రియతే. తథాహి, రామాయణోక్త్యా శ్రీరామలక్ష్మణ భరతశత్రుఘ్నానాం మూర్తయః కేవల యజ్ఞఫలరూపపాయస పరిణామాః నహి స్త్రీపుంమలానుషంగాత్మక శుక్లశోణితపరిణామాః "ఉపభుజ్య చరుం సర్వాః స్త్రియో గర్భసమన్వితా" ఇత్యాదినా పాయస ప్రాశనానుపదమేవ గర్భధారణస్మరణాత్ పాయసం తు భగవత షాడ్గుణ్య రూప షోడశకలాపరిపూర్ణ వస్తుమయమేవ.

సము గావింపబడినదని విజ్ఞులాగ్రహమును జెందవలదు. మునిభావప్రకాశికాద్యనేక వ్యాఖ్యానములఁ జక్కఁగ పరిశీలించినవారును, రామాయణోపబృంహణములగు పురాణస్థరామాయణ కథాపరిశీలనము నొనర్చినవారునగు పండితవరుల కీయర్థము స్వయముగనే స్ఫురించునని విశ్వసించుచున్నాడను. బ్రహ్మలోకస్థితమగు శతకోటి ప్రవిస్తరమగు రామాయణమునే, వాల్మీకి మహర్షి నారదముని వలన సంక్షేపముగ విని యిరువదినాలుగువేల శ్లోకములతో గ్రంథమును రచియించియుండెను. అట్లే విశ్వామిత్రాగస్త్య వసిష్ఠాదిమహర్షులును అధ్యాత్మాదినామములతో ననేక రామాయణములను విరచించిరి. వాల్మీకి రామాయణమును సమన్వయింపఁబూనినపు డందుకొఱవడిన యంశముల నధ్యాత్మరామాయణాదులనుండి పరిగ్రహించి పూరించి గుణోపసంహారప్రక్రియననుసరించుట యవశ్యము కావింపఁదగిన కార్యమని తెలియఁజేయుచు నీభాషాచంక్రమణమునుండి విరమించుచున్నాఁడను.

శ్రీరామాదు లయోనిజులని నిరూపించుట.

ఇచట నిపుడిదివరలోఁ జెప్పిన వాక్యములయు, మున్ముందు చెప్పఁబోవు వాక్యములయుఁ బరిశీలనమువలనను, శ్రుతిస్మృతి పురాణ వచన తాత్పర్య పర్యాలోచనమువలనను శ్రీరామాదుల జన్మలీలావిచార మొనర్పఁబడుచున్నది. "చరుభక్షణమును గావించి స్త్రీలందఱును గర్భమును ధరించిరి" అను రామాయణవచనమున ననుసరించి పాయసప్రాశనానుపదమే కౌసల్యాదులు గర్భిణులైరని దెలియవచ్చుటచే శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల శరీరములు పుత్రికామేష్టియొక్క ఫలభూతమగు పాయసపరిణామమే కాని స్త్రీ పురుష శుక్లశోణిత పరిణామములు కావని తెలియుచున్నది. "ఇట్లుపలికి విష్ణువుపాయసం

"ఇత్యుక్త్వా పాయసే సాక్షాద్విష్ణు రంతరధీయత" ఇతి స్మరణా
త్. కౌసల్యా సుమిత్రా కైకేయీనాం గర్భవృద్ధిశ్చ న తా
సాం భుక్తాన్నపానాదినాకృతా కింతు భగవదిచ్ఛామాత్రాదేవే
త్యాదినా సర్వ ముపపన్నం భవతి. తథా చ శ్రుతిః "పూర్ణమదః
పూర్ణమిద" మిత్యాది. శ్రుత్యా పూర్ణాద్వినిర్గత వ స్త్వంతరమపి
పూర్ణమేవ భవతి యథావృక్షాద్వినిర్గత వృక్షాంతరమపి పూర్ణ
వృక్షో భవతి. యథా వృక్షాద్వి నిర్గత బీజసంతత్యా పూర్ణవృక్షో
త్పత్తిః యథాదర్పణా త్ప్రతిబింబశ్చ తథైవ పరిపూర్ణాఖండ
స్వరూపాత్ఖండపరిమిత లౌకిక స్థూలదేహః నోత్పద్యతే. అస
ద్వస్తుత్వాత్. నాసతోవిద్యతే భావ ఇత్యేవాత్ర ప్రమాణం
నను బ్రహ్మణి సద్వస్తున్యసజ్జడాత్మికానృతజగదుత్పత్తిః కథ
మితి చే త్తత్ర భాసమాత్రమేవ. మాయాకార్యత్వా దనృతజడ
దుఃఖానుభవః స్వాప్నికవదజ్ఞానకాలే భానే కావాహానిః
స్వప్రకాశస్య చిన్మయస్యాద్వియస్య? తదేవ ప్రతిపాద్యతే
శ్రుతిషు "చిన్మయస్యాద్వితీయస్య నిష్కలస్యాశరీరిణః' ఉపాస
కానాం థార్యార్థం బ్రహ్మణో రూపకల్పన మితి" తథా రావ
ణాద్యుపాసకాదిభిః బ్రహ్మణి పరికల్పిత రామాదిరూపేష్వపి
పూర్ణత్వ సత్త్వైవ సిద్ధేగ. సిధ్యతి. లక్ష్మణాదిషు పరిదృశ్య
మాన భేదస్తు భగవత్సంకల్పా దుపాధిజనితభేద ఏవేతి వే
దితవ్యం. యథా సముద్ర జలాత్ప్రచలిత తరంగఫేన బుద్బుదా

నందే యంతర్థానమునొందెను" అను స్మృతింబట్టి, యాపాయసము జ్ఞానేచ్ఛా
క్రియాది షడ్గుణస్వరూప షోడశకలాపరిపూర్ణ వస్తుమయమే కాని భగవదిచ్ఛా
ష్ణము కాదు. భగవదిచ్ఛననుసరించియే కౌసల్యా, కైకేయీ, సుమిత్రల
యొక్క గర్భమభివృద్ధినందుచున్నదనియు, వారు భుజించు నన్న పానాదు
లవలన కాదనియుఁ నుడిచే సర్వము సరిపడును. "పూర్ణమదః పూర్ణమి
దమ్" అను శ్రుతియుఁబూర్ణవస్తువునుండి బయలు వెడలినవస్తువు పూర్ణమగు
నదియేయగునని తెలియుచేయుచున్నది. వృక్షమునుండి బయలుదేరిన బీజము
నుండి మరల సంపూర్ణవృక్షమెట్లు వెడలుచున్నదో! అద్దమునందు ప్రతిబిం
బించిన ప్రతిబింబము పూర్ణమెట్లగుచున్నదో ఆట్లే పరిపూర్ణమై యఖండమగు
స్వరూపమునుండి బయలువెడలిన రూపము పరిపూర్ణమే కావలయుగాని పరి
మితమును, ఖండమును, లౌకికమునగు స్థూలదేహముకాదు. అందులకయ్యది
యసద్వస్తువగుటయే కారణము. "లేనిదానికి యునికియుండద"ను గీతావచ
నమే దీనికి ప్రమాణము. ఓయీ! లేనివస్తువు పుట్టదనుచో సద్వస్తువగు
పరబ్రహ్మవలన నాతనియందులేని యసజ్జడానృతాత్మకమగు ప్రపంచమె
ట్లుపుట్టినది? అనిఁచో నది మాయాకార్యమగుటవలన లేకనే భాసించుచు
న్నదని ప్రత్యుత్తరము. లేనివస్తువులు స్వప్నములోనున్నటుల భాసించినరీతి
నజ్ఞానకాలములో, లేని జడానృత దుఃఖాత్మకమగు జగత్తు భాసించుచున్నది.
దానివలన స్వప్రకాశస్వరూపమున కేమిహానికలదు? "చిన్మయుఁడు నద్వితీ
యుఁడు, నిష్కలుఁడు అశరీరియు నగు పరబ్రహ్మ కుపాసకులప్రయోజన
మునుద్దేశించి రూపకల్పనము గావింపఁబడినద"ని కదా! శ్రుతి పేర్కొను
చున్నది.

అట్లే రావణాద్యుపాసకులచే పరబ్రహ్మమునందు కల్పింపఁబడిన
శ్రీరామాదిరూపములకును బూర్ణత్వము సిద్ధించునని స్థిరమగుచున్నది. లక్ష్మ
ణాదులయందు కాన్పించుభేదమన్ననో! భగవత్సంకల్పమువలన నుపాధిజనిత భే

దిషు బాహ్యదృష్ట్యా భేదే దృశ్యమానే ఽపి, పరమార్థతః సముద్ర ఏవేతి ద్యోత్యతే. తథైవాత్రాఽపి. అత ఏవోక్తం శ్రీరామస్యస్థూల దేహ ముద్దిశ్య బ్రహ్మాండపురాణే, "న తస్య ప్రాకృతా మూర్తిః" ఇతి "స్త్రీపుంమలానుషంగాత్మా దేహో నాస్త్యభి జాయతే కింతు నిర్దోష చైతన్య సుఖ నిత్యాం స్వకాం తనుం ప్రకాశయతి సైవేయం జని ర్విష్ణో న చాపరా" ఇతి చ శ్రీమద్భాగవతేపి ౧౦ స్కంధే ౨ అధ్యాయే బ్రహ్మాదయో దేవాః దేవకీగర్భస్థం భగవంతం ఇత్థం స్తువన్తి. "శ్లో॥ ననామరూపేగుణ కర్మ జన్మభి ర్నిరూపితవ్యే తవ తస్య సాక్షిణః। మనోవచాభ్యా మనుమేయవర్త్మనో దేవక్రియాయాం ప్రతియన్త్యథాపిహి" ఇతి.

అతః మందబుద్ధీనా మస్మాదృశానా మాభాసమాత్రమేవ, కౌసల్యాయాం శ్రీరామస్య జననం, కింత్వజస్యాస్య భగవతః శ్రీరామచంద్రస్యా యోనిజత్వం స్పష్టమేవ. అత ఏవ శ్రీరామః "కౌసల్యాయాః పురోఽభవత్" ఇతి. "ఆవిరాసీ జ్జగన్నాథ" ఇతి "సత్వం మనోమయః పుత్ర" ఇతి చ తత్ర తత్ర దృశ్యతే అపి చ "జనకానాం కులే కీర్తి మాహరిష్యతి మే సుతే" ఇతి జనక వాక్యపర్యాలోచనయా అయోనిజాయా స్సీతాయాః యోనిసంభవః క్వచిద్భర్తా యదిభవేద కీర్తిస్స్యాత్ రామం దశరథాత్మజం భర్తార మాసాద్య జనా

ధమేయని తెలిసికొనవలెను. సముద్రోదకమునందు బయలుదేరిన తరంగ, ఫేన, బుద్బుదాదికమునందు బాహ్యదృష్టిననుసరించి భేదభావము కలిగినను, పరమార్థముగ సముద్రోదకమునకంటె తరంగాదికము భిన్నము కాదుకదా! అట్లె యిచ్చటను, గ్రహింపవలెను. కావుననే బ్రహ్మాండ పురాణమునందు "ఆతనిశరీరము ప్రాకృతము కాదు" స్త్రీ పురుష మాలిన్యసహిత దేహమాతనికి లేదు. ఇంకనేమియన! నిర్దుష్టమగు చైతన్యసుఖానందస్వరూపమే, యిట్లు భాసించుచున్నది. విష్ణువునకు జననమన స్వప్రకాశమే. ఇతరమేమియు లేదు"అని చెప్పబడియున్నది. భాగవతమునందును బ్రహ్మాదిదేవతలు దేవకీ గర్భస్థుడగు శ్రీకృష్ణు నీరీతిస్తుతించినటుల కలదు.

"వేదవేదాంతములచే జెప్పబడిన మార్గమువలన దెలియందగు ఓదేవా! సర్వసాక్షివగు భవదీయ గుణ జన్మ కర్మ నామరూపములు లోక సాజాత్యముచే నిరూపింపదగినవి కానేరవు. అట్లయినను వేదక్రియలయం దగ్నీంద్రాది నామరూపములు నీయందధ్యసించి వైదికులు నిన్నుపాసించు చున్నారు." అని.

ఇందువలన మందబుద్ధులమగు మనకు కౌసల్యయందు శ్రీరామచంద్రుడుద్భవించినటుల గానవచ్చుటాభాసమాత్రమే యనవలెను. భగవంతుడు, అజుడునగు శ్రీరాముడయోనిజుడనుట స్పష్టమే. కావుననే "శ్రీరామచంద్రుడు కౌసల్యముందరదోచె." "జగన్నాథుడావిర్భవించెను" "రామా? నీవు మనోమయమగు పుత్రుడవు"అను వచనము లచ్చటచ్చట గానవచ్చుచున్నవి.

మఱియు "జనకానాంకులే కీర్తిమాహరిష్యతి మేసుతా" అనగా శ్రీరామభద్రుని భర్తనుగా బడసి నాకుమార్తె సీత జనకకులవంశమునందు కీర్తి నిస్థాపింపగలదు."అనియర్థము. ఈజనకవాక్యపర్యాలోచనమువలన నయోనిజయగు సీతకు యోనిసంభవుడైన శ్రీరామచంద్రుడు భర్తయగుచో జనక

కానాం కులేకీర్తి మాహరిష్యతి స్థాపయిష్యతీత్యుక్తం అస్యార్థః యజ్ఞీయపాయసస్వీకారమాత్రేణ రామోత్పత్తి స్తథైవ హలాకర్షణేన ఖల్వియంసీతోత్పత్తిః.

అన్యచ్చ వాల్మీకిరామాయణే "విష్ణో రర్ధమిత్యుక్త్యా శ్రీరామస్య విష్ణుతుల్యత్వ ప్రతీతేః "సాక్షాద్విష్ణో శ్చతుర్భాగ" ఇతి, భరతస్య విష్ణుత్వం "అథ లక్ష్మణశత్రుఘ్నౌ సుమిత్రా జనయత్సుతౌ, వీరౌ సర్వాస్త్రకుశలౌ విష్ణో రర్ధసమన్వితౌ "ఇత్యత్ర లక్ష్మణ శత్రుఘ్నయో రపి విష్ణుత్వం ప్రథితం. ఏవం శ్రీరామ' లక్ష్మణ, భరత, శత్రుఘ్నానా మపి చతుర్ణాం విష్ణ్వవతారత్వా త్తేషాం సర్వేషా మయోనిజత్వం, సుస్పష్టమేవ.

న చాత్ర "కౌసల్యా జనయద్రామం" "భరతో నామ కైకేయ్యాం జజ్ఞే" "అథ లక్ష్మణశత్రుఘ్నౌ సుమిత్రా జనయత్సుతౌ" "దాశరథాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి" ఇత్యాద్యుక్తిభి స్తేషాం సర్వేషాం శుక్లశోణితసంబంధ జననత్వమితి భ్రమితవ్యం. అత్రనిమిత్తమాత్రమేవ పుత్రత్వం కేవలమౌపచారికం కలశీసుతః, పద్మోద్భవః, నగరాజాత్మజా, జనకతనయా, గౌరీ పుత్రః. షాణ్మాతురః ఇత్యాదా వణాదీనా మపత్యార్థకానాం విహితానాం స్వారసికతయా ఔరసాపత్యస్యై వాపత్యవత్ ప్రవృత్తి నిమిత్తౌచిత్యాత్, పోష్యపోషకసంబంధా దపత్య

వంశమునకు కీర్తిరాక యపకీర్తియేవచ్చునని తెలియుచున్నది. యజ్ఞమునందు భగవద్దత్తపాయస స్వీకారమాత్రముచేతనే శ్రీరామోత్పత్తియు, నాగలిచేదున్నుటవలన సీతోత్పత్తియునని యెఱుంగవలయును. కావుననే శ్రీహనుమంతుఁడు "సమమగు శీలము, వయసు, చరితము, వంశము, లక్షణములుగల యామెను" అని సీతం గూర్చి పలికియున్నాఁడు.

వాల్మీకిరామాయణమునందలి "విష్ణోరర్ధం మహాభాగ" మను వాక్యముచే శ్రీరామచంద్రునకు విష్ణుసమానత్వము స్థిరపడుచున్నది. "సాక్షాద్విష్ణో శ్చతుర్భాగః" (సాక్షాద్విష్ణువునయొక్క చతుర్థాంశము భరతుఁడు) అను దానిచే, భరతునకును, "సాక్షాద్విష్ణువుయొక్క యర్ధాంశము గలిగినవారును సర్వాస్త్రకుశలునగు లక్ష్మణ శత్రుఘ్నులను సుమిత్రకనెను." అనుదానిచే లక్ష్మణ శత్రుఘ్నులకునుఁ గూడ విష్ణ్వంశతయేర్పడుచున్నది. పైప్రమాణములంబట్టి శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు నలుగురును విష్ణ్వంశ సంభవులగుటంబట్టి యయోనిజులనుట సుస్పష్టము.

"కౌసల్య శ్రీరాముంగనెను." భరతుని కైకేయియు, లక్ష్మణ శత్రుఘ్నుల సుమిత్రయుంగనిరి." అను రామాయణస్థ శ్లోకములననుసరించియు, "దాశరథాయవిద్మహే" యనుశ్రుతిచేబుట్టిరని చెప్పవలయును గాని యయోనిజులని చెప్పుటకవకాశములేదని పూర్వపక్షము గావించుచో నట్లనజనదు. కారణమేమన? ఇచట జననత్వము నిమిత్తమాత్రమే. కలశీసుతుఁడు, పద్మోద్భవుఁడు, నగరాజాత్మజ, జనకతనయ, షాణ్మాతుర ప్రభృతిశబ్దములందపత్యార్థకములగు నణాదిప్రత్యయము ఔరససంతానమునందువలె పోష్యపోష

కౌసల్యాయై స కైకేయ్యై అర్ధ మర్ధం ప్రియత్నతః. ౮౦
తత స్సుమిత్రా సంప్రాప్తా జగృహుః పౌత్రికం చరుం, ౮౦½
కౌసల్యాతు స్వభాగార్ధం దదౌ తస్యై ముదాన్వితా. ౮౧
కైకయీచ స్వభాగార్ధం దదౌ ప్రీతిసమన్వితా. ౮౧½
ఉపభుజ్య చరుం సర్వాః స్త్రియో గర్భసమన్వితాః. ౮౨
[1]ఆసన్నగర్భా స్తా స్సర్వా విరేజు శ్శుభవర్చసః. ౮౨½
[2]తతస్తురాజా ప్రసమీక్ష్య తాః స్త్రియః ప్రరూఢగర్భాః ప్రతిల
బ్ధమానసః। బభూవహృష్ట స్త్రి దివేయథాహరి స్సురేంద్ర
సిద్ధర్షిగణాభి పూజితః. ౮౩½

త్వ మితి వేదితవ్యః కైముతికన్యాయేన శ్రీరామాదీనాం కౌసల్యా పుత్రత్వాదివ్యవహారః ఇతి. శ్లో॥ రాఘవత్వేభవేత్సీతా రుక్మిణీ కృష్ణజన్మ నీ"తి పద్మపురాణోక్త్యా సీతా శ్రీవిష్ణో రనపాయి నీతి జ్ఞాయతే. తథైవ ఊర్మిళాదయోఽపి శేష, శంఖ, చక్రాదీనాం శక్తయ ఏవేత్యుచ్యతే. మార్కండేయరామాయణే "శేషశక్తి స్తూర్మిళా చ వర్యారసీ జనకస్య చ, శక్తిస్తు పాంచజన్యస్య మాండవీతి ప్రకీర్తితా శ్రుతకీర్తి స్తు చక్రస్య కుశధ్వజ సుతే ఇమే" ఇత్యాద్యుక్తిభి శ్శ్రీరామాదీనాం సీతాదీనాం చాయోనిజత్వం సుస్పష్ట ముక్తం భవతీతి శమ్.

---

1. వాల్మీకి. ౧౫.
2. వాల్మీకి, రా. ౧౬ స.

౬]

౮౦. వసిష్ఠ ఋష్యశృంగుల యాజ్ఞానుసారముగ కౌసల్యాదేవికిని కైకేయికిని నాపాయసమును రెండుభాగములనుగాఁజేసి చెరియొక భాగమునిచ్చెను.

౮౦½. పుత్రసంతానమును గోరుచున్న సుమిత్రయును బుత్రప్రదమగు నాచరువును గోరి యచటకు వచ్చెను.

౮౧. అపుడు కౌసల్య పరిపూర్ణహృదయముతో దనపాయసములో సగభాగమును సుమిత్ర కిచ్చెను.

౮౧½. మఱియు కైకేయియును ప్రీతితోఁ దనయంశములో సగభాగమును సుమిత్రాదేవి కొసఁగెను.

౮౨. ఆపాయసమును భక్షించి వెంటనే యాముగ్గురును గర్భవతులైరి.

౮౨½. గర్భవృద్ధియై తత్క్షణమే, యాస్త్రీలు మంగళప్రద మగు గొప్ప తేజస్సుతోఁ బ్రకాశించిరి.

౮౩½. తరువాత దశరథమహారాజు తనభార్యలెల్లరు గర్భవతులైయుండుట జూచి జయంతుని గర్భమునఁదాల్చిన శచీదేవినిఁజూచి దేవతలచేఁ గొనియాడఁబడుచున్న నింద్రునివలె సంతోషించెను॥

క సంబంధముగలవారియందును, బ్రయోగింపబడుటంబట్టి శ్రీరామాదులందును కౌసల్యా పుత్రత్వవ్యవహారము చేయఁబడినది.

"శ్రీమహావిష్ణువు శ్రీరాముఁడుగ నవతరించినపుడు లక్ష్మీదేవి సీతయు, కృష్ణుఁడుగనవతరించినపుడు లక్ష్మీదేవి రుక్మిణియు, కాగలదు." అను పద్మ పురాణవచనమువలన సీతామతల్లి విష్ణువునెడబాయకయుండునని తెలియవచ్చుచున్నవి. ఊర్మిళా మాండవీ శ్రుతకీర్తులుఁగూడ శేష, శంఖ, చక్రముల యొక్క శక్తులని యీక్రింది మార్కండేయ పురాణస్థవచనమువలనఁ దెలియ వచ్చుచున్నది." జనకమహారాజుయొక్క యౌరసపుత్రిక యూర్మిళ, శేషుని శక్తి. కుశధ్వజపుత్రికలగు మాండవీశ్రుతకీర్తులు క్రమముగ పాంచజన్య చక్రములయొక్క శక్తులు. "అని" వీటింబట్టి శ్రీరామ, లక్ష్మణ. భరత, శత్రుఘ్నులను దత్పత్నులును, నయోనిజులని తెలినది.

నివృత్తేతు క్రతౌ తస్మిన్ హయమేధే మహాత్మనః. ౮౪
ప్రతిగృహ్యాసురాభాగాన్ ప్రతిజగ్ముర్యథాగతం। ౮౪½
[1] గతేషుపృథివీశేషురాజా దశరథ స్తదా. ౮౫
ప్రవివేశపురం శ్రీమాన్ పురస్కృత్యద్విజోత్తమాన్
ఉవాససుఖిత స్తత్రపుత్రోత్పత్తిం విచిన్తయన్ ౮౬
[2] తాసాం స్వప్నేతు దేవేశః పీతవాసా జనార్దనః.
శంఖచక్రగదాపాణి రావిరాసీ త్తదా హరిః. ౮౭
తదా సా స్వప్నకాలేతు కౌసల్యా వినతా సుతం. ౮౮
ఆరుహ్య పంకజభవప్రముఖామర సన్నుతిం,
స్వయం ప్రాప్తే ఽతిమహైస్తు దనుజై ర్యుధ్యతీతిచ. ౮౯
స్వప్నం దృష్ట్వై సముత్థాయ కి మదృష్టేశ్చ విస్మితా. ౮౯½
తతో వసిష్ఠమాసీయ సర్వం వృత్తాన్తమబ్రువన్. ౯౦
కౌసల్యాది మహారాజ్ఞీః స్వప్న సందృష్టమాదితః
స్మిత్వా వసిష్ఠస్సంగృహ్య కించిద్భస్మాభిమన్త్రియన్ ౯౧
నాధికార జచేష్వేవ మాత్మానం దర్శయస్వమా
ఏవం సంప్రార్థ్య మనసా నైవం స్వప్నాభవన్తి హి ౯౨
ఇత్యేవం మంత్రయన్ శ్రీమాన్ వసిష్ఠోగా త్స్వమాశ్రమం॥౯౨½

1. వాల్మీకి,. రా॥ స.
2. భారద్వాజరామాయణేపద్మపురాణే. ఉత్తరఖండే ౮౭ అధ్యాయేచ.
3. శివరామాయణే

౮౪-౮౪½. మహాత్ముఁడగు దశరథుని హయమేధము పూర్తికాఁగా. దేవతలు తమతమ భాగములనుఁదీసికొని యథాస్థానముల కేగిరి.

౮౫-౮౬. యజ్ఞమునుఁజూడవచ్చిన రాజులెల్లరు తమతమ స్థానముల కేగిరి. పిదప దశరథుఁడు బ్రాహ్మణులనుఁ బురస్కరించుకొని తననగరమున కేగెను. తనకుఁ బుత్రోత్పత్తి యెప్పుడవునాయని యువ్విళ్లూరుచు సుఖముగానుండెను.

౮౭. పూర్ణగర్భవతులగు నా స్త్రీలకు స్వప్నములో గర్భస్థుఁడగు శ్రీహరి పీతాంబరముతో శంఖచక్రగదలచే నొప్పు హస్తములతో విలసిల్లుచు సాక్షాత్కరించెను.

౮౮-౮౯-౮౯½. కౌసల్య యొకప్పుడు స్వప్నమున తాను గరుత్మంతుని నారోహించినట్లును బ్రహ్మాదిదేవతలచేఁ దాను కొనియాడఁబడినట్లును దుష్టరాక్షసులతోఁ దాను యుద్ధముచేసినట్లును కలఁగని లేచి చూచునంతలో నేమియుఁ గన్పడనందున నాశ్చర్యము నొందెను.

౯౦-౯౧-౯౨½. పిదప, కౌసల్యాదులు వసిష్ఠమహర్షి నిరావించి తమస్వప్న వృత్తాంతము నంతయుఁజెప్పిరి. అదివిని వసిష్ఠుఁడు నవ్వి కొంచెము భస్మ నభిమంత్రించుచు "ఓ శ్రీరామచంద్రప్రభూ! అనధికారుల విషయమున నాత్మస్వరూపమునుఁ జూపకుము" అని ప్రార్థించి యికమీద నిట్టి దుస్వప్నములు గలుగవని భస్మమిచ్చి దనయాశ్రమమున కేగెను.

[1]తతో దశరథో రాజా కృత్వా పుంసవనాదికం ౫౩
ఉత్సాహయుక్తో భూదేవ నారదాదీ నపూజయత్
స నారద స్తత్రగత్వా లంకాయాం రావణాయచ ౫౪
త త్సర్వవృత్త మాఖ్యాయ రామంస్తుత్వా ననర్తహ
తచ్ఛ్రుత్వా రావణః క్రూరః పూర్వదాసీ ర్నమారచ ౫౫
పున స్సోప్యయుతం రక్షః ప్రాజ్ఞాన్ వైద్యవిశారదాన్
ప్రేషయామాస కౌసల్యా ప్రసవ ప్రతిబోధనే ౫౬
గత్వా సాకేతనగరం కౌసల్యా సేవనే రతాః
ఆసంస్తే రాక్షసా స్సైవ ముపక్రమ్య వధోత్సవం ౫౭
నారద స్సుమహాతేజా దేవలోక ముపాగతః ౫౭½
[2]క్రమవృద్ధేషు గర్భేషు దశమే మాసి పద్మభూః ౫౮
సరస్వతీ హర శ్చోమా మహేంద్రశ్చ శచీపతిః,
అన్యే సమాగతా దేవాః కౌసల్యా గర్భసంస్థితం ౫౯
తుష్టువు స్సుప్రియై ర్వాక్యై రవతారోన్ముఖం ప్రభుం,
తదా నిద్రాతి కౌసల్యా నిశీథే శయనోపరి ౬౦

బ్రహ్మోవాచ.

యావత్త్వం వీక్షసే దేవ జగదేత చ్చరాచరం
తావదేవ స్థితిం యాతి నానాభేద చమత్కృతం ౬౧
యావ న్నివర్తతే చక్షు ర్విలంబాంత ర్హితా ద్రసాత్

---

1. బ్రహ్మరామాయణే.
2. శ్రీరామ భాగవతేకల్యాణఖండే అ. ౧౧.

౫౩-౫౭½. తరువాత దశరథమహారాజు మహోత్సాహయుక్తుఁడై, బ్రాహ్మణులను, నారదాదిదేవర్షులను బూజించి కౌసల్యామలకు, పుంసవనాదికముఁ జేయించెను. అంత నారదుఁడు లంకానగరమున కేగి రావణునకా వృత్తాంతమునుఁ జెప్పెను. మఱియు శ్రీరాముని స్తుతించి సంతోషముచే నాట్యము చేసెను. ఆమాటనువిని, క్రూరుఁడగు రావణుఁడు పూర్వమయోధ్యకుపంపిన రాక్షసులను జంపెను. మఱల రావణుఁడు వైద్యమునందు నేర్పరులను పదివేలరాక్షసులను, కౌసల్యప్రసవ వృత్తాంతమునుఁ దెల్పుఁడని పంపెను. వారును సాకేతనగరమున కేగి కౌసల్యను మోసముతో సేవించుచున్నవారై కౌసల్య ప్రసవసమయమును వేచియుండిరి. మహాతేజస్వియగు నారదుఁడు దేవలోకమునకుఁ బోయెను.

౫౮-౫౯-౬౦. ఆస్త్రీలగర్భములు క్రమాభివృద్ధినొందగాఁ బదియవమాసమున వాణీబ్రహ్మలును పార్వతీపరమేశ్వరులును శచీపురందరులును మఱియు నితరదేవతలును కౌసల్యాశయనగృహమునకు వచ్చి కౌసల్యాగర్భవాసియు నవతారాభిముఖుఁడు నగు జగదీశుని బ్రియవచనములచే స్తవముఁజేసిరి. ఆనిశీథిసమయమున కౌసల్య శయ్యయందు నిద్రించుచు నీవిధమంతయు కలగాంచుచుండెను.

౬౧. పిమ్మట బ్రహ్మదేవుఁడిట్లు స్తుతించెను, ఓదేవా! నీవెప్పుడు చరాచరాత్మకమగు జగత్తునాలోకించుచూచున్నావో, అప్పుడే జగంబంత యుస్థితిని బొందుచున్నది. నానాభేదములచేత నొప్పుచున్నది.

తావ త్సర్వ త్తిరోధత్తే కించిచ్చాపి న శిష్యతే ౬౨

త్వ మాత్మా సర్వభూతానాం జ్ఞానరూపః పరాత్పరః
త్వా మాలంభ్య నిజేచ్ఛేతే ష్వాత్మనః కురుతే బహూన్ ౬౩
దేవా న్రక్షాఽసురాన్ఛింధి నాశయా ధర్మమచ్యుత ౬౪
శ్రుత్వా స్తుతిం పద్మభువో దృష్ట్వా బద్ధాంజలీన్ సురాన్
కౌసల్యా గర్భమాహ్యాఽరత్నిమాత్ర శరీరవాన్ ౬౫
ప్రసాద సుముఖో దేవ ఉవాచ పరమేష్ఠినమ్ ౬౫½
ఓం తథైవ కరిష్యామి జాతే మయి సముత్సుకాః ౬౬
నా గమిష్యథ యూయమాం ద్రష్టుం ప్రాయో మహీచరమ్
పరోక్షం మమ కార్యేషు సాహాయ్యం న నిషిధ్యతే ౬౭
ఇత్యుక్త్వాం తర్దధే దేవః గతా బ్రహ్మాదయ స్సురాః ౬౭½
[1]తతో దాస్య స్సమాచఖ్యుః రావణాయ చ సాదరం ౬౮
కౌసల్యాది మహారాజ్ఞీ గర్భో నైవ మహోదరః
ఇత్యుక్తో రావణ స్తాన్వై ప్రత్యానయత రాక్షసః ౬౯

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
నవమస్సర్గః.

---

1. శివరామాయణే.

౬౨-౬౩. నీదృష్టి నెప్పుడు మఱలించుచున్నవో యప్పుడే జగంబంతయు సంతర్ధానమునొందుచున్నది. కొంచెమును; మిగులుటలేదు. జ్ఞానరూపుఁడవును పరాత్పరుఁడవగు నీవు సర్వభూతములకు నాత్మరూపుఁడవు. నిన్నాశ్రయించియే మాయ బహ్వాత్మలను సృజించుచున్నది.

౬౪. ఓ దేవా! నీవు కౌసల్యాగర్భమునుండి బయలువెడలి యోజగన్నాథా! దేవతలనుఁగాపాడుము. రాక్షసులను సంహరింపుము. అధర్మమును బోకార్పుము.

౬౫-౬౫½. ఈవిధముగా స్తుతియించుచున్న బ్రహ్మదేవుని స్తోత్రమునువిని దోసిలొగ్గి వినమ్రులై నమస్కరించుచున్న దేవతలనుఁ జూచి కౌసల్యాగర్భమునైఁన రత్నిమాత్ర పరిమాణశరీరముగలవాఁడై ప్రసాదాభిముఖుడై పరమేష్ఠిఁగూర్చి యిట్లా దేవుడు పలికెను.

౬౬-౬౭-౬౭½. మీయభీష్టము దీర్చెదను. మీరు భూలోకమున నవతరించిన నన్ను జూచుటకు పలుమారు రావలదు. మానవదృష్టిగోచరులుగాక నాకుసాయమొనర్పవచ్చును. అనియీవిధముగా జెప్పి యా దేవుఁడంతర్ధానమునొందెను. బ్రహ్మాదిదేవతలునైతము తమతమ స్థానముల కరిగిరి.

౬౮-౬౯. తరువాత నాకృత్రిమస్త్రీరూప దాసీజనము కౌసల్యాదులకు గర్భముకాదు. అయ్యదిమహోదరమనువ్యాధి. అని రావణునకు వర్తమానమునంపిరి. అంతరావణుఁడు మరల నాదాసీజనమును లంకకు రావించెను.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారము బాలకాండయందు
తొమ్మిదవసర్గము ముగిసెను.

దశమసర్గః.

—◆ శ్రీరామావతారఘట్టః ◆—

1తతో యజ్ఞే సమాప్తేతు ఋతూనాం షట్సమత్యయుః
‡తతశ్చ ద్వాదశే మాసే చైత్రే నావమికే తిథౌ. ౧
నక్షత్రే ఉదితిదైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు,
గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతా విందునాసహ. ౨
ప్రోద్యమానే జగన్నాథ స్సర్వలోక సమస్కృతః,
2 సూతికాగృహమధ్యేఽత్ర కౌసల్యాయాః పురో భవత్. 3

‡తతఇతి- ద్వాదశేమాసి అశ్వమేధసమాప్త్యపేక్షయావా పాయసోపయోగాపేక్షయావా, ద్వాదశేమాసీత్యర్థః "నన్వాత్మానం మానుషంమన్య" ఇత్యేవమాదిభి ర్వచనై ర్మానుషత్వలీలాః ప్రదర్శయత శ్రీరామచంద్రస్య మాతృగర్భే మానుషత్వా సాధారణ ద్వాదశమాస నివాసిత్వం కథమితిచే దుచ్యతే, శ్రు "పురుషేహవా అయ మాదితో గర్భోభవతీత్యాద్యైతరేయకాది శ్రుత్యుక్తరీత్యా మాసద్వయ పర్యంతం పురుష గర్భేస్థిత్వా తతో మాతరం ప్రాప్య మాసదశమాత్ర మత్ర స్థిత్వా సర్వోఽపిమానవా జనిష్యంతీతి విజ్ఞాయతే శ్రీరామాదీనాన్తు పురుషగర్భ స్పర్శలేశా సంభవా త్పాయసప్రాశన

1. వాల్మీకి రా. బా స॥ 2. ఆనందరా. సారకాం. ౨ స.



కౌసల్య తన ఒడికయందు శ్రీరామచంద్రుని లాలించుట.

శ్లో॥ మాతుః పార్శ్వే చరంతం మణిమయశయనే మంజుభూషాంచితాంగం
మందం మందం పిబంతం ముకుళితనయనం స్తన్యమన్య స్తనాగ్రం
అంగుళ్యాగ్రైః స్పృశంతం సుఖపరవశయా సుస్మితా లింగితాంగం
గాఢంగాఢం జనన్యా కలయతు హృదయం మామకం రామబాలః॥

పదవసర్గము.

౧-౨-3. యజ్ఞము సమాప్తమయిన పిదప నాఱుఋతువులు గడచినవి. (అనగా సంవత్సరము కడచినది.) *అంతఁబండ్రెండవది యగు చైత్ర మాసమునందు నవమీతిథియందుఁ బునర్వసూనక్షత్రమునందు సూర్యాంగారకశనిబృహస్పతిశుక్రు లైదుగురును దమతమ యుచ్చస్థానము లగు మేష మకర తులా కర్కాటక మీనంబుల దుండగా నందు బృహస్పతి చంద్రునితోఁ జేరియుండఁగా గర్కాటకలగ్నమునందు సమస్తలోకనాయకుడును సమస్తలోకంబులచేత నమస్కరింపఁబడు వాఁడు నగు భగవంతుఁడు కౌసల్యయొక్క పురోభాగమున సూతికా గృహమునం దావిర్భవించెను.

---

* తతశ్చద్వాదశేమాసి, యను శ్లోకవ్యాఖ్యానము- అశ్వమేధయాగ
ము పూర్తియైనపిదప బదిరెండవమాసమున నని గాని, లేక పాయసముపయో
గించినపిదప, బండ్రెండవమాసమున గాని ననియర్థము." ఓయీ" ఆత్మానంమా
నుషం మన్యే" అనునటుల శ్రీరామచంద్రుడు మనుష్యలీలల ననుకరించుచుండు
నను మున్నగు వాక్యములచే తాను సోదరులతో మనుష్యులవలె తల్లియొక్క
గర్భమునందుఁ బదినెలలుండవలయును గాని పండ్రెండు నెలలుండు టెట్లుపొస
గునని యాశంకరాగా నందులకు సమాధానము చెప్పబడుచున్నది.

"పురుషేహవా అయమాదితో గర్భోభవతి" అను మొదలగు నైతరేయ
కాది శ్రుతులననుసరించి రెండు నెలలవరకుఁ బురుషగర్భమునందుండి పిదప తల్లి
యొక్క గర్భమునఁజేరి పదినెలలవరకునుండి మానవులందరు జనించుచున్నారు.
అని తెలియుచున్నది. శ్రీరామాదులు పురుషగర్భసంబంధములేనివారగుటచే

మాత్రాదేవ కౌసల్యాదీనాం గర్భధారణ స్మరణా త్తత్రైవ మాతృగర్భే ఏవపురుషగర్భవాస యోగ్య మాసద్వయేనసహ ద్వాదశమాస పర్యంతం స్థిత్వా ఽ వతతారేతి సర్వంసుందరం. రామానుభవదర్పణే:హో॥ ౭-౧-౪౮-౬౭-౧౪-౫౦౩ శ్లో॥ గాం శంభుకథాతథాంవకథా సృష్ట్యాదికో ఽహర్గణః, సౌరస్యాద్ధిమహా యుగే వరమితే వైవస్వతాఖ్యే మనౌ, త్రేతాద్వాపరసంధికాలక లితే పశ్చాచ్ఛరాబ్దే గతే,విష్ణు ర్దాశరథి ర్బభూవ భగవా న్రామా త్మనా భూతలే - స్వస్తి శ్రీవైవస్వత మన్వంతరాంతః ప్రాప్త చతుర్వింశే మహాయుగే త్రింశతిసహస్రవర్షా వశిష్టాయాం తస్మిన్ వర్తమాన వ్యావహారిక బార్హస్పత్య మానేన విళంబి నామ సంవత్సరే వసంతర్తౌ మేషసంక్రమణే చైత్రశుక్ల నవమ్యాం బుధవాసరే పునర్వసూనక్షత్రే శూల నామయోగే కౌలవా కరణే మధ్యాహ్నసమయే కర్కాటకలగ్నే పంచగ్రహేషూచ్చంగతేషు శ్రీరామమూర్తే రవతారః. తదాసీ అశ్వినీ ౩ చరణే మేషరాశౌ రవి రుచ్చస్థః, పునర్వసూ ౪ చరణే కర్కాటకరాశౌ స్వక్షేత్రే చంద్రః, శ్రవణే ౩ చరణే మకరే ఉచ్చస్థో భౌమః, అశ్వినీప్రథమచరణే మేషే నీచస్థో బుధః, పుష్యమీనక్షత్ర ప్రథమపాదే కటకరాశౌ స్వోచ్చే చంద్రసహితోగురుః, రేవతీ ౪ చరణే మీనరాశౌ స్వోచ్చే శుక్రః, స్వాతీ ౪ చరణే తులయాముచ్చస్థ శ్శనిః, పూర్వఫల్గునీ ౪ చర

బాయస ప్రాశనమాత్రమునసే కౌసల్యాదులు గర్భముసు ధరించుటచేతను, తల్లియొక్క గర్భమునందే పురుషగర్భవాసయోగ్యములగు రెండుమాసములతోఁగూడ పండ్రెండు నెలలు గర్భముననుండెదని చెప్పిన సంతయు సమంజసమగును. హోరానుభవదర్పణము, (ని౭—అ౧కో౪౮ ౮౬౭ స ౧౪౫—౫౦౩) సృష్ట్యాద్యహర్గణము కాఁగా నిరువదినాల్గవ మహాయుగమున వైవస్వతమన్వంతరమునఁ ద్రేతాద్వాపరసంధి కాలమున నైదుసంవత్సరములు గడవఁగా విష్ణుమూర్తి భూలోకమున రామరూపముతో నవతరించెను. స్వస్తిశ్రీ వైవస్వత మన్వంతరాంతఃప్రాప్తమగు నిరువదినాల్గవమహాయుగమున ముప్పదివేల సంవత్సరములు త్రేతాయుగము మిగిలియుండ నాసమయమున నాకాలమున వ్యవహారముననున్న బార్హస్పత్యమానముననుసరించి విళంబియను సంవత్సరమున వసంతఋతువునందు మేషసంక్రమణమునందుఁ జైత్రశుద్ధనవమీ బుధవారమున బునర్వసూనక్షత్రమున శూలమను యోగమునందు కౌలవాకరణమున మధ్యాహ్నసమయమునఁ గర్కాటకలగ్నమున నైదుగ్రహము నుచ్చయందుండగా శ్రీరామమూర్తి యవతారమయ్యెను. అప్పుడు అశ్వినీతృతీయచరణమున మేషరాశియందు రవి యుచ్చస్థుడయ్యెను. పునర్వసూనక్షత్రచతుర్థ చరణమునఁ గర్కాటకరాశియందు స్వక్షేత్రగతుఁడై చంద్రుఁ డుండెను. శ్రవణానక్షత్ర తృతీయచరణమున మకరరాశియందు నుచ్చస్థుడై యంగారకుఁడుండెను. అశ్వనీ ప్రథమచరణమున మేషరాశియందు బుధుఁడుండెను. పుష్యమీనక్షత్ర ప్రథమపాదమునఁ గర్కాటరాశియందు బృహస్పతి స్వోచ్చస్థుఁడై చంద్రసహితుఁడైయుండెను, రేవతీ చతుర్థచరణమున మీనరాశియందుచ్చస్థుఁడై శుక్రుఁడుండెను. స్వాతీచతుర్థచరణమునఁ దులారాశియందుచ్చస్థుఁడై శనియుండెను. పుబ్బానక్షత్ర చతుర్థచరణమున సింహరాశియందు రాహు

ణే సింహే రాహుః, పూర్వాభాద్రా ౨ చరణే కుంభే కేతుః. ఏతాదృశజననసమయస్య పునర్వసూ చతుర్థ చరణవ్యాప్తత్వాత్ కృత్తికాదినక్షత్రప్రకారేణ అదౌ గురుదశాశేష మీషద్వైషమ్యేన వర్ష చతుష్టయ పర్యంతం వర్తతే. తతః శనిదశాయాం బుధభుక్తౌ తృతీయాధిపత్యఫలే అష్టమవర్షే పరాభవసంవత్సర చైత్రశుద్ధ సప్తమ్యాం శ్రీరామమూర్తే రుపనయనం. తత శ్శుక్రాంతర్దశాయాం త్రయోదశే వర్షే సాధారణ సంవత్సర వైశాఖశుద్ధ దశమ్యా ముత్తరాఫల్గునీనక్షత్రే భూనిర్గమన మారభ్య షడ్వర్ష వయోవత్యా నిత్యయౌవనవత్యా స్సీతాయాః పాణిగ్రహణోత్సవః. తదనంతరం దుందుభినామసంవత్సర చైత్రశుద్ధ ౯ పర్యంతం ద్వాదశవర్షపరిమితకాలస్త్వయోధ్యావాసః. తత శ్శ్రీరామస్య పంచవింశే వర్షే దుందుభి సంవత్సర చైత్రశుద్ధ దశమ్యాం వ్యయాధిపత్య బుధదశాయాం బుధభుక్తౌ ఉచ్చపరస్పరదృష్టిదోషా చ్ఛ్రీరామస్య వనవాసప్రారంభః. తత శ్చతుర్దశే వర్షే బుధదశాయాం గురుభుక్తౌ యువనామసంవత్సర చైత్రకృష్ణఅష్టమ్యాం పూర్వోక్తదోషాదేవ సీతాహరణం.

తద్వత్సరాన్తే యువనామసంవత్సర ఫాల్గుణకృష్ణ పుచ్ఛభూతామావాస్యాయాం బుధదశాయా మేవ గురుభుక్తౌ గుణ విశేషయోగా ద్రావణవధః ధాతృవత్సర చైత్రశుక్ల తృతీయా

వుండెను, పూర్వాభాద్రానక్షత్ర ద్వితీయచరణమున కుంభరాశియందు కేతువుండెను. ఇట్టిజనన కాలము పునర్వసూనక్షత్రచతుర్థ చరణము వ్యాప్తమగుటవలన కృత్తికాదినక్షత్ర దశాప్రకారముచే నాదియందు గురుదశలో కొంచె మెచ్చు తగ్గుగా నాల్గుసంవత్సరములు భోగ్యకాలముండెను. పిదప శనిమహా దశయందు బుధాంతర కాలమున బుధుడు తృతీయాధిపతి యయినందున, అష్ట మవర్షమున పరాభవ చైత్రశుక్లసప్తమిని, ఉపనయనమయ్యెను. పిమ్మట శుక్రాంతర్దశ కాలమున బదుమూడవసంవత్సరమున సాధారణ సంవత్సర వైశాఖశుద్ధ దశమీదినమున నుత్తరానక్షత్రమున భూమిలోనుండి దొరికినది మొదలుకొని యారుసంవత్సరముల వయస్సుగల సీతాదేవి పాణిగ్రహణ మహోత్సవమయ్యెను.

తదనంతరము దుందుభినామసంవత్సర చైత్రశుద్ధనవమీపర్యంతము పండ్రెండువత్సరములు పరిమిత కాలము సాకేతనగరమున నివాసము కలిగెను. పిదప శ్రీరామునికి నిరువదియైదవసంవత్సరమున దుందుభినామసంవత్సర చైత్ర శుద్ధదశమీదినమున వ్యయాధిపతి బుధదశయందు బుధభుక్తియందు నుచ్చస్థు లగు గ్రహముల పరస్పరదృష్టిదోషమువలన శ్రీరాముని వనవాసము ప్రారంభ మయ్యెను. పిదప బదునాల్గవ సంవత్సరమున బుధదశయందు గుర్వంతరమున యువనామసంవత్సర చైత్రబహుళాష్టమీదినమున సీతాహరణమునుగలిగెను. ఆభుక్తియందే ఇతరాంతరమున యువనామసంవత్సర ఫాల్గుణబహుళ పుచ్ఛభూత మగు నమావాస్యయందు. బుధదశయందు, గురుభుక్తియందు, గుణాతిశయముచే రావణవధము జరిగెను. ధాతుసంవత్సర చైత్రశుక్ల తృతీయయందు విభీషణ

యాం విభీషణ పట్టాభిషేకః చతుర్థ్యాం సీతాప్రాప్తిః తదను పంచమ్యాం అయోధ్యాంప్రతి పుష్పకయానేన ప్రస్థానం నవమ్యాంభరద్వాజాశ్రమాగమనం తావతాదివసేన చతుర్దశ వర్ష పరిపూర్తిః దశమ్యాం నన్దిగ్రామప్రవేశః ఏకాదశ్యాం శ్రీరామస్య పట్టాభిషేకఇతిద్యోత్యతే. ఏవం దశసహస్రవర్ష పర్యంతం దేవ్యాసహాసాకేతే నివాసః. తథాహి.

కాలప్రకాశికాయాం_

శు ౧౨	ర బు ౩ ౬		
కే ౨	రాశిచక్రం		లచం ౪ గు ౫
కు ౩			రా ౮
		శ౧౨	

శ్లో॥ ప్రమాదిఖరశోభకృద్రాక్షసప్రభవేషుచధనుర్గురుః, ప్రమాద్యాదివర్షాణాంతు యథాక్రమం కుంభకర్కటధనుర్మేష కన్యారాశౌశనిః క్రమాత్. అస్యార్థః యదా ప్రమాదిఖరశోభకృద్రాక్షస ప్రభవేషు పంచసు వత్సరేషు ధనూరశౌ సామాన్యతః గురుర్వర్తతే తదా శనిస్తు తేష్వేవ పంచసు వత్సరేషు క్రమాత్కుంభకర్కటధనుర్మేష కన్యారాశిషు వర్తతే నతు నియమేన. అతిచారవశాద్భిన్నరీత్యాపి. ఏవం సామాన్యతః స్థితే శ్రీరామావతారసమయే కర్కటకరాశౌ గురోః స్థిత్యా కర్కటకస్య ధనూరాశ్యాష్టమరాశిత్వేన గురుప్రవిష్ట ఖరసంవత్సరాద్విళంబీతి స్థిరం. ఏవమేవ శనిచారరీత్యాపి విచార్యమాణే విళంబిసంవత్సరఏవ

పట్టాభిషేకము. చతుర్థియందుఁ బుష్పకవిమానారూఢుఁడై యయోధ్యకు బయలుదేరుట, నవమియందు భరద్వాజాశ్రమమునకు వచ్చుటయు. ఆదినముతోఁ బదునాలుగువత్సరములు పూర్తియగును. దశమియందు నందిగ్రామమునఁ బ్రవేశించుటయు, ఏకాదశియందు శ్రీరామచంద్రునకుఁ బట్టాభిషేకము జరిగెనని తెలియుచున్నది. ఇవ్విధముగఁ బదివేలసంవత్సరములపర్యంతము సీతాదేవితోఁగూడ సుఖముగా నయోధ్యాపురియందు శ్రీరామచంద్రమూర్తికి నివాసము కలిగెను.

శు ౧౨	ర బు ౩ ౭		
కే ౨	రాశీచక్రం		లచం ౪ గు ౫
కు ౩			రా ౮
		శ౧౨	

ప్రమాది, ఖర, శోభకృత్, రాక్షస, ప్రభవ సంవత్సరములయందైదింటిలో ధనూరాశియందు సామాన్యముగ గురువుండును. అప్పుడు శని, యాయైదు సంవత్సరములఁలో గ్రమముగఁ గుంభకర్కటధనుర్మేషకన్యా రాసులలో నుండును. నియమముగానుండఁడు. అతిచారవశముననొకచో భిన్నవిధముగ నుండవచ్చును. ఈప్రకారము సామాన్యముగానుండిన శ్రీరామావతారసమయమునఁ

గర్కటకరాశియందు గురువుండుటచేతఁగర్కటకరాశి ధనూరాశికష్టమరాశియగుటవలన గురువు ప్రవేశించిన ఖరసంవత్సరమున కెనిమిదవదగు విళంబిసంవత్సరము స్థిరము. ఈప్రకారమే శనిచారముచే విచారింపఁబడగా

స్వప్నప్రాయే తదా సర్వదాసీ జనవివర్జితే
కౌసల్యా సుషువే పుత్రం పూర్ణం బ్రహ్మ సనాతనం ౪
[1]తస్యాం దశరథా ద్రాజ్ఞః దశగ్రీవ వధార్థిభిః,
బ్రహ్మాద్యై రర్థితో విష్ణు రీశాంశే నావతీర్ణవాన్ ౫
[2]తస్మిన్ జాతే జగన్నాథే దేవదుందుభయో దివి
వినేదుః పుష్పవర్షాణి వవర్షు స్సురసత్తమాః ౬
ప్రజాపతిముఖా దేవా విమానస్థానభస్థలే
తుష్టువుర్మునిభిస్సార్థం న నృతు శ్చాప్సరోగణాః ౭

భవతి. అన్యచ్చ పంచోచ్చే లోకనాయక ఇత్యుక్త్వా పంచ గ్రహాణా ముచ్చస్థత్వే జాతస్య ఫలం ప్రత్యేకఫలంచ, 'సూర్యే స్వోచ్చగతే జాతో వనే రాజా భవిష్యతి. గురౌ స్వోచ్చగతే జాతో ధనీ రాజ్యాధిపో భవేత్, 'శుక్రే స్వోచ్చగతే జాతో రాజ్యాధిపసమో భవేత్ 'ఇతి. తథా గురుచంద్రయో రేక రాశిస్థితత్వాత్ తద్యోగఫలం మిహిరే ణోక్తం- 'శ్లో. దృఢసౌహృదో వినీతః స్వబంధుసన్మానకృద్ధనేశశ్చ' ఇతి. రవిబుధ యోగఫలంచ తేనైవోక్తం 'వేదాంతవిత్ స్థిరధనో, రవిజ్ఞయోః ప్రాయశో యశోర్థీస్యా' దిత్యాది.

---

1. గారుడే. 2. పాద్మేఉత్తరఖండే ౨౫౦ అధ్యా

౪. అసమయమున కౌసల్యకు స్వప్నప్రాయముగ నుండెను. దాసీజనులొక్కరైనను సన్నిధిని లేకుండిరి. ఇట్లు కౌసల్య సనాతనుడగు పరిపూర్ణ బ్రహ్మను గనెను.

౫. రావణవధార్థులగు బ్రహ్మాదిదేవతలచేఁ గోరబడినవాఁడై విష్ణుమూర్తి యీశ్వరాంశముతో దశరథునివలనఁ గౌసల్యయం దవతరించెను.

౬-౭-౮. ఆలోకనాథుఁడు జనింపగనే యాకాశమున దేవదుందుభులు మ్రోగినవి. దేవతలు పూలవానలను గురిపించిరి. ప్రజాపతిమొదలగు దేవతలు విమానారూఢులై మునిపుంగవులతోడ సంతసించిరి. అప్సరలు

విళంబిసంవత్సరమే యగును. మఱియు 'నైదుగ్రహములుచ్చయందుండఁగా జనించినవాఁడు లోకనాయకుఁడగును'అని యుండుటచేత, పంచగ్రహము లుచ్చయందుండఁగా జాతకునియొక్క ఫలము లోకనాయకత్వము. "ప్రత్యేక ఫలము" సూర్యుఁ డుచ్చయం దుండిన సేనానాయకత్వమునొందును. అంగారకుఁ డుచ్చయందుండగాఁ బుట్టినజాతకుడు వనమునందు రాజగును. గురు వుచ్చయం దుండగాఁ బుట్టినవాఁడు ధనవంతుఁడు, రాజ్యాధిపతియు నగును. శుక్రుఁ డుచ్చయం దుండగాఁ బుట్టినవాఁడు రాజ్యలక్ష్మిని బొందును. శని స్వోచ్చయం దుండఁగా బుట్టినవాఁడు రాజ్యాధిపతితో సమానుఁడగును. గురుచంద్రు లేక రాశిగతు లగుటవలనఁ గల్గిన ఫలము వరాహమిహిరునిచేఁ జెప్పఁబడెను-గురుచంద్రులుకలిసి యొక రాశియం దుండిన నాజాతకుఁడు దృఢమైన సుహృద్భావము గలవాఁడును, వినయవంతుఁడును, స్వబంధు సన్మానము జేయువాడును, ధనాఢ్యుఁడు నగు నని చెప్పఁబడినది. రవి బుధులు కలిసి యుండుటవలన ఫల మేమనఁగా, నావరాహమిహిరుఁడే చెప్పెను. బుధాదిత్యయోగమువలన వేదాంతవేత్తయు, స్థిరధనుఁడును, యశః కాముఁడు నగునని చెప్పఁబడినది.

వపుః పుణ్యాశ్శివావాతా స్సుప్రభోభూ ద్దివాకరః
జజ్వలుశ్చాగ్నయశ్శాన్తా విమలాశ్చ దిశోదశ ౮
1ఆవిరాసీ జ్జగన్నాథః పరమాత్మా సనాతనః,
నీలోత్పలదళశ్యామః పీతవాసా చతుర్భుజః. ౯
జలజారుణ నేత్రాంత స్స్ఫురత్కుండల మండితః,
సహస్రార్క ప్రతీకాశః కిరీటీ కుంచితాలకః ౧౦
శంఖ చక్ర గదా పద్మ వనమాలా విరాజితః,
అనుగ్రహాఖ్య హృత్ స్థేందు సూచక స్మితచంద్రికః. ౧౧
కరుణారస సంపూర్ణ విశాలోత్పల లోచనః,
శ్రీవత్సహార కేయూర నూపురాది విభూషణః ౧౨
2తస్యాంగే తు జగత్సర్వం సదేవాసుర మానుషం
స్మితవక్త్రే స లోకాని భువనాని చతుర్దశ ౧౩
నిశ్వాసే త్వస్య వేదాం శ్చ సేతిహాసాన్ మహాత్మనః
ద్వీపా నబ్ధీన్ గిరీం స్తస్య జఘనే వరవర్ణిని ౧౪
నాభ్యాం బ్రహ్మ శివౌ తస్య కర్ణయో శ్చ దిశ స్తథా
నేత్రయో ర్వహ్ని సూర్యౌ చ ఘ్రాణే వాయుంమహాజవం ౧౫
సర్వోపనిషదామర్థం దృష్ట్వా తస్య విభూతిభిః
హృష్టా భీతా వరారోహా ప్రణమ్య చపునఃపునః ౧౬

---

1. అధ్యాత్మ రా. 3 సర్గే.
2. పద్మపురాణే ఉ. ఖం. ౨౫౦ అ.

నాట్యమాడిరి. మంగళకరములగు వాయువులు వీచినవి. ఆనాడు సూర్యుడు కాంతిగలవాఁడైయుండెను. అగ్నులు ప్రజ్వరిల్లినవి. దిక్కులుశాంతములై నిర్మలములాయెను.

౯-౧౦-౧౧-౧౨. సనాతనుఁడును బరమాత్ముఁడు నగు జగన్నాథుఁడు దశరథుని గృహమునం దవతరించినపు డివ్విధముగ నొప్పుచుండెను. ఎట్లన-నల్లకలువలవంటి దేహచ్ఛాయ గలవాఁడును, పీతాంబరధారియును, నాల్గుభుజములుకలవాఁడును, గమలములతో సమానమగు నెఱ్ఱని నేత్రాంతములుగలవాఁడును, ప్రకాశింపుచున్న కుండలములతో నలంకరింపబడినవాఁడును, సహస్రసూర్యులతో సమానముగఁ బ్రకాశము గలవాఁడును, గిరీటధారియును, ముంగురులచే నొప్పువాఁడును శంఖము చక్రము గద పద్మము వనమాల వీనిచే నొప్పుచుండెడివాఁడును, అనుగ్రహస్వరూప మగు హృదయమునఁ బ్రకాశించుచున్న చంద్రుని సూచింపుచున్న మందహాసరూప మగు చంద్రికగలవాఁడును. గరుణారసపూర్ణమగు పుండరీకసమానమైన విశాలమైన నేత్రములుకలవాఁడును శ్రీవత్సము హారము బాహుపురులు కౌస్తుభము మొదలగు నలంకారములు కలవాఁడునయి యావిర్భవించెను.

౧౩-౧౪-౧౫-౧౬. కౌసల్యాదేవి యర్భకుని యంగమునందు దేవదానవమానవులనుఁ, జిరునగవుగల ముఖమున, బ్రజలతోడి పదునాలుగులోకములను, నిట్టూర్పులయందు నితిహాసములను వేదములను, జఘనమున దీవులను, సముద్రములను, పర్వతములను, నాభియందు బ్రహ్మను, శివుని, కర్ణములయందు దిక్కులను, నేత్రములయందగ్నిసూర్యులను, ఘ్రాణమునవాయువును. సర్వోపనిషదర్థమును జూచి యచ్చెరువంది భయంపడి మాటుమాటికి నమస్కరించి.

1దృష్ట్వా తం పరమాత్మానం కౌసల్యా విస్మయాకులా,
హర్షాశ్రుపూర్ణ నయనా నత్వా ప్రాంజలి రబ్రవీత్ ౧౭

దేవదేవ నమస్తేఽస్తు శంఖ చక్ర గదా ధర,
పరమాత్మాఽచ్యుతోఽనంతః పూర్ణస్త్వం పురుషోత్తమః ౧౮

జఠరే తవ దృశ్యంతే బ్రహ్మాండాః పరమాణవః,
త్వం మమోదరసంభూత ఇతి లోకాన్ విడంబసే ౧౯

భక్తేషు పారవశ్యం తే దృష్టం మేఽద్య రఘూత్తమ,
సంసారసాగరే మగ్నా పతి పుత్ర ధనాదిషు ౨౦

భ్రమామి మాయయా తేఽద్య పాదమూల ముపాశ్రితా,
దేవ త్వద్రూప మేత న్మే సదా తిష్ఠతు మానసే. ౨౧

ఆవృణోతు నమాం మాయా తవ విశ్వ విమోహినీ,
ఉపసంహర విశ్వాత్మ న్నేత ద్రూప మలౌకికం. ౨౨

దర్శయస్వ మహానంద బాలభావం సుకోమలం,
లాలనాలింగనాలాపై స్తరిష్యా మ్యుత్కటం తమః ౨౩

---

1. అధ్యాత్మరామాయణ 3 స.

౧౭. పరమాత్మరూపుఁడగు పుత్రుని జూచి కౌసల్యాదేవి సంతోషాశ్చర్యములతోఁగూడినదై చేతులు జోడించి నమస్కరించి నేత్రములనుండి యానందబాష్పములను విడుచుచు ఇట్లని స్తవము చేయసాగెను.

౧౮. ఓదేవాదిదేవా! నీకు నమస్కారము. ఓశంఖచక్రగదాధరా! నీవు పరమాత్మవు నచ్యుతుడవై యున్నవాడవు. నీకుఁ బతనములేకుండుటవలన నచ్యుతుఁడవైతివి. నీకంతము లేనందున ననంతుఁడవైతివి. నీవు పూర్ణుఁడవగుటఁజేసి పురుషోత్తముఁడవై యున్నావు.

౧౯. నీచిన్ని యుదరమునందు బ్రహ్మాండసమూహములు పరమాణువులతో సమానముగఁ జూడఁబడుచున్నవి. అట్టినీవు నాయుదరమునందు జన్మించినట్లుజూపి లోకమున నాయొక్క మహత్త్వమును బ్రకటించుచున్నావు.

౨౦–౨౧. ఓరఘుశ్రేష్ఠుఁడా! నామీఁద నీ కీయనుగ్రహముండుటవలన భక్తుల యందు నీపారవశ్యత్వము ప్రకటితమైనది. విచారింపఁగా నీమాయచేత పుత్ర ధనాదులయందు మోహితురాలనై సంసారమునందలి తీవ్రతరంగములయందు మునిగిపోవుచు తేలుచుఁ దిరుగుచుంటిని నేఁడు నీపాదకమలము లనెడి యోడ పొందఁబడెను. ఓదేవా! ఈ నీదురూపము నాదుహృదయమున నెల్లప్పుడు నొప్పుచుండుగాక!

౨౨–౨౩. నీరూపము నాహృదయమున గోచరమగుచు నెల్లప్పుడుండుగాక విశ్వవిమోహినియగు నీమాయ నన్నావరింపకుండెడినిగాత ఓవిశ్వాత్ముఁడా! ఈయలౌకికరూపమును గప్పిపుచ్చికోమలమగు బాలభావమును జూపింపుడు తల్లితో సమానముగ నేను నిన్ను నొడిలోనుంచుకొని యాలింగనాలాపాదులచే భయంకర మగు నజ్ఞానమూలకమగు సంసారమునుఁదొలగించుకొని తరింపఁగలను.

శ్రీభగవానువాచ—

యద్య దిష్టం తవాఽమ్బ తత్తద్భవతు నాన్యథా,
అహంతు బ్రహ్మణా పూర్వం భూమే ర్భారాపనుత్తయే ౨౪
ప్రార్థితో రావణం హంతుం మానుషత్వ ముపాగతః
త్వయా దశరథే నాహం తపసాఽఽరాధితః పురా ౨౫
మత్పుత్రత్వాభికాంక్షిణ్యా తథాకృత మనిందితే,
ఇత్యుక్త్వా మాతరం రామో బాలో భూత్వా రురోదహ. ౨౬
బాలత్వే పీంద్రనీలాభో విశాలాక్షో ఽతిసుందరః,
బాలారుణ ప్రతీకాశో లాలితాఖిల లోకపః. ౨౭
1అథ ప్రముదితా దేవీ కౌసల్యా శుభలక్షణా
పుత్రమాలింగ్య హర్షేణ స్తనం ప్రాదా త్సుమధ్యమా ౨౮
తస్యా స్తనం పపౌ దేవో బాల భావస్సనాతనః ౨౮½
2అథ రాజా దశరథ శ్శ్రుత్వా పుత్రోద్భవోత్సవం, ౨౯
రామం రాజీవపత్రాక్షం దృష్ట్వా హర్షా త్పరిప్లుతః. ౨౯½
3భరతో నామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః, 30
సాక్షా ద్విష్ణో శ్చతుర్భాగ స్సర్వై స్సముదితో గుణైః. 30½

1. పద్మ పు- ఉ. ఖండే ౨౪౧ అ.
2. అధ్యాత్మరా. 3 స॥
3. వాల్మీకి ౧౮ స.

౨౪. భగవంతుఁడు చెప్పుచుండెను—ఓతల్లీ! నీవు దేనిని గోరెదవో యది యంతయు సిద్ధించుఁగాక! దానికంటె వేఱువిధముగాఁ జేయఁబడదు. నేను భూభారమును దొలగించుటకై బ్రహ్మదేవునిచేఁ బ్రార్థింపఁబడినవాఁడనై రావణాదివధార్థమై మనుష్యజన్మనొందినవాఁడనైతిని.

౨౫-౨౬. ఓపూజ్యురాలా! పూర్వజన్మమున నీవును దశరథుఁడును నన్ను బుత్రునిగాఁ బొందఁదలచి తపమును జేసితిరి. ఆయారాధనఫలముగా నే నిపుడు మీకుఁ బుత్రుఁడనుగ నవతరించితి నని కౌసల్యతోఁ జెప్పి శ్రీరామచంద్రమూర్తి బాలరూపుఁడై యేడ్వసాగెను.

౨౭. అట్లతఁడు బాలభావము నొందినను, ఇంద్రనీలమణితో సమానమగు దేహలావణ్యముకలవాఁడై పద్మపత్రములవలె విశాలములైన నేత్రములు కలవాఁడై బాలసూర్యునిపగిది భాసమానుఁడై సమస్తలోకపాలురను లాలింపఁజేయుచు అతిసుందరుఁడై యొప్పుచుండెను.

౨౮-౨౮½. పిదప శుభలక్షణలక్షితయగు కౌసల్యాదేవి సంతసించి మిక్కిలి సంతసముతో స్తన్యమునిచ్చెను. సనాతనుఁడయ్యునాబాల వేషధారి యగు శ్రీహరి కౌసల్య స్తన్యపానము జేసెను.

౨౯-౨౯½. అనంతరము దశరథుఁడు పుత్రోత్సవమును విని పద్మపత్రములవలె విశాలనేత్రములుగల శ్రీరామచంద్రమూర్తిని జూచి యానందబాష్పములతో వ్యాప్తమగు నేత్రములుగలవాఁడయ్యెను. (ఆనందించె నని భావము.)

30-30½. సాక్షాద్విష్ణుదేవునిలో నాల్గవభాగమైనవాఁడును, సమస్తగుణములతో గూడినవాఁడును, సత్యపరాక్రముఁడు నగు భరతుఁడనుపుత్రుఁడు, కైకేయియందుఁ బుట్టెను అంతట.

అథ లక్ష్మణశత్రుఘ్నౌ సుమిత్రాజనయ త్సుతౌ, ౩౧
వీరౌ సర్వాస్త్రకుశలౌ విష్ణో రర్థసమన్వితౌ ౩౧½
[1]భరతశ్శంఖ రూపేణ చావిర్భూ తస్తథైవహి ౩౨
లక్ష్మణోపిచ శత్రుఘ్న శ్శేష చక్రస్వరూపతః
ఆవిర్భూతౌ తతోమాతృప్రార్థనాచ్ఛిశుతాంగతాః. ౩౩
[2] పుష్యే జాతస్తు భరతో మీనలగ్నే ప్రసన్నధీః,

పుష్యేతి అస్మిన్ సర్గే తతశ్చ ద్వాదశేమాసేత్యారభ్య పుష్యే జాతస్తు భరత ఇత్యన్తేన శ్రీరామ, భరత, లక్ష్మణ, శత్రుఘ్న జనన ముక్తం. లోకే, శ్రీరామోత్సవ కరణో త్సుకా శ్శ్రీరామ భక్తా వసన్తనవరాత్రిషు శ్రీరామ జన్మోత్సవాది విధానం కథంకుర్వీరన్నితిచేత్తన్నిర్ణయోఽత్ర ప్రదర్శ్యతే తథాహి. ఉమాసంహితాయాం పంచమాధ్యాయే పార్వతీం ప్రతి పరమేశ్వరః శ్లో॥, శృణుదేవి ప్రవక్ష్యామి విశేషం వరవర్ణిని వసన్తే చైత్రకేమాసి శుక్లప్రతిపదాదితః. దశమీదినపర్యంతం మధ్యగా నవరాత్రయః, వసన్తే చైత్రమాసేతు సమారభ్యాది మందినం. స్థాపయేత్కలశం పూర్వం యావన్నవమికీతిథిః, సీతాసహాయం కాకుత్‌స్థం భరతాది సమన్వితం. ఆంజనేయాది భిర్యుక్తం కర్షమాత్రసువర్ణతః. కారయిత్వా ప్రతినిధిం కలశో పరివిన్యసేత్. ఆస్తీర్ణే తండులే వస్త్రే తన్నిక్షిప్య ప్రయత్నతః,

---

1. శ్రీరామభాగవతే కళ్యాణఖండే ౧౧ అ. 2. వాల్మీకి రా. ౧౮ స.

౩౧-౩౧½ అంతపరాక్రమశాలురును, సమస్తాస్త్రంబుల నెఱింగినవారును, విష్ణుదేవుని యర్థాంశంబున బుట్టినవారును నగు లక్ష్మణశత్రుఘ్నులను గొడుకు లిద్దరు సుమిత్రకు జన్మించిరి.

౩౨-౩౩ కైకేయికి భరతుడు శంఖరూపమున నవతరించెను. అట్లేసుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులు శేష చక్రములుగ నవతరించిరి. పిమ్మట తల్లుల ప్రార్థనచే వారందరును బాలురైరోచిరి.

"పుష్యేజాతస్తు" అనుశ్లోకవ్యాఖ్యానము. ఈసర్గయందు "తతశ్చ ద్వాదశేమాసి" అని యారంభించి "పుష్యేజాతస్తు భరతః" అనువరకు శ్రీరామ. భరత, లక్ష్మణ, శత్రుఘ్నుల జన్మలు వచింపఁబడియెను. లోకమున శ్రీరామజన్మోత్సవములు చేయఁదలచినవారు వసంత నవరాత్రములయందు శ్రీరామజన్మోత్సవము నెట్లుచేయవలయును. అనిన నద్దాని నిర్ణయమును దెలుపుచున్నారము. ఉమా॥సం॥ ౫॥అ॥ పార్వతినిఁగూర్చి పరమేశ్వరుఁడిట్లు చెప్పుచున్నాఁడు. "ఓదేవీ విశేషమును దెల్పుచున్నాఁడను. వసంతర్తువునందు చైత్రమాసమున శుక్లప్రతిపత్తు మొదలు దశమివరకు వసంతనవరాత్రములగు చున్నవి. వసంత చైత్రప్రతిపత్తునందు మొదట కలశస్థాపనముఁజేసి నవమి వరకు సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేతుఁడగు శ్రీరామచంద్ర మూర్తిని కర్ష ప్రమాణమగు సువర్ణముచేఁ బ్రతిమనుఁజేయించి కలశమునం దుంచవలయును. ఒక శుద్ధప్రదేశమునందు వస్త్రమునుపరచి యావస్త్రమునందు బియ్యముపోసి నెరపి యాబియ్యమున నాకలశమునుంచవలయును. సహా

సార్పే జాతస్తు సౌమిత్రిః కుళీరేఽభ్యుదితే రవౌ ౩౪

[1]రామాదిజన్మకాలేతు బంధితాన్విసృజేతిచ,

అబ్రవీ దజపుత్రస్తు మంత్రిణ స్తుష్టమానసాః. ౩౫

నిర్బంధితజనాభావాత్ మంత్రిణో భయవిహ్వలాః

పున్నామనరకాన్ముక్త స్త్వమసీ త్యవద న్నృపం ౩౬

తత్కారణం ప్రవక్ష్యామి యతో జాతో హరి స్తథా

కదాచి ద్వినతా కద్రూః రన్యోన్యం చక్రతుః పణం. ౩౭

తత్పణేనచ దాసీత్వం వినతా ప్రాప తత్క్షణం ౩౮

సహస్రనామభిశ్చైవ షోడశైరుపచారకైః. పూజయేద్రాఘవం ధీమాన్నిత్యం భక్తి సమన్వితః, పూజాన్తేచజపేన్మంత్రం తారకం నామభామిని. పఠేద్వాపాఠయే ద్వాపిరామాయణమతం ద్రితః బ్రాహ్మణాన్ భోజయేద్భక్త్యా యథాశక్తి దినేదినే, దశమ్యాం ప్రాతరుద్ధాయకుర్యాద్రామాభిషేచనం. వాచకం పూజయేద్భక్త్యా వసనాభరణాదిభిః, ఏవంయః కురుతేదేవి సహిభాగవతోత్తమః. ప్రాయశ్చిత్తవిహీనాని యాని పాపాని భామినీ ముచ్యతే తత్క్షణాదేవ నాత్రకార్యావిచారణా, ఇహభుక్త్వాఫలాన్ భోగాన్ రామసాయుజ్యమాప్నుయాత్. దేవి కిం బహునోక్తేన సర్వకామఫలప్రదం, రామాయణస్య పఠనాత్పురశ్చర్యా ఫలం లభేత్. ఇతి.

---

1. భారద్వాజ రామాయణ

౩౪. నిర్మలం బగు బుద్ధిగల భరతుఁడు, పుష్యమినక్షత్రమునందు మీన లగ్నమునందుఁ బుట్టెను. లక్ష్మణశత్రుఘ్నులు ఆశ్లేషానక్షత్ర మందుఁ గర్కాటక లగ్నమందు మధ్యాహ్నంబునఁ బుట్టిరి.

౩౫-౩౬. రామాదుల జననకాలములో దశరథుఁడు బంధితులను విడువుఁడని మంత్రుల కాజ్ఞనీయఁగా బంధితులు లేకపోవుటవలన మంత్రులు భయపడిరి. పున్నామనరకమునుండి నీవు విముక్తుఁడ వయితి వని దశరథునిగూర్చి మంత్రులు చెప్పిరి.

౩౭-౩౮. ఏకారణమువలన శ్రీహరి యామువ్వురకు జనించెనో యాకారణమును జెప్పెదను విను మని పరమేశ్వరుఁడు పార్వతితోఁ జెప్పుచుండెను. ఒకానొకప్పుడు వినతాకద్రువులు (ఎవరోడుదురో వారు రెండవవారికి దాసీత్వమును చేయునట్లు) పణమును జేసికొనిరి. ఆ పణమునందు వినత యోడి దాసియై కద్రువుకుఁబరిచర్య సేయుచుండెను.

స్రనామములచేతను, షోడశోపచారములచేతను, భక్తియుక్తుఁడై శ్రీరాముని బూజించవలయును. పూజాంతమున, తారకమంత్రమును జపించవలయును. రామాయణమునుఁ దానుగాని ఇతరులచేత, గాని చదివించవలయును. ప్రతిదినము యథాశక్తిగా బ్రాహ్మణులకు భోజనమునుఁ బెట్టవలయును. దశమియందు ప్రొద్దునలేచి రామాభిషేకముచేయవలయును. వస్త్రాభరణాముల నర్పించవలయును. ఈవిధముగా నెవ్వడుచేయుచున్నాడో వాఁడే భాగవతోత్తముడు. ప్రాయశ్చిత్తములులేని పాపములెవ్విగలవో యాపాపముల నుండి విముక్తుఁడగుచున్నాఁడు. ఇట్లొనర్చినవాడు భూలోకమున సమస్త సుఖములనుభవించి పిదప శ్రీరాముని సాయుజ్యమునుఁబొందును. ఓ దేవీ! ఎక్కువగా వచించుటచే నేమిలాభము. రామాయణపఠనముచేఁ బునశ్చర్యా ఫలమునుఁబొందును. అనియున్నది.

కాద్రవేయప్రేరణయా గరుత్మా నాహర త్సుధాం,
తథానీతయా మాతా చ వినతా దాస్య మత్యజత్. ౩౮

తదా కద్రూశ్చ వినతా మసహిత్వా శశాప తాం,
త్వత్సుతా వసి భూయాస్తాం సర్పజ్వాలే న సంశయః. ౩౯

తతః పరంతు వినతా సపత్నీంచ శశాప తాం,
లోకనిందా భవత్యాశ్చ సమాగచ్ఛతు దుర్భరా. ౪౦

ఇ త్యుభేఽన్యోన్యశప్తే తే గత్వా వై కశ్యపాంతికం,
స్వస్వశాపం బ్రువంత్యౌస్మ రుదంత్యౌ తిష్ఠతః పురః. ౪౧

కశ్యపాజ్ఞావశా త్తే తు సమారాధయతాం హరిం,
ప్రీతిముఖ్యాత్వా హరి స్సాక్షా దిత్యువాచ తయో
ర్ద్వయోః ౪౨

జన్మాంతరే గర్భేఽవాం జనిత్వా స్వాంశతః పృథక్. ౪౩

శాపం నివారయిష్యామి మా విచారయతా మితి,
దత్వా ఉభయం తిరోభూతో బభూవ శ్రీహరి స్తదా. ౪౩½

కదాచి త్కశ్యపే రాత్రౌ వదిత్యా భార్యయాసహ, ౪౪
విహార త్యంతరే తస్మి న్కద్రూ ర్జాయా సమాగతా. ౪౪½

౩౮. గరుత్మంతుఁ డొకప్పుడు తనతల్లి దాసీత్వమును దొలగింపనెంచి కద్రూపుత్రుల నడుగ వారు, నీవమృతమును మాకుఁ దెచ్చియిచ్చిన మీతల్లి దాసీత్వమును దొలంగించెద మని వారు చెప్పినందున వారి ప్రేరణచే గరుత్మంతుఁడు దేవలోకమునుండి యమృతమును దెచ్చి యిచ్చెను. అందువలన వినత దాస్యము తొలఁగెను.

౩౯-౪౦. అప్పుడు కద్రువు వినత దాస్యవిముక్తురాలగుటకు సహింపనిదై యావినత నిట్టుల శపించెను 'ఓవినతా! నీగర్భమున సర్పము, జ్వాలయు నుదయించుఁగాక. సంశయముండదు.' అనినపిదప వినతయు సవతి యగు కద్రువును నివ్విధమున శపించెను. 'ఓకద్రూ! నీకు భరింపరాని లోకాపవాదము సంభవించుఁగాక.' అని.

౪౧. ఈప్రకార ముభయులు పరస్పరము శపించుకొనినవారలై కశ్యపుని సమీపమున కేగి తమతమ శాపవివరములను ఆయనముందు దుఃఖించుచుఁ జెప్పుకొనిరి.

౪౨. కశ్యపునియానతిచే వారిద్దరును శ్రీహరినిగూర్చి తపముఁజేసిరి. వారల తపములకు శ్రీహరి సంతసించి సాక్షాత్కారమిచ్చి వారలతో నివ్విధ మునఁబలికెను.

౪౩-౪౩½. జన్మాంతరమున నేను మీగర్భములయందు స్వాంశలచే వేఱుగా జనించి మీశాపములను నిర్వర్తింపజేయుదును. మీరు విచారమును బొందవలదు అని శ్రీహరి చెప్పెను. ఇవ్విధముగా శ్రీహరి యాయిద్దరకు నభయమిచ్చి యంతర్ధానము నొందెను.

౪౪-౪౪½. ఒకానొకప్పుడు కశ్యపుఁడను మహర్షి, యదితియను భార్యతోఁ గూడివిహరించుచుండ నాసమయమున తనకు నియమితమగు దినమగుటచేఁ గద్రువ యను భార్యయుఁ నచటికి వచ్చెను.

దృష్ట్వా తౌ శాప మదద ద్భువ్యుభ్యాం మానవరూపిణౌ, ౪౫
భవతాం త్వితి తస్మాత్తౌ కౌసల్యాజసుతౌ భవౌ ౪౫½
చిరాయ కశ్యపాంశేన జాతో దశరథో భువి. ౪౬
అదితిశ్చాపి తచ్ఛాపా త్కౌసల్యాభూ చ్చిరాయ సా. ౪౬½
వినతాకద్రువౌ స్యాతాం ద్వే సుమిత్రాచ కైకయీ, ౪౭
దైవా ద్దశరథ స్యాభూ ద్వివాహ స్తాభి రేవతు ౪౭½
పూర్వద త్తవరా ద్విష్ణు స్స్వాంశా త్పుత్రత్వ మాగతః, ౪౮
1 * రాజ్ఞః పుత్రా మహాత్మాన శ్చత్వారో జజ్ఞిరే పృథక్
గుణవంతోనురూపాశ్చ రుచ్యా ప్రోష్ఠపదోపమాః ౪౯
జగుః కలంచ గంధర్వా ననృతు శ్చాప్సరోగణాః
దేవదుందుభయో నేదుః పుష్పవృష్టిశ్చ ఖా చ్చ్యుతా ౫౦
ఉత్సవశ్చ మహా నాసీ దయోధ్యాయాం జనాకులః, ౫౦½
2 రామాదిజన్మకాలేతు ననందు రఖిలా స్సురాః. ౫౧
ప్రదేయాంశ్చ దదౌ రాజా సూతమాగధవందినాం, ౫౧½

*రాజ్ఞఇతి. ఏకత్వేఽపి పృథగ్వర్తమానాః ఏకస్య చతుర్ధాఽవస్థానే ఉపమానమాహ ప్రోష్ఠేతి ప్రోష్ఠోగౌః తస్యేవపాదా యేషాంతాః ప్రోష్ఠపదాః ఇతి. శ్రుతి"చత్వార ఏకమభికర్మ దేవాః ప్రోష్ఠపదాస ఇతి యాన్వదంతి." ఇతి.

1. వాల్మీకి రా. ౧౮ స॥ 2. భారద్వాజరామాయణం.

౪౫-౪౫½. తనసవతితో విహరించుచున్న యాకశ్యపునిజూచి వారిర్వురిని సహించలేక భూమియందు మానవరూపులై పుట్టుదురుగాక యని శాపమివ్వగాఁ దచ్ఛాపప్రకారము కొంతకాలమునకు భూమియందు వారిర్వురును పుట్టిరి. ఎట్లన...

౪౬-౪౬½. చిరకాలమువఱకుఁ గశ్యపాంశముతో దశరథుఁడు భూమియందుఁ బుట్టెను. అదితియును సపత్నీశాపముచలనఁ గౌసల్యగాఁ బుట్టెను.

౪౭-౪౭½. వినతాకద్రువులు పరస్పరశాపకారణముచే సుమిత్రాకైకేయులుగా బుట్టిరి. దైవవశమున వారితోడ వివాహము దశరథునకుజరిగెను.

౪౮-౪౯. *పూర్వమునం దీయబడిన వరానుసారముగ విష్ణుమూర్తి తన యంశములచే వారలకుఁ బుత్రుఁడై వేర్వేఱుగా నవతరించెనుఁ దశరథమహారాజునకు మహాత్ములగు నలుగురుకొడుకు లివ్విధమున బుట్టిరి. గుణవంతులు ననురూపులు- పూర్వాభాద్రోపములు ననఁదగిరి.

౫౦-౫౦½. అసమయమున గంధర్వులు మధురముగాఁబాడిరి. అప్సరసలాడిరి. దేవతలు భేరులు వాయించిరి. ఆకాశమునుండి పుష్పవృష్టి గురిసినది. అప్పుడయోధ్యయందు గొప్ప ఉత్సవము జనానందముగ జరిగెను.

౫౧-౫౧½. శ్రీరామాదుల జననకాలమునందు సమస్తదేవతలు సంతసించిరి. దశరథమహారాజు సూతులకును, వంశావళిఁ గీర్తించువారలకును, స్తుతి పాఠకులకును బారితోషికంబుల నిచ్చెను.

*"రాజ్ఞఃపుత్రాః" అనుశ్లోకవ్యాఖ్యానము. ఒకటియయ్యు వేర్వేరుగా నున్నవారలు. ఒకటియయ్యు నాల్గువిధములుగానుండుటకుప మానమునుఁ జెప్పుచున్నారు. ప్రోష్ఠపదయని "ప్రోష్ఠమనగా నావు. ఆవుయొక్క పాదములవంటి పాదములుగలదని"యర్థము. శ్రుతియందును "చత్వారఏకమభికర్మదేవాః ప్రోష్ఠపదాసఇతియాన్వదన్తి" అనియున్నది. కావునఁ పూర్వాభాద్రానక్షత్రము ఆవుకాళులవంటిదియని తెలియదగును.

బ్రాహ్మణేభ్యో దదౌ విత్తం గోదానాని సహస్రశః. ౧౨
[1]ధర్మార్థం బ్రాహ్మణే దానం యశోఽర్థం నటనర్తకే. ౧౨½
[2]తేషాం జన్మక్రియాదీని సర్వకర్మాణ్యకారయత్. ౧౩
‡అతీత్యైకాదశాహంతు నామకర్మ తథాకరోత్. ౧౩½
*జ్యేష్ఠం రామం మహాత్మానం భరతం కైకేయీ సుతం. ౧౪
సౌమిత్రిం లక్ష్మణ మితి శత్రుఘ్న మపరం తథా,
వసిష్ఠః పరమప్రీతో నామాని కురుతే తదా. ౧౫

‡అతీత్యేతి "ఏకాదశే ద్వాదశే వాపితానామ కుర్యాదిత్యాశ్వలాయన స్మరణాత్" "జాతానన్తరమేవనామకరణం" ఇత్యాదియుక్త కాలే నామ శ్రీరామచంద్రస్య కృతం "ఇతిద్యోత్యతే"

* జ్యేష్ఠమితి రామశబ్దవ్యుత్పత్తిః- రమంతే యోగినోఽస్మిన్నితి రామః అత్రనారక పూరుషాదివ దన్యేషామపిదృశ్యతే దీర్ఘః. రముక్రీడాయామితి ధాతోర్ఘఞ్ కృతే రామః ఇతి రూపం భవతి మనననిదిధ్యాసనాదిసమాధినా హృదయే సాక్షాత్కృత్య, తస్యానందమయత్వేన తస్మిన్నానందే నిరంతరం క్రీడతీతిభావః. 'ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్' ఇతి శ్రుతిప్రసిద్ధేః. యద్వా రమతే స్వేచ్ఛయావా రామః స్వేచ్ఛాధీనే ఽస్మిన్ జగతి ధర్మసంస్థాపకత్వేనావతీర్య మానవరూపేణ రమత ఇత్యర్థః స్వలీ

1. భారతం. 2. వాల్మీకి. రా ౧౮ స.

౧౨–౧౨½ బ్రాహ్మణులకు ధనంబును, గోవులను వేనవేలుగా నిచ్చెను. బ్రాహ్మణులకు దానముచేయుట ధర్మార్థమగును. నటనర్తకులకు దానముచేయుట యశస్సుకొఱకని తెలియవలయును.

౧౩–౧౩½ ‡శ్రీరాములకు జాతకర్మాదులను యథావిధిగఁజేసి పదునొకండవ దిన మతిక్రమించుటతోడనే నామకరణమును జేసెను. అనఁగా శ్రీరాముఁడు పుట్టినదినము మొదలు పదునొకండవ దినము గడవఁగానే దశరథమహారాజు కొడుకులకు నామకరణము చేసెను.

౧౪–౧౫. వసిష్ఠుఁ డప్పుడు సంతసముతో జ్యేష్ఠునకు *శ్రీరాముఁడనియుఁ గైకేయికొడుకునకు భరతుఁడనియు, సుమిత్రకొడుకులలో నొకనికి లక్ష్మణుఁడనియు, మఱియొకనికి శత్రుఘ్నుఁడనియుఁ బేర్లు పెట్టెను.

‡'పదునొకండవ దినమందుగాని, పండ్రెండవదివసమునందుగాని తండ్రి శిశువునకు నామకరణముచేయవలయును". అని యాశ్వలాయనుఁడు చెప్పియుండుటచేతను, "జాతానంతిరమేవ నామకరణం" అనువచనములననుసరించి శ్రీరామచంద్రులవారికి నామకరణము జేయబడినదని తెలియుచున్నది.

*శ్రీరామశబ్దమునకు "రామం" అనునప్పుడు నారకపూరుషాదిశబ్దముల యందువలె "అన్యేషా మపిదీర్ఘః" అను సూత్రముచే దీర్ఘము. "రముక్రీడాయాం" అధాతువునకు ఘఞ్ యను ప్రత్యయముచేయగా రామః అనురూప మేర్పడును. వ్యుత్పత్త్యర్థము - యోగీశ్వరు లితనియందు రమించెదరు అనఁగా మనననిదిధ్యాసనసమాధులచేతను హృదయమునందు సాక్షాత్కరించి యతఁడు ఆనందమయుఁడుగాన ఆనందమయుఁడగు నతనియందు నిరంతరము క్రీడించుచున్నాఁడని భావము. ఆనందరూపుఁడు పరబ్రహ్మయను విషయమునఁ శ్రుతిప్రసిద్ధియు నుండుటవలన నని భావము. లేక స్వేచ్ఛాధీనమగు నీజగమున ధర్మసంస్థాపకుఁడుగా మానవరూపముచే నవతరించి క్రీడించువాఁడు

లాం దృష్ట్వా స్వయమేవ లాలయతీతి భావః. శ్రు॥ "ఇచ్ఛామాత్రా ప్రభోః సృష్టిః" 'సోకామయత బహుస్యాం ప్రజాయేయే' త్యేతి శ్రుతిస్మృతి ప్రసిద్ధత్వాత్ యద్వా రమతి స్వాశ్రితాన్ కల్యాణగుణై రితివా, రామః. కల్యాణగుణాన్ సంతాన్యనుభవప్రదానేన స్వాశ్రితానానంద యతీతి భావః. శ్రు। ఏష హ్యేవానంద యతీతి శ్రుతిప్రసిద్ధేః- సర్వవిధానందం పరమాత్మైవ దదాతీత్యర్థః. యద్వా రామః. శ్యామవర్ణః శ్రు॥ అథో రామహా సావిత్రీ విత్యత్ర పృథక్‌శ్యామావితి వ్యాఖ్యానాత్. యద్వా॥ శ్రు। చిన్మయేస్మిన్మహావిష్ణౌ జాతే దాశరథే హరౌ, రఘోః కులే ఖిలం రాతి రాజతే యో మహీస్థితః, స రామ ఇతి లోకేషు విద్వద్భిః ప్రకటీకృత ఇతి రామతాపిన్యుపనిషదుక్తస్వరూపః.

యద్వా శ్రు॥ నామైకదేశే నామగ్రహణ మితిన్యాయేన "రాక్షసా యేన మరణం యాంతి స్వోద్రేకతో ఽథవా, రామ నామభువిఖ్యాత మభిరామేణవా పునః-" ఇతిపూర్వోక్తశ్రుతి ప్రతిపాదితస్వరూపః॥ యద్వా "రాక్షసాన్మర్త్యరూపేణ రాహుర్మనసిజం యథా, ప్రభాహీనాం స్తథాకృత్వా రాజ్యార్హాణాం మహీభృతాం. ధర్మమార్గం చరిత్రేణ జ్ఞానమార్గంచ నామతః, తథా ధ్యానేన వైరాగ్యమైశ్వర్యం స్వస్యపూజనాత్. తథా రాత్యస్య రామాఖ్యా భువి స్యాదథతత్త్వతః" ఇత్యుక్త స్వరూపః యద్వాశ్రు॥ "నారాయణాష్టాక్షరేచ శివపంచాక్షరే తథా,

కాన రాముఁడని రామశబ్దార్థము. ఇచ్ఛామాత్రము ప్రభుసృష్టియని శ్రుతియు నుద్ఘోషించుచున్నది. మఱియు నేను అనేకముగా నగుదును. ప్రజోత్పాదనమును జేయుదునని యు శ్రుతి చెప్పుచున్నది. లేక తనయాశ్రితులను కల్యాణగుణములచే రమింపఁ జేయువాఁడు కాన రాముఁడని రామశబ్దార్థము. కల్యాణగుణములచే నాశ్రితులను రమింపఁజేయువాఁడని భావము. ఈపరమాత్మ యానందింపఁజేయుచున్నాఁడని శ్రుతి చెప్పుచున్నది. అనఁగా సర్వవిధములగు నానందములను బరమాత్మయే యిచ్చుచున్నాడని భావము. లేక, శ్రీరాముడు శ్యామవర్ణుఁడు "అథోరామహా సావిత్రీ" అను స్థలమున శ్యాము లనియర్థము చెప్పుటను బట్టియుఁ ద్వైవిధముగఁ జెప్పవచ్చును.

లేక చిదానందరూపుడగు శ్రీమహావిష్ణువు భూమియందు దశరథునికిఁ బుత్రుడుగాఁ బుట్టి ప్రకాశింపుచున్నవాఁడు కాన రాముఁడని రామశబ్దార్థము అని రామతాపన్యుపనిషత్తునందుఁ జెప్పఁబడియున్నది. లేక ఎవనివలన రాక్షసులు మృతినొందెదరో యతనికి శ్రీరాముఁడని పేరు. లేక మనోహరుఁడుగాన రాముఁడయ్యెనని రామశబ్దార్థము అని శ్రుతియందుఁ జెప్పఁబడినది. లేక రాక్షసులను మర్త్యరూపముచే రాహువు చంద్రుని ప్రభాహీనునిగాఁ జేసినట్లు చేసినవాఁడుగాన రాముఁడని రామశబ్దార్థము లేక రాజ్యార్హులగు రాజులకు ధర్మమార్గమును జరిత్రచేతను, జ్ఞానమార్గమును నామమువలనను, నద్విధమున ధ్యానముచే వైరాగ్యమును దనపూజవలన నైశ్వర్యమును నిచ్చువాఁడు గాన రాముఁడని రామశబ్దార్థము లేక అష్టాక్షరినుండి "రా" యను నక్షరమును పంచాక్షరినుండి "మ" అను నక్షరమును

సార్థకార్ణద్వయం రామఇతివత్ 'రామ' ఇత్యక్షరద్వయం, గృహీత్వా శ్రీరామఇతినామ వసిష్ఠః కృతవానితి- తస్మా ద్రామో హరిహరోభయాత్మక ఇతిస్పష్టం.

యద్వా శ్రు॥ ఆద్యో రా తత్పదార్థః స్యాత్ మకార స్త్వంపదార్థవాన్, తయో స్సంయోజన మసీత్యేత త్తత్త్వవిదో విదు రితి. శ్రుతిప్రతిపాదిత మహావాక్యలక్ష్యార్థస్వరూపః యద్వా భారద్వాజరామాయణే శ్లో॥ రకారోఽనలబీజం స్యాత్ యే సర్వే బడబాదయః, కుర్యాన్మనోమలం సర్వం భస్మీభూతం శుభాశుభం. అకారో భానుబీజం స్యాత్ వేదశాస్త్రప్రకాశకః, నాశయత్యేవ సా దీప్త్యాయా విద్యా హృదయే తమః, మకార శ్చంద్రబీజం స్యాత్ యదపాం పరిపూరణం, త్రితాపం హరతే నిత్యం శీతలత్వం కరోతి తత్. వ్యా. ఆగ్న్యంశోద్భవః జ్వాలానృసింహః, తథైవ సూర్యవంశోద్భవః శ్రీరామః, శ్రీకృష్ణస్తు చంద్రవంశోద్భవః. సర్వమేతచ్ఛ్రీరామవైభవమేవ.

అపి చాగ్నే ర్దాహకత్వ శక్తిరివ శ్రీరామే సర్వపాతక దాహశక్తిః భానో రంధకార నివర్తక శక్తిరివ శ్రీరామే జ్ఞానాంధకార నివర్తక శక్తిః చంద్రస్య తాప నివారక శక్తిరివ శ్రీరామే తాపత్రయ నివారక శక్తిర్వర్తత ఇత్యర్థః యద్వా అగ్నేః కలాత్రితయం, సూర్యస్య ద్వాదశ కలాః చంద్ర స్యైక కలా ఆహత్య షోడశకలా స్సమ

సంగ్రహించి రామో హాసనచే మఘయును సిద్ధించునని శ్రీరాముఁడని నామమును వసిష్ఠుడు పెట్టెననియు రామశబ్దార్థ మిది అని చెప్పబడినది కాన శ్రీరాముఁడు హరిహరాత్మకుఁడని స్పష్టము.

లేక "రా" అనఁగాఁ దత్పదార్థము, "మ" కారమునకు త్వంపదార్థమర్థము. వానిసంయోజనము (అసి) అను పదముయొక్క యర్థము. శ్రీరాముఁడు అనఁగాఁ దత్త్వమస్యాది మహావాక్యార్థమని తత్త్వవేత్తలు చెప్పిరి. లేక భారద్వాజరామాయణప్రకారము 'ర' కారము అగ్నిబీజము సమస్తమగు బడబాగ్నియని మనోమలమును భస్మముజేయువాఁడు అకారము సూర్యబీజము, కాన తనప్రకాశముచేత నవిద్యనునశింపఁజేయువాఁడును, మఱియు 'మ'కారము చంద్రబీజము కాన చంద్రుడు తాపహారి కాన భక్తుల యాధ్యాత్మికాది తాపత్రయమును నివారించువాఁడు కావునను రాముఁడని రామశబ్దార్థము వర్ణింపఁబడెను. అగ్నివంశోద్భవుఁడు పరశురాముడు. సూర్యవంశోద్భవుఁడు శ్రీరాముడు. చంద్రవంశోద్భవుఁడు శ్రీకృష్ణుఁడు. ఈసర్వము శ్రీరామవైభవమే. మఱియును,

అగ్నియందుఁ గాల్చునట్టి శక్తివలె శ్రీరామచంద్రునియందు సర్వపాపములఁ బోగొట్టునట్టి శక్తిగలదు. సూర్యునికంధకారమును బోగొట్టునట్టి శక్తియుండునటుల శ్రీరామునియందు అజ్ఞాననివర్తకశక్తిగలదు. చంద్రునియందు సంతాపనివర్తకశక్తివలె శ్రీరామునియందు తాపత్రయనివర్తకశక్తిగలదని యర్థము. అగ్నికి మూఁడు కళలు, సూర్యునికిఁ బండ్రెండు కళలు, చంద్రునికొకటి, మొత్తము పదునారు కలలగుచున్నవి. కావున శ్రీరాముఁడుం

¹అరుంధతీ సతీ ముఖ్యపురంధ్రీ వర్గపేవహి. ౧౧౫
ఏకవింశతి సంఖ్యాక దివసే బాలకాన్ముదా. ౧౬
డోలాయాం స్థాపయిత్వాశు గీతీ శ్చక్రు ర్ముదాంగనాః,
తత స్సంపూజితా స్తాస్తు యథాయోగ్యం యయుర్గృహం. ౧౭

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే బాలకాండే దశమ స్సర్గః.

భవేత్ తథాచ శ్రీరామ షోడశ కలా పరిపూర్ణ ఇతిజ్ఞేయః, పాద్మేఽపి శ్లో॥ శ్రియః కమలవాసిన్యారమణోఽయం మహాప్రభుః తస్మా చ్ఛ్రీరామ ఇత్యస్య నామసిద్ధం పురాతనం. ఇతి వచనాత్ శ్రియా రమత ఇతి శ్రీరామః ఇతి వ్యుత్పత్త్యా చ బృహద్బ్రహ్మ సంహితోక్త ప్రకారేణ మహా వైకుంఠే అయోధ్యా ఖ్యైకాన్త భవనే సీతాఖ్యయా ఆదిలక్ష్మ్యా సహ రమమాణ ఆదినారాయణ ఏవ శ్రీరామ ఇత్యర్థ స్సంభవతి యద్యపి శివ నారాయణాది శబ్దానా మపి వీర్యవత్త్వేన మంత్రిత్వం ప్రమాణారూఢమేవ తథాపి బీజ విభక్తి విశేషాది ఘటిత తయా తేషాం మన్త్రత్వం రామ నామ్నస్తు తదనపేక్షమేవ విశిష్ట మన్త్రరాజత్వ మితి భావః అతఏవ విష్ణుసహస్రనామపూర్ణ సామ్యం రామనామ్న ఇతి పార్వతీం ప్రతి శివేన ప్రతిపాదితమితి సర్వం శిష్ట విదితమేవ. కిం బహునా వ్యత్యయే నా ప్యుపదిశ్య మానస్యైత న్నామ్నో వీర్యవిషయే కిం వక్తవ్యం ప్రమాణ తరత్వ మితి దిక్.

---

1. శివరామాయణే.

౧౧౫-౧౬-౧౭. పిమ్మట నిరువది యొకటవ దివసమున నరుంధతీ మున్నగు పతివ్రతలను ముత్తైదువలు మిక్కిలి సంతోషముతో బాలకులనుయ్యాలయందుంచి పాటలు పాడిరి. పిదపఁ గౌసల్యాదులచే నర్చితలై తమతమగృహంబులకేగిరి.

ఇట్లు శ్రీరామాయణ సారోద్ధారమునఁ బాలకాండ యందలి

దశమ స్సర్గము.

షోడశకలాపరిపూర్ణుఁడు. అని తెలియఁదగును. పద్మపురాణమునందు "కమలమునందు నివసించు లక్ష్మీదేవికి భర్తయగు శ్రీమహావిష్ణువుగావున రాముఁడు శ్రీరాముఁడాయెను" అనునట్టి వ్యుత్పత్తిచేతను, శ్రీదేవితో రమించువాఁడు శ్రీరాముఁడను వ్యుత్పత్తిచేతను, బృహద్బ్రహ్మసంహితయందుఁ జెప్పబడినట్లు వైకుంఠమున నయోధ్యయను నేకాంతభవనమునందు సీతాదేవియను పేరుగల నాదిలక్ష్మితో రమించునాదినారాయణుఁడే శ్రీరాముఁడుగా నవతరించెను. శివ, నారాయణాది శబ్దములు వీర్యవత్తములైన మంత్రములుగా నగుచున్నవి. కాని బీజవిభక్తివిశేషాదులతోఁ గూడిననే యవి మంత్రములగుచున్నవి. రామనామమట్లుగాక బీజములులేకున్నను, విభక్తివిశేషములు లేకున్నను మంత్రమగుచున్నది. కావుననే పరమేశ్వరుడు పరమేశ్వరితో రామనామ మొక్కటియు విష్ణుసహస్రనామతుల్యమని చెప్పియున్నాడు. ఈ రామనామమును వ్యతిరేకముగా "మరా" యని యుచ్చరించినను ఫలమధికముగా లభించును. ఇఁక సక్రమముగా నుచ్చరించినఁ జెప్పవలసినదియే లేదు.

ఏకాదశ స్సర్గః.

తత శ్శాస్త్ర విధానేన షష్ఠేమాసే ఽజపుత్రకః,
కారయామాస బాలనా మన్నప్రాశన సత్క్రియాం. ౧
[1]అంగణే రింగమాణశ్చ భ్రాతృభి స్సహితో నఘః
ధూళి ధూసర సర్వాంగో ధాత్రీభిః పరిరక్షితః. ౨
శిరోరుహా వృతముఖః పీతవేష్టన శోభితః,
కంచుకే నావృతోరామో కుండలాభ్యాం విరాజితః. ౩
అంగదే చ మహాదివ్యే వలయే రత్న భూషితే,
నూపురాదీని దివ్యాని సర్వాంగేషు వ్యధారయత్. ౪
అతసీ పుష్ప సంకాశః పీత కౌశేయ వాససః,
ఉషశ్శుకశ్రి సమం చారు దధానో నాసి మౌక్తికం. ౫
స్వహస్తే వజ్ర యష్టిశ్చ గృహ్ణన్ క్రీడాశుకం హరిః,
చకార క్రీడాం రామోఽపి జ్ఞాతీనాం సుఖమావహన్. ౬
క్వచి చ్చ లక్ష్మణే నైతి శత్రుఘ్నేన స్వబంధునా,
క్వచి చ్చ భరతే రింగన్ శీఘ్రతో జానుపాణిభిః. ౭
క్వచి చ్చ వేగతో యాతి క్వచిద్యాతి శనై శ్శనైః,
ఏవం పశ్యన్తి భాగ్యేన మాతరో నిజ బాలకాన్. ౮
ఆత్మారామోపి శ్రీరామ స్సుఖాయ జగతాంప్రభుః,
వర్ధయామాస స్వంరూపం పిత్రో రానన్ద కారకం. ౯

1. మార్కండేయ రామాయణే



దశరథుడు శ్రీరాముని లాలించుట.

ఏకాదశ సర్గము.

౧. తరువాత దశరథమహారాజు శాస్త్రోక్తవిధానముగా నారవమాసమున బాలురకు అన్నప్రాశనముఁ జేసెను.

౨-౩-౪-౬. అంత శ్రీరామచంద్రుఁడు సోదరులతోఁగూడినవాఁడై ముంగిళ్ళ యందుఁ దిరుగును, ధూళీధూసరితగా త్రుండై, దాసులచే గాపాడబడుచున్నవాడై, ముఖమునుఁ నలకలు కప్పుచుండ, బిత వేష్టనమును దాల్చి కంచుకముచే నావృతుండై రత్నకుండలములచే నొప్పారుచు, మహాదివ్యములగు నంగదములను, నవరత్నఖచితములగు వలయములనుఁ దాల్చి, దివ్యములగునందియలు ధరియించి నల్ల అవిసెపూలతో సమానమగు దేహకాంతిగలవాడై పీతాంబరమునుధరించి. ప్రభాత కాలమున మిణుక్కున ప్రకాశించు శుక్రునివంటి నాసాహా క్తికముఁ దాల్చి, చేతఁ వజ్రములబెత్తము గ్రీడాశుకమును, బట్టుకొని దనలీలచే బంధువులనానందింపజేయుచుఁ గ్రీడించెను.

౭-౮. ఒకచో లక్ష్మణునితోడను మరియొకచోట భరతునితోడను, శత్రుఘ్నునితోడను దోగియాడుచుఁ బోవుచుండును. ఒకచో వేగముగఁ బోవును. మరియొకచో మెల్లగాబోవును. ఈవిధముగా నాడుకొనుచున్న తమబిడ్డలనుఁజూచి వారితల్లులు వారిభాగ్యవశమున సంతసించిరి.

౯-౧౦. ఆత్మారాముఁడయ్యు శ్రీరామచంద్రుడు లోకక్షేమమునకై, తలిదండ్రులకానందమునుఁగూర్చుచు తన శరీరమును బెంచెను. బాలరూపమునుఁదాల్చి ప్రచ్ఛన్నముగనుండు పరమాత్మను జూచి నారదాదులు స్తోత్రముఁజేసి వెళ్ళిపోయిరి.

[1]తతో దేవర్షయో రామం ద్రష్టుం ప్రచ్ఛన్నరూపిణం,
స నారదా స్సమాగత్య రామం దృష్ట్వా యయు స్తతః. ౧౦
నారదేన సమాదిష్టః రావణః క్రోధమూర్ఛితః,
పాణిం పాణౌ చ నిష్పీడ్య దంతాన్ కటకటాస్య చ. ౧౧
రామం హత్వా స మాగచ్ఛే త్యువాచ స విభీషణం,
విప్రరూపధరో భూత్వా సోఽపి గత్వా దదర్శ తం. ౧౨
రామోపి డోలికా యాన్తు స్థిత్వా ధార్మిక మాగతం,
జ్ఞాత్వా దర్శయ దాత్మానం శేషశాయిన మచ్యుతం. ౧౩
విభీషణోఽపి తం దృష్ట్వా నత్వా స్తుత్వా చ భక్తితః,
సోఽపి గత్వా పునర్లంకాం రావణాయ న్యవేదయత్. ౧౪
తచ్ఛ్రుత్వా తం వినింద్యాథ గోపవేషేణ రావణః,
సాకేతాభ్యంతరం గత్వా పశ్యతిస్మ రఘూద్వహం. ౧౫
[2]ఆగతం రావణం జ్ఞాత్వా రామ స్తం మోహయన్ స్థితః. ౧౫½
రత్నస్థలే జానుచఙ్క్రమార స్సంక్రాంత మాత్మీయముఖార
విందం, ఆదాతుకామ స్తదలాభఖేదాత్ విలోక్య ధాత్రీ
వదనం రురోద. ౧౬½
తస్మిన్ రామేఽవతీర్ణస్య విష్ణో ర్లక్షణమేవ హి ౧౭
నాస్తీతి మత్వా మోహేన లంకాం ప్రాయాత్స రావణః ౧౭½

---

1. పులస్త్యరామాయణే
2. శిఖరా.

౧౦-౧౫. నారదునిచే రామలీలలు బోధింపఁబడినవాఁడై రావణుఁడు కోపావేశమున, కేలుఁ గేలుతో నొత్తి కోపముచేఁ బండ్లు పటపటఁ గొరుకుచు, విభీషణునితో రాముని జంపి రమ్మని చెప్పెను. అంత నా విభీషణుఁడు మానవరూపమును దాల్చి యుయ్యెలయందుఁగూర్చుచున్న శ్రీరామునిఁ గాంచెను. భక్తవరదుఁడగు శ్రీరాముఁడా విభీషణుడు ధర్మాత్ముఁడని యెఱింగి శేషశాయినై పరుండియున్న తనరూపమునుఁ జూపెను. విభీషణుఁడా పరమాత్మునిఁ జూచి భక్తిచే నమ్రుఁడై స్తోత్రముఁ జేసి మరల లంకానగరమున కేగి రావణుని కెఱిగించెను. అతఁడవ్వార్తను విని విభీషణుని నిందించి తాను గోపవేషమునుఁ బూని సాకేతనగరమున కేగి శ్రీరాముని జూచుచుండెను.

౧౫½. తనను పరీక్షించుటకు రావణుఁడు వచ్చినప్పుడు శ్రీరాముఁడాతని దనబాలచేష్టలచే మోహపెట్టుచుండెను.

౧౬½. రత్నస్థగితమగు స్థలమునందు జానువులచే సంచరించుచున్న బాలుఁడగు, రాముఁడు ప్రతిఫలించిన తనముఖారవిందమును జూచి గ్రహింప నిచ్ఛగలవాఁడై యది లభింపకపోవుటవలనఁ గలిగిన ఖేదము వలన ధాత్రీముఖమును జూచి యేడ్వసాగెను. (ధాత్రి అనగా పెంచునది యని యర్థము.)

౧౭-౧౭½. శ్రీమహావిష్ణువు శ్రీరాముడుగా నవతరించియున్న వాఁడు కాని, యా రామునియందుఁ బాపాత్ముఁడగు రావణునకే విష్ణుచిహ్నములుఁ గన్పింపలేదు. కావున నాతఁడు విష్ణువు కాడని తలచి మరల లంకానగరమున కేగెను.

౧♦ తేషాం కేతురివ జ్యేష్ఠో రామో రతికరః పితుః. ౧౮
లక్ష్మణో రామచంద్రేణ శత్రుఘ్నో భరతేనచ.
ద్వంద్వీభూయ చరంతౌ తౌ పాయసాంశానుసారతః. ౧౯
రామస్తు లక్ష్మణేనాథ విచరన్ బాలలీలయా.
రమయామాస పితరౌ చేష్టితై ర్ముగ్ధభాషితైః. ౨౦
²దిదృక్షు స్తం రామచంద్రం శివో భిక్షు రివాగతః!
రామం దృష్ట్వా మోదమానః పాణిగా ద్గాయంశ్చ
తద్గుణాన్. ౨౧

1అంగణే రిఙ్గమాణం తం తర్ణకా నను సర్వతః
ఔక్ష్యమాణో దశరథో రామ మేహీతి చాసకృత్. ౨౨
ఆహ్వయ త్యతిహర్షేణ ప్రేమ్ణా నాయాతి లీలయా,
ఆనయేతి చ కౌసల్యా మాహ సా సస్మితా సుతం. ౨౩
ధావత్యపి నశక్నోతి స్ప్రష్టుం యోగిమనోఽగతిం,
ప్రహసన్ స్వయ మాయాతి కర్దమాంకితపాణినా. ౨౪
కించి ద్గృహీత్వా కబళం పున రేవ పలాయతే. ౨౫

♦ తేషామితి॥ మనుః "జ్యేష్ఠేన జాతమాత్రేణ పుత్రీ భవతి మానవః, సఏవ ధర్మజః పుత్రః కామజా నితరా న్విదుః" ఇతి స్మరణా దతీవ పితుః రతికరో రామ ఇతి జ్ఞేయం.

1. అధ్యాత్మ రా. 3
2. భారద్వాజ రామాయణే.



దశరథుఁడు, అతని భార్యలు, ఆడుకొనుచున్న రామాదులనుఁజూచి యానందించుట.

౧౮. ♦ ఆకొడుకులలోఁ బెద్దవాఁడును గుణంబులచే నధికుఁడును గావున ధ్వజమువలెఁ బ్రకాశించుచున్నవాఁడు నగు శ్రీరాముఁడు తండ్రికి నితరులకన్న నధికముగా సంతోషముఁ గలుగఁ జేయుచుండెను.

౧౯. కౌసల్య యిచ్చిన పాయసముయొక్క యంశమువలన లక్ష్మణుఁడును గైకేయియిచ్చిన పాయసముయొక్క యంశమువలన శత్రుఘ్నుఁడును బుట్టిన కారణమువలన లక్ష్మణుఁడు శ్రీరామునితోడను, శత్రుఘ్నుఁడు భరతునితోడను సంచరించుచుండిరి.

౨౦. ఇవ్విధముగ శ్రీరామచంద్రమూర్తి సోదరుఁడగు లక్ష్మణునితోడ బాలక్రీడలతో సంచరించుచుఁ దల్లిదండ్రులకు సంతోషము గలుగఁజేయుచుండెను.

౨౧. శ్రీరామచంద్రమూర్తిని జూచుట కిచ్ఛగలవాఁడై శివుఁడు భిక్షుక వేషముతో నయోధ్యకువచ్చి దశరథగృహమునందలి శ్రీరామచంద్ర మూర్తినిజూచి సంతోషించి తద్గుణములను గానముజేయుచు వెళ్లెను.

౨౨ మొ ౨౪వ. లేగదూడలతో తనవాకిట నాడుకొనుచున్న శ్రీరామచంద్ర మూర్తిని దశరథుఁడు భోజనముచేయుచు మిక్కిలి సంతోషములోఁ బిలిచినను నతఁడు రాకపోయెను. అపుడు దశరథుఁడు కౌసల్యను తీసికొని రమ్మనఁగాఁ గౌసల్యరమ్మని పిలుచుచుఁబట్టుకొనుటకుఁ బరుగిడినను యోగీశ్వరులమనముల కందని నాశ్రీరాముని పట్టుకొనుటకు సమర్థురాలు కాకపోయెను. అటుపిమ్మట శ్రీరాముఁడు నవ్వుచునంతటతానే చేతులకు బురదపూసికొని తల్లియొద్దకువచ్చి కబళమును నోటియందుంచుకొని తిరిగి పరుగిడుచుండెను.

♦ "జ్యేష్ఠుఁడు పుట్టినంతనే మనుజుఁడు పుత్రవంతుఁడగును. అతఁడే ధర్మపుత్రుడు" అను స్మృతివలన తండ్రికి సంతోషము చేయువాఁడు. ఇతరులు కామజులు. అని తెలియఁదగినది. కావున శ్రీరామచంద్రుఁడు తండ్రికిఁ బ్రియుఁడయ్యెను.

1కాకరూపీ భుశుండస్తు రామదర్శనలోలుపః ౨౫
ఆగత్య తద్భుక్తశేషం భుక్త్వాగా న్మదితో మునిః. ౨౫½
కస్మింశ్చి ద్దివసే రామ శ్శిశుతా యాం రుదన్న భూత్ ౨౬
లాలితోఽపి ముహుర్మాత్రా విభి ర్నోపరరామ సః
సమానీయ వసిష్ఠం తే ప్రోచు స్తద్వృత్త మద్భుతం ౨౭
యోగ దృష్ట్యా వసిష్ఠోఽపి జ్ఞాత్వా తద్ధేతు మబ్రవీత్ ౨౭½
కిష్కింధా ప్రాంతతః కాంశ్చి త్సమానీయ కపీనథ ౨౮
దర్శయామాస రాజేంద్రో రామోఽప్యేవం రుదన్న భూత్,
అథానీయ హనూమంతం రామ నామ జపన్మహాః. ౨౯
సుమంత్రోఽపి మహా తేజా రామా యాదా న్మహామతిః,
సార్థం హనుమతా రామః క్రీడిత్వా నంద మభ్యగాత్. ౩౦
తతో రామో యథాస్థానం వ్యసృజ త్తన్మహా కపిం॥ ౩౦½
రామః పిత్రోర్న పుత్రో భావం రావణాయ మనుష్యతాం. ౩౧
ఋషీణాం భగవద్రూపం దర్శయ న్వ్యచచారహ. ౩౧½
కౌసల్యా డోలికాయాం తు నిక్షిప్య స్వాశిశుం గృహం. ౩౨
మహానసంగతా తత్ర సుతం వీక్ష్యభ్రమాన్వితా,
పున రాగత్య డోలాయాం స్థితం దృష్ట్వాచ తం భృశం. ౩౩
విస్మితా భూ త్తదా రామో విశ్వరూపం త్వదర్శయత్. ౩౩½

1. భారద్వాజ రామాయణే.



శ్రీరాముడు జ్ఞానియగు కాకభుశుండమునికి
తన భుక్తశేషమునొసంగుట

౨౫-౨౫½. భుశుండుఁడు అను మహర్షి కాకిరూపముతో శ్రీరామచంద్రమూర్తిని దర్శించుటకు వచ్చి యతఁడు భుజింపగా మిగిలిన యుచ్ఛిష్టమును భుజించి సంతోషించుచు నాముని స్వస్థానమునుగూర్చి వెళ్ళెను.

౨౬ మొ-౩౦వ. ఒకానొకదివసమున బాలుడైన శ్రీరాముఁడేడ్చుచుండెను. వారి తల్లులెన్నివిధములుగ నూరడించినను నేడ్పుమానలేదు. తరువాత వసిష్ఠమహర్షినిఁ బిలిపించి యావృత్తాంతమంతయుఁ దెల్పిరి. వసిష్ఠుఁడు యోగదృష్టిచే నారాముఁడేడ్చుటకుఁ గారణమునువచించెను. పిదప దశరథుడు కిష్కింధాప్రాంతమునుండి సామాన్య వానరములను రప్పించి శ్రీరామునకిప్పించెను. కాని శ్రీరాముఁడేడ్పుమానలేదు. పిదప సుమంత్రుడు తనబుద్ధిబలముచే శ్రీరామనామమును జపించుచు హనుమంతునిఁ బిలుచుకొనివచ్చి శ్రీరామునకిచ్చెను. శ్రీరాముఁడేడ్పుమాని యాంజనేయునితోఁ గొంతతడవాడుకొని మరల వదలివేసెను.

౩౧-౩౧½. ఇట్లు శ్రీరామచంద్రుఁడు తనతల్లిదండ్రులకు బుత్రభావమును, రావణునకు మానుషలీలలను, మహర్షులకును భక్తులకును, తన భగవద్భావమునుఁ జూపుచు బ్రవర్తించుచుండెను.

౩౨-౩౩-౩౩½. కౌసల్య తనశిశువును నుయ్యాలలో నుంచి వంటఇంటిలోనికి వెళ్లగానచ్చటను బుత్రునిజూచి విభ్రమమును పొంది తిరిగి నుయ్యాల యొద్దకువచ్చి యాయుయ్యాలలోనున్న శిశువునుజూచి యాశ్చర్యము నొందెను. అపుడు శ్రీరాముడు తన విశ్వరూపమును చూపించెను.

తతో రాజా బాలకానాం పంచమే వత్సరే తదా. ౩౪
వసిష్ఠేనా క్షరాభ్యాసం కారయామాస వైభవాత్,
క్రమేణ విద్యా సంపన్నా బభూవు ర్లక్ష్యభేదినః ౩౫
కదాచి త్సరయూ నద్యాం మజ్జంతం రాఘవం తదా,
రావణ ప్రేరితో రక్షః మకరాకృతి రగ్రహీత్, ౩౬
రామోనిహత్య తం క్షిప్రం నిర్జగామ తతో హరిః. ౩౬½
1ఆశిష స్సరయూర్దత్వా రామ మంకే నివేశ్యచ
ముక్తా మాలాంచ రామస్య దదౌ కంఠే స్వయం ముదా. ౩౭
2మాహిషం రూప మాస్థాయ చరన్తం ప్రాణి హింసకం
లీలయా సంహరన్ రామః శాప ముక్తిం దదౌ విభుః. ౩౮
సోఽపి బిల్వాఖ్య గంధర్వః రామంస్తుత్వా దివంగతః. ౩౮½
3వల్మీక రూప మాపన్నం కిరాతం డిండిరం స్పృశన్. ౩౯
స్వపదం దత్తవాన్ రామో మృగయా పర్యటన్ వనే,
భరద్వాజమునేశ్శాపా చ్చరంతం సింహ రూపిణం. ౪౦
భరతే నాశు వై రామః ఘాతయిత్వా కళింగపం!
శాపా ద్విమోచ్యతం క్షిప్రం స్వర్లోకం దత్తవాన్ హరిః. ౪౧
కదాచి త్పక్షిరూప స్స న్నసుర స్సముపాగతః,
ఖేలంతం రాఘవం ద్రోగ్ధు మాయత ద్రాఘవోఽసురం. ౪౨
నైలాసికాస్త్రేణచ తం లంకాపుర్యా మపాతయత్. ౪౨½

1. మార్కండేయరామాయణే ౩౯ అధ్యా.
2. మార్కండేయరా 41 అ. 3. మార్కండేయ రా. 43 అ.




కౌసల్య శ్రీరాముని ఉయ్యెలయందు
పరుండఁబెట్టి నిద్రఁబుచ్చుట.



కౌసల్య దేవపూజ యొనర్చుట.



కౌసల్య కార్యాంతరముచే నింటిలోని కేగి
మరల వచ్చిచూడగా శ్రీరామచంద్రుఁడు
భగవన్నివేదనమునంతయు భుజించుచుండుట.



ఆరగించుచున్న రామునిఁజూచి మరల
నుయ్యెలయొద్దకుఁబోయి యచ్చట నిదురించుచున్న
శ్రీరామునిఁజూచి కౌసల్య యచ్చెరుపాటునందుట

3౪-3౫. తరువాత నాదశరథమహారాజు బాలురకు వసిష్ఠమహర్షిచే నక్షరాభ్యాసము జేయించెను. వారును క్రమక్రమముగా విద్యాభ్యాసము జేయుచు లక్ష్యభేదముల గుశలురైరి.

3౬-3౬½. ఒకానొకప్పుడు సరయూనదియందు స్నానముచేయుచున్న శ్రీరామచంద్రమూర్తిని, రావణాసురునిచే బంపబడినయొకరాక్షసుడు మొసలియాకృతితో వచ్చి పట్టుకొనెను శ్రీరాముడు వానిని జంపి తన పట్టణములోనికి వచ్చెను.

3౭. సరయూనది యాశీర్వదించి శ్రీరామునిసంకష్టలమున నుంచుకొని, మిక్కిలి సంతసించినదియై శ్రీరామునికంఠమున ముక్తాహారమును వైచెను.

3౮-3౮½. బిల్వుడను పేరుగల రాక్షసుడు మహిషరూపమునుధరించి బ్రాహ్మణులను హింసించుచుండ శ్రీరామచంద్రుడు విలాసముగా నాతని సంహరించి మోక్షమునొసగెను. అతడు శ్రీరామునిస్తుతించి స్వర్గమున కేగెను.

3౯-౪౦-౪౧. శ్రీరాముడొకప్పుడు వేటకుబోయియందు దిరుగుచు వల్మీకరూపమునన్న డిండిమునిచాకి యాతనికి దనస్థానమునిచ్చెను. భరద్వాజమునిశాపముచే సింహ రూపుడై తిరుగుచున్న కళింగరాజును భరతునిచే జంపించి శాపముక్తునిగావించి స్వర్గలోకమునిచ్చెను.

౪౨-౪౨½. ఒకానొకప్పుడు రాక్షసుడొకడు పక్షిరూపముతో వచ్చినవాడై యాడుకొనుచున్న శ్రీరాముని సంహరించుటకు ప్రయత్నించెను. అప్పుడు రాఘవుడు విలాసార్థమైన యస్త్రముతో నారాక్షసుని కొట్టి లంకయందు బారవైచెను.

[1]ఏకదా స్వ గృహం ప్రాప్తం వసిష్ఠం బ్రహ్మణ స్సుతం. ౪౩
కౌసల్యా చ సుమిత్రా చ కైకేయీ చ తథేతరాః.
రాజ పత్న్యః స్వప్న వృత్త మూచు స్తం వీక్ష్య తాపసం. ౪౪

కౌసల్యోవాచ—
కదాచి ద్రాఘవం వీక్షే స్వప్నే పరమ భాస్వరం
గరుడోపరి రాజ న్తం శంఖ చక్ర ధరం హరిం. ౪౫

సుమిత్రోవాచ—
ఏవం మమాపి బ్రహ్మర్షే స్వప్నే పశ్యామి లక్ష్మణం।
సహస్ర శిరసం నాగం రజతస్యేవ విగ్రహం. ౪౬
శత్రుఘ్నంచ మహాదివ్యం కోటి సూర్య సమ ప్రభం
సుదర్శనాభం భోదేవ సంశయం నుద మే ప్రభో. ౪౭

కైకేయ్యువాచ—
అహం పశ్యామి భో విప్ర భరతం శంఖ రూపిణం
అన్యాస్సపత్న్యఊచుః. ౪౭½
అస్మాభి ర్దృశ్యతే రామో దేవ దేవో హరి స్స్వయం
సర్వాఊచుః. ౪౮
భేతాళ భూత ప్రేతా శ్చ ఢాకిన్యః కిల హేగురో
మాతృకా రాక్షసా బ్రహ్మన్ నబాధన్తే తదా కురు. ౪౯
అథవా క్రీడమానేషు దృష్టి దోషోహి కస్యచిత్
రక్షాచ క్రియతాం స్వామిన్ సర్వోపద్రవ ఘాతినీ. ౫౦

1. మార్కండేయ రామాయణే 2 అ.

౪౩-౪౪. ఒకప్పుడు తమయింటికివచ్చియున్న వసిష్ఠునిజూచి కౌసల్యాదులు తమతమస్వప్నవృత్తాంతమును చెప్పదొడంగిరి.

౪౫. కౌసల్యచెప్పుచున్నది—నేనొకప్పుడు శ్రీరాముడు మిగుల బ్రకాశించుచున్నవాడై శంఖచక్రములను ధరించి గరుడారూఢుడై యున్నట్లు కలగాంచితి ననెను.

౪౬-౪౭. సుమిత్రయిట్లుచెప్పెను- ఓమహర్షి! లక్ష్మణుడు వేయితలలుగలిగి రజితమువలె తెల్లనిశరీరముగల యాదిశేషుడుగానున్నట్లు కలగాంచితిని. శత్రుఘ్నుడు కోటిసూర్యునివలె కాంతిగల్గి మహాదివ్యమగు సుదర్శనచక్రముగా జూచితిననెను. అంత కైకేయి ఇట్లుచెప్పెను:-

౪౭½. ఓ బ్రాహ్మణుడా! నాకుమారుడగు భరతుని శంఖరూపునిగా జూచుచున్నాను. అని.

౪౮. ఇతరపత్నులిట్లు పలికిరి— మహర్షి! మేము శ్రీరామచంద్రుని దేవదేవుడుగను, శ్రీహరినిగను జూచుచున్నారము అనిరి.

౪౯. పిమ్మట వందనము నమస్కరించి వసిష్ఠుండా? భేతాళములు, భూతములు, ప్రేతములు ఢాకినీ మారికాది రాక్షసులు మాబిడ్డలను బాధించకుండునట్లు చేయుము.

౫౦. అట్లుగానిచో మాపిల్లలాడుకొనుచుండునప్పుడు ఎవరైనను చూచిన యెడల దృష్టిదోషము కలుగకుండునటుల రక్షను చేయవలయును.

స క్షితీశస్య పత్నీనాం వాక్యం శ్రుత్వా మహామునిః.
బాల భావేన క్రీడంతం రామం ధ్యాత్వా హృదంబుజే ౫౧
అన్తర్గత మనా భూత్వా జ్ఞాత్వా సర్వం తపోబలాత్
ధన్యా ఏతాహి రామస్య మాతరః పుణ్యా మూర్తయః ౫౨
ఏతా స్తత్త్వం నజానన్తి రామస్య పరమాత్మనః,
ఇతిసంచి న్త్య మనసా దృష్ట్వా తాసా మువాచహ. ౫౩

వసిష్ఠ ఉవాచ—
సమీచీనం వచో దేవ్యో యుష్మాభి స్స ముదాహృతం,
బాలకానాం చ రక్షార్థ మాగమిష్యామి నిత్యశః, ౫౪
ఇతః పరం తథా స్వప్నః నాయాత్యేవ న సంశయః,
ఇత్యుక్త్వా భస్మ దత్వా చ గతవా నాశ్రమం స్వకం, ౫౫
తద్భస్మ లేపనాద్బాలా మాతరశ్చ సుఖం స్థితాః. ౫౫½
[1]ఏకదా బాలకా స్సర్వే కౌసల్యా మన్దిరే స్థితాః. ౫౬
తదా దశరథో రాజా సుమిత్రాయా గృహే వసన్
శత్రుఘ్నం లక్ష్మణం చైవ లాలయ న్ముదమాస్థితః. ౫౭
కౌసల్యా చేటికా కాచి న్నామ్నా ఖ్యాతా తు సుందరీ
కేనచి త్కారణే నాపి సుమిత్రా భవనం గతా. ౫౮
తత్ర రాజాన మాసీనం లాలయన్తౌ సుతౌ నిజౌ,
సార్థం సుమిత్రయా తన్తు హసంతం వీక్ష్యవిస్మితా ౫౯

1. మార్కండేయ రా. 28 అ.

౫౧-౫౨-౫౩ ఈ విధముగాఁ జెప్పుచున్న దశరథ భార్యలయొక్క మాటల నాలించి శైశవముచే నాడుకొనుచున్న శ్రీరాముని మనమునఁదలచి దృష్టినంతర్గత మొనర్చి యంతయుఁ గన్గొని యీరాము మాతలు ధన్యురాండ్రు పుణ్యముచేసినవారు. పరమాత్ముఁడగు నాశ్రీరాముని తత్వము నెఱుంగరు." అని మనమునఁ దలఁచి యిట్లనియెంచెను.

౫౪-౫౫-౫౫½. ఓ దేవులారా! మీమాటలు సత్యములు. బాలురకట్టి యాపదలు గలుగకుండుటకై ప్రతిదినము వచ్చుచుందును. ఇఁకమీఁద నిట్టి స్వప్నములు కలుగనేరవు. అని చెప్పి భస్మము నభిమంత్రించి యిచ్చి తన యాశ్రమమునకుఁబోయెను. వారా భస్మమును బాలురకుఁ బూయుచు సుఖముండిరి.

౫౬-౫౭ ఒకప్పుడు బాలకులందరు కౌసల్యా భవనమునందుండిరి. అప్పుడు దశరథమహారాజు సుమిత్రా గృహమునందున్నవాఁడై లక్ష్మణ శత్రుఘ్నుల నుపలాలించు సంతసించుచుండెను.

౫౮-౫౯-౬౦ సుందరియను కౌసల్యా చేటిక యొక్కత్తుక యెద్దియో కారణముచే సుమిత్రా గృహమునకేగెను. అచ్చోట లక్ష్మణ శత్రుఘ్నులను లాలించుచు సుమిత్రాదేవితోడ నవ్వుచు గూర్చొనియున్న

పరావృత్య సుమిత్రాయా భవనాద్రామసన్నిధౌ,
ఆగత్య దదృశే తౌతు లక్ష్మణం శత్రుసూదనం. ౬౦
పునరాగత్య తద్వృత్తం సుమిత్రాయై న్యవేదయత్,
రాజా శ్రుత్వా సమాగత్య కౌసల్యా భవనేసుతౌ. ౬౧
దృష్ట్వా కారితవాన్ శీఘ్రం సుమిత్రాం చ సపుత్రికాం,
సాపి పుత్రౌ గృహీత్వాతు తత్రాగత్య సువిస్మితా. ౬౨
తదాతు నిర్ణయం కర్తుం న శశాక మహీపతిః. ౬౨½
ఆకారయద్గురుం రాజా వసిష్ఠం జపతాం వరం, ౬౩
వసిష్ఠ ప్రార్థనా ద్రామో లీలాం స్వాముప సంహృతః.
తదా స్వగురుణా రాజా బోధిత స్సుఖ మాప సః. ౬౪
1 ఏకదా రామచంద్రోపి లీలయా బాలకైస్సహ,
విజహ్రే సరయూ తీరే సానుజ స్స రఘూద్వహః. ౬౫
మగ్నా నౌకా నృభిర్యుక్తాగ పరివాహే తరస్విని,
మరిష్యంతి చ తత్సంస్థా దదర్శ రఘు నందనః, ౬౬
తతా ద్వైకేన బాణేన సరయూం వేగ వాహినీమ్. ౬౬½
తేన స్తంభిత వాః పూరా ఘనీభావ ముపా యయౌ. ౬౭
పూరే కృత పదన్యాసా నారిణో ఘనతాం గతే,
నిర్వ్యథా శ్శీఘ్రమాభాన్య తట మాయయుహ్యః ప్రజాః. ౬౮
రామా శుగ ప్రభావోఽయ మిత్యజ్ఞాయి జనై స్తదా. ౬౮½

1. శ్రీరామ భాగవతే కల్యాణఖండే ౧౨ అ.

రాజునుఁజూచి మరల నాసుమిత్రా గృహమునుండి తిరిగివచ్చి శ్రీరామునియొద్దనున్న లక్ష్మణ శత్రుఘ్నులనుఁ జూచెను.

౬౧-౬౨-౬౨½ ఈ వృత్తాంతమంతయు నాదాసి మరలవచ్చి సుమిత్రకుఁ దెల్పెను. రాజావృత్తాంతమును విని కౌసల్యా భవనమునకువచ్చి యచ్చట తనకుమారులనల్వురనుఁ జూచి, "బాలకతోడ రావలయు నని" "సుమిత్రకు వర్తమానమంపెను. ఆమెయు తన యిద్దరు పుత్రులనుఁ నెత్తుకొని యచ్చోటికి వచ్చెను. వచ్చి యచ్చెరువందెను. రాజుసత్యము నిర్ణయించుటకు సమర్థుఁడు కాకపోయెను.

౬౩-౬౪ అంత వసిష్ఠుని రావించి యావృత్తమునుఁ జెప్పెను. వసిష్ఠుఁడు శ్రీరామునిఁ బ్రార్థింప నారాముడు తన లీలలనుపసంహరించుకొనెను. అప్పుడు తన గురువుచే బోధింపఁబడినవాఁడై దశరథుఁడు సుఖముండెను.

౬౫ మొ. ౬౮½ వరకు. ఒకప్పుడులీలావినోదియై తోడిబాలురతో రఘుకులాలంకారుఁడగు శ్రీరాముఁడు సరయూనదీతీరమున విహరించుచుండెను. మహావేగముగల సరయూనదీ ప్రవాహమున నొక నౌకప్రజలతో నిండినది మునిగిపోవుచుండెను. అద్దానిని గనుఁగొని శ్రీరాముఁడు దయార్ద్ర హృదయుఁడు కావున వెంటనే యొకబాణముతో నానదినిఁగొట్టెను. ఆబాణతాడనముచే నదీప్రవాహము ఘనీభావముఁ జెందెను. ఘనీభవించిన నానదీ ప్రవాహమున ప్రజలందరు పాదవిన్యాసములచే బాధా రహితులై తీరమునకు సుఖముగావచ్చిచేరిరి. ఇయ్యది శ్రీరామబాణ ప్రభావమని జనులందరు తెలిసికొనిరి.

౧౯
[1]ఏవ మానందసందోహా జగదానందకారకౌ
మాయాబాలవపు ర్ధృత్వా రమయామాస దంపతీ. ౧౯½
అథ కాలేన తే సర్వే కౌమారం ప్రతిపేదిరే. ౨౦
ఉపనీతా వసిష్ఠేన సర్వే విద్యావిశారదాః. ౨౦½
[2]అధ్యగీషత గురో స్తస్మా దామ్నాయాం శ్చ తుకో. ౨౧
పిచ. అంగాని షట్ సూత్రజాతం మీమాంసాం న్యాయవిస్తరం
పురాణాని స్మృతీశ్చాపి జగృహు శ్శీఘ్ర బుద్ధయః. ౨౨
[3]ధను ర్వేదేచ నిరతా స్సర్వశాస్త్రార్థవేదినః,
బభూవు ర్జగతాం నాథా లీలయా నరరూపిణః. ౨3
జ్యేష్ఠస్తు రామో మనుజావతారో మనుష్యలోకా ననుసృత్య
సర్వం, చక్రే౽వికారీ పరిణామహీనో విచార్యమాణే
నకరోతి కించిత్. ౨౪

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
ఏకాదశ స్సర్గః.

---

1. అధ్యాత్మ. 3 స.
2. శ్రీరామ భాగవతే ౧౨ అ.
3. అధ్యాత్మ రా 2 స.

౧౯-౧౯½. ఇవ్విధమున నానందనిధులై జగదానందమును జేయుచున్న యా పరమాత్మమాయిక మగు బాలశరీరములతో స్వాకాసల్యాదశరథులను సంతోషపెట్టుచుండెను.

౨౦-౨౦½. అనంతరము కొంతకాలమునకు రాముడులు కౌమారవయస్సును బొందిరి. వసిష్ఠునిచేత నుపనయము జేయింపఁబడినవారలైరి.

౨౧-౨౨. గురుడగు వసిష్ఠునివద్ద నాల్గువేదములను, వేదాంగములారును సూత్రమీమాంసాన్యాయవిస్తరములను- స్మృతిపురాణాదులు దివమున కొక శాస్త్రము, సకృచ్ఛ్రవణమాత్రమున శ్రీరాముడులు గ్రహించిరి.

23. అట్లు వారుసర్వవిద్యావిశారదులై ధనుర్వేదమునం దాసక్తులై యా లోకనాథులు మనుష్యరూపములతో విలాసముగా నుండిరి.

౨౪. పరమాత్మ మనుష్యావతారమును ధరించి వారలలో జ్యేష్ఠుడగు శ్రీరామచంద్రమూర్తియై మనుష్యలోకానుసారము, సర్వమును జేయుచుండెను. విచారింప నతఁడు వికారరహితుఁడును పరిణామహీనుఁడును కాన నేమియు చేయుటలేదు.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున
బాలకాండమున పదునొకొండవసర్గము ముగిసెను.

ద్వా ద శ స్స ర్గః

[1]సీతాజన్మ ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథకోభిః,
ఆసీత్పురా నృపః కశ్చిత్పద్మాక్ష ఇతి విశ్రుతః. ౧
తప్త్వా తీవ్రం తపో విష్ణుం చకార వరదోన్ముఖం.
నత్వాతం నృపతిఃప్రాహ దేహి కన్యాం రమాం మమ. ౨
తదాబ్జహృదయాం జ్ఞాత్వా మాతులుంగఫలం హరిః.
పద్మాక్షాయ దదౌ శ్రేష్ఠం స్వయ మంతర్దధే తదా, ౩
తద్భిత్వా నృపతిః కన్యాం దదర్శ కనకప్రభాం. ౩½
పద్మాక్షనృపతేః కన్యాం పద్మాంలోకరమేతి తే. ౪
ఆహ్వయామాసుస్తాం రమ్యాం సర్వచిత్తైకరంజనీం,
మాతులుంగా న్నిర్గతా యా మాతులుంగీతి సా స్మృతా, ౫
రాక్షసాః కన్యకాం హర్తు ముద్యుక్తా స్సా తదాసతీ,
పితరౌ పరిగృహ్యాహ్య గ్నౌ వివేశ స్వాశ్రితౌ రమా. ౬
పద్మాక్ష నృపతే ర్లక్ష్మీసంగా జ్జాతే దృశీ దశా,
తస్మాన్నమునయో లక్ష్మీంకామయంతి కదాచన. ౭
లక్ష్మ్యా చిత్తస్య చాంచల్యం భయం శోకో వధోపిచ,
భవత్యేవ మహద్దుఃఖం తస్మాత్తాంపరి వర్జయేత్. ౮
అగ్నివాసా దగ్నిగర్భా కాంత్యా రత్నావతీతిచ. ౮½

1. అధ్యాత్మ రా 3 స. 2. నానారామాయణసారమ్.

పన్నెండవ సర్గము.

౧-౨-౩-౩½. గ్రంథజాలమునం దనంతముగాఁ జెప్పఁబడిన సీతాజననమును సంక్షేపముగాఁ జెప్పెదను. పూర్వమునందుఁ బద్మాక్షుఁడను మహారాజుండెను. అతఁడు లక్ష్మీదేవి తనకుఁ బుత్రికఁ గాఁగలందులకై తీవ్రమగు తపస్సును విష్ణుమూర్తినిగూర్చి చేయుగాఁ గొంతకాలమునకు నాశ్రీహరి ప్రత్యక్షమయి లక్ష్మీదేవి తనకుపుత్రికగా పుట్టవలయునను రాజునాశయమును దెలిసికొని గొప్పమాదీఫలమును నాపద్మాక్షమహారాజున కొసంగెను. అట్లొసంగి శ్రీహరి యంతర్ధానము కాఁగాఁ బిదప, నారాజు మాదీఫలమును భేదించిచూడఁగా సువర్ణచ్ఛాయతో నొప్పుచున్న యొకకన్యక యందులోఁ గన్పడెను.

౪-౫-౬. ఆపద్మాక్షనృపతి కన్యను లోకులు పద్మయనియు లోకరమయనయుఁ బిలువ నారంభించిరి. మాతులుంగఫలమునుండి బయలు వెడలినందున నాకన్యకకు మాతులుంగి యని నామకరణమును జేసిరి. ఆకన్యక దేదీప్యమానముగా నభివృద్ధి నొందుచుండ నొకప్పుడు కొందఱు రాక్షసు లాకన్నియను హరింప నుద్యులు కాఁగా శ్రీలక్ష్మియని తన్ను శరణుఁజొచ్చిన తలిదండ్రులను ఇరుగేలం గౌగలించుకొని కర్పూరమువలె నాకన్నియ యగ్నియందు లీనమయ్యెను. అందువలననే నామెకు నగ్నిగర్భయని పేరు కలిగెను. కాంతిచే రత్నావతి యనియు పేరుండెను.

౭-౮ లక్ష్మీసంప్రాప్తము వలన పద్మాక్ష మహారాజునకు ఇట్టి దశగల్గెను. అందువలన తదాది మునులెప్పుడును లక్ష్మినపేక్షింపరైరి మఱియును లక్ష్మివలన చిత్తచాంచల్యము భయము శోకము హింసయు బృహద్దుఃఖమును కలుగును కాన నట్టి సంపదను విడువవలయునని మునులు తీర్మానించుకొనిరి.

బృహస్పతిసుతా త్వాసీత్ కుశధ్వజమహర్షిణః, ౯
సంభూతా వాఙ్మయీ కన్యా నామ్నా వేదవతీ స్మృతా. ౯½
నారాయణో మమ పతి ర్న త్వన్యః పురుషోత్తమాత్, ౧౦
ఆశ్రియే నియమం ఘోరం నారాయణపరీప్సయా, ౧౧
ఇతి నిశ్చిత్య మనసా తపసా రాధితో హరిః,
ధర్షితా రావణే నాసీత్ వేదవ త్యవద చ్చ తం. ౧౧½
రావణ త్వత్పురే ఽహం తు జనిత్వా నాశనం తవ. ౧౨
కరిష్యామిన సందేహ ఇతి శాపం దదౌ చ సా. ౧౨½
తం శప్త్వా గ్నౌ ప్రవిష్టాచ సమయం సా నిరీక్షతే, ౧౩
అత్రాంతరే సమాహూయ పృష్టవాన్ రావణో మునీన్.
శప్తోఽహం వేదవత్యా సా కదా కుత్ర జనిష్యతి. ౧౪
ఇతి పృష్టా మునివరా త్సర్వర్షి శిరసి స్థితం,
రక్తం సంపాద్య యత్నేన యానారీ పిబతి స్వయం. ౧౫
*తస్యాం జనిష్యతీ త్యూచు ర్విప్రాః పశ్చిమ బుద్ధయః. ౧౫½

---

*తస్యామితి- అద్భుతరామాయణే ఉత్తరకాండే ౬ సర్గే తుంబురువిజయమసహమానస్య ఆత్మపరాభవకారణా ల్లక్ష్మీం ప్రతి నారదస్య శాపః తత్ప్రసంగా న్నారదస్య జన్మ విచారః క్రియతే తథాహి. నారదః బ్రహ్మణో మానసః పుత్ర ఇతి, పురాణేషు దృశ్యతే. తథాచ బ్రహ్మవైవర్తే బ్రహ్మా

౯-మొ ౧౧½ వరకు. పద్మాక్షుపుత్రికయగు లక్ష్మ్యంశసంభూతయగు మాతు లుంగియను కన్యక యట్లు దేహము చాలించి పిదప నామెయే బృహ స్పతి పుత్రుఁడగు కుశధ్వజ మహర్షికి వేదమునఁబుట్టినది. అనఁగా నా మహర్షి వేదమును జెప్పుచుండఁగా నామెతో చినది (ఆవిర్భవించినది) యని భావము. వేదమయమగు కన్యక గాన నామెకు వేదవతి యని పేరుపెట్టిరి. ఇట్లు కుశధ్వజ మహర్షి గృహమున నావిర్భవించి యభివృద్ధి నొందుచు నామె మనమున నారాయణుని భర్తనుగాఁగో రి యన్యుని వరింపననెడి నిశ్చయముతో నారాయణుని యనుగ్రహము కొరకు ఘోరమగు తపముఁజేయుచుండగా నొకప్పుడు తపమును చేయుచున్న యా వేదవతియొద్దకు రావణుఁడువచ్చి తనను వివాహము చేసికొనుమని నిర్బంధింపఁగా నామె యారావణునితో నిట్లుపలికెను.

౧౨-౧౨½. ఓరావణుఁడా! నేను నారాయణునికంటె యన్యుని వరింపనని యెంత చెప్పినను నీవు వినక నన్ను అవమానము జేయఁదలచితివిఁ గాన నేను నీపురమునందుఁబుట్టి నిన్ను నశింపఁజేయుదునని యారావణునిశపించెను.

౧౩-౧౫½. ఇట్లు రావణుని శపించి యా వేదవతి యగ్నిప్రవేశముఁజేసి కాలముకొరకు నిరీక్షించుచుండెను. రావణుఁడు వేదవతిచే శపింపఁ బడి తనపురమునకు వెళ్ళి మహర్షులనుబిలిచి యాశాపవృత్తాంతమును జెప్పి, యా వేదవతి యెచ్చట జనింపగలదని యామహర్షులను నడుగఁగా వారాలోచించి యిట్లు చెప్పిరి- ఓ రావణా! సమస్తమహర్షుల శిరము లందున్న రక్త బిందువులనొక్కచోటికిఁజేర్చి యే స్త్రీ త్రాగునో యా స్త్రీగర్భమునందుయా వేదవతి *తిరిగి జనింపగలదని యాపశ్చిమ బుద్ధులగువిప్రులు జెప్పిరి.

---

* అద్భుతరామాయణోత్తరకాండమున నాఱవసర్గయందు- నారదుడు తుంబురు విజయమును సహింపనివాఁడై తానును లక్ష్మిదేవిసభయందు సంగీతము పాడఁబోగా నామె దాసీలచేత బెత్తములతో వెడలఁగొట్టించిన కారణ

ఖండే ౨౨ అధ్యాయే- ౧-౩ శ్లో॥ "కతి కల్పాంతరే తీతే స్రష్టుః సృష్టివిధౌ పునః, మరీచి మిశ్రైర్మునిభిః సార్థం కంఠా ద్బభూవసః. విధే ర్నారద నామ్నశ్చ కంఠదేశా ద్బభూవసః నారద శ్చే తి విఖ్యాతో మునీంద్ర స్తేన హేతునా" ఇతి.

తథాపి శ్రీమహాభారతే ఆదిపర్వణి ౬౬ అధ్యాయే ౪౪ శ్లోకే తు "కశ్యపస్య భార్యాయా మునేః పుత్రో గంధర్వో నారద ఇతి శ్రూయతే." అపిచ తత్రైవ అనుశాసన పర్వణి సప్తమాధ్యాయే "విశ్వామిత్ర పుత్రో నారద" ఇత్యస్తి. పునశ్చ సభాపర్వణి దశమాధ్యాయే తథైవ శాన్తి పర్వణి ౨౯ అధ్యాయేచ "పర్వతస్య మాతులో దేవర్షి ర్నార ద" ఇతి స్మర్యతే. శ్రీమద్భాగవతే తు "దాసీపుత్రో నారద ఇతి విజ్ఞాయతే. ఏతేషాం మధ్యేఽత్ర త్య నారదః కోవేతి విచికి త్సాయాం సత్యాం సమూహ వచన సామరస్యేన మానవోప పురాణే, నారదస్య జన్మ కర్మాదిక మేవం దృశ్యతే. "కల్పాదౌ నారదః బ్రహ్మమానస పుత్రో భూత్వా బ్రహ్మాణం నీతి కోవిదం కర్తుం యతమానః గంధర్వో భవేతి తేనైవ శప్తః. స తదా కశ్యపస్య భార్యాయా మ్మునేః పుత్రత్వేన గంధర్వో భూత్వా కేనాపి కారణేన పునర్బ్రహ్మసభాం ప్రాప్య గాయన్ స్వరస్ఖాలిత్యం చకార బ్రహ్మాపి క్రుద్ధస్స న్ త్వం శూద్రోభవేతి తం పునరశపత్. తతో నారద దాసీపుత్రో భూత్వా, పరమ

మున నాలక్ష్మని నారదుఁడు శపించెను. ప్రసంగవముచే నారదుని జన్మవృ త్తాంతమించుక వివరింప బడుచున్నది:— "నారదుఁడు బ్రహ్మమానస పుత్రుఁడని పురాణములయందుఁగలదు. అట్లే బ్రహ్మవైవర్తమున బ్రహ్మ ఖండమున ౨౨ అధ్యాయమున ౧-౩ శ్లోకములలో నిట్లుకలదు- "బ్రహ్మ సృష్టియందుఁ గొన్ని కల్పాంతరములుగడువగా మరీచి మున్నగు మునులతోఁ గూడ నారదుఁడు వరదుననను బ్రహ్మకంఠమునుండి పుట్టినవాఁడగుటచే నారదు డాయెను. అనియున్నది.

అట్లే మహాభారతమునందు ఆదిపర్వమున ౬౬ అధ్యాయమున ౪౪ శ్లోకమున కశ్యపుని భార్యయగు మునియను నామెయొక్క పుత్రుఁడు నార దుఁడను గంధర్వుడు అనియున్నది. మఱియు నందే అను. శా॥ప॥ ౭ అధ్యా యమున విశ్వామిత్రపుత్రుడు నారదుఁడని యున్నది. మఱియు సభాపర్వ మున నిరువదితొమ్మిదియవయధ్యాయమునందును, పర్వతునియొక్క మేన మామయు, దేవర్షియునగువాఁడు నారదుఁడనియున్నది. శ్రీమద్భాగవతమున దాసీపుత్రుఁడుఁ నారదుఁడనిగలదు. వీరిలో నిందుండు నారదుఁడెవ్వడని సందియముకలుగగా సర్వసామరస్యముగా మానవోపపురాణమునందు నారదుని యొక్క జన్మకర్మాదికమిట్లుగలదు. కల్పాదియందు నారదుఁడు బ్రహ్మమానస పుత్రుఁడై బ్రహ్మను నీతికోవిదునిగాఁ జేయదలంచినవాఁడై యాబ్రహ్మచే గంధర్వుఁడవగుమని శపింపబడినవాడాయెను. తరువాత కశ్యపునిభార్యయగు మునియనునామెకు కుమారుఁడై గంధర్వుఁడాయెను. పిదప నాతఁడొకానొక కారణముచే మరల బ్రహ్మసభకేగి గానముచేయుచు స్వరమునందుస్ఖాలిత్యము నొందెను. బ్రహ్మయుఁగోపించి నీవు శూద్రుడవగుమని శపించెను. తరువాత నారదుఁడు శూద్రాపుత్రుఁడై పరమభాగవతులను సేవించుచు భక్త్యగ్రేస

భాగవత సేవయా భక్తాగ్రేసరస్సన్ మృత్వా భక్తివిశేషేణ విశ్వామిత్రపుత్రో బభూవ. తపసా దేవర్షి రప్యభూత్। తదానీమేవ పర్వతస్య మాతులత్వం కథంచి దవాప॥ తథాపి సంగీత విద్యాయాం ప్రావీణ్యం నాభూత్। తథాపి పూర్వజన్మ వాసనయా గాతుం కుతూహలమభవత్॥ తస్మిన్ కాలే మహాలక్ష్మ్యా స్సభాయాం పరాభవం ప్రాప్య, తాంచ శప్త్వా తతః క్షుభిత మనాః ప్రస్థాయ మేరుసమీపే ప్రవహన్త్యాః జంబూనద్యాస్తీరే తప స్తప్తుం గతవాన్। సతుతత్ర వికలాంగా రాగదేవతా స్తదపత్యాని చ నిరీక్ష్య కాయూయం కిమర్థమిత్థంభూతా ఇత్యపృచ్ఛత్. తా ఊచుః- వయం రాగదేవతాః ఇమా న్యస్మ దపత్యాని బ్రహ్మలోకే నారద హతకో గాయ న్నస్మాన్ నిత్థంభ్రష్టాశ్చకార. తతో వయమేవ మభూమ ఇతి. తచ్ఛ్రుత్వా నారదోఽపి ఖిద్యన్ యుష్మా నుద్ధరిష్యామీతి సాంత్వయామాస। తత స్స నారదః నాదగిరిం ప్రాప్య సరస్వతీం ధ్యాయ న్నుగ్రం తపశ్చచార. త త్తపోగ్న్యుష్ణతాయా స్సగిరి ర్ద్రవతా మాపద్య నదీరూపేణ ప్రావహత్। తదా సరస్వతీ సాక్షాత్కృత్య షట్పంచాశత్కోటి భేదై ర్విద్యమానా స్తా రాగదేవతా స్తత్సన్తతిం చ మూర్ఛనా వాదిత్ర గ్రామ నృత్య స్వర గమ్య సహితా దేశ కాల భేదాననుసృత్య తాల మాన స్వర యుతాది లక్షణై స్సహ గానశాస్త్రం నారదస్యానుజగ్రాహ. తతో వికలాంగా స్తా రాగిణ్యః సంపూర్ణావయవా భూత్వా హృష్ట్వా

ఠుఁడాయెను. మరణానంతరము భక్తివిశేషముచే విశ్వామిత్రుని కుమారుఁడాయెను. తపస్సుజేసి దేవర్షియాయెను. అప్పుడే పర్వతునికి మేనమామయాయెను. అయినను సంగీతవిద్యయందుఁ బ్రావీణ్యము లేకుండెను. కాని పూర్వవాసనచే గానముచేయవలయునని కుతూహలపడుచుండెను. ఆకాలమున మహాలక్ష్మిసభయందుఁ బరాభవమునుపొంది యామెను శపించి క్షుభితమనస్కుఁడై బయలుదేరి మేరుపర్వతసమీపమున బ్రవహించుచున్న జంబూనదీతీరమున దపమొనర్చుటకుఁ బోయెను. నారదుఁడచ్చో వికలాంగములు గల రాగదేవతలను, వారిబిడ్డలనుజూచి "మీరెవరు? మీరిట్లగుటకుఁ గారణమేమి"యని యడిగెను. వారిట్లుచెప్పిరి. మేము రాగదేవతలము. ఇవిమాబిడ్డలు. బ్రహ్మలోకమునఁ బాపిష్ఠనారదుఁడు గాయముచేయుచు మమ్ములనిట్లొనర్చెను. అందుచే మేమిట్లైతిమి"యనిరి. ఆమాటలనువిని నారదుఁడు దుఃఖించుచు మిమ్ముల నుద్ధరింపఁగలనని యూరడించెను. తరువాత నారదుఁడు నాదగిరికేగి యచ్చోసరస్వతినిగూర్చి తీవ్రముగాఁదపమొనర్చెను. అతని తపస్సుయొక్క వేడిమిచే నాపర్వతము ద్రవించినదియై ప్రవహించెను. అప్పుడు సరస్వతి బ్రత్యక్షమై యేబదియారుకోట్ల భేదముగల రాగదేవతలను, వారిబిడ్డలను, మూర్ఛనా, వాదిత్ర, గ్రామ, నృత్య, స్వర, గమ్యసహితలగు వాటిని దేశకాలభేదములనుసరించిఁ తాల, మాన, స్వరయుతాది లక్షణములతోడ సంగీతశాస్త్రమును నారదున కనుగ్రహించెను. అంత వికలాంగులగు రాగదేవతలు సంపూర్ణావయములుగలవియై సంతసించి నారదుని స్తోత్రము జేసినవి. అదిమొదలు నారదుఁడు గానవిద్యాకోవిదుఁడై యుండెను. నారదీ

నారదం తుష్టువుః. తదా ప్రభృతి నారదః గానవిద్యా కోవిదో౽భూత్. తదుక్తం నారదీయే శ్లో॥ "గాయ న్నారాయణ కథాం సదా పాపభయాపహాం నారదో నాశయ న్నేతి నృణా మజ్ఞానజం తమః" ॥ఇతి॥ తత్పూర్వం లక్ష్మ్యాం ప్రతి నారద శాప వృత్తాంత ముచ్యతే॥ తథాహి. శ్లో॥ "య దహం రాక్షసం భావం గృహీత్వా విష్ణుకాంతయా చేటిభి ర్వారితో దూరం వేత్రాఘాతేన తాడితః. తస్మా త్సంజాయతా లక్ష్మి రక్షసాం గర్భసంభవా, యతో౽హం బహిరాక్షిప్త శ్చేటిభి స్సావహేళనం. హేలయా రాక్షసీ చ త్వాం బహిః క్షిప్యతి వై జలే. ఇత్యుక్తే నారదేనాథ చకంపే భువనత్రయం, . రమా ప్రసాద్యతం విప్రం ప్రత్యువాచ కృతాంజలిః. అరణ్యానాం మునీనాం వై స్తోకం స్తోకంచ శోణితం, కలశాంతఃతం భక్షే ద్రాక్షసీ యాచ కామతః. తస్యా గర్భే భవిష్యామి తద్వోచ్ఛోణితసముద్భవా, నారదస్తు తథే త్యాహ అస్యా స్సర్వం హి దారుణ"మితి. అతఏవ వాల్మీకి రామాయణే కిష్కింధాకాండే 3౯ సర్గే సుగ్రీవంప్రతి శ్రీరామః_ 'జహారాత్మవినాశాయ వైదేహీం రాక్షసాధిపః, వంచయిత్వాతు పౌలోమీ మనుహ్లాదో యథా శచీం. నచిరాత్తం వధిష్యామి రావణం నిశితై శ్శరైః, పౌలోమ్యాఃపితరం దృప్తం శతక్రతు రివాహవే. ఇత్యుక్త్వాచ పూర్వోక్తం ధ్వనితం భవతి. అతఏవ అద్భుతరామాయణోత్తరకాండే మండోదరీగర్భా

యమున నిట్లున్నది. "నారదుఁడు సర్వపాపములను బోఁగొట్టునట్టి నారాయణకథను గానముచేయుచు మానవులయొక్క యజ్ఞానజన్యమగు నంధకారమును నాశము జేయుచు నారదుఁడను పేరువహించెను." "నారం ద్యతీతి నారదః" అని వ్యుత్పత్తి చేయవలయును. అనగా, నారః=మనుష్యసంబంధమగు నజ్ఞానమును, ద్యతి=ఖండించుచున్నాడు. గాన నారదుఁడు అని లోకమున బ్రఖ్యాతిని బొందెను. తత్పూర్వమందు గలిగినలక్ష్మీశాపమిచ్చట చెప్పబడుచున్నది. ఏమనగా- "ఓలక్ష్మి! నీవు దేవభావమును విడిచి రాక్షసభావముతో దాసీలచే బెత్తములతో గొట్టించి దూరముగ నన్ను వెడలగొట్టించితివి కావున నీవు రాక్షసీగర్భమున బుట్టుదువుగాక, మఱియు నిన్నును నవమాన పూర్వకముగ నారాక్షసి దూరముగ జలమున బడవేయుగాక' అని నారదుడు శపింపగా ముల్లోకములు వణకసాగెను. అప్పుడు లక్ష్మీదేవి భయపడి కృతాంజలియై నారదునిగూర్చి యిట్లు సామవచనములతో బ్రసన్నునిగా జేసికొని పలికెను. 'ఓనారదా! నీశాపమునకు దిఱుగులేదు. కాని యరణ్యమునందు నివసించు మహర్షులరక్తమును గొంచెము కొంచెము కలశమునందు బూరించి యున్న దాని నెవ్వతె (అనగా నేరాక్షసి) త్రాగునో యామెగర్భమునందు నామహర్షులరక్తమువలన బుట్టునట్లుకూడ ననుగ్రహింపు'మని లక్ష్మీదేవి నారదుని బ్రార్థింపగా నారదుడు నవ్విధముగానే యగుగాకయని చెప్పెను. కావుననే వాల్మీకిరామాయణమున గిష్కింధాకాండమున 3౯సర్గమున సుగ్రీవునిగూర్చి శ్రీరాముఁ డిట్లు చెప్పెను. "ఓసుగ్రీవుఁడా! రాక్షసాధముఁడగు రావణుఁడు తన నాశముకొఱకే సీతను హరించెను. పూర్వము శచీదేవిని ఆమె తండ్రియగు అనుహ్లాదుఁడు హరించినవిధమున సీతను హరించిన యారావణుని వాడిగల బాణములచే శీఘ్రముగా, దేవేంద్రుఁడు శచీదేవితండ్రి యగు ననుహ్లాదుని సంహరించినట్లు చంపఁగలను.' ఈలాగున చెప్పుటచేత పూర్వమందుఁ జెప్పబడిన యర్థము ధ్వనిత మగుచున్నది.

ఇవ్విధముగానే యద్భుతరామాయణోత్తరకాండమున మండోదరి

త్సీతావిర్భావకథా విశదీకృతా. పునశ్చ ప్రాచీనదేవీభాగవతే ౪౨ అధ్యాయే 'సీతా మండోదరీగర్భసంభూతా చాయరూపిణీ, క్షేత్రజా తనయా హ్యస్య రావణస్య రఘూత్తమ' ఇతి.

అపిచ శివరామాయణే బ్రహ్మణాంప్రతి రావణ వరప్రార్థనాప్రకరణే శ్లో॥ అన్యచ్చ తే వృణే బ్రహ్మన్ తచ్ఛృణుష్వ పితామహ, ఆత్మనో దుహితా మోహాత్ రత్యర్థం ప్రార్థితా భవేత్। తదా మృత్యు ర్మమభవే ద్యది కన్యా న కాంక్షతి॥ తథా స్త్వితి ప్రజాధ్యక్షః పునరాహ దశాననం అతఏవ బ్రహ్మాదీన్ ప్రతి అవతారా విర్భావసమయే శ్రీమహావిష్ణునా ఏవముక్తం। స్కాందే- శ్లో॥ భక్తోహి రావణ స్సతతా చ్ఛివధ్యాన పరాయణః తపసా మహతా యుక్తో బ్రహ్మవిద్యాం యదేచ్ఛతి తదా॥ సుసాధ్యో భవతి పురుషో ధన్మ నిర్జిత ఇతి, సీతా హరణానంతరమేవ వధో నిర్దిష్టః. శ్రీమద్వాల్మీకి రామాయణే ఆరణ్యకాండే పి ౫౨ సర్గే శ్లో॥ దృష్ట్వా సీతాం పరామృష్టాం దీనాం దివ్యేన చక్షుషా కృతం కార్యమితి శ్రీమాన్ వ్యాజహార పితామహః ఇతి, సీతా హరణానంతరమేవ రావణో మరిష్యతీతి దేవర్షీన్ ప్రతిబ్రహ్మ వ్యాజహార. అపిచ ఋగ్వేదే-శ్రు॥ పితా యస్త్వాం దుహితర మధిష్కన్ ఇతి॥ ఇత్యుక్తమంత్రార్థః పితా రావణో యదా స్వాం దుహితర ముత్పన్న మాత్రాం "ఇయం కుల చ్ఛేదికా భవిష్యతీ"తి దైవజ్ఞ వచనా

గర్భమున సీతాదేవి యావిర్భవించినకథ విశదముగా వ్రాయఁబడినది. మరియు ప్రాచీన దేవీ భాగవతమునను ౪౨ అధ్యాయమున సీత మండో గర్భమునుండి పుట్టినదనియు రావణునకు క్షేత్రజ యనియు విశదముగాఁ జెప్పఁబడెను. మఱియు శివరామాయణమున బ్రహ్మనుఁగూర్చి రావణుడు వరమునుఁ బ్రార్థించు ప్రకరణము.

ఓ బ్రహ్మదేవుఁడా! మఱియు నొకవరమునుఁగోరుచున్నాను. నేను నాదుహితను మోహాంధుఁడనై రత్యర్థముఁ బ్రార్థింప నాయమ నామనోరథము నంగీకరింపమి యదనున నాకు మృత్యువుగలుగుగాక. యని ప్రార్థించెను. బ్రహ్మయు నట్లయని యంగీకరించెను. కనుకనే శ్రీమహావిష్ణువు తానావిర్భవింపఁబోవుసమయమున బ్రహ్మాదులనుఁగూర్చి యిట్లుపలికెను. "రావణుఁడు శివధ్యానపరాయణుఁడైన పరమభక్తాగ్రగణ్యుఁడు. పరమతపోయుక్తుఁడై ఎప్పుడు బ్రహ్మవిద్యనుగోరునో యప్పుడే రావణుఁడు సుసాధ్యుఁడగుచున్నాడు" అని సీతనుహరించిననదపనే రావణవధము నిర్దిష్టము. శ్రీమద్వాల్మీకి రామాయణమున నరణ్యకాండమున 52 సర్గమునందు "సీతను రావణుఁడు బరామర్శించెనని విని బ్రహ్మసంతసించినవాఁడై రావణుడు మరణింపగలఁడని దేవర్షులఁ గూర్చిపలికెను. మరియు ఋగ్వేదమున శ్రుపితా యస్త్వా దుహితర మధిష్కన్ అనియున్నది. ఈమంత్రార్థము- పితా=రావణుఁడు, స్వాందుహితరం=తన కూతురగు(తనయింటఁబుట్టిన కన్నియనుఁసీతను)జూచిన దైవజ్ఞులు ఇక్కన్నియ

పశ్చా త్సర్వఋషిస్థం త ద్రక్తం సంపాద్య రావణః, ౧౬
పేటికాయాం వినిక్షేపే పృష్టస్సన్ భార్యయా తదా.
విషమే వేద మిత్యుక్త్వా జేతుం సర్వాన్ గతో దిశః, ౧౭
అనాగతే చిరా త్పత్యౌ తస్య పత్నీ పతివ్రతా.
మర్తుకామా పతిన్య స్తం ర క్తం పీత్వా విషాశయా, ౧౮
గర్భం ధృత్వా స ప్తనాడీకాలే ప్రాసూత పుత్రికాం.
లోకాపవాదభీతా తాం పద్మాకరజలే ఒక్షిపత్. ౧౯
*యదా రామాదయో జాతా స్తదా సా కమలోత్థితా. ౧౯½
రావణ స్తాం సమానీయ పేట్యాం బధ్వా జ్ఞయా గురోః. ౨౦
చిక్షేప సాగరే ఒగాధే సా కన్యా జాహ్నవీతటం. ౨౦½
[1]గత్వా తత్త్రైవ షడ్వర్షాన్ స్థితా జనకపట్టణే. ౨౧

దధికం స్కా- స్కన్నవాన్=దూరే త్యక్తవాన్. ఇతి॥ తదుపబృంహకతయా భవిష్య త్పురాణేఽపి ప్రతిపాదితం। ఇత్యలం.

*యదేతి- వాల్మీకిరామాయణో త్తరకాండే ౧౭-పురా లక్ష్మీ స్స్వభూ జ్జాతా పద్మలోకే సరోవరే లంకాయాం శివపూజార్థం రావణేన మహాత్మనా. పద్మా న్యాహర్తుకామేన దృష్ట్వా సాశుభలక్షణా, ప్రహస్తాదిభి రాలోచ్య గురుభిర్మంత్ర

1. మార్కండేయ భారద్వాజాది రామాయణపాఠః.

౧౬- శ్లో. ౧౯ వరకు. అనంతరము సమస్తఋషులరక్తమును రావణుఁడు సంపాదించి కలశములో నుంచి యాకలశమును పేటికయందుఁ బెట్టి యుండఁగా భార్యయగు మండోదరి భర్తతో నిది యేమి యని యడుగ విషమని చెప్పి పేటికయందు పెట్టి తాను దిగ్విజయమునకు వెళ్ళిపోయెను. చిరకాలమువరకు తనభర్తయగు రావణుఁడు రానందున పతివ్రతయగు మండోదరి మృతినొందఁదలఁచి యాపేటికయం దున్న రక్తకలశమును దీసి విషమను బుద్ధిచేఁ ద్రాగి వెంటనే గర్భ ధారిణియై యేడు గడియలలో నొకపుత్రికను బ్రసవించెను. లోకాపవాదభీతిచే నాకన్యకను మండోదరి యొవకిని దెలియకుండ గృహోపవనముగల సరస్సునందుఁ బడవైచెను.

౧౯½-౨౦-౨౧. *ఎప్పుడు శ్రీరామాదులు పుట్టిరో యప్పుడే సీతయు సరోవరములోఁ గమలములనుండి పుట్టెను. రావణుఁడు తిరిగివచ్చి పద్మములకొఱకై సరోవరమున కేగి యచటనున్న కన్యకారత్నమును గాంచి తీసికొనివచ్చి పెద్దలతో నాలోచింప నాశిశువువలనఁ దనకుఁ గీడుకలుగు నని చెప్పినందున పేటికయందుంచి యగాధమగు సముద్రమున నాపేటికను వదలెను. ఆపేటిక గంగా ముఖమునఁ జేరి (గంగానదిపోటున గండకీనదిలో కొట్టుకొనిపోయి) మిథిలాపురీ సమీపమున నొకతీరమున మేటబెట్టెను. ఆతిప్పయందు జనకపురీ ప్రాంతమున నాపేటికలో నాఱుసంవత్సరము లాకన్యయుండెను.

నీకంతకురాలు. అని చెప్పగా) అధిస్కా=మారముగావిడచెను. ఈమంత్రార్థమునకు పబృంహకముగా భవిష్యత్పురాణమునందునుగలదు.

* వాల్మీకిరామాయణోత్తరకాండమున ౧౭ సర్గమున-పూర్వమునఁ బద్మసరోవరమున లంకాపురియందు శివపూజకొఱకు మహాత్ముఁడగు రావణుఁడు పద్మములను దీసికొనివచ్చుటకు వెళ్ళగా శుభలక్షణములుగల యొక కన్యక పద్మమున దొఱకఁగా నాకన్యను దీసికొనివచ్చి రావణుఁడు ప్రహ

తపసా తోషితా దేవీ జనకేన గిరీంద్రజా
ప్రాయచ్ఛ జ్జానకీం స్వప్నే రామ మేవాశ్రితాం పరాం. ౨౨

మాసోత్తమే మహా పుణ్యే వైశాఖే మాధవప్రియే ౨౩

కుజవారే శుక్లపక్షే చాష్టమీ పుష్య సంయుతే,
పృథివ్యాః పూజనం కృత్వా జనకస్తు నరేశ్వరః. ౨౪

హాలేన కర్షణం చక్రే సర్వేషాం పశ్యతాం సతాం,
సీరే ణోత్పాటితో లోష్ఠః స్థూలతుంబీ ఫలోపమః ౨౫

కాంచనీం పేటికాం దృష్ట్వా భిత్త్వా సర్వేసు విస్మితాః. ౨౬

కోవిదైః. నిక్షిప్య తాం పేటికాయాం సింధుమధ్యే వినిక్షిపత్, పేటికాంతస్స్థితా తస్వ మిథిలానగరంగతా ఇతి. అన్యచ్చ తుల్యవయస్త్వే ప్రమాణం- వాల్మీకి. సుందరకాండే ౧౬ సర్గే హనుమదుక్తిః- శ్లో॥ తుల్యశీలవయోవృత్తాం తుల్యాభిజనలక్షణామితి. పునశ్చ జనకాయ శివానుగ్రహాత్ సీతాలబ్ధేత్యత్ర ప్రమాణం- వాల్మీకి- యుద్ధకాండే ౯౬ సర్గే - దైవతైస్తు సమాగమ్య సర్వై శ్చేంద్రపురోగమైః, మహాదేవ స్త్రీపురహా మహాదేవః ప్రసాదితః. ప్రసన్నస్తు మహాదేవో దేవా నేత ద్వచోఽబ్రవీత్, ఉత్పత్స్యసి హితార్థం వో నారీ రక్షోభయావహా ఇతి.

౨౨. జనకమహారాజు సంతానములేనివాఁడై పార్వతినిగూర్చి తపముఁ జేయ నామె సంతోషించి యొకప్పుడు స్వప్నమున నాజనకునకు శ్రీరాముని మనమునఁ బతిగాఁ గోరుచుండిన సీతాదేవిని పుత్రికగా నిచ్చెను, (అనగా సీతాదేవి పుత్రిక యగుటను స్వప్నమును గనెను.)

౨౩-మొ॥ ౨౬ వరకు. మాసములో నెల్ల నుత్తమమగునట్టియు, మహాపుణ్యవంతమగునట్టియు, శ్రీమహావిష్ణువునకు ప్రీతిపాత్రమైన వైశాఖ మాసమునందు శుక్లపక్షమున బుష్యమి, అష్టమితోఁ గూడిన కుజ వారంబున జనకమహారాజు భూదేవికి బూజనమొనర్చి యందరు జూచుచుండగా నాగలితో భూమిని దున్నుటకారంభించెను. నాగలి స్థూలతుంబీఫలోపమగు గడ్డను పెళ్ళగించెను దానింగల బంగరుపెట్టెనుజూచి సర్వులు విస్మితులైరి.

స్త్రాదిమంత్రివరులతోడను గురువులతోడను విచారించి వారియానతిని నొక బంగరుపేటికయందా శిశువునుంచి సముద్రమధ్యమున నా పేటికను బడవేయించఁగా నాపేటికతోఁగూడ మిథిలాపురీప్రాంతమునకుఁ జేరెను అని చెప్పఁబడెను. మఱియు వాల్మీకి. సుందరకాండమున ౧౬ సర్గమునఁ దుల్యశీలవయోవంతురాలని హనుమద్వాక్యమువలనఁ గన్పడును. "తుల్యశీల వయోవృత్తములుగలదియు సమానమగు నట్టిజనము సమానమగు లక్షణములు కలదియు"నని హనుమంతునిచే వర్ణింపఁబడినది. మఱియు జనకునకు సీతాదేవి పార్వతియనుగ్రహమున దొఱకినది యనుటలోఁ బ్రమాణము — వాల్మీకి. యుద్ధకాండమున ౯౬ సర్గమున దేవతలతోఁగలిసి బ్రహ్మాదిదేవతలు, త్రిపురారియగు మహాదేవుని బ్రసన్నునిగాఁజేయ నాశంకరుఁడు ప్రసన్నుఁడై ఓ దేవతలారా మీహితముకొఱకు రాక్షసనాశకారి యగు నొక స్త్రీ పుట్టఁగలదని శంకరుఁడు బ్రహ్మాదిదేవతలతోఁ జెప్పినట్లు వర్ణింపఁబడెను.

అథ లోకేశ్వరీ లక్ష్మీ ర్జనకస్య నివేశనే ౨౫
శుభక్షేత్రే హలోద్భూతా రక్తోత్పల కరాంబుజా,
సర్వలక్షణ సంపన్నా సర్వాభరణ భూషితా, ౨౬
సీతాముఖే సముత్పన్నా కన్యారూపేణ సుందరీ. ౨౭
తతో దుందుభయో నేదుః ఖాత్పేతుః పుష్ప వృష్టయః. ౨౮
గంధర్వాశ్చ జగుస్సర్వే ననృతు శ్చాప్సరో గణాః,
సంబోధ్య జనకం వాణీ దైవైః ప్రోక్తా బ్రవీదిదం. ౨౯
పాల్యతాం చ త్వయా రాజన్ కన్యేయం స్వసుతా యథా,
భవిష్యతి పరం శ్రేయో హ్యనయా కన్యయా తవ. 3౦
ముమోద జనకో రాజా శ్రుత్వా వాక్యం గిరేరితం,
తాం దృష్ట్వా జనకః శుక్లే మాధవే చాష్టమే దినే 3౧
అనపత్యత్వతః స్నేహా దంక మారోప్య చ స్వయం,
మమేయం తనయే త్యుక్త్వా స్నేహం తస్యాం
న్యపాతయత్. 3౨
పత్న్యై సమర్పయామాస సుమేధాయై స భూపతిః,
అకరో న్నృపతి స్తస్యా జాతకర్మాది కాః క్రియాః. 33
సీతా ముఖా త్సముత్పత్తే స్సీతే త్యేవ జుహావ తాం,
సుమేధా రక్షితా సీతా వవృధే పితృ వేశ్మని. 3౪
సీరధ్వజ సమాఖ్యస్య జనకస్య సతీ స్థితా,

౨౫-౨౭. పిమ్మట లోకమాతయు, సర్వలక్షణములతో కూడినదియు, సర్వాభరణభూషితయు, ఎఱ్ఱకలువలవంటి చేతులు గలదియునగు లక్ష్మీదేవి జనకరాజధిరాజుయొక్క శుభ్రపవిత్రమగు నాగటిచాలునందు సుందరియగు (నాగేంద్ర) కన్యయై జనించెను.

౨౮-30. పిమ్మట దేవదుందుభులు మ్రోగినవి. ఆకాశమునుండి పూలవానలు కురిసినవి. గంధర్వులు గానముచేసిరి. అప్సరలేలు నాట్యమాడిరి. దేవప్రేరితయగు నాకాశవాణి జనకమహారాజును సంబోధించి యిట్లు పలికెను. "ఓరాజా! ఈకన్యను నీకన్యవలె పాలించవలయును. ఈకన్యచే నీకుఁ బరమశ్రేయము లభించును."

3౧-3౪. ఇట్లాకాశవాణిచేఁ జెప్పఁబడిన వాక్యమును విని జనకరాజు వైశాఖశుక్లాష్టమిదివసమున నాకన్యను మిక్కిలిగారాబముతో తొడయందెక్కించుకొని తనపుత్రికయేయని బిడ్డలులేనివాఁడగుటచేఁ గరమువాత్సల్యముంచెను. తనభార్యయగు సుమేధయను నామెకొసంగెను. జాతకర్మాదిసంస్కారము జనకమహారాజు చేసెను. సీత (నాగటిచాలు) నందుఁబుట్టినదగుటచే నాకన్యకు సీతయని పేరు పెట్టిరి. సుమేధాదేవిచే పోషింపబడుచు సీత జనకునియింట వర్ధిల్లెను.

సుమేధా నామికా తస్యా ధర్మపుత్రీ తు భూమిజా. ౩౫

జనకస్య చ తస్యాసీ ద్ద్వితీయా గృహిణీ తథా
సమాఖ్యయా సునయనా తజ్జాతా హ్యూర్మిళా సతీ. ౩౬

జానకీ లబ్ధ వర్షాంతే సంజాతా హ్యూర్మిళా తతః, ౩౬½

కుశధ్వజస్య యా పత్నీ కన్యాద్వయ మజీజనత్. ౩౭

శ్వోభూతే యమళే కన్యే ప్రసూతా చేంపెరాహ్వయా,
మాండవీం శ్రుతకీర్తించ పాతివ్రత్య పరాయణా. ౩౮

ఊర్మిళా శేష శక్తిస్స్యా జ్జనక స్యౌరసీ సుతా,
శక్తిస్తు పాంచ జన్యస్య మాండవీతి ప్రకీర్తితా. ౩౯

శ్రుతకీర్తిస్తు చక్రస్య శక్తిరేవ న సంశయః,
మాండవీం శ్రుతకీర్తిం చ పుపోష జనకో ముదా. ౪౦

యదా ప్రభృతి సా సీతా జాతా జనక వేశ్మని,
లోకపాల ఇవ శ్రీమాన్ బభౌ సర్వ సమృద్ధిమాన్. ౪౧

షడ్వర్షాపి చ వైదేహీ రూపాతిశయ తాంయయౌ. ౪౧½

ఏకదా జానకీ స్వసౄ ర్దృష్ట్వా ఖేలన కౌతుకా. ౪౨
ఆలిలింగ తదా సర్వా జానకీ సమతాం గతా,
త ద్దృష్ట్వా విస్మితా స్సర్వే జనకాద్యాః స భార్యకాః. ౪౩
సీతాపి సోదరీ సార్ధం చిక్రీడానంద రూపిణీ. ౪౩½

౩౫. సీరధ్వజుండను జనకమహారాజు యొక్క శ్రేష్ఠ భార్యయగు సుమేధయను నామెకు భూపుత్రికయగు సీత ధర్మపుత్రియాయెను.

౩౬-౩౬½. జనకరాజునకు రెండవభార్య, సునయన యను నామెకలదు. ఆ మెకు నూర్మిళయను కన్నె యుప్పైను. సీత లభించిన సంవత్సరమునకు సునారా కూర్మిళ యుదయించెను.

౩౭-౩౮. ఆమరునాడు కుశధ్వజుండను జనకసోదరునిభార్య యిందిరయను తలోదరి మాండవీశ్రుతకీర్తులను యమళకన్యాద్వయమును గనెను.

౩౯-౪౦. జనకరాజున కౌరసపుత్రికయగు నూర్మిళ యాదిశేషుని శక్తియే యగుచున్నది. పాంచజన్యము యొక్క శక్తియే మాండవియాయెను. సుదర్శనచక్రశక్తియే శ్రుతకీర్తిగానాయెను. మాండవీశ్రుతకీర్తులం జనకరాజభవనమందే సీతోర్మిళలతో పెరుగుచుండిరి.

౪౧-౪౧½. సీత జనకరాజభవనమున నెప్పుడుచేరెనో యప్పటినుండియు జనకుండు సర్వసంపదలుగలవాడై లోకపాలురవలె తులతూగుచుండెను. సీత యారేండ్లవయస్సుగలదియయ్యు రూపాతిశయమునుం బొందెను.

౪౨.౪౩-౪౩½. ఒకప్పుడు సీత తనచెల్లెండ్రితో నాడుచు వారినందరనుం గౌగలించుకొనెను. వెంటనే వారందరు సీతతో సమానవయస్సుగల వారైరి. ఈయాశ్చర్యమునుం జూచి జనకాదులు, వారిభార్యలు చాల సంతసించిరి. ఇట్లు సీత తనచెల్లెండ్రితోడ నాడుకొనుచుండెను.

కదాచి ద్వాటికాం యాన్తి పూజా మాదాయ
భూయసీం. ౪౪

పూజనార్థం తు గౌర్యాస్తు నియుక్తా జననీ గణైః,
కృత్వా కదాచి త్పాకంతు బ్రాహ్మణాన్ భోజయేత్స్వయం. ౪౫
క్వచి ద్గాయతి సా సీతా త్వేకాంతే స్వసఖీ గణైః,
క్వచి ద్వాదయతే వీణాం మృదంగ సుషిరాది కాన్. ౪౬
నృత్యం కదాచి త్సాహిత్యచాతురీం చ ప్రదర్శ్యతే, ౪౬4
మాలాం పుష్పమయీం కృత్వా దేవతాభ్యః ప్రయచ్ఛతి. ౪౭
కందుక క్రీడనే సీతా మహేశ ధనుషోప్యధః,
పతితం కందుకం వీక్ష్య ధను రుద్ధృత్య సా గ్రహీత్. ౪౮
తద్దృష్ట్వా జానకీం సర్వే లక్ష్మీం జ్ఞాత్వా ప్ర పూజ్య చ,
హర్షేణ మహతా యుక్తా స్థితాః పుణ్యావి శేషతః. ౪౯
ఏవ మానంద సందోహై రమయామాస సా రమా,
యామా సా రామ సంకల్పా ద్విచచార మహీసుతా. ౫౦
సీతా సౌందర్య శీలాది శ్రుత్వా భూపా స్సమాగతాః,
ఊచుస్తే జనకం సర్వే సీతాం దేహి న చే ద్ద్రుతం. ౫౧
యుద్ధం కురుష్వేతి వచ శ్శ్రుత్వా యుద్ధే విజిత్య తాన్,
కస్మై దేయా మయా సీతా చేతి స్మృత్వా శివాలయే. ౫౨
స్వయం కుశాసనే రాజా సుష్వాప నిశి చింతయా,
స్వప్నే సాక్షా న్మహాదేవో రాజానం వాక్య మబ్రవీత్. ౫౩

౪౪-౪౫. ఒకప్పుడు సీతాములు పూజాద్రవ్యములఁ దీసికొని పుష్పవాటి కరుఁబోయి యచ్చోట గౌరిపూజ సేయుచుండును. ఒకప్పుడు గుజ్జెనగూళ్లు నువండి బ్రాహ్మణులకుఁ బెట్టుచు తాము భుజించుచుండిరి.

౪౬-౪౭. సీత యేకతమునఁ దనసఖులతోఁగూడి పాడుచుండును. ఒకచో వీణను వాయించును. మృదంగములను వాయించును. పిల్లనగ్రోవు లనూదును. నాట్యముచేయును. మరియొకప్పుడు సాహిత్య చాతుర్యమునుఁ బ్రదర్శించును. పూవులదండలనుగ్రుచ్చి దేవతలకర్పించును.

౪౮-౪౯-౫౦. ఇట్లుండ నొకరోజు సీత బంతియాడుచుండ నాబంతి యీశ్వరుని ధనువుక్రిందబడెను. వెంటనే యామె ధనువునెత్తియావల బెట్టి కందుకమును గ్రహించెను. ఈయాశ్చర్యమునుఁ జూచినవారందరు సీత సాక్షాల్లక్ష్మీదేవియనితలచి యామెను బూజించిరి. ఈవిధముగా లక్ష్మీరూపిణియగు సీత యానందసంతోషములచే నాడుకొను చుండెను. రామునిసంకల్పముచే లేనిదయ్యును ఉన్నట్లేతోచుచు మాయా సీతయై జనించి వర్ధిల్లుచుండెను.

౫౧-మొ॥౫౩ వరకు. సీతయొక్క సౌందర్యాదికమును జారులవలనవిని రాజు లందరువచ్చి జనకునితో సీతను మాకిచ్చివివాహముచేయుము, అట్లు చేయవైతివేని యుద్ధముచేయుమనిరి. జనకుఁడావార్తవిని వారినందరను జయించెను. పిదప జనకుడు ఈసీతకుఁదగినవఁడెవ్వఁడాయని చింతించుచు నొకదినమున శివాలయమునందుఁ గుశాసనమునఁ బవ్వళించెను. స్వప్నమునఁబరమేశ్వరుఁడు ప్రత్యక్షమైజనకునిగూర్చి యిట్లనియె.

శ్రీ శివ ఉవాచ—

శ్రూయతాం వచనం రాజన్ కన్యా పరిణయే మమ,
ధను స్మదీయం తే గేహే పూజితం తవ పూర్వజైః. ౫౪
తోలయిత్వా చ యస్సజ్యం కురుతే ధనురాత్మవాన్,
తస్మై దేయా త్వయా కన్యే త్యేవ ముక్త్వా
గతో హరః. ౫౫

శ్వోభూతే నారద స్తత్ర సమాయాత శ్శివాజ్ఞయా,
యస్సజ్యం కురుతే శైవ ధను స్తస్మై సుతాం తవ. ౫౬
దదస్వే త్యవద స్స్వామి వాక్యం శ్రుత్వా ప్రపూజ్య తం,
జనకస్తు తదా రాజా శ్రావయామాస స్వం పణం. ౫౭
నారదస్య తు వాక్యా చ్చ సీతా రామం పతిం వృతా. ౫౭½
తతో రావణ మాపాద్య యజ్ఞవిఘ్నం కురుష్వ భోః. ౫౮
యజ్ఞో విష్ణు రతో యజ్ఞ విఘ్నే విష్ణు ర్జితో భవేత్,
ఇతి సంచోద్య యజ్ఞార్థం విశ్వామిత్రం హ్యచోదయత్. ౫౯
[1]ప్రవంసతి తదా దేవీ ప్రేషయామాస శైలజా,
వైష్ణవ్యాఖ్యాం నిజాం శక్తిం సీతాశ్వాసన కామ్యయా. ౬౦
తథాజ్ఞప్తా తు సా దేవీ నిర్గతా మిథిలా నగాత్,
విశుద్ధా యోగినీ భూత్వా నృప శుద్ధాంత మావిశత్. ౬౧

1. రామచంద్రి కథామృతే ౧౬ అ.

పరమేశ్వరుడు చెప్పుచున్నాడు:—

౫౪-౫౫. ఓరాజా నీకుమారి వివాహసందర్భము నీయింటియందు నాధను వుపూజనముగాఁ బెట్టుము. ఆధనువు నెవ్వాఁడెక్కు పెట్టునో వానికి నీకన్నియనిమ్ము" అని చెప్పి యంతర్ధానమునొందెను.

౫౬-౫౭-౫౭½. అపుడు నాడు శివాజ్ఞచే నారదుఁడు రాజభవనముఁ జేరువచ్చి. "ఓ రాజా! నీయింటియందు శివధనువు నెవ్వఁడెక్కు పెట్టునో వానికి నీకన్నియ నిమ్ము" అని యీశ్వరుని మాట చెప్పెను. ఆమాటవిని జనకుఁడు తనపట్టణవృత్తాంతము నెల్లెడలఁ జాటింపఁజేసెను. నారదునివాక్యముచే సీత రామునిభర్తనుగా వరించెను.

౫౮-౫౯. తరువాత నారదుఁడు లంకానగరమునకేగి రావణునిఁగూర్చి యిట్లులనియె: ఓ రావణా! నీకు విష్ణువునందు ద్వేషముగలదుగదా? "యజ్ఞో వై విష్ణుః" అని వేదములు చెప్పుచున్నవి. కావున యజ్ఞములను నాశముచేయుము. విష్ణువుజయింపబడినవాఁడగును. అని ప్రేరేపించి విశ్వామిత్రునొద్దకుఁబోయి "యజ్ఞముచేయుము" అని బోధించి మరలస్వర్గమునకేగెను.

౬౦-౬౧. అంత, లోకమాతయగు పార్వతి వైష్ణవియను తనశక్తిని సీతనాశ్వాసించుటకైపంప నామెయు యోగినీరూపమును ధరించి మిథిలానగరమునఁగల పరిశుద్ధాంతఃపురముఁ బ్రవేశించెను.

ప్రణేము స్సకలా స్తత్ర దేవ్యః కన్యాశ్చ భక్తితః,
రూపం దృష్ట్వా చ సీతాయా ఘ్రాత్వా సౌగంధ్య మద్భుతం. ౬౨

పురోఽమా నికటే దృష్ట్వాం పక్ష్వమే, నామబుధ్యత
స్త్రీధర్మాన్ శ్రావయామాస కన్యాధర్మాంశ్చ వైష్ణవీ. ౬౩

ఇతి శ్రీ రామాయణ సారోద్ధారే
బాలకాండే ద్వాదశ సర్గః.

త్రయోదశ సర్గః.

[1]అథ రాజా దశరథ స్తేషాం దారక్రియాం ప్రతి,
చింతయామాస ధర్మాత్మా సోపాధ్యాయ స్సబాంధవః. ౧

తస్య చింతయమానస్య మంత్రి మధ్యే మహాత్మనః,
*అభ్యగచ్ఛ న్మహాతేజాః విశ్వామిత్రో మహామునిః. ౨

*అభ్యగచ్ఛన్నితి - అత్ర సకలగుణాభిరామస్య దార క్రియాం చింతయంతం దశరథం ప్రతి విశ్వామిత్రాగమనం-శ్లో॥ అవ్యాక్షేపో భవిష్యంత్యాః కార్యసిద్ధేర్హి లక్షణ మితి

1. వాల్మీకి. ౧౮ స.



దశరథుని విశ్వామిత్రుడు "యాగరక్షణమునకై శ్రీరాముని బంపుమని" యాచించుట.

౬౨-౬3. ఆమెనుఁజూచి యంతఃపురవాసినులందఱొక్కుమ్మొగి నమస్క-రించిరి. యోగిని యచ్చటఁగల కన్యకలనాశీర్వదించి సీతాసౌందర్యమునుఁజూచి యామెమేని శ్రీసుంధమాఘ్రాణించి పూర్వముతాను ఉమాసన్నిధినిచూచిన భూమిదేవియే ఈయమయని గ్రహించి స్త్రీధర్మము లనేకములాసీతకు వైన్నవి, యోగినిరై యుపదేశించుచు నచటనే నిలచెను.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమునందలి
పన్నెండవసర్గము.

పదమూడవసర్గము.

౧. అంత ధర్మబుద్ధియగు నాదశరథమహారాజు కొడుకులవివాహమును గుఱించి పురోహితుని బంధువులనుగూడి యాలోచించెను.

౨. *ధర్మాసక్తుఁడగు నాదశరథుఁడు మంత్రులతోఁగూడి కొడుకుల వివాహమునుగుఱించి యాలోచింపుచుండఁగాఁ దపోవిశేషంబునఁగల్గిన ప్రభావ మధికముగాఁగల విశ్వామిత్రమహాముని వచ్చెను- అని తాత్పర్యము.

---

*సకలగుణాభిరాముఁడగు శ్రీరామునకు వివాహమునుగుఱించి దశరథుఁడు ఆలోచించుచుండఁగా, విశ్వామిత్రుఁడువచ్చెనని చెప్పుటవలన కాబోవు కార్యసిద్ధిని సూచించినట్లు జరిగెను. అట్లు స్మృతియుండుటవల్లను

మహేశ్వరేణ చాజ్ఞప్తో విశ్వామిత్రో మహామునిః,
సిద్ధాశ్రమాచ్చచాలాశు రామార్థం మునిపుంగవః. 3
సాకేతనగరం దృష్ట్వా ముముదే కౌశిక స్తదా. 3½
1తం దృష్ట్వా జ్వలితం దీప్త్యా తాపసం సంశ్రితవ్రతం. ౪
ఉవాచ పరమోదారో హృష్ట స్తమభిపూజయన్. ౪½
యథాఽమృతస్య సంప్రాప్తి ర్యథా వర్ష మనూదకే. ౫
తద్వై వాగమనం మన్యే స్వాగతం తే మహామునే. ౫½
కంచ తే పరమం కామం కరోమి కిము హర్షితః. ౬
పాత్రభూతోఽసి మే బ్రహ్మన్ దిష్ట్యా ప్రాప్తోఽసి కౌశిక. ౬½

స్మరణాత్ చింతితార్థప్రదేతి సూచయతి అన్యచ్చ అధ్యాత్మ రామాయణే బాలకాండే ౪ సర్గే శ్లో॥ యోగమాయాపి సీతేతి జాతా జనకనందినీ, విశ్వామిత్రోఽపి రామాయ తాం యోజయితుమాగతః.ఇతి॥ తథైవపాద్మే ప్యుత్తరఖండే 272 అధ్యాయే శ్లో॥ కౌశిక శ్చింతయిత్వాథ రఘువంశోద్భవం హరిం. ఆనేతు మైచ్ఛ ద్ధర్మాత్మా లోకానాం హిత కామ్యయా ఇత్యుక్తత్వా త్సీతారామ కల్యాణోత్సవ సంఘటనార్థమేవ కౌశికాగమనమితి సుస్పష్టం.

1. వాల్మీకి ౧౨. స.

3-3½. మహేశ్వరునిచే నాజ్ఞాపింపఁబడినవాఁడై విశ్వామిత్రమహాముని శ్రీరాముని యాచించుటకై బయలుదేరి సాకేతనగరముఁజూచి సంతసించెను.

౪-౪½. అంత శరీరకాంతిచే జ్వలించుచు నధికంబగు తపస్సును, తీక్ష్ణంబగు వ్రతమును గలిగియున్న యావిశ్వామిత్రుని జూచి సంతోషములోఁ బరమదాత యగు దశరథుఁడు విశ్వామిత్రమహర్షిని బ్రస్తుతించుచు నిట్లని పలికెను.

౫-౫½. ఓవిశ్వామిత్రుఁడా! అమృతము లబ్ధమగుట యెట్టిదో నిర్జలప్రదేశమునందు వానగురియుట యెట్టిదో నీయాగమమును నేనట్టిదానిగాఁ దలచెదను (అనఁగా నీకు స్వాగత మగుఁగాక యని భావము).

౬-౬½. బ్రాహ్మణుఁడవైన విశ్వామిత్రుఁడా! నీముఖ్యమైనకోరిక యెద్ది? దానిని నే నేవిధమునఁ జేయవలయును. ఆనతీయుము. నీవు నాకు దానయోగ్యుడవు. నాభాగ్యంబున నీవిచ్చోటికి విచ్చేసితివి.

చింతితార్థప్రదమని సూచన యగుచున్నది. మఱియు అధ్యాత్మమున బాలకాండమున ౪ సర్గమున యోగమాయ సీతయను పేరుతో జనకునిగృహమున జానకియని పేరుతోనొప్పుచుండఁగా విశ్వామిత్రుఁడు శ్రీరామునకు నాకన్యకనుగూర్పఁగలందులకు వచ్చెనని చెప్పబడినది.

అట్లే పాద్మపురాణమునందు నుత్తరఖండమున 272 అధ్యాయమున శ్రీరాముని “విశ్వామిత్రుఁడు రఘువంశోద్భవుఁడగు మహావిష్ణుస్వరూపుఁడగు దెచ్చుటకును లోకములనుద్ధరించుటకునుఁ గోరెను” అని యుండుటచే విశ్వామిత్రుఁడు సీతారామకల్యాణమునుఁ జేయుటకే సాకేతనగరమునకు వచ్చెనని తెలియుచున్నది.

యత్[illegible] మనా సాహ్యోద్ధారే

యత్కార్యం యేన చార్థేన ప్రాప్తోఽసి మునిపుంగవ. [సర్గ
కృతమిత్యేవ తద్విద్ధి మాన్యోఽసి హి భృశం మమ. ౭
[2]ప్రాప్తం రాజ్య మకంటకం మహదిదం సర్వస్వవిస్తారవత్, ౭½
సప్తద్వీప చతుస్సముద్ర పరిఘోపేతం గవాద్యాకులం
రత్నాఢ్యం చతురంగ సైన్య సహితం యద్దృశ్యతే తావద్దృశ్యై
విశ్వామిత్ర మునీంద్ర తచ్చ సకలం విద్ధి త్వదీయం ధనమ్. ౮½
క్షత్రం బ్రహ్మతయా బ్రహ్మన్ పరివర్తయత స్తవ. ౯
స్వర్గస్య చ ప్రతిస్వర్గం కుర్వతః కి మసాధ్యకమ్,
పంగోరుపరి గంగేవ కృపా మయి తవాపతత్. ౧౦
[3]తచ్ఛ్రుత్వా రాజసింహస్య వాక్య మద్భుతవిస్తరం,
హృష్టరోమా మహాతేజా విశ్వామిత్రో ఽభ్యభాషత. ౧౧
[4]బ్రహ్మర్షిం చ కరిష్యామి దశరాత్రే ష్వహం నృప. ౧౨
కఽహం నియమ మాస్థితే. సిద్ధ్యర్థం పురుషర్షభ,
తస్య విఘ్నకరౌ ద్వౌతు రాక్షసౌ కామరూపిణౌ. ౧౩
మారీచశ్చ సుబాహుశ్చ వీర్యవంతౌ సుశిక్షితౌ,
తౌ మాంసరుధిరౌఘేణ వేదిం తా మభ్యవర్షతాం. ౧౪
నచ మే క్రోధ ముత్స్రష్టుం బుద్ధి ర్భవతి పార్థివ. ౧౪½

1. వాసిష్ఠరామాయణమ్ 2. హనుమద్రామాయణం.
3. వాల్మీకి. ౧౯ స. 4. భారద్వాజరామాయణం.
5. వాల్మీ. ౧౯ స.

౭-౭½. నీవిచ్చటి కేమిప్రయోజనముం గోరి వచ్చితివో యేపనిని నేను చేయవలసియున్నదో యది నాచేఁ జేయఁబడినదిగానే తలంపుము. నాకు నీవు మిక్కిలి మాన్యుఁడవుగదా!

౮½. మరియు నిట్లు చెప్పుచున్నాఁడు. ఓ విశ్వామిత్రమునీంద్రుఁడా! నా రాజ్యమునఁ గంటకులు లేరు. మంచి వస్తువులెన్ని యేనియుఁ గలవు. నాల్గుసముద్రములను నగర్తలుఁగలదియు గోబృందములచే నావృతమును రథగజతురగపదాతులను నాల్గువిధములైన సైన్యములతోఁ గూడినదియు, రత్నములుఁగల నాయీరాజ్యమంతయు నీయదియేయని యెఱుగుము.

౯-౧౦. క్షాత్రము బ్రాహ్మముగ బరివర్తనఁజేయుటయుగాక స్వర్గమునకు బ్రతిస్వర్గమును నిర్మించిన తమకసాధ్యముగలదా? కుంటివానివద్దకు గంగ వచ్చినట్లు నాయందు తమకనుగ్రహమువచ్చినది.

౧౧. రాజశ్రేష్ఠుఁడగు దశరథుని యాశ్చర్యకరమగు వాక్యమును విని మహాప్రభావుం డగు విశ్వామిత్రుఁడు సంతోషంబునఁ బులకితంబులగు రోమములు కల్గి యిట్లని బదులు చెప్పెను.

౧౨. ఓదశరథమహారాజా! నేను పదిదినములు బ్రహ్మర్షిని జేయఁగలను.

౧౩. పురుషశ్రేష్ఠుఁడవైనదశరథుఁడా! నేనొకసిద్ధి నపేక్షించి దీక్ష వహించితిని. దానికి విఘ్నముగావించు నిద్దఱు కామరూపులగు రాక్షసులున్నారు.

౧౪-౧౪½. మారీచుఁడును, సుబాహువు నను నాయిద్దఱు రాక్షసులు మాంసములతోఁగూడిన నెత్తురుప్రవాహములచేత నాయాగవేదినంతయుఁ దడిపిరి. ఆరాక్షసులపైఁ గోపమును బ్రయోగించుటకును దలంపు గలుగదు.

1స్త్రీ వినశ్యతి గర్వేణ తపః క్రోధేన నశ్యతి.
గావో దూరప్రచారేణ శూద్రాన్నేన ద్విజోత్తమాః ౧౫
2క్రోధో హి ధర్మం హరతి యతీనాం దుఃఖసంచితం. ౧౬
తతో ధర్మవిహీనానాం గతి రిష్టా నవిద్యతే
‡ శమ ఏవ యతీనాం హి క్షమిణాం సిద్ధికారకః. ౧౭
యస్తు క్రోధం సముత్పన్నం ప్రజ్ఞయా ప్రతిబాధతే
తేజస్వినం తం విద్వాంసో మన్యంతే తత్త్వదర్శినః. ౧౮
3తథా భూతా హి సా చర్యా న శాప స్తత్ర ముచ్యతే,
స్వపుత్రం రాజశార్దూలం రామం సత్యపరాక్రమం ౧౯
*కాకపక్షధరం శూరం జ్యేష్ఠం మే దాతు మర్హసి ౧౯½
శక్తో హ్యేష మయా గుప్తో దివ్యేన స్వేన తేజసా. ౨౦
రాక్షసా యే వికర్తార స్తేషా మపి వినాశనే. ౨౦½
శ్రేయ శ్చాస్మై ప్రదాస్యామి బహురూపం నసంశయః. ౨౧
త్రయాణామపి లోకానాం యేన ఖ్యాతిం గమిష్యతి ౨౧½

‡ శమ ఏవేతి-విష్ణుపురాణే శ్లో॥ సంచితస్యాపి మహతా వత్స క్లేశేన మానవైః, యశస స్తపస శ్చైవ క్రోధో నాశకరః పరః ఇతి.

*కాకపక్షఇతి - కాకపక్షధరః - బాలానాం కపోలసమీపశిఖా - కాకపక్షః ఇతి.

1. స్కాందే అవంతిఖండే. 2. మహాభారతం. 3. వాల్మీకి ౧౩ స.

౧౫-౧౬-౧౭. గర్వముచే స్త్రీ చెడును. క్రోధముచేఁ దపస్సు చెడును. దూరసంచారముచే గోవులు చెడును. శూద్రాన్నముచే బ్రాహ్మణులు చెడుదురు. క్రోధము యోగీశ్వరులు కష్టపడి సంపాదించుకొనిన ధర్మమును హరించును. ఆ కారణమువలన ధర్మహీను లగువారికి నభీష్టంబయిన యుత్తమగతులు కలుగవు. శాంతులగు మహాత్ములకు *శాంతమే సర్వార్థసిద్ధిని జేయును.

౧౮. ఎవఁడు పుట్టినక్రోధమును దనబుద్ధిబలముచే నడచుకొనునో తత్త్వద్రష్ట లగు విద్వాంసులు వానిని తేజోవంతునిగాఁ దలచుచుండిరి.

౧౯-౧౯½. ఆయాగకార్యములోఁ గోపమునొందఁగూడదు. కావున నా రాక్షసుల శపింప నలవికాదయ్యె. సత్యపరాక్రమముగలిగి యుద్ధమున భయములేనివాడై రాజశ్రేష్ఠుడై †పిల్లజుట్టు ధరించియుండు నీ జ్యేష్ఠ కుమారుఁడగు శ్రీరాముని నా నాకివ్వవలయును.

౨౦-౨౦½. ఈ శ్రీరాముడు నేను రక్షకుఁడనై యుండఁగాఁ దివ్యంబగు తన తేజస్సుచేత విఘ్నముఁజేయు రాక్షసులనందఱను జంప సమర్థుండు కాఁగలఁడు.

౨౧-౨౧½. ఈ శ్రీరామునకుఁ ద్రిలోకములయందును ఖ్యాతి కలుగునట్లు నానావిధము లగు శుభముల నిచ్చెదను.

*"శమఏవ"అను స్థలమున వివరణము—గొప్పకష్టముచేత మానవులచే సంపాదింపబడిన యశస్సునకును దపస్సునకును గ్రోధము నాశకరమని విష్ణుపురాణమునఁ జెప్పఁబడినది.

‡"కాకపక్షధరం" అను స్థలమున వ్యాఖ్యానము—కాకపక్షమనగా బాలురకు గండస్థలసమీపముననున్న శిఖ యని యర్థము. దానినే "పిల్లజుట్టు"అని యందురు.

నచ తౌ రామ మాసాద్య శక్తౌ స్థాతుం కథంచన. ౨౧

[1]శ్రుతుస్స్మృక్త స్మృతి మార్గ నిత్య విలస త్సత్కర్మ
సంరక్షణే, సర్వేషాం విధివిఘ్న శిక్షణ భరా
ద్వర్ణాశ్రమాణాం గురో, రాజన్ త్వద్గృహ
మాగతోఽస్మ్యహ మత స్త్వాం యాచి
తుం రాఘవం, యజ్ఞధ్వంసక రాక్షసేంద్ర
హాతయే శక్తం త్వదీయం సుతం. ౨౩

1నచ తౌ రాఘవా దన్యో హంతు ముత్సహతే పుమాన్
నచ పుత్రకృతం స్నేహం కర్తు మర్హసి పార్థివ. ౨౪
అహం తే ప్రతిజానామి హతౌ తౌ విద్ధి రాక్షసౌ ౨౪½
♦అహం వేద్మి మహాత్మానం రామం సత్యపరాక్రమం. ౨౫
వసిష్ఠోపి మహాతేజా యే చేమే తపసి స్థితాః ౨౫½

♦అహం వేద్మీతి। శ్రీరామస్యపరబ్రహ్మత్వం సూచయ న్నాహ అహమితి. అహం బహుగురూపాసనేన లబ్ధజ్ఞానః, యద్వా యోగబలసాక్షాత్కృత పరాపరత త్త్వయాథాత్మ్యః, భవాంస్తు కేవలకర్మఠః. అహం జటావల్కలధారీ, త్వంతు క్రోధభరాక్రాంతః. అహం సాత్త్విక ప్రకృతిః, త్వంతు రాజసః. అహం 'గర్భభూతా స్తపోధనా' ఇత్యుక్తరీత్యా రామస్య

1. హనుమద్రామాయణే. 2. వాల్మీకి గ్రం. స.

౨౨. వర్ణాశ్రమధర్మములను గాపాడునట్టి దశరథుండా! శ్రుతిస్మృతిచోదితములగు ధర్మకర్మలను గాపాడుటకై యజ్ఞములను ధ్వంసముచేయు రాక్షసులఁ బరిమార్చుటకు సమర్థుడగు నీకుమారుని శ్రీరాముని యాచించుటకై వచ్చియున్నవాఁడను. కావున నీకుమారుని నాతోఁ బంపవలయును.

౨౨½. ఆమారీచ సుబాహులు శ్రీరాముని యెదుట నెంతమాత్రము నిలువలేరు.

౨౩-౨౪-౨౪½. శ్రీరాముఁడుగాక మఱియొక దేవ్వఁడును వారలను జంపలేఁడు. దశరథమహారాజా! పుత్రుడనిఁ గారాబ ముంచవద్దు. నామాట నమ్ముము. నేను ప్రతిజ్ఞచేసెదను. ఆరాక్షసులిద్దఱను జంపఁబడిరనియే యెఱుంగుము.

౨౫-౨౫½. శ్రీరాముఁడు మహాత్ముఁడనియు నప్రతిహతపరాక్రముఁడనియు నతని స్వరూపము నాకుఁ దెలియును*గాని నీకుఁ దెలియదు. నేను కార్యార్థినై చెప్పెదనంటివేని నాకు విరోధియును, నీకుఁగులాచార్యుఁడును నగు వసిష్ఠునకుఁ దెలియును. మఱియు నీప్రియమును గోరునట్టి వామదేవాదిమహర్షులకు దెలియును. వారితో నాలోచించి వారొప్పినట్లయిన శ్రీరాముని నాకిమ్ము అని తాత్పర్యము.

* "అహం వేద్మి" అను శ్లోకమునకు విశేషార్థము- శ్రీరాముని పరబ్రహ్మత్వమును ముని సూచించుచున్నాడు-(అహం) అనేకగురువులను సేవించుటవలనఁ బొందఁబడిన జ్ఞానముగలవాఁడను అని యర్థము; లేక (అహం) యోగబలముచేఁ జక్కగాఁదెలిసిన బరమాత్మస్వరూపముగల నేను అని యర్థము, నీవు కేవలకర్మఠుఁడవుగావున నీకుఁ దెలియదని భావము. లేక (అహం) జటావల్కలధారి నయినవాఁడను కాన నాకుఁ దెలియును, నీవు క్రోధభరముచే నాక్రాంతుఁడవు. (అహం) నేను సాత్త్వికప్రకృతిగలవాఁడను, నీవు రాజసుఁడవు. "తపోధనులు గర్భభూతులు" అనియుండుటవలన నేను శ్రీరామునకు గర్భభూతుఁడను, నీవు శ్రీరామునందు గర్భత్వాభి

గర్భభూతః, త్వంతు రామే గర్భత్వాభిమానీ. యోగ
జ్ఞానవానహం, త్వంతు భోగక్రమజ్ఞః. అహం మోక్ష
మేష్టికృత్, త్వంతు పుత్రకామేష్టికృత్. అహం మోక్ష
పరః, త్వంతు ధర్మకామపరః. ఏతత్సర్వం ప్రసిద్ధపరామర్శిన
హమిత్యనేన సర్వనామశబ్దే నోచ్యతే. అహం వేద్మి అద్యాపి
రామతత్వ జ్ఞానాయైవ ప్రయత ఇత్యర్థః వాస్తవార్థస్తు "అహం
వేద్మి మహాత్మానం". మహాత్మానం రామం "అహం వేద్మి"
అకార హకార స్వరూపం: వేద్మి. తథాచ- శ్లో॥ "అకార
స్సర్వ వర్ణాగ్ర్యః ప్రకాశః పరమ శ్శివః హ కారో
రూపో విమర్శాఖ్యః ప్రకీర్తిత ఇతి" సంకేతపద్ధత్యుక్త దిశా
శివశక్త్యోః స్వరూపం అక్షరమయం శ్రీరామం జానామీత్యర్థః.
యద్వా మహాత్మానం రామ "మహం" వేద్మి జానామి. శ్రీరామ
మహం ప్రత్యయార్థ పరమాత్మానం జానామీత్యర్థః. అత్ర
బహువక్తవ్యమపి విస్తరభయా దుపరమ్యతే. ఏవం చైతాదృశ
మహిమ్ని శ్రీరామే తవాన్యథా బుద్ధిః ప్రాకృతేతి భావః॥ నను.

అపరిచ్ఛిన్నం వస్తు కథం త్వయా జ్ఞాత మిత్యత్రాహ
మహాత్మానం అపరిచ్ఛిన్న మహిమ తయా వేద్మీత్యర్థః తథా
చ శ్రుతిః॥ వేదాహ మేతం పురుషం మహాంత మితి. ఏత మితి
సౌలభ్య ముచ్యతే, పురుష మితి పరాక్రమః, త దుభయ
మప్యాహ- రామం సత్యపరాక్రమ మితి. పరత్వసౌలభ్యేహి

౧౪-౧౫. అనంతరము శాంతమూర్తియగు శ్రీరామునితో కౌశికుడిట్లు పలికెను. ఓ శ్రీరామచంద్రా! నీవు ఏవిద్యకలవాఁడవు? అట్టివిద్య నుపదేశించినవారెవరు? ఏకారణముచేత గృహములను ఎంతకాలము పాడుచేసి నట్లు మనోవ్యాధులు నీమనస్సును బాధచేయుచున్నవి?

శ్రీరాముఁడు చెప్పుచున్నాఁడు:—

౧౬. ఓ విశ్వామిత్రుఁడా! నీవు తెలిసికొనినట్లు మోహనివృత్తి కొఱకు సాధువులు ముఖము సేవింపఁగ వచ్చెదరో నావిధమును నాకుఁ జెప్పుము.

౧౭. ఈప్రకారము శ్రీరామచంద్రమూర్తి చెప్పుచుండఁగ సిద్ధులు మహర్షులు వచ్చిరి. విశ్వామిత్రుఁడు శ్రీరామునితో నిటులఁ బలికెను.

౧౮. జ్ఞానవంతులలో నుత్తముఁడవగు నో శ్రీరామా! నీకుఁ దెలిసికొనఁదగిన విషయ మితరమేదియు లేదు. భగవంతుఁడగు వ్యాసుని పుత్రుఁడగు శుకునికివలె నీకును బుద్ధి వికసమయినది.

౧౯. వ్యాసపుత్రుఁడగు శుకునకు మలమాత్రాపమార్జనమునకై బోధమెటుల నుపయుక్తమో నీకును వంతమాత్రమే యుపయుక్తము.

౨౦. భగవంతుఁడగు వసిష్ఠుడు ఈవిషయమై యుక్తిని చెప్పగాక. అతఁడు రఘువంశీకులందఱకుఁ గులగురువుకదా.

౨౧. ఈప్రకారము విశ్వామిత్రుఁడు చెప్పఁగా వ్యాసనారదులు మొదలగు వారలు ఆయర్థమునే బాగుబాగు అనిపలికిరి.

౨౨. మహాతేజస్వి యగు వసిష్ఠుఁడు శ్రీరామునిగూర్చి యుత్పత్తిప్రకరణము మొదలు సమాప్తిప్రకరణముదనుక విజ్ఞానసహితమగు జ్ఞానమును బోధించెను.

తచ్ఛ్రుత్వాసంశయా న్ఛి త్వారామ స్స్వస్థో బభూవ హ.
రామోపి దశరథం నత్వా కౌసల్యా గృహ మావిశత్. ౨౩
విశ్వామిత్ర స్తదో వాచ వసిష్ఠ మృషిస త్తమం,
ఇదానీం కృపయా రామవృత్తాంతం కథ త్త మర్హసి. ౨౪
[1]నా గతోహం స్వయం బ్రహ్మన్ మమ దేవో మహేశ్వరః,
అర్ధనారీ వపుర్ధ్యానే పూర్వే గూఢో దర్శనందదౌ. ౨౫
సర్వాణ్యస్త్రాణి తే పూర్వం దత్తవా నస్మి యాన్యహం,
తాని సర్వాణి దేయాని, రామాయామితి వచ్చసే. ౨౬
ఇత్యాజ్ఞప్తోఽభవం బ్రహ్మన్ రహస్యం గోపయ న్నహం.
మద్యాగ రక్షావ్యాజేన రామం యాచితవా న్నృపం. ౨౭
నిబోధయ నృపం ప్రేమ్ణా మోహితం పుత్రవత్సలం. ౨౭½
[2]ప్రార్థిత శ్చాతికష్టేన రాజా దశరథ స్స్వయం, ౨౮
త ద్వృథా మాకృథా సర్వం శుద్ధేన మనసా మునే. ౨౮½
దేవకార్యం చ రామస్య చావతారప్రయోజనం, ౨౯
విశ్వామిత్రవచ శ్శ్రుత్వా జ్ఞాత్వా భావ్యంచ రాఘవం.
వసిష్ఠోవాచ రాజానం సానుజో దీయతామితి. ౩౦
కౌశికః కీదృశో వాస్య ప్రభావం ప్రతి సంస్మర.
ఏషోఽస్త్రం వివిధం వేత్తి త్రైలోక్యే సచరాచరే, ౩౧
నైత దన్యః పుమా న్వేత్తి నచ వేత్స్యతి కశ్చన.
తస్మా త్ప్రదద పుత్రౌత్వం కౌశికాయ మహాత్మనే. ౩౨

---

1. శ్రీరామభాగవతే. 2. వాసిష్ఠరామాయణే వైరాగ్యప్రకరణే ౮ సర్గ

౨౩-౨౪. వసిష్ఠుఁడు చెప్పినయుపదేశవాక్యములను విని శ్రీరాముఁడు స్వస్థ మనస్కుఁడై తండ్రికిని గురువునకు నమస్కరించి కౌసల్యాగృహముఁ జేరెను. అనంతరము, విశ్వామిత్రుఁడు మహర్షియగు వసిష్ఠునితో కృపయుంచి శ్రీరామునిప్రయాణము నిప్పుడే సాగింపు మని చెప్పెను.

౨౫ మొదలు-- ౨౭½ వరకు. ఓ బ్రహ్మర్షిసత్తమా! శ్రీరాముని యాచించుటకై యే నేను స్వయముగా వచ్చియుండలేదు. శివధ్యానసమయమున నీశ్వరుఁడు నాకుబ్రత్యక్షుమై యిట్లు చెప్పెను.-- "ఓ విశ్వామిత్ర మహర్షీ! పూర్వము నే నేయస్త్రములను నీకిచ్చియుంటినో యాయస్త్ర లన్నింటిని శ్రీరామునకీయవలయును. అతఁడు మహాపరాక్రమ సంపన్నుఁడు" అనిచెప్పి యంతర్ధానమాయెను నేనీరహస్యమును గూఢముగ నుంచి యాగరక్షణమను వ్యాజముచే శ్రీరామునిఁబంపుమని దశరథుని యాచించుచుంటిని. పుత్రవత్సలుఁడగు దశరథుఁడు పుత్రప్రేమచే మోహితుఁడైయున్నవాఁడు. కావున నారాజు మోహమునుఁబోఁగొట్టి శ్రీరామునిఁ బంపునట్లు సేయుము.

౨౮-౨౮½. అతికష్టముచే నేను దశరథమహారాజును బ్రార్థించుకొంటిని. ఓవసిష్ఠుఁడా! వ్యర్థముగా దానినంతయుఁ జెడఁగొట్టకుము.

౨౯-౩౦. శ్రీరాముని యవతారప్రయోజన మేమనఁగా దేవకార్యమును సాధించుటకొఱకే గదా! అను విశ్వామిత్రునివాక్యమును విని శ్రీరాముని నట్టివానినిగా నెఱింగి వసిష్ఠుఁడు దశరథునితో లక్ష్మణసహితముగా శ్రీరాముని బంపుమని చెప్ప మొదలిడు నిట్లనియె.

౩౧-౩౨. ఓరాజా! విశ్వామిత్రుఁడెట్టివాఁడో యాతని ప్రభావమును స్మరింపుము. చరాచరాత్మకమగు త్రిలోకములలో విశ్వామిత్రుఁడు సమస్తమగు నస్త్రములను దెలిసినవాఁడు. ఇతనికిఁ దెలిసినయస్త్రములు అన్యున కెవనికిని దెలియవు. భావికాలమునఁ దెలిసికొనఁబోరు, కావున మహాత్ముఁడగు విశ్వామిత్రునితోఁ నీపుత్రులను పంపుము.

[1]అహం వేద్మి పరాత్మానం రామం మానుష విగ్రహం.
జగతే మా పరాధీ స్త్వం రామం రక్షగృహాంతరే. ౩౩
[2]తథా వసిష్ఠే బ్రువతి రాజా దశరథ స్సుతం,
ప్రహృష్టవదనో రామ మాజుహావ సలక్ష్మణం. ౩౪
కృతస్వ స్త్య్యయనం మాత్రా పిత్రా దశరథేనచ.
పురోధసా వసిష్ఠేన మంగళై రభిమంత్రితం, ౩౫
స పుత్రం మూర్ధ్న్యుపాఘ్రాయ రాజా దశరథః ప్రియం,
దదౌ కుశికపుత్రాయ సుప్రీతే నాంతరాత్మనా. ౩౬
[3]తదా యోధ్యాపురే చారా వార్తాం చేత్థ మఘోషయన్. ౩౬½
ఉచ్ఛ్రియన్తాం పతాక ధ్వజ పట పటలా రాజసౌధేషువీథ్యాం
సిచ్యన్తాం రాజమార్గాః ప్రవిరళ కుసుమోద్గారిభి ర్గంధతోయైః
ఉత్సార్యన్తాం సపాప క్షపణకజటిల వ్యాధిలో న్మత్తమత్తాః
పుర్యా నిర్యాతి గాధే స్తనయ ముపగత స్సానుజో
రామభద్రః.
౩౭½
[4]తతోఽతిహృష్టో భగవా న్విశ్వామిత్రః ప్రతాపవాన్, ౩౮
ఆశీర్భి రభినంద్యా ఽథ రాజానం రామలక్ష్మణౌ.
గృహీత్వా చాపతూణీర బాణఖడ్గధరౌ యయౌ. ౩౯

1. శ్రీరామభాగవతే.
2. వాల్మీకి. ౨౨ స.
3. హనుమద్రామాయణం.
4. అధ్యాత్మరామాయణే ౪ స.

౩౩. మానవ విగ్రహమును ధరించిన పరమాత్మను శ్రీరాముని నేనెఱుంగుదును అట్టి శ్రీరాముని ఇంటనుంచి జగమునకపరాధము చేయకుము. అని వసిష్ఠుడు చెప్పెను.

౩౪. వసిష్ఠుఁడాప్రకారము చెప్పఁగానే దశరథమహారాజు సంతసించి తానే శ్రీరాముని లక్ష్మణునితోఁగూడ రమ్మని పిలిపించెను.

౩౫. అంత నాదశరథమహారాజు తానును కౌసల్యయు శ్రీరామునకు మంగళంబు గావించి పురోహితుఁడైన వసిష్ఠునిచే మంగళప్రదంబులగు మంత్రములచే నభిమంత్రింపఁబడిన ప్రియకుమారుఁ డగు నారాముని శిరంబుమూర్కొని పరమసంతుష్టంబగు హృదయమున విశ్వామిత్రున కిచ్చెను.

౩౬½. ఆసమయమున నయోధ్యాపురమునఁ జారులిట్లు సాటించిరి.

౩౭½. ధ్వజములను, పతాకములను రాజసౌధములయందును రాజమార్గము నందచ్చటచ్చటఁగట్టుఁడు. పుష్పవాసనావాసితములగు గంధోదకములను మార్గములయందుఁ జల్లుఁడు. పాపాత్ములను, క్షపణకులను, జడదారులను, రోగులను, పిచ్చివారలను, మత్తులను దూరముగా నెట్టివేయుఁడు. శ్రీరామభద్రుఁడు విశ్వామిత్రునను సరించి యయోధ్యానగరమునుండి బయలుదేరి పోవుచున్నవాఁడు అని.

౩౮—౩౯. పిదపఁ దేజోవంతుఁ డగు పూజ్యుఁడైన విశ్వామిత్రమహర్షి దశరథమహారాజు నాశీర్వదించి ధనుర్బాణతూణీరాదిధరులగు శ్రీరామలక్ష్మణులను గ్రహించి వెళ్ళెను.

1తతః ప్రహృష్టా స్త్రిదశాః ప్రయాతే రఘుసత్తమే
వవర్షుః పుష్ప వర్షాణి తుష్టువుశ్చ మహౌజసః. ౪౧

2తతో వాయు స్సుఖస్పర్శో నీరజస్కో వవౌ తదా.
విశ్వామిత్రగతం దృష్ట్వా రామం రాజీవలోచనం, ౪౧
పుష్పవృష్టి ర్మహత్యాసీ ద్దేవదుందుభినిస్వనైః.
శంఖదుందుభినిర్ఘోషః ప్రయాతే తు మహాత్మని. ౪౨
విశ్వామిత్రో యయా వగ్రే తతో రామో ధనుర్ధరః
కాకపక్షధరో ధన్వీ తంచ సౌమిత్రి రన్వగాత్. ౪౩
బద్ధగోధాంగుళిత్రాణౌ ఖడ్గవంతౌ మహాద్యుతీ.
అనుయాతౌ శ్రియా దీప్త్యా శోభయేతామనిందితౌ, ౪౪
*స్థాణుం దేవ మి వాచింత్యం కుమారావివ పావకీ.
అధ్యర్ధయోజనం గత్వా సరయ్వా దక్షిణే తటే. ౪౫

---

*స్థాణుమితి-స్థాణుం=రుద్రం, పావకీ=పావకాత్, ప్రాదుర్భూతౌ=స్కందవిశాఖౌ। శ్లో॥ "తతోఽభవ చ్చతుర్మూర్తిః క్షణేన భగవాన్ ప్రభుః స్కందో విశాఖ శ్శాకశ్చ నైగమేషశ్చ పృష్ఠతః" ఇతిభారతోక్తేః. అచింత్యం=అచింత్యవైభవమిత్యర్థః.

---

1. పద్మపురాణే ఉత్తరఖండే 272 అ.
2. వాల్మీకి. ౨౨ స.

౪౦. శ్రీరాముఁడు బయలుదేరఁగనే దేవతలు సంతసించినవారలై పూవుల వానలనుఁ గురిపించిరి. మహౌజస్కులు సంతసించిరి.

౪౧-౪౨. ఆసమయమున గాలి దుమ్ములేక సుఖకరముగా వీచెను. మహాత్ముఁడగు శ్రీరాముఁడు విశ్వామిత్రునితోఁగూడఁ బోవుసమయమున గొప్ప పుష్పవర్షము కలిగినది. దేవతలు దుందుభులు మ్రోగించిరి. దశరథుని ప్రేరణముచేఁగూడ శంఖదుందుభులను మ్రోగించిరి.

౪౩. ముందట విశ్వామిత్రుఁడు నడిచెను. ధనుర్ధరుఁడై వెంట శ్రీరాముఁడు నడచెను. జులపాలను ధరించిన లక్ష్మణుఁడు విల్లు చేతఁబూని శ్రీరాముని వెంబడించెను.

౪౪-౪౫. వారిద్వరును హస్తకవచమును నంగుళికవచములనుదొడిగి, ఖడ్గధరులై గొప్పతేజస్సుగలవారై శోభిల్లుచు విశ్వామిత్రుని వెంబడించుచు నచింత్యుఁడగు 1ఈశ్వరుని వెంబడించు నగ్నిహోత్రోద్భవులగు స్కందవిశాఖులుంబోలెఁ బ్రకాశించిరి. ఒకటిన్నరయామడదూరము పోయి సరయూనదీదక్షిణతీరమున నిలిచిరి.

1స్థాణుమనుచోట- స్థాణుడనగ రుద్రుడు; ఆయన వెంటబోవుచున్న పావకోత్పన్నులను స్కందవిశాఖులవలెనని యర్థము. ఒకడైన కుమారస్వామి యగ్నినుండి స్కంద, విశాఖ, శాక, నైగమేషులను నాల్గురూపములతో నుద్భవించెనని భారతమునగలదు (అట్లే శ్రీరామాదు లయోనిజులనియు ఒకడే నాల్గురూపములు ధరించెననియు, అందిద్దరు విశ్వామిత్రుని వెంట బోవుచున్నారనియు ధ్వని)

1అతసీ పుష్ప సంకాశం రామస్య వదనాంబుజం.
శ్రమబిందు సమాయుక్తం కుండలాభ్యాం విరాజితం ౪౬
అలకై ర్ధూసరై ర్యుక్తం దృష్ట్వా కించి న్నిమీల్యచ. ౪౬½
2భావి జ్ఞాత్వా ఋషి స్తత్ర రామ మాహూయ భక్తితః. ౪౭
దదౌ బలాం చాతిబలాం విద్యే ద్వే దేవనిర్మితే,
యయో ర్గ్రహణమాత్రేణ క్షుత్ క్షామాది ర్నజాయతే. ౪౮
(లక్ష్మణా య దదౌ రామ స్తద్విద్యే గాధి జాజ్ఞయా) ౪౮½
3విద్యాసముదితో రామ శ్శుశుభే భూరివిక్రమః, ౪౯
గురుకార్యాణి సర్వాణి నియుజ్య కుశికాత్మజే.
ఊషు స్తాం రజనీం తత్ర సరయ్వాం సు సుఖం త్రయః. ౫౦
4ప్రభాతాయాం తు శర్వర్యాం విశ్వామిత్రో మహామునిః.
అభ్యభాషత కాకుత్ స్థౌ శయానౌ రామలక్ష్మణౌ. ౫౧
*కౌసల్యా సుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే.
ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవమాహ్నికం. ౫౨

*కౌసల్యేతి। నిద్రాకాలిక శ్రియ మవలోక్య తదాసక్త స్సన్ స్వాగమనకార్యం విస్మృత్య ఇమం ప్రసూతవతీ కౌసల్యా కింవా తప స్తప్తవతీతి విస్మయతే. కౌసల్యా సుప్రజా ఇతి. బోధనకాలే విస్మిత ముఖో ముని రాసీత్. కౌసల్యా

1. మార్కండేయ రా 49 అ. 2. అధ్యాత్మరామాయణం ౪ స.
3. వాల్మీకి ౨౨ స. 4. వాల్మీకి ౨౩.

౪౬-౪౭. నల్లఅవిసెపూలవలె శ్రీరాముని మోముచమట, నీటిబిందువులతోఁ గూడినదియు కుండలముచేఁ బ్రకాశించునదియు, ధూళిధూసరితము గూడినదియు నలకములచేఁ గూడినదియునై యుండెను. అట్టి శ్రీరాముని ముఖమును విశ్వామిత్రుఁడు జూచి

౪౭-౪౮-౪౮½. ఆమహర్షి భావివృత్తాంతమును దెలిసి శ్రీరాముని బిలిచి భక్తితో దేవనిర్మితము లగు బల, అతిబల అనెడి విద్యలను నిచ్చెను. ఆ బలాతిబలల నెడివిద్యల ప్రభావముచే నాకలి కాని దప్పి కాని కానేరదు. అంత నావిద్యలను కౌశికుని యాజ్ఞచే శ్రీరామచంద్రుఁడు లక్ష్మణున కుపదేశించెను.

౪౯-౫౦. విశ్వామిత్రునకు వందనాదిగురుకార్యంబులను జేసి శ్రీరాముఁడు విద్యలచే వృద్ధిపొందినవాఁడై మహాపరాక్రమశాలియై ప్రకాశించెను. ఆసరయూనది దక్షిణ తీరమునందు శ్రీరామలక్ష్మణవిశ్వామిత్రులు ముగ్వురును ఆరాత్రియంతయు సుఖముగా నుండిరి.

౫౧. ప్రాతఃకాలమగుటతోడనే మహర్షి యగు విశ్వామిత్రుఁడు, పర్ణశయ్య యందుఁ బవళించియున్న శ్రీరామలక్ష్మణులను గూర్చి యిటులఁ బలికెను.

౫౨. *కౌసల్యాదేవికి సత్పుత్రుఁడవైన శ్రీరాముఁడా! వేకువ కావచ్చినది. పురుషశ్రేష్ఠుఁడా! లెమ్ము! ఈశ్వరచోదితమైన నిత్యకృత్యము చేయవలెను.

*విశ్వామిత్రుఁడు శ్రీరామలక్ష్మణులను మేల్కొల్పవచ్చి నిద్రాకాలమునందలి శ్రీరాముని దివ్యరూపమును జూచి తదాసక్తుఁడై తానువచ్చిన పనిని మఱచి యీరాముని గన్న కౌసల్యపుణ్యమేమి? యని మెచ్చి విస్మితముఖుడై ముని యిట్లు చెప్పుచున్నాఁడు:-కౌసల్యాసుప్రజాయని, రామ=సర్వోత్తమ

సుప్రజా - హేరామ - త్వజ్జనని శోభనా ప్రజా పుత్రో
యస్యాస్సాసు ప్రజాః- త్వజ్జననీ కౌసల్యా సుపుత్రా. రాజ్ఞాం
స్వాపాత్ప్రబోధన మన్యే శ్లోక మర్యాదేతి స్వయమేవ తా
మనుపాలయన్ చిరం మాతృప్రవాస్యమానస్యా భినవ
త ద్విశ్లేష జనితోత్కంఠయా రామస్యాన్యమనీభావో భవేదితి,
తచ్ఛాంతయే మాతరం స్మారయతి కౌసల్యేతి. యద్వా, శ్రీరా
మస్యా పరిచ్ఛేద్య మహిమతాం మనస్య నుసందధా నోపి
తాదృశ మహాపురుషస్య సౌలభ్యేన స్వవశం వదత్వమహాఫల
మనుభవన్ తత్ప్రవిత్రాః కౌసల్యాయా గర్భమహిమానం
వర్ణయతి కౌసల్యా సుప్రజేతి. యద్వా - స్వగవచనం -
ప్రతజ్జననీకౌసల్యాసుప్రజా. యద్వా - కౌసల్యాసుప్రజా రామ!
ఇతి సంబోధనం పరశురామవ్యావృత్త్యర్థం విశేషణం. కౌసల్యా
దశరథయోరుభయోరపి తపఃఫలత్వేనావతీర్ణ త్వేపి కథం
కౌసల్యాసుప్రజా ఇత్యుక్తిః? ఉచ్యతే శ్లో॥ "కౌసల్యా శుశుభే
తేన పుత్రేణామిత తేజసా" ఇతి వత్ అపిచ, "మాతా పుత్రస్య
భూయాంసి కర్మాణ్యా రభతే ముదా" ఇత్యుక్తరీత్యా "మాతృ
దేవో భవ పితృదేవో భవే"తివత్ మాతుః ప్రాధాన్యోక్తేః,
'పితుశ్శతగుణం మాతా' తేత్రిస్మృతేశ్చ. యద్వా-కౌసల్యా దశ
రథయోర్మహదంతరమస్తి దశరథోహి "అహం వేద్మి మహా
త్మాన" మితిపరత్వేన నివేద్యమానేపి తదకించిత్ కృత్య "దుః
ఖే నోత్పాదితశ్చాయం నరామం నేతు మర్హ"సీతి. రామే కేవలం

సౌందర్యముగలవాడా! కౌసల్యా=నిన్నుగన్న కౌసల్యాదేవి. సుప్రజాః=
సర్వేశ్వరుఁడ వగు నీవు కొడుకుగాఁబుట్టినందున మంచికొడుకు గలది.
రాజుల నిద్రలు మేల్కొల్పుట లోకమర్యాదయని యామర్యాదనుఁగాపా
డుచు విశ్వామిత్రుఁడు స్వయముగా శ్రీరామునూరడించుచు, తల్లిచే లాలింపఁ
బడు శ్రీరామునికి నూత్నమగు మాతృవియోగముచే ఖేదముగలుగునని యా
ఖేదమునుఁ బోఁగొట్టఁదలచి తల్లిని స్మరింపఁజేయుచున్నాఁడు "కౌసల్యాసు
ప్రజాః॥" అని. లేక- శ్రీరామునియొక్క మహాత్మ్యమును, మనస్సునందనుసం
ధానముఁజేయుచునట్టి మహాపురుషుఁడు తనకు వశంవదుఁడగుట యను మహా
ఫలమునను భవించుచు శ్రీరామునిగన్న తల్లియగు కౌసల్యయొక్క గర్భమహా
త్మ్యము వర్ణించుచున్నాఁడు. "కౌసల్యాసుప్రజా"యను శ్లోకముచే" లేక శ్రీరాముని
యామేయరూపమునుజూచి మనములో నిట్లని యనుకొనెను.-ఇట్టి శ్రీరాముని
గన్న కౌసల్య మంచిసంతానముగలది.-లేక కౌసల్యకు సత్సంతానమైన శ్రీరా
ముఁడా! యని సంబోధనము-పరశురామవ్యావృత్తికొఱకీవిశేషణము. తపః
ప్రభావముచేత మంచికొడుకుగలిగియుండుట కౌసల్యాదశరథుల కుభయుల
కును సమానమైనను "కౌసల్యాదేవి మహాతేజస్వియగు తనకుమారునిచే
మిక్కిలి ప్రకాశించెను" అనుటవలె. మఱియును, "తండ్రికన్న నూఱంతలు
తల్లి" యని యుండుటంబట్టి కౌసల్యాదేవిమాత్రము మంచికొడుకుగలదిగా
నిచ్చట నుదాహరింపఁబడెను. లేక కౌసల్యాదశరథులకుఁ జాలయంతరమున్నది.
"అహం వేద్మి మహాత్మానం" నేను శ్రీరాముని మహాత్మునిగా నెఱుగుదు నని
యిడి మొదలుగాగల సమాధానములు చెప్పినను దశరథుడు శ్రీరాముని
విశ్వామిత్రున కొసగుటకు సందేహించెను. శ్రీరామునియందు కేవల పుత్రత్వ

పుత్రత్వం మన్వానో వసిష్ఠ సంధుక్షితహృదయో రామం
ప్రేషితవాన్ - కౌసల్యాతు కేవలవాత్సల్యపరాపి ద్రుతం
సాదరం ప్రేషితవతీ - తదిదం తారతమ్య మవలోక్య ముదిత
హృదయో మునిరాహ 'కౌసల్యాసుప్రజా' ఇతి. మాతృవా
క్యం పితృవాక్యం పాలనీయ'మిత్యముం ధర్మం లోకే ప్రవర్తయి
తుం స్వయం తదనుష్ఠాతృత్వేన సుప్రజా ఇత్యుక్తం అథ క్రి
మేణ గుణాంతరావగాహన్ని స్త్రీర్యప్రబోధయతి రామేత్యా
దినా. రామే త్యనేన స్వాపకాలికసౌందర్య ముచ్యతే. పూ
ర్వా సంధ్యా ప్రవర్తతే. పూర్వాసంధ్యా దివాకర మివ
రామదివాకరం త్వాం కౌసల్యా జనితవతీతిభావః. యద్వా-
పూర్వా సంధ్యా ప్రవర్తతే, ఆదిత్యస్యేవ భవతోఽయం
విరోధినిరసనారంభసమయ ఇతి భావః. కాలవిశేష నియత
తత్తల్లౌకిక వైదిక కార్యేషు రాజ్ఞా మితర నిజ్ఞాపనోత్తరమేవ
ప్రవృత్తిః స్వాభావికత్వేన కర్మకాలం శ్రీరామస్య నివేదయతి
పూర్వాసంధ్యేతి. యద్వా అజ్ఞానాంధకారో గతః భగవత్సా
క్షాత్కారో మే జాతః- అద్య మే సుప్రభాత మితి,
యద్వా- జగత స్సర్వస్య భగవదవతారాత్ సత్త్వోద్రేక
కాలో జాతః 'అద్య మే సఫలం జన్మ సుప్రభాతా చ మే
నిశా, య దున్నిద్రాబ్జపత్రాక్షం విష్ణోర్ద్రక్ష్యా మ్యహం
ముఖం' ఇతి. ఉత్తిష్ఠ. నిద్రాశ్రీరవలోకితా ప్రబోధశ్రియ మప్యవ
లోకితు మిచ్ఛామి. నరశార్దూల, నరశ్రేష్ఠతయా భవతాపి

మును దలఁచుచున్నవాఁడై వసిష్ఠునిచే ప్రేరితుఁడై తుదకు బంపించెను.
కౌసల్య స్త్రీజాతియైనను తల్లి కావున, దశరథునికంటె నెక్కుడుగా శ్రీరాము
నందు వాత్సల్యముగలదియైనను నెంతమాత్రము సందేహింపక వెంటనే
శ్రీరాముని బంపెను. ఈతారతమ్యమును జూచి సంతుష్టాంతరంగుఁడై యిట్లు
పలికెను.—తల్లిమాట పితృవాక్యము పరిపాలనీయములని లోకమున బ్రవర్తింప
జేయదలచి 'కౌసల్యాసుప్రజా'అని చెప్పెను. 'రామ' అని చెప్పుటచేత
నిద్రాకాలికసౌందర్యము చెప్పబడినది. 'పూర్వా సంధ్యా ప్రవర్తతే' తూర్పు
దిక్కునందు గల్గుసంధ్య ప్రవర్తించుచున్నది. నీవు కౌసల్యకువలె దీనికి నుప
చారముచేయు మని భావము. లేక సూర్యుడుదయింపబోవుచున్నాడు,
సూర్యునకువలె నీకును విరోధినిరసనసమయము వచ్చినదని భావము. లేక ఆ
యాకాలములయందు జేయదగిన లౌకికవైదికకార్యములయందు నితరులు రా
జులకు జెప్పుటసంప్రదాయము. కావున నిత్యాదికర్మకాలమని శ్రీరామునకు
బోధించుచున్నాడు "పూర్వాసంధ్యాప్రవర్తతే"యని లేక అంధకారము
పోయినది, తెల్లవాఱవచ్చినది. నాయజ్ఞానము నశించినది. భగవంతుఁడవగు
నీదర్శనము కలిగినది. నాకు సుప్రభాతమని భావము. లేక సమస్తజగము
నకు నీయవతారమువలన సత్త్వోద్రేకకాలము లభించినది. "నాజన్మము సఫలము.
నాకీనిశిసుప్రభాతము, యెందువలన? పుండరీకాక్షునిముఖమును సందర్శించుట
వలన. 'ఉత్తిష్ఠ'= లెమ్ము. నిద్రాకాలమునందలి లక్ష్మిని జూచితిని. ఇక
ప్రబోధలక్ష్మిని చూడఁగోరెదను. నరశార్దూల= పురుషశ్రేష్ఠుఁడా! నీవు
పురుషశ్రేష్ఠుఁడవు గాన సంధ్య నుపాసింపవలయునని భావము. ఎందువల్లన

తస్యర్షేః పరమోదారం వచశ్శ్రుత్వా నృపాత్మజౌ.
*స్నాత్వా కృతోదకౌ వీరౌ జేపతుః పరమం జపం. ౧౩
విశ్వామిత్రం పురస్కృత్య ప్రయాతౌ రామలక్ష్మణౌ.
సరయ్వా సంగమే దృష్ట్వా గంగాం త్రిపథగాం నదీం, ౧౪

సంధ్యోపాస్త్యా 'యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరోజన' ఇత్యుక్తేః. సంధ్యాకాలిక స్వాపస్య శిష్ట నిందితత్వా దుత్థానం చోదయతి ఉత్తిష్ఠేతి. నకేవలం తత్కాలావచ్ఛిన్నను ప్తిమాత్ర నిషేధపవ తే, కిన్తు ప్రజాపాలన భార పీడితస్య ప్రభోః కార్యవిశేషోఽత్రావసర ఇత్య పీత్యాహ "నర శార్దూల"ఇతి. యద్వా ఉత్తిష్ఠ నరశార్దూల ఆశ్రితవిరోధినిరసన శీలస్య కిం నిద్రావకాశోఽస్తి? హే నరశార్దూల మదాజ్ఞ నిర్వాహక సంబోధ్య ఉత్థాన ప్రయోజనమాహ 'కర్తవ్యం దైవ మాహ్నికం' దేవశబ్దో భవదర్థకః భవదీయ మాహ్నికం భవదాజ్ఞా రూపం కర్మమయాకర్తవ్యం తత్ స్వీకు ర్వితి శేషః. యద్వా- యజ్ఞాత్మకం కర్మమయాకర్తవ్య మిత్యర్థః.

*స్నాత్వేతి, అస్మిన్నర్థే భారతే- "శ్లో॥ తీర్థే గచ్ఛం శ్చరే త్సంధ్యాం త్రిస్త్రి ఏకత్ర మానవః, నాస్నాతో నాశుచి ర్గచ్ఛే ద్భుక్త్వా వా నచసూతకీ' ఇత్యుక్త్యా ప్రాతఃకృతపౌర్వా హ్ణికస్య ప్రాధాన్యాత్ మాధ్యాహ్నికసాయంప్రాతరగ్ని హోత్రాణా మేకత్ర పథికర్తవ్యతా ఇతి సూచితం భవతి.

౧౩. ఆవిశ్వామిత్రమహర్షి చెప్పిన పరమగంభీరమగుమాటను విని పరాక్రమశాలు రగు శ్రీరామలక్ష్మణులులేచి * స్నానముచేసి యర్ఘ్యము విడిచియుత్తమమగు మంత్రజపమును జేసిరి.

౧౪-౧౫. విశ్వామిత్రుని ముందిడుకొని శ్రీరామలక్ష్మణులు వెళ్ళుచున్న వారలై సరయూగంగానదులు కలియుచోటుఁజేరి యచటనుండి యంగ

నఁగా శ్రేష్ఠుఁడెద్దాని నాచరించునో తదితరుఁడును దానినే యాచరించును.— లేక, సంధ్యాకాలమున నిదురించుట తగదని పెద్దలు దూషించియుండుటచే లెమ్ము అని "ఉత్తిష్ఠ" యని బోధించుచున్నాఁడు. ఆసమయముననిదురించుటను మాత్రమే నిషేధించలేదు. ప్రజాపరిపాలనా భారమునఁబీడింపఁబడిన నీకుఁగార్యవిశేష మీసమయమునఁగలదనియు జెప్పుచున్నాడు. లేక నీవు ఆశ్రితులను రక్షింపవలయును. తద్విరోధులను శిక్షింపవలయును. నీకు నిద్రించుట కవకాశ మెక్కడిది? నరశార్దూల నాయాజ్ఞను నెరవేర్చువాఁడా! యని సంబోధించి లేచుటకుఁబ్రయోజనము చెప్పుచున్నాఁడు. దైవమాహ్నికం కర్తవ్యం— సర్వేశ్వరునిచే నేర్పరుపఁబడిన నిత్యకృత్యము చేయుబడవలయును. లేక నీచే నేర్పరుపబడిన నిత్యకృత్యము చేయబడవలయును. నీయాజ్ఞారూపమైనకర్మ నాచేత చేయఁదగినది. లేక భగవత్పూజనరూపకర్మము చేయవలయునుగదా! దానిని స్వీకరింపుమని శేషము. లేక యజ్ఞాత్మకమైన కర్మ నాచేత చేయదగియున్నదనిగాని తాత్పర్యము.

*స్నాత్వా అను శ్లోకమునందలి యర్థవిషయమున భారతమునందు- 'తీర్థము వెళ్ళుచు సంధ్యావందనమాచరింపవలయును. మూఁడుసంధ్యలను నొకమారేఁ జేయవచ్చును. స్నానముచేయకుండఁగాని యశుచిగాఁగాని భుజించికాని సూతకమయి కాని యాత్రకుఁ బ్రయాణమై వెళ్ళఁగూడదు' అని చెప్పుటచేతను యాత్రచేయువాఁడు ప్రాతఃకాలమునందు మధ్యాహ్నికసాయంకాలాగ్నిహోత్రముల నొకచోట జేయవచ్చునని సూచింపఁబడినది.

*స్థిత్వా తత్రాంగదేశస్య మలదాశ కరూశకా.
వృత్తాంత ముక్త్వాం స్తత్రి కౌశికో రాఘవా పత్రి. ౫౫

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
చతుర్దశ స్సర్గః.

పంచదశస్సర్గః

[1]తత ఉత్తీర్య్య గంగాం తేతాటకావన మాగమత్,
విశ్వామిత్రి స్తదా ప్రాహ రామం సత్యపరాక్రిమం. ౧

స్థిత్వేతి- అంగదేశః- అయమంగరాజేన వినిర్మితస్సత్ గంగా సరయ్వోర్మధ్యే విద్యమానో దేశః సఇదానీం Bhagalpur) భాగల్పూర్ ఇతి (West Bengal) పశ్చిమబంగాళా దేశ ఇతిచ కథ్యతే. తత్త్రైవ పూర్వం కర్ణసువర్ణాఖ్య పత్తన మాసీత్ తన్రాజధాపీ చం పాపురీ తద్రాజా రోమపాదః అపిచ మలద కరూశ దేశౌ (Berar) బీరార్ అంతర్గత (Shahabad) షహా (బాద్ మండిలాంతర్గతే రోమపాద నామకాజ్గరాస్తు సోమవంశీయః అనువంశోత్పన్నస్య బలినామకస్య రాజ్ఞో భార్యాయా సుధేష్ణాయాం దీర్ఘతమస్షేర్జాతః తద్భ్రాతరో వంగ కళింగ పుండ్రాది దయః మహాభా॥ ఆ॥ ప॥ ౧౧౩॥ అ॥ ౫౩ శ్లో॥

---

1. అధ్యాత్మరామాయణం ౪ స.

౧౪-౧౫. అనంతరము శాంతమూర్తియగు శ్రీరామునితో కౌశికుడిట్లు బలికెను. ఓ శ్రీరామచంద్రా! నీవు ఏనిష్ఠకలవాఁడవు? అట్టినిష్ఠ నుపదేశించినవారెవరు? ఏకారణముచేత గృహములను ఎలుకలు పాముచేసినట్లు మనోవ్యాధులు నీమనస్సును బాధచేయుచున్నవి?

శ్రీరాముఁడు చెప్పుచున్నాఁడు:—

౧౬. ఓవిశ్వామిత్రుఁడా! నీవు తెలిసికొనినట్లు మోహనివృత్తి కొఱకు సాధువులు దుఃఖము నేవిధముగఁ దరించెదరో నావిధమును నాకుఁ జెప్పుము.

౧౭. ఈప్రకారము శ్రీరామచంద్రమూర్తి చెప్పుచుండఁగ సిద్ధులు మహర్షులు వచ్చిరి. విశ్వామిత్రుఁడు శ్రీరామునితో నిటులఁ బలికెను.

౧౮. జ్ఞానవంతులలో నుత్తముఁడవగు నోశ్రీరామా! నీకుఁ దెలిసికొనఁదగిన విషయ మితరమేదియు లేదు. భగవంతుఁడగు వ్యాసుని పుత్రుఁడగు శుకునికివలె నీకును బుద్ధి పిశదమయినది.

౧౯. వ్యాసపుత్రుఁడగు శుకునకు మలమాత్రాపమార్జనమునకై బోధయెటుల నుపయుక్తమో నీకును నంతమాత్రమే యుపయుక్తము.

౨౦. భగవంతుఁడగు వసిష్ఠుడు ఈవిషయమై యుక్తిని చెప్పగాక. అతఁడు రఘువంశీకులందఱకుఁ గులగురువుకదా.

౨౧. ఈప్రకారము విశ్వామిత్రుఁడు చెప్పఁగా వ్యాసనారదులు మొదలగువారలు ఆయర్థమునే బాగుబాగు అనిపలికిరి.

౨౨. మహాతేజస్వి యగు వసిష్ఠుఁడు శ్రీరామునిగూర్చి యుత్పత్తిప్రకరణము మొదలు సమాప్తిప్రకరణముదనుక విజ్ఞానసహితమగు జ్ఞానమును బోధించెను.

తచ్ఛ్రుత్వాసంశయా న్నీ త్వారామ స్స్వస్థో బభూవ హ.
రామోపి దశరథం నత్వా కౌసల్యా గృహ మావిశత్. ౨౩
విశ్వామిత్ర స్తదో వాచ వసిష్ఠ మృషిస త్తమం,
ఇదానీం కృపయా రామప్రస్థానం కర్తు మర్హసి. ౨౪
1నా గతోహం స్వయం బ్రహ్మన్ మమ దేవో మహేశ్వరః,
అర్ధనారీ వపుర్ధ్యానే పూర్వే హ్యాస్య దర్శనందదౌ. ౨౫
సర్వాణ్యస్త్రాణి తే పూర్వం దత్తవా నస్మి యాన్యహం,
తాని సర్వాణి దేయాని, రామాయామిత వర్చసే. ౨౬
ఇత్యాజ్ఞప్తోఽభవం బ్రహ్మన్ రహస్యం గోపయ న్నహం.
మద్యాగ రక్షావ్యాజేన రామం యాచితవా న్నృపం. ౨౭
నిబోధయ నృపం ప్రేమ్ణా మోహితం పుత్రవత్సలం. ౨౭½
2ప్రార్థిత శ్చాతికష్టేన రాజా దశరథ స్స్వయం, ౨౮
త ద్వృథా మాకృథా సర్వం శుద్ధేన మనసా మునే. ౨౮½
దేవకార్యం చ రామస్య చావతారప్రయోజనం, ౨౯
విశ్వామిత్రవచ శ్శ్రుత్వా జ్ఞాత్వా భావ్యంచ రాఘవం.
వసిష్ఠోవాచ రాజానం సానుజో దీయతామితి. ౩౦
కౌశికః కీదృశో వాస్య ప్రభావం ప్రతి సంస్మర.
ఏషోఽస్త్రం వివిధం వేత్తి త్రైలోక్యే సచరాచరే, ౩౧
నైత దన్యః పుమా న్వేత్తి నచ వేత్స్యతి కశ్చన.
తస్మా త్ప్రదద పుత్రౌత్వం కౌశికాయ మహాత్మనే. ౩౨

1. శ్రీరామభాగవతే. 2. వాసిష్ఠరామాయణే వైరాగ్యప్రకరణే ౮ సర్గ

౨౩-౨౪. వసిష్ఠుఁడు చెప్పినయుపదేశవాక్యములను విని శ్రీరాముఁడు స్వస్థమనస్కుఁడై తండ్రికిని గురువులకు నమస్కరించి కౌసల్యాగృహమునకేగెను. అనంతరము, విశ్వామిత్రుఁడు మహర్షియగు వసిష్ఠునితో కృపయుంచి శ్రీరామునిప్రయాణము విప్రుడే సాగింపు మని చెప్పెను.

౨౫ మొదలు-. ౨౭½ వరకు. ఓ బ్రహ్మర్షి సత్తమా! శ్రీరాముని యాచించుటకైయే నేనుస్వయముగా వచ్చియుండలేదు. శివధ్యానసమయమునందు నీశ్వరుఁడు నాకుబ్రత్యక్షమై యిట్లు చెప్పెను.- “ఓ విశ్వామిత్ర మహర్షీ! పూర్వము నేనే యస్త్రములను నీకిచ్చియుంటినో యాయస్త్రములన్నింటిని శ్రీరామునకీయవలయును. అతఁడు మహాపరాక్రమ సంపన్నుఁడు” అనిచెప్పి యంతర్ధానమాయెను నేనీరహస్యమును గూఢముగా నుంచి యాగరక్షణమను వ్యాజముచే శ్రీరామునింబంపుమని దశరథుని యాచించుచుంటిని. పుత్రవత్సలుఁడగు దశరథుఁడు పుత్రప్రేమచే మోహితుఁడైయున్నవాఁడు. కావున నారాజు మోహమునుఁబోఁగొట్టి శ్రీరామునిఁ బంపునట్లు సేయుము.

౨౮-౨౮½. అతికష్టముచే నేను దశరథమహారాజును బ్రార్థించుకొంటిని. ఓవసిష్ఠుఁడా! వ్యర్థముగా దానినంతయుఁ జెడఁగొట్టకుము.

౨౯-౩౦. శ్రీరాముని యవతారప్రయోజన మేమనఁగా దేవకార్యమును సాధించుటకొఱకే గదా! అను విశ్వామిత్రునివాక్యమును విని శ్రీరాముని సట్టివానినిగా నెఱింగి వసిష్ఠుఁడు దశరథునితో లక్ష్మణసహితముగా శ్రీరాముని బంపుమని చెప్పి మఱియు నిట్లనియె.

౩౧-౩౨. ఓరాజా! విశ్వామిత్రుడెట్టివాఁడో యాతని ప్రభావమును స్మరింపుము. చరాచరాత్మకమగు త్రిలోకములలో విశ్వామిత్రుఁడు సమస్తమగు నస్త్రములను దెలిసినవాఁడు. ఇతనికిఁ దెలిసినయస్త్రములు అన్యున కెవనికిని దెలియవు. భావికాలమునఁ దెలిసికొనఁబోఁడు, కావున మహాత్ముఁడగు విశ్వామిత్రునితోఁ నీపుత్రులను పంపుము.

1అహం వేద్మి పరాత్మానం రామంమానుష విగ్రహం.
జగతే మా పరాధీ స్త్వం రామం రక్ష గృహాంతరే. 33
2తథా వసిష్ఠే బ్రువతి రాజా దశరథ స్సుతం,
ప్రహృష్టవదనో రామ మాజుహావ సలక్ష్మణం. 3౪
కృతస్వ స్త్యయనం మాత్రా పిత్రా దశరథేనచ.
పురోధసా వసిష్ఠేన మంగళై రభిమంత్రితం, 3౫
స పుత్రం మూర్ధ్న్యుపాఘ్రాయ రాజా దశరథః ప్రియం,
దదౌ కుశికపుత్రాయ సుప్రీతే నాంతరాత్మనా. 3౬
3తదా యోధ్యాపురే చారా వార్తాం చేత్థమ ఘోషయన్. 3౬½
ఉచ్ఛ్రియన్తాం పతాక ధ్వజ పట పటలా రాజసౌధేషువీథ్యాం
సిచ్యన్తాం రాజమార్గాః ప్రవిరళ కుసుమోద్గారిభి ర్గంధతోయైః
ఉత్సార్యన్తాం సపాపా క్షపణకజటిల వ్యాధిలో న్మత్తమత్తాః
పుర్యా నిర్యాతి గాధేః స్తనయ ముపగత స్సానుజో
రామభద్రః. 3౭½
4తతో౽తిహృష్టో భగవా న్విశ్వామిత్రః ప్రతాపవాన్, 3౮
ఆశీర్భి రభినంద్యా౽థ రాజానం రామలక్ష్మణౌ.
గృహీత్వా చాపతూణీరబాణఖడ్గధరౌ యయౌ. 3౯

1. శ్రీరామభాగవతే.
2. వాల్మీకి. ౨౨ స. 3. హనుమద్రామాయణం.
4. అధ్యాత్మరామాయణే ౪ స.

33. మానవ విగ్రహమును ధరించిన పరమాత్మను శ్రీరాముని నేనెఱుంగుదును అట్టి శ్రీరాముని ఇంటనుంచి జగమునకపరాధము సేయకుము. అని వసిష్ఠుడు చెప్పెను.

3౪. వసిష్ఠుఁడాప్రకారము చెప్పఁగానే దశరథమహారాజు సంతసించి తానే శ్రీరాముని లక్ష్మణునితోఁగూడ రమ్మని పిలిపించెను.

3౫. అంత నాదశరథమహారాజు తానును కౌసల్యయు శ్రీరామునకు మంగళంబు గావించి పురోహితుఁడైన వసిష్ఠునిచే మంగళప్రదంబులగు మంత్రములచే నభిమంత్రింపఁబడిన ప్రియకుమారుఁ డగు నారాముని శిరంబుమూర్కొని పరమసంతుష్టంబగు హృదయమున విశ్వామిత్రున కిచ్చెను.

3౬½. ఆసమయమున నయోధ్యాపురమునఁ జారులిట్లు చాటించిరి.

3౭½. ధ్వజములను, పతాకములను రాజసౌధములయందును రాజమార్గము నందచ్చటచ్చటఁగట్టుఁడు. పుష్పవాసనాసితములగు గంధోదకములను మార్గములయందుఁ జల్లుఁడు. పాపాత్ములను, క్షపణకులను, జడదారులను, రోగులను, పిచ్చివారలను, మత్తులను దూరముగా నెట్టివేయుఁడు. శ్రీరామభద్రుఁడు విశ్వామిత్రుననుసరించి యయోధ్యా నగరమునుండి బయలుదేరి పోవుచున్నవాఁడు అని.

3౮–3౯. పిదపఁ దేజోవంతుఁ డగు పూజ్యుఁడైన విశ్వామిత్రమహర్షి దశరథమహారాజు నాశీర్వదించి ధనుర్బాణతూణీరాదిధరులగు శ్రీరామలక్ష్మణులను గ్రహించి వెళ్ళెను.

1తతః ప్రహృష్టా స్త్రిదశాః ప్రయాతే రఘుసత్తమే
వవర్షుః పుష్ప వర్షాణి తుష్టువుశ్చ మహౌజసః. ౮౧

2తతో వాయు స్సుఖస్పర్శో నీరజస్కో వవౌ తదా.
విశ్వామిత్రగతం దృష్ట్వా రామం రాజీవలోచనం, ౮౧
పుష్పవృష్టి ర్మహత్యాసీ ద్దేవదుందుభినిస్వనైః.
శంఖదుందుభినిర్ఘోషః ప్రయాతే తు మహాత్మని. ౮౨

విశ్వామిత్రో యయౌ వగ్రే తతో రామో ధనుర్ధరః
కాకపక్షధరో ధన్వీ తంచ సౌమిత్రి రన్వగాత్. ౮౩
బద్ధగోధాంగుళిత్రాణౌ ఖడ్గవంతౌ మహాద్యుతీ.
అనుయాతౌ శ్రియా దీప్త్యా శోభయేతామనిందితౌ, ౮౪
*స్థాణుం దేవ మి వాచింత్యం కుమారావివ పావకీ.
అధ్యర్ధయోజనం గత్వా సరయ్వా దక్షిణేతటే. ౮౫

*స్థాణుమితి-స్థాణుం=రుద్రం, పావకీ=పావకాత్, ప్రాదుర్భూతౌ=స్కందవిశాఖౌ। శ్లో॥ "తతోఽభవ చ్చతుర్మూర్తిః క్షణేన భగవాన్ ప్రభుః స్కందో విశాఖ శ్శాకశ్చ నైగమేషశ్చ పృష్ఠత" ఇతిభారతోక్తేః. అచింత్యం=అచింత్యవైభవ మిత్యర్థః.

1. పద్మపురాణే ఉత్తరఖండే 272 అ.
2. వాల్మీకి. ౨౨ స.

౮౦. శ్రీరాముఁడు బయలుదేరఁగనే దేవతలు సంతసించినవారలై పూవుల వానలను గురిపించిరి. మహౌజస్కులు సంతసించిరి.

౮౧-౮౨. అసమయమున గాలి దుమ్ములేక సుఖకరముగా వీచెను. మహాత్ముఁడగు శ్రీరాముఁడు విశ్వామిత్రునితోఁగూడఁ బోవుసమయమున గొప్ప పుష్పవర్షము కలిగినది. దేవతలు దుందుభులు మ్రోగించిరి. దశరథుని పేరోలగముఁగూడ శంఖదుందుభులను మ్రోగించిరి.

౮౩. ముందట విశ్వామిత్రుఁడు నడిచెను. ధనుర్ధరుఁడై వెంట శ్రీరాముఁడు నడచెను. జులపాలను ధరించిన లక్ష్మణుఁడు విల్లు చేతఁబూని శ్రీరాముని వెంబడించెను.

౮౪-౮౫. వారిద్దరును హస్తకవచమును నంగుళికవచములనుదొడిగి, ఖడ్గధరులై గొప్పతేజస్సుగలవారై శోభిల్లుచు విశ్వామిత్రుని వెంబడించుచు నచింత్యుఁడగు 1ఈశ్వరుని వెంబడించు నగ్నిహోత్రోద్భవులగు స్కందవిశాఖులుంబోలెఁ బ్రకాశించిరి. ఒకటిన్నర యామడదూరము పోయి సరయూనదీదక్షిణతీరమున నిలిచిరి.

1స్థాణువనుచోట— స్థాణుడనగ రుద్రుడు; ఆయన వెంటబోవుచున్న పావకోత్పన్నులను స్కందవిశాఖులవలెనని యర్థము. ఒకప్పుడైన కుమారస్వామి యగ్నినుండి స్కంద, విశాఖ, శాక, నైగమేషులను నాల్గురూపములతో నుద్భవించెనని భారతమునఁగలదు (అట్లే శ్రీరామాదులయోనిజులనియు ఒకడే నాల్గురూపములు ధరించెననియు, అందిద్దరు విశ్వామిత్రునివెంట బోవుచున్నారనియు ధ్వని)

1అతసీ పుష్ప సంకాశం రామస్య వదనాంబుజం.
శ్రీమబిందు సమాయుక్తం కుండలాభ్యాం విరాజితం ౪౬
అలకై ర్ధూసరై ర్వ్యక్తం దృష్ట్వా కించి న్నిమీల్యచ. ౪౬½
2భావి జ్ఞాత్వా ఋషి స్తత్రి రామ మాహూయ భక్తితః. ౪౭
దదౌ బలాం చాతిబలాం విద్యే ద్వే దేవనిర్మితే,
యయో ర్గ్రహణమాత్రేణ క్షుత్ క్షామాది ర్నజాయతే. ౪౮
(లక్ష్మణా య దదౌ రామ స్తద్విద్యే గాధి జాజ్ఞయా) ౪౮½
3విద్యాసముదితో రామ శ్శుశుభే భూరివిక్రమః, ౪౯
గురుకార్యాణి సర్వాణి నియుజ్య కుశికాత్మజే.
ఊషు స్తాం రజనీం తత్ర సరయ్వాం సు సుఖం త్రయః. ౫౦
4ప్రభాతాయాం తు శర్వర్యాం విశ్వామిత్రో మహామునిః.
అభ్యభాషత కాకుత్ స్థౌ శయానౌ రామలక్ష్మణౌ. ౫౧
*కౌసల్యా సుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే.
ఉత్తిష్ఠ నరశార్దూల కర్తవ్యం దైవమాహ్నికం. ౫౨

---

*కౌసల్యేతి నిద్రాకాలిక శ్రియ మవలోక్య తదాసక్త స్సన్ స్వాగమనకార్యం విస్మృత్య ఇమం ప్రసూతవతీ కౌసల్యా కింవా తప స్తప్తవతీతి విస్మయతే. కౌసల్యా సుప్రజా ఇతి. బోధనకాలే విస్మిత ముఖో ముని రాసీత్. కౌసల్యా

1. మార్కండేయ రా 49 అ. 2. అధ్యాత్మరామాయణం ౪ స.
3. వాల్మీకి ౨౨ స. 4. వాల్మీకి ౨3.

౪౬-౪౭. నల్లఅవిసెపూలం బోలు శ్రీరాముని మోముదమ్ము, నీటిబిందువులతోం గూడినదియు కుండలములచేం బ్రకాశించునదియు, ధూళిధూసరితము లగు నలకములచేం గూడినదియునై యుండెను. అట్టి శ్రీరాముని ముఖ మును విశ్వామిత్రుడు జూచి

౪౭-౪౮-౪౮½. ఆమహర్షి భావివృత్తాంతమును దెలిసి శ్రీరాముని బిలిచి భక్తితో దేవనిర్మితము లగు బల, అతిబల అనెడి విద్యలను నిచ్చెను. ఆ బలాతిబలల నెడివిద్యల ప్రభావముచే నాకలి కాని దప్పి కాని కానేరదు. అంత నావిద్యలను కౌశికుని యాజ్ఞచే శ్రీరామచంద్రుడు లక్ష్మణున కుపదేశించెను.

౪౯-౫౦. విశ్వామిత్రునకు వందనాదిగురుకార్యంబులను జేసి శ్రీరాముండు విద్యలచే వృద్ధిపొందినవాండై మహాపరాక్రమశాలియై ప్రకాశించెను. ఆసరయూనది దక్షిణ తీరమునందు శ్రీరామలక్ష్మణవిశ్వామిత్రులు ముగ్గురును ఆరాత్రియంతయు సుఖముగా నుండిరి.

౫౧. ప్రాతఃకాలమగుటతోడనే మహర్షి యగు విశ్వామిత్రుండు, పర్ణశయ్య యందుం బవళించియున్న శ్రీరామలక్ష్మణులను గూర్చి యిట్లు బలికెను.

౫౨. *కౌసల్యాదేవికి సత్పుత్రుండవైన శ్రీరాముండా! వేకువ కావచ్చినది. పురుషశ్రేష్ఠుడా! లెమ్ము! ఈశ్వరచోదితమైన నిత్యకృత్యము చేయ వలెను.

---

*విశ్వామిత్రుండు శ్రీరామలక్ష్మణులను మేల్కొల్పవచ్చి నిద్రాకాలమునందలి శ్రీరాముని దివ్యరూపమును జూచి తదాసక్తుండై తానువచ్చిన పనిని మఱచి యీరాముని గన్న కౌసల్యపుణ్యమేమి? యని మెచ్చి విస్మితముఖుడై ముని యిట్లు చెప్పుచున్నాండు:-కౌసల్యాసుప్రజా యని, రామ=సర్వోత్తమ

సుప్రజా - హేరామ - త్వజ్జనని శోభనా ప్రజా పుత్రో
యస్యాస్సాసుప్రజాః - త్వజ్జననీ కౌసల్యా సుపుత్రా. రాజ్ఞాం
స్వాపాత్ప్రబోధన మన్యైర్ల్లోక మర్యాదేతి స్వయమేవ తా
మనుపాలయన్ చిరం మాతోపలాల్యమానస్యాభినవ
తద్విశ్లేష జనితోత్కంఠయా రామస్యోన్మనీభావో భవేదితి,
తచ్ఛాంతయే మాతరం స్మారయతి కౌసల్యేతి. యద్వా, శ్రీరా
మస్యా పరిచ్ఛేద్య మహిమతాం మనస్యనుసందధానోఽపి
తాదృశ మహాపురుషస్య సౌలభ్యేన స్వవశం వదత్వమహాఫల
మనుభవన్ తత్సవితృత్వేః కౌసల్యాయా గర్భమహిమానం
వర్ణయతి కౌసల్యా సుప్రజేతి. యద్వా - స్వగవచనం -
హేతజ్జననీకౌసల్యాసుప్రజా. యద్వా - కౌసల్యాసుప్రజా రామ!
ఇతి సంబోధనం పరశురామవ్యావృత్త్యర్థం విశేషణం. కౌసల్యా
దశరథయోరుభయోరపి తపఃఫలత్వేనావతీర్ణత్వేపి కథం
కౌసల్యాసుప్రజా ఇత్యుక్తిః? ఉచ్యతే శ్లో॥ "కౌసల్యా శుశుభే
తేన పుత్రేణామిత తేజసా" ఇతి వత్ అపిచ, "మాతా పుత్రస్య
భూయాంసి కర్మాణ్యారభతే ముదా" ఇత్యుక్తరీత్యా "మాతృ
దేవో భవ పితృదేవో భవే"తివత్ మాతుః ప్రాధాన్యోక్తేః,
'పితుశ్శతగుణం మా' తేతిస్మృతేశ్చ. యద్వా-కౌసల్యా దశ
రథయోర్మహదంతరమస్తి దశరథోఽపి "అహం వేద్మి మహా
త్మాన" మితిపరత్వేన నివేద్యమానేపి తదకించిత్ కృత్య "దుః
ఖే నోత్పాదిశ్చాయం నరామంనేతు మర్హసీ"తి. రామే కేవలం

సౌందర్యముగలవాడా! కౌసల్యా=నిన్నుగన్న కౌసల్యాదేవి. సుప్రజాః=
సర్వేశ్వరుండ వగు నీవు కొడుకుగాం బుట్టంగను మంచికొడుకు గలది.
రాజుల నిద్రలేపుట లోకమర్యాద యని యామర్యాదనుంగాపా
డుచు విశ్వామిత్రుడు స్వయముగా శ్రీరాము నూరడించుచు, తల్లిచే లాలింపం
బడు శ్రీరామునికి నూత్నమగు మాతృవియోగముచే ఖేదముగలుగునని యా
ఖేదమునుం బోగొట్టదలచి తల్లిని స్మరింపంజేయుచున్నాండు "కౌసల్యాసు
ప్రజా॥" అని. లేక- శ్రీరాముని యొక్క మహాత్మ్యమును, మనస్సునందనుసం
ధానముం జేయుచున్నట్టి మహాపురుషుండు తనకు వశంవదుండగుట యను మహా
ఫలమునను భవించుచు శ్రీరామునిగన్న తల్లియగు కౌసల్యయొక్క గర్భమహా
త్మ్యము వర్ణించుచున్నాడు. "కౌసల్యాసుప్రజాయను శ్లోకముచే" లేక శ్రీరాముని
యపేయరూపమునుజూచి మనములో నిట్లని యనుకొనెను.- ఇట్టి శ్రీరాముని
గన్న కౌసల్య మంచిసంతానముగలది.- లేక కౌసల్యకు సత్సంతానమైన శ్రీరా
ముండా! యని సంబోధనము-పరశురామవ్యావృత్తికొఱకీవిశేషణము. తపః
ప్రభావముచేత మంచికొడుకు గలిగియుండుట కౌసల్యాదశరథుల కుభయుల
కును సమానమైనను "కౌసల్యాదేవి మహాతేజస్వియగు తనకుమారునిచే
మిక్కిలి ప్రకాశించెను" అనుటవలె. మఱియును, "తండ్రికన్న నూఱింతలు
తల్లి" యని యుండుటంబట్టి కౌసల్యాదేవిమాత్రము - మంచికొడుకుగలదిగా
నిచ్చట నుదాహరింపంబడెను. లేక కౌసల్యాదశరథులకుం జాలయంతరమున్నది.
"అహం వేద్మి మహాత్మానం' నేను శ్రీరాముని మహాత్మునిగా నెఱుగుదు నని
యొడి మొదలుగాగల సమాధానములు చెప్పినను దశరథుడు శ్రీరాముని
విశ్వామిత్రున కొసగుటకు సందేహించెను. శ్రీరామునియందు కేవల పుత్రత్వ

పుత్రత్వం మన్వానో వసిష్ఠ సంధుక్షితహృదయో రామం ప్రేషితవాన్ - కౌసల్యాతు కేవలవాత్సల్యపరాపి పుత్రం సాదరం ప్రేషితవతీ - తదిదం తారతమ్య మవలోక్య ముదితహృదయో మునిరాహ 'కౌసల్యాసుప్రజా' ఇతి. మాతృవాక్యం పితృవాక్యం పాలనీయ'మిత్యముం ధర్మంలోకే ప్రవర్తయితుం స్వయం తదనుష్ఠాతృత్వేన సుప్రజా ఇత్యుక్తం అథ క్రమేణ గుణాంతరావగాహా న్నిస్త్రీస్యప్రబోధయతి రామేత్యాదినా. రామే త్యనేన స్వాపకాలికసౌందర్య ముచ్యతే. పూర్వా సంధ్యా ప్రవర్తతే. పూర్వాసంధ్యా దివాకర మివ రామదివాకరం త్వాం కౌసల్యా జనితవతీతి భావః. యద్వా- పూర్వా సంధ్యా ప్రవర్తతే, ఆదిత్యస్యేవ భవతో ఉదయం విరోధినిరసనారంభసమయ ఇతి భావః. కాలవిశేష నియత తత్తల్లౌకిక వైదిక కార్యేషు రాజ్ఞా మితర నిజ్ఞాపనో త్తరమేవ ప్రవృత్తిః స్వాభావికత్వేన కర్మకాలం శ్రీరామస్య నివేదయతి పూర్వాసంధ్యేతి. యద్వా అజ్ఞానాంధకారో గతః భగవత్సాక్షాత్కారో మే జాతః- అద్య మే సుప్రభాత మితి, యద్వా- జగత స్సర్వస్య భగవదవతారాత్ సత్త్వోద్రేక కాలో జాతః 'అద్య మే సఫలం జన్మ సుప్రభాతాచ మే నిశా, య దున్నిద్రాబ్జపత్రాక్షం విష్ణో ర్ద్రక్ష్యా మ్యహం ముఖం' ఇతి. ఉత్తిష్ఠ. నిద్రాశ్రీరవలోకితా ప్రబోధశ్రీయ మప్యవలోకితు మిచ్ఛామి. నరశార్దూల, నరశ్రేష్ఠతయా భవతాపి

మును దలఁచుచున్నవాఁడై వసిష్ఠునిచే ప్రేరితుఁడై తనకడ కంపించెను. కౌసల్య స్త్రీజాతిదైనను, తల్లి కావున, దశరథునికంటె యెక్కువగా శ్రీరాము నందు వాత్సల్యముగలదైనను నెంతమాత్రము సందేహింపక వెంటనే శ్రీరాముని బంపెను. ఈతారతమ్యమును జూచి సంతుష్టాంతరంగుఁడై యిట్లు పలికెను.—తల్లిమాట పితృవాక్యము పరిపాలనీయములని లోకమున ప్రవర్తింప జేయఁదలచి 'కౌసల్యాసుప్రజా' అని చెప్పెను. 'రామ' అని చెప్పుటచేత నిద్రాకాలికసౌందర్యము చెప్పబడినది. 'పూర్వా సంధ్యా ప్రవర్తతే' తూర్పు దిక్కునందు గల్గుసంధ్య ప్రవర్తించుచున్నది. నీవు కౌసల్యకువలె దీనికి నుపచారముచేయుము అని భావము. లేక సూర్యుడుదయింపబోవుచున్నాడు, సూర్యునకువలె నీకును విరోధినిరసనసమయము వచ్చినదని భావము. లేక ఆ యాకాలములయందు చేయదగిన లౌకిక వైదిక కార్యములయందు నితరులు రాజులకు జెప్పుటసంప్రదాయము. కావున నియ్యది కర్మకాలమని శ్రీరామునకు బోధించుచున్నాడు "పూర్వాసంధ్యాప్రవర్తతే"యని లేక అంధకారము పోయినది, తెల్లవాఱవచ్చినది: నాయజ్ఞానము నశించినది. భగవంతుఁడవగు నీదర్శనము కలిగినది, నాకు సుప్రభాతమని భావము. లేక సమస్తజగము నకు నీయవతారమువలన సత్త్వోద్రేక కాలము లభించినది, "నాజన్మము సఫలము. నాకీనిశిసుప్రభాతము, యెందువలన? పుండరీకాక్షునిముఖమును సందర్శించుట వలన. 'ఉత్తిష్ఠ'= లెమ్ము. నిద్రాకాలమునందలి లక్ష్మిని జూచితిని. ఇక ప్రబోధలక్ష్మిని చూడఁగోరెదను. నరశార్దూల= పురుషశ్రేష్ఠుఁడా! నీవు పురుషశ్రేష్ఠుడవు గాన సంధ్య నుపాసింపవలయునని భావము. ఎందువల్లన

తస్యర్షేః పరమోదారం వచ శ్శ్రుత్వా నృపాత్మజౌ.
*స్నాత్వా కృతోదకౌ వీరౌ జేపతుః పరమం జపః. ౫౩
విశ్వామిత్రం పురస్కృత్య ప్రయాతౌ రామలక్ష్మణౌ.
సరయ్వాః సంగమే దృష్ట్వా గంగాం త్రిపథగాం నదీం, ౫౪

సంధ్యోపాస్త్యా 'యద్య దాచరతి శ్రేష్ఠ స్తత్త దేవేతరోజనః' ఇత్యుక్తేః. సంధ్యాకాలిక స్వాపస్య శిష్ట నిందితత్వా దుత్థాపన చోదయతి ఉత్తిష్ఠేతి. న కేవలం తత్కాలా వచ్ఛిన్నసుప్తిమాత్ర నిషేధఏవ తే, కిన్తు ప్రజాపాలన భార పీడితస్య ప్రభోః కార్యవిశేషోఽత్రావసర ఇత్యపీత్యాహ "నర శార్దూల" ఇతి. యద్వా ఉత్తిష్ఠ నరశార్దూల ఆశ్రితవిరోధినిరసన శీలస్య కిం నిద్రావకాశోఽప్యస్తి? హే నరశార్దూల మద్యజ్ఞ నిర్వాహక సంబోధ్య ఉత్థాన ప్రయోజనమాహ 'కర్తవ్యం దైవ మాహ్నికం' దేవశబ్దో భవదర్థకః భవదీయ మాహ్నికం భవదాజ్ఞా రూపం కర్మమయాకర్తవ్యం తత్ స్వీకుర్వితి శేషః. యద్వా- యజ్ఞాత్మకం కర్మమయాకర్తవ్య మిత్యర్థః.

*స్నాత్వేతి, అస్మిన్నర్థే భారతే- "శ్లో॥ తీర్థే గచ్ఛం శ్చరే త్సంధ్యాం తిస్ర ఏకత్ర మానవః, నాస్నాతో నాశుచి ర్గచ్ఛే ద్భుక్త్వా వా నచసూతకీ' ఇత్యుక్త్యా ప్రాతఃకృతపౌర్వాహ్ణికస్య ప్రాధాన్యాత్ మాధ్యాహ్నికసాయంప్రాతరగ్ని హోత్రాణా మేకత్ర పఠితకర్తవ్యతా ఇతి సూచితం భవతి.

౫౩. ఆవిశ్వామిత్రమహర్షి చెప్పిన పరమగంభీరమగుమాటను విని పరాక్రమశాలురగు శ్రీరామలక్ష్మణులు లేచి * స్నానముచేసి యర్ఘ్యము విడిచియుత్తమమగు మంత్రజపమును జేసిరి.

౫౪-౫౫. విశ్వామిత్రుని ముందిడుకొని శ్రీరామలక్ష్మణులు వెళ్ళుచున్నవారలై సరయూగంగానదులుకలియుచోటం జేరి యచటనుండి యంగ

జంగా శ్రేష్ఠుండెద్దాని నాచరించునో తదితరుండును దానినే యాచరించును.— లేక, సంధ్యాకాలమున నిదురించుట తగదని పెద్దలు దూషించియుండుటచే లెమ్మని "ఉత్తిష్ఠ" యని బోధించుచున్నాడు. ఆసమయమున నిదురించుటను మాత్రమే నిషేధించుటలేదు. ప్రజాపరిపాలనా భారముచేఁ బీడింపఁబడిన నీకుఁగార్యవిశేష మీసమయమునఁగలదనియు జెప్పుచున్నాడు. లేక నీవు ఆశ్రితులను రక్షింపవలయును. తద్విరోధులను శిక్షింపవలయును. నీకు నిద్రించుట కవకాశ మెక్కడిది? నరశార్దూల నాయజ్ఞమును నెరవేర్చువాఁడా! యని సంబోధించి లేచుటకుఁ బ్రయోజనము చెప్పుచున్నాఁడు. దైవమాహ్నికం కర్తవ్యం— సర్వేశ్వరునిచే నేర్పరుపఁబడిన నిత్యకృత్యము చేయబడవలయును. లేక నీచే నేర్పరుపబడిన నిత్యకృత్యము చేయబడవలయును. నీయాజ్ఞారూపమైనకర్మ నాచేత చేయఁదగినది. లేక భగవత్పూజనరూపకర్మము చేయవలయునుగదా! దానిని స్వీకరింపుమని శేషము. లేక యజ్ఞాత్మకమైన కర్మ నాచేత చేయదగియున్నదని గాని తాత్పర్యము.

*స్నాత్వా అనుశ్లోకమునందలి యర్థవిషయమున భారతమునందు— 'తీర్థము వెళ్ళుచు సంధ్యావందనమాచరింపవలయును. మూఁడుసంధ్యలను నొకమాఱే జేయవచ్చును. స్నానముచేయకుండఁగాని యశుచిగాఁగాని భుజించికాని సూతకమయికాని యాత్రకుఁ బ్రయాణమై వెళ్ళఁగూడదు' అని చెప్పుటచేతను యాత్రచేయువాఁడు ప్రాతఃకాలమునందు మధ్యాహ్నిక సాయంకాలాగ్నిహోత్రముల నొకచోట జేయవచ్చునని సూచింపఁబడినది.

*స్థిత్వా తత్రాంగదేశస్య మలదాశ కరూశకా.
వృత్తాంత ముక్త్వాం స్తత్ర కౌశికో రాఘవౌ ప్రతి. ౨౪

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
చతుర్దశ స్సర్గః.

పంచదశ స్సర్గః

[1]తత ఉత్తీర్య గంగాం తే తాటకావన మాగమన్,
విశ్వామిత్ర స్తదా ప్రాహ రామం సత్యపరాక్రమం. ౧

స్థిత్వేతి- అంగదేశః- అయమంగరాజేన వినిర్మితస్సః గంగా సరయ్వోర్మధ్యే విద్యమానో దేశః సఇదానీం Bhagalpur) భాగల్పూర్ ఇతి (West Bengal) పశ్చిమబంగాళా దేశ ఇతిచ కథ్యతే. తత్రైవ పూర్వం కర్ణసువర్ణాఖ్య పత్తన మాసీత్ తద్రాజధానీ చంపాపురీ తద్రాజా రోమపాదః అపిచ మలద కరూశ దేశౌ (Berar) బీరార్ అంతర్గత (Shahabad) షహాబాద్ మండిలాంతర్గతే రోమపాద నామకాజ్ఞరాస్తు సోమవంశీయః అనువంశోత్పన్నస్య బలినామకస్య రాజ్ఞో భార్యాయాం సుధేష్ణాయాం దీర్ఘతమస్షేర్ జాతః తద్భ్రాతరో వంగ కళింగ పుండ్రాదయః మహాభా॥ ఆ॥ ప॥ ౧౧౩॥ అ॥ ౨౩ శ్లో॥

1. అధ్యాత్మరామాయణం ౪ స.

* దేశమలదకరూశదేశములవృత్తాంతముల మునివరుఁగఁగా విశ్వామిత్రుఁడు శ్రీరామలక్ష్మణులతో నాదేశములవృత్తాంతములను జెప్పెను.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమునందు
పదునాల్గవ సర్గము ముగిసెను.

పదునైదవ సర్గము.

౧. అంతవారు గంగనుదాటి తాటకావనమును బొందిరి, అపుడు సత్యపరాక్రముండగు శ్రీరామునిగూర్చి విశ్వామిత్రుఁడిట్లు పలికెను.

---

*స్థిత్వాయనుశ్లోకవ్యాఖ్యానము—అంగదేశము- ఇయ్యది అంగరాజుచే నిర్మింపఁబడినదియై గంగాసరయూ మధ్యమునున్నది. ఆదేశమిప్పుడు Bagalpur) భాగల్పూర్ అనియు, (West Bengal) పశ్చిమ బంగాళాదేశమనియుఁ జెప్పబడుచున్నది. అచ్చటనే కర్ణసువర్ణమనుపత్తనము పూర్వముండెను. దానియొక్క రాజధాని చంపాపురము. ఆదేశపురాజు రోమపాదుఁడు మఱియు మలదకరూశదేశములు (Berar) బీరారంతర్గత (Shahabad) షహాబాద్ మండలాంతర్గతములు. రోమపాదుఁడను నంగరాజు చంద్రవంశపువాఁడు. అనువంశమునందుఁబుట్టిన బలియనురాజుయొక్క భార్యయగు సుధేష్ణయందు దీర్ఘతముఁడను ఋషివలనఁబుట్టెను. అతనిసోదరులు కళింగపుండ్రాదులు. అని మహాభారతమున ఆది ప॥ ౧౧౩॥అ॥ ౨౩ శ్లోకమున గలదు,

అత్రాసీ త్తాటకానామ రాక్షసీ కామరూపిణీ,
బాధతేలోక మఖిలం జహి తా మవిచారయన్. ౨
[1]సుకేతుతనయాం యక్షీం భార్యాం సుందస్య ధీమతః,
శాపా ద్విరూపతాం ప్రాప్తా మగస్త్యస్య సపుత్రికాం. 3
[2]గోబ్రాహ్మణహితార్థాయ జహి దుష్టపరాక్రమాం,
నహ్యేనాం శాపసంస్పృష్టాం కశ్చి దుత్సహతే పుమాన్. ౪
నిహంతుం త్రిషు లోకేషు త్వామృతే రఘునందన. ౪½
నహి తే స్త్రీవధకృతే ఘృణా కార్యా నరోత్తమ. ౫
అధర్మ్యాం జహి కాకుత్స్థ ధర్మో హ్యస్యా నవిద్యతే,
రాజ్యభారనియుక్తానా మేష ధర్మ స్సనాతనః. ౬
శ్రూయతే హి పురా శక్రో విరోచనసుతాం నృప,
పృథివీం హంతు మిచ్ఛంతీ మంథరా మభ్యసూదయత్ ౭
విష్ణునాపి పురా రామ భృగుపత్నీ దృఢ వ్రతా,
అనింద్రంలోక మిచ్ఛంతీ కావ్యమాతా నిషూదితా ౮
*ఏతైశ్చాన్యైశ్చ బహుభిః రాజపుత్ర మహాత్మభిః,
అధర్మసహితా నార్యో హతాః పురుషసత్తమైః. ౯

*ఏతైరితి-ఏవ మధర్మిష్ఠాయా లోకోపద్రవకారిణ్యాః స్త్రియా వధే దోషో నాస్తీతి విశ్వామిత్రేణ ప్రతిపాదితం. విష్ణుపురాణేతు-ఏతాదృశ్యా వధస్య పుణ్యప్రదత్వ మప్యుక్తం.

1. వాల్మీకి, ౨౫ స. 2. వాల్మీ. ౨౫ స

౨. ఇచ్చట తాటకయను కామరూపిణియైన రాక్షసి యుండి సమస్తలోకములను బాధించుచున్నది. దానిని నాలోచింపక వెంటనే చంపుము.

3. సుకేతుపుత్రికయును సుందుని భార్యయునైన యక్షకన్యక యగస్త్యుని శాపమువలనఁ బుత్రునితోఁగూడ విరూపత్వమును బొంది రాక్షసి యయి తాటకయను పేరుతోఁ దిరుగుచుండెను.

౪-౪½. శ్రీరాముఁడా! గోబ్రాహ్మణహితముకొఱకు దురాచారయై దుస్సహపరాక్రమముగలిగి యున్న యీ తాటకను జంపుము. శాపముచే వ్యాప్తమగు నీతాటకను జంపుటకు మూఁడులోకములయందు నీవుతప్ప నెవఁడును శక్తుఁడు కాఁడు.

౫-౬. ఓశ్రీరామా! నీవాడుదానిం జంపవలసె నని జుగుప్స నేయవలదు. అధర్మముతో నుండు తాటకను జంపుము. ఈతాటకకు నెంతమాత్రము ధర్మములేదు. ప్రజారక్షణకునిమిత్తమై యిట్టి కార్యముచేయుట రాజ్యభారమును వహించియుండువారికి సనాతనమగుధర్మము.

౭. శ్రీరాముఁడా! పూర్వము విరోచనునికూఁతు రగు మంథర భూజనులఁజంపఁ గోరినందున, ఇంద్రుఁడు దానిని శిక్షించె నని వినుచున్నాముగదా?

౮. శ్రీరాముఁడా! పూర్వము ప్రపంచములో నింద్రుఁడు లేకపోవుఁగాక, యని యింద్రునిఁజంపఁగడంగుటంబట్టి శుక్రునితల్లి యగు భృగుమహర్షిభార్య విష్ణుదేవునిచే జంపబడెను.

౯. *ఇప్పుడు చెప్పబడినవారలు ఇంక నితరులనేకులు మహాత్ములగు పురుషశ్రేష్ఠులు అధర్మములఁజేయు స్త్రీలను జంపియున్నారు.

*ఈప్రకారము ధర్మహీనురాలై లోకోపద్రవమును జేయుచున్న స్త్రీలయొక్క వధ దోషము కాదని విశ్వామిత్రుఁడు చెప్పియున్నాఁడు. విష్ణుపురాణమున ఇటువంటిస్త్రీని హత్యజేయుట పుణ్యప్రదమనియు, జెప్పబడినది.

తథాహి పృథోరననుకూలా పృథ్వీవధార్థముద్యుక్తం పృథుం ప్రాహ. శ్లో॥ "స్త్రీవధే త్వం మహాపాపం కింన రేంద్ర నపశ్యసి" ఇతిపృష్టే; పృథురువాచ. శ్లో॥ "ఏకస్మిన్యత్ర నిధనం ప్రాపితే దుష్టచారిణి, బహూనాం భవతి క్షేమ స్తస్య పుణ్యప్రదో వధః" ఇతి అనేన ధర్మవిచారపూర్వకం తాటకావధే దోషో నాస్తి, పుణ్యమేవ భవిష్యతీతి తాత్పర్యేణ, విశ్వామిత్రేణోక్తమితిసిద్ధం. లోకేఽహింసాకరం మతం, తాదృశీవ్యక్తిశ్చ నైవదృశ్యతే. అతఏవోక్తం భారతే శాన్తిపర్వణి ౧౫ అధ్యాయే, ౨౬ శ్లోకే "సూక్ష్మయోనీని భూతాని తర్కగమ్యాని కానిచిత్ పక్ష్మణోఽపి నిపాతేన యేషాంస్యాత్ స్కంధపర్యయ" ఇతి ఏవంచ సతి కథమహింసా కరణం? తస్మాద్యజ్ఞాతే ర్యద్విహితం, సా హింసా నభవతి అహింసా హింసా విచికిత్సాయాం, మహాజన గతేనైవ మార్గేణ గన్తవ్యం తదేవోక్తం మహాభారతే వనపర్వణి ౩౧౩ అధ్యాయే, ౧౧౫ శ్లో॥ "తర్కోఽప్రతిష్ఠః శ్రుతయోఽపిభిన్నా నైకోఋషి ర్యస్యవచః ప్రమాణం, ధర్మస్యతత్త్వం నిహితం గుహాయాం మహాజనో యేనగత స్సపన్థాః" ఇత్యేతాదృశ సందేహ సమయేఽన్ధక బదరీ న్యాయ ఏవ శరణీ కరణీయః అపిచ భారతేశాంతి ప॥ ౨౫౯॥ అ॥ ౨౫ శ్లో॥ "లోక సంగ్రహ సంయుక్తం విధాత్రా విహితం పురా। సూక్ష్మ ధర్మార్థ నియతం సతాం చరిత ముత్తమ"మిత్యస్తి.

పృథువు తనకననుకూలయగు పృథ్వినివధించుటకు నుద్యుక్తుడుకాగా పృథువును గూర్చి భూమియిట్లుపలికెను. -ఓనరేంద్రుడా! స్త్రీవధయందలి మహాపాపము నదెందులకు నీవుచూచుటలే దని యడుగగా పృథువు నివ్విధముగ జెప్పెను. "ఒకనిని జంపుటవలన ననేకులకు క్షేమముగలుగునెడల నట్టివానిని జంపుట పుణ్యప్రదమేయగును." ఈచెప్పుటచేత ధర్మమును విచారించిన తాటకా వధమున నేదోషములేదని స్పష్టము. మఱియు పుణ్యమే సమకూరు ననియెడి తాత్పర్యముచేతను విశ్వామిత్రుడుచెప్పెనని సిద్ధించుచున్నది.

లోకమునందు హింసాకరముగునట్టిమతముకాని, వ్యక్తికాని గనపట్టుటలేదు కనుకనే మహాభారతమున శాంతిపర్వమున ౧౫ అధ్యాయమున ౨౬ శ్లోకమున "రెప్పలల్లార్చుటచేతనే సూక్ష్మరూపములగు భూతములు రెక్కలువిరిగి క్రిందపడుచున్నవి." అని కలదు. ఇది హింసయెట్లగును? కావుననే జాతికె య్యదియవశ్యకర్తముగావిహితమో అయ్యది హింసకానేరదు. ఎయ్యది హింస ఎయ్యది యహింసయని సందియముకలుగగా పెద్దలేమార్గమున జరించిరో యా మార్గమున బ్రవర్తింపవలయునని, మహాభారతమున వనపర్వమున ౩౧౩ ౧౧౫ శ్లోకమునగలదు. "తర్కమునకు నియములేదు. ఒకబుద్ధిమంతుడొక విధముగ నూహింపవచ్చును. అంతకన్నను బుద్ధిమంతుడు మరియొకవిధముగా నూహింపవచ్చును. కావున దర్కమప్రతిష్ఠితము. వేదములే భిన్నభిన్నములు. ఋషులు అనేకులుగలరు ఎవ్వనివాక్యము ప్రమాణమనవచ్చును. ధర్మతత్వము బుద్ధిమంతులగు ధర్మవేత్తలగువారి బుద్ధిగుహలయందుండును." అని కావున ధర్మాధర్మనిర్ణయమున "నంధకబదరీన్యాయముగ" పెద్దలయొక్కమార్గమేశరణము. మఱియు భారతమున శాంతిపర్వమున ౨౫౯ అ. ౨౫ శ్లో॥ "లోక సంగ్రహసంయుక్తమైన సూక్ష్మధర్మార్థనిర్ణయమునం బెద్దలచరితమును ప్రమాణముగా గ్రహించవలయును." అనియున్నది.

మునే ర్వచన మక్లీబం శ్రుత్వా నరవరాత్మజః,
తథేతి ధను రాదాయ సగుణం రఘునందనః. ౧౦

టంకార మకరో త్తేన శబ్దే నాపూరయ ద్ధ్వనిం,
తచ్ఛ్రుత్వాఽసహమానా సా తాటకా ఘోరరూపిణీ. ౧౧
క్రోధసమ్మూర్ఛితా రామ మభిదుద్రావ మేఘవత్. ౧౧½
1ఆహూద్యమ్య భుజం భయంకరతరం సా కాలదండోపమం, కాళీ
ఖడ్గ కపాల కుండల ధరా ప్రేతాంగ వాసోధరా, ఆంత్రైః
కల్పితమే ఖలావలయితా దంష్ట్రాకరాళాననా, సాక్షాన్మృత్యు
రివా భ్యధావదభయా త్తా రాఘవౌ రాక్షసీ. ౧౨½

దృష్ట్వాతు రాఘవౌ మానినాదం కృత్వా మహాస్వనం. ౧౩
2రజోమోహేన మహతా ముహూర్తం సావ్యమోహయత్. ౧౪

తతో మాయాం సమాస్థాయ శిలావర్షేణ రాఘవౌ,
అవాకిర త్సుమహతా తత శ్చుక్రోధ రాఘవః. ౧౫
శిలావర్షం మహ త్తస్యా శ్శరవర్షేణ రాఘవః,
ప్రతిహత్యోపధావంత్యాః కరౌ చిచ్ఛేద పత్రిభిః, ౧౬

సౌమిత్రి రకరో త్క్రోధా ద్ధృతకర్ణాగ్రనాసికాం,
తా మాపతంతీం వేగేన విక్రాంతాం వీక్ష్య రాఘవః. ౧౭
శరే ణోరసి వివ్యాధ సా పపాత మమార చ. ౧౭½

1. హనుమద్రామాయణం. 2. వాల్మీకి. ౨౬ స.



శ్రీరామచంద్రుడు తాటకను సంహరించుట.

౧౦-౧౧-౧౧½. విశ్వామిత్రుఁడు చెప్పినయర్థవంతములగుమాటలు విని అలాగే యని ధనుస్సును గ్రహించి శ్రీరాముఁడు ధనుష్టంకారమును జేయఁగా నాధ్వనిచేత వనమంతయుఁ బ్రతిధ్వనించెను, ఆధ్వనిని విని సహింపనిదియై యాతాటక ఘోరరూపముతో క్రోధావేశముతో మేఘమువలె శ్రీరామునిమీదకుఁ బరుగిడుచు వచ్చెను.

౧౨½-౧౩. ఆతాటక ఖడ్గకపాలకుండలములను ధరించినదియై, పీనుంగులనైఁ చర్మవస్త్రములుగ ధరించి, పేగులను వడ్డాణముగను,వలయములుగను ధరించినదియునై భయంకరమగు కోరలుబయటపడునట్లుగా నోరు దెరచి చేతులెత్తి మృత్యుదేవతవలె నది రామలక్ష్మణుల నెదుర్కొనియెను. మఱియు శ్రీరామలక్ష్మణులను, విశ్వామిత్రునిజూచి బిగ్గరగా నవ్వె

౧౪-౧౫. శ్రీరామలక్ష్మణులను దుమ్ముచే గల్గినయంధకారముచేత గొంత కాలమా తాటక మోహపరచెను. మాయవహించి వారిర్వురిమీఁదను శిలావర్షమును గురిపించెను. అంత శ్రీరాముఁడు కోపగించెను.

౧౬. శ్రీరాముఁడా తాటక కురిపించిన శిలావర్షమును బాణవర్షముచే వారించి తనపైకి పరుగెత్తుకొనుచువచ్చుచున్న తాటకచేతులను బాణముతో నఱికెను.

౧౭-౧౭½. ఇట్లు చేతులుతెగి యఱచుచున్న యాతాటకకర్ణనాసికలను గోపముతో లక్ష్మణుడుకోసివేసెను. అట్లయ్యు బరాక్రమించి పిడుగుబోలె పైకేతెంచుచున్న యాతాటకవక్షమున శ్రీరాముడు బాణమేయగా నంత నది నేలఁబడి ప్రాణముల వదలెను.

[1]తతోఽతిసుందరీ యక్షీ సర్వాభరణభూషితా. ౧౭
(హతాదావిరభూత్తత్ర తాటకా హాటకాంశుకా),
శాపాత్పిశాచతాం ప్రాప్తా ముక్తా రామప్రసాదతః, ౧౮
*నత్వా రామం పరిక్రమ్య గతా రామాజ్ఞయా దివం. ౧౮½
[2]సురాశ్చ సర్వే సంహృష్టా విశ్వామిత్ర మథాఽబ్రువన్, ౨౦
తోషితాః కర్మణానేన స్నేహం దర్శయ రాఘవే. ౨౦½
ప్రజాపతే ర్భృశాశ్వస్య పుత్రా న్పరమ ధార్మికాన్. ౨౧
తపోబలభృతాన్ బ్రహ్మన్ రాఘవాయ నివేదయ. ౨౧½
పాత్రభూతశ్చ తే బ్రహ్మం స్తవానుగమనే ధృతః,
కర్తవ్యంచ మహత్కర్మ సురాణాం రాజ సూనునా. ౨౨
ఏవ ముక్త్వా సురా స్సర్వే హృష్టా జగ్ము ర్యథాగతం. ౨౨½
కౌశికో రాఘవం దృష్ట్వా ప్రోవాచ వచనం శుభం,
ఇహాద్య రజనీం రామ వసేమ శుభదర్శన. ౨౩
విశ్వామిత్రవచ శ్శ్రుత్వా హృష్టో దశరథాత్మజః,
ఉవాస రజనీం తత్ర తాటకాయా వనే సుఖం. ౨౪

---

*ఆనందరామాయణేపి ॥శ్లో॥ సా ప్రాప్య దివ్య దేహత్వం నత్వా రామం దివం గతా. ఇత్యస్తి॥

---

1. అధ్యాత్మరామాయణం ౪ స —పద్మపురాణే ఉత్తరఖండే ౪౪ అధ్యాయే ప్యేవం. 2. వాల్మీకి ౨౬ స.

౧౭-౧౮-౧౮½. †పిదప నాతాటకి తటాలున దివ్యవస్త్రధారిణియై యతి సుందరమగు సర్వాభరణభూషితమైనయక్షస్త్రీరూపమును ధరించెను. పూర్వమగస్త్యశాపమునఁ బైశాచికజన్మముఁగలదైనను శ్రీరామానుగ్రహముచే నారాక్షసత్వము తొలఁగి ముక్తురాలై తననిజరూపమును బొంది శ్రీరామునికినమస్కరించి రామానుజ్ఞచేత స్వర్గమును బొందెను.

౨౦-౨౦½. అంత దేవతలందఱును చాల సంతసించి విశ్వామిత్రునిఁజూచి యిట్లు పలికిరి. ఈతాటకను జంపుటచే మేమందఱమును సంతసించి మని మీరు శ్రీరామునియందు మాచెలిమిని జూపుఁడు.

౨౧-౨౧½. విశ్వామిత్రుఁడా! నీవు తపోబలమున సంపాదించిన సత్యపరాక్రమంబు లగు భృశాశ్వప్రజాపతిపుత్రులైన యస్త్రములను శ్రీరామునకుఁ జెప్పుము.

౨౨-౨౨½. 'ఓవిశ్వామిత్రుఁడా! ఈరాముఁడు నియతముగా నీయాజ్ఞాప్రకారము నడుచువాఁడు కాన నీకుఁ బాత్రీభూతుఁ డగుచున్నాఁడు. మఱియు నీరాముఁడు దేవతలకుఁగాను గొప్పకార్యము చేయవలసియున్నది.' అని చెప్పి దేవతలందఱును సంతసించి తమతావులకేఁగిరి.

౨౩-౨౪-౨౫-౨౫½. (అంత విశ్వామిత్రుఁడు శ్రీరామునిఁజూచి ఇట్లనెను.) 'ఓశ్రీరాముఁడా! ఈరాత్రియంతయు, నీతాటకావనమునందే యుందము' అని విశ్వామిత్రుఁడు చెప్పఁగా నామహర్షి వాక్యమును విని శ్రీరాముఁడు సంతసించి యారాత్రియంతయు నాతాటకావనంబున

---

†ఆనందరామాయణమందును–"ఆతాటకదివ్యదేహముధరించి శ్రీరామునికి నమస్కరించి దివమునకు బోయెను అని" గలదు.

ముక్తశాపం పవనం తచ్చ తస్మిన్నేవ తదాహని,
1అథ తాం రజనీ ముష్య విశ్వామిత్రో మహాయశాః. ౨౩
ప్రహస్య రాఘవం వాక్య మువాచ మధురాక్షరం. ౨౩½
ప్రీత్యా పరమయా యుక్తో దదా మ్యస్త్రాణి సర్వశః. ౨౬
యై రమిత్రాన్ ప్రసహ్యాజౌ వశీకృత్య జయిష్యసి. ౨౬½
తతః ప్రహృష్టః పరిరభ్య రామం మూర్ధన్యవఘ్రాయ విచిన్త్య కించిత్. సర్వాస్త్రజాలం సరహస్యమస్త్రం ప్రీత్యాభిరామాయ దదా మునీంద్రః. ౨౮½

2ఏవందత్త్వా తు భగవాన్ రామామాహ సలక్ష్మణం. ౨౯
ఏతా న్యస్త్రాణి తపసా తోషితా న్మే మహేశ్వరాత్,
లబ్ధాని పూర్వం తాన్యద్య లేభిరే పాత్ర ముత్తమం. ౨౯½
భృశాశ్వో నామ రాజాభూ త్స యుష్మద్వంశ పూర్వజః.
తప సాతోషయ ద్దేవం మహేశ్వర ముమాపతిం. ౩౦
యావన్త్యస్త్రాణి సన్త్యత్ర సిద్ధాని రిపు మారణే,
తావంతి, మమ పుత్రత్వం ప్రాప్య తిష్ఠంతు మద్గృహే. ౩౧
ఇతి వవ్రే వరం రాజా తథా చక్రే మహేశ్వరః,
ఇత్యుక్త్వా స శివం ధ్యాత్వా రామాయ యుగప త్తదా. ౩౨
మహేశ్వర మహావిద్యాం దదా సాంగం మహామునిః. ౩౨½

1. వాల్మీకి. ౨౭ స. 2. శ్రీరామభాగవతే. ౧౮ అ.

సుఖంబున నుండెను. అంత నా వనము తాటకవలని శాపోపద్రవములచే విడువఁబడెను. అంత నా రాత్రి యంతయు గడపియుండి విశ్వామిత్రుఁడు మందహాసముఁ జేసి శ్రీరామునితో నిట్లు మధురముగాఁ బలికెను.

౨౬-౨౬½. ఓ శ్రీరాముఁడా! నేను సంతసించితిని. శస్త్రాస్త్రంబుల నన్నిటిని నీకిచ్చెదను. ఏయస్త్రములచేత శత్రువులను యుద్ధమున జయింపఁ గలవో వాని నిచ్చెద నని చెప్పెను.

౨౮-౨౮½. పిదప నా మహర్షి సంతసించి శ్రీరాముని మూర్ధాఘ్రాణముఁ జేసి కొంచె మాలోచించి సమస్తమైన యస్త్రములను రహస్యము లగు మంత్రసహితముగ శ్రీరామున కిచ్చెను.

౨౯. మొ ౩౨½ వ. షడ్గుణైశ్వర్య సంపన్నుఁడగు విశ్వామిత్రమునీంద్రుఁడు లక్ష్మణసమేతుండగు శ్రీరామునితో నిట్లనియె. పూర్వము సత్యవ్రత ప్రఖ్యాతుఁడగు మహేశ్వరునిచే నీయస్త్రము లీయఁబడినవి. అవియన్నియును త్తమపాత్రుఁడవగు నిన్ను జేరినవి. మీవంశమున భృశాశ్వుఁడను పూర్వపురుషుఁ డుండెను. అతఁడు ఉమాపతి యగు మహేశ్వరునిఁ దపముచేఁ దోషితునిఁ జేసెను. శత్రుమారణమున నెన్ని యస్త్రములుగలవో యవియన్నియుఁ బుత్రభావమును బొంది నాయింటియందే యుండవలయును. అన, నట్లగుగాక యని శివుఁ డస్త్రజాలమును గ్రహించెను. అని చెప్పి యామునీంద్రుఁడు శివునిఁ బ్రార్థించి యేకకాలమునందే మహేశ్వర సంబంధమగు మహావిద్యను శ్రీరామున కొసఁగెను.

1బాఢ మిత్యేవ కాకుత్స్థో ప్రహృష్టే నాంతరాత్మనా, ౩౩
జగ్రాహ మంత్రగ్రామం తేఽప్యుప తస్థుశ్చ రాఘవం. ౩౩½
కేచి దంగారసదృశాః కేచి ద్ధూమోపమా స్తథా, ౩౪
చంద్రార్కసదృశాః కేచి త్ప్రహ్వాంజలిపుటా స్తథా.
రామం ప్రాంజలయో భూత్వాఽబ్రువ న్మధురభాషిణః. ౩౫
ఇమేస్మ నరశార్దూల శాధి కిం కరవాణి తే,

శ్రీరామః

మానసాః కార్యజాలేషు సాహాయ్యం మే కరిష్యథ. ౩౬
గమ్యతా మితి తా నాహ యథేష్టం రఘునందనః,
ఏవ మస్త్వితి కాకుత్స్థ ముక్త్వా జగ్ముర్యథాగతం. ౩౭
తతస్తు రామః కాకుత్స్థః శాసనా ద్బ్రహ్మవాదినః,
లక్ష్మణాయచ తా న్సర్వా న్వరాస్త్రాన్ రఘునందనః, ౩౮
సంహారాంశ్చ స సంహృష్టః శ్రీమాం స్తస్మై న్యవేదయత్.
2అథ తౌ రాఘవౌ శ్రుత్వా వామనస్య మహాత్మనః, ౩౯
చారిత్రం గురుణా దిష్టం వైరోచని వదాన్యతాం,
శోణానదీం సముత్తీర్య పద్భి రేవ త్రయస్సుఖం. ౪౦
3*సిద్ధాశ్రమం గతా స్సర్వే సిద్ధచారణసేవితం, ౪౦½

*సిద్ధాశ్రమమితి ఏవసిద్ధాశ్రమం (Dheradan) ధేరానా

1. వాల్మీకి రా. ౨౯ స. 2. శివరా, 3. అధ్యాత్మరా. ౫ స.

౩౩–౩౩½. శ్రీరాముఁడు సంతసించి 'మంచిదే' అని చెప్పి యామంత్రములఁ బ్రతిగ్రహించెను. ఆయస్త్రాధిదేవతలు శ్రీరాము నుపాసించినవి.

౩౪–౩౫. ఆమంత్రాధిదేవతలు కొందఱు నిప్పువంటివారును, కొందఱు పొగవలెనుండువారును, కొందఱు చంద్రసూర్యులకు సరివచ్చువారును, నైయుందఱు చేమోడ్పులు ఘటించి శ్రీరామునిగూర్చి మధురవాక్యముల నిట్లు పలికిరి.

౩౬–౩౭. ఓ శ్రీరాముఁడా! ఇదిగో వచ్చియున్నాము. ఆజ్ఞాపింపుము. నీకేమి చేయవలయు నని మధురముగా పలుకఁగా 'ఓ దేవతలారా! మీరలు కార్యము కలుగునపుడు నేను తలఁచునపుడు వచ్చి సహాయము చేయుఁడు. ఇప్పుడు యథేచ్ఛఁ జనుడు' అని శ్రీరాముఁడు మంత్రాధిష్ఠాన దేవతలతోఁ జెప్పెను. 'అప్రకారమే యగుగాక' యని యథేష్టముగాఁ వారు జనిరి

౩౮–౩౮½. పిదప శ్రీరాముఁడు విశ్వామిత్రునియానతిచే లక్ష్మణునకు సమస్తమైన యస్త్రములను సంతసముతోఁ బ్రయోగోపసంహారములతో సహా చెప్పెను.

౩౯. పిమ్మట శ్రీరామలక్ష్మణులు మహాత్ముఁడగు వామనుని చరితమును, బలిచక్రవర్తియొక్క దాతృత్వమును విశ్వామిత్రునివలన వినిరి.

౪౦–౪౦½. అంతస్వల్పమైన జలములుగలిగి మంచి సైకతముతో దాటుటకు సులభమైయొప్పు శోణానదిని పాదములచేతనే మువ్వురును దాటి వారందరు సిద్ధచారణులతో సేవింపఁబడుచున్న సిద్ధాశ్రమమునొందిరి.

* సిద్ధాశ్రమమను శ్లోకవ్యాసము ఈసిద్ధాశ్రమము ధేరా (Dhera)

విశ్వామిత్రేణ సందిష్టా మునయ స్తన్నివాసినః. ౪౧
పూజాంచ మహతీం చక్రూ రామలక్ష్మణయో ర్ద్రుతం. ౪౧½
ఋషయ ఊచుః—
1అద్య ప్రభృతి షడ్రాత్రం రక్షతం రాఘవౌ యువాం. ౪౨
దీక్షాంగతో హ్యేష ముని ర్మౌనిత్వంచ గమిష్యతి,
తౌ తేషాం వచనం శృత్వా రాజపుత్రౌ యశస్వినౌ. ౪౩
అనిద్రౌ షడహోరాత్రం తపోవన మరక్షతాం. ౪౩½
ఉపాసాంచక్రతు ర్వీరౌ యత్తౌ పరమధన్వినౌ. ౪౪
అథకాలే గతే తస్మిన్ షష్ఠే ఽహని సమాగతే,
2మధ్యాహ్నే దదృశాతే తౌ రాక్షసౌ కామరూపిణౌ. ౪౫
మారీచశ్చ సుబాహుశ్చ వర్షంతౌ రుధిరాస్థినీ,
రామోపి ధను రాదాయ ద్వౌ బాణౌ సందధే సుధీః ౪౬
ఆకర్ణాంతం సమాకృష్య విససర్జ తయోః పృథక్. ౪౬½
తయో రేకస్తు మారీచం భ్రామయన్ శతయోజనం, ౪౭
పాతయామాస జలధౌ తదద్భుతమి వాఽభవత్. ౪౭½
3పరిభ్రష్టరత్నమకుటం పతితాసిఖేటం,
విసృస్తకేశ మభిత స్త్రస్త పాణిపాదం,

మక భాగీరథ్యుప నదీతీరే అర్థాత్ (gaya) గయాసమీపే (Baksar) బక్సర్ ఇతి నామ్నా ద్యాపి వ్యవహ్రియతే.

1. వాల్మీకి రా. 30 స. 2. అధ్యాత్మరా. ౫ స. 3. హనుమాద్రామాయణే

౪౧-౪౧½. ఆయాశ్రమవాసు లగు మహర్షులు విశ్వామిత్రునిచే నాజ్ఞాపితులై శ్రీరామలక్ష్మణులకు మహా త్తర మగు పూజలుచేసిరిట్లుపలికిరి.

౪౨-౪౩-౪౩½. 'ఓ శ్రీరామలక్ష్మణులారా! మీర లిది మొదలుకొని ఆరు రాత్రులీయజ్ఞము రక్షింపవలయును. ఈ విశ్వామిత్రమహాముని దీక్ష వహించి మౌనము నొందియున్నాడు. కావున నితఁడు మాటలాడఁడని మునులు చెప్పిరి. అంత శ్రీరామలక్ష్మణు లా మునులమాట విని యారు హోరాత్రములు నిద్రలేక తపోవనము రక్షింపు చుండిరి.

౪౪. పరాక్రమశాలు రగు శ్రీరామలక్ష్మణులు దృఢమగు ధనస్సులనా ధరించి సన్నద్ధులై యుండిరి.

౪౫-౪౬-౪౬½. అంత నైదుదినములు గడచి యాఱవదినము రాఁగానే కామరూపులగు మారీచసుబాహులను, రక్తవర్ష మును గురిపించుచున్న రాక్షసులను, మధ్యాహ్న కాలమునందు శ్రీరాముఁడు చూచెను. రాముఁడును ధనుస్సునుగ్రహించి రెండుబాణములను సంధించి యాకర్ణాంతము లాగి వారలమీఁదకు వేర్వేఱుగా విడిచెను.

౪౭-౪౭½. ఆబాణములలో నొకబాణము మారీచుని శతయోజనపర్యంతము త్రిప్పుచు దీసికొనిపోయి సముద్రమునందుఁ బడవైచెను. అది యాశ్చర్యమువలె నుండెను.

౪౮½. ఆరఘుకిశోరునిబాణము, జారిపోయిన కిరీటముగలవాడును, ఖడ్గమును పోగొట్టుకొనినవాడును విరియబోసికొనిన కేశములు గలవాడును

యను పేరుగల గంగానది ద్యుపనదియున్న ప్రాంతమున (Gaya) గయాసమీపమున (Baksar) బక్సరు నామముతో నిప్పుడు వ్యవహరింపఁబడుచున్నది.

మారీచ మభ్రమివ చండమరుద్వి ఘూర్ణ్య,
నిన్యే క్వచి ద్రఘుకి శోరశరః క్షణేన. ౪౮½
1ద్వితీయోఽగ్నిమయో బాణస్సుబాహుమజయత్క్షణాత్. ౪౯
అపరే లక్ష్మణే నాశు హతా స్తదనుయాయినః. ౪౯½
పుష్పైవై రాకిర న్దేవా రాఘవం సహలక్ష్మణం. ౫౦
దేవదుందుభయో నేదు స్తుష్టువు స్సిద్ధచారణాః. ౫౦½

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే బాలకాండే
పంచదశ స్సర్గః.

షోడశ స్సర్గః,

2సహత్వా రాక్షసా న్సర్వాన్ యజ్ఞఘ్నా న్రఘునందనః,
ఋషిభిః పూజిత స్తత్ర యథేంద్రో విజయీ పురా. ౧

3విశ్వామిత్రస్తు సంపూజ్య పూజార్హం రఘునందనం.
అంకే నివేశ్య చాలింగ్య భక్త్యా బాష్పాకులేక్షణః, ౨
భోజయిత్వా సహభ్రాత్రా రామం పక్వఫలాదిభిః.
పురాణవాక్యై ర్మధురైర్నినాయ దివసత్రయం. 3

1. హనుమద్రామాయణే 2. వాల్మీకి రా. 30 స.
4. అధ్యాత్మరా. ౫ స.

కాళ్ళుచేతులిటునటు చాచినవాడును. అయిన మారీచుడను మేఘమును, ప్రచండవాతమువలె దూరముగా నబ్ధిలోబడవేసెను.

౪౯-౪౯½. అగ్నిమయమగు రెండవబాణము సుబాహుని క్షణములో భస్మముజేసెను. వారిననుసరించివచ్చిన రాక్షసులందరు వెంటనే లక్ష్మణునిచేఁ జంపఁబడిరి.

౫౦-౫౦½. అంత దేవతలు శ్రీరామలక్ష్మణులమీదఁ బుష్పవర్షమును గురిపించిరి. దేవదుందుభులు మ్రోగినవి. సిద్ధచారణులు స్తవముచేసిరి.

అని ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమున
పదునైదవ సర్గము.

పదునాఱవ సర్గము.

౧. ఇట్లు యాగమునకు విఘ్నముగావించునట్టి రాక్షసులందఱను జంపిన శ్రీరాముని, మహర్షులు పూర్వమసురుల జయించినపుడు దేవేంద్రుని బూజించినట్లు బూజించిరి.

౨-3. విశ్వామిత్రుఁడు పూజార్హుఁడగు శ్రీరాముని బూజించి తొడయం దుంచుకొని యాలింగనముచేసుకొని యానందబాష్పములను విడుచుచు లక్ష్మణునితోఁగూడ శ్రీరాముని బక్వఫలాదులచే భుజింపజేసి మధురమైన పురాణవాక్యములచే మూఁడుదినములు గడపెను.

అత్రాంతరే జనకరాజవిసృష్టపత్ర మాలోక్య కౌశికముని ర్వచ
నం బభాషే, సీతాస్వయంవర మహామహోత్సవశంభుచాప
ద్రష్టుం వ్రజామ ఇతి తామపి వర్ణయన్ సః. ౪

మధ్యం విష్ణుపదం కుచౌ శివపదం వక్త్రం విధాతుః పదం
ధమ్మిల్ల స్సుమనఃపదం ప్రవిలస త్కాంచీ నితంబస్థలీ,
వాణీచే న్మధురా ఽధరో ఽరుణధర శ్శ్రీరంగభూమి ర్వపుః
తస్యాః కింకథయామి పుణ్యచరితం సేవ్యా సదా నిర్జరైః. ౫

1ఏవముక్త్వా మునివరః ప్రస్థాన మకరో త్తదా.
ఉత్తరాంది శ మాశ్రిత్య ప్రస్థాతు ముపచక్రమే. ౬
తం ప్రయాంతం మునివర మన్వయాద నుసారిణాం.
శకటీశతమాత్రం తు ప్రాయేణ బ్రహ్మవాదినాం. ౭
తేగత్వా దూర మధ్వానం లంబమానే దివాకరే.
*వాసం చక్రు ర్మునిగణా శ్శోణాకూలే సమాహితాః, ౮
2ఉపాస్య రాత్రిశేషం తు శోణాకూలే మహర్షిభిః.
(ప్రభాతే తాం సము త్తీర్య పాదచారేణ వై సుఖం,) ౯
గత్వా తే దూర మధ్వానం గతే ఽర్ధదివసే తదా,
జాహ్నవీం సరితాం శ్రేష్ఠాం దదృశు ర్మునిసేవితాం. ౧౦

*శోణేతి - శోణా నామ కాచిన్నదీ మగధదేశస్య పశ్చిమా సీమా. సేదానీం సోన్ ఇతి (Sone) వ్యవహ్రియతే.

1. శివరామాయణం. 2. వాల్మీకి రా. ౩౧ స.

౪. ఇంతలో జనకమహారాజుచేఁ బంపఁబడిన శుభలేఖను విశ్వామిత్రుఁడు చూచి సీతాస్వయంవరమహోత్సవమును ధనుర్భంగమును జూచుటకు వెళ్ళుద మని యా శ్రీరామలక్ష్మణులతోఁ జెప్పి యా సీత నిట్లు వర్ణింపఁదొడఁగెను.

౫. నడుము విష్ణుపదము (ఆకాశము), పాలిండ్లు శివపదములు (పర్వతములు), ముఖము బ్రహ్మపదము (పద్మము), కేశపాశము దేవతాపదము (పుష్పములకు స్థానము), నితంబము, కాంచి (కుచ్చెళ్లచేఁ బ్రకాశించునది), వాక్కు మధురాపురి (మాధుర్యముగలది), అధరము అరుణగిరి (ఎఱ్ఱనిది), శరీరము శ్రీరంగము (శోభకు రంగస్థలము) ఈమెపుణ్యచరిత మేమని చెప్పుదును? ఈమె దేవతలచే నెల్లప్పుడు సేవింపఁదగినది.

౬. ఈప్రకారము చెప్పి మహర్షి యుత్తరదిక్కునుగూర్చి ప్రయాణ మయ్యెను.

౭. ఆ వెళ్ళుచున్న విశ్వామిత్రు ననుసరించి బ్రహ్మవాదు లగు మహర్షులందఱు నూఱు శకటములమీఁద నగ్నుల నుంచుకొని బయలుదేరిరి.

౮. *వారు దూరప్రయాణముచేసి సూర్యుఁడు పశ్చిమదిక్కును బొందుసరికి శోణానదీకూలమునకుఁ జేరి యచట నివాసముచేసిరి.

౯–౧౦. ఆరాత్రి యంతయు నచట మహర్షులతో నివసించి సుప్రభాత మైన పిదప పాదగతిచేత నే శోణానదిని దాటి వారందరు నచటినుండి బయలుదేరి మధ్యాహ్నమగుసరికి మహర్షి సేవిత మగు నదీశ్రేష్ఠమగు గంగానదిని జూచిరి.

* శోణయను నొకనది మగధదేశమునకుఁ బడమటియెల్లగానున్నది- అదియే యిప్పుడు (Sone) సోన్ అని వ్యవహరింపఁబడుచున్నది.

అథ తత్ర తదా రామో విశ్వామిత్ర మథాబ్రవీత్,
భగవన్ శ్రోతు మిచ్ఛామి గంగాం త్రిపథగాం నదీం. ౧౧
[1]తథా బ్రువతి కాకుత్స్థే విశ్వామిత్ర స్తపోధనః,
నిఖిలేన కథాం సర్వా మృషిమధ్యే న్యవేదయత్. ౧౨
[2]*భగీరథ ప్రార్థితా సా వియద్గంగా బ్రవీ దిదం. ౧౨౹
వేగస్తు మమ దుర్ధార్యం పతంత్యా గగనా న్నృప, ౧౩
నక్షమ స్త్రిషులోకేషు కశ్చిద్ధర్తుం న సంశయః.
అన్యత్ర విబుధశ్రేష్ఠా న్నీలకంఠా న్మహేశ్వరాత్, ౧౪
ఇత్యుక్త స్సోపి దేవేశం స్తుత్వా వర మవాప్తవాన్. ౧౪౹
[3]*సా తస్మిన్ పతితా పుణ్యా పుణ్యే రుద్రస్య మూర్ధని ౧౫
హిమవత్ప్రతిమే రామ! జటామండల గహ్వరే. ౧౫౹

---

*భగీరథేతి అస్మిన్నర్థే వాల్మీకిరామాయణే 43 సర్గేఽపి భగీరథంప్రతి బ్రహ్మణో వచనం ॥శ్లో॥ గంగాయాః పతనం రాజన్ పృథివీ న సహిష్యతి తాం వై ధారయితుం రాజన్ నాన్యం పశ్యామి శూలినః ఇతి॥

*సేత్యాది శ్లోకచతుష్టయ స్యార్థః అనేన "పుణ్యే రుద్రస్య మూర్ధని" శివే శివశిరస్యుత "ఇత్యాది"వచనాగత పుణ్యా భవాంగ సంబంధేన భవాంగపతితం అతీవ పవిత్రం బాహ్యాంతర

---

1. వాల్మీకి రా. ౩౫ స. 2. వాల్మీకి. ౩౬ స. 3. మహాభారతే.

౧౧ అనంతరము శ్రీరామచంద్రమూర్తి విశ్వామిత్రునిఁజూచి ఓవిశ్వామిత్రుఁడా! గంగానదీమాహాత్మ్యమును వినఁదలఁచితినిగానఁ జెప్పవలెనని యడిగెను

౧౨ శ్రీరామచంద్రుఁడిట్లు గంగామాహాత్మ్యము నడుగఁగా తపోధనుఁడగు విశ్వామిత్రుఁడు గంగయొక్క వృత్తాంతమునంతయును మహర్షి మధ్యమునఁ దెలియఁజేసెను.

౧౨౹ మొదలు ౧౪౹వరకు *భగీరథునిచేఁ బ్రార్థింపఁబడిన యాకాశగంగానది యిట్లు పలికెను. ఓరాజా! ఆకాశమునుండి భూమిపైఁబడుచున్న నాప్రవాహవేగము దుర్ధార్యము. ముల్లోకములయందు నాప్రవాహవేగమును ధరించువాఁడు లేఁడు. దేవదేవుఁడగు నీలకంఠుఁడొక్కఁడే సమర్థుఁడు. అని ఈవిధముగా నామందాకిని పలుకఁగా నాభగీరథుఁడు పరమేశ్వరునిఁ బ్రార్థించి గంగను ధరించెదనని వరమునుఁ బొందెను.

౧౫-౧౫౹ †పుణ్యయగు నాగంగానది పవిత్రమగు పరమేశ్వరుని శిరంబున నుండు హిమవత్సదృశమైన జటామండలగహ్వరమునఁ బడెను.

---

*భగీరథయను శ్లోకవ్యాఖ్యానము.- ఈ యర్థమున వాల్మీకి రామాయణమున 43 వ సర్గమందును భగీరథునిఁజూచి బ్రహ్మవాక్యము. "ఓ రాజా! గంగాపతనమును భూమి సహింపఁజాలదు. ఆగంగను ధరింపఁజేయుటకు శివుఁడు తప్పనితరులు సమర్థులు కారు అనియున్నది.

† సాతస్మిన్ అను నాల్గు శ్లోకములవ్యాఖ్యానము. పుణ్యే రుద్రస్య మూర్ధని "శివే శివశిరస్యుత" ఇత్యాదివచనములచే మంగళకర మగు శివుని శిరస్సంబంధముచే మిక్కిలి పవిత్రమయ్యెననియు, బాహ్యాభ్యంతర శోధకమయ్యె

శోధకమితి బుద్ధ్వాఽనవరతం స్వర్ధునీ మవగాహమానా దేవా అపి భూమిష్ఠ భాగిరథీ స్నానకృత్యం ప్రతి పాద్యతే పస్పృశురి త్యనేన. పస్పృశుః = సస్ను రిత్యర్థః. భూమిగతా స్వపస్స్వచ మ్య పవిత్రీయతో భవతి ఇత్యాపస్తంబ వచనాత్ భూసంబన్ధేన భాగీరథ్యా స్నానపానాది యోగ్యత్వ ముక్తం భవతి.

అత్ర కేచన "తచ్ఛంకర శిరో భ్రష్టం భ్రష్టం భూమి తలే పునః ఇత్యాది శ్లోకస్థభవాంగ పతితమితి పదస్య వ్యాఖ్యా నావసరే భవాంగపతి తత్వా త్పవిత్రం అతఏవపస్పృశుః నతు సస్నుః ఇతి, భవాంగా త్పతితం తథాపి విష్ణుపాదోద్భూత త్వాత్ పవిత్రమితివా. "నదీవేగేన శుధ్యతీ"తి న్యాయాత్ భవసంపర్క విగమే పవిత్రమితి వా, పస్పృశుః ఇతి, వాఇతి, వ్యాచఖ్యుః.

తదసత్. తత్పూర్వం భగీరథంప్రతి బ్రహ్మణోవచనం "ఇయం హైమవతీ గంగా జ్యేష్ఠా హిమవత స్సుతా, తాంవై ధారయితుం శక్తో హర స్తత్రనియుజ్యతాం. గంగాయాః పత నంరాజన్ పృథివీ న సహిష్యతి, తాంవై ధారయితుం వీర నాన్యం పశ్యామి శూలినః. ఇతి శివస్యైవ గంగావేగ ధారణ యోగ్యత్వం నాన్యేషా మిత్యుక్తత్వాత్ "ఆకాశా దపతద్రా మ శివే శివ శిరస్యుత"ఇతి, సా తస్మిన్ పతితా పుణ్యా పుణ్యే రుద్రస్యమూర్ధని" ఇతిచ, వాక్యద్వయేన శివేపుణ్యే, ఇతి శివ

ననియు, తెలిసికొని యెల్లప్పుడాకాశ గంగా స్నానముచేయు దేవతలున్నైతము భూమియందుండు గంగా స్నానము చేయుట ప్రతిపాదింపఁబడుచున్నది. పస్పృశుః=స్నానముచేసిరి. అని యర్థము. "భూమియందు ప్రవహించు చున్న గంగయందాచమనీయము చేయవలయును. అట్లొనర్చిన ప్రయతుఁ డగుచున్నాఁడు" అని యాపస్తంబుని వాక్యమువనుసరించి గంగానది భూమి యందుఁ బ్రవహించుటచే స్నానపానాది యోగ్యయని చెప్పబడినది.

ఈవిషయమున "తచ్ఛంకరశిరోభ్రష్టం అను శ్లోకమునఁగల భవాంగ పతితం" అను పదమునకు వ్యాఖ్యానముచేయుచు, నీశ్వరుని సంబంధముగలిగి నను, పవిత్రము. కనుకనే వారాగంగను స్పృశించిరి. కాని స్నానముచేయ చేయలేదు అనియు, ఈశ్వరశరీర సంపర్కముచే పతితమైనను నాగంగా జలము విష్ణుపాదమునుండి పుట్టినదగుటచేఁ బవిత్రమైనది. అనియును, నది, వేగముచే శుద్ధమగుచున్నది" అను న్యాయముచే భవసంపర్కము గలిగి నను పవిత్రమైనదనికాని, చెప్పవచ్చునని వ్యాఖ్యానముచేసిరి.

అట్లు వ్యాఖ్యానముచేయుట న్యాయముకాదు. అంతకుమున్నే భగీ రథునిఁగూర్చి బ్రహ్మయిట్లు వచియించెను. "ఈగంగానది హిమవంతుని పెద్ద కూతురు. ఆమెయొక్క వేగమునుధరించుటకు శివుడొక్కడేయడే సమర్థుఁడు. ఆశివునిఁ బ్రార్థింపుము. ఈగంగావతరణము భూమిసహింపజాలదు. కావ నోరాజా! గంగనుధరించుటకీశ్వరుండొకరుండే సమర్థుండు, తదితరులు సమర్థు లుకానేరరు." అని యీవిధముగ గంగానదీవేగధారణ సామర్థ్యము ఇతరులకు లేదనియు, నీశ్వరునకేగలదనియుఁ జెప్పియున్నాడు. ఇట్లుచెప్పుటచేతను, ఆకాశంబునుండి పవిత్రమగు శంభునిశిరంబునందు గంగపడినది" ఇత్యాద్యర్థ క శ్లోకమునందు శివంబగు శివశిరంబునని శివపదవిశేషణముచేయుటచేతను,

తచ్ఛంకర శిరోభ్రష్టం భ్రష్టం భూమితలే పునః, ౧౬
వ్యరోచత తదా తోయం నిర్మలం గత కల్మషం. ౧౬½

శిరసః విశేషణాదానాత్. గంగా జటామండలతః నిర్గత్య మహ త్కా "తత్రైవా బంధ్రమద్దేవి సంవత్సరగణాన్ బహూన్," ఇతి తత్రైవ స్థితాయాం గంగాయాం భూపతన మిచ్ఛ ద్భగీరథః పునరపి శివం సంప్రార్థ్య గంగాం భువమానీతవానితి ప్రతిపాదనాత్ తాదృశ శివాంగసంబాధా ద్గంగాయామపి పతితత్వం (అపావనత్వం) న కథమపి సంభవతి. కించ తద్వైపరీత్యేన శివాంగ సంబన్ధాదేవ భూపతితాయా అపి గంగాయాః పావనత్వమపి తత్త్రైవ ప్రతిపాదితం తథాహి "తచ్ఛంకర శిరోభ్రష్టం భ్రష్టం భూమితలే పునః వ్యరోచత తదా తోయం నిర్మలం గతకల్మషం" ఇతి.

అపిచ అత్రత్య పస్పృశు రితి పదస్య న కేవలం స్పర్శన మాత్రార్థకత్వం యుక్తం తత్సమనంతరశ్లోకే "కృత్వా తత్రాభిషేకంతే బభూవు ర్గతకల్మషాః" ఇతి వక్ష్యమాణత్వాత్ మహేశ్వర తీర్థేన పస్పృశుఃసస్నురిత్యర్థః ఇతి వ్యాఖ్యానమేవ సమంజసం. ఇతి. అపిచ "పాతస్య పతితా పుణ్యా పుణ్యే రుద్రస్య మూర్ధని" ఇత్యత్ర అపుణ్యేఇతిపదచ్ఛేదే తు, అపుణ్యా ఇత్యపిచ్ఛేదస్సాత్, తస్మాత్పుణ్యే రుద్రస్య మూర్ధనీత్య త్రపుణ్యే రుద్రస్య మూర్ధనీతి యుక్తః,

౧౬-౧౬½ పిమ్మట నాగంగావక్రి జలము శివుని జటా జూటమునుండి యొకటు తరువాత భూమియందుఁబడి మలినములేనిదియై పావనము చేయునదియై ప్రకాశించెను.

వైవాదమప్రస్తుతము. మఱియు "గంగానది శివజటాజూటమునబడి యుంగుండి బయలుఁ వెడల నేరక "అందేచాలా కాలము గిరగిర తిరుగుచుండెను" అని యచ్చోటు నేయున్న గంగ భూమియందుఁ బ్రవహించవలయునని కోరుచున్న భగీరథుఁడు మరల శివుని బ్రార్థించి యతని యనుగ్రహముచే భూలోకమునకు దెచ్చెను. అనియుండుటచేత నట్టిపనమపవిత్రదగు పరమేశ్వరుని యొక్క సంబంధముచే గంగయపవిత్రురాలగు టెట్లో తెలియకున్నది. మరియు వారి వాదమునకు విరుద్ధముగా భవాంగసంబంధముచే భూపతితయగు గంగకు పావనత్వమానైతము ప్రతిపాదింపబడియున్నది. "తచ్ఛంకరశిరోభ్రష్టం" అను శ్లోకమున 'పావనం గతకల్మషం' అని గంగాజలమునకు విశేషణము.

మఱియు నీశ్లోకమున పస్పృశుః=స్పృశించిరి. (తాకిరి) యనుట న్యాయముకాదు. తరువాతి శ్లోకమున "ఆగంగయందు స్నానమాడి పాపములు లేనివారైరి" అనియున్నది. మాహేశ్వరతీర్థులనువారు పస్పృశుః స్నానము చేసిరి అనియర్థమువ్రాసిరి. వారివ్యాఖ్యానము నైకారణములచే సమంజసమని తోచెడిని. మఱియు "పాతస్యపతితా పుణ్యా పుణ్యే రుద్రస్య మూర్ధని" అను శ్లోకమునందు అపుణ్యే అనిపదవిభాగముచేయవచ్చునని కొందరుచెప్పిరి. "అపుణ్యా" యనియు పదవిభాగముచేయవచ్చును కదా? కావున "పుణ్యే రుద్రస్యమూర్ధని" అనిచో పుణ్యేయని పదవిభాగముచేయుట న్యాయము.

తతో దేవా స్స గంధర్వా వసుధాతల వాసినః, ౧౭
భవాంగ పతితం తోయం పవిత్రమితి పస్ప్రృశుః. ౧౭½
ముముదే ముదితో లోక స్తేనతోయేన భాస్వతా, ౧౮
కృతాభిషేకో గంగాయాం బభూవ విగతక్లమః. ౧౮½
శాపా త్ప్రపతితా యే చ గగనా ద్వసుధాతలం, ౧౯
కృత్వ తత్రాభిషేకం తే బభూవు ర్గత కల్మషాః,
పున రాకాశ మావిశ్య స్వాన్ లోకాన్ ప్రతిపేదిరే. ౨౦
* జహ్నుముక్తాం స మాదాయ జహ్నవీం స భగీరథః.
పిత్యా న్సర్పిత స్తోయా న్పాతాళస్థాన్ రఘూత్తమ, ౨౧
భాగీరథీతి విఖ్యాతా గంగా సాగర గామినీ.
ఇత్యుక్త్వాన్ కౌశికస్తు గంగావతరణం శుభం. ౨౨

---

*జహ్నుముక్తామితి- శ్లో॥ పాపం కర్మకృతం కించి ద్యది తస్మిన్న దృశ్యతే, నృపతే తస్య పుత్రేషు పౌత్రేష్వపి చ నప్తృషు” ఇతి మహాభారత శాన్తిపర్వస్థ ౧౩౯ అధ్యాయ శ్లోకోక్త రీత్యా స్వపూర్వైః కృతంపాపం పుత్ర పౌత్ర నప్త్రాది పరంపరాయా అపి సంభవతీతి స్తచ్ఛాంతి స్తద్వంశీయై,రవశ్యంకరణీయేతి సిధ్యతి ఆచేన వచనేనైవ స్వవంశ్యేన కేనాపి గంగాస్నానతర్పణాదికం కృతం చే త్తద్వంశీయానాం సర్వేషామప్యుత్తమలోక ప్రాప్తిరితి సూచితం భవతి తదైవోక్తం భీష్మేన అనుశాసనికే

౧౭-౧౭½. అంగంగ పవిత్రమైనది యని భూలోకమున నివసించునట్టి దేవతలు ఋషులు, గంధర్వులు, శివుని జటాజూటమునుండి భూమిమీదపడిన నాజలమునందు స్నానముచేసిరి.

౧౮-౧౮½. ప్రకాశించుచున్న నాగంగాజలము లభించుటచే, లోకము మిక్కిలి సంతసించి, గంగాజలమునందు స్నానముచేసి పాపమును బోగొట్టి కొనిసుఖముండిరి,

౧౯-౨౦. శాపగ్రస్తులై యాకసమునుండి భూలోకమున భ్రష్టులైనవారు గంగా జలములచేనభిషిక్తులై నిరస్త సమస్త పాపములుగలవారై మరల నాకసమునకుఁబోయి తమతమ లోకముల ప్రవేశించిరి.

౨౧-౨౨ * జహ్ను మహర్షిచే విడువఁబడిన జాహ్నవిచే నాభగీరథుఁడు పాతాళలోకమునన్న తమ పితరులఁ దృప్తులనుగఁజేసెను. భగీరథునిచే భూలోకమునకుఁ దేఁబడినదికాన భాగీరథియని ప్రసిద్ధమైనది. ఈ గంగానది హిమవంతమునుండి బయలుదేరి సముద్రమున గలయుచున్నది. అని విశ్వామిత్రుఁడు శ్రీరామునకు గంగావతరణమును వివరించెను.

“*జహ్నుముక్తాం” అను శ్లోక తాత్పర్యము “ఒక్కరుఁడు పాపము చేసిన యెడల నాపాపము వానియందుఁ బ్రతిఫలింపకపోయినను వాని పుత్రులయందైనను బౌత్రులయందైనను, లేక ప్రపౌత్రుల పుత్రులయందైనను ఫలించును.” అని మహాభారతమునందు శాంతిపర్వమున ౧౩౯ అధ్యాయమునఁ గలదు. ఈ విధముగా తమ వారు చేసిన పాపము వారివంశపరం పరగా సంభవింపబడుచున్నది. కావున నాపాపమునుఁ బోగొట్టుకొనుటకుఁ బ్రయత్నించవలయును. ఇట్లనుటచే తమవంశములోని వారెవ్వరైనను గంగయందు స్నానముచేసి తర్పణాదికముచేసిన యెడల నావంశీయులకెల్లలకు నుత్తమ లోకములు లభింపఁగలవు. అని సూచింపఁబడినది.
భారతమున నను శాసనికపర్వమున, ధర్మరాజునుఁగూర్చి భీష్ముఁడు చెప్పు

సర్గ

1తస్య సా శర్వరీ సర్వా సహసౌమిత్రిణా తదా.
జగామ చింతయానస్య విశ్వామిత్రకథాం శుభాం. ౨౩
తతః ప్రభాతే విమలే విశ్వామిత్రం మహామునిం.
ఉవాచ రాఘవో వాక్యం కృతాహ్నిక మరిందమం. ౨౪
సారేషా హి సుఖా స్తీర్ణా ఋషీణాం పుణ్యకర్మణాం.
తరామ సరితాం శ్రేష్ఠాం పుణ్యాం త్రిపథగాం నదీం. ౨౫
తస్య తద్వచనం శ్రుత్వా రాఘవస్య మహాత్మనః.
సంతారం కారయామాస సర్షిసంఘ స్సరాఘవః. ౨౬
2ఉత్తరం తీర మాసాద్య సంపూజ్య ర్షి గణం తదా.
గంగాకూలే నివిష్టాస్తే విశాలాం దదృశుః పురీం, ౨౭
3విశాలాపుర మాహాత్మ్య ముక్త్వా న్కౌశిక స్తదా. ౨౭½
తతః పరమసత్కారం సుమతేః ప్రాప్య రాఘవౌ, ౨౮
స్థిత్వా తత్ర నిశా మేకాం జగ్మతుః గండకీం తతః. ౨౮½
గౌతమాశ్రమ మాసాద్య దృష్ట్వా రామోఽబ్రవీన్మునిం. ౨౯

ధర్మరాజం ప్రతి ॥శ్లో॥"దర్శనా త్స్పర్శనాత్పానా త్తథా గంగేతి కీర్తనాత్ పునాత్యపుణ్యా న్పురుషాం చ్ఛతశో థ సహస్రశః" ఇత్యాదినా.

1. వాల్మీకి రామాయణే ౪౩ స. 2. వాల్మీకి ౪౫ స.
3. దేవీరామాయణే॥

౨౩ ఇట్లు విశ్వామిత్రప్రోక్తమగు శుభప్రదమైన కథలను వాలోచించుచుండఁగనే శ్రీరామలక్ష్మణులకు వారాత్రి గడచెను.

౨౪. పిమ్మట నిర్మలమగు ప్రభాతకాలమున విశ్వామిత్రుఁడు ప్రాతస్సంధ్యాది కాల్యకృత్యములనుఁ జేసుకొనియుండ శ్రీరాముడామునిచెంతఁజేరి వినయముతో నిట్లనియె.

౨౫. ఓ మునిపుంగవా! పుణ్యాత్ములగు మహర్షులయొక్క నావయొకటి సుఖకరాస్తీర్ణములు కలిగియున్నది. మూఁడుమార్గములఁగఁ బ్రవహించు నీ నదీశ్రేష్ఠమగు గంగానదినిఁ దరింతుముగాక యనెను.

౨౬. మహాత్ముఁడగు రాఘవుని వచనములాలించి రాఘవుని వెంటనిడుకొని ఋషిసంఘసమేతుఁడై విశ్వామిత్రుఁడు గంగా సంతారమునుఁ గావించెను.

౨౭. గంగానదియొక్క ఉత్తరతీరమునుఁజేరి ఋషిసమూహములనుఁబూజించి గంగాతీరముననున్నవారై శ్రీరామలక్ష్మణులు విశాలానగరమునుఁ జూచిరి.

౨౭½. ఆసమయమున విశ్వామిత్రుఁడు విశాలనగరమహాత్మ్యమునుఁ శ్రీరామలక్ష్మణులకుఁజెప్పెను.

౨౮-౨౮½. పిమ్మట వారానగరమునకుఁబోయి యచ్చటనుండు సుమతియను రాజుచేఁ బూజింపఁబడినవారై యారాత్రియంతయు నచ్చటనే యుండి మఱునాడు ప్రాతఃకాలమున గండకీనదికిఁ బోయిరి.

౨౯. గౌతమాశ్రమమును బొంది శ్రీరాముఁడు విశ్వామిత్రమహర్షితో నివ్విధమునఁ బలికెను.

చున్నాఁడు. "గంగానదినిఁ జూచినను. స్పృశించినను, పానముఁజేసినను గంగగంగ యని పలుమారు తలంచుటవలనను పాపముఁజేసినవారిని నూరుల కొలంది పవిత్రులనుఁగాఁజేయును.

కస్యైతదాశ్రమపదం భాతి భాస్వ చ్ఛుభం మహత్,
పత్రపుష్పఫలై ర్యుక్తం జంతుభిః పరివర్జితం. ౩౦
ఇతి రామవచ శ్శ్రుత్వా ముని ర్వాక్య మథాబ్రవీత్. ౩౦౪

విశ్వామిత్ర ఉవాచ:—

1*బ్రహ్మణా నిర్మితా హల్యా ద్విముఖీ గోః పరిక్రమాత్, ౩౧
దత్తా పురా గౌతమాయ విసృజ్యేంద్రాదికాన్ సురాన్. ౩౧౪

*బ్రహ్మణేతి-వాల్మీకిరామాయణే ఉత్తరకాండే ౩౦ సర్గే ఇంద్రబ్రహ్మసంవాదే శ్లో। హలం నామేహ వైరూప్యం హల్యం తత్ప్రభవం భవేత్ అహల్యేతి మయా శక్ర తస్యా నామ ప్రవర్తిత- మితి స్మరణాదతీవ రూపవతీతి జ్ఞేయం.

తైత్తిరీయారణ్యక ప్రథమ ప్రశ్న ౨౨ అనువాకాష్టమ మన్త్రస్థ "గౌరావస్కందిన్నహల్యాయై జార" ఇతి వాక్యస్య భాష్యేఽపి అహల్యానామ గౌతమస్య భార్యా తస్యా ఇంద్రో జార ఇతి పురాణే ప్రసిద్ధం ఇత్యస్తి.

అపిచాహల్యా గౌతమచరితం శివ బ్రహ్మ రామాయణాదిష్వే వముక్తం "ఏకదా దేవేంద్రో బ్రహ్మాణం ప్రతి భవ

1. ఆనందరా. సారకాం. 3 స.

౩౦. ఓవిశ్వామిత్రా! పత్రములతోఁ బుష్పములతో ఫలములతోఁ గూడి నదియు. జంతురహితమైనదియు నగు ప్రకాశమానమైన యీ యాశ్రమ మెవ్వరిది యని యడిగెను.

౩౦-౪. ఇట్లు శ్రీరాముఁ డడుగఁగా నావాక్యమును విని విశ్వామిత్రుఁ డిట్లహల్యావృత్తాంతమునుఁ జెప్పెను.

౩౧-౩౧౪. విశ్వామిత్రుఁడు చెప్పుచున్నాఁడు. బ్రహ్మదేవుఁడు లోకోత్తర సౌందర్యవతి యగు * అహల్య యను కన్యను సృజించి యెవఁడు ముందుగా భూప్రదక్షిణముఁ జేసి వచ్చునో వాని కిచ్చెదనని యతఁడు చెప్పఁగా నింద్రాదులందఱు భూప్రదక్షిణమునకై వెడలిరి. అట్టి సమయమున గోప్రదక్షిణముచేసిన భూప్రదక్షిణము చేసిన ఫలము గలుగునని యున్నందున నుభయతోముఖి గోప్రదక్షిణము చేసి వచ్చిన గౌతమమహర్షికి ఇంద్రాదిదేవతల నందరను విడిచి ముందుగా నహల్యనిచ్చి వివాహము చేసెను.

*అహల్య యను నామమునకు వ్యాఖ్యానము- వాల్మీకిరామాయణము లోనుత్తరకాండమందు ౩౦ సర్గలో ఇంద్రబ్రహ్మ సంవాదసందర్భమున- హల మన విరూప మనియు, తద్భవమే హల్య మనియు విరూపాంశమేమాత్రము లేనిదౌటచేత నహల్య యని నే నామెకుఁ బేరిడితినని- గావున నహల్య మిక్కిలి రూపవతి యని తెలియవలెను. తైత్తిరీయారణ్యకమునఁ బ్రథమ ప్రశ్నమున ౨౨ అనువాకమున నెనిమిదవ మంత్రము. "గౌరావస్కందిన్నహల్యాయైజార" యను మంత్రమునకు భాష్యమునందిట్లుఁగలదు. అహల్య యను నామె గౌతముని భార్య. ఆయమకిందుఁడు జారుఁడు. అని పురాణములయందుఁ బ్రసిద్ధము అనియున్నది.

మఱియు గౌతముని చరిత్రము శివరామాయణమునందును, బ్రహ్మరామాయణమందును యిట్లుగలదు. ఒకప్పుడు దేవేంద్రుఁడు బ్రహ్మసభకేగి బ్రహ్మతో నిట్లనియె. తమసృష్టియం దొక్కర్తుకయైనను

త్సృష్ట్యాం సర్వాంగసుందరీ వనితా నాస్తీతి, యత్కించిన్మనసినిధాయా వోచత్. తచ్ఛ్రుత్వా స్రష్టాఽహల్యాం సర్వాంగసుందరీ మసృజత్. తాం దృష్ట్వా సర్వేఽపి దేవావవృణిరే. అపి చ స్వంస్వం ప్రతాపాదికము ద్ఘోషయన్తః స్వ స్వైవ్సా దేయేతి బ్రహ్మాణం నిర్బబన్ధుః. బ్రహ్మాపి క్షణమాలోచ్య ఫాల్గుణశుక్ల పూర్ణిమాయాం సంగవకాలే ప్రస్థాయ భువం ప్రదక్షిణీకృత్యయ్యే పునః శీఘ్రం మాం ప్రత్యాగమిష్యన్తి తేభ్య ఏవేనాం దాస్యామిత్య వోచత్. దేవా అపి తథేత్యుక్త్వా గృహంగత్వా తన్ముహూర్తం ప్రతీక్షాం చక్రుః. ఏతస్మిన్నంతరే దేవర్షి ర్నారదో లోకాన్ పర్యటన్ పితృలోక మాగత్య పితృభిరేవం సంబోధితవాన్. హేభగవ న్నస్మద్వంశీయో గౌతమాఖ్యో బ్రహ్మర్షిరవివాహిత ఆస్తే. తేన వయమధః పతిష్యామః. తస్మాద్భవాంస్తంవివాహాయ ప్రేరయిత్వాస్మానుద్ధరత్వితి. తతో నారదో గౌతమం ప్రాప్య సర్వం నివేదితవాన్, సతు సత్కుల సంజాతా సర్వాంగసుందరీ నాస్తీతి ఏవాహ మేవమస్మి, అస్త్యేవ మమాపి వివాహవాంఛేత్యుక్తవాన్ నారదస్తత్సర్వ మహల్యావృత్తముక్త్వా దేవైస్సాకం భవానపి భువం ప్రదక్షిణీకర్తుం యతతామిత్య వోచత్. గౌతమోపి తథా ప్రస్థితే సతి, నారదో గౌతమతపస్సాద్విముఖీం గాం ప్రకల్ప్య తేన ప్రదక్షిణత్రయం కారయిత్వా సర్వేభ్యోపి ప్రథమతః బ్రహ్మాణే తత్సర్వం న్యవేదయదాత్మ సాక్షి

సర్వాంగసుందరియగు వనితలేదు. అని మనంబున నెద్దియో యాయుంచుకొని పలికెను. ఆమాటనువిని బ్రహ్మ సర్వాంగసుందరియగు నహల్యయను వనితారత్నమును సృజియించెను. ఆకన్నియనుఁజూచి దేవతలందరు వరించిరి. మరియు తమతమ పౌరుషాదులను వెల్లడించి యాకన్నియనుఁ దమకిమ్మని ప్రార్థించిరి. కాని బ్రహ్మ క్షణమాలోచించి ఫాల్గుణ శుక్ల పూర్ణిమయందు సంగవకాలమున బయలుదేరి భూప్రదక్షిణముచేసి యెవ్వడు ముందుగావచ్చునో వానికి నాకన్నియనిత్తు ననెను. దేవతలందరట్లేయని తమతమ గృహంబులకేగి యాముహూర్తమునుఁ బ్రతీక్షించుచుండిరి. ఇంతలో దేవర్షియగు నారదుఁడు లోకములఁదిరుగుచుఁ బితృలోకమునకేగి యచ్చట పితరులచే నిట్లుఁ బ్రార్థింపఁబడెను. ఓభగవంతుఁడా! మావంశమున గౌతముఁడను బ్రహ్మర్షి గలడు. అతఁడు వివాహమునొల్లక బ్రహ్మచారియై యున్నవాఁడు- వానివలన మేమందర మధఃపతితులము గావలసియున్నారము, కావున నోదేవా? గౌతముఁడు వివాహమాడునట్లొనర్చి మమ్ముల నుద్ధరింపుము. అని ప్రార్థించిరి. పిదప నారదుఁడు గౌతమునొద్దకేఁగి పితరులనానతి విన్నవించెను. అతఁడు సత్కులసంజాతయు. సర్వాంగసుందరియునగు కన్నియలేమిచే వివాహముచేసికొనకుంటిని కాని నాకు వివాహమాడవలయునను కోరికగలదు. అనెను. తరువాత నారదుఁడహల్యావృత్తాంతమంతయుఁ జెప్పి దేవతలతోఁగూడ నీవు భూప్రదక్షిణమొనరించుటకు యత్నింపుము అని చెప్పెను. గౌతముఁడు నట్లే సాంకేతికదినమున బయలుదేరగా నారదుఁడు గౌతముని తపంబుచేఁ బ్రసవించుచు రెండు ముఖములతోనున్న గోవును నిర్మించి యాగోవునకా గౌతమునిచేఁ బ్రదక్షిణత్రయముఁ జేయించి యందరికంటెముందుగా బ్రహ్మయొద్దకేగి యావృత్తాంతమంతయుఁ జెప్పించెను. తానందుకు సాక్షియునియుఁ

వవ్రే కన్యా సరస్వత్యాః కరదత్త స్రజాముని,
[1]గౌతమం మన్మథాకారం యువానం యోగసిద్ధితః. 3౭

కం తతః పరితుష్టేన బ్రహ్మణా స్వ కన్యాహల్యా గౌతమాయ దత్తేతి" తత్పుత్ర ఏవ జనక పురోధాః శతానంద ఇతిచ.

అన్యచ్చ గ్రంథాన్తరే ష్వనేకాహల్యా గౌతమాఖ్యా దృశ్యతే. తథాహి. భాగవతే నవమస్కంధేఽ"హల్యా నామ గౌతమర్షేర్భార్యా తత్పుత్రోఽపి శతానంద ఏవ, శతానందస్య పుత్ర స్సత్య ధృతిః కింత్వత్రత్యాయా అహల్యాయాః పితా ముద్గలాఖ్యః" ఇతి. పద్మపురాణేఽన్యోఽపి గౌతమోఽస్తి సఏవాక్ష పాదః గౌతమః అయం న్యాయ సూత్రాణి విరచ్య స్వమత విరుద్ధ బ్రహ్మ సూత్రరచయితారం వ్యాసం ముఖస్థ నేత్రాభ్యాం నపశ్యామీతి ప్రతిజ్ఞాయ పాదే నేత్రం ప్రకల్ప్య అపశ్యత్ ఇతి, కథాదృశ్యతే. శ్రీరామాయణసారోద్ధారే ప్రతిపాదితాహల్యా బ్రహ్మణః మానసీ పుత్రీ. అస్యావృత్తాంతః వాల్మీకిరామాయణే ఉత్తరకాండే 3౦ సర్గే ప్రతిపాదితః. ఇంద్రేణా స్యాధర్షణం భారతే శాంతి॥ ప॥ 3౪౧॥ అ॥ ౨3 శ్లోకే, రామాయణే బాలకాండే ౪౮ సర్గేచాస్తి అస్యాః కథావిస్తారో బ్రహ్మపురాణే ౮౭ అధ్యాయే సందృశ్యతే ఇతి శివం.

1. శ్రీరామభాగవతే ౫౫ స.

3౭. "అహల్యయనుకన్నియ సరస్వతీదేవియొక్క చేతియందలి మాలికచే, మన్మథునివంటివాఁడును యోగసిద్ధిచే యౌవనవంతుఁడైన గౌతమహర్షిని వరించెను."

దలిపెను. బ్రహ్మయు కరంబుముదంబంది తనకన్నియ యగు నహల్యను గౌతమునకిచ్చి వివాహంబుజేసెను. ఈయహల్యా గౌతములకుమారుఁడే జనక పురోహితుఁడగు శతానందుఁడు అనియున్నది.

మఱియు గ్రంథాంతరములయందనేకాహల్యాగౌతములు గలరు. భాగవతమున నవమస్కంధమున నహల్య గౌతమమహర్షి భార్య. వారిపుత్రుఁడును శతానందుఁడే! శతానందపుత్రుఁడు సత్యధృతియనువాఁడు. కాని యీయహల్య తండ్రి ముద్గలుఁడనువాఁడు అని యున్నది.

పద్మపురాణమునందును మరియొక గౌతముఁడు గలఁడు. అతఁడే యక్షపాదగౌతముఁడు. ఇతఁడు న్యాయసూత్రములనురచించి తన మతమునకు విరుద్ధముగా బ్రహ్మసూత్రములనురచించిన వ్యాసమహర్షిని ముఖమునందున్న కన్నులతోఁజూడనని తనపాదమున నొకనేత్రమునుఁ గల్పించుకొనిచూచెను, కావున నితఁడక్షపాదుఁడాయెను. శ్రీరామాయణ సారోద్ధారమునందుఁగల యహల్య బ్రహ్మమానసపుత్రిక. ఈయమ వృత్తాంతము వాల్మీకి రామాయణమునను త్తర కాండమున ముప్పదియవ సర్గయందుఁగలదు. ఇంద్రుఁడీమెను ధర్షించుట మున్నగు చరితము మహాభారతమున శాంతిపర్వమున 3౪౧ అధ్యాయమునందు ౧౨3 శ్లోకమునందును, రామాయణమున బాలకాండమున ౪౮ సర్గమునందును గలదు. ఈయమ కథావృత్తాంతమంతయు బ్రహ్మపురాణమున ౮౭ సర్గయందును గన్పట్టుచున్నయది.

సురపతి మపి జిత్వా గౌతమోనైజ యుక్త్యా విధి విరచిత ౪
న్యాం విద్యయా ప్రాప్య దివ్యాం, యువతి రుచిత రూపం
యోగ సిద్ధ్యా దధాన శ్చిర మరమత హృష్ట స్స్వాశ్రమేఽ
హల్యయాసౌ. ౩౩
శతానందం బ్రహ్మనిష్ఠం జనయామాస వై సుతం. ౩౩½

[1]త త్స్మార న్మఘవా వైరం తాం భుక్త్వా మునిశాపతః, ౩౪
సహస్రభగవా౯ జాత స్సహస్రాక్షోఽప్యభూ త్తతః. ౩౪½

గౌతమస్తు మహాతేజా స్సురైరపి సుపూజితః. ౩౫

దేవదానవ దుర్ధర్ష స్తపోబల సమన్వితః.
[2]దృష్ట్వేంద్రం స్వ రూపేణ మునిః పరమకోపనః. ౩౬

పప్రచ్ఛ క స్త్వం దుష్టాత్మ౯ మమరూప ధరోధమ,
సత్యం బ్రూహి నచేద్భస్మ కరిష్యామి న సంశయః. ౩౭

స్వవృత్త మబ్రవీ దింద్ర స్తం శశాప మునిస్తు రే,
యోనిలంపట దుష్టాత్మ౯ సహస్ర భగవా౯భవ. ౩౮

ఇంద్రస్య యాచనే శాంతః పునః ప్రోవాచ గౌతమః.
ఇతరేషాం నేత్రజాల మివ భాతి వ్రజేతి చ. ౩౯

1. శివరామాయణే. 2. వాల్మీకి. ఉ. కాం. ౩౦ స.

౩౩. గౌతమమునీశ్వరుడు నిజయుక్తిచే దేవతానాథుని సైతము జయించి బ్రహ్మనిర్మితయగు దేవకన్యయగు నహల్యను వివాహమాడి, యువతి జనమనోజ్ఞంబగు సురూపమును యోగసిద్ధిచే బడసి, కరముహర్షించిన వాడైయాకెతోఁదన యాశ్రమమునఁ జిరకాలము రమించెను"

౩౩½. గౌతముఁడహల్యయందు శతానందుడగు కుమారుని జనింపజేసెను. అతఁడును బ్రహ్మనిష్ఠాగరిష్ఠుఁడు.

౩౪-౩౪½. ఇంద్రుఁడు మనస్సునం దావిరోధమును స్మరించుచు గౌతమ వేషముతో నామెను భోగించి మునిశాపముచే సహస్రభగములుగల వాఁడయ్యెను, ఇంద్రుఁడు తిరిగి ప్రార్థింపగా నాముని యితరులకు సహస్రాక్షుడుగా గనపడునట్లనుగ్రహించెను

౩౫-౩౬-౩౭. దేవతలచేతఁ బూజింపబడినవాఁడును, దేవదానవులచే నెదుర్కొనుటకు సాధ్యముకానివాడును, మహాతపస్వియు, తేజస్వియునగు గౌతముఁడు తనరూపనుధరించి తనయాశ్రమమునకు వచ్చియున్న యింద్రునిఁజూచి ఓరీ! దుర్మార్గుడా? నీవెవ్వడవు. నారూపమును ధరించివచ్చియున్నాడవు. నిజమువచింపుము. లేనిచో నిన్ను భస్మముఁజేయుంగలవాఁడను. ఇందులకు సందియములేదు అని మిక్కిలి కోపముతోఁబలికెను.

౩౮-౩౯. ఇంద్రుడు భయపడినవాడై తనవృత్తాంతమునంతయువిన్నవించెను. అంత గౌతముఁడు ఓరీ! దుష్టాత్ముడా! యోనిలంపటుఁడవై యిట్లొనర్చితివి, కావున నీశరీరమునంతటను సహస్రభగంబులుగల గాత. యని శపించెను. ఇంద్రుడు పలుమారుప్రార్థింపగా నాముని శాంతుడై "నీకుమాత్రము భగంబులట్లుఁజూపట్టెడు. ఇతరులకు నేత్రంబులవలెఁ గాన్పించును. పొమ్మనెను.

తాంతు భార్యాం వినిర్భర్త్స్య సోఽబ్రవీత్సుమహాతపాః,
యత్త్వేదం సమాశ్రిత్య విభ్రమోఽయ ముపస్థితః. ౪౦
రూపంచ తత్ప్రజా స్సర్వే గమిష్యంతి నసంశయః,
సా తం ప్రసాదయామాస మహర్షిం గౌతమం తదా. ౪౧
అజ్ఞానా ద్ధర్షితా నాథ త్వద్రూపేణ బిడౌజసా,
నకామకారాద్విప్రర్షే ప్రసాదం కర్తు మర్హసి. ౪౨
[1]అహల్యాయా త్త్వేవ ముక్తః ప్రత్యువాచ స గౌతమిః,
ఇతిహాసపురాణాని వేదాంగాని బహూనిచ. ౪౩
సంచింత్య తాత సర్వాణి దేహశుద్ధిం మమాపి తాం,
మమ మాతుః కరిష్యామి నోచే త్ప్రాణక్షయః. ౪౪

గౌతమ ఉవాచ:—

మేధ్యత్వే తవమాతుశ్చ శుద్ధి ర్జ్ఞాతా మయాఽధునా,
యయా సా మమ చాప్యర్హా భవిష్యతి నసంశయః. ౪౫
ఉత్పత్స్యతే రవే ర్వంశే రామరూపీ జనార్దనః,
రావణస్య వధార్థాయ మానుషం రూప మాస్థితః. ౪౬
తస్య పాదస్య సంస్పర్శా ద్భూయ శ్శుద్ధా భవిష్యతి,
తస్మా త్ప్రతీక్ష తావ త్త్వ మాతుస్సఖ్యం వ్రజ పుత్రక. ౪౭
ఏవ ముక్త్వా శతానంద మహల్యా మాహ గౌతమః,
[2]దుష్టే త్వం తిష్ఠ దుర్వృత్తే! శిలాయా మాశ్రమే మమ. ౪౮

1. స్కాందే నాగరఖండే ౨౦౭ అధ్యాయే. 2. అధ్యాత్మ రా. ౫ స,

౪౦-౪౧, అంత గౌతముఁడు భార్యను భయపెట్టి 'రాక్షసీ! ఏరూపము ననుసరించి యీవిభ్రమము నీకు కలిగినదో ఆరూపమును ప్రజలందఱు పొందగలరు' అని గౌతముడు పలుకఁగా నాయహల్య తనభర్తయగు గౌతమమహర్షిని బ్రసన్నునిగావింప దొడగెను.

౪౨. ఓనాథా! నీరూపమును ధరించి యింద్రుఁడు వచ్చుటచేఁ దెలియక పోవుటవలన నవమానితురాలనైతిని, కామముచే కాదు, కనుక ఓ బ్రహ్మర్షే నాయం దనుగ్రము నుంచుమని యహల్య వేడెను.

౪౩-౪౪. అహల్య యిట్లు చెప్పఁగా శతానందుఁడు తిరిగి పలికెను.- ఓ తండ్రీ! ఇతిహాసపురాణములను వేదాంగములను ధర్మశాస్త్రములను విచారించి మాతల్లి యగు నహల్యకు శుద్ధిని కలుగఁజేయుఁడు. లేని యెడల నేను ప్రాణములను విడిచెద నని శతానందుఁడు గౌతమునితోఁ బలికెను.

౪౫. గౌతముఁడు పుత్రునివాక్యములను విని నీతల్లి నాకుఁ దిరిగి పరిగ్రహణీయురాలులగునట్లు శుద్ధిని కనుగొంటిని యని పుత్రునితో గౌతముఁ డిట్లుచెప్పెను.

౪౬. సూర్యవంశమున విష్ణుమూర్తి శ్రీరామరూపముతో మనుష్యరూపమును ధరించి రావణవధార్థమై యవతరింపఁగలఁడు.

౪౭. ఆ శ్రీరామపాదస్పర్శచే నిది నీకురాలగును అంతపర్యంతము పుత్రుడా కాలమును నిరీక్షించుచుండుము. దిగులుపడకుము.

౪౮. ఈప్రకారముగా శతానందునితోఁ జెప్పి గౌతముఁడు తనభార్యను గూర్చి యిటులఁ బలికెను. 'ఓదుర్వృత్తురాలా! నాయాశ్రమమునందు శిలారూపముతో నుండుము.' అని గౌతముఁడు మఱియు నిట్లనియెను.

నిరాహారా దివారాత్రం తపః పరమ మాస్థితా,
ఆతపానిలవర్షాదిసహిష్ణుః పరమేశ్వరం.
ధ్యాయంతీ రామ మేకాగ్రమనసా హృది సంస్థితం, ౪౯
నానాజంతువిహీనో ఽయ మాశ్రమో మే భవిష్యతి.
ఏవం వర్ష సహస్రేషు హ్యనేకేషు గతేషుచ, ౫౦
రామో దాశరథి శ్శ్రీమా నాగమిష్యతి సానుజః.
యదా త్వదా శ్రయశిలాం పాదాభ్యా మాక్రమిష్యతి, ౫౧
తదైవ ధూతపాపా త్వం రామం సంపూజ్య భక్తితః.
పూర్వవ న్మమ శుశ్రూషాం కరిష్యసి యథాసుఖం, ౫౨
ఇత్యుక్త్వా గౌతమః ప్రాగా ద్ధిమవంతం నగోత్తమం.
[1]తప శ్చచార సుమహ త్తాస పత్నీ బ్రహ్మవాదినః, ౫౩
శిలారూప మనుప్రాప్య తత్సంగకృతకిల్బిషా.
[2]తవ పాద రజస్స్పర్శం కాంక్షతే పవనాశనా, ౫౪
అస్తే ఽద్యాపి రఘుశ్రేష్ఠ తపో దుష్కర మాస్థితా. ౫౫
పావయస్వ మునే ర్భార్యా మహల్యాం బ్రహ్మణ స్సుతాం,
ఇత్యుక్త్వా రాఘవం హస్తే గృహీత్వా మునిపుంగవః. ౫౬
దర్శయామాస చా ఽహల్యా ముగ్రేణ తపసా స్థితాం. ౫౬4

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే
బాలకాండే షోడశ స్సర్గః.

---

1. వాల్మీకిరామాయణే ఉ. కాం. 30 స. 2 అధ్యాత్మ. ౫ ...

౪౯. 'ఓయహల్యా! నీవు నిరాహారురాలవై యెండను, గాలిని, వర్షమును సహించుచుఁ బరమేశ్వరునిగూర్చి దీర్ఘమైన తపమును జేయుచుండుము. అని భార్యను శపించెను.

౫౦. మఱియు నేకాగ్రమనస్సుతో రాముని హృదయాంతరాళమున ధ్యానింపుచుండుము నా యాశ్రమము జంతుసమూహశూన్యము కాఁగలదు.

౫౧. ఈప్రకారము సంవత్సరసహస్రము లనేకములు గతింపఁగా శ్రీరాముఁడు దశరథపుత్రుఁడై లక్ష్మణసమేతుఁడై యిచటికి రాఁగలఁడు.

౫౨-౫౩. ఎప్పుడు శిలారూపమగు నిన్ను శ్రీరామచంద్రమూర్తి పాదములచే నాక్రమింపఁగలఁడో యపుడే నీవు పాపరహితురాలవై భక్తితో శ్రీరాముని బూజించి పూర్వమునందువలె నాశుశ్రూషను జేయఁగలవు' అని గౌతముఁడు హిమవంతమును గూర్చి వెళ్లిపోయెను.

౫౪. పిదప గౌతముని భార్య యింద్రునిసంబంధముచేఁ బాపయుత యయి శిలారూపము నొంది తపమును జేయుచుండెను.

౫౫. ఓశ్రీరాముఁడా! ఇప్పటికిని దుష్కరమగు తపములు జేయుచు వాయుభక్షణమును జేయుచున్నదియై నీపాదరజ స్స్పర్శమునుఁ గోరుచున్నది.

౫౬-౫౬4. బ్రహ్మపుత్రిక యగు గౌతమభార్యయైన యహల్యను బవిత్రము చేయుము. అని చెప్పి శ్రీరాముని హస్తమునుపట్టుకొని విశ్వామిత్రుఁడు దీర్ఘమగు తపమున నున్న యహల్యను జూపించెను.

ఇట్లు శ్రీరామాయణ సారోద్ధారమున
బాలకాండమున పదునారవ సర్గము.

సప్తదశ స్సర్గః.

రామ శ్శిలాం పదా స్పృష్ట్వా తాం చాపశ్య త్తపోధనాం,
1ప్రియత్నా న్నిర్మితాం ధాత్రా దివ్యాం మాయా
మయ్యామివ. ౧
2యథా రామేణ దృష్టా సా తథా వక్ష్యామి తే శుశ్రు. ౧½
శిలా కంపం ధత్తే శివశివ వియుక్తే కఠినతా మహా న్యా
ఛాయా మయతి వనితాకృత మయతే, వదత్యేవం రా
వికసితముఖీ వల్కల మురస్థలే ధృత్వా బధ్వా కచభర
ముదస్థా దృషివధూః. ౨½
3సనామ రాఘవో ఽహల్యాం రామోఽహమితి చాబ్రవీత్. ౩
తతో దృష్ట్వా రఘుశ్రేష్ఠం పీత కౌశేయ వాసనమ్. ౩½
చతుర్భుజం శంఖ చక్ర గదాదాపంకజ ధారిణమ్,
ధనుర్బాణధరం రామం లక్ష్మణేన సమన్వితమ్. ౪
స్మితవక్త్రం పద్మనేత్రం శ్రీవత్సాంకిత వక్షసం,
దృష్ట్వా రామం రమానాథం హర్ష విస్ఫారితేక్షణా. ౫
గౌతమస్య వచ స్స్మృత్వా జ్ఞాత్వా నారాయణం పరమ్,
సంపూజ్య విధివ ద్రామ మర్ఘ్యాదిభి రనిన్దితా. ౬
హర్షాశ్రుజల నేత్రాన్తా దండవ త్ప్రణిపత్యసా,
ఉత్థాయచ పునర్దృష్ట్వా రామం రాజీవలోచనం. ౭

1. వాల్మీకిరామాయణే ౪౯ స. 2. బోధాయనరామాయణే.
3. అధ్యాత్మ ౫ సర్గ.

పదిహేడవసర్గ

౧-౨½. శ్రీరాముఁడు పాదముచే నాశిలను స్పృశించి తపోధనురాలగు నా యహల్యను జూచెను. ప్రియత్నపూర్వకముగా బ్రహ్మచే నిర్మింపఁ బడిన యహల్య దివ్యమైన మాయయో యనునట్లుండెను. శ్రీరామునిచే నెటులఁ జూడఁబడెనో యావిధమును జెప్పెదను వినుము.

౨½. ఆశిల శ్రీరామపాదస్పర్శముచే కంపించెను. ఇట్లాలోచించి చూడఁ గాఠిన్యము తొలగెను. ఆశ్చర్యముగ నాశిప్రతిబింబ మేర్పడెను. అని ఇట్లు శ్రీరాముఁడు వైవి క్రిమముగ స్త్రీరూపమునే పొందెను. అని ఇట్లు శ్రీరాముఁడు దైవి ధమును వర్ణింపుచుండఁగా నాయహల్య చిఱునగవుతో నొప్పుముఖ ముకలదై నురఃస్థలమున నారచీరను పరచించుకొనుచు కేశపాశమును గట్టికొని నిలువబడెను.

3-3½. శ్రీరామంద్రమూర్తి నేను శ్రీరాముఁడ నని తనపేరును జెప్పుకొని యహల్యకు నమస్కరించెను. పిదప పీతాంబరధారి యగు శ్రీరాముని నహల్య చూచెను.

౪ మొ. ౮ వరకు- ఆశ్రీరాముఁ డెట్లుండె ననఁగా జతుర్భుజుఁడై శంఖచక్రగదాపద్మధారియై ధనుర్బాణములను ధరించి లక్ష్మణసమే తుఁడై మందహాసుఁడై పద్మనేత్రుఁడై శ్రీవత్సాంకితవక్షస్కుఁడై యుండెను. అట్లాప్పెడి శ్రీరాముని నేత్రములు విస్ఫారగాఁ జూచి, గౌతముని వాక్యము స్మృతికి రాఁగా నాశ్రీరాముని బరాత్పరు నిగాఁ దెలిసికొని యథావిధిగా నర్ఘ్యపాద్యాదులచేఁ బూజించి యనిందితురాలగు నాయహల్య నేత్రములనుండి యానందబాష్పము లను విడుచుచు సాష్టాంగదండప్రణామమును జేసి లేచి తిరిగి పద్మా

పులకాంకితసర్వాంగీ స్తౌతి స్మ కరుణానిధిం.

అహో కృతార్థాస్మి జగన్నివాస తే పాదాబ్జసంలగ్నరజఃకణా దహం, స్పృశామి య త్పద్మజశంకరాదిభి ర్విమృగ్యతే రన్ధితమానసై స్సదా.

*అహో విచిత్రం తవ రామచేష్టితం మనుష్యభావేన విమోహితం జగత్. చల స్యజస్రం చరణాదివర్జిత స్సంపూర్ణ ఆనందమయో ఽతిమాయికః ౧౦

యత్పాదపంకజపరాగపవిత్రగాత్రా భాగీరథీ భవవిరించిముఖా న్పునాతి, సాక్షా త్స ఏవ మమ దృగ్విషయో యదాస్తే కిం వర్ణ్యతే మమ పురాకృతభాగధేయం. ౧౧

యో యంహివిశ్వోద్భవసంయమానా మేక స్స్వమాయాగుణబిమ్బితో యః, విరించివిష్ణ్వీశ్వరనామభేదాన్ ధత్తే స్వతన్త్రః పరిపూర్ణ ఆత్మా. ౧౨

స్తుత్వైవం పురుషం సాక్షా ద్రాఘవం పురతస్స్థితమ్.
పరిక్రమ్య ప్రణమ్యాశు సానుజ్ఞాతా యయౌ పతిమ్. ౧౩
తత స్తౌ సురగంధర్వై ర్వర్షితౌ పుష్పవృష్టిభిః. ౧౩౪

*అహో ఇతి- భారతే శాంతిపర్వణి ౩౩౯ సర్గే ౪౪ శ్లో "మాయా హ్యేషా మయా సృష్టా యన్మాం పశ్యసి నారద, సర్వభూతగుణై ర్యుక్తం మైవం మాం జ్ఞాతు మర్హసీ" తి నారదం ప్రతి నారాయణోక్తేః. తదైశ్వర్యరూపమేవేదమితిసిద్ధం.

ష్ఠుండగు శ్రీరాముని జూచుచుం బులకాంకితగాత్రియై యా కరుణానిధిని స్తవము చేసెను.

౯. ఓ జగన్నివాసా! నీపాదారవిందములయందలి రజఃకణముల సంస్పర్శచే నేను కృతార్థురాలనైతిని. నీపాదపద్మములు బ్రహ్మ, శంకరుండు మొదలగు వారలచే నెల్లప్పుడును గోరఁబడుచుండును గదా!

౧౦. ఓ శ్రీరాముడా! నీచేష్టితములు *కడు విచిత్రమైనవి. మనుష్యభావముతో జగమును మోహింపఁజేయుచుంటివి. పాదాదులు లేనివాఁడవయ్యు నడచుచుంటివి. ఆనందమయుఁడవయ్యు నతిమాయికుఁడవు.

౧౧. ఏ నీపాదారవిందములందలి పరాగముచేఁ బవిత్రమయిన గంగ శివబ్రహ్మాదులను బవిత్రముచేయుచుండెనో యానీవే నాకుఁ బ్రత్యక్షవిషయుఁడవైతివి. నా యదృష్టము నేమని వర్ణింపవచ్చును.

౧౨. ఒక్కఁడవయ్యు సృష్టిస్థితిసంహారములకొఱకు మాయాప్రతిబింబితుఁడవై బ్రహ్మవిష్ణుశివనామభేదములను ధరించుచున్నవాఁడవు.

౧౩. తనముందఱ నున్న పురుషశ్రేష్ఠుఁడగు శ్రీరాముని నివ్విధముగా స్తుతించి సాష్టాంగప్రదక్షిణనమస్కారములను జేసి, శ్రీరామునియానతిం బడసి తనభర్తసాన్నిధ్యమున కేగదలచెను.

౧౩౪. పిమ్మట నా శ్రీరామలక్ష్మణులమీఁద, దేవగంధర్వులు పుష్పవర్షమును గురిపించిరి.

* 'అహో' అను స్థలమునందలి వ్యాఖ్యానము-భారతమున శాంతిపర్వమున ౩౩౯ సర్గమున ౪౪ శ్లోకమున నారదునిగూర్చి భగవంతుఁడిటుల జెప్పెను. నారదా! ఇపుడు నీవు చూచుచున్న భౌతికమగు నారూపము నాచే సృజింపఁబడినది. దీనిని నిజమని దెలిసికొనకుము. అనునట్లు ఐశ్వర్యరూపమే ఇదియని తెలియుచున్నది.

[1]ఏత స్మిన్నంతరే జ్ఞాత్వా గౌతమ స్సముపాగతః,
తేన సంపూజితా స్సర్వే జగ్ముస్తే గండకీంప్రతి.
విశ్వామిత్రో ఽథ తం ప్రాహ రాఘవం సహలక్ష్మణం. ౧౩
తర్తవ్యా గండకీత్వద్య తీర మాగచ్ఛ సత్వరం. ౧౪
ఇత్యుక్త్వా ప్రియయా గంగా ముత్తర్తుం సహరాఘవః, ౧౫
తస్మి న్కాలే నావికేన నిషిద్ధో రఘునందనః.
నావికస్యాస్యవృత్తాంతం కథయామి మహాద్భుతం. ౧౬
మహోదయాఖ్యబ్రహ్మర్షి స్త్రిశంకోర్మఖ దూషణాత్, ౧౭
విశ్వామిత్రేణ శప్తో ఽసౌ నిషాదత్వ మవాప్తవాన్.
వసిష్ఠపుత్ర సహిత స్తపస్యం త్స మహోదయః, ౧౮
గాధేయశిష్యై రాహూత స్త్విదమాహ మునీశ్వరః.
మహోదయః:—
♦[1]క్షత్రియో యాజకో యస్య చండాలస్య విశేషతః, ౧౯
కథం సదసి భోక్తారో హవి స్తస్య సురర్షయః. ౨౦

♦క్షత్రియఇతి—అనేన క్షత్రియ యాజకత్వ నిందయా బ్రాహ్మణానామేవార్త్విజ్యమితి సూచితం భవతి. తథాచాపస్తంబః. బ్రాహ్మణార్త్విజ్యం సోమేన యక్ష్యమాణో బ్రాహ్మణా నార్షేయానృత్విజో వృణుతే, బ్రాహ్మణస్యాధికారః ప్రవచన యాజన ప్రతిగ్రహ ఇతి. భోధాయనోపి "బ్రాహ్మణా ఋత్విజ

1. శివరామాయణే.

౧౪-౧౫. ఈసమయమున గౌతముఁడు తెలిసివచ్చెను. గౌతమునిచేఁ బూజితులై యందఱును గండకీ నదీతీరమును జేరిరి. విశ్వామిత్రుఁడు లక్ష్మణసమేతుఁడగు శ్రీరామునిగూర్చి యిటులఁబలికెను.

౧౫-౧౬. 'ఓశ్రీరాముఁడా! ఈగండకీనదిని నావచే దాటవలయును గాన తీరమునకు రమ్ము' అని చెప్పి విశ్వామిత్రుఁడు శ్రీరాములతో సహితముగా గండకిని దాటుటకుఁ దీరమునకుఁ జేరఁగా నావికుఁడు శ్రీరాముని బడవ నెక్కుటకు నిషేధించెను.

౧౭-౧౮. ఆనావికుని పూర్వవృత్తాంత మద్భుతమును దానిం జెప్పెదను వినుము. మహోదయుఁ డను బ్రహ్మర్షి త్రిశంకుమహారాజుయొక్క యజ్ఞమును దూషించుటవలన విశ్వామిత్రుఁడు వానిని నిషాదుఁడగునట్లుశపించెను.

౧౯. ఆమహోదయుఁడు వసిష్ఠపుత్రులతోఁ గూడినవాఁడై తపముఁ జేయుచు గాధేయ శిష్యులచే నాహూతుఁడై యిట్లు పలికెను.

౨౦. *మహోదయుఁడు ఏమని దూషించెననఁగా-చండాలుఁడుగానున్న యారాజునకు యాజకుఁడుగా నుండి క్షత్రియుఁడైన విశ్వామిత్రునిచేఁ జేయింపఁబడుచున్న యజ్ఞమునందు దేవర్షులు హవిస్సునెటుల భుజించెదరు?

* బ్రాహ్మణులను స్థలమున వివరణము-పరాశరుఁడు-"చండాలురచే త్రవ్వఁబడిన చెరువులు నూతులయందు జలమును బ్రాహ్మణుఁడు తెలియక త్రాగినయెడల నహోరాత్రముచే శుద్ధుఁడగును. అనెను. చండాలునకు, నాల్గుకాళ్ళ స్థలమును, బాలింతకు మూఁడుకాళ్ళ స్థలమును, రజస్వలకు

ఇతి, జైమినిస్తు ద్వాదశాన్త్యాధికరణే విద్యావత్త్వావిశేషాత్సర్వేషా మార్త్విజ్యమితి పూర్వపక్షం ప్రాప్య స్వకర్మ బ్రాహ్మణస్య యజనం యాజనం అధ్యయన మధ్యాపనం దానం ప్రతిగ్రహణ మితి సిద్ధాన్తితం. గౌతమోఽపి "క్రత్వర్థతయా బ్రాహ్మణానా మేవార్త్విజ్యం" ఇత్యుక్త్వా శ్రు॥ బ్రాహ్మణానా మిదం హవి ర్నేహ బ్రాహ్మణస్యాస్తి" ఇతి "ఏతే వై దేవాః ప్రత్యక్షం బ్రాహ్మణా" ఇత్యాది మన్త్రలింగాత్ బ్రాహ్మణానా మేవార్త్విజ్యమితి సిద్ధాన్తితవాన్ అపిచ "బ్రాహ్మణానాం యాజనం స్వధర్మత్వేన శ్రేయస్కర మేవ నేతరేషాం. తథాహ మహాభారతే వనపర్వణి హైహయానాం కులకరో రాజకుమారో మృగయామటన్ కృష్ణాజినోత్తరా సంగం కంచన మునిపుత్ర మవిదూరే దృష్ట్వా మృగబుధ్యా శరేణ తమావిధ్య తతోఽవగత మునిభావ స్తత్పితు రన్తికం గత్వా తత్రజీవన్తం తమేవ మునికుమారం దృష్ట్వా కేనోపాయేన సంజీవితోఽయం మునిబాలక ఇతి ప్రపచ్ఛ, తంప్రతి మునిరాహ శ్లో॥ "సత్యమేనాభిజానీథ నానృతే కుర్మహే మనః స్వధర్మ మనుతిష్ఠామ స్తస్మాన్మృత్యుభయం నన" ఇత్యాదినోక్తం ఏతేన స్వధర్మత్వేన బ్రాహ్మణానాం యాజనం శ్రేయస్కరం క్షత్రియాదీనాం న తథేత్యుక్తం భవతి.

*క్షత్రియ యను శ్లోకవ్యాఖ్యానము. క్షత్రియు యాజకత్వమును గర్హించుటచే బ్రాహ్మణులకే యాజకత్వమని సూచితము "సోమయాగముఁ జేయఁబోవుచున్నవాఁడై ఋషికల్పులగు ఋత్విజులను బ్రాహ్మణులనుఁ గోరవలయును. యజన యాజన, అధ్యయన, అధ్యాపన దానప్రతి గ్రహములనునవి బ్రాహ్మణ ధర్మములు" అని యాపస్తంబుడు చెప్పెను. బోధాయనుఁడును, "బ్రాహ్మణులే ఋత్విజులుగా నుండవలయునని చెప్పియున్నాఁడు జైమినిమునియు, ద్వాదశాన్త్యాధికరణమున విద్యావంతులకుచో నెవ్వరైనను సరియేయని పూర్వపక్షముఁ గల్పించుకొని. యజన యాజన అధ్యయన. అధ్యాపనములు బ్రాహ్మణ కార్యములని సిద్ధాంతము చేసియున్నాఁడు. గౌతముఁడును క్రత్వర్థముగా బ్రాహ్మణులకే యార్త్విజ్యమని చెప్పి" శ్రు॥ బ్రాహ్మణా నామిదం హవిః నైవా బ్రాహ్మణస్యాస్తి" అని ఏతే వై దేవా ప్రత్యక్షం బ్రాహ్మణాః" ఇత్యాది మంత్రలింగమువలనను బ్రాహ్మణులకే యార్త్విజ్యమని సిద్ధము.

మఱియు యాజనమనునది బ్రాహ్మణులకు శ్రేయస్కరమును స్వధర్మమునగుచున్నది.

మహాభారతమున వనపర్వమునందిట్లుగలదు. హైహయుల వంశకరుండగు నొక రాకుమారుఁడు వేటాడుచు కృష్ణాజినమును గప్పికొనియున్న మునికుమారునిఁజూచి మృగమనితలచి బాణముచే నాతనిని కొట్టి మునియని తెలిసికొని విచారించి యాతని తండ్రియొద్దకుఁబోయి యచ్చట బ్రతికియున్న మునికుమారునిఁగని యేయుపాయముచే నీబాలుఁడు బ్రతికెనని యడిగెను అతనిఁగూర్చి ముని యిట్లు జెప్పుచున్నాఁడు "మేము సత్యధర్మముల ననుష్ఠించుచున్నారము కాన మాకామృత్యుభయము లేదు" అని చెప్పుటచే బ్రాహ్మణులకు యాజనము స్వధర్మము. క్షత్రియులకు ధర్మముకానేరదు. అని చెప్పినట్లయినది.

*బ్రాహ్మణాహి మహాత్మానో భుక్త్వా చండాలభోజనం,
కథం స్వర్గం గమిష్యంతి విశ్వామిత్రేణ పాలితాః. ౨౧

---

*బ్రాహ్మణాహీతి-పరాశరః చండాలఖాతవాపీషు పీత్వా సలిల మగ్రజః, అజ్ఞానాదేవ భక్తేన అహోరాత్రేణ శుద్ధ్యతి. "యుగంచ ద్వియుగంచైవ త్రియుగంచ చతుర్యుగం, చండాలసూతకోదక్యా పతితానాంత్యా నధః క్రమాత్" - ఇతి. ఆపస్తంబోపి- చండాలభాండసంస్పృష్టం పీత్వా కూపగతం జలం, గోమూత్రయావకాహారో త్రిరాత్రా చ్ఛుద్ధి మాప్నుయాత్, ఇతి. అపిచ "చండాల శ్చతుర్వర్ణ బహిష్కృతో నీచ జాతీయ" ఇతి మహాభారతే ఆనుశాసనిక పర్వణి 156 అధ్యాయేఽస్తి. అస్య త్రిశంకో ర్విషయే ఉమాసంహితాయాం పార్వతీ పరమేశ్వర సంవాద ఏవమస్తి తథాహి- శ్లో॥ "అశుద్ధ ఇతి భూపాలే తస్మిన్ ప్రేమ కథం మునేః, ఇతి పృష్టస్సభామధ్యే ప్రోవాచ శివయా శివః. తపః కర్తు మనాదేవి విశ్వామిత్ర ఋషిః పురా, భార్యాం త్రిశంకో ర్నికటే నిధాయ తపసే గతః. సిద్ధే తపసి రాజానం ప్రీతోఽభూ ద్గాధి నందనః, వరం దద్మో వృణీష్వాద్య భార్యా భరణ తోషితః. సమాకర్ణ్య ఋషే ర్వాక్యం రాజా ప్రోవాచ గాధిజం, మాస్త్విదానం మమగురో పశ్చా ద్దాస్యసి మే వరం. ఇతి సంప్రార్థితో రాజ్ఞా గాధిజస్తు పునః పునః, దయాం చకార. భగివాన్ చండాల నరరూపిణే. యాజ

౨౧. మహాత్ములగు *బ్రాహ్మణులు చండాలుని భోజనము భుజించి విశ్వామిత్రునిచేఁ బాలితులైన నెటుల స్వర్గమునుఁ జెందగలరు?.

---

*బ్రాహ్మణు లను స్థలమున వివరణము-పరాశరుఁడు-"చండాలురచేఁ త్రవ్వింపఁబడిన చెరువులు నూతులయందు జలమును బ్రాహ్మణుఁడు తెలియక త్రాగినయెడల నహోరాత్రముచే శుద్ధుఁడగును. చండాలురకు, నాల్గుకాళ్ళ స్థలమును, బాలింతకు మూఁడుకాళ్ల స్థలమును, రజస్వలకు రెండుకాళ్ళ స్థలమును- పతితుల కొక కాడిస్థలమును వదలి సంచరించవలయును. అట్లుచేయనిచో అశుచులయ్యెదరనియెను. ఆపస్తంబుఁడు-చండాల భాండము తాకినను, వారి భావిజలమును త్రాగినను. యావక కృచ్ఛ్రము మూడు రాత్రులుచేసినశుద్ధుడగు ననియెను,

"చండాలుడు చతుర్వర్ణ బహిష్కృతుడును, నీచ జాతికి జెందిన వాడని" మహాభారతమున అను శాసనపర్వమున 56 అధ్యాయమున గలదు. ఈత్రిశంకు విషయమునను మాసంహితయందుఁ బార్వతీపరమేశ్వరసంవాదమున నిట్లుగలదు. "అపవిత్రుఁడగు నారాజునందామునికిఁ బ్రేమ యట్లేలకలిగెను. యని యడుగగా సభా మధ్యమునఁ బరమేశ్వరుడిట్లనియెను,

ఓదేవీ? పూర్వము విశ్వామిత్రుఁడు తపముజేయఁ దలంచినవాఁడై తన భార్యనుఁ ద్రిశంకు కొద్దనుంచి తపముఁజేయుటకేగెను. తపము పూర్తి కాగానేఁ వచ్చి రాజు విషయమునఁ ప్రేమకలవాఁడాయెను. "నాభార్యనుఁ బోషించితివి గాన నెద్దియేని వరమునుఁగోరుము. అనిచెప్పగా నారాజు గాధినందనుఁ గూర్చి యిట్లులనియె. "ఓ గురువరా? నాకీసమయమున వలదు. వలసినప్పు డిమ్ము" అనెను. అందుచే గాధినందనుఁకు త్రిశంకు విషయమున నెక్కువప్రేమ. అట్లు కౌశికు డాత్రిశంకునిచే యజ్ఞము జేయిం

1తచ్ఛ్రుత్వా క్రోధతామ్రాక్షో విశ్వామిత్రో ఉవాచ తం. ౨౧½

విశ్వామిత్ర:—

2మహోదయస్తు దుర్బుద్ధిర్మామదూష్య హ్యదూషయత్. ౨౨

దూషిత స్సర్వలోకేషు నిషాదత్వం గమిష్యతి,

3ఇతి శప్త స్సవాత్రి నావిక స్సోఽపి పుణ్యభాక్. ౨౩

మహోదయో నిషాద స్సన్నటవ్యాం మృగయా మటత్ ౨౩½

ఏకదా నారదం దృష్ట్వా గుహో మంత్రమయాచత, ౨౪

రామపాద క్షాళనేన ముక్తి రిత్యవదన్మునిః. ౨౪½

గుహ ఉవాచ:—

కథం మమ భవే ద్రామ పాద ప్రక్షాళనం గురో. ౨౫

గుహేన చైవ ముక్తస్సన్నారదో వాక్యమబ్రవీత్, ౨౫½

యామాస తం భూప మాజుహావ దివౌకసః. అనాగతాన్ దివి షదః ప్రేక్ష్య క్రోధానలాకులః, స్రువ ముద్యమ్య స క్రోధ స్త్రిశంకుమిద మబ్రవీత్. స్వార్జితం కించి దప్యస్తి మయాహి తపసః ఫలం, రాజ న్స్వం తేజసా తస్య సశరీరో దివం వ్రజ. పశ్య మే తపసో వీర్య మిత్యుక్త్వా చ స కౌశికః, స్వర్లోకం ప్రాపయా మాస సోఽపి నక్షత్రతాం యయౌ.

---

1. వాల్మీకి ౬౦ స, 2. శివరామాయణే, 3. అధ్యాత్మ ౬ స,

౨౧½. ఇట్లు మహోదయుఁడు దూషింపఁగా కోపావేశముచే కన్నులెఱ్ఱ చేసి మహోదయుని యావిధముగ విశ్వామిత్రుఁడు శపించెను.

౨౨-౨౩. ఏమనఁగా "దుర్మార్గుఁ డగు మహోదయుఁడు బ్రాహ్మణుఁ నగు నన్ను దూషించెను గాన నితఁడు సర్వజనులలో నింద్యుఁ డగు నిషాదుఁడై పుట్టుఁగాక" యని శపింపబడియెను యామహోదయుఁడే యానావికుఁ డయ్యెను. అతఁడు పుణ్యవంతుఁడుగా నుండెను.

౨౩½. ఆ మహోదయుఁడు బోయవాఁడై యరణ్యమున వేటాడుచుఁ దిరుగు చుండెను. అతని కప్పుడు గుహుఁడను పేరు.

౨౪½. ఒకప్పుడు యీగుహుఁడు నారదునిఁజూచి మంత్రము నొకదాని జెప్పు మని యాచింపఁగా శ్రీరామపాదారవిందప్రక్షాళనముచే నీకు ముక్తికలుగు నని శ్రీనారదుఁడు చెప్పెను.

౨౫-౨౫½. శ్రీరాముని పాదములఁ గడుగుట నాకెట్లు లభించును. అని గుహుఁ డడుగగా నారదు డిట్లులనియె.

చెను. దేవతల నాహ్వానించెను. దేవతలు రాకైరి. అంత స్రువముఁ బైకొని కోపముతో నిట్లనియె. ఓరాజా? నాచేఁ జయపడిన తపమున్నయెడల నాతపఃశక్తిచే నీవు శరీరముతో స్వర్గమున కేగుము. ఇట్లుచెప్పిపంపగా నతఁడు స్వర్గమునకుఁబోయి మఱలవచ్చుచు నక్షత్ర రూపముఁ దాల్చియుండెను.

గచ్ఛాజ పుత్ర నికటం మదాజ్ఞా పూర్వకం వద, ౨౬
శిథిలం గౌతమస్థానం సమయా గంటకీతటే.
నావికం మాంకురుష్వేతి తదాజ్ఞప్త స్తథాత్రవై, ౨౭
అహల్యా దృషదం భక్త్యా సేవమానో వసాఽనిశం.
యస్యపాదరజః స్పర్శాచ్ఛిలాస్త్రీత్వం గమిష్యతి. ౨౮
తమేవ రామం జానీహి సపవత్సాం సముద్ధరేత్,
ఇత్యుక్తో మునినా సోఽపి తథా కృత్వావ సద్గుహః ౨౯
అథోఽన్యదాత్మీ శ్రీరామం సాకాంక్షోఽహంతదా గుహః ౨౯½

నావిక ఉవాచ—

మానుషీకరణచూర్ణ మస్తితే పాదయోరితి కథా ప్రథీయసీ.
క్షాళయామితవ పాదపంకజే నాథదారుదృషదోః కిమంతరం, ౩౦½

ఉపలతను రహల్యా గౌతమస్యేహ శాపాది యమపి మునిపత్నీ
శాపితా క్యాపివా స్యాత్, చరణమలిన సంగానుగ్రహం తే
లభంతీ భవతు చిర మియంన శ్శ్రీమతీ పోతపాత్రీ. ౩౧½

[1]శిలామయీ గౌతమధర్మపత్నీ దేవాంగనాఽభూత్తవ పాద
యోగాత్। ౩౨

1. శివరామాయణే॥

౨౬-౨౯. దశరథునియొద్దకుఁబొమ్ము నాయాజ్ఞగాఁజెప్పుము. గండకీతటమున శిథిలమగు గౌతమముని యాశ్రమముగలదు. ఆప్రాంతమునందు గండకీనది రేవునందు పడవనడుపు నుద్యోగమునిమ్మని కోరి యామతుండవై యచ్చోట నాపనిఁజేయుచుండుము. అచ్చట యహల్యాపాషాణముగలదు. అద్దానిని సేవించుచుండుము. ఏపుణ్యమూర్తి పాదరజము సోకినవెంటనే యాయహల్యాపాషాణము స్త్రీరూపము దాల్చునో యతఁడే శ్రీరాముఁడని యెఱుఁగుము. అతఁడే నిన్నుఁ దరింపఁజేయుననిన నతఁ డట్లేయొనర్చెను.

౨౯½. ఇదువలన నౌకారోహణమునకు శ్రీరాముని గుహుఁడు నివారించెను

౩౦-౩౦½. నావికుఁడుపలికెను:—"ఓదేవా! నీపాదారవిందమును బ్రక్షాళనము చేయుదును. దారువునకును రాతికిని భేద మేమియున్నది? నీపాదములయందు మనుష్యులనుజేయు చూర్ణమున్నది యని ప్రథగలదు. (నీపాదధూళిచే ఱాయి నాతి యయినట్లు నాదారువుకూడ నాతియగును గాన నీపాదములను జక్కఁగ కడుగనిమ్ము అనిభావము).

౩౧½. 'అహల్య పూర్వము శాపముచే శిలారూపము నొందినది కావున స్త్రీరూపమును ధరించినదికాని యీదారు వేమహర్షి చేత శపింపఁబడినది' యని యనినచో నటులఁ జెప్పఁగూడదు. గౌతమునిచేత నహల్య శపింపఁబడినట్లు నీదారువును నెచటనైన నొకమునిచే శపింపఁబడియుండవచ్చును. 'శ్రీరామచంద్రా! నీపాదారవిందములందలి రజస్సును యాశిలారూపమగు యహల్య కోరుచున్నటుల నీనావయును నీపాదారవింద మాలిన్యసంస్పర్శమునుగోరుచున్నది' యనియు నేలఁ జెప్పఁగూడదు?

౩౨. శిలామయుయగు గౌతమపత్ని నీపాదారవిందసంస్పర్శమువలన దేవాంగనతో సమానురా లయ్యెను.

పాదాంబుజం తే విమలం హి కృత్వా పశ్చాత్పరం తీర మహం
నయామి, నో చేత్తరీ సద్యువతీ మలేన స్యాచ్చే ద్విభోవృద్ధి
కుటుంబహానిః. 33

అస్తి మే గృహిణీ గేహే కింకరో మ్యపరాం స్త్రియం,
ఇతి తద్వాక్య మాకర్ణ్య విహస్య రఘునందనః. 3౪

తేన సంక్షాళితపదో నౌకాం తా మారురోహ సః,
గుహస్స్వజాతిగీతైస్తం పరం పారంచ నీతవాన్. 3౫

తథా మహర్షీంశ్చ గుహః పర పారం నినాయ సః. 3౫½
తదా రామో గుహం దృష్ట్వా ధనం దాతుం సముద్యతః. 3౬

తదిఙ్గితో వాచ శ్రీరామం గుహః ప్రాంజలి సాదరం. 3౬½
అహం తు నద్యాః పరపారతర్తా త్వం వై భవాబ్ధేః పరపార తర్తా,
ననావికా న్నావికఏవకర్మ మౌల్యం లభే త్త్వర్హి కథం
తదేమి. 3౭½

త్వత్తో నగృహ్ణామి యథాఽహం మద్య గ్రాహ్యం తథా వై భవ
తా న తత్ర, ఇత్థం ప్రకారేణ మయా త్వయాచ ధర్మవ్య
వస్థా పరిపాలనీయా. 3౮½

33. నీపాదములను నిర్మలముగాఁ జేసి యవతల యొడ్డువకుఁ జేర్చెదను.
లేనియెడల నీపాదధూళిచే నీనావ స్త్రీరూపము ధరించినచో నాకుఁ
గుటుంబహాని కలుగును.

3౪-3౫-3౫½. నాకు గృహమునం దొక భార్యయుండెను. రెండవదాని
నేమి చేయుదును?" అను నాగుహుని వాక్యములను విని శ్రీరామచంద్ర
మూర్తి నవ్వి గుహునిచేతఁ బాదప్రక్షాళనము చేయఁబడినవాఁడై
నావ నెక్కఁగా గుహుఁడు తన జాతీయగీతములచే శ్రీరాముని బరపా
రమును బొందించెను. అవ్విధముగా గుహుఁడు మహర్షులను గూడ
పరపారము నొందించెను.

3౬-3౬½. అప్పుడు శ్రీరాముఁడు గుహుని జూచి ధనమునిచ్చుటకుఁబ్రయ
త్నింపఁగా నాసంగతిని గుహుఁడు తెలిసికొని చేతులుజోడించి
శ్రీరామచంద్రునిగూర్చి యిటులఁ బలికెను.

3౭½. "నే నీ నదిని దాటించువాఁడను. నీవును భవసాగరమును దాటించు
వాఁడవే-ఒక నావికునివలన మరొక నావికుఁడు మూల్యమును స్వీకరించు
నాచారములేదు. నేను నీవలన నెటుల గ్రహించెదను. (అనగా
నీవు సంసారసముద్రమును దాటించు నావికుడవని భావము)

3౮½. నీవలన నే నెటుల మూల్యమును గోరక దాటించుచుంటినో యటు
లనే నీవును నావలన నేమియుఁ గోరకయే నన్ను సంసారసముద్ర
మును దాటింపుము. ఇవ్విధముగా నీవును నేనును ధర్మవ్యవస్థను బరి
పాలించవలయును.

ఇత్యుక్త్వా వందనం కృత్వా ప్రాప్యానుజ్ఞాం గుహాలయః, [శ్లో
1ఉత్తరం తీర మాసాద్య సంపూజ్యర్షిగణాం తదా, ౩౯
విదేహస్య పురం రామః ఋషివాటం సమావిశత్.
తతః ప్రాగుత్తరాం గత్వా రామ స్సౌమిత్రిణా సహ ౪౦
విశ్వామిత్రం పురస్కృత్య యజ్ఞవాట ముపాగమత్.

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే ౪౧
సప్తదశస్సర్గః.

అష్టాదశస్సర్గః.

---

*2మిథిలాయాం సమాహూతాః కోటిశః పార్థివా యయుః,
చారణా స్యాద్దశాస్యోపి యయౌ శ్రుత్వా స మంత్రిభిః. ౧
అనాహూతః పుష్పకేణ సేనయా పరివారితః. ౫

మిథిలా= విదేహాంతర్గత నగరవిశేషః తస్య రాజా సీరధ్వజ నామక జనకః వనప 210-2- మిథిలా నగరమిదానీం (Sariebe) సరిబో నగర మితివదన్తి విదేహా ఇదానీం (Norte Beran) ఉత్తరబీరాక్ ఇత్యుచ్యన్తే (Darbbanga)దర్భంగా (Tiruhol Dh) ఇతి. రుహూత్ మండలేస్తి. పూర్వం మైథిలా ఇతిర్వ్యవహారః ప్రాగ్భాగే కౌశికా పశ్చిమే గండకీ- ఉత్తరే హిమవాన్, దక్షిణే

---

1. వాల్మీకి రా. ౪౮ స. 2. ఆనందరా. సారకాం.. 3 సర్గే

౩౯-౪౦-౪౧. ఈ ప్రకారము చెప్పి నమస్కరించి శ్రీరాముని యనుమతిచే గుహుఁడు వెళ్ళిపోయెను. అంత వారు గంగకు యుత్తరతీరమును బొంది యామహర్షులను పూజించి మిథిలాపురము చేరి శ్రీరామాదులు మహర్షి వాటికను బ్రవేశించిరి. అంత నీశాన్యమునకు గొంతదూరమేగి విశ్వామిత్రునిం బురస్కరించుకొని శ్రీరామలక్ష్మణులు యజ్ఞవాటమును చేరిరి.

శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమందుఁ
పదునేడవసర్గము ముగిసెను.

పదునెనిమిదవ సర్గము.

౧-౫. *మిథిలాపురమునకు రాజులందఱు కోటానుకోట్లుగ సమాహూతులై వచ్చిరి. చారులవలన రావణుఁడును సీతాస్వయంవర వృత్తాంతమును విని యనాహూతుఁడయ్యును మంత్రి పరివారసమేతముగాఁ బుష్పకవిమానారూఢుఁడై మిథిలకు వెళ్ళెను-

---

*మిథిలయనగా విదేహదేశములయందుండు నగరము. సీరధ్వజ జనకరాజా నగరమునకు రాజు. అని వనపర్వమునందు ౨౧౦- ౨ నగలదు. మిథిలానగరమిప్పుడు (sarib) సరిబ్ నగరమని వ్యవహరింపఁ బడుచున్నది. విదేహమిప్పుడు (norte beran) ఉత్తర బీరాక్ అని పిలువఁబడుచున్నది. (darbbanga) దర్భంగదేశమిప్పటి (tiruhol dh) తిరుహోత్ మండలమున గలదు. పూర్వమది మైథిలములని వ్యవహరింపఁబడుచుండెను. తూర్పున కౌశికగలదు. పశ్చిమమున గండకీనది యున్నది. ఉత్తరమున హిమవత్ప

నయయా పుత్రవిరహాదార్తో దశరథ స్తదా. ౨
అత్యాదరా ద్విదేహేన సమాహూతోఽపి భ క్తితః. ౨½
1కిష్కింధాం నారదో గత్వా వాలినం తత్స్వయంవరే. ౩
గచ్ఛంతం తంనివార్యాఽగా ద్వ్యతిక్రించితాం కారణాంతరే. ౩½
*2ప్రాప్తం కౌశిక మాగమ్య జనకో ఽతిముదాన్వితః. ౪
పూజాద్రవ్యాణి సంగృహ్య సోపాధ్యాయ స్సమాయయౌ. ౪½
దణ్డవ త్ప్రణిప త్యాథ పూజయామాస కౌశికం. ౫
పప్రచ్ఛ రాఘవౌ దృష్ట్వా సర్వలక్షణసంయుతౌ. ౫½

---

*జనక ఇతి జనకోఽయం విదేహానాం రాజా. సీతాయాః పితా, అయం విషయః వనపర్వణి 285-9చ సభాపర్వణి 8-19 అయం జనకమహా రాజః ఆత్మవిషయే పంచశిఖేణ సహ సంవాద మకరోత్ ఇతి శాన్తిపర్వణి 221-324- అస్తి తస్య వంశః భాగ వతే, 9-13- వాయు పురాణే 76 అధ్యాయేచాస్తి క్షత్రియస్య ప్రజాపరిపాలనస్యావశ్య కర్తవ్యత్వేస్వ భార్యయా స్సంవాదః శాంతి 18- తస్యాశ్మ నామక బ్రాహ్మణేన సంవాదః శాన్తి 27 తేన స్వయోధేభ్యస్స్వర్గనరక ప్రదర్శనం శాంతిః 99 మిథిలా

గంగాసీమాంతా: "కోసలానాం విదేహానాం మధ్యే గండకీ సీమాభూతాస్తి".

---

1. శివరామాయణే. 2. ఆనందరా. 3 స.

౨–౨½. పుత్రులు దగ్గరలేని విచారమువలన దశరథుఁడు జనకునిచే సాదర ముగ నాహూతుఁడయ్యును మిథిలాపురి కేగకుండెను.

౩–౩½. నారదుఁడు కిష్కింధాపురి కేగి స్వయంవరార్థము బయలువెడలు చున్న వాలిని నివారించి కారణాంతర మున్నదని చెప్పి వెడలిపో యెను.

*౪–౪½. కౌశికుఁడు వచ్చినట్లు జనకుఁడు తెలిసికొని సంతసముతో పూజా ద్రవ్యములను గ్రహించి యుపాధ్యాయసమేతుఁడై యెదురుగా వచ్చెను.

౫–౫½. జనకుండు నమస్కరించి విశ్వామిత్రుని నర్ఘ్యపాద్యములచేఁ బూ జించి సర్వలక్షణ సంపన్నులగు శ్రీరామలక్ష్మణుల సంగతి నడిగెను.

---

*జనకుఁడు—ఇతఁడు విదేహదేశపురాజు సీతాదేవియొక్క తండ్రియు నితఁడే. ఈ విషయము భారతమున వనపర్వమునందు 275-9 యందును, సభాపర్వమున 8–19 యందునుఁగలదు. జనకుఁడు పంచశిఖుఁడనువానితోడ నాత్మవిషయమున సంవాదము జరిపెను. ఈ విషయము శాంతి ॥ప॥ 221-324 నందుగలదు. ఈ జనకరాజవంశము భాగవతమున 9-13 నందును, వాయు పురాణమున 19 నందునుగలదు. క్షత్రియులకు ప్రజాపరిపాలన మవశ్య కర్తవ్యము అని భార్యతో నీతడు సంభాషించె నీవిషయము శాంతి ॥ప॥ 18 కలదు. జనకుఁ డశ్మడను వానితో జరిపిన సంవాదము శాం॥ 27 కలదు. ఇతఁడు తనయోధులకు స్వర్గనరకములనుఁ జూపుటయు శాంతి ప॥ 99 కలదు.

ర్వతమును దక్షిణమున గంగానదియు ఎల్లలు- కోసలములకు విదేహములకు మధ్యమున గండకీనది ఎల్లగానున్నది.

దాహే ప్యస్య వికృతమనస్త్వప్రతిపాదనం శాంతి 223 అ. యాజ్ఞవల్క్యేన భూతసృష్టి విషయే సంవాదః శాంతిపర్వ 315-323. అస్తి. సర్వేషాం జనకవంశజాతానాం జనకా ఇత్యేవ ప్రఖ్యాతిరితి విదాంకుర్వన్తు పశ్చిమా విపశ్చితః అథాత్ర తద్వంశానుక్రమః కించిదుచ్యతే సంకర్షణ స్వరూపాన్నారాయణాద్బ్రహ్మా సమజని, బ్రహ్మణో మరీచిః మరీచేః కశ్యపః కశ్యపాత్స్వాన్ వివస్వతా ద్వైవస్వతో నామమనుః వైవస్వతా దిక్ష్వాకు ఇక్ష్వాకోర్నిమిస్సమజాయత నిమిరయమిక్ష్వాకు పుత్రాణ్యావర్త పాలకానాం ద్వితీయోఽభవత్. అయమేవ సత్రేనామక క్రతుమయజత తత్రైవయజ్ఞే కేనచిత్కారణేన వివదమానౌ పరస్పరం శపన్తౌ నిమివసిష్ఠౌ విశరీరతావభూతాం నిమేశ్శరీరం తైల ద్రోణ్యాం నిక్షిప్య క్రియమాణం యాగమృత్విజః పరిసమాపయామాసుః మథితాన్నిమిశరీరాన్మిథిలస్సమజని. మృతదేహ జన్యత్వాదేవ తస్యవిదేహ ఇతి వ్యవహారః తత్సంబంధాదేవదీయా అపి విదేహా ఇతివ్యవహ్రియన్తే. తేనైతన్మిథిలేన రాజ్ఞా మిథిలానగరీ నిరమాయి అయమస్యవంశస్యజనకః స్వవంశజాతాన్సర్వానపి తన్నామ ధర్తుమాజ్ఞప్తవాన్ తతః ప్రభృతి సర్వేజనకా ఏవాసన్. వసిష్ఠోఽపి మిత్రావరుణయోః పునస్సంజాతః.

మిథిలాదుదావసుః ఉదావసాన్నందివర్ధనః నందివర్ధనాత్సుకేతుః సుకేతాద్దేవరాతః దేవరాతా ద్బృహద్రథః బృహద్రథాన్మ

మిథిలానగరము కాలిపోయినను జనకుని మనస్సు వికారమునుఁ జెందకుండెను శాంతిపర్వమున 223 కలదు. జనకుఁడు యాజ్ఞవల్క్యునితో భూతసృష్టి విషయమునఁ జేసిన సంవాదంబును శాంతిపర్వమున 315-323 అధ్యాయమున గలదు.

జనకవంశమునందుఁ బుట్టిన వారికెల్ల జనకులని పేరు అని విద్వాంసులు గ్రహింతురుగాక? వారివంశానుక్రమమిందుఁ బొందుపఱచఁబడుచున్నది. సంకర్షణ స్వరూపుఁడగు నారాయణుని వలన బ్రహ్మజనించెను. బ్రహ్మనుండి మరీచి జనించెను. మరీచివలనఁ గశ్యపుఁడు పుట్టెను. కశ్యపునివలన వివస్వంతుఁడును, వివస్వంతునివలన వైవస్వతమనువును, వైవస్వతునివలన నిక్ష్వాకువును నిక్ష్వాకువును, ఇక్ష్వాకువునకు నిమియును, బుట్టిరి. ఇక్ష్వాకుని బుత్రులలో రెండవవాఁడీ నిమి. ఇతఁడే సత్రమను యాగముఁ జేసెను. ఆ యజ్ఞమునందే పరస్పరము వాదించుకొనుచున్నవారై నిమియు వసిష్ఠుఁడును చచ్చునట్లు శపించుకొనిరి. ఋత్విక్కులా నిమి శరీరమును నూనె తొట్టియందుంచి యాయాగమునుఁ బూర్తిచేసిరి. ఆనిమి శరీరమును మథింపగా మిథిలుఁడు పుట్టెను. మృతదేహమునందుఁ బుట్టినవాఁడు కావుననే విదేహుఁడను పేరాతనికివచ్చెను. అతని సంబంధమువలననే వారికి సంబంధించినవారు విదేహులని పిలువఁబడిరి. ఆ మిథిలునిచే మిథిలానగరము నిర్మింపఁబడెను. ఇతఁడీ వంశమునకు జనకుడు తనవంశమునందుఁ బుట్టినవారినందరను తనపేరును ధరింపవలయునని యాజ్ఞాపించెను. కావుననే వారందరు జనకులైరి. అంత వసిష్ఠుఁడును మిత్రావరుణులవలన మరలనుద్భవించెను. మిథిలునివలన నుదావసుఁడును, ఉదావసునకు నందివర్ధనుండును, యానందివర్ధనునకు సుకేతుఁడును, సుకేతునకు దేవరాతుఁడును, దేవరాతునకు

1ఇమౌ కుమారౌ భద్రం తే దేవతుల్యపరాక్రమౌ.
◆గజసింహగతీ వీరౌ శార్దూల వృషభోపమౌ, ౬
కథం పద్భ్యా మిహ ప్రాప్తౌ కిమర్థం కస్యవా మునే.
తస్యతద్వచనం శృత్వా జనకస్య మహాత్మనః, ౭
న్యవేదయ న్మహాత్మానౌ పుత్రౌ దశరథస్య తౌ.
2తచ్చాగమన మవ్యగ్రే మహల్యాశాప మోచనం, ౮
మహాధనుషి జిజ్ఞాసా ముక్త్వా స్కౌశిక స్తదా. ౯

◆గజసింహగతీ వీరా విత్యత్ర మాంద్య ప్రతాపప్రకోపగర్వ ప్రకాశకచతుర్విధగమనవిశిష్టౌ శ్రీరామలక్ష్మణావిత్యర్థః

హావీరః మహావీరాత్సుహృదః సుహృదాత్ ధృతిమతః తతో దృష్టకేతుః దృష్టకేతో ర్హర్యశ్వః హర్యశ్వాన్మరుః మరోః ప్రతీంధకః ప్రతీంధకా త్కృతరథః కృతరథాత్ కీర్తిరథః కీర్తిరథాత్ దేవమీఢః దేవమీఢాద్విధృతిః (విబుధః) విధృతేర్మహాధృతిః (మహీధ్రకః) మహీధ్రకాత్కృతరాతః (కీర్తిరాతః) కృతరాతాన్మహారోమః మహారోమాత్స్వర్ణరోమః స్వర్ణరోమాధ్రిస్వరోమః హ్రస్వరోమాత్సీరధ్వజకుశధ్వజనామానౌ సుతౌ వజాయేతాం. తతస్సీరధ్వజాత్సీతోర్మిళేతి ద్వేసుతే. లక్ష్మీనిధి జనక ఇత్యేకః పుత్రశ్చ సమజాయన్త కుశధ్వజాత్తు మాండవీ శ్రుతకీర్త్యాఖ్యే ద్వేసుతే యమళే సమజాయేతాం.

1. వాల్మీకి. గ స 2. నానారామాయణసారం.

౬-౭. ఏమని యడిగెననఁగా 'ఈబాలురకు శుభము గలుగుఁగాక! దేవతలతో సమానమగు పరాక్రమముగలవారును * గజగమనము సింహగమనము గలవారును శార్దూల వృషభములతో సమానులునగు నీబాలురు పాదచారులై ఎటులవచ్చిరి. వీరెవరివారు? ఎందులకు వచ్చిరి? ఓవిశ్వామిత్రుడా! చెప్పు' మని జనకుఁడడిగెను.

౮. మహాత్ముఁడగు జనకుని వాక్యమును కౌశికుఁడు విని, యీబాలుర దశరథ పుత్రులనియు, మహాత్ములనియుఁ దెలియఁజేసెను.

౯. వారిరాకవలన మధ్యమార్గమున నహల్యాశాపవిమోచనము గలిగెననియు శివధనుస్సును జూడ నిచ్ఛవారికిఁ గలదనియుఁ జెప్పెను.

* "గజసింహగతీవీరా" అను స్థలమునందు మాంద్యము ప్రతాపము ప్రకోపము గర్వము వీనిని ప్రకాశింపఁజేయు చతుర్విధగమనములుకలవారు శ్రీరామలక్ష్మణులని యర్థము.

బృహద్రథుడుఁ బృహద్రథునకు మహావీరుఁడును, మహావీరునివలన సుహృత్తును, సుహృదునివలన ధృతిమంతుడును, ధృతిమంతునకు దృష్టకేతువును దృష్టకేతువునకు హర్యశ్వుడును, హర్యశ్వునకు మరువును, మరువునకు ప్రతీంధకుడును. ప్రతీంధకునకు కృతరథుడును, కృతరథునకు(కీర్తిరథునకు) దేవమీఢుడును దేవమీఢునకి విధృతియు (విబుధుడు) ను విధృతికి మహాధృతియు (మహీధ్రకుడు) ను మహీధ్రకునకుఁ గృతరాతుడు (కీర్తిరాతుడు) ను కృతరాతునకు మహారోముడును, మహారోమునకు స్వర్ణరోముడును, స్వర్ణరోమునకు హ్రస్వరోముడును హ్రస్వరోమునకు సీరధ్వజ కుశధ్వజులను పేరులుగల కుమారులుదయించిరి. అందుసీరధ్వజునకు సీతోర్మిళలను నిరువురు పుత్రికలుపుట్టిరి. లక్ష్మీనిధి జనకుఁడను నొక కుమారుడునుపుట్టెను. కుశధ్వజునకు మాండవీశ్రుతకీర్తులను పేరుగల నిరువురు యమళ పుత్రికలు పుట్టిరి.

తచ్ఛ్రుత్వా మునిభిస్తాభ్యాం పూజయిత్వాఽఽహ గాధిజః
†రామం ప్రతి శతానందో విశ్వామిత్రకథాం శుభాం.

జనకోఽపి ధను ర్వృత్తం సీతావృత్త మకీర్తయత్.

1కథాం తేరాఘవౌ దృష్ట్వా రాజాగాధిజ మబ్రవీత్.

"త్రైలోక్యే మమ కన్యయో రనుగుణౌ ఖ్యాతా విహా
రౌ, నాన్యః కోఽపి మయాపురైవ హి సభామధ్యే ప్రతిజ్ఞా కృతా
యశ్శక్తోఽహి మహేశ్వరస్య ధనుషస్సమ్యక్సమారోపణే, తస్యై
స్తు వధూరియం మమసుతా భవ్యేతి చిన్తామను.

2తతః ప్రోవాచ జనకం విశ్వామిత్రో స్తపోధనః

ఇదానీం ద్రష్టుకామ స్తేగృహే మాహేశ్వరం ధనుః

రాఘవశ్చ మహాతేజేత్యు క్త్వా శిష్యం హ్యచోదయత్ ౧౩½

---

†శతానందః అయం సప్తర్షిష్వన్యతమః స్య గౌతమస్య పుత్రః, తన్మాతా బ్రహ్మణో మానసీ పుత్రీ అహల్యా, అయం వైదేహా నాం పురోహితః. మహాభారత అనుశాసనప। 65-7. అపిచాన్య శ్శతానందః స్థితః, అన్యస్తు గౌతమనామ్నో మహర్షేః పుత్రః, తన్మాతా వింధ్యరాజపుత్రీ అహల్యా, తద్భ్రాతా చిరకారీ తత్పుత్రః కృపాచార్యస్య మూలపురుష స్సత్యధృతిః "ఇతిభాగ" 9-2.

---

1. హనుమద్రామాయణే॥ 2. ఆనందరా. సారకాం. 3॥ స

౧౨]

♦౧౦. ఆమహాత్ములవలనఁ దనతల్లి యగు నహల్య ప్రతీతురాలైనదియనువార్తను విని సంతసించి, శతానందుఁడు శ్రీరామలక్ష్మణులను జూచి శ్రీరామచంద్రమూర్తితో విశ్వామిత్రుని మాహాత్మ్యమును జెప్పెను.

౧౦½. జనకుఁడును ధనువుయొక్క వృత్తాంతమును సీతావృత్తాంతమును శ్రీరామునకు జెప్పెను.

౧౧. విశ్వామిత్రుని కథాంతమున జనకమహారాజు గాధినందనుఁ డగు విశ్వామిత్రుని, శ్రీరామలక్ష్మణులను, జూచి యిట్లు చెప్పెను.

౧౨. ముల్లోకములయందంతటు వెదకినను నాకన్నియలకుఁ దగిన వరుల్ శ్రీరామలక్ష్మణులుతప్ప నితరులు లేరు. కాని పూర్వము సభామధ్యమున నేనొక ప్రతిజ్ఞఁ జేసియుంటిని "ఎవ్వఁడు మహేశ్వరధనువు నెక్కుపెట్టనలంతియో నతఁడే సీతాకన్యకుఁ దగినవరుఁడు" అని, ప్రతిజ్ఞ జేసియుంటిని నాకదియే చింతయని జనకుఁడు విశ్వామిత్రునిఁగూర్చి చెప్పెను.

౧౩-౧౩½. విశ్వామిత్రుఁడు జనకునితో 'నివ్వుడే శివధనుస్సును శ్రీరాముఁడుచూడ నిచ్ఛయించుచున్నవాఁడు. శ్రీరాముఁడు మహాతేజస్వి యనిచెప్పి, పిదప విశ్వామిత్రుఁడు తనశిష్యుని జనకునితో రహస్యముఁ దెల్పఁబంపెను.

♦శతానందుఁడు- 'ఇతఁడు సప్తర్షులలో నొక్కరుఁడగు గౌతముని కుమారుఁడు ఇతనితల్లి బ్రహ్మమానసపుత్రికయగు నహల్యాదేవి. ఈ శతానందుఁడు విదేహరాజ పురోహితుఁడు. అని మహాభా ॥అను॥ 65-7 న కలదు. మఱియు నింకొక శతానందుఁడు కలఁడు. అతఁడుఁ మఱియొక, గౌతమ మహర్షి పుత్రుఁడు. కాని అతని తల్లి, వింధ్యరాజపుత్రికయగు నహల్యాదేవి. అతని సోదరుఁడు చిరకారి యనువాఁడు. అతని పుత్రుఁడు కృపాచార్యుని మూలపురుషుడగు సత్యధృతి యనిభాగ 9-21 కలదు.

తత శ్శిష్యః కరం ధృత్వా జనకస్య కరేణహి, ౧౪
నీత్వా రహసి ప్రోవాచ వచనం స్వగురో స్ఫుటం. ౧౪½
త్వామాహ గాధిజో రాజన్ రాజ్ఞో దశరథస్యహి, ౧౫
మయా పుత్రౌ సమానీతౌ వీరౌ శ్రీరామలక్ష్మణౌ.
తౌ సీతోర్మిళయోః పాణిగ్రహణం హి కరిష్యతః. ౧౬
పణీకృతం త్వయా చాపం రామోఽయంఖండయిష్యతి.
అతో వరవిధానేన తౌ పురీం నేతు మర్హసి. ౧౭
ఏతద్వృత్తం చాపభంగపర్యంతం మా స్ఫుటం కురు.
ఇత్యుక్త్వా జనకం శిష్యః స్వగురుం శీఘ్రమాయయౌ. ౧౮
జనకోమంత్రిభి స్సార్ధం యయౌ నిజగృహంమహత్ ౧౮½
తత్ జ్ఞాత్వా యోగినీ సాపి సీతాం దృష్ట్వాబ్రవీదిదం ౧౯
శ్లోకం రచయ కల్యాణి శృణోతు రఘునందనః
ఇత్యుక్తే రచయామాస శ్లోకం తస్యైదదౌ తదా. ౨౦
తత్రైవ సా శుకీభూత్వా గత్వా రామస్య సన్నిధిం
పపాఠ మైథిలీశ్లోకం సుస్వరేణ స్ఫుటాక్షరం. ౨౧

సీతాశ్లోకః.

స్వాదీయసీం గుణసుధాం సీతా పిబతి తే ప్రభో
తతాన్త్రిపిప ద్విషం మార స్వంభిప గ్రామ రక్షతాత్ ౨౨

1. శ్రీరామ భాగవతే 16 అ.



శ్రీ సుందరరామచంద్రమూర్తి

౮]

౧౪. విశ్వామిత్రుని శిష్యుఁడు జనకునిచేతిని దనచేతితోఁ బట్టికొని రహస్యస్థలమునకుఁ దీసికొనిపోయి తనగురువు చెప్పినమాటలను స్పష్టముగాఁ నిట్లుఁజెప్పెను.

౧౫–౧౬. 'ఓ జనకరాజా! విశ్వామిత్రుఁడు చెప్పినమాటలను జెప్పెదను. ఏమనగా దశరథమహారాజు సుతులగు శ్రీరామలక్ష్మణులను నేను తీసికొనివచ్చితిని. సీతను మాక్షితను వారియ్యాను పాణిగ్రహణముఁ జేయుము. ఆప్రయత్నమును గావింపుము'—

౧౭– ఓ జనకుడా నీవు పణముగాఁ బెట్టినధనువును, శ్రీరాముడు ఖండింపఁగలఁడు కావున వరపూజావిధానముచే శ్రీరామలక్ష్మణులను పురమునకు్చి తీసికొని వెళ్ళుము.

౧౮. ఈవృత్తాంతమును ధనుర్భంగపర్యంతము వెల్లడిచేయకుము, అని విశ్వామిత్రశిష్యుఁడు జనకునితోఁ జెప్పి శీఘ్రముగాఁ దనగురుని సమీపించెను.

౧౯. (అది విని జనకుడు మంత్రులతో విజగేహమున కేగెను.) ఈవృత్తాంతమంతయు నాయోగిని గుర్తెఱింగి సీతను గూర్చి యిట్లుపలికెను.

౨౦–౨౧. "ఓకల్యాణీ! నీయభిప్రాయమునంతయు శ్లోకముగ రచించి శ్రీరామునియొద్దకుఁ బంపుము." అనిచెప్పఁగనే సీత, శ్లోకమునువ్రాసి యామెచేతికిచ్చెను. అప్పుడా పత్రమునుతీసుకొని యాయోగిని యచ్చటనేచిలుకయై రివ్వున శ్రీరామునొద్దకెగిరిపోయి మధురస్వరంబుతో అక్షరములు స్ఫుటముగా వినఁబడునట్లు చదివెను.

సీతాశ్లోకతాత్పర్యము.

౨౨. ఓ శ్రీరామచంద్రప్రభూ! రుచికరమగు నీసద్గుణసుధారసమును సీత గ్రోలుచున్నది. మన్మథుఁడను సనూయాలుకా సుధారసమున, విషమును గలిపెను. ఓదేవా! నీవు విషవైద్యుఁడవై సీతనుఁ గాపాడుము."

ఇత్యేవం పఠితే శ్లోకే శ్రుత్వా రామ ఉచ్చైస్తత
వరం దత్వా శుకీం దృష్ట్వా ముదా రామ ఉవాచ తాం ౨౩
ఇదం గృహాణ తుండేన మమ రత్నాంగుళీయకం
దేహి తస్యై ద్రుతం పీతం విషం శుకి శమిష్యతి ౨౪
గారుత్మత మిదం విద్ధి మాణిక్య మనఘం శుకి
యస్య ధారణమాత్రేణ విషనాశో భవిష్యతి ౨౫
ఇమం త్వం శుకి సందేశం సీతాయై వద మామకం
ప్రాక్ కృమిహృత్యేత్యుధన్వాయో మారితో మేరుధన్వనా ౨౬
సఖ్యేవ పిశాచోభూత్ స మమాపిచ బాధతే
సీతాసీతేతి మంత్రేణ స్మరతాపం ప్రశామయే ౨౭
మేరుధన్వ ధను ర్భంక్త్వా మాభైషీర్హ్లాదయామితాం ౨౭½
నియుక్తా ప్రభుణైవం సా శుకీ దత్వాంగుళీయకం ౨౮
ఉక్త్వా సా రామసందేశం సీతాతాప మపాకరోత్
పునః కాషాయ వసనా యథాపూర్వం చచార సా ౨౯
1జనకోపి ముదా యుక్త స్తూష్ణీమేవ పురీం నిజాం.
తోరణాద్యై శ్శోభయిత్వా సైన్యేన పరివేష్టితః, ౩౦
విశ్వామిత్రాంతికం గత్వా నత్వా సంపూజ్య తం మునిం.
అజ్ఞాతఇవ తౌ పృష్ట్వా శ్రుత్వా తద్వృత్త మాదరాత్, ౩౧

1. ఆనందరా. సారకా. 3 స.

౨౩-౨౪. ఈ యర్థముగల సీతా శ్లోకమును విని శ్రీరాముఁ డమందానంద భరితుఁడై చిలుకకు వరమిచ్చి యిట్లు చెప్పెను. "ఓ శుకమా! నా యీ రత్నాంగుళీయకము నిచ్చెదను. నీవు నీముక్కుతో నద్దానిని కొని పోయి యామెకిమ్ము. వెంటనే విషమంతయు శమించును.

౨౫. ఓ శుకమా! ఇయ్యది గారుత్మతమను రత్న మీ రత్నము ధరించిన మాత్రాన విషము శమించును.

౨౬-౨౭-౨౭½. ఈ నా సందేశము నో శుకమా! యా సీతకుఁ దెల్పుము. పూర్వము మన్మథుఁ డీశ్వరునిచేఁ జంపఁబడి పిశాచమాయెను. ఈమదన పిశాచము కొన్నాళ్ళనుండి నన్నును; బాధించుచునే యున్నది. నేను సీతానామ మంత్రస్మరణముచే నీపిశాచమునుఁ బోఁగొట్టుకొనుచున్నాఁడను. శివధనుర్భంగమునొనర్చి యాసీత నోదార్చెదనని యామెకు దెల్పుము.

౨౮-౨౯. ఈ విధముగా శ్రీరామనియుక్తయగు నాశుకి సీతయొద్దకేగి శ్రీరామసందేశమును దెల్పి సీతయొక్క సంతాపమునుఁ బోఁగొట్టెను. మరల చిలుకరూపును వదలి కాషాయవసనములను ధరించి యోగిని యాయెను.

30 మొ. 3౪ వరకు జనకుఁడును సంతసించి మాటలాడకనే తనపురమును తోరణాదులచే నలంకరించి సైన్యసమేతుఁడై విశ్వామిత్రసమీపము నొంది యామహర్షిని బూజించి తెలియనివానివలె శ్రీరామలక్ష్మణుల వృత్తాంతము నడిగి తెలిసికొని యాబాలురను వస్త్రాలంకారాదులచే

వస్త్రాలంకారభూషాద్యైః సత్కృత్య విధివన్నృపః
గజయోస్తౌ సమారోప్య చామరాద్యైస్సుపూజితౌ ౩౨
విశ్వామిత్రేణ మునినా నినాయ మిథిలాం పురీం.
జగ్మతు ర్వాద్యఘోషాద్యైః జనకస్య సభాం ప్రతి, ౩౩
తతోఽవతరతు ర్వీరౌ గజాభ్యాం మునినా సహ.
తస్స్వయంవరశాలాయా ముపవిష్టేషు రాజసు. ౩౪
ధనుషో రంగభూమిస్తు నిర్మితా బహురత్నకైః ౩౪½
బ్రాహ్మణాః క్షత్రియా స్తత్ర వైశ్యాశ్శూద్రా స్తథా స్త్రియః
ప్రాకృతా శ్చ తథా సర్వే నాగరా దేశవాసినః ౩౫
మునయశ్చ తథా సర్వే శిష్యైః పరివృతాః స్థితాః ౩౬
నిశ్శ్రేణికాభ్యాం న్యస్తాభ్యాం రతుస్తౌ తే కుమారకౌ ౩౬½
1తతస్తే మిలితా స్సర్వేనృపాః ప్రోచుః పరస్పరం. ౩౭
ఆహూతానా మనేనాపి నోత్సవోఽభూ న్నసత్కృతిః,
అనయోస్తు కథం తేన క్రియతేఽద్య మహోత్సవః. ౩౮
కి మంత స్థేన రాజ్ఞాఽద్య సీతా రామాయ సార్పితా,
కిమస్మాన్నిహ సమాహూయ మానభంగోఽద్యనః కృతః. ౩౯
ఏవం తేషాం నృపాణాంచ వచనాని నృపాత్మజౌ,
జనకో గాధిజశ్చాపి శుశ్రువు స్తే సమంతతః. ౪౦

1. మార్కండేయరామాయణే

సత్కరించి గజారూఢులను గాఁజేసి ఛత్రచామరాదులతోఁగూడ విశ్వామిత్ర సహితముగా శ్రీరామలక్ష్మణులను మిథిలాపురము నొందించెను— (అనఁగాఁ బురములోనికి తీసికొనివచ్చెను) ఇటుల నుత్సవములో బహులు వెడలి పురమంతయు నూరేగి వాద్యఘోషములతో జనకుని సభాస్థలమునకు వచ్చి యచట గజములనుండి వీరులగు 'రామలక్ష్మణులు' రాజులందరు నాసనులమై కూర్చొనియుండ నా సభాస్థలమున దిగిరి.

౩౫ మొ. ౩౬ వరకు. ఆ శివధనువుయుంచెడి రంగస్థలము నానారత్నములచే నలంకరింపఁబడియుండెను. అందు బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, స్త్రీలు, ప్రాకృత పురుషులు, ఆదేశమునందు నివసించునట్టి ప్రజలు నగరవాసులు శిష్యసమేతులైన మునిపుంగవులుండిరి. అట్లు గజముల మీదనుండి క్రిందికి నిచ్చెనలమార్గమున రామలక్ష్మణులు దిగిరి.

౩౭-౩౮-౩౯. అంత రాజులందఱు కలిసి పరస్పర మివ్విధముగ సంభాషించిరి. 'ఓ రాజులారా! ఈజనకుఁడు మనలను నాహ్వానించియు, నిట్టి యుత్సవము మనలకుఁ జేసియుండలేదు. ఈబాలురకు నిపుడు మహోత్సవమెట్లు జనకుఁడు చేయుచుండెను? ఇంతకుబూర్వమే జనకుఁడు సీతను శ్రీరామున కర్పించెనా మఱల నేలపిలిచి మనకిటుల మానభంగము చేయవలయును?

౪౦. ఆరాజులు పరస్పరము చెప్పుకొనుచుండెడి మాటలను శ్రీరామలక్ష్మణులును విశ్వామిత్రుఁడును జనకుఁడును వినిరి.

1 యాదృగ్భావశ్చయోఽతిష్ఠ త్తాదృగ్భావశ్చ రాఘవః,
జనకస్య సభాయాంతు ప్రాదృశ్యత తదాహరిః
రథికానాం వీరరసః రక్షసాం రౌద్రరూపవాౝ, ౪౧
స్త్రీణాం మదనరూపశ్చ విదుషాంతు విరాడివ.
ఆనందో నృపబంధూనాం భక్తానాం కరుణామయః, ౪౨
జానక్యాస్త్వనురాగస్సాన్య ద్రామోఽదృశ్యత నైకధా. ౪౩
తతస్సభాయా మృద్ధాయాం జనకః ప్రాహ శంకితః ౪౩½
2అసురసురభుజంగ వానరాణాం అథ నర కిన్నర సిద్ధచారణానాం,
సమయతి యది కోఽపిచాప మేత న్మమసహితుస్స పరిగ్రహం
కరోతు. ౪౪½
3ఇత్యుక్త్వా కారయద్రాజా సు శీఘ్రం చాప వాహకాౝ ౪౫
చాపంగృహీ త్వా బలినః పంచసాహస్రసం ఖ్యకాః
ఘంటాశత సమాయుక్తాం మణివజ్రాది భూషితాం॥ ౪౬
మంజూషామష్ట చక్రాంగా మాయసీం యత్ర తద్ధనుః
శస్త్రాగారా త్సమాదాయ జనకాయా ర్పితా తదా. ౪౬½
4నృపః ప్రాహ సభామధ్యే యోవీర స్తస్య సంసది, ౪౭
కరిష్యతి ధను స్సజ్యం తం మే సీతా వరిష్యతి.
తత్తస్య వచనం శ్రుత్వా ధను ర్దృష్ట్వాఽచలోపమం, ౪౮
అధోముఖా స్తదా సర్వే బభూవుః పార్థివో త్తమాః. ౪౮½

1. భారద్వాజరామాయణే 2. మహారామాయణే.
3. నానారామాయణసారః 3. ఆందసా. సారకా. 3 స.

౪౧. ఎవఁ డెట్టిభావము గలవాఁడో వానికి నట్టిరూపము గలవాఁ డయిరచే శ్రీరాముఁడు జనకుని సభయందుఁ గన్పడెను.

౪౨-౪౩ రథికులకు వీరరసము మూర్తీభవించినవిధముగాను, రాక్షసులకు రౌద్రుఁడుగాను, స్త్రీలకుఁ గామరూపుఁడుగాను, విద్వాంసులకు విరాట్పురుషుఁడుగాను, రాజబంధువులకు ఆనందరూపుఁడుగాను. భక్తులకు దయామయుఁడుగాను, జానకికిఁ బ్రేమమయుఁడుగాను ననేకవిధములుగా శ్రీరాముఁడు కన్పడెను.

౪౩½. అనంతరము రాజులతో నిండినసభలో జనకుఁడు సందేహము కలవాఁడై యీ క్రిందివిధముగఁ బలికెను.

౪౪½. రాక్షసులలో దేవతలలో నాగులలో వానరులలో మానవులలో కిన్నరులలో సిద్ధులలో చారణులలో నెవఁడైనను నీధనుస్సును నెక్కు పెట్టినవాఁడు నాకొమరితను పరిగ్రహింపవచ్చును.

౪౫-౪౬-౪౬½. జనకరాజిట్లు వక్కాణించి ధనుర్వాహకులనురావించెను. వారును మిక్కిలి బలముగలయోధులు, అయిదువేలమందిగలరు. వెంట నేవారాధనుస్పేటికను గొనితెచ్చిరి. ఆధనుర్మంజూష యష్టచక్రము లుఁగలిగి, రత్నాభరణాదులచే నలంకరింపఁబడి, ఘంటికాశత సమాకీర్ణంబై యయోమయంబై యలరారుచుండెను. అద్దానిని వారెల్లరు కష్టముతోఁగొనితెచ్చి జనకమహారాజున కర్పించిరి.

౪౭-౪౮-౪౮½. జనకుఁడు సభామధ్యమున నిటుల బలికెను. ఈసభయందెవఁడుధనుస్సు నెక్కుపెట్టునో వానిని నా కొమరిత యగు సీత వరింపఁగలదు. ఆజనకునివాక్యము విని పర్వతాకార మగు ధనుస్సునుజూచి రాజులందరును అధోముఖులై యుండిరి.

ధనుస్సజ్జీకృతౌ సర్వా న్నృపాన్ జ్ఞాత్వా పరాఙ్ముఖాన్.
ధనుష సన్నిధిం గత్వా విహస్య జనకం ప్రతి. ౪౯
తదాతిగర్వసంమూఢః సభాయాం రావణోఽబ్రవీత్. ౫౦

1సార్ధం హరేణ హారవల్లభయాఽగికీశ హేరంబ షణ్ముఖ వృషప్ర
మథావకీర్ణం, కైలాస ముద్ధృత వతో దశకంధరస్య కేయంచ
తే ధనుషిదుర్మదదోః పరీక్షా, ౫౧

2ఏవం వదన్ దశాస్యస్స సమోద్భూత్వా మహద్ధనుః.
వింశద్దోర్భి శ్చైకదేశం చాపస్యోర్ధ్వం చకార సః ౫౨
ఏకోనవింశద్దోర్భిశ్చ ధృత్వాచైవ మహద్ధనుః,
గుణం భూమ్యాం నిపతితం గృహీతుంహి దశాననః. ౫౩
కించి ద్భూత్వా వినమ్రి స్స దోష్ణా జగ్రాహ తం గుణం. ౫౩½
ఏతస్మి న్నంతరే తచ్చ పపాత హృదయే ధనుః, ౫౪
తదా సభాయా మూర్ధ్వాస్యః పపాత స దశాననః. ౫౪½
మకుటః పతితో భూమౌ ముక్తకచ్ఛో హ్యభూ త్తదా, ౫౫
దృష్ట్వా విజహాసు స్సర్వే సభాయాం పార్థివో త్తమాః. ౫౫½
తదా ప్రాణాంతికం హ్యాసీ ద్రావణస్య సభాంగణే, ౫౬
అక్షీణి భ్రామయామాస లాలాఽస్యేభ్యో వినిర్యయౌ.
తదా సంవేష్టయామాసు ర్మంత్రిణో రాక్షసస్యచ, ౫౭
ధను రుచ్చాలనేఽశక్తా స్తే భవన్నైవ సంసది. ౫౭½

1. మహారామాయణే. 2. ఆనందరామా, సారకాం. 3 స.

౪౯-౫౦. అప్పుడు రావణుడు ధనుస్సెక్కు పెట్టుటలో రాజులందఱు పరాఙ్ముఖులైరని తెలిసికొని అధికమైన గర్వముకలవాడై ధనుస్సు దగ్గరకువెళ్ళి జనకునిగూర్చి నవ్వుచు నిట్లు పలికెను.

౫౧. ఓజనకుడా! శంకరునితోఁ బార్వతితో గణేశునితోఁ గుమారస్వామితో వృషభముతోఁ బ్రమథగణములతో నిండియున్న కైలాసపర్వతము నెత్తిన నాకును నీధనుస్సువిషయమై బాహుపరీక్ష కావలయునా?

౫౨. ఈప్రకారముగా రావణాసురుఁడు చెప్పుచు జనకునిచేఁ బ్రార్థితుఁడై విన్రముడై యాధనుస్సును నిరువదిబాహువులచే నూర్ధ్వముగా నెత్తెను.

౫౩-౫౩½. అప్పుడు నారి క్రిందకుజారిపోఁగా పందొమ్మిదిచేతులతో ధనుస్సును పైకెత్తి యొకచేతితో భూమియందుఁ బడినవారిని వంగి తీసికొనఁబోయెను.

౫౪-౫౪½. ఇంతలో నాధనుస్సు రావణునిహృదయమునందు జారిపడెను. అపుడు సభలో రావణుఁ డూర్ధ్వముఖుఁడై పడిపోయెను.

౫౫-౫౫½. కిరీటము భూమియందుఁబడెను. అపుడు సభయందుండెడి రావణునిజూచి పరిహసించిరి.

౫౬-౫౭-౫౭½. ఆసభాస్థలమున రావణునకపుడు ప్రాణాంతక మయ్యెను. కండ్లుతిరుగుచు ముఖములనుండి చొంగ కార్చుచుండెను. (నురుగులు గ్రక్కుచుండెను) అప్పుడు రావణుని మంత్రులు చుట్టుకొనిరి. ధనుస్సును దోసిపైచుటయందు వారందఱు నసమర్థులై యుండిరి.

తత స్సభాయాం జనకః పునః ప్రాహేతి శంకితః,
జీవదానం కరోత్వస్మై దశాస్యాయ నృపాగ్రతః.
1తచ్ఛ్రుత్వామంత్రిణ స్సర్వే వేష్టయామాసు రూర్జితా,
వమన్ రుధిర మస్ఫుతం శతఘటపరిమాణాధికం, హస
పతిమండలీపరివిలోకనే లజ్జితః, అమాత్యైశ్శృతరక్షణో
ధనుర్విముక్తః ఖలః, యయా సమధిరుహ్య తం నిజవిమా
మభ్రే పథి.


ఇతి శ్రీరామాయణ సారోద్ధారే
బాలకాండే అష్టాదశ స్సర్గః.

ఏకోనవింశ స్సర్గః.

2సభాయాం నృపయుక్తాయాం జనకస్య పురోహితః,
శతానందో వచః ప్రాహ శృణ్వతాం సర్వభూభృతాం. ౧
శృణుత జనకశుల్కం క్షత్రియా స్సర్వ ఏతే దశవదనభుజానాం
కుంఠితా యత్ర శక్తిః, నమయతి ధనురైశం య శ్శరా
రోపణేన త్రిభువనజయలక్ష్మ్యా, జానకీ తస్య దారాః. ౨
3యస్సజ్యాం ప్రకురుతే స నరపాలో జనకజామాతా,
యస్సజ్యాం నకురుతే తస్యాపి జనకజా మాతా. 3

---

1. శివరామాయణే. 2. హనుమద్రామాయణే.
3. నానారామాయణసారః.



సీతాస్వయంవర మంటపమున ధనువునెక్కుఁబెట్టఁజాలక
రావణుఁడు లంకకుఁబరువెత్తుకొని పోవుట.

౫౮-౫౯. పిదప సభయందు జనకుఁడు సందేహాస్పదుఁడై తిరిగి 'ఓరాజులారా!' యీరావణునకు మీరు ప్రాణదానముచేయుఁ' డని పలుక రాజమంత్రులందరు చుట్టుముట్టిరి.

౬౦. వారతికష్టముచే రావణుని హృదయమందు పడినధనుస్సును తొలఁగింప నూరుకుండలరక్తముఁ గ్రక్కుచు తనను జూచి రాజలోకము పరిహసించుచుండ సిగ్గుపడి సర్వమంత్రివర్గముచే రక్షితుఁడై తన విమానము నెక్కి యంతరిక్షమార్గమున వెళ్లిపోయెను.

ఇట్లు శ్రీరామాయణ సారోద్ధారమున
పదునెనిమిదవ సర్గము.

పందొమ్మిదవ సర్గము.

---

౧. అంతరాజులతో నొప్పుచుండెడి సభలో జనకపురోహితుఁడగు శతానందుఁడు ఒక వాక్యమును బలికెను.

౨. ఓక్షత్రియులారా! మీరందఱు జనకునిశుల్కమును వినుఁడు. రావణుని భుజబలమునకును నశక్యమగు నీధనుస్సును నెవ్వఁడైన నెక్కుపెట్టిన వానిని త్రిలోకజయలక్ష్మియు జానకియు వరించెద'రని జనకపురోహితుఁడు పలికెను,

3. ఎవఁడు ధనుస్సు నెక్కుపెట్టునో అతఁడుజనకజామాత (జనకునియల్లుఁడు) యగును. ఎవఁడు ధనుస్సు నెక్కుపెట్టలేడో వానికి జనకజ మాత యగును. (అనఁగా సీతను తల్లిగాభావించవలె; భార్య కానేరదని భావము.)

తతో మంత్రివరా రాజ్ఞో వచసా ప్రాబ్రువ న్నృపాః.
ఆయాహి త్వం మగధ, నృపతే కార్ముకారోపణాయ, నాహం ౩½
స్వస్థ స్తనుగత రుజా పీడితో స్మ్యద్య బాధం.
ఆగచ్ఛాత్రాపి ప్రథితబలవా న్యత్త్వవై మ్యంగభూప, ౪½
యాసః కృతపరిణయో స్మ్యేకపత్నీవ్రతశ్చ.
ప్రోథో ఽస్యాయా హ్యధికబల! భో మాళవాధీశ! శీఘ్రం, ౫½
మార్గే తావ చ్ఛకునవిషయే కించి దాశంకితో ఽహం.
త్వా మే వారోపణఘనవిధౌ వేద్మి కాంభోజ శౌండం ౬½
శైత్యా త్కుంఠీకృతపటువిలగ్నో ఽస్మి జానీత సత్యం
అస్రుశ్రవణ మన్యతోముఖ మవాఙ్ముఖం నిశ్చలం సుశుష్క ౭½
మృదులాధరద్వయవిలేహనం తంద్రతా, అనాదృతి రపో
హతా హరధనుర్విభంగోత్సవే నృపా స్సచివయాచనే
ప్రతివచో దదు ర్దుర్బలాః. ౮½

[1]తత స్సభాయా మృద్ధాయాం జనకః ప్రాహ శంకితః ౯
ఆద్వీపా త్త్వరతో హ్యమీ నృపతయః సర్వే సమభ్యాగతాః
కన్యేయం కమనీయకోమలరుచిః కీర్తిస్తు నాతఃపరాం,
నాకృష్టం నచ టంకృతం ననమితం నోత్థాపితం స్థానతః
కేనాపీద మహో మహద్ధను రతో నిర్వీర్య ముర్వీతలం. ౧౦½

1. హనుమద్రామాయణే.

౩½. పిదప జనకునియాజ్ఞచే జనకమంత్రులు రాజులతో నిట్లు బల్కిరి.

౪½-౫½. 'ఓ మగధరాజా! శివధనుస్సు నెక్కు పెట్టుటకు రమ్మని పిలువఁగా 'నేను స్వస్థుఁడనుగా లేను. దేహాస్వస్థతచేఁ బీడింపఁబడుచుంటి'నని యతఁడు సమాధానము చెప్పెను. 'ఓ యంగరాజా! నీవు ప్రసిద్ధబలవంతుఁడవని యెఱుఁగుదుము. కాన హరధనువు నెక్కు పెట్టుటకు రమ్మని పిలువ నతఁడు నిట్టుల సమాధానము చెప్పెను- 'నే నెక్కు పెట్టినను నాప్రయాసము వ్యర్థ మగును. నా కింతకుఁబూర్వమే వివాహమయ్యెను. ఏకపత్నీవ్రతుఁడను' అని యంగరాజనెను. తరువాత,

౬½-౭½. 'ఓ మాళవరాజా! నీ వధికబలవంతుఁడవు కాన శీఘ్రముగా ధనుస్సు నెక్కు పెట్టుటకు రమ్మని మంత్రులు పిలువ నతఁడు మార్గమున దుశ్శకున మగుటచే సందేహించుచుంటి'నని యుత్తరము చెప్పెను. ఓ కాంభోజరాజా! నీవు వీరుఁడ వని యెఱుఁగుదుము. కాన ధనుస్సు నెక్కు పెట్టు'మని ప్రార్థింప 'శైత్యభారముచే శరీరమంతయు నొప్పి కలవాఁడనై యుంటిని. కాన నే రాజాలనని యతఁ డుత్తరమిచ్చెను.

౮½. జనకరాజ మంత్రులిట్టుల నడుగను బిలుచుచుండ వారలు కన్నీటులఁ గొందఱును, వెడముఖముతోఁ గొందఱును, తలలువంచి కొందఱును, నిశ్చలత్వముతోఁ గొందరును పెదవులు యెండి నాలుకచేత వానిని దడుపుచుఁ గొందఱును, నిరాదరణఁ జూపుచుఁ గొందఱును, నిట్టుల శివధనుర్భంగోత్సవమందు రాజులందరు మంత్రులచే యాచింపఁబడియును, దుర్బలులై ప్రతివచనముల నెట్టులనో యిచ్చుచుండిరి.

౯. పిదప జనకుఁడు సందేహము కలవాఁడై నిండు సభలో నిట్టులనెను.

౧౦. 'ఓ రాజు రారా! ద్వీపద్వీపములనుండి మీ రందఱు వచ్చితిరి. కన్యకయూ కమనీయ మగు కాంతిగలది. కీర్తియూ ఇంతకంటే వేఱులేదు. అట్లయ్యును మీలో నెవ్వరు ధనువు నాకర్షింపలేదు. టంకారము చేయలేదు. వంచలేదు. స్థానమునుండి కదల్పలేదు. కాన విచారించినచో భూమిఅంతయు నిర్వీర్య మని తలఁచెద' నని జనకుఁడుపలికెను.

1 లక్ష్మణో ఽసహమాన స్తచ్ఛ్రుత్వా జనకభాషితం,
ఆసనా త్సహసోత్థాయ రామం వచన మబ్రవీత్. ౧౧
2 వీర శ్రీరఘునాథ! కిం బహుతయా దాసోఽస్మితే లక్ష్మణః,
మేర్వాదీనపి భూధరా న్నగణయే జీర్ణః పినాకః కియాన్,
తన్మా మాదిశ వీర యస్య భవతో వాచో విధేయస్సదా
ప్రోద్ధర్తుం ప్రచలాయితుం నమయితుం భంక్తుం స ఏష క్షమః. ౧౨
తచ్ఛ్రుత్వా రాఘవం దృష్ట్వా జనకో హ్యాఽహ శంకితః,
రామో దూర్వాదళశ్యామః జానకీ కాంచనీ లతా. ౧౩
ఉద్వాహయోగ్యౌ తౌ స్యాతాం ధనురైశం పణో మహాన్ ౧౪
3 ఏత స్మిన్నంతరే సర్వాస్సు మేధాద్యా స్త్రియశ్చ తాః.
ఇంద్రనీల ఘనశ్యామం కోమలాకృతి మవ్యయం, ౧౫
అచింత్య వైభవం రామం కృపావార్ధిం రమాపతిం.
గవాక్షజాల రంధ్రైశ్చ ప్రాసాదోపరి సంస్థితాః, ౧౬
దదృశు స్సుకుమారాంగం రామం పంకజలోచనం.
దివ్యకుండల కేయూర రత్నాలంకార శోభితం ౧౭
స్మితాస్యం కోమలోష్ఠం చ సుదంతావళిరంజితం.
సుభ్రూఫాలం చ సుస్నిగ్ధం కుంచితాలక శోభితం, ౧౮
సర్వాస్తాః ప్రార్థయామాసు రూర్ధ్వాస్యా ఊర్ధ్వసత్కరాః.
హే రమేశ రమాకాంత హే విధే మత్సురాకృతైః, ౧౯
వ్రత దానాని పుణ్యైశ్చ చాపం సజ్జీకరో త్వయం. ౧౯½

1, భరద్వాజరామాయణే 2. హనుమద్రామాయణే.
3. ఆనందరా. సారకాం. 3. సర్గ.

౧౧. లక్ష్మణుఁడు జనకునివాక్యములవిని సహింపనివాఁడై ఆసనము నుండి దిగ్గునలేచి వచ్చి శ్రీరాముని గూర్చి యిట్లు పలికెను,

౧౨. "ఓ శ్రీరామచంద్రా! బహువాక్యములతో నేమి ప్రయోజనము? నేను నీదాసుఁడను. నీయాజ్ఞతో మేరువు మొదలగు పర్వతముల నైన గణన సేయను. జీర్ణమైన ధనువది యెంత? నీవు వాచోవిధేయుఁడ నైన నాకు నాజ్ఞతీయుము. ఈధనువు నెత్తుటకును, కదల్చుటకును, వంచుటకును, విఱచుటకును నీదాసుఁడు సమర్థుఁడు."

౧౩-౧౪. ఆవాక్యమును విని శ్రీరామచంద్రుని జూచి జనకుఁడు సందేహముతో నిట్లుదలఁచుచుండెను—"శ్రీరామచంద్రుఁడు దూర్వాదళము లవలె నీలకోమలుఁడై యొప్పుచుండెను. జానకి సువర్ణలతయే. వీరిరువు రును వివాహయోగ్యులే కాని, యీధనుస్సు నొకపణముగా శివుని యాజ్ఞచే బెట్టితిని తుదకేమగునో యనుకొనెను.

౧౫ మొదలు ౧౯½ వరకు. ఇంతలో సీతాజననియగు 'సుమేధ' మొదలగు సమస్త స్త్రీలు మేడలమీఁదనుండి, గవాక్షరంధ్రములనుండి సుకుమారాంగుఁడును, పద్మాక్షుఁడును, దివ్యకుండలకేయూర రత్నాలంకారశోభితుఁడును, ఇంద్రనీలంబులను, మేఘంబులను బోలిన నల్లని మేనిచాయవాఁడును, సుందరాకారుండును, నాశరహితుండును, అపరిమిత వైభవంబుగలవాఁడును, దయాసముద్రుండును, రమానాథుండును శ్రీకాముఁడును మందహాసుఁడును, కోమలాధరోష్ఠుఁడును, సుందరదంత పంక్తిచే శోభితుండును, ముంగురులచే నొప్పుచున్నవాఁడును నగు శ్రీరాముని జూచి యాస్త్రీలందఱు నూర్ధ్వబాహుముఖులై యీవిధముగాఁ బ్రార్థించిరి. "ఓ రమేశుఁడా! మేము చేసిన పూర్వపుణ్యములచేతను వ్రతదానాదిపుణ్య ఫలముల చేతను ఈ శ్రీరామచంద్రుఁడే దనువు నెక్కు పెట్టుఁగాక."

ఏతస్మిన్నంతరే సీతా రామం దృష్ట్వా సభాంగణే, [స్గ
దివ్య ప్రాసాద సమ్మూర్ధా సఖీభిః పరివేష్టితా, ౨౦
అబ్రవీన్మధురం వాక్యం రత్నాలంకార మండితా.
హే శంభో హే విధే దుర్గే హే సావిత్రి సరస్వతి, ౨౧
హే గాయత్రి స్వరే భానో మఘవన్ యమ తోయప,
హే కుబేరానల రమే హే విష్ణో ఖగనాయక. ౨౨
ప్రవేశనీయం యుష్మాభి శ్శ్రీరామ భుజదండయోః.
చతుర్దశ సమా శ్చాహం మునివృత్త్యనుజీవినీ, ౨౩
విచరామి వనే రామో ధను స్సజ్యం కరోత్వయం, ౨౪
ఏవం నానావిధై ర్వాక్యైః సీతా దేవా నతోషయత్, ౨౪½
(సీతాయాశ్చ తదీయానాం ప్రార్థనాం తపసా విదన్,) ౨౫
1విశ్వామిత్ర స్స ధర్మాత్మా శ్రుత్వా జనకభాషితం,
వత్స రామ ధనుః పశ్య ఇతి రాఘవ మబ్రవీత్. ౨౬
2తచ్ఛ్రుత్వా స్వోత్తరీయంతు కట్యాం బధ్వా రఘూద్వహః ౨౬½
"కించిద్వీక్ష్య కటాక్షతో రఘుపతి శ్చాపం సముద్దం హసన్,
నత్వా మౌనిపదౌ శరాసన వరం సౌమిత్రి హస్తేఽర్పయన్,
విశ్వామిత్ర ముఖం విలోక్య తదనుజ్ఞాత శ్చచాలాసనా,
ద్ధర్తుం చాపమరస్య చోన్నతభుజా స్పందం చకార స్వయం. ౨౭½

1. వాల్మీకిరామాయణే ౬౭ స. 2. హనుమద్రామాయణే.

౨౦-౨౧ ఇంతలో సీత సభాంగణమునందున్న శ్రీరాముని జూచి దివ్యమైన ప్రాసాదమునందు సఖులచేఁ బరివేష్టితురాలై రత్నాలంకార మండితురాలై మధురవాక్యముల నిట్లు బలికెను.

౨౨ నుం. ౨౪½ వరకు. 'ఓశంభో, ఓబ్రహ్మదేవుఁడా, ఓదుర్గా, ఓసరస్వతీ, ఓగాయత్రీ, ఓసూర్యుఁడా, ఓఇంద్రుఁడా, ఓయముఁడా, ఓవరుణుఁడా, ఓకుబేరుఁడా ఓయనలుఁడా, ఓలక్ష్మీదేవీ! ఓవిష్ణో! ఓగరుత్మంతుఁడా! మీరందఱు శ్రీరాముని భుజదండములయందు! బ్రవేశించి యతఁడు ధనువు నెక్కుపెట్టునట్లు చేసినయెడల తత్ప్రతిఫలముగ నేను పదునాలుగు సంవత్సరములు దండకారణ్యమున మునివృత్తిచే సంచరించెదను.' ఈ మొదలగు వాక్యములచే సీత దేవతలను సంతోషింపఁజేసెను.

౨౫-౨౬ సీత, దేవతలను బ్రార్థించిన విషయమును దపశ్శక్తిచేఁ దెలిసికొని విశ్వామిత్రుఁడు జనకుఁడు చెప్పినమాటలను విని శ్రీరామునితో 'శ్రీరామచంద్రా! ఆలస్యమేల? ధనువును జూడు' మని పలికెను.

౨౬½. విశ్వామిత్ర వాక్యంబులాలించి రఘువంశకేతనుండగు శ్రీరాముఁడు తన యుత్తరీయమును గటిస్థలంబున బంధించి

౨౭½. శివధనువు నొకమాఱు గ్రీగంట వీక్షించి మోమున జిఱునవ్వొలయ మునిపుంగవుఁడగు విశ్వామిత్రుని పాదంబులకెఱగి తన కోదండంబును సౌమిత్రిహస్తంబున నుంచి, విశ్వామిత్రుని ముఖంబును జూచి యతని యనుమతివడసి, తనయాసనమునుండి లేచి యున్నత భుజంబుల నాస్ఫాలించెను.

1బ్రహ్మర్షే ర్వచనా ద్రామో యత్ర తిష్ఠతి వై ధనుః।
యయౌ చాపం నమస్కృత్య కృత్వా తంచ ప్రదక్షిణం,
పున ర్నత్వా శివం ధ్యాత్వా ధ్యాత్వా దశరథం నృపం.
సుప్తనాగ మివోత్థాప్య యేన దక్షో హతః పురా।
లీలయా తద్ధను ర్మధ్యే జగ్రాహ వచనా న్మునేః.
2గృహీతే హరకోదండే రామే పరిణయోన్ముఖే. 3౦
పస్పంద దయనం వామం జానకీ జామదగ్న్యయోః.
3స్వర్గ మర్త్య సుపాతాళ వాసినో నరరూపిణః, 3౧
ధనుర్భంగస్య సమయే పశ్యంతోఽభ్యుత మాస్థితాః.
తదా సౌమిత్రి రిత్యాహ మహోత్సాహ సమన్వితః. 3౨ 3౩
4పృథ్వీ స్థిరాభవ భుజంగమ ధారయైనాం, త్వం కూర్మరాజ! తదిదం
ద్వితయం దధాన, దిక్కుంజరాః కురుత తత్త్రితయే దిధీర్షాం,
ఆర్యః కరోతి హర కార్ముక మాతతజ్యం. 3౩
పృథ్వీ యాతి రసాతలం ఫణిపతే ర్నమ్రం ఫణామండలం,
బిభ్రత్యుత్తభ్యతి కూర్మరాట్ప్రబలినో దిక్కుంజరాః కాతరాః,
అతస్వాంతిచ బృంహితం దిశి భయైస్సార్థం ధరాధారిణః,
కంపంతే రఘుపుంగవే పురజిత స్సజ్యం ధనుః కుర్వతి. 3౪

1. ఆనందరా. సారకాం. 3 స. 2. హనుమద్రామాయణే.
3. భారద్వాజరామాయణే. 4. బోధాయనరామాయణే.

౨౬ నుం. 30 వరకు. విశ్వామిత్రుని యాజ్ఞచే శ్రీరాముడు ధనువున్నచోటికి వెళ్ళి ప్రదక్షిణ నమస్కారములు చేసి శివుని ధ్యానించి తండ్రియగు దశరథుని స్మరించి పూర్వము దక్షయజ్ఞమును నశింపజేసిన ధనువును శ్రీరాముడు విరుచుచున్నదనుకొని పాపపెరాదనో; యట్టి ధనువును శ్రీరాముడు సర్పంబునుం బోలె సులభముగా లేవదీసి విలాసముగా ధనువుయొక్క మధ్యభాగమును బట్టుకొనెను.

30. శివధనుస్సు వివాహోన్ముఖుడగు శ్రీరామునిచేఁ బట్టఁబడఁగా నాసమయమున సీతాదేవికిని బరశురామునకును నెడమకన్ను లదరెను. అనగాఁ బరశురామునకు శుభప్రదమని భావము.

3౧-3౨. ఆసమయమున స్వర్గమర్త్యపాతాళములందలి దేవతలు మొదలగువారు మనుష్యరూపధారులై ధనుర్భంగసమయమున నాయాశ్చర్యమును జూచుటకు వచ్చిరి. అప్పుడు లక్ష్మణుఁడు మహోత్సాహముతో నిట్లనెను.

33. 'ఓ భూదేవీ! నీవు స్థిరముగా నుండుము. ఓయాదిశేషుఁడా! నీవు జాగరూకుఁడవై భూమిని ధరించుము. ఓ కూర్మరాజా! నీవు నైరెంటిని ధరించుము. ఓ దిగ్గజములారా! మీరును అతిత్రయమును ధరింప నిచ్ఛగలవారగుఁడు. పూజ్యుఁడగు శ్రీరాముఁడు ధనువు నెక్కుపెట్టఁబోవుచున్నాఁడు. మీరందఱు పదిలముగ నుండుఁడు.'

34. అంత శ్రీరామచంద్రుఁడా శివునివిల్లెక్కుడుచుండ నశక్తతచే, భూమి రసాతలమును బొందుచుండెను. ఆదిశేషుని పడగలు వంగిపోయెను. కూర్మరాజు క్షోభిల్లెను. దిగ్గజములు భయపడి ఘీంకారములు చేసెను. శ్రీరామచంద్రుఁడు ధనువును నెక్కుచుండ పర్వతములు కంపించెను.

1పశ్యతాం నృసహస్రాణాం బహూనాం రఘునందనః, ౩౫
ఆరోపయ త్సధర్మాత్మా సలీలమివ తద్ధనుః.
2శిల్పసీతేవ సీతాభూ త్పశ్యంతీ రాఘవాకృతిం, ౩౬
ఝాంకృత్య శింజినం రామ స్సంయోజ్య శర మేకకం.
అకర్ణా దాచకర్షాదౌ హేలయా రఘునందనః, ౩౭
3సజ్యం వికృష్య సహసా బభంజేక్షు మివేభరాట్. ౩౭½
4అమోఘ శ్శరపాతోఽస్య భింద్యా ద్బ్రహ్మాండకర్పరం, ౩౮
అతో భజ్యే మయా కిం స్యా దితి త్వభజ్యత కార్ముకం. ౩౯½
5తస్య శబ్దో మహా నాసీ న్నిర్ఘాత సమ నిస్వనః, ౪౦
విపేతుశ్చ నరాస్సర్వే తేన శబ్దేన మోహితాః.
వర్జయిత్వా మునివరం రాజానం తౌచ రాఘవౌ. ౪౧

6భూకంపం జనయ న్నభోవిదళయ న్నంభోనిధిం క్షోభయన్,
దైత్యేయాశ్చ విమర్దయ న్గిరివరా న్భింద న్దిశః పూరయన్,
వైదేహీమపి మోదయ న్సకల గీర్వాణా న్శిరః కంపయన్,
కల్యాణే రఘురామబాణ విలసత్కోదండ చండధ్వనిః. ౪౨

---

1. శివరామాయణే, 2. వాల్మీ. ౬౭ స.
3. నారదపురాణే ఉ. కా. ౭౫ అ. 4. శివరామాయణే.
5. వాల్మీకి. రా. ౬౭ స. 6. హనుమద్రామాయణే.

౩౫-మొ ౩౭½వ. అట్లు రాజమండలము చూచుచుండ ధర్మాత్ముండగు శ్రీరామచంద్రుఁడు విలాసముగ ధనువు నెక్కు పెట్టెను. సీతాదేవి చిత్తరువులోని ప్రతిమవలె శ్రీరామచంద్రుని యాకారమును జూచుచుండెను. ఆసమయమున శ్రీరాముఁడు ధనుష్టంకారముచేసి బాణమును సంధించి యాకర్ణాంతము విలాసముగ లాగి యేనుగు చెఱకుగడను విఱిచినట్లు విఱిచెను.

౩౮–౩౯½. యమోఘమగు నీ శ్రీరామబాణము బ్రహ్మాండమును భేదించునను భయముతో ధనువాలోచించి తానే భగ్నమయ్యెను.

౪౦-౪౧. దానియొక్క ధ్వని పిడుగులతో సమానమై బయలు వెడలెను. అచటనున్న మనుష్యులందఱు నా ధ్వనిచే మోహితులై పడిపోయిరి. విశ్వామిత్రుఁడు, జనకుఁడు, శ్రీరామలక్ష్మణులు మాత్రము మూర్ఛిల్లక నిలిచిరి.

౪౨. శ్రీరాముఁడు ధనుర్భంగము చేయఁగా బయలు వెడలిన ధ్వని భూకంపము కలుగఁజేసెను. ఆకాశమును బ్రద్దలుచేసెను. సముద్రమును క్షోభింపఁజేసెను. రాక్షసులగుండెలను బ్రద్దలుచేసెను. పర్వతములను భేదించెను. దిక్కులను పూరించెను. సీతను సంతోషపఱిచెను. దేవతలను శిరఃకంపముగలవారినిగాఁ జేసెను.

1తద్బ్రహ్మ మాతృవధ పాతకి మన్మధాదిక్షత్రాంతకారి
మ పాపభీత్యా, ఐశం ధను ర్నిజపురశ్చరణాయ నూనం
దేహం ముమోచ రఘునందన పాణిశీర్షే.
2తదద్భుత మభూత్తత్ర దేవానాంపి పశ్యతాం. ౪౩
ఆచ్ఛాదయన్తః కుసుమై ర్దేవా స్తుతిభి రీడిరే,
దేవదుందుభయో నేదు ర్ననృతు శ్చాప్సరోగణాః ౪౪
3అన్తరిక్షే చ వాగుక్తాఽప్రతిమా మానుషీ కిల ౪౪½
తుల్యశీల వయోవృత్తాం తుల్యాభిజన లక్షణాం ౪౫
రాఘవోర్హతి వైదేహీం తంచేయ మసితేక్షణా.
ఇతి! వాక్యం చ ఘోషాం శ్చ శ్రుత్వా భూపా స్సముత్థితాః ౪౬
ధనుర్భంగో మృషాచేతి వదంతశ్చ పరస్పరం, ౪౬½
మూర్ఛితోత్థిత రాజన్యా కోలాహల మకుర్వత. ౪౭
సమ్మర్దపరిహారార్థం ఊర్ధ్వ మున్నాయ్య ఖండయోః, ౪౭½
ద్రష్టౄణాం దర్శనం దేయం త దశక్య మభూ న్నృణాం ౪౮
తదకార్ష స్సుమిత్రాయాః పుత్రః కౌశిక శాసనాత్,
తద ప్యద్భుతమే వాభూ ద్య దన్యేషాం వశం న తత్. ౪౯
తదా సౌమిత్రి శక్తింతు దృష్ట్వా రాజా స్వకన్యకాం, ౪౯½
ఇయేష దాతుం మనసి సు రూపా మూర్మిళాం శుభాం. ౫౦
౫౦½

1. బోధాయనరామాయణే. 2. అధ్యాత్మ. ౬ స.
3. శివరామాయణే.

౪౩. బ్రహ్మవధ, మాతృవధ, మన్మధవధ, క్షత్రియవధ చేసిన వాడనా స్వము లందుండిన దోషమును పోఁగొట్టుకొనఁదలఁచి శివధనుస్సు పురశ్చరణ చేయుటకు శ్రీరామచంద్రమూర్తియొక్క పాణిశీర్షమున దేహమును విడిచెనా యనునట్లు విరిగిపడెను.

౪౪-౪౪½. అది అత్యాశ్చర్యముగ నుండెను. దేవతలందరు చూచుచుండఁగా నాధనుస్సు అత్యద్భుతముగా భంగమయ్యెను. దేవతలు పుష్పవర్షములు గురిపించుచు స్తోత్రములు చేసిరి. దేవదుందుభులు మ్రోగెను. అప్సర స్త్రీలు నృత్యముచేసిరి.

౪౫-౪౬-౪౬½- ఆకసమునందు దివ్యవాక్కు వినఁబడెను. "శ్రీరామచంద్రునకు సమానమైన స్వభావంబును, వయస్సును, సువృత్తమును గలిగి, సద్వంశమునఁ జనించిన సీతకు శ్రీరాముఁడెంత తగినవాఁడై యున్నవాఁడు. అట్టి శ్రీరామునకు సీతయు తగినదియై యున్నది" అని పలుకుచున్న ఆకాశవాణిని, మంగళధ్వనులను విని, రాజులందరు ప్రబోధముగాంచిరి.

౪౭-౪౭½- ధనుర్భంగ మసత్యమని పరస్పరము సంభాషించుకొనుచు మూర్ఛిల్లిలేచిన రాజులు కోలాహలము చేయుచుండిరి.

౪౮-౪౯-౪౯½. ఆజనసమూహము క్రిక్కిరిసి యుండుటవలన చూచుట కెవ్వరికిని శక్యముగాక పోయెను. సమ్మర్దపరిహారార్థమై ఆయాధనుఃఖండముల నెంటిని పైకెత్తి సభ్యులకుచూపుటయవసరమైయుండెను అవ్విధమున జేయ నితరుల కశక్యమైయుండెను. విశ్వామిత్రునియానతిచే లక్ష్మణుఁడావిధమున ధనుఃఖండముల నెత్తి సభ్యులకుజూపెను. లక్ష్మణుడీవిధముగ చేయ నది యితరుల కశక్యమైనందున నత్యాశ్చర్యమయ్యెను.

౫౦-౫౦½, జనకమహారాజు లక్ష్మణుని సామర్థ్య మపుడుచూచి తన కన్యకయగు రూపవతియైన యూర్మిళను లక్ష్మణున కిచ్చుటకు మనమున సంకల్పించెను.

ద్విధా భగ్నం ధనుర్దృష్ట్వా రాజాలింగ్య రఘూద్వహం
*మేనే తం పరమాత్మానం జ్ఞానదృష్టి వశానుగః.
1విస్మయం లేభిరే సీతామాతరోంతః పురాజిరే.
రంగం ప్రాప ధరాపుత్రీ సఖీ చేటీ సమావృతా
పరివ్రాజిక యోపేతా గౌతమ్యా చ ద్వి పార్శ్వతః
సభాయాం రాఘవం గత్వా కరిణ్యా శ్చ వయస్యా చ
రామం నేత్రకటాక్షై శ్చ పశ్యంతీముదితాననా.
2సీతా స్వర్ణమయీం మాలాం గృహీత్వా దక్షిణే కరే
స్మితవక్త్రా స్వర్ణవర్ణా సర్వాభరణ భూషితా.
రామస్యో పరినిక్షిప్య స్మయమానాముదం యయౌ
తతో ముముదిరే సర్వే రాజదారా స్స్వలంకృతం.
గవాక్షజాల రంధ్రేభ్యో దృష్ట్వా లోకవిమోహనం.

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే
బాలకాండే ఏకోనవింశస్సర్గః

---

*మేనే తమితి - పద్మపురాణే ఉత్తరఖండే ౪౭ సర్గే శ్లో॥ తం దృష్ట్వా జనకో రాజా హర్ష నిర్భరమానసః, పరేశ మివతం మేనే రామం దశరథాత్మజం.

1. శ్రీరామ భాగవతే ౨౦ అ॥ 2. అధ్యాత్మ రామాయణే. ౬ స.



శివధనుర్వును విఱిచిన శ్రీరామచంద్రుని కంఠమున పుష్పహారమును వైచి సీత వరియించుట:

౫౧-౫౧½. జనకుఁడు ధనుస్సు ద్విధీకృతముగా భగ్నము కాఁగాఁజూచి శ్రీరామ చంద్రు నాలింగనముచేసికొని జ్ఞానదృష్టితో నతనిని పరమాత్మునిగాఁ దెలిసికొనెను.

౫౨. సీతయొక్క తల్లులు అంతఃపురమున నాశ్చర్యము నందిరి.

౫౩-౫౪- భూమిపుత్రియగు సీత యిరుప్రక్కల సఖీచేటీపరివృతయై పరివ్రాజికయు శతానందుని భార్యయగు గౌతమియు నిరుప్రక్కల వచ్చుచుండ రంగభూమికేతెంచెను. అంత సభామధ్యమునఁ బ్రకాశించుచున్న శ్రీరాముని నేత్రాంతములచే జూచుచు, నాడు యేనుందును దిగిచియునగవుమోమున నొలయు శ్రీరాము నొద్దకుబోయె

౫౫-౫౫½. సీత సువర్ణమాలికను దక్షిణహస్తముతోఁబట్టుకొని మందహాసము జేయుచు సువర్ణచ్ఛాయతో నొప్పుచు సర్వాభరణభూషితయై శ్రీరామచంద్రునియొక్క సన్నిధికివచ్చి యామాలిక నాతని కంఠమందుంచి చిరునవ్వునవ్వుచు వెడలిపోయెను.

౫౬-౫౬½. పిదప రాజపత్నులలంకృతుఁడును లోకవిమోహకుఁడగు శ్రీరాముని గవాక్షరంధ్రములనుండి చూచి సంతసించుచుండిరి.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమున
పందొమ్మిదవ సర్గము.

వింశస్సర్గః.

1తథా తే పార్థివాస్సర్వే మంత్రం చక్రుః పరస్పరం.
యది యుద్ధే విజేతవ్యః శ్రీరామో౽ద్య రణాఙ్గణే. ౧
తర్హ్యస్మిన్ సమయే కుష్టే జయో నో నభవిష్యతి.
సుముహూర్తే వయం యాతాస్తూష్ణీం గత్వా పురాణిహి ౨
సుముహూర్తే పునర్యోద్ధుం యాస్యామస్సకలా బలైః
ఇతి సమ్మంత్ర్య తే సర్వే తథేత్యుక్త్వా యయుర్నృపాః 3
2ప్రత్యాశ్వస్తే జనే తస్మిన్ రాజా విగతసాధ్వసః
ఉవాచ ప్రాంజలిర్వాక్యం వాక్యజ్ఞో మునిపుఙ్గవం. ౪
* భగవన్ దృష్టవీర్యో మే రామో దశరథాత్మజః,
అత్యద్భుత మచిన్త్యంచ నతర్కిత మిదం మయా, ౫

*భగవన్నితి—
తతోజనకః త్వద్వాక్య మాత్రాద్విశ్వాసో మే నజా
తః అతో మమాపరాధం క్షమస్వేతి విశ్వామిత్రం సంబోధయ
తి భగవన్నితి. దృష్టవీర్యః ఇదానీం ప్రత్యక్షీకృత పరాక్రమః
అత్యద్భుతం ఈశ్వర తేజోభివ్యంజకత్వా దత్యాశ్చర్యం అచిన్త్యం
బాలత్వాదసంభావ్యం ఇదం శ్రీరామకర్తృకధనుర్భంజనం నత

1. ఆనందరా. సారకాం. 3 స.
2. వాల్మీకిరామాయణే. ౬౭ స.

ఇరువదవ సర్గము

౧-౨-3. అప్పుడారాజులందరు పరస్పరము 'శ్రీరాముని రణాంగణమున నేడు
ము జయించినచో బాగుండు' నని యాలోచించుచుండఁగా మరి
కొందఱు 'ఓ రాజులారా! మనకు జయము కలుగ నేరదు. మన ము
సుముహూర్తమున బయలుదేరి వచ్చితిమి' అనియును, మఱల
మనమందఱము మంచిముహూర్తమునవచ్చి యుద్ధముచేయుదమని
యాలోచించి వెడలిపోయిరి.

౪. ఆజనము నాశ్వసించి జనకుఁడు భయరహితుఁడై విశ్వామిత్రు
నితోఁ జేతులు జోడించి యీవిధముగ పలికెను.

౫-౬. 'ఓ విశ్వామిత్రుఁడా! శ్రీరామచంద్రుని బలపరాక్రమములు ప్రత్య
క్షముగఁ జూడఁబడినవి. అతఁడు చేసినపని అత్యద్భుతము. సహింప
నశక్యము, ఇట్టిమహత్కార్య మితఁడు చేయు నని నే నూహించి

* భగవన్నిత్యాది శ్లోకవ్యాఖ్యానము. ఓవిశ్వామిత్ర మహ
ర్షీ! తమ వాక్యముచేతనే నాకునమ్మిక కలుగలేదు. కాన నాయపరాధ
మును క్షమించుమని విశ్వామిత్రుని "భగవన్" అని సంబోధించుచున్నాఁడు
దృష్టవీర్యః—ఇప్పుడే ప్రత్యక్షముగాఁ జూడఁబడిన పరాక్రమము గలవాఁడు
ను, అత్యద్భుతం=ఈశ్వరుని పరాక్రమము నభివ్యక్తము జేసినది కాన
నాశ్చర్యకరమైనది. అచింత్యం=శ్రీరాముఁడు బాలుఁడు కావున నూహించు

జనకానాం కులే కీర్తి మాహరిష్యతి మే సుతా,
సీతా భర్తార మాసాద్య రామం దశరథాత్మజం.

[1]అహో వక్షస్థలే లక్ష్మీ ర్బాహ్వోః పృథ్వీ చ గమ్యతే
అహో ముఖమహో బాహూ అహో నేత్రే దయామయే.
అహో ఽస్య చరణాంభోజే నృప సంవాహనోచితే
దృశి స్వర్గో లయో మధ్యే కిమసౌ పురుషర్షభః
భగవా న్హరి రేవాయ మవతీర్ణో మహీతలే

ర్కితం సర్వజ్ఞేనభవతా సాకూతముక్త ప్రాయే ప్యేవం భవిష్యతీతి మయా నానుమితం ఈశ్వరాతిరిక్త వస్తు న్యనుమానస్య ప్రమాణత్వేపి ఈశ్వరాంశే ప్రత్యక్షమేవ భవసేవ ప్రమాణమితి భావః!

♦జనకానామితి. కీర్తి మాహరిష్యతి, కీర్తిం ఆహరిష్యతి సంపాదయిష్యతీత్యర్థః కీర్తికథనం "కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయ" ఇతి కృత జనక వంశ్యా బ్రహ్మవిద ఇతి" అనంతంబత మేవిత్తం యస్యమేనాస్తి కించన మిథిలాయాం ప్రదగ్ధాయాం నమేకించి దహ్యాత ఇతి ప్రోక్త నిరతిశయకీర్తిమతా మపికులే "కులం తారయతే తాత సప్త సప్తచ సప్తచే" తివత్ మేసుతా సీతా జనకానాం కులే కీర్తి మాహరిష్యతి ప్రకటీకరిష్యతి. కిం కృత్వా? భర్తారమాసాద్య రామం దశరథాత్మ

1. శ్రీరామ భాగవతే గ అ.

యుండ లేదు. నా పుత్రికయగు సీత శ్రీరాముని భర్తనుగా బొంది జనక వంశపు రాజులకు కీర్తిని గలుగఁజేయఁగలదు.

2-5-54 ఏమి యాశ్చర్యము? శ్రీరాముని వక్షఃస్థలమున లక్ష్మియు, భుజబలయందు భూమియు గన్పట్టుచున్నవి. ఏమియాతని ముఖము, ఏమియా నేత్రములు, ఈ నేత్రములనుండి దయారసము ముట్టిపడుచున్నయదే? ఏమి యైశ్వర్యమీతని పాదపంకజములు రాజులు సేవింప దగియున్నవి. ఈతని నేత్రములయందు స్వర్గము మధ్యమున లయము గన్పట్టుచున్నది. ఏమి యీపురుషపుంగవుఁడు సాక్షాద్విష్ణుమూర్తియా? విష్ణువే భూలోకమున నవతరించెనా?

టకు నైతము సాధ్యము కానిది. లైన నీ శ్రీరామునిచేఁ జేయబడిన శివధనుర్భంగము, నతర్కితం=సర్వము తెలిసిన మీరలు గూఢముగా నిట్లగునని చెప్పినను మృత్పిండ బుద్ధి నగునాచే నూహింపఁబడలేదు. ఈశ్వరునికంటె నితరమగు వస్తువు విషయమున ననుమానము ప్రమాణమైన నీశ్వరాంశమున మాత్రము ప్రత్యక్షమే ప్రమాణమనిభావము

‡కీర్తిం — కీర్తిని' ఆహరిష్యతి = సంపాదింపఁగలదనియర్థము. కీర్తియని చెప్పుచే "జనకుఁడు మున్నగు రాజులు కర్మలచేతనే సిద్ధిఁ బడసియున్నారు." అనియుండుటచే జనకవంశమునఁ బుట్టినవారందరు బ్రహ్మవేత్తలుగ నుందురు "మిథిలానగరము కాలిపోయినను నాకేమియుఁ గొరంతలేదు. ఇయ్యది లేకపోయినను నాకనంతమగు విత్తముగలదు" అనునట్టివంత యశస్సమాయుక్తంబైన జనకరాజులవంశంబునందు "ఇరువదియొక్క తరములవారిని తరింపఁజేయును." అనునటుల నాకుమార్తెయగు సీత జనకరాజుల వంశమునందలికీర్తిని ఆహరిష్యతి = ప్రకటింపఁజేయఁగలదు. ఏమిచేసి? యనిన దశరథనందనుఁడగు శ్రీరాముని భర్తనుగాఁబొంది యావంశమునందలి కీర్తినిఁ బ్రకటింప

జం భర్తారం బిభర్తీతి భర్తా=స్థితికర్తారం. ఇదంచ జన్మస్థితి మో రప్యుపలక్షణం ఏతేన "యతో వా ఇమాని భూతాని జా యంతే" ఇత్యాది శ్రుత్యర్థో దర్శితః రామం రమయతి భక్తా న్స్వానంద ప్రాపణేనేతి రామః ఏతేన "ఆనన్దో బ్రహ్మేతి వ్యజా నాత్" ఇతి శ్రుత్యర్థో - దర్శితః. దశరథాత్మజం దశరథత్వేనా వతీర్ణస్య కశ్యపస్య తపఃఫల భూతం ఆసాద్య ప్రాప్య ఆసాద్య చాత్ర స్వవశీకృతే శ్వరకత్వం ఆఙో వ్యాప్యర్థకత్వాం గీకారా దిత్యర్థః.

యద్వా జనకానాంకులే కీర్తిమిత్యత్ర అకీర్తిమితి పదచ్ఛేదః అయోనిజాయా విధివశాన్మత్సుతాత్వేన పరికల్పితాయా స్సర్వే శ్వర్యా అపి, మదీయపణనిర్వహణాఽశక్త్యా కేనాపి పుంసాఽద్యా ప్యనూఢాయా అస్యాస్సంబన్ధోఽస్మాకమితః పూర్వం కేనాప్య కలంకితానామపయశ ఏవాఽభూత్. తామకీర్తిం రామం భర్తార మాసాద్య ఆహరిష్యతి ఆసమన్తాన్నాశయిష్యతీ త్యర్థః. యద్వా కంచి ద్యోనిసంభవం భర్తారం ప్రాప్య మమసంబన్ధ కలంకరూపా పయశ స్సంపాదయిష్యత్యేవ. రామాదన్యపురుష సంబన్ధే. ధనుర్భంగా సంభవేచ. తన్నేత్యుచ్యతే అకీర్తి మాహరిష్యతీతి. యద్వా, జనకానామితి వచనేన తద్వంశీయానాం సర్వేషాం కీర్తి మాహరిష్యతి సద్యః ప్రాపయిష్యతీ త్యర్థః.

చేయఁగలడు. భర్తారం — భరించువాఁడు కావున భర్త, స్థితి కర్తయని యర్థము. ఇత్యాది సృష్టిస్థితిలయములకు నైత ముపలక్షణము. ఇట్లనుటచే "యతో వా ఇమానిభూతాని జాయంతే" అను నుపనిషదర్థము సూచితము. రాముఁడు తన భక్తుల కానందమును గలిగించి రమింపఁజేయువాఁడు కావున రాముఁడు. ఇట్లనుటచే "ఆనన్దో బ్రహ్మేతివ్యజానాత్" అను శ్రుత్యర్థము సూచితము. దశరథాత్మజం — దశరథుఁడుగా నవతరించిన కశ్యపునియొక్క తపస్సుకు ఫలీభూతుఁడు, అట్టి శ్రీరాముని, ఆసాద్య — పొంది, పొందుటయన ఆసాద్యయను పదంబునఁగల ఆఙ్ అను నుపసర్గమున కభివ్యాప్త్యర్థముకలదు కాన పరమేశ్వరుని తన యధీనముచేసుకొని యనియర్థము. లేక "జనకానాంకులేకీర్తిం -అనుచోట "అపకీర్తిం" అని యు,పదవిభాగముచేయనగును, అయోనిజనై దైవవశంబున నాకుఁ బుత్రికయైన సాక్షాత్పరమేశ్వరియొక్క వివాహసందర్భమున నాచే నిర్ణయింపఁబడిన యీశివధనుర్భంగరూపణమును నిర్వహించునట్టి పురుషుఁడు లేనిచో నాయమసంబంధ మెట్టికలంకములేని మావంశమునకుఁ గళంకమును గలిగించుచున్నది. అట్టియపకీర్తి నీసీత శ్రీరాముని భర్తనుగావరించి, ఆహరిష్యతి = పోఁగొట్టఁగలదని యర్థము.

లేక - యోనిసంభవుఁడగు నొకానొకపురుషుని భర్తనుగాపొంది, రామేతరుని వరించుటచేతను, ధనుర్భంగమాతఁడు చేయమిచేతను మావంశము నకపయశంబునుఁ జేగూర్పఁగలదు.

లేక - జనకానాం - అని బహువచనముచేత నావంశీయులకెల్లరకును, గొప్పకీర్తినిఁ గలిగింపఁగలదని తాత్పర్యము.

[1]దిష్ట్యావయ ద్దశరథో గృహ మృశ్యశృంగం, దిష్ట్యా సపవ
తమయాజయ ద్వృద్ధికామః, దిష్ట్యా సుతా స్సముభవన్
రాజ్ఞో, దిష్ట్యా మామాంతిక మిమహా భవతా చ నీతా. ౯½
[2]భో! కౌశికముని శ్రేష్ఠ పత్రం ప్రేషయ సత్వరం,
రాజా దశరథ శ్శీఘ్ర మాగచ్ఛతు సపుత్రకః ౧౦
వివాహార్థం కుమారాణాం సదార స్సహమంత్రిభిః, ౧౧
తథేతి ప్రేషయామాస దూతాం స్త్వరిత విక్రమాన్. ౧౧½
జనకేన సమాదిష్టాః దూతాస్తే క్లాంతవాహనాః ౧౨
[3]త్రిరాత్రముషితా మార్గే తేఽయోధ్యాం ప్రావిశన్ పురీం. ౧౨½

[4]తే గత్వా రాజశార్దూలం రామశ్రేయో న్యవేదయన్. ౧౩
శ్రుత్వా రామకృతం రాజా హర్షేణ మహతా ప్లుతః ౧౩½
మిథిలా గమనార్థాయ త్వరయామాస మంత్రిణః ౧౪
గచ్ఛంతు మిథిలాం సర్వే గజా శ్వ రథ పత్తయః
వసిష్ఠ స్త్వగ్రతో యాతు సదార స్సహితోఽగ్నిభిః ౧౫
రామమాతౄ స్సమాదాయ మునిర్మే భగవా న్గురుః ౧౫½
[5]ఇత్యుక్తవాం స్తదా సర్వే శ్రుత్వా హర్ష పరిపూరితాః. ౧౬
గ్రామ దేవ్యా స్సురాణాం చ శేష నాగస్య పూజనం
సా చకారా నందయుక్తా కౌసల్యా ప్రాహ నిర్జరాన్ ౧౭

---

1. హనుమద్రామాయణే. 2. అధ్యాత్మరా. ౬ స.
3. వాల్మీకి రా. ౬౮ స. 4. అధ్యాత్మ, ౬ స. 5. మంగళరామాయణే

౯½. దశరథుఁడు పూర్వపుణ్యవశంబున ఋశ్యశృంగమహర్షిని తనయింటికి రావించెను. ఆఋశ్యశృంగుఁడు దశరథునిచేఁ బుత్రకామేష్టి యను యాగమును జేయించెను. అదియును దైవాధీనమే. ఈదశరథ మహారాజున కీకల్యాణపుత్రులు దైవాధీనముగనే జనించిరి. ఇప్పుడీ విశ్వామిత్రుఁడా దశరథనందనుల నిటకుఁ గొనితెచ్చుటయును దైవానుగ్రహమువలననే కలిగెను.

౧౦-౧౧. ఓ కౌశికుఁడా! శీఘ్రముగా దశరథుఁడు పుత్రసమేతముగ మంత్రిసహితముగ భార్యాపరివారాదులతో వివాహమునకు శీఘ్రముగా వచ్చునటులఁ బత్రమును బంపుఁడని జనకుఁడు విశ్వామిత్రుని బ్రార్థించెను.

౧౧½-౧౨-౧౨½. అలాగేనని త్వరితగతిగల దూతలను బంపఁగా మూఁడు దినములు మార్గములో నుండి నాల్గవ దినమున నాదూత లయోధ్యను బ్రవేశించిరి.

౧౩-౧౩½. ఆదూతలు వెళ్ళి దశరథునితో శ్రీరాముని శౌర్యమున్ను దెలియఁజేసిరి. శ్రీరామునకుఁ జరుగఁబోవు శుభమును విని దశరథుఁడు మహానందమును బొందెను.

౧౪-౧౫-౧౫½. దశరథుఁడు మిథిలానగరమునకు బోవుటకై తన మంత్రులను త్వరపెట్టుచుండెను. చతురంగబలంబులు బయలుదేరవలయును. వసిష్ఠుండరుంధతీసహితుఁడై యగ్నులతోడ ముందుగాఁ బోవలయును. నాగురువగు వసిష్ఠభగవానుఁడు రామమాతలనుఁగూడ వెంటనిడుకొని పోవలయును అని, చెప్పెను

౧౬—౧౭. ఈవిధముగా దశరథుఁడు వచింప నటనున్నవారందరు కరము హర్షించిరి. కౌసల్యయును గ్రామదేవతకును దేవతలకును, శేషనాగునకును బూజలొనర్చి దేవతలనుగూర్చి యిట్లు ప్రార్థించెను. "ఓ దేవతలారా, మీకు మఱలనొకమారు పూజలొనర్తును. శ్రీరామునకు వివాహమగునట్లు వర మొసంగుడు.

పునర్బలిం ప్రదాస్యామి వరశ్చాయం ప్రదీయతాం
శ్రీరామచంద్రకల్యాణం భవత్యేవం నివేదయే ౧౮
1తతో రాత్ర్యాం వ్యతీతాయాం సోపాధ్యాయ స్సబాంధవః ౧౮½

మహాత్మా సేనయా సార్థ మాయుక్త్యా త్వరితో యయౌ. ౧౯
గత్వా చతురహం మార్గం విదేహా నభ్య పేయివాన్. ౧౯½
2సీతాకల్యాణ సౌభాగ్యం ద్రష్టుకామా మహర్షయః ౨౦
జగ్ము ర్జనక రాజస్య పుర మైక్ష్వాక సంయుతాః
కౌసల్యాచ సుమిత్రా చ యాశ్చాన్యా రాజయోషితః ౨౧
3ఆగతం రాఘవం దృష్ట్వా రాజా హర్ష సమాకులః
ప్రత్యుజ్జగామ జనక శ్శతానంద పురోధసా. ౨౨
యథోక్త పూజయా పూజ్యం పూజయామాస సత్కృతం. ౨౨½
4స తస్మి న్నన్తరే విప్రో విశ్వామిత్రో మహామునిః ౨౩
సౌమిత్రిణా చ రామేణ హ్యాగతో నృపసన్నిధిం ౨౩½
ఉవాస పరమ ప్రీతో జనకేన సుపూజితః
పుత్రౌ గృహ్ణీష్వ రాజేన్ద్ర న్యాసభూతౌ మమార్పితౌ ౨౪
భాగ్యా ద్భగవతాం భాతి స్సర్వత్ర కిలజాయతే. ౨౪½

---

1. వాల్మీకి, ౬౯ సర్గసారం. 2. ఉమాసంహిత.
3. వాల్మీకి రా. ౬౯ స. 4. వాల్మీకిరామాయణే ౬౯ సర్గసారః.

౧౮½–౧౯–౧౯½. పిదప దశరథుఁడా రాత్రి గడపి మఱునాఁడు బంధువులతో నుపాధ్యాయులతో సేనతో బయలువెడలి రథారూఢుఁడై త్వరితముగాఁబోవుచు నాల్గుదినములు మధ్యమార్గమున గడపి యైదవదినమున మిథిలాపురమును జేరెను.

౨౦–౨౧. మహర్షులెల్లరు సీతాకల్యాణ మహోత్సవమును జూడఁగోరిన వారై యిక్ష్వాకువంశీయులతోఁగూడి జనకరాజపట్టణమగు మిథిలానగరమునకుఁబోయిరి. కౌసల్య, సుమిత్ర, మున్నగు రాజభార్యలందరునుఁబోయిరి.

౨౨–౨౨½. దశరథుఁడు మిథిలాపురికి వచ్చినట్లు తెలిసికొని జనకుఁడు పురోహితులతో బయలుదేరి యెదుర్కొని పూజనీయుఁడగు నా దశరథుని నర్ఘ్యపాద్యాదులచేఁ బూజించెను.

౨౩–౨౩½. ఇంతలో మునిసత్తముఁడగు విశ్వామిత్రుఁడు శ్రీరామలక్ష్మణ సమేతుండై రాజునొద్దకేతెంచెను.

విశ్వామిత్రుఁడు చెప్పుచున్నాఁడు—

౨౪–౨౪½. ఓ రాజశ్రేష్ఠుఁడవగు దశరథా! నీపుత్రులను న్యాసముగా నాకర్పించితివి. మరల నీపుత్రులను గ్రహింపుము. లోకమున భాగ్యవంతులకైశ్వర్యము భాగ్యవశంబునఁ జేకూరును.

దశరథ ఉవాచ—

యోగినాం దుష్కరం నైవ క్షమ్యతాం శిష్యవత్సల,
రామస్తు లక్ష్మణేనాసు వవందే చరణౌ పితుః ౨౧
1తతోహృష్టో దశరథో రామం వచన మబ్రవీత్ ౨౫
దిష్ట్యా పశ్యామి తే రామ ముఖంఫుల్లాంబుజోపమం ౨౬
మునే రనుగ్రహా త్సర్వం సంపన్నం మమ శోభనం
ఇత్యుక్త్వాఽఽఘ్రాయ మూర్ధాన మాలింగ్య చ పునః పునః ౨౭
హర్షేణ మహతా యుక్తో బ్రహ్మానంద గతో యథా ౨౮
తతో జనక రాజేన మందిరే సన్నివేశితః
శోభనే సర్వశోభాఢ్యే సదార స్ససుత స్సుఖీ ౨౯
హర్షేణ మహతాఽఽవిష్టో బ్రహ్మానందగతో యథా. ౩౦
సేవాయా స్సమయో మమే తి మనసా నిశ్చిత్య దేవాధిప,
స్స్వస్యైరావణ ముక్త లక్షణయుతం సంప్రేషయామాసస్సః,
గంధర్వాప్సరసో మృదంగసహితాన్ దివ్యాం స్తథాముంముఖీ
కల్పద్రూనథ కామధేను సహితాన్ చింతామణిం సత్వరః. ౩౧
2స్వమాహాత్మ్యం ప్రకటయితుం జానకీ త్వష్టసిద్ధికాః
శ్వశ్రూశ్వశురసేవాయై న్యయోజయ దమానుషాః. ౩౨
తతః ప్రభాతే జనకః ప్రత్యువాచ మహామునిం. ౩౩

---

1. అధ్యారా. ౬ స.
2. హనుమద్రామాయణే.

దశరథుఁడు చెప్పుచున్నాడు.—

౨౧-౨౫. శిష్యవాత్సల్యముగల విశ్వామిత్రా! నా యోగులకు దుష్కరమెద్దియును లేదు. నా యపరాధమును క్షమించుము. ఇట్లు చెప్పుచుండఁగనే శ్రీరామలక్ష్మణులు తండ్రి పాదములకు నమస్కరించిరి.

౨౬-౨౭-౨౮-౨౯. పిమ్మట దశరథుఁడు సంతసించినవాఁడై శ్రీరామునితో నిట్లు చెప్పెను. ఓ శ్రీరామా? వికసించిన తామరవంటి నీముఖమును జూచుచున్నాను. ఈ విశ్వామిత్రుని యనుగ్రహముచే శోభనంబులు చేకూరెను.” అని యిట్లు చెప్పి యాతని శిరంబు మూర్కొని పలుమాఱు కౌఁగిలించుకొని బ్రహ్మానందమునుఁ బొందినవానివలె యమందానందంబునొందెను. పిమ్మట జనక మహారాజు దశరథుని భార్యాసహితుని తన మందిరమునఁ బ్రవేశపెట్టి సర్వభోగములనుఁ గలుఁగఁజేయుచుండెను.

౩౦. దశరథుఁడును శ్రీరామలక్ష్మణులను జూచి సంతసించినవాఁడై జనకునిచేఁ బూజింపఁబడినవాఁడై బ్రహ్మానందమును బొందినవానివలె మహానందమును బొందుచుండెను.

౩౧. దేవతలకుఁ బ్రభువగు దేవేంద్రుఁడు శ్రీరాముని వివాహసమయమున నిదియే శ్రీరామసేవకు యుక్తసమయమని మనంబున నిశ్చయించి శుభలక్షణలక్షితంబగు తన యైరావణమునుఁ బంపెను. మృదంగంబులతోఁ గూడిన గంధర్వులను, అప్సరసలనుఁ బంపెను. దివ్యమంగళభుజలను, కల్పవృక్షములను, గామధేనువును, చింతామణినిఁ బంపెను.

౩౨. జానకి తనమాహాత్మ్యమును బ్రకటింపఁదలచి యష్టసిద్ధులను శ్వశ్రూశ్వశురుల సేవకొఱకు నియోగించెను.

౩౩. పిమ్మట ప్రాతఃకాలమున జనకుఁడు మహర్షినిగూర్చి యిటులఁబలికెను.

1ఇక్ష్వాకూణాం గృహం చేత ద్వయం తేషాంచ కింక ౩౩
-రాః భుజ్యతాం రమతాం చాత్ర కృపాంకృత్వా మమోప
౩౩½
2దదామి పరమప్రీతో వధ్వౌతే మునిపుంగవ. ౩౪
సీతాం రామాయ భద్రం తే ఊర్మిళాం లక్ష్మణాయచ ౩౪½
* మఘాహ్యద్య మహాబాహో తృతీయే దివసే ప్రభో, ౩౫
ఫల్గున్యా ముత్తరే రాజా స్తస్మిన్వైవాహికం కురు. ౩౫½
3ఏవ ముక్తవంతం వై దేహం విశ్వామిత్రో మహామునిః, ౩౬
ఉవాచ వచనం వీరం వసిష్ఠసహితో నృపం. ౩౬½
భ్రాతా యవీయాన్ ధర్మజ్ఞ ఏష రాజా కుశధ్వజః. ౩౭
అస్య ధర్మాత్మనో రాజ న్రూపేణాప్రతిమం భువి,
సుతాద్వయం నరశ్రేష్ఠ పత్న్యర్థం వరయామహే, ౩౮
భరతస్య కుమారస్య శత్రుఘ్నస్య చ ధీమతః ౩౮½

---

* మఘేతి శ్లోకార్థ పర్యాలోచనయా ఉత్తర ఫల్గున్యాం వివాహః ప్రశస్త ఇతి సూచితం తథాచ బోధాయనః "రోహిణీ మృగశీర్షణ్యుత్తర ఫల్గునీ స్వాతీ తి, వివాహస్య నక్షత్రాణి" ఇత్యుక్తత్వా త్తత్రథోక్తం.

---

1. భారద్వాజరామాయణం. 2 వాల్మీకిరా. ౭౧ స.
3. వాల్మీకిరా. ౭౨ స.

33-33½ ఓవసిష్ఠమహర్షివర్యా! మార్కండేయ రామాయణమున ఇత్యాది పరమపావనులగు యిక్ష్వాకరాజుల గృహము, మేము వారికింకరులము. నాయందు దయయుంచి యథేచ్ఛముగ నెల్లసుఖంబులనుభవింపుడు క్షమింపుఁడు.

34½. ఓవసిష్ఠమహాముని! నీకు మంగళమగుంగాక! పరమసంతోషము నాయిద్దరికొమార్తెల నిచ్చెదను. శ్రీరామునకు సీతను, లక్ష్మణునకు నూర్మిళను ఇచ్చెదను.

35-35½. మహానుబాహుండవగు దశరథమహారాజా! ఈ దినమునందు మఘానక్షత్రము గదా! ఇంక నేటికి మూఁడవదినమునందు శుభప్రదం బగు నుత్తరఫల్గునీ నక్షత్రమునందు వివాహకార్యమును జేయించుము.

36-36½. విశ్వామిత్ర మహాముని ఇట్లు చెప్పి యూరకున్న జనకమహారాజునుజూచి వసిష్ఠసహితుడై జనకునిగూర్చి యిటులఁ బలికెను.

37-38-38½. ఈ కుశధ్వజమహారాజు నీకుఁ దమ్ముఁడు చాలధర్మముల నెఱింగినవాఁడు ఓపురుషశ్రేష్ఠుఁడవగు జనకుఁడా! ధర్మాత్ముడగు నీకుశధ్వజుని కూతుల నిద్దఱను సౌందర్యముచే నసమానురాండ్రు గాన వారినిర్వురను భరతునికొఱకును, ధీమంతుఁడగు శత్రుఘ్నునికొఱకును భార్యలనుగా వరించెదమని విశ్వామిత్రుఁడు జనకునితోఁ జెప్పెను.

విశ్వామిత్రవచ శ్శ్రుత్వా వసిష్ఠస్య మతే తదా, [సర్గ
జనకః ప్రాంజలి ర్వాక్య మువాచ మునిపుంగవౌ ౩౮
ఏవం భవతు భద్రం వః కుశధ్వజసుతే ఇమే. ౩౯
పత్న్యౌ భజేతాం సహితౌ శత్రుఘ్న భరతా వుభౌ, ౪౦
ఏకాహ్నా రాజపుత్రీణాం చతసృణాం మహామునే. ౪౦½
పాణీన్ గృహ్ణంతు చత్వారో రాజపుత్రా మహాబలాః. ౪౧
తమాపృష్ట్వా నరపతిం రాజా దశరథ స్తదా. ౪౧½
ప్రభాతే కాల్య ముత్థాయ చక్రే గోదాన ముత్తమం. ౪౨½

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
వింశ స్సర్గః.

ఏకవింశస్సర్గః.

1యస్మింస్తు దివసే రాజా చక్రే గోదాన ముత్తమం,
తస్మింస్తు దివసే శూరో యుధాజి త్సముపేయివాన్. ౧
పుత్రః కేకయరాజస్య సాక్షాద్భరతమాతులః
అథరాజా దశరథః ప్రియాతిథి ముపస్థితం ౨
దృష్ట్వా పరమసత్కారైః పూజార్హం సమపూజయత్. ౨½

---

1. వాల్మీకిరా. 23 స.

౩౮-౩౯½. అప్పుడు జనకుఁడు విశ్వామిత్రుని వాక్యమును విని వసిష్ఠుని యనుమతి నొంది చేతులు మొగిడ్చి యామహర్షులతో నిట్లుపలికెను.

౪౦-౪౦½ "మీరు చెప్పినట్లగుఁగాక. మీకు మంగళమగుఁగాక! భరత శత్రుఘ్నులు కుశధ్వజునికూతులనిద్దఱను, పెండ్లాడుదురుగాక." అని జనకుఁడు చెప్పెను.

౪౧-౪౧½ మహాబలశాలులగు రాజపుత్రులు నలుగురు నొక్కరోజునందే రాజపుత్రికల పాణిగ్రహణములను జేయుదురుగాక. యని జనకుఁడు విశ్వామిత్రునితోఁ బలికెను.

౪౨-౪౨½. దశరథమహారాజు జనకుని యానతిచే మఱుదినము ప్రాతఃకాల మునఁ గాలకృత్యములను నెఱవేర్చి పుత్రులకు గోదానవ్రతమును జేసెను.

శ్రీరామాయణ సారోద్ధారమున బాలకాండమునఁ
ఇరువదవ సర్గము ముగిసెను.

ఇరువదియొకటవ సర్గము,

---

౧. ఏదినమున దశరథుఁడు గోదానవ్రతమును జేసెనో యాదినముననే శూరుఁడగు యుధాజిత్తు యచటికి వచ్చెను.

౨-౨½. ఆయన కేకయదేశాధిపుడగు అశ్వపతిమహారాజునకు జ్యేష్ఠపుత్రుడు. భరతునకు సాక్షాన్మాతులుడు. అంత దశరథుడు ఆసమయమునకు వచ్చిన ప్రియాతిథియును, పూజార్హుడగు నాతని విశేషసత్కారములచే బూజించెను.

1సభ్రాతృకస్తు జనకః సపత్నీక స్సబాంధవః,
సీతాది వర కన్యానాం గౌరీపూజా ద్యకారయత్.

2తత స్తా ముషితో రాత్రిం సహపుత్రై ర్మహాత్మభిః,
ప్రభాతే పునరుత్థాయ కృత్వాకర్మాణి రాఘవః,
ఋషీం స్తదా పురస్కృత్య యజ్ఞవాట ముపాగమత్.

3రామం రాజ పథే విచిత్ర విభ వై రైరా వణే భ్యాగతే
తంలాజై స్సుమ వాకిర న్పథివయో వృద్ధాశ్చ పౌరాంగనాః
అన్యాః కాశ్చన పుష్ప వృష్టిభిరథో ముక్తా ఫలై రుత్తమైః
కర్పూరై రథ కాంచనాంజలి గతై శ్చూర్ణైశ్చ కా శ్మీరజైః ౬
ఇక్ష్వాకు ప్రభృతి ప్రసిద్ధనృప సత్కీర్తి ప్రతాపావళీ,
చోత్కృష్టా బిరుదావళీ శ్శ్రుతిసుఖం శృణ్వ న్రఘూణాంపతిః,
కల్పానోకహ కామధేను సహితం చిన్తామణించాగ్రతః,
కృత్వా తద్భవనం వివేశ మిథిలా ధిశస్య తన్మంగళం. ౮
శతానన్ద స్తదాగత్య ప్రత్యుద్గమ్య నృపైస్సహ ౭౪
4తస్మిన్ శుభే దినేలగ్నే సుముహూర్తే రఘూత్తమం ౮
ఆనయామాస ధర్మజ్ఞో రామం సభ్రాతృకం తదా ౮౪

---

1. భారద్వాజరామాయణే. 2. అధ్యాత్మరా ౬ స.
3. మార్కండేయ రా. ౧ స. 4. భారద్వాజ రామాయణే

౭౧]

3-3౪. జనకుఁడు సోదరసహితుఁడును భార్యాసమేతుఁడును బంధుసహితుఁడునై, సీత మొదలగు నూతన వధువులకు గౌరీపూజామును చేయించెను.

౪-౫. అంత నా దశరథుఁడు మహాపరాక్రమశాలురగు పుత్రులందరితో యా రాత్రియంతయును గడపెను. ప్రాతఃకాలమునందే మేల్కొని యనుష్ఠానకృత్యములను నెరవేర్చుకొని మహర్షులను బురస్కరించుకొని జనకుని యాగశాలకేగెను.

౬. రాజమార్గమున శ్రీరాముఁ డైరావతము నెక్కి వచ్చుచుండగా మార్గమధ్యమునఁ బౌరకాంతలు వయోవృద్ధలు శ్రీరామునిపై లాజలఁ జల్లిరి. మఱికొందరు స్త్రీలు పుష్పవర్షములచేతను, పచ్చకప్పురపు జూర్ణములచేతను, కుంకుమపువ్వులచేతను శ్రీరామునిపై చల్లిరి.

౭. అంత శ్రీరామచంద్రుఁడు, ఇక్ష్వాకువు మొదలుగాఁగల ప్రసిద్ధ రాజపురుషుల కీర్తి ప్రతాపాదులను, బిరుదావళులను, గాయకులు గానముఁ జేయుచుండగా వినుచున్నవాఁడై కల్పవృక్షములను, కామధేనువును, చింతామణిని ముందిడుకొని మంగళకరమైన యా జనకరాజ భవనమును బ్రవేశించెను. శతానందుఁడు రాజులతోఁ గూడినవాఁడై శ్రీరాముని నెదుర్కొని,

౮-౮౪. భక్తిచే, నా శుభదినమునందు శుభలగ్నమునందు సుముహూర్తమునందు ధర్మజ్ఞుఁడగు యా ముని సోదరసహితముగా శ్రీరాముని రప్పించెను.

రత్నస్తంభసువిస్తారే సువితానే సుతోరణే.
మంటపే సర్వశోభాఢ్యే ముక్తాపుష్ప ఫలాన్వితే,
వేదవిద్భి స్సుసంబాధే బ్రాహ్మణై స్స్వర్ణ భూషితైః.
సువాసినీభిః పరీతో నిష్కకంఠీభి రావృతే, ౧౦
భేరీమురజభి ర్నిర్ఘోషైః గీత న్నృత్తై స్సమాకులే.
దివ్యరత్నాంచితతే స్వర్ణపీఠే రామం న్యవేశయత్. ౧౧
1జనకేన వినిర్దిష్టే ష్వాసనేషు కుమారకాః ౧౧½
ఉపా విశన్భూషితాస్తే ప్రణమ్యగురు దేవతాః ౧౨
జగ్రాహమధు పర్కంచ రాజ్ఞాదత్తం హి రాఘవః. ౧౩
వస్త్రద్వయం చ శ్రీరామో లక్ష్మణాది భిరన్వితః ౧౩½
2త్రిమూర్తయో దేవతాశ్చ ద్విజవేష ధరా స్తదా. ౧౪
సుమంగల్యో దేవనార్య స్థ్సితాః కల్యాణ మంటపే
(విఘ్నోపశమనార్థాయ పూజితో భూద్గణాధిపః) ౧౫
3తతో రాజావిదేహానాం వసిష్ఠమిదమబ్రవీత్,
కారయస్వ ఋషే సర్వ మృషి భిస్సహ ధార్మిక. ౧౬
రామస్య లోక రామస్య క్రియాం వైవాహికీం విభో
తథేత్యుక్త్వా మజనకం వసిష్ఠో భగవానృషిః, ౧౭
విశ్వామిత్రం పురస్కృత్య శతానందం చ ధార్మికం. ౧౭½

1. మార్కండేయరామాయణే ౧ స్కం. 2. భారద్వాజరామాయణం.
3. వాల్మీకి రా. 73 స.

౯-౧౦ ౧౧½ వ. రత్నస్తంభములతో వ్యాప్తమయి, చాందినీలతో నొప్పుచు తోరణములతో నలంకరింపఁబడి, ముత్యాల పుష్పమాలికలచే శోభించుచు, వేదవిదులగు బ్రాహ్మణులచే సంకులమై, స్వర్ణాభరణములచే నొప్పుచున్న సువాసినులచేత నావరింపఁబడి సమస్తవాద్య ఘోషములచే ఘోషింపఁబడుచున్న రత్నఖచితమయిన స్వర్ణసింహాసనమునందు వసింపగా శ్రీరాములను జనకుడు కూర్చుండఁబెట్టెను.

౧౨-౧౩-౧౩½. జనకమహారాజుచేఁ జూపఁబడిన తమతమ యాసనములందు కుమారులెల్లరు గురువులకు, దేవతలకు నమస్కరించి కూర్చుండిరి. పిమ్మట జనకరాజుచే నివ్వబడిన మధుపర్కమును వస్త్రద్వయమును శ్రీరాముడు లక్ష్మణాదులతో కూడినవాఁడై గ్రహించెను.

౧౪-౧౫. బ్రహ్మ విష్ణు మహేశ్వరులును, దేవతలును బ్రాహ్మణ వేషధారులై కల్యాణమంటపమునకు వచ్చిరి. దేవతాస్త్రీలు ముత్తైదువలరూపములతో కల్యాణమంటపమునందు నివసించిరి. అంత విఘ్నోపశమనార్థమై వశిష్ఠాదులచేత విఘ్నేశుడు పూజింపబడెను.

౧౬-౧౭-౧౭½. విదేహరాజగు జనకమహారాజు వసిష్ఠునితో నిట్లుపలికెను. "ఓ ఋషిపుంగవా? శ్రీరామునకు వివాహక్రియనుఁ జేయింపుడు." అనిచెప్పగనే వసిష్ఠుఁడట్లేయని విశ్వామిత్రుని శతానందునిఁ బురస్కరించుకొని

1*ప్రామధ్యేతు విధివ ద్వేదిం కృత్వా మహాతపాః.
అలంచకార తాం వేదిం గంధపుష్పై స్సమంతతః. ౧౮
సువర్ణ పాలికాభిశ్చ ఛిద్రకుంభైశ్చ సాంకురైః ౧౮½
శంఖపాత్రై స్స్రువై స్స్రుగ్భిః పాత్రై రర్ఘ్యాభి పూరితైః, ౧౯
లాజ పూర్ణైశ్చ పాత్రీభి రక్షతై రభి సంస్కృతైః. ౨౦

దర్భై స్సమై స్సమాస్తీర్య విధివ న్మంత్ర పూర్వకం,
జుహావాగ్నౌ మహాతేజా వసిష్ఠో భగవానృషిః. ౨౧

2సీతా మానీయ శోభాఢ్యాం నానారత్న విభూషితాం ౨౨
సభార్యో జనకః ప్రియా ద్రామం రాజీవ లోచనం,
పాదౌ ప్రక్షాళ్య విధివ త్తదపో మూర్ధ్న్యధారయత్. ౨౩
యాధృతామూర్ధ్ని శర్వేణ బ్రహ్మణా మునిభి స్సదా. ౨౩½
తత స్సీతాం కరే ధృత్వా సాక్షతో దక పూర్వకం, ౨౪
రామాయ ప్రదదౌ ప్రీత్యా కన్యాదాన విధానతః. ౨౪½
ముమోద జనకో లక్ష్మీం క్షీరాబ్ధిరివ విష్ణవే. ౨౫
3లక్ష్మణస్యాపి జనకః పాదౌ ప్రక్షాళ్య చోర్మిళాం,
కన్యాం దత్వా ప్రముదితః బ్రహ్మానంద గతోయథా. ౨౬

* ప్రపామధ్యేతి–ప్రపా పానీయశాలికా అభినవ నారికేళాది పత్ర రచిత మంటప ఇత్యర్థః.

1. వాల్మీకిరా. ౭౩ స.
2. అధ్యాత్మ రా. ౬ స. 3. ఉమాసంహితాయాం

౧౮-౧౮½ ఆ మంటపమునందు వసిష్ఠుండు వేదికను యథావిధిగ నేర్పరచి యా వేదికను గంధపుష్పములచే నలంకరించెను.

౧౯-౨౦-౨౧. సువర్ణపాత్రికలతోను, ఛిద్రకుంభములతోను, స్రుక్స్రువములతోను, అర్ఘ్యపూరితములగు పాత్రలతోను, లాజలచేనిండిన పాత్రిలతోను, ఇతర పాత్రిలతోను. యలంకరింపబడెను. సమానములగు దర్భలు పఱచి మంత్ర పూర్వకముగా వసిష్ఠుండగ్నియందు హోమమును చేసెను.

౨౨-౨౩-౨౩½. రత్నాలంకార భూషితురాలై శోభించుచున్న సీతాదేవిని రప్పించి జనకుండు భార్యాసమేతుండై పద్మపత్రాక్షుండగు శ్రీరాముని పాదములను గడిగి మున్నే యుదకమును శివబ్రహ్మాదులు తమందమమహార్ఘములధరించిరో; యాయుదకమును శిరమున ధరించెను.

౨౪-౨౪½. పిమ్మట సీతా హస్తమును తన హస్తమునందునందు ధరించి సాక్షతోదకముగా కన్యాదానవిధిపూర్వకముగ శ్రీరామునకుఁ గన్యాదానము జనకుడు చేసెను.

౨౫. జనకుండు పూర్వోక్తప్రకారము కన్యాదానముచేసి పాలసముద్రుండు విష్ణుమూర్తికి లక్ష్మినిచ్చునపుడు సంతోషించినట్లుల సంతసమొందెను.

౨౬-౨౭ అట్లే జనకమహారాజు లక్ష్మణుని పాదములను గడిగి యూర్మిళనిచ్చి, బ్రహ్మానందమును బొందిన వానివలె యమితానందము

భరతంచ సశత్రుఘ్నం కుశధ్వజ మహీపతిః,
విధివత్పూజ్య దత్వా చ స్వకన్యే ప్రముమోదహ.
[1]గురుణా ప్రేరితో రాజా సీతార్థం ప్రదదౌ మణిం, ౨౬
ఇంద్రేణైవ పురాదత్తో యజ్ఞే చైవాశ్వమేధకే.
సైవ చూడామణి ర్జ్ఞేయ స్సర్వలోకేషు విశ్రుతః ౨౭
[2]సీతాయై ప్రదదౌ రత్నం కౌసల్యా నారి సంభవం. ౨౭½
తదా భూషితగాత్రా సా శుశుభే మదిరేక్షణా, ౨౮
[3]అన్యోన్యం కుల గోత్ర నామ నామ చరితాన్యా శ్రావ్య మధ్యే ౨౮½
సభం,లగ్నే పూర్ణగుణాన్వితే విదధతో ర్ముద్రాప్రదానం తయో,
సానందో, మిథిలేశ్వరో దశరథ శ్చోభౌ సగంధాక్షతా,
సర్వేభ్యో దదతు స్సు శుద్ధ ధవళా కర్పూర ముక్తా నృపౌ. 30½
గీతంచక్రు రరుంధతీ ప్రభృతయ శ్చార్ద్రాక్షతా రోపణే
దంపత్యో శ్శిరసోః ప్రసన్నహృదయా స్సువర్ణాస నాసీనయో,
బ్రహ్మా సంస్కృత లాజహోమ మనయాచాగ్నేత దాకారయ
త్పూర్ణేందుప్రతిమే దధారవదనే సా హోమ భస్మాదికం 31
[4]తతస్సీతాం సమానీయ సర్వాభరణ భూషితాం. 32
సమక్షమగ్నే సంస్థాప్య రాఘవాభిముఖే తదా. 32½
అబ్రవీజ్జనకో రాజా కౌసల్యానంద వర్ధనం. 33

1. మార్కండేయరామాయణే 2. ఉమాసం ౬ అ.
3. హనుమద్రామాయణే 4. వాల్మీకి రా. 73 స.

కొండెను. పిదప జనకమహారాజు సోదరుడగు కుశధ్వజమహారాజు భరతశత్రుఘ్నులను యథాశాస్త్రముగఁబూజించి తనకన్యలనిచ్చి కరము హర్షించెను.

౨౬-౨౭½. దశరథమహారాజు తన గురునిచే ప్రేరితుఁడై సీతకు మణినిచ్చెను. అశ్వమేధయాగమున నింద్రుచే నివ్వఁబడినదే యారత్నము సర్వలోక ప్రశస్తంబగు చూడామణియే సీతాదేవికొసఁగఁబడెను.

౨౮-౨౮½. కౌసల్యాదేవి సముద్రజలంబున బుట్టిన రత్నమును సీతకొసంగెను. ఆమెయు నారత్నముచే నలంకృతయై కరము శోభిల్లెను.

30½. ఆ వివాహ సమయమున దశరథుఁడు, జనకుండును తమ తమ కులగోత్రములను చరితమును సభామధ్యమున నెల్లరకు వినిపింపఁజేసి సంపూర్ణగుణ విశిష్టంబగులగ్నంబున ముద్రాప్రదానముచేయించి గంధాక్షతలంచే బూని యాయక్షతలను, కర్పూరముక్తాఫలముల నెల్లరకు నిచ్చిరి.

31½. సీతారాముల నొక్కొక్కమస్తకంబుల నార్ద్రాక్షతారోపణ మొనర్చు నవసరమున నరుంధతీముఖ్యలగు పతివ్రతాశిరోమణులగు ముత్తైదువలు మంగళగీతములనుఁబాడిరి. పురోహితుఁడు లాజసంస్కారాదుల నొనర్చి యాలాజలను సకాలమున హోమము చేయించెను. హోమానన్తరమా శ్రీరాముడు పూర్ణచంద్రసమానంబగు నాత్మవదనంబున భస్మము మంత్రపూర్వకముగా ధరించెను.

32-32½. పిమ్మట సర్వాలంకార శోభితయగు సీతనుఁ దీసుకొనివచ్చి యగ్ని దేవుని సమక్షమున శ్రీరామున కెదురుగా నుంచి.


33. జనకమహారాజు కౌసల్యానందవర్ధనుఁడగు శ్రీరామునితో నిట్లుఁబలికెను.

*ఇయం సీతా మమ సుతా సహధర్మచరీ తవ,

*ఇయంసీతేతి- అథ సౌందర్యాభిజాత్యాదినా యాః ప్రతిగ్రహీతృతాం వదన్ ప్రతిగ్రాహ్య మనుజానా ఇయంసీతేతి. ఇయమితి అపరిచ్ఛేద్య సౌందర్యసౌకుమార్యలా ణ్యాదికం ప్రత్యక్షేణ నిర్దిశతి. న కేవలం ప్రత్యక్షసౌందర్యా దికం "ప్రత్యక్ష దృష్ట మప్యనుమానేన బుభుత్సన్తి తర్కకా"ఇత్యుక్తాను మానస్యాయో నిజత్వేనాపు మేయంచేత్యా ఇయంసీతేతి. సీతా లాంగలపద్ధతిః తజ్జన్యత్వా త్వయం తథా వ్యపదేశ్యా ఇయంసీతా యా సిద్ధాశ్రమాశ్రపి భృత్వా యోనిజాత్వ వణేన. కథమపి దృష్టవ్యేతి విశేషతో భవతః ధనుర్భంగాదినా షూహాలతా మాసాది తాసేయం సీతా, యద్వా ఇయం కేనాపి కారణేన భూమావిలీయ మదీయభాగ్యేన యజ్ఞ శాలాయాం లాంగల సంస్కారకాలే నిక్షేపవత్ స్వం భూ పతావత్తం- కాలం వత్స్రోపణేన మదభిమానీ నీ జాతా ఇయం యద్వా— యజ్ఞీయపాయస స్వీకారేణ యథాత్వాయి భగ వదంశాభివ్యక్తిః? తథా హల కర్షణేన భూమావావిర్భూతా దేవీత్వాభి వ్యక్తిమతీ యం సీతేతి.

యద్వా- ఇయం నిరతిశయమహత్వవతీ సీతేతి జన్మపరిశుద్ధి రుచ్యతే. యద్వా = ఇయం రూపౌదార్యగుణై రహమేవ గతి యా నితి న తూష్ణీంస్థాతవ్యం. ఏనామపి పశ్య (తుల్యశీలవయో

శ్రీ రామాదుల కల్యాణమహోత్సవము



౩౪. * నాకుమార్తె సీత యిదిగో! ఈమె నీకు ధర్మపత్ని గాఁగలదు.

వ్యాఖ్య * సౌందర్యములచేత సీత పరిగ్రహార్హురాలని చెప్పుచుండి పరిగ్రహమున కనుజ్ఞ ఇచ్చుచున్నాఁడు. ఇయం, ఈమె, అని. అపరిచ్ఛిన్న సౌందర్య సౌకుమార్య లావణ్యాదులను ప్రత్యక్షముగాఁ జూపుచున్నాఁడు. కేవల ప్రత్యక్ష సౌందర్యాదికమే గాదు. ప్రత్యక్షమవ్యాప్తమయిన యర్థమును అనుమానముచేఁ దెలిసికొనఁగోరుచున్న తర్కరసికులవల్లను, అయోనిజగాన అనుమేయమున్న దని తెలుపుటయగువల్ల ఈమె సీత యని చెప్పుచున్నాఁడు. సీత యనగా నాఁగేటిచాలు. దానిలో పుట్టినదిగాన సవ్యపదముగా సీత యని చెప్పఁబడుచున్నది.

లేక, ఇయంసీతా నిరతిశయరూప — ఈమె. యేసీతను, అనగా - పూర్వము సిద్ధాశ్రమమున మీరు విశ్వామిత్రునిచే నయోనిజయనియు, గుణవతి, రూపవతి, విద్యావతియనియును వినియుంటిరో - ఏసీత నెటులనైనను వివాహమాడవలయునని ధనుర్భంగాదికమాచరించితిరో అట్టికుతూహలమును కలిగించిన సీత ఇదియే॥

లేక॥ ఈమే ఏదోకారణాంతరమున భూమియందుండి నాభాగ్యముచే యజ్ఞభూమిని శోధించునప్పుడు నాఁగేటిచాలున. నిక్షేపమువలెనాకు లభించి నా కుమార్తెయై నేటివరకును నాచే పోషింపబడి నాపుత్రిక యని, యభిమానమేలాగని నాకభిమానము గలిగించిన సీత ఈమెయే॥

లేక॥ తామెటుల యజ్ఞీయపాయసము నిమిత్తముగఁ జేసికొని భగవదంశమును జనింపచేసికొంటిరో యట్లేయజ్ఞయహాలకర్షనము నిమిత్తముగ జేసికొని యవతరించిన భగవతియగు సీతయే ఈయమ - లేక నిరతిశయ రూపము గలసీ సీతయని చెప్పుటచేత జన్మపరిశుద్ధిచెప్పఁబడుచున్నది. లేక ఇయం = సౌందర్యౌదార్యాదిగుణములచే, నేనేగొప్పవాఁడనని యూహింపఁదగదు.

వృత్తాంతుల్యాభిజనలక్షణాం, రాఘవోఽర్హతి వైదేహీం తం చేయ మసితేక్షణా) ఇత్యాద్యుక్తలక్షణ వత్త్వాత్త్వమేవ మర్హతి. అతి శయాంతర మాహ. సీతేతి. అభిజాత్యాయోనిజత్వేన అతిశేతే. ఇయం సీతా సువర్ణలతా భూమావేవ ఖలూత్పద్యతే. హిరణ్య వర్ణా ఖ్యేయం. యద్వా సీతాదర్శనదశాయాం విస్మృతస్వ రణయసమయ ఇవ క్వచిదప్యవయవవి ప్రతిపత్త్యభావేన ససం భ్రమం రామం ప్రత్యాహ ఇయం సీతేతి.

యద్వా వివాహమంటప రత్నస్తంభాదిషు సర్వత్ర సీతా ప్రతిబింబ దర్శనేన పరితోనిక్షిప్తనయనం శ్రీరామచంద్రం ప్ర త్యాహ, ఇయంసీతేతి. యద్వా- "కర్మణైవహి సంసిద్ధిమాస్థితా జనకాదయః" ఇత్యుక్తరీత్యా యోగహిమ్నా సాక్షాత్కృత పరతత్త్వ స్వరూపో జనకః భగవత శ్శ్రీరామ భద్రస్య "సర్వస్యే శానః, ఇత్యాది శ్రుతిశతసమధిగతసర్వేశానత్వ వైభవమభిసంధా యాహ, ఇయమితి 'అస్యేశానాజగతోవిష్ణుపత్నీ', ఇత్యాది శ్రుతి భిర్యా భవదను రూపవిష్ణుపత్నీత్వేన ప్రసిద్ధా సైవేయమితిభావః

యద్వా- అనితరసాధ్య హరకార్ముక భంగకర్తుర్మమ కిమేష పారితోషిక మాహాత్మ్యతీతి పరితోవిస్ఫారి తాక్షం పశ్యంతం శ్రీరామంప్రతి కిమేషా తత్సదృశంఫలం? ఉత తత్తో ధికం? త్వమేవ నిరూపయేత్యభిప్రాయేణ నిర్దిశతి ఇయం సీతేతి.

ఈమెను కూడఁ జూడుము. "తుల్యశీలము తుల్యవయస్సు తుల్యాభిజనప్రశస్తి తుల్యలక్షణములు గల సీతను గూర్చి శ్రీరాముఁడు తగియున్నాఁడు. అట్టి గుణ సంపన్నుఁడగు శ్రీరామునిగూర్చి సీత తగియున్నది." అని చెప్పఁబోయెడి లక్షణ ములుగలవాఁడవగుట వలన నీకీమెయే తగియున్నది. మఱియొక యతిశయమును జెప్పుచుండెను. సీతేతి–సీత యని–ఆభిజాత్యముచే నయోనిజయగుటవలన నతిశయముగలది. ఇయం సీతా ఈమె సీత– యనిచెప్పుటచేత సువర్ణలత భూమియందే పుట్టుచున్నదిగదా! కాన నీమె సువర్ణవర్ణముగలది యనియర్థ ము. లేక, సీతను జూచినపుడు యుద్ధమున మెఱుపు మెఱిసినపుడు యుద్ధమునందువలె యవయవవిప్రతిపత్తి లేనందువలన సంభ్రమముతో శ్రీరామునిగూర్చి యితి సీత యని చెప్పెను.

లేక వివాహమంటపమునందలి రత్నస్తంభములయందెచ్చోటఁజూచినను సీతా ప్రతిబింబములే గన్పట్టుటచే నలువైపులఁగన్నులఁ బ్రసరింపఁజేయు చున్న శ్రీరామచంద్రమూర్తినిఁ గూర్చి యీమెయే సీతయని చెప్పుచు న్నాఁడు. ఇయంసీత యని– లేక – జనకాదులు "కర్మచేతనే సిద్ధిని బొం దిరి" అనునటుల యోగబలముచే పరతత్త్వస్వరూపముఁ బ్రత్యక్షముగఁ గనుఁగొనియున్న నాజనకమహారాజు "సర్వస్యేశానః" మున్నగు శ్రుతు లచే బోధింపఁబడు శ్రీరామమూర్తి యొక్క–సర్వేశ్వరత్వమును, మనమున నిడు కొని" ఇయంసీతా " అని చెప్పుచున్నాఁడు "అస్యేశానాజగతో విష్ణుపత్నీ" అనగా విష్ణుపత్ని యీజగత్తునకు గాపాడునది. మున్నగు శ్రుతిశతంబులచే నెవ్వతె భవదనురూపయగు విష్ణుపత్నియని ప్రసిద్ధిఁజెందెనో యాయమయే యీసీతయని చెప్పుచున్నాఁడు. అనిభావము. లేక– శ్రీరామేతరపురుషులకు దుష్కరమగు శివధనుర్భంగము నొనర్చినవాఁడు నీజనకుఁడు, బహుమతినీయఁ గలఁడా? యని నలువైపులఁ దిలకించు శ్రీరామభద్రునిఁ గూర్చి యీమె యా ధనుర్భంగమున కనుగుణమైన పారితోషికమా కాదా! నీవే నిరూపింపుమను నభిప్రాయముతో ఇయం సీతా యని నిర్దేశించుచున్నాఁడు. లేక– దేవ

యద్వా- దేవకార్య నిర్వాహణార్థమవతీర్ణ [illegible] తస్యైవ భార్యా అవతార సాఫల్య విధాయినీ కేయమితి.

యద్వా-గర్భసంభూతానాం మంగనానాం, [illegible] హోమశాలా జనిత శోభా నైసర్గ్యం కదాచిత్ స్యాత్, ఇయంతు గర్భసంబాధా భావాత్ [illegible] భావ [illegible] భి [illegible] యోనా ఆహా సీతేతి-

యద్వా- గృహిణాం తనయా విదో గన్యానా [illegible] మాత్రే, దుస్సహాత్తయా తన ముపనృత్త లావణ్యాది [illegible] నాం మయా పాకం ప్రేమ యోనితి మన్యేథాః? యస్యాః [illegible] హోమమాత్రేణాహాంపితా పతూత్పన్నేనం. అత ఏవ జర్తమే వేయంతరాలా [illegible] భిప్రాయేణాహ ఇయం సీతేతి.

యద్వా తవనామ మానుషాంతరనామ సదృశతయా [illegible] వ్యాతక్రతం అపితుపాశ్చాత్యం లోక - రమణాత్మకగుణ సంబంధ నిమిత్తకం తదభిజ్ఞ వసిష్ఠకృతం రామేతినామైవ అన్యాస్త్ర జన్యైవ వ్యావర్తకం ఇత్యభిప్రేత్యాహ ఇయం సీతేతి.

యద్వా—"పిత్ర్యాన్నమను జాయన్తే పరామాతరమంగనా" ఇత్యుక్త రీత్యా నైసర్గిక తమస్యాపి త్వదీయ దశరథవత్ప్ర దాహాత్మక తేజః తమప్రభాసేషు తపోధనేషు గూఢత్వేపి "స్వ ర్శారుకూలా ఇవ సూర్యకాన్తా స్తదన్య తేజోభిభవా ద్వమన్తి,

కార్యములను నిర్వహించుటకై భూలోకమున నవతరించిన భగవంతుడవగు నీ యవతారమునకు సీత సాధనభూతురాలై యవతారసాఫల్యమును చేయుచున్నది ఇయం సీతా యని నిర్దేశించుచున్నాఁడు. లేక - గర్భమునఁ బుట్టిన [illegible] తల్లి [illegible] లకే [illegible] శోభ [illegible] మాత్రము కలుగవచ్చును కాని యీ సీత గర్భసంభూతురాలు కాదు. [illegible] శోభ చెప్పుటకు [illegible] ఇయం సీతా యనుచున్నాఁడు. లేక గృహస్థులు తమకుమార్తెను తమకు వశవర్తియగు [illegible] మును సహింపలేరు. ఇట్టి [illegible] సమానలావణ్య [illegible] వెంటఁబంపునా యని తలంచకుము. [illegible] చుటచేఁ [illegible] కాని పుట్టించుటచేఁ గాదు. కావున [illegible] కాలము నాయొద్ద యుంచుకొని పోషించితిని. అను [illegible] ఇయం సీతా యని చెప్పుచున్నాఁడు. లేక నీ పేరు ఇతరపురుషుల పేర్లవలెగాక లోక రమణీయమగు గుణమును కారణముగాఁ జేసికొని సర్వజ్ఞుఁడగు వసిష్ఠుఁడు శ్రీరామునకు నామకరణము చేసెను. ఈమె పేరన్న [illegible] వ్యావర్తకముగాఁ గలిగియున్నది, అను తాత్పర్యముతో ఇయంసీతా, యనుచున్నాఁడు.

లేక- "లోకమునఁ బురుషులు తమతండ్రి గుణములు గలిగియుందురు. స్త్రీలు తమతల్లిగుణములు గలిగియుందురు." అనునట్లు సహజమైన [illegible] గలవానికి నైనను నీ తండ్రి దశరథునకువలె దాహాత్మకంబగు తేజంబు తమప్రధానులగు తపోధనులయందు గూఢముగానున్నను స్పర్శ యోగ్యములగు సూర్యకాంత మణులు సూర్యుని తేజస్సంబంధముచే నిప్పును [illegible] రాక్షసులను జూచినప్పుడు జ్వలింపఁగలదు. సీత యున్నచో

ఇతివ దాస్రిశుస దర్శన సమయే ప్రజ్వలంతి సీతాతులాంగళాం
ఖనా త్ప్రిద్యమానాయా అపి స్నేహార్ద్రీభూయ స్వప్రిదాశా
మేవే ష్ట ప్రిదానోన్ముఖీ భవంత్యాస్స ర్వాః సహాయాః స్వస్వ
తుః సమాన శీలా ఇతి, యోగినాముగ్రణి ర్జనకః ప్రాహ
యాం సీతేతి.

యద్వా--- "సీతాసస్యే నభో నద్యాం జానక్యాం లాంగలాధ్వని" ఇతి నైఘంటుకోక్తేః విశ్వేషామియం భాగ్య బీజసస్యభూతేత్యాహ "శ్రీమన్మంద కటాక్ష లబ్ధ" ఇతివత్ ఇయం సీతేతి.

యద్వా- యథార్వాక్పూర్వపితౄణా ఉద్ధృతవతీ గంగా, తథేయమపి స్వగుణైః స్వభర్తృకాం ముద్ధరిష్యతి తన్నామసామ్యాదిత్యభిప్రాయేణాహ ఇయం సీతేతి.

యద్వా— ఇయం సీతా, స్యతి సర్వేషాం రక్షసామన్తం కరోతీతి సీతా. కర్తరి క్తః. లాంగలపద్ధతౌతు ముఖ్యస్యావయవార్థస్యాభావాత్ సీతోత్పత్తిస్థానత్వేన సీతాత్వాంగణాం అత ఇయం భవదాశయా నుకోధేన రాక్షసాంతకరీ త్యర్థః.

యద్వా-శ్లో॥ ప్రాసాదే సా పథిపథిచ చ సా పృష్ఠతస్సా పురస్సా, పర్యంకేసా దిశిదిశిచ సా తద్వియోగాతురస్య, హంహో చేతః ప్రకృతి రపరానాస్తి మేకాపి సాసా, సాసాసా సాజగతిసకలే కోయమద్వైతభావః ఇత్యుక్తరీత్యా అనవరతభావనాప్రకర్షేణ సర్వత్ర సీతాయాః ప్రతీయమానత్వాదాహ ఇయంసీతేతి. యద్వాయథా రామః "ఆత్మానం మానుషం మన్యే

లాంగలాగ్రములచే దీదింపఁబడిన దియున్ను; తనయొక్క ప్రియురాలైనట్టి తన్నుఁ జేడించినవానికే యిష్టములు నిచ్చు తాత్పర్యము గలది సమానశీలయని యోగివరేణ్యుఁడగు జనకుఁడు చెప్పుచున్నాఁడు. ఇయం సీతా, యని.

లేక- "సీత యనుశబ్దము నైఘంటుకమువలన విశ్వసించెదము. జనకరాజపుత్రికయందును. నాగేటి చాలునందును వర్తించును. అను నిఘంటువు ననుసరించి ప్రపంచమున నెల్లవారల భాగ్యములకు నీయమ "శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవ" అనునట్టుల బీజభూతురాలు. అని ఇయం సీతాయని చెప్పుచున్నాఁడు.—

లేక- గంగానది నీపూర్వపితరుల నెట్లు తరింపఁజేసెనో యట్లే యీమెయు నీకులము నుద్ధరింపఁగలదు. ఆగంగానామసామ్యమునుబట్టి యభిప్రాయముతో ఇయంసీతా యనుచున్నాఁడు. లేక- స్యతి=రాక్షసులనాశముఁజేయునది. కావున సీతా 'కర్త్రర్థమున క్తప్రత్యయము' నాగేటి చాలునర్థమున ముఖ్యమగు నవయవార్థము లేమిచే సీతోత్పత్తిస్థానమగుటచే సీతయాయెను. కాఁబట్టి యీమె, నీయభిప్రాయము ననుసరించి రాక్షసులను నాశముఁ జేయఁగలదని తాత్పర్యము.

లేక, "మేడపయిని వీధిమార్గందును వెనుకను ముందటను సీతయే కన్పట్టుచున్నది, పర్యంకమందును. ప్రతిదిశయందును తద్వియోగాతురుడనైననాకు ప్రకృతి యనునది వేరుగా తోచుటలేదు. అది యది ఇట్లు జగమంతయు తన్మయమైయుండ నికన ద్వైతభావమన నేమి?" అని చెప్పియుండుటచే ప్రపంచమంతయు సీతామయముగఁ జూచుచున్న శ్రీరామునకు అనవరతము భావనాతిశయముచే సర్వత్ర సీతతోఁచఁబడుచుండుటవలన నిది సీతయనిచెప్పెను. లేక ఎవ్విధముగా శ్రీరాముఁడు తనను మనుష్యమాత్రునిగా,

రామః, దశరథాత్మజ"మితి నుశ్రూయతే ఏవం సీతాపి "రాఘవశ్చైవ
భవత్సతే, త్యాహ ఇయంసీతేతి. న కేవలం సౌందర్య మస్మదపేక్షి
తం. కింత్వాభిజాత్యంచే త్యాహ మమసుతేతి. "కులమాశ్రి
పరీక్ష్య మాతృతః పితృతశ్చ దశపేయేచ విద్యాతపోభ్యాం
పుత్రస్త్రశ్చ కిర్మభిరేషా ముభయతః" ఇత్యాశ్వలాయనామ్యుక్తేః
మమకులే జాతేయం కన్యేత్యాహ మమసుతేతి.

యద్వా-వివాహశ్చవివాదశ్చసమయోరేవశోభతే. ఇతి
లౌకికప్రవాదేవ అయోధ్యాధిపతీనామస్మాకం సదృశ ఏవస్స
బన్ధోపేక్షిత ఇత్యత్రాహ మమసుతేతి మమ=మిథిలాధిపతేరితి
భావః.

యద్వా— సూర్య సంబంధవతామస్మాకం కథమత్రా
దృశేన సంబన్ధోఘటతే ఇత్యత్రాహమమసుతేతివయంసర్వేపిసూ
ర్యసంబన్ధినఎవ, కిన్తుయుష్మత్పితా ఆసూర్యాద్ద్వావింశతితమః పురు
షః అహన్తు చతుర్వింశతితమ ఏవ తత్రాపి విశేషమాహ మ
మసుతేతి మమ"ఉత్పాదకపితుర్గరీయాన్ బ్రహ్మదఃపితా"ఇత్యా
దినా సూర్యనిష్ఠయో రుత్పాదక పితృత్వ బ్రహ్మద పితృత్వ
యోర్మధ్యే బ్రహ్మద పితృత్వస్యైవగరీయస్త్వా న్మమేవ తాదృ
శాకారవిశిష్ట సూర్యశిష్యస్య యాజ్ఞవల్క్యస్య శిష్యోహం అత
స్సంఘటత ఇతిభావః

యద్వా— "నబ్రహ్మవిద్యా నచ రాజ్యలక్ష్మీస్తథాయ

శ్రీరామునిగా. దశరథాత్మజునిగాఁ దెలియుచుండుటలో యావిధమున సీత కూడ
శ్రీరామావతారమునఁ శ్రీమహాలక్ష్మియే సీతయయ్యెనని చెప్పుచున్నాఁడు. ఇయం
సీతేతి ఇది సీతయని- కేవల సౌందర్యము మాత్రమే కోరఁదగినది కాదు. ఆభిజాత్య
మును అపేక్షితమనిన మమసుతా నాకూతురని యని చెప్పుచున్నాఁడు.

"వివాహమునకు ముందు తల్లి పక్షమునను, తండ్రిపక్షమునను వంశ
ములను బాగుగ పదితరముల వరకును. వారి విద్యలను, తపంబుల పూర్వ
కర్మలను విచారించవలయును" అను నాశ్వలాయన వచనమున ననుసరించి మంచి
వంశమైన మా వంశమునఁ జనించిన దీకన్నియ యని ఇయంసీతా మమసుతా
యని చెప్పుచున్నాఁడు.

లేక- "వివాహముకాని, విరోధముగాని సమానులు గానుండు వారల
కే తగియున్నది." అను లోకన్యాయమున ననుసరించి అయోధ్యాధిపతులకు
మీకు నాసంబన్ధము తప్పక కోరఁదగియున్నది. అను నభిప్రాయముతో
"మమసుతా"యని చెప్పుచున్నాఁడు. మమ మిథిలాధిపతియగు నాయొక్క
యనియర్థము. లేక మేమందరము సూర్య సంబంధము గలవారము
అట్టి మాకితర సంబంధము తగినదా? యన చెప్పుచున్నాఁడు. మమసు
తా నాసుతయని మనమందరము సూర్యసంబంధులమే. కాని మీ
తండ్రి, మూలపురుషుఁడగు సూర్యునకు ఇరువదిరెండవ పురుషుఁడు. నేనన్న
నో యిరువదినాలవ పురుషుఁడను. అందును విశేషమును జెప్పుచున్నాడు
"మమసుత"యని. మమ = "ఉత్పాదక కపితకంటె, బ్రహ్మదుఁడగు పిత
గొప్పవాఁడు"అను లోకన్యాయానుసారముగ నుత్పాదకపితృత్వ బ్రహ్మదపితృ
త్వములలో బ్రహ్మదపితృత్వముత్కృష్టమని తెలియుచుండుటచే నట్టి సూర్యు
నకు శిష్యుఁడగు యాజ్ఞవల్క్యునకు శిష్యుండను. కావున మనలకీ సంబన్ధము
యుక్తమని భావము. లేక— "లోకోత్తరగుణోత్తముడగు వరున కనురూప
యగు కన్నియనిచ్చిన నా కన్నియ తండ్రి కట్టి యమందహృదయానంద మొద
వునో యట్టి యానంద మను రూపున కిచ్చిన రాజ్యలక్ష్మియు కవితాకన్యయుఁ

ధేయంకవి తాకవీనాం" లోకోత్తరే పుంసి దీవ్యమానా ప్రతీ) మహర్షిం హృదయేశనోతి, ఇత్యుక్తరీత్యా పురుషోత్తమాయ స న్యాదానానుగుణభాగ్యవత్తాం స్వస్యాభిసంధాయాహ మమసు తేతి. మమ ఉద్వృశ వరలాభానుగుణభాగ్యశాలిని ఇతిభావః.

ఆచార ప్రధాన జనకకులజాతాయాః 'జనకోహ వైదేహః' ఇతిస్తుతి ప్రసిద్ధస్య మమసుతా, అతః కిం వక్తవ్యమభిజాత్యమితిభావః యద్వా తవ భుజవీర్యనిర్జితా తవాభిముఖం స్థితా ఇయం సీతా మమసుతేత్యాభిజాత్యవిశేషకథనం. యద్వా మమ సుతా 'మహాతాతపసా రామ' ఇతివత్ తుభ్యం దాతుం విరచిత తపోపవాసాదికస్య మమకన్యేత్యర్థః. మమసుతేత్యావాసశవిశుద్ధిః, యద్వా మమసుతా, జనకానాంకులే కీర్తిమాహరిష్యతి మే సుతేతి ప్రసిద్ధవిమయా.

యథావాచిరంతనతపో బలేన దశరథస్య త్వం త్వసంబద్ధః తథామదీయభాగ్యవశేనా స్యామస్సంబద్ధ ఇత్యభిప్రాయేణాహ మత్సుతేతి.

యద్వా-ఇయంసీతా సత్యపి; మద్భాగ్యవశాత్ ||శ్లో|| అత్ర చేదేచవాగుక్తాఽప్రతిమాఽమానుషీకిల ఏవమేత న్నరపతే ధర్మేణ తవమాతవే "త్వశరీర వాక్యాన్మత్సుతా=సుహితాఽ భవత్. ఇత్యాశయేనాహ మమసుతేతి" పిత్రాజ్ఞావశాద్విశ్వా మిత్రయాగరక్షణాది రూపధర్మస్య తవయథాసహజస్తథా మత్సు

గలుగఁజేయంజాలను" అను సూక్తి ననుసరించి పురుషోత్తముండైన నారాయణమూర్తికిఁ గన్యాదానము సేయఁజాలు భాగ్యశాలినైన నాకన్నియ యామీరయని చెప్పుచున్నాఁడు. "మమసుతా" యని. మమ [illegible] సుతా! గన్యాదానము సేయఁగల భాగ్యశాలినగు నాయొక్క కూఁతురని యర్థము.

లేక-పూర్వజన్మసముపార్జితపుణ్యవిశేషముచే నెట్లు దశరథమహారాజునకునీవు పుత్రుఁడవై జనించితివో యట్లే? నా పూర్వజన్మపుణ్యవిశేషముచేతనే. యీకన్నియ నాకుఁ బుత్రికయై జనించెను. అను నభిప్రాయముతోఁ జెప్పుచున్నాఁడు "మమసుత" యని.

ఆచారప్రధానులయిన జనకకులమునఁ బుట్టినదానికి నాభిజాత్యము చెప్పనేమి? యని భావము. లేక నీభుజవీర్యముచేఁ జయింపఁబడినదియై నీ కభిముఖముగా నుండినదియు నగు నీసీత నాకొమరిత యని చెప్పుటచేత నాభిజాత్యవిశేషముచెప్పఁబడినది. లేక మమసుతా- నాకొమరిత యని చెప్పుటచేత గొప్ప తపస్సుచేత శ్రీరామా! నీకొఱకు దానముచేయుటకే యున్నట్లుచేయఁబడిన తపోపవాసాదులుగల నాయొక్క కన్య యని యర్థము. లేక మమసుతా-నాకొమరిత- యని చెప్పుటచేత 'జనకవంశీయులకుఁ గీర్తిఁదెచ్చి నిరాఁగలది. నాకొమరిత" యనెడిప్రసిద్ధిమహితురాలని భావము.

లేక—ఈమె నాగేటిచాలునందుఁ బుట్టినను, "ఓజనకా! ఈయమ నీకు ధర్మపుత్రికయగుచున్నది. నీవీమెనుఁ బోషింపుము. అనుపమానమగు నప్రతిమమగు నశరీరివాక్కు ఆకాశమున వినఁబడెను" ఇట్టి యశరీరివాక్యానుసారముగ నీయమ నాకన్నియ యనునాశయముచే "మమసుత" యనిచెప్పుచున్నాఁడు. పితాజ్ఞావశవర్తివగు నీకు విశ్వామిత్రయాగ సంరక్షణమెట్లు

ప్రతిజ్ఞాపరిపాలనాది క మస్యా స్సహజం.

తాయా మత్ప్రతిజ్ఞాపరిపాలనాది క మస్యా స్సహజం.

యద్వా-అయోనిజాయా అస్యాః ప్రదానేక స్త్వ మిత్య త్రాహ, మమసు తేతి. జనకభావ రూపసబన్ధాస త్త్వేపి పోష్యపోషక భావ సంబన్ధాన్మమసు తైవేతి భావః. అస్త్వియం సుందరీ భోగార్థా-ధర్మాచరణార్థ మన్యయా భవితవ్య మితి మన్యత ఇత్యత్రాహ- సహధర్మచరీ తవేతి - భోగార్థేయమేవ. ధర్మాచరణార్థాపీతిభావః. సహధర్మచరీ, సమానో ధర్మ స్సహధర్మః తం చరతీతి సహధర్మచరీ "సహ సాకల్య సాదృశ్య యౌగపద్య సమృద్ధిషు" ఇతి నైఘంటు కోక్తే స్సహ ధర్మచరీ.

శ్లో॥ "దోషో యద్యపి తస్య స్యాత్ సతా మేత దగర్హితం" మితి వక్తు స్తవానురూపేయం శ్లో॥ 'న కశ్చి న్నాపరాధ్యతీతి' వక్తీతిభావః. యద్వా సహధర్మచరీ. త్వదాచరిత ధర్మాణాం ప్రవర్తయిత్రీ. యద్వా సహధర్మచరీ తవ - య స్త్వయానుష్ఠేయో ధర్మ స్సోనయా సహ కర్తవ్య ఇత్యర్థః.

యద్వా- ధర్మశబ్దోత్ర కార్ముక పరః తథాచరావణ వధానన్తరం మూలకాసుర శతసహస్రకంఠాదీనాం యుద్ధే లోకైక వీరస్య తవాపి కార్ముకవ్యా వ్యాపారే, సమానసాహాయ్య కారిణీ భవేదిత్యాశ యేనాహ, సహధర్మచరీతి. "ధర్మో న స్త్రీ పుణ్య సామాన్యభావయోః చాప న్యాయాధ్వరా హింసా యజ్ఞ్యాచార యమేషు వా" ఇతినైఘంటుకోక్తేః.యద్వా ధర్మోయాగః త్వయా

విహితధర్మమో ఆజ్ఞే నాకుమాత్ర మగు సీతకు మదాజ్ఞా పరిపాలనము పరమధర్మము.

లేక- అయోనిజయగు సీత నిచ్చుటకు నీ వెవ్వఁడవని నీ మెనాసుత యని "మమసుత" యని చెప్పుచున్నాడు. నేనీ మెనుఁగనక పోయినను పోషించిన వాఁడవగుటచే నీమె నాసుతయేయగుచున్నదని భావము.

కాని యీమె భోగార్థమైనగ్రహింతును ధర్మాచరణమునకు మఱియొక తె యుండవలయునని యెడి యాశంక రాఁగా- సహధర్మ చరీతవ. నీకు ధర్మాచరణమున కూడ నీయమయే యని చెప్పెను. భోగార్థము ధర్మాచరణార్థమును ఈయమయే యని భావము. సమాన ధర్మము సహధర్మము దానిని ఆచరించునది. కావున సహధర్మచరియనఁబడును.

"సహయను శబ్దమునకు, సంపూర్ణత, సామ్యము, యౌగపద్యము, సమృద్ధి, యను నర్థములు గలవు. కావున సహధర్మచరీ, సమానధర్మము నాచరించునది. యను నర్థము చెప్పుట యుక్తముగనే యున్నది.

దోషమాతనికి నుండవచ్చును. సత్పురుషుల కిది నిర్దుష్టము అని చెప్పుటకు, నీకీమె తగినది. అపరాధముచేయనివాఁడొకఁడును లేఁడని చెప్పగలదని భావము. లేక సహధర్మచరీ= నీచే చేయఁబడినధర్మములను బ్రవర్తింపఁజేయునది. లేక సహధర్మచరీతవ=నీచేత ననుష్ఠింపఁబడెడి ధర్మమేది గలదో అదియు, నీమెతోఁగూడ చేయుమని యర్థము.

లేక ధర్మశబ్దమునకు ధనువనియర్థము. రావణవధమైన పిదప, మూలకాసురుఁడు, శతకంఠుడు, సహస్రకంఠుఁడు మున్నగు వారల యుద్ధమున లోకైక వీరుండవగు నీకును సమాన సాహాయ్యము నొసరించఁగలదను నభిప్రాయముచే సహధర్మచరీతవ యని చెప్పుచున్నాడు. "ధర్మశబ్దమునకు స్త్రీలింగముమాత్రము లేదు. పుంనపుంసకలింగములయందీశబ్దము వర్తించును, ఈశబ్దమునకు పుణ్యము, సామాన్యభావములు, ధనువు, న్యాయము, యజ్ఞము, అహింస ఆచారము, యమము, అను నర్థములుగలవు. అను నిఘంటువుండుటచే ధనువనియర్థము జెప్పుట యుక్తమయగుచున్నది.

సహాయజ్ఞాది కాలే సమానతయావర్తిష్యత ఇతిభావః. అథవా యజ్ఞీయ పాయసాన్న ప్రాదుర్భవస్య తవానుహూప తయాయజ్ఞార్థం కృతేహాలకర్మణి సంప్రాప్తేయ మతః సమానయజ్ఞసమ్బన్ధజనవతీతి తాత్పర్యేణాహ. సహధర్మచరీతవేతి.

యద్వా-ధర్మః అహింసా సర్వ రాక్షస హింసా ప్రతిజ్ఞా సమయే. "అపరాధం వినావీర హన్తుంలోకాన్న కామయే"తి త్వ ధర్మంసంస్మరయిష్యతీతివా, యద్వా ధర్మోఽనిషిద్ధవృత్తిః, రావణాదీనాంత్వద్వత్, నిషిద్ధవృత్తి ప్రతిషేధంబోధయతీతివా, యద్వా ధర్మోనియమః. త్వదాచరిత వనగమనాదినియమేష్వపి. "అగ్రతస్తే గమిష్యామి మృద్నన్తీ కుశకంటకాన్ ఇత్యాదినా త్వదనుకూలమ మమేవాకరిష్యతీతిభావః. యద్వా ఇయంసీయమమసుతా సహ ధర్మచరీ తవే. త్యత్ర మమసుతా, అసహ ధర్మచరీతవేత్యపి పదచ్ఛేదః. నవిద్యంతే అన్యాః ధర్మచర్యః (భార్యాః) యస్యాఇతి బహువ్రీహిః తథాచయుష్మన్మాతేవ నేయం నసపత్నీ భవిష్యతి. కింతు "నసీతాయాః పరాంభార్యాం వవ్రేసరఘునందన" ఇత్యుక్తదిశా ఇయమేకైవ తవపత్నీభవిష్యతి. పునశ్చ ఏకపత్నీవ్రతస్యత్వద్విషయేసపత్నీ రహితతయా రాజ తనయాపి పరిచారాంతరమన పేక్ష్యైవ తవశుశ్రూషా కారిణీతిభావః. యద్వాసహ ధర్మచరీతవ. ఇతః పూర్వం త్వత్సంబన్ధాభావాన్మత్సుతైవాభూత్. ఇదానీంతు తవ సహ ధర్మచరీ. అతః "ఆవాభ్యాముభాభ్యాం సహ కర్మాణికర్తవ్యాని ఇత్యాదినా నమ్రే యోయత్రశ్చైతస్మా

లేక, ధర్మమునకు గాను యజ్ఞాదులయందు నీతోఁగూడ సమానముగ నుండఁగలదని భావము. లేక యజ్ఞసంబంధమగు పాయసాన్నప్రాశనముచేఁ బుట్టిననీకు యజ్ఞమునకై భూమినిదున్నుచుండఁ బుట్టిన సీత యెంతయో తగియున్నదను నాశయముచే సహధర్మచరీతవ యనుచున్నాఁడు. లేక - ధర్మశబ్దమున కహింసయనియర్థము. రాక్షసులనందఱఁజంపుదునని నీవు ప్రతిజ్ఞచేయు నప్పుడవసరమున 'ఓ వీరుఁడా! నీ వెంతవీరుఁడవైన నపరాధముఁ జేయనివారి నిఁజంపకు"మని ధర్మమును బోధింపఁగలదు. అని యర్థము. లేక ధర్మశబ్దమునకు శాస్త్రములయందు నిషేధింపఁబడిన కర్మల నాచరింపకుండుట, యని యర్థము. రావణాదులకు నీవలె నిషిద్ధకర్మాచరణము గలదని బోధింపనున్న యదియో యనుటలేయమ గన్పట్టుచున్నయదియని భావము. లేక ధర్మమనఁగా నియమమనియర్థము. నీవుచేయఁబోవు వనగమనాదులయందు "ఓనాథా! దర్భలను, ముండ్లను ద్రొక్కుచు నీకన్న ముందుగా నేగుదాను" అనుటుల నీకనుకూలములగు నియమములనే పాటించునని భావము.

లేక ఇయం సీతా మమసుతా సహధర్మచరీతవ, అను శ్లోకార్థమున మమసుతా అసహధర్మచరీ. యనియుఁ బదవిభజనముఁజేయనగును. ఈపక్షమున "ఇతరభార్యలు (సపత్నులు) లేనిదియని, బహువ్రీహిసమాసము. మీతల్లులవలె నీమెకు సవతిపోరుండ నేరదు" "శ్రీరాముఁడు సీతనుదక్క నితరభార్యలను వరించ నేరఁడు" అనుటుల త్వదేకపత్నియై పతివాల్లభ్య సౌభాగ్య భాగ్యమునందఁగలదని భావము. మఱియు నేకపత్నీవ్రతనిష్ఠాగరిష్ఠుండవగు నీవిషయమున సపత్నులు లేమిచేఁ బరిచారికాసహాయమునుఁగోరక యొక్కర్తుకయే, రాజపుత్రియైనను, నీ సేవఁజేయఁగలదని భావము.

లేక సహధర్మచరీతవ = ఇంతవరకు నీసంబంధములేమిచే నాకుసుతయైయుండెను. ఇంక నీభార్యయయ్యె కావున, మనమిరువురము దంపతులము. కాన యజ్ఞాదికర్మలను మనమిద్దరము కలిసిచేయవలయునని నీచే నొప్పబోయెడి ధర్మాచరణమునునియముగ నీమెయు యాచరింపగలదు. కాఁబట్టి యీయమను

ర్త్రాది రూపోధర్మస్తదాచరణశీలా. తస్మాదేనాం ప్రతీచ్ఛ. ప్రతి ఇచ్ఛ ఉద్దిశ్య, ధర్మేచార్థేచ కామే చే త్యాది గురుశాసనోత్తర కాలికా, నాతిచరామీతివచన మను స్మరేత్యర్థః.

అన్యచ్చ వివాహాశ్చాష్టవిధాః స్మృతిషుప్రసిద్ధాః తథాచ మనుః. బ్రాహ్మో దైవ స్తథై వార్షః ప్రాజాపత్యస్తథాఽసురః గాంధర్వో రాక్షసశ్చైవ పైశాచశ్చాష్టమోఽధమః.

శ్లో॥ అచ్ఛాద్యచార్చయిత్వాచ శ్రుతిశీల వతే స్వయం, ఆహూయ దానం కన్యాయాః బ్రాహ్మోధర్మః ప్రకీర్తితః. యజ్ఞేచ వితతేసమ్యక్ ఋత్విజే కర్మకుర్వతే, అలంకృత్య సుతా దానం దైవం ధర్మంప్రచక్షతే. ఏకంగోమిథునం ద్వేవావరాదాదాయధర్మతః, కన్యాప్రదానం విధివదార్షోధర్మస్స ఉచ్యతే. స హోభౌచరతాం ధర్మమితి వాచానుభాష్యచ, కన్యా ప్రదాన మభ్యర్చ్యప్రాజాపత్యోవిధిస్స్మృతః. జ్ఞాతిభ్యోద్రవిణందత్వాకన్యా యై చైవశక్తితః కన్యా ప్రదానం స్వాచ్ఛంద్యాదాసురో ధర్మ ఉచ్యతే. ఇచ్ఛయాన్యోన్య సంసర్గః కన్యాయాశ్చ వరస్యచ, గాంధర్వ స్స చవిజ్ఞేయో మైథున్యః కామసంభవః. హత్వాఛిత్వా చ భిత్వాచ క్రోశన్తీం రుదతీంగృహాత్, ప్రసహ్య కన్యాహరణం రాక్షసోవిధి రుచ్యతే. సుప్తాంమత్తాం ప్రమత్తాంవా రహో యత్రోపగచ్ఛతి, సపాపిష్ఠో వివాహానాం స పైశాచశ్చాష్టమో ఽధమః. ఇతి

ప్రతీచ్ఛ = ఉద్దేశించి, ధర్మమునందును, అర్థమునందును, కామమునందును భార్యనతిక్రమించి ప్రవర్తింపకుము" అను గురువచనమును వినిపిదప "అతిక్రమించి ప్రవర్తింపను" అని చెప్పినవాక్యమును మరువకస్మరింపుము. అనియర్థము,

ఓయి వివాహము లెనిమిదివిధములని స్మృతులందుఁ బ్రసిద్ధము 1 బ్రాహ్మము, 2 దైవము. 3 ఆర్షము, 4 ప్రాజాపత్యము. 5 ఆసురము, 6 గాంధర్వము, 7 రాక్షసము, 8 పైశాచము అని.

(1) సత్కులమునందుఁబుట్టి, విద్యాబుద్ధులఁగలిగి సదాచారసంపన్నుఁడగు వరునిఁ దనయింటికిరావించి యాతని మధుపర్కాదులచేఁబూజించి యమూల్యవస్త్రాభరణాదులచే నలంకృతయగు కన్నియనిచ్చి వివాహముచేయుట బ్రాహ్మవివాహమనఁబడుచున్నది. (2) "యజ్ఞదీక్షనుఁబూని, యజ్ఞముఁజరుగుచుండ, యజ్ఞదక్షిణాంగముగా నొక ఋత్విజునకుఁ దనకన్నియనిచ్చుట దైవవివాహము" (3) "శ్రుతశీలాది సంపన్నుఁడగు వరునివలన, నొక గోమిథునమునుఁగాని రెండు గోమిథునములనుఁగాని గ్రహించి యాతనికిఁ దనకన్నియ నిచ్చి వివాహము సేయుట ఆర్షవివాహమనఁబడును. (4) "కన్యాదానసమయమున "మీరిరువురుకలిసి ధర్మము నాచరింపుఁడు" అని చెప్పి యుక్తుఁడగు వరునకుఁ గన్నియనిచ్చుట ప్రాజాపత్యవివాహమన బడును". (5) జ్ఞాతులకు ద్రవ్యమునిచ్చి శక్త్యనుసారముగాఁ గన్నియకును ద్రవిణమునిచ్చి స్వచ్ఛందముగా నాకన్నియనుఁ బరిణయమాడుట యాసుర వివాహమనఁబడును.

(6) "వధూవరులు పరస్పర రూపశీలాదులచే నొండొరులఁ బ్రేమించుకొని యేకాంతమున రహఃక్రీడలాడుట గాంధర్వవివాహ మనఁబడుచున్నది. ఇయ్యది కామసంభవము"

(7) "కన్యాసంబంధులనుఁజంపియు, కొట్టియు చీల్చియుఁ దన్నుఁ బ్రేమింపని కన్నియను బలాత్కారముగా నెత్తుకొనిపోయి వివాహమాడుట రాక్షసవివాహమనఁబడును."

(8) "నిదురపోవుచున్న దానినిగాని, మదమత్తురాలై యొడలెఱుఁగక పడి

ఏతేష్వష్ట వివాహేషు. అయం వివాహో న

భవితుమర్హతి. ఉక్తలక్షణాభావాత్. తథాహి (౧) న బ్రాహ్మః ఆహూయ దానాభావాత్. (౨) నాపి దైవః. ఋత్విగార్త్విజ్యా సంభవాత్. (3) నాప్యార్షః. కన్యాపిత్రే గోమిథున ప్రదానాభవాత్. (౪) నాపి ప్రాజాపత్యః. వీర్యశుల్కేతి కథనాత్. తథాహి. వాల్మీకియే బాలకాండే ఏకసప్తతితమసర్గే, "శ్లో॥ వీర్యశుల్కాం మమసుతాం సీతాం సురసుతోపమాం, ద్వితీయామూర్మిళాం చైవ త్రిర్దదామి నసంశయ." ఇత్యత్ర వీర్యమేవ శుల్కం యత్ర సాధన భూతం యస్యాఇతి వ్యుత్పత్త్యా శౌర్యేణ సీతాయాః క్రియః ప్రతీయతే. తదనుచితం- క్రయస్య నిషిద్ధత్వాత్. యథాబోధాయనః శ్లో॥"శుల్కేన యేప్రయచ్ఛంతి స్వసుతాం లోభమోహితాః, పతంతి నరకే ఘోరే ఘ్నంతి చాసప్తమాన్కుల"మితి. కాశ్యపోపి. శ్లో॥"క్రయ క్రీతాతు యా నారీ న సా పత్నభి ధీయతే, నసాదైవే నసాపిత్ర్యే దాసీం తాం కాశ్యపోఽబ్రవీ"దిత్యాది స్మృతినిషేధప్రవర్తనాచ్చ. (౫) నాప్యాసురః కన్యాపితు ర్ద్రవ్యదానాభావాత్. (౬) నాపి గాంధర్వః పరస్పరానురాగేణ సంసర్గాభావాత్. (౭) నాపి రాక్షసః ఛేదన హననాదినా, ప్రసహ్య కన్యాహరణాభావాత్. (౮) నాపి పైశాచః. స్వాపప్రమాదాద్యతమధర్షణాభావాత్. తస్మాత్కతమోఽయం వివాహ ఇతిచేత్.

యుండు కన్నియను గాని, నిద్రపోవుచున్న దానినిగాని బలాత్కారముగ గ్రహించుట పైశాచవివాహమనఁబడును. ఇట్టి వివాహములన్నిటిలోను గరము పాపిష్ఠమని పెద్దలు వచింతురు. ఇట్టిది యష్టమవివాహము.

ఈ యెనిమిది వివాహములలో నీవివాహము దేనిలోఁ జేరియుండలేదు ఎందువలననఁగా, పైనఁజెప్పఁబడిన 8 వివాహలక్షణములు లేనందున నీవివాహములలోఁ జేరదు. అది యెట్లంటేని,- 1పిలిచి కన్యాదానము చేయక పోవుటవలన బ్రాహ్మ వివాహము కానేరదు. 2 ఋత్విజులకు నార్త్విజ్యము సంభవింపనందున దైవము కాదు. 3 కన్యాజనకునకు గోమిథునమును నీయకపోవుటవలన నార్షము గాదు. 4 వీర్యశుల్కమని చెప్పుటవలన ప్రాజాపత్యము కాదు. వాల్మీకి రామాయణమున బాలకాండమున నేకసప్తతితమసర్గమున "వీర్యశుల్కమగు దేవతా స్త్రీసమానురాలగు నాకొమార్తెయగు సీతను, రెండవదియగు నూర్మిళను, శ్రీరామలక్ష్మణులకుముమ్మాటికిచ్చెదనని జనకుఁడు చెప్పుటవలనను, వీర్యమేశుల్కముగాఁగలది యని చెప్పుటవలనను, సీతాదేవిని శౌర్యముచేత, క్రయమును బొందినట్లుతోఁచుచున్నది. అది యనుచితము క్రయము నిషిద్ధమని బోధాయనుఁడు చెప్పియుండెను(ఏమన)ఎవరు తన కొమరితను లోభమోహితులై శుల్కముచే నిచ్చుచున్నారో వారు, ఏడుతరములపర్యంతము ఘోరనరకమునఁ బడుదురు. అట్లే కాశ్యపుఁడును- క్రయముచేఁగొనఁబడిన స్త్రీ, పత్ని యని చెప్పఁబడదు. అది దాసి. దేవపితృకార్యముల కనర్హురాలు ఇదిమొదలగు స్మృతులయందు నిషేధమువలన క్రయము నిషిద్ధము. 5 కన్యయొక్క తండ్రికి ద్రవ్యమిచ్చుట లేకపోవుటవలన అసురమును, కానేరదు. 6 పరస్పరానురాగముచేతను సంబంధము లేకపోవుటవలన గాంధర్వముకానేరదు. 7 హననము మొదలగునవి ప్రవర్తించకపోవుటవలనను కన్యాహరణము లేకపోవుటవలనను రాక్షసము కానేరదు. 8 స్వాపప్రమాదములు మొదలగునవి లేకపోవుటవలన పైశాచము కానేరదు. ఆహేతు

ఉచ్యతే "సహధర్మచరీతవేతి." అతః ప్రత్యుహాధర్మ చరేత్ వేత్యుక్త్యా ప్రాజాపత్య ఏవవివాహః. తథాచ మనుః. శ్లో॥ "సహోభౌచరతాం ధర్మమితి వాచాను భాష్యచ, కన్యాప్రదాన మభ్యర్చ్య ప్రాజాపత్యో విధి స్స్మృత" ఇతి. ఆశ్వలాయనోపి-సూ. "సహధర్మం చరత ఇతి ప్రాజాపత్యః. తస్యాం జాతోఽష్టావరాన్సప్తపరాన్ పునాత్యుభయతః" ఇతి, గౌతమోపి, సూ॥ "సంయోగమంత్రః ప్రాజాపత్యే సహధర్మంశ్చర్యతా మితి, దశైవప్రాజాపత్యాదితిచ." బోధాయనోపి. సూ॥ "ఆచ్ఛాద్యాలంకృత్యైషా సహధర్మం చర్యతామితి ప్రాజాపత్యః ఇత్యాదినా. ప్రాజాపత్యఏవ వివాహ ఇతి జ్ఞేయం.

నను క్షత్రియాణాం ప్రాజాపత్యవివాహో నసంభవతి. స్మృతిః- శ్లో॥ "షడానుపూర్వ్యా విప్రస్య క్షత్రస్య చతురోవరానితి" స్మరణాత్. క్షత్రియస్య ఆసుర, గాంధర్వ, రాక్షస, పైశాచా ధర్మ్యా ఇతిచేన్న. మనుః శ్లో॥ "పంచానాంతు త్రయో ధర్మ్యా ద్వావధర్మ్యౌ స్మృతా విహ, పైశాచశ్చాసుర శ్చైవ నకర్తవ్యౌ కథంచన". ఇతి విశేషవచన ప్రాబల్యాత్. రాఘవానందీయేపి. "ప్రాజాపత్య గాంధర్వ రాక్షసాః సర్వవర్ణసాధారణ్యేన ధర్మ్యా" ఇతి, ప్రతిపాదనాత్ -గౌతమాపస్తంబాభ్యాం ప్రాజాపత్యస్యాపి క్షత్రియవిషయేఽభ్యనుజ్ఞాతత్వాచ్చ సిద్ధమేవేత్యుచ్యతే.

వువలన నీవివాహము దేనిలోఁ జేరునని యడిగినచో సరియగు సమాధానము చెప్పఁబడుచున్నది.

సహధర్మచరీతవ యని శ్రీరామా నీయొక్క సహధర్మచరి అని చెప్పుటచేతను ప్రాజాపత్యవివాహమని నిర్ధారితమగుచున్నది. "మీ రుభయులుకూడ ధర్మము నాచరింతురుగాక యని వాక్కుచేఁ బలికి కన్యాదానము చేయుట ప్రాజాపత్యవివాహ మని మనువు చెప్పియున్నాఁడు" ఆశ్వలాయనుఁడును- "సహధర్మచరులై యుండుట ప్రాజాపత్య మని చెప్పియుండెను. "ఆమె యందుఁబుట్టినవాఁడు మాతృపితృవంశద్వయమునందలి వారలను బూర్వులెనమండుగురిని, బరుల నేడుమండుగురను బవిత్రులనుగాఁ జేయుచున్నాఁడు." గౌతముఁడును సహధర్మాచరణమే ప్రాజాపత్య మనియును ప్రాజాపత్య వివాహమువలన పదితరములు తరింతురు అనియు, జెప్పెను. బోధాయనుఁడును వసనాచ్ఛాదనము లిచ్చి యలంకరించి సహచరులై యుండుమనుటయే ప్రాజాపత్యమనియెను. ఈ మొదలగు వచనములచే ప్రాజాపత్యవివాహ మని తెలియనగును.

ఓయీ ప్రాజాపత్యవివాహము క్షత్రియులకు సంభవింపదు. "బ్రాహ్మణునకు ఆఱువివాహములు క్రమముగాను క్షత్రియులకు నాలుగువివాహములు శ్రేష్ఠము"లని స్మృతియందుఁ జెప్పఁబడుచున్నందువలన క్షత్రియునకు అసుర, గాంధర్వ, రాక్షస, పైశాచ, వివాహములే ధర్మములని యనఁగూడదు. అయిదింటిలో మూఁడువివాహములు ధర్మములని రెండధర్మములని చెప్పఁబడి యుండుటవలన "పైశాచము ఆసురము ఎంతకష్టములోనైనను జేయఁగూడదు" అని విశేషస్మృతి యున్నది. రాఘవానందీయమునందును "ప్రాజాపత్యము. గాంధర్వము, రాక్షసము సర్వవర్ణసాధారణముగా ధర్మములని చెప్పఁబడియున్నది. కావునను, గౌతమాపస్తంబులును ప్రాజాపత్యము క్షత్రియ విషయమున ననుజ్ఞనిచ్చుటవలన సిద్ధమని తెలియనగును.

ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా ౩౮

ననువీర్యశుల్కామిత్యాదినోక్త శుల్కవిషయే, భవతా దత్తోత్తరం కిమితి చేదుచ్యతే. శ్లో॥ "విద్యయా బ్రాహ్మణ శ్రేష్ఠః వీర్యేణ క్షత్రియ స్సన్మతః, వైశ్యస్తు ధాన్యధనతః శూద్రస్త్వేవ తు జన్మతః" ఇతి మనువచనేన క్షత్రియేషు వీర్యవతస్యైవ శ్రేష్ఠత్వాత్తాదృశాయ కన్యాం ప్రదాతుం, అధ్యాత్మరామాయణస్థ నారద వాక్యాత్సర్వరాజసమక్షం శ్రీరామస్య వీర్య ప్రాచుర్యఖ్యా రావణబలాద్రామబలమేవ విశేష ఇతి, లోకత్రయమవేదనార్థం చ తథాకృతమితి, శుల్కశబ్ద ఔపచారిక ఇతి జ్ఞేయం. కేవలద్రవ్య దానాభావాత్. శుల్కనిషేధవచనానితు స్వోపజీవనాయ ద్రవ్య పరిగ్రహవిషయాణి. తథాహి మహాభారతే. శ్లో॥ "యః కన్యాం జీవితార్థాయ శుల్కేనైవ ప్రయచ్ఛతి, సప్తవారం మహాఘోరే నరకే సపతిష్యతి" ఇత్యేవమాదినా స్వోపజీవనాయ ద్రవ్యగ్రహణేఽపి దోషాభావ ఇత్యుక్తేః కిముత వీర్యమాత్ర పరీక్షణే శాస్త్ర నిందిత కన్యా శుల్క పరిగ్రహో భవేత్? తస్మాదయం ప్రాజాపత్య ఏవేతి సిద్ధాన్తః.

ఏవం సౌందర్యాభిజాత్య, ధర్మాచరణశీలతాదిమత్త్వేఽపి త్వదనుమత్యభావాన్నైనాం గృహ్ణామీత్యాశంక్యాహ. ప్రతీచ్ఛ చైనామితి. ఏనాం ప్రతీచ్ఛ అత్యాదరేణ గృహాణేత్యర్థః. చకారః పాదపూరణార్థః 'నచ సీతా త్వయా హీనే, త్యాదివత్ 'నజీవేయం క్షణమపీ, త్యేవం ప్రకారేణ స్థాతవ్యం

౩౮. ఈమెను పరిగ్రహింపుము. నీకు భద్రమగును. నీచేతితో నాసీతా హస్తమును గ్రహింపుము.

ఓయీ అటులైన పూర్వము వీర్యశుల్కాయను ఫలమునందుఁ జెప్పఁబడిన వీర్యశుల్కము విషయమై నీవు చెప్పెడి యుత్తర మేమనినచో జెప్పఁబడుచున్నది. "విద్యచే బ్రాహ్మణుఁడు శ్రేష్ఠుఁడు. వీర్యముచే క్షత్రియుఁడు శ్రేష్ఠుఁడు, వైశ్యుఁడు ధాన్యధనాదులచే శ్రేష్ఠుఁడగుచున్నాఁడు. శూద్రుఁడు జన్మముచేతనే శ్రేష్ఠుఁడగుచున్నాఁడు." అను మనువచనమువలన వీర్యాధికుఁడే రాజశ్రేష్ఠుఁడగుటవలన నట్టివానికిఁ గన్యనిచ్చుటకును, అధ్యాత్మరామాయణమునందున్న నారదవాక్యము ననుసరించి సమస్తరాజసమక్షమున శ్రీరాముని వీర్యప్రాచుర్యమును దెలియఁ జేయఁ గలందులకును, రావణబలముకంటె శ్రీరామబలమే గొప్పదియని లోకములకు దెలియఁజేయుట కట్లుఁ జేయఁబడినది. కేవలధనము కాకపోవుటవలన శుల్కశబ్దము ఔపచారికమని తెలియఁగును. కన్యాశుల్కము గ్రహింపరాదను నిషేధవచనములు తన జీవికానిర్వహణార్థము శుల్కము గ్రహింపరాదను నర్థమును బోధించుచున్నవి. ఈవిషయము మహాభారతమున సుస్పష్టముగఁ జెప్పబడియున్నది. "ఎవ్వఁడు స్వజీవయాత్రానిర్వహణార్థము శుల్కమునుఁ బుచ్చుకొని కన్నియనిచ్చుచున్నాఁడో యట్టివాఁ డేడుమారులు మహాఘోరంబగు నరకంబునఁబడుచున్నాఁడు." ఇత్యాది మహాభారత వచనములనుఁ బర్యాలోచనము సేయఁగా స్వజీవనార్థము శుల్కగ్రహణము కానియెడల దోషములేదనియుండ వీర్యమును మాత్రము బరీక్షించుటకు శుల్కమును గ్రహించుటవలన శాస్త్రనిషిద్ధ కన్యాశుల్కగ్రహణ జనితదోషము లేదు. కావున నియ్యది ప్రాజాపత్యవివాహమనియే సిద్ధాంతము.

ఇవ్విధముగ సౌందర్యము, సత్కులప్రసూతత్వము, ధర్మాచరణము మొదలగు గుణములు గలదియైనను నీయనుమతి లేనందువలన నేను గ్రహింపను అనెడి యాశంక రాఁగా, 'ప్రతీచ్ఛ చైనాం' అని చెప్పుచున్నాఁడు. ఏనాం=

ఏనామాగతో౽పరిహారేణ స్వీకుర్వితి భావః. యద్వా ఏనాం ప్రతీచ్ఛ అంగీకురు. ఇయం 'ఆర్తార్తే ముదితా హృష్టా ప్రోషితే మలినా కృశేతి' శాస్త్రవిషయభూతా పతివ్రతా స్త్రీభ్య ఉత్తమా ఖలు. తద్విలక్షణా చ. ఇయం త్వదాత్మభూతా త్వచ్ఛరీరభూతా చ, సీతానియన్తృత్వేనతా త్వమేవ ఖలు. స్వచ్ఛాయా దోషః ఛాయావత ఏవ ఖలు. తస్మాదేనాం పతినియమైః యుక్తానాం స్వీకురుష్వేత్యర్థః. అత్యల్పమూల్యేన, అనర్ఘ రత్న క్రియమాణ వృత్త్యా ఇవ పురాతనహరధనుర్భంగ రూపపరిమిత శుల్కేన కథమీదృశలోకోత్తరలావణ్యాదిమతీం స్వీకుర్యామిత్యనుమానం విహాయ పరిగ్రహం కురుష్వేతి భావః. యద్వా- ప్రతీచ్ఛచైనాం ఇత్యత్ర ఏ నాం ప్రతి, ఇచ్ఛ చేత్యన్వయః అత్ర చకారో౽నుక్త సముచ్చాయకః తథా చ యథా శంకర శరాసనవిదళనేన కీర్తికన్యామగ్రహీః తథేమామపి గృహాణ. అస్యాః కీర్తి కన్యా తుల్యత్వాదితి భావః.

యద్వా- విశ్వామిత్రాజ్ఞయా ధనుర్గ్రహణమివ మదీయాజ్ఞయా చేమామపి గృహాణేతి వా, పూర్వం క్షీరాబ్ధి సంభూతాం లక్ష్మీం యథా పత్నీత్వేనా గృహ్ణాః తథైవ రూపాన్తరేణ స్థితాం సీతాం మేనామపిగృహాణేతి వా భావః.

యద్వా- ఏనాం ప్రతీచ్ఛ, చ, అత్రత్య చ స్త్వర్థే ధనూరత్నవన్మదీయ కన్యారత్నమపి భార్యార్థేన పరిగృహ్య పరాభ

ఈమెను, ప్రతీచ్ఛ- అత్యాదరముతో గ్రహింపుము. "సీతనన్ను విడిచి యుండదని చెప్పినటులను, క్షణమైన నేనామెను విడచి బ్రతుకను, అదివిచారింపదగినది. సచ్చి యామెను పరిహరింపక స్వీకరింపుమనిభావము లేక ఈమెనంగీకరింపుము 'ఈమె' భర్త సుఖముతో నుండగా భార్యయు సుఖురాలుగా నుండవలయుననియు, భర్త సంతోషముతో నుండగా భార్యయు సంతోషముతో నుండవలయుననియు, భర్తపరదేశమున నుండగా భార్య మలినురాలై కృశించినదై యుండవలయుననెడి శాస్త్రమునకు విషయమైన పతివ్రత. స్త్రీలలో నుత్తమురాలుగదా! తద్విలక్షణమయినదియును, మఱియు నీకు ఆత్మభూతురాలు-నీకు శరీరభూతురాలును, సీతానియన్తృకము సూర్యస్వము నీకేగదా! (ఛాయావంతునకే తనఛాయాదోషముగదా! ఆహేతువువలన పతినియమములచే నుత్పన్నురాలగు నీమెను స్వీకరింపుమని యర్థము.

మిక్కిలి యల్పమూల్యముచే ననర్ఘమగు రత్నము గొనినయట్టుల మిక్కిలి ప్రాచీనతమమగు హరధనుర్భంగమను నల్పమూల్యముచే నిట్టిలోకోత్తర లావణ్యరాశియగు సీతనెట్లు గ్రహింతును? అని యనుమానింపక యీమెను బరిగ్రహింపుమని భావము.

లేక 'ప్రతీచ్ఛచైనాం' ఇచ్చో "ఏనాంప్రతి ఇచ్ఛ" అని పదభంగము సేయవలయును, ఇందుండు చ కారమనుక్తార్థబోధకము. శివధనుర్భంగమొనర్చి కీర్తికన్యనెట్లుగ్రహించితివో యట్లే యీసీతను గ్రహింపుము. ఈమెయు, నాకీర్తికాంతవంటిదే, సుమా? యని భావము. విశ్వామిత్రుని యనుమతిచే శివధనువును గ్రహించినట్లు నాయాజ్ఞచే నీసీతను గ్రహింపుము. పూర్వము పాలసముద్రమున బుట్టిన లక్ష్మిని గ్రహించియుంటివి. ఇప్పుడు రూపాంతరమునవలంబించి సీతయైయున్న నాలక్ష్మినే గ్రహింపుమని భావము.

లేక "ఏనాంప్రతీచ్ఛ చ"అని అన్వయము. ఇందలి చకారము తుశబ్దార్థకము. ధనూరత్నమునుబోలె నాకన్యారత్నమును గ్రహించి పరాభవింప

వం మాకాఙ్క్షిరితి వార్థః (అత్రత్య ధనుషః రత్నరూపత్వం శివస్య స్యాత్ "రత్నసాను శరాసనః" ఇత్యుక్తత్వాదితి బోధ్యం) యద్వా— చో, వాకారార్థే, అరణ్యగమనకాలేవా, మత్కన్యా మాముంచేత్యర్థః. యద్వా చోఽవధారణే. మమకన్యామేనామేవ గృహీష్వహాన్యామితిభావః॥

'రాఘవత్వే భవే త్సీతా రుక్మిణీ కృష్ణజన్మని' త్యుక్త్యా సీతాయా రామాఽవినాభూతత్వమాతస్యాః ప్రదానానర్హత్వాద్యదా మిత్యనుక్తిః. నిత్యం సహధర్మచారిణ్యాః కిమిదదాన మితిన కోపః కార్య ఇతి ప్రసాదం యాచతే భద్రంత ఇతి. మాసోత్సవాది ష్వర్చావిగ్రహే వివాహవదవతారానుగుణ వివాహాదికం నవిరుధ్యత ఇతి హృదయం. యద్వా, భద్రంతే నిరతిశయ కన్యాలక్షణశాలిన్యా అస్యాః ప్రతిగ్రహే భవత స్సర్వాణిమంగళాని భవిష్యంతీత్యర్థః. యద్వా భద్రంతే అనురూప వధూవరయోస్సం యోగే దృష్టి దోషో భవిష్యతీతి మంగళమాశాస్తే, భద్రంత ఇతి.

యద్వా- సర్వేశ్వరం మామన్విష్య భవతా కన్యాదానే కర్తవ్యే కథం ధను ర్దర్శనకార్య వశాద్భవద్గృహా గతాయ మహ్యం కన్యా దీయత ఇత్యత్రాహ భద్రంతఇతి. కోపంమా కార్షీః శ్లో॥ "గత్వాదానం కృతయుగే త్రేతాయా మాగతాయవై ద్వాపరేయాచమానాయసేవ యానీయమకలౌ, ఇతితత్త్వస్య

కుమనియు, నర్థము చెప్పవచ్చును. (ఇందలి ధనువు, రత్నము, శ్రేష్ఠము, అగుట యెట్లనిన శివుని ధనువగుటవలన "రత్నసాను శరాసనుడు, అనునదే కారణము.

లేక చ కారము వాక ర్థార్థకము. అరణ్యమునకుం బోవునపుడుమందు నైతమీ నాకన్నియను విడువకుమని యర్థము. లేక చ కారము నిశ్చయార్థకము. నాకన్నియనే గ్రహింపుము. తదితర స్త్రీలను బరిణయమాడకుమని యర్థము. "శ్రీరామావతారమున లక్ష్మి సీతయైయున్నది. కృష్ణావతారమున రుక్మిణియైయున్న" దనియెడి వచనముచేతను విష్ణ్వంశభూతుఁడగు శ్రీరామునకు లక్ష్మ్యంశభూతురాలగు సీత లేకుండనుండుట యసంభవము కాన దత్సహితుఁడే గాన నామెను నిచ్చుట యనర్హము గాన నేను యిచ్చుచున్నానని చెప్పుట యసంగతమని నీవు గ్రహింపుమని చెప్పియున్నాఁడు. నిత్యము సహధర్మచారియగు నీమెను దానము చేయుట యేమి యని కోపము నొందవద్దు అని యనుగ్రహమును యాచించుచున్నాఁడు, 'భద్రంతే' యని, మాసోత్సవాదులయందు అర్చావిగ్రహములకు వివాహమువలె నవతారానుగుణవివాహాదికము విరుద్ధము కాదు అని హృదయాభిప్రాయము లేక 'భద్రంతే' అనురూపవధూవరుల సంయోగము దృష్టిదోషము కలుగునని మంగళాశాసనము చేయుచున్నాఁడు.

లేక, సర్వేశ్వరుండనగు నన్ను వెదకి కన్నియను నాకివ్వవలసియుండ శివధనుర్దర్శనార్థము నీయింటికివచ్చియున్న నాకేకన్నియనిచ్చుచున్నావని యాశంకించి సమాధానము చెప్పుచున్నాఁడు. భద్రంతే — కోపము సేయకుము "కృతయుగమున బ్రతిగ్రహీతృగృహమునకేగి యీయవలయును. త్రేతాయుగమునఁ దనయింటికివచ్చిన వానికీయవలయును. ద్వాపరయుగమునఁ దన్ను యాచించినవాని కీయవలయును. కలియుగమునఁ దనకు సేవలొనర్చువానికిత్తురు" అనిగావున నీయుగానుసారముగ నాయింటికివచ్చిన నీకిచ్చుట యుక్తమే. యని భావము.

గాను రోధేనకృత మితిభావః. యద్వా భద్రం తే- తే- తవ భద్రం సీతాగ్రహణాద్రామ భద్ర ఇతి పదం స్యాత్ ఇతి భావః. "సీతాం, కుశికతనయవాక్యాదగ్రహీద్రామభద్రః" ఇతివత్. యద్వా- తేఇతి ప్రథమాబహువచనాన్తం, దేవా ఇత్యర్థః. యుష్మత్కల్యాణాత్తే భద్రం ప్రాప్స్యంతీత్యర్థః పురా దేవాః ప్రతి భయాత్త్యజత భద్రం వః ఇత్యుక్త్వా త్వయా సీతాస్వీకరణానంతరం, తే, భద్రం ప్రాప్స్యంతీతి భావః. యద్వా ప్రతీచ్ఛ చైనాం భద్రం తే ఇత్యత్ర చో భిన్నక్రమః తథా చ అస్యాః పరిణయేత్వం చ, త్వదీయాశ్చ భద్రం ప్రాప్స్యంతీతి, భావః.

ఏవం మయానుజ్ఞాతే గాంధర్వరాక్షసాభ్యాముద్వాహేదితి భీతః ప్రాహ, పాణిం గృహ్ణీష్వ పాణినేతి. 'గృభ్ణామి తే సుప్రజాస్త్వాయ హస్త" మితి మంత్రపూర్వకం పాణిం గృహాణేత్యర్థః. యద్వా పాణిం గృహ్ణీష్వ పాణినా. 'యది కామయేత స్త్రీరేవ జనయేయ మిత్యంగుళీరేవ గృహ్ణీయా' దిత్యాద్యుక్త కామవ్యావృత్తయే పాణిమిత్యుక్తం. ప్రణయధారాయాం పాదగ్రహణమస్తు సంప్రతి 'పాణిం గృహ్ణీష్వ పాణినేతి' సాహిత్యకృత శోభా విశేషదర్శనాభిలాషేణోక్తం. యద్వా పాణిం గృహ్ణీష్వ పాణినా. తాదృశావస్థానుభవే, నయన సాఫల్యం భజామ ఇతి భావః. భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా- పాణినా పాణిగ్రహణే, నాశిథిలకంకణాం కురు భద్రం తే ఇతి గృహీత పాణ్యోరుభయోరపి మంగళాశాసనం కరోతి. యద్వా పాణిం

లేక తే = నీకు భద్రం = సీతను బరిణయమాడుటచే నీకు "శ్రీరామభద్ర యను నామమునకు రాగలదని భావము. (శ్రీరామభద్రుడు విశ్వామిత్రు యాజ్ఞచే సీతను బరిగ్రహించెను) అని రామాయణ చంపువందుగలదు.

లేక - తే యనుపది ప్రథమాబహువచనాంతము. దేవతలని యర్థము. మీ వివాహమువలన దేవతలు భద్రము పొందగలరని భావము. దేవతలు విష్ణువును బ్రార్థింప "భయపడవలదు" మీకు భద్రము కలుగుగాత యని యతడే చెప్పియుండెను. కావున ఓ రామా! నీవు సీతను వివాహమాడుటచే వారు సంతసింపగలరని భావము.

లేక - "ప్రతీచ్ఛ చైనాం భద్రం తే" అనుచోట చకారము భిన్నక్రమము ఈమెను బరిణయమాడిన నీవును, నీవారును భద్రమును బొందగలవారలని భావము.

ఇట్లు నేనను జ్ఞ నిచ్చుటతోడనే గాంధర్వ రాక్షసవివాహములలో నెద్దానినైనను జేసికొనునేమో యనెడి భయముచే 'పాణిం గృహ్ణీష్వ' అనుచున్నాడు. "గృభ్ణామి తే" యను మంత్రపూర్వకముగ యథావిధిగ బాణిగ్రహణముం జేసికొనుమని యర్థమును వివరించియున్నాడు. లేక "పాణిం గృహ్ణీష్వ పాణినా' కామవ్యావృత్తికొరకు బాణియని చెప్పియున్నాడు. ప్రణయధారయందు బాదములను గ్రహించినను నిపుడు పాణిగ్రహమును జేయుమని శోభావిశేష ప్రదర్శనముకొఱకు నటుల జెప్పబడినది. లేక 'పాణిం గృహ్ణీష్వ పాణినా' అట్టి స్థితిని చూచుటచేత నయన సాఫల్యమును బొందెదమని భావము. పాణిచే బాణిని గ్రహించుచు అశిథిలత కంకణములు గలదానినిగా జేయుమనియు 'భద్రం తే' అని చెప్పుటచేతను బాణిగ్రహణముచేసిన యుభయులకును మంగళాశాసనమును జేసినటు

గృహ్ణీష్వ పాణినా- సీతా హస్తం ప్రసార్య గృహీతుం నజా
నాతి. త్వమేవ పాణినా పాణిం గృహ్ణీష్వేతి భావః. శ్లో॥
బాహుచ్ఛాయా మవష్టబ్ధా యస్య లోకా మహాత్మన” ఇత్యాది
ప్రసిద్ధపరాక్రమహస్తేన హస్తం గృహ్ణీష్వ. యద్వా- భద్రం
తే పాణిం గృహ్ణీష్వేత్యేక వాక్యం. నిరతిశయ సౌభాగ్య
వ్యంజక రేఖావిశేషపరిష్కృతతయా తవ మంగళావహ మస్యాః
పాణిం గృహ్ణీష్వేత్యర్థః. యద్వా- భద్రంతే పాణిగృహ్ణీష్వ
సమరేషు ప్రతిభట విశిఖపాటన వ్రణిత దేహస్య తవ స్పర్శన
మాత్రేణ సౌఖ్యావహ మస్యాః పాణిం గృహ్ణీష్వేతి భావః॥
యద్వా- “శ్లో॥ భావజ్ఞా మైథిలాః ప్రోక్తాః ఇంగితజ్ఞాహి
కోసలాః॥ అరోక్త్యా కురుపాంచాలాః పూర్ణోక్త్యాదాక్షిణాః
స్మృతాః”। ఇత్యుక్త్యా భావజ్ఞాయాః జానక్యాః పాణి మింగిత
జ్ఞేన భవతా గృహ్యతే. పరస్పరాంతరంగికాభిప్రాయం జ్ఞాతుంశక్య
తే. అతః పాణినా పాణిం గృహ్ణీష్వేతి భావః. అథవా- పాణినా
శితికంఠ కోదండ కాఠిన్య సర్వస్వ వేదినా భవదీయ పాణినా
అస్యాః పాణి సౌకుమార్య మపిపరీక్ష్యతాం, ఇతివా, అతికఠిన
హరకార్ముకారోపణ సుజాత ఖేదేన త్వదీయపాణినా- తథాచ
“అంగార స్పృశశ్శీతోదక స్పర్శనవ త్సుఖార్థ మతికోమల శీత
ల సుఖదసీతా పాణిగ్రహణం కుర్విత్యర్థః. యద్వా- పాణినా
పాణిం గృహ్ణీష్వ. “మార్దవమృద్వీ కాన్యాయేన లోకరక్షణ
ప్రశస్తయోః యువయోః పరస్పర పాణిసమాగమే జగతా

భావము. లేక ‘పాణింగృహ్ణీష్వ పాణినా’ అని చెప్పుటచేతను సీత హస్త
మును బ్రసరించి గ్రహించుట నెఱుఁగదు. నీవే పాణిచేఁ బాణిని గ్రహిం
గ్రహింపుము అని భావము. “ఎవనిబాహుచ్ఛాయయందు లోకములు విశ్రాంత
ములగుచున్నవో యట్టి మహానీయుఁడవగు ప్రసిద్ధ పరాక్రముఁడవైన నీయొక్క
హస్తముచేత నీసీతా హస్తమును గ్రహింపుము.

లేక “భద్రంతే పాణిం గృహ్ణీష్వ” యనునది యేకవాక్యము. పాటి
లేని సౌభాగ్యమును సూచించునట్టి రేఖావిశేషములచే నలంకృతమైన సీతా
హస్తమునుఁ బరిగ్రహింపుము. అని యర్థము.

లేక భద్రంతే పాణింగృహ్ణీష్వ= యుద్ధములయందు శత్రువిశిఖ శిఖా
పాటిత వ్రణిత శరీరుండవగు నిన్నుఁ దాకినంతమాత్రముననే నీకు సౌఖ్యమునుఁ
గలిగించు నీసీతయొక్క హస్తమును గ్రహింపుము. అని భావము.

లేక “మిథిలావాసులు పరులభావములను సులభముగ గ్రహింతురు.
కోసలదేశవాసులు పరేంగితజ్ఞానముగలవారు. కురుదేశవాసులును, పాంచాల
దేశవాసులును, నర్థోక్తులచేతనే పూర్ణాభిప్రాయమును గ్రహింతురు. దాక్షి
ణాత్యులు పూర్ణోక్తులచేఁ బరాభిప్రాయమును గ్రహింతురు.” అను న్యాయా
నుసారముగ భావజ్ఞయగు సీతయొక్క హస్తమును ఇంగితజ్ఞుఁడవగు నీవు పట్టి
కొనినయెడల ఒకరియభిప్రాయము నొకరు సులభముగ గ్రహింపఁగలుగు
దురు. కావున సీతాహస్తము గ్రహింపుమని భావము.

లేక పాణినా — శివధనుః కాఠిన్య సర్వస్వము నెఱింగిన నీహస్తముచే
ఈయమపాణిసౌకుమార్యమునుఁ బరీక్షింపుమని కాని మిక్కిలి కఠినమగు శివ
ధనువు నెక్కుపెట్టుటచే శ్రమంపడియున్న నీహస్తముచే నిప్పుదాకినవానికిఁ
జల్లని నీటితాకుడుబోలె మిక్కిలి కోమలమును శీతలమునగు సీతాహస్తమును
గ్రహింపుమనిగాని యర్థము. లేక పాణినాపాణింగృహ్ణీష్వ-మార్దవ మృ
ద్వీకాన్యాయముగా లోకరక్షణ ప్రశస్తులగు మీయుభయుల హస్తములొ

*పతివ్రతా మహాభాగా ఛాయేవా నుగతా సదా,
ఇత్యుక్త్వా ప్రాక్షిప ద్రాజా మంత్రపూత జలం తదా ౨౭
సాధుసాధ్వితి దేవానా మృషీణాం వదతాం తదా
దేవ దుందుభి నిర్ఘోషః పుష్పవర్షో మహా నభూత్. ౨౮
ఏవం దత్త్వా తదా సీతాం మంత్రోదక పురస్కృతాం,
అబ్రవీ జ్జనకో రాజా హర్షే ణాభిపరిప్లుతః. ౨౯

మత్యాహ్లాద-స్సంపద్యత ఇతిభావః, యద్వా- పాణినా- బలి యజ్ఞవాటేఽత్యల్ప పదత్రితయ పరిమిత భూమాత్ర ప్రతిగ్రహార్థం ప్రసారితేన భవదీయ పాణినా సర్వోత్కృష్టాయా మత్కన్యాయాః పాణిం గృహ్ణీష్వేత్యర్థః. నను పాణిం గృహ్ణీష్వేత్యత్ర బ్రాహ్మణస్యైవ పాణిగ్రహణం క్షత్రియాదేః శరాదిగ్రహణం విహితం తథాహమనుః-శ్లో॥ "శరం క్షత్రియయా గ్రాహ్యః ప్రతోదో వైశ్యకన్యయా, వాసో దశాశూద్రియాతు వర్ణోత్కృష్టస్య వేదనే" తి. అతః కథ మిదం సంగచ్ఛత ఇతి నశంకనీయం. తస్యాఽసవర్ణవిషయత్వాత్. యథాహమనుః-శ్లో॥ "పాణిగ్రహణ. సంస్కారః స్సవర్ణా సూపదిశ్యతే, అసవర్ణా స్వయం జ్ఞేయో విధిరుద్వాహ కర్మణీ"తి అతస్సర్వ వర్ణానామపి సవర్ణాసు. పాణిగ్రహోఽస్త్యేవ.

* తతః పతివ్రతేత్యాది భవిష్యతీతి శేషః.

౨౭-౨౮. *మఱియు నీ సీత పతివ్రతయును మహాభాగ్యవతియునై నిన్ను నీడ వలె ననుసరించుచుండఁ గలదు అని జనకుఁడు శ్రీరామునితోఁ జెప్పెను.

౨౯. అని యిట్లు జనకుఁడు ఇటుల మంత్రజలముతోఁ గూడి సీతను శ్రీరాముని కొసఁగి సంతసముతో లక్ష్మణునిగూర్చి ఇట్లని పలికెను.

చోటఁ జేర్చి లోకము నాహ్లాదపఱుపుఁడని భావము. లేక పాణినా - బలిచక్రవర్తి యజ్ఞవాటమున మిక్కిలి యల్పములగు మూఁడడుగులభూమిని గ్రహించుటకుఁ బ్రసరింపఁజేయఁబడిన హస్తముచే, సర్వోత్కృష్టయగు మాసీతాహస్తమును బట్టుకొనుము అని భావము.

ఓయీ 'పాణిం గృహ్ణీష్వ'యనుచోటఁ బ్రాహ్మణునకే పాణిగ్రహణము కాని క్షత్రియునకు శరగ్రహణము విహితమని మనువుబోధించి యున్నాఁడు. ఎట్లనిన "క్షత్రియకన్య శరమునుఁ బట్టుకొనవలయును. వైశ్యకన్య కోలదాను పట్టుకొనవలయును శూద్రస్త్రీ వస్త్రముయొక్క కొంగునుఁ బట్టుకొనవలయును. కాననిది యెటుల సంగతమగునని, యాశంకింపవలదు. అదియసవర్ణ విషయము. సమానవర్ణముగలవారికిఁ బాణిగ్రహణము ప్రశస్తమనియు నసవర్ణులకు నీవిధియనియు వివాహకృత్యమున సవర్ణులకుఁ బాణిగ్రహణమే ప్రశస్తమని మనువే పల్కియున్నాఁడు. "పాణిగ్రహణసంస్కారము సవర్ణులకు ముఖ్యము. అసవర్ణులకు (అనగా ఎక్కువ కులమువారు తక్కువ కులమువారిని వివాహము జేసుకొనునప్పుడు నై విధి యని) వైవిధముగా సవర్ణులు పరిణయమాడుచో కన్యాహస్తమునుబట్టుకొనవలయును" అని మనువచనముకలదు. కావున సర్వవర్ణములకును సవర్ణము లయినవారికిఁ బాణిగ్రహణము కలదు.

* ఇక పతివ్రతా మహాభాగయైన నీమె 'పతివ్రత' కాఁగలదు అనునది యధ్యాహారము.

*లక్ష్మణాగచ్ఛ భద్రం తే ఊర్మిళా ముద్యతాం మయా,
ప్రతీచ్ఛ పాణిం గృహ్ణీష్వ మాభూత్కాల విపర్యయః 35

---

*లక్ష్మణాగచ్ఛేత్యత్ర- విపర్యయః విళంబఇత్యర్థః. ఊర్మిళామిత్యత్రాపి ప్రతిపాద్యత్యతే. భారద్వాజ రామాయణే శ్లో॥ "సీరధ్వజసమాఖ్యస్య జనకస్య సతీ స్థితా సుమేధానామికా తస్యాః ధర్మపుత్రీతు భూమిజా. జనకస్యచ తస్యాసీ ద్ద్వితీయా గృహిణీతథా, సమాఖ్యయా సునయనా తజ్జాతా హ్యూర్మిళాసతీ. సీతావివాహా త్పరతః సుమేధాయాం బభూవహ లక్ష్మీనిధిః కుమారోపి జనకః సద్గుణై ర్యుతః" ఇత్యుక్తః, జనకస్య ద్వితీయాయాం, భార్యాయాం సునయనాయా మూర్మిళోత్పన్నేతిబోధ్యం. అపిచ ఊర్మిళాదయోఽపి సీతేవ శేష చక్రాదీనాం శక్త్యయ ఏవేతిజ్ఞేయం॥ తథాహి- మార్కండేయ రామాయణే ఉత్తరార్ధే ౧ అధ్యాయే। వైకుంఠే వాసన్తికానామ కన్యాం ప్రతి శ్రీమహాలక్ష్మీవచనం శ్లో॥ "అయంమమ పతి శ్శ్రీమాన్ శేషేణచ దరేణచ, సుదర్శనేన సాకేతే గృహే దశరథస్యచ. రామలక్ష్మణ శత్రుఘ్న భరతాశ్చ భవన్తి హి' అహం కన్యాభవిష్యామి జనకస్య మహీతలాత్. శేషశక్తి స్తూర్మిళా ఖ్యాహ్యస్య సీ జకస్యచ, శక్తిస్తు పాంచజన్యస్య మాండవీతి ప్రకీర్తితా. శ్రుతికీర్తిస్తు చక్రస్యకుశధ్వజసుతే ఇమే, ఉత్పత్స్యంతే మహాభాగే విమలే ప్రస్తుతేజసైః. ఇతి.

35. *లక్ష్మణుఁడా! రమ్ము నీకు మంగళమగుఁగాక. నేను నీకొసఁగెడు ఊర్మిళను అంగీకరింపుము. పాణిగ్రహణము చేయుము. కాలవిళంబము కాకుండుఁగాక యని జనకుఁడు లక్ష్మణునితోఁ జెప్పెను.

---

*'లక్ష్మణాగచ్ఛ' యను శ్లోకమున విపర్యయ మనఁగా విళంబమనియర్థము. ఇక ఊర్మిళనుగూర్చి చెప్పబడుచున్నది. భారద్వాజ రామాయణమందు సీరధ్వజుఁడను పేరుగల జనకునికి సుమేధయను జ్యేష్ఠ భార్యగలదు. ఆమెకు సీత ధర్మతః పుత్రిక యయ్యెను. ఇక రెండవ భార్యయగు సునయనయం దూర్మిళ యనుకన్య జనించెను. సీతావివాహానంతరమునకు జనకుని సుమేధ యను జ్యేష్ఠ భార్యయందు లక్ష్మీనిధియను కుమారజనకుఁడు జనించెనని గలదు కావున జనకుని రెండవభార్యయగు సునయనయను నామె యందూర్మిళ పుట్టినదని యెఱుఁగవలయును. మఱియు నూర్మిళ మున్నగువారలు సీతవలె శేష, చక్రాదులశక్తులని తెలియవలయును. మార్కండేయ రామాయణమున నుత్తరార్థమున నొకటవ యధ్యాయమున నిట్లుకలదు. "వైకుంఠమున వాసంతికయను కన్నియనుఁగూర్చి శ్రీమహాలక్ష్మి యిట్లుచెప్పుచున్నది. నాభర్తయగు శ్రీమహావిష్ణువు శేషునితోను, శంఖముతోను, సుదర్శనచక్రముతోను గూడినవాఁడై సాకేతనగరమున దశరథుని యింటియందు శ్రీరామ, లక్ష్మణ, భరత శత్రుఘ్నులుగా నవతరించఁగలరు. నేను భూమి మధ్యమునఁబుట్టి జనకరాజునకుఁ గూతురనై యవతరింపఁగలను. శేషశక్తి యూర్మిళనా జనింపఁగలదు. ఈమె జనకుని కౌరసపుత్రి. పాంచజన్యము యొక్క శక్తియే మాండవి. సుదర్శనచక్రముయొక్క శక్తియే శ్రుతకీర్తి. వీరియిరువురు కుశధ్వజునియొక్క కుమార్తెలు ఈవిధముగా భూలోకమున నవతరింపఁగలమని శ్రీమహాలక్ష్మి చెప్పెను.

*తమేన ముక్త్వా జనకో భరతం చాభ్యభాషత.
గృహాణ పాణిం మాండవ్యాః పాణినా రఘునందన. ౩౯

---

*తమితి నను భరతస్యైవ లక్ష్మణాపేక్షయా జ్యైష్ఠ్యం సిద్ధం. తర్హి భరతస్య జ్యేష్ఠస్య అనూఢస్య సద్భావదశాయాం కథం జనకేన కనిష్ఠస్య లక్ష్మణస్య కన్యాదానం కృతమితిచే దుచ్యతే- వాల్మీకిరా, బాలకాండే ౭౩ సర్గే ౩౮ శ్లోకే-"జనకస్య వచశ్శ్రుత్వా పాణీన్ పాణిభి రస్పృశన్, చత్వారస్తే చతసౄణాం వసిష్ఠస్య మతే స్థితాః- ఇత్యుక్త్వా సర్వజ్ఞేన వసిష్ఠేన యథాచోదితా శ్రీరామాదయ స్తథాచక్రురిత్యర్థః. వసిష్ఠోపి పాయసవిభాగమనుసృత్యవా జ్యేష్ఠ కనిష్ఠ భార్యాపుత్రి మర్యాదానుగుణ్యేన వా తథా ఉక్తవానితి స్పష్టం. భిన్న మాతృత్వాత్ భరతాత్పూర్వం లక్ష్మణ వివాహో నదూష్యతే. తథా చ స్మృతిః. "శ్లో॥ పితృవ్యపుత్రే సాపత్నే పరనారీసు తేషువా వివాహదానయజ్ఞాదౌ పరివేదో నదూషణ"మితి స్మరణాత్.

నన్వేవమపి అత్రత్య సీతావివాహప్రకరణే వివాహకాల ఏవం నిశ్చీయతే-వాల్మీకిరామాయణే బాలకాండే ౭౧ సర్గే "శ్లో॥ మఘాహ్యద్య మహాబాహో తృతీయేదివసేప్రభో, ఫల్గున్యా ముత్తరే రాజం స్తస్మి న్వైవాహికం కురు" అపిచ ౭౨ సర్గే శ్లో॥ "ఏకాహ్న రాజపుత్రీణాం చతసృణాం మహామునే, పాణీన్ గృహ్ణంతు చత్వారః రాజపుత్రా మహాబలాః. ఉత్తరే

౩౯ * జనకుఁడు ఇట్లు లక్ష్మణునితోఁ జెప్పి, 'భరతుఁడా! మాండవి హస్తమును నీహస్తముచేఁ బట్టుకొనుము అని భరతునితోఁ జెప్పెను.

---

*ఓయీ! లక్ష్మణునికంటె భరతునకు జ్యేష్ఠత్వము సిద్ధమగును. అటులైన భరతునకు వివాహము కాకపూర్వము కనిష్ఠుఁడుగానున్న లక్ష్మణునకు నెట్లు జనకుఁడు కన్యాదానముజేసెను; అని యాశంకించినచో వాల్మీకి రా, బాలకాండమున ౭౩ సర్గమున జనకునివాక్యమును విని వసిష్ఠుని యానతిప్రకారము నలుగురు వరులును కన్యకల పాణిగ్రహణములను జేసిరను అని చెప్పుటచేత సర్వజ్ఞుఁడగు వసిష్ఠుఁడు చెప్పిన చొప్పున శ్రీరాములు చేసిరి యని యర్థము. వసిష్ఠుఁడును, పాయసవిభాగము ననుసరించికాని లేక జ్యేష్ఠకనిష్ఠ భార్యాపుత్రిల మర్యాదానుగుణముగాఁగాని, యటులఁ జెప్పెను. అని స్పష్టము. భిన్నోదరుఁడు గాన భరతునివివాహముకంటె ముందుగా లక్ష్మణుని వివాహము దోషము కానేరదు. "పినతండ్రికొడుకునందును సవతిసోదరునందును అన్యస్త్రీజనితుఁడగువానియందును వివాహమునందున కాని దానమునందునగాని యజ్ఞమునందునగాని జ్యేష్ఠ కనిష్ఠ దోషము లేదని "స్మృతియందుఁ జెప్పఁబడియున్నది.

అటులైన, నిక్కడ నున్న సీతావివాహప్రకరణమున వివాహకాలమిట్లు నిశ్చయింపఁబడుచున్నది. వాల్మీకిరామాయణమున బాలకాండమున ౭౧ సర్గమునందు. నేఁడు మఖానక్షత్రము నేటికి మూఁడవదినమున ఉత్తరాఫల్గునీనక్షత్రమునందు వైవాహికమును జేయుము, ౭౨వ రాజపుత్రికలు నలుగురి నొకదినమునందు గుణ రాజపుత్రులు భగదేవతాకమగు నుత్తరానక్షత్రయుక్తదినము

*శత్రుఘ్నం చాపి ధర్మాత్మా అబ్రవీ జ్జనకేశ్వరః.
శ్రుతకీర్త్యా మహాబాహో పాణిం గృహ్ణీష్వ పాణినా. ౪౦

దివసే బ్రహ్మన్ ఫల్గునీభ్యాం మనీషిణః, వైవాహికం ప్రశంస్ర తి భగో యత్ర ప్రజాపతిః" ఇత్యాదినా ఉత్తరా ఫల్గునీనక్షత్ర ఘటితవైశాఖశుక్లదశమ్యాం శుభే దినే రామాదీనాం చతు ర్ణాంవివాహో జాత ఇత్యర్థోలభ్యతే. చైత్రమాసే కర్ణ మఘారంభాత్, తథాచ భరతస్య జన్మనక్షత్రిణాత పుష్యనక్ష త్రాదినా గణనాయాం ప్రత్యక్తారావిషయత్వే కథం తస్యా వివాహః కృత ఇతిచేత్ శ్లో॥ "వివాహే ప్రత్యగుత్తమ" ఇతివిశే షస్మృతి వచనబలాత్" తథాచమ్రిత్యర్థః. న న్వేవమపి ఏకోద రాణా మేకకాలావచ్ఛే దేన వివాహస్య నిషిద్ధతయా కథ మత్ర వసిష్ఠాదిభి రేకోదరయో ర్లక్ష్మణ శత్రుఘ్న యో రేకకాలే వివాహః కారితఇతిచే చ్ఛృణు. ఏకోదరత్వేపి విశేషవిధే ర్బార్హ స్పత్యే శ్రుతత్వాత్ - తథాహి శ్లో॥ "ఏకస్మిన్ వత్సరే చైకవాస రే మంటపేపిచ, కర్తవ్యం మంగళం స్వసోర్భ్రాత్రో ర్యమళ జాతయోః. గణశః క్రియమాణానాం యుగపన్మాతృపూజనం, నాందీముఖం భవే దేకం హోమా మాత్రాః పృథక్పృథక్" ఇత్యాద్యుక్త్వా లక్ష్మణశత్రుఘ్న యో ర్యమళత్వేన తయోరేక కాలావచ్ఛిన్న వివాహకరణం యుక్త మేవేత్యర్థ స్స్పష్టోభవతి.

*శత్రుఘ్నమితి - అత్రోదకప్రదాన మర్థసిద్ధం. జనకే

౪౦ *అంతధర్మాత్ముండగు జనకుండు శత్రుఘ్నునితో శ్రుతకీర్తిని పాణి గ్రహణముఁజేయుము అని చెప్పెను.

నందుఁ బాణిగ్రహణమును జేయుదురుగాక, ఇట్టి వైవాహికమును మనీషులు ప్రశంసింతురయుఁ, జెప్పుటచేత నుత్తరానక్షత్రయుక్త వైశాఖశుద్ధ దశమియనుశుభదినమున శ్రీరామాదులకు నల్వురకు వివాహమైనది. యని యర్థముపలభ్యమాన మగుచున్నది. చైత్రమాసమున విశ్వామిత్రునియాగారంభమనియున్నది గనుక, భరతునిజన్మనక్షత్రమయిన పుష్యమీనక్షత్రము మొదలుగ గణనఁజేసినఁ బ్రత్యక్తార యగుచుండఁగా దానియందు వివాహ మెట్లు చేయబడెను. అనినచో 'వివాహమునందుఁ బ్రత్యక్తార యుత్తమ' మని విశేష స్మృతివచనమువలన నటులఁ జేసిరియని యర్థము. ఓయీ! ఏకోదరులకు నేక కాలావచ్ఛేదమున వివాహము నిషిద్ధముకదా! ఎటుల నేకోదరులగు లక్ష్మణ శత్రుఘ్నులకు నేకకాలమున వివాహము వసిష్ఠులచేఁ జేయింపఁబడినది యనినచో వినుము. ఏకోదరులైనప్పటికిని బార్హస్పత్యస్మృతిలో విశేషవిధి శ్రుతమగుచున్నది. ఏమన, "ఒకసంవత్సరమున నొకవారమున నొకమంటపమున నప్పచెల్లెండ్రకుఁగాని యమళులు (కవలలు) అయినచో సోదరులకుఁగాని శుభకార్యము చేయవచ్చును. అట్లు సముదాయముగాఁ జేయఁబడు వివాహమునకు నొకమారే మాతృపూజ చేయవలయును. నాందీముఖము ఏకమే. హోమములుమాత్రము వేర్వేఱుగాఁ జేయవలయును. ఈ మొదలగు వచనములచేత లక్ష్మణ శత్రుఘ్నులు యమళజాతులగుటవలన వారిద్వరకును నొకకాలమున వివాహముచేయుట యుక్తమే యని యర్థము స్పష్టమగుచున్నది.

* శత్రుఘ్నునితో ననుచోట - కన్యాదానోదకము నిచ్చుట అర్థము చేతనే సిద్ధమగుచున్నది. జనకుఁడు పెద్దవాఁడు గనుక అనుజ్ఞమాత్రమిచ్చెను. మాండవీ శ్రుతకీర్తులకు ధారాదత్తమును కుశధ్వజుఁడేచేసెను దీని

జనకస్య వచ శ్శ్రుత్వా పాణీన్ పాణిభి రస్పృశన్,
చత్వార స్తే చతసృణాం వసిష్ఠస్య మతే స్థితాః. ౮౧
[1]శ్రీరామ స్సీతా కరస్పర్శ సాంద్ర కంటకి తాంగకః,
నాత్మాన మపి జానాతి జానాత్యే కాంతు జానకీం ౮౨
[2]యథోక్తేన తదా చక్రు ర్వివాహం విధి పూర్వకం,
కాకుత్ స్థైస్సై గృహీతేషు లలితేషు చ పాణిషు. ౮౩
పుష్పవృష్టి ర్మహత్యాసీ దంతరిక్షా త్సు భాస్వరా. ౮౩½
[3]నిస్సాణ మర్దళ రసాః గభీరభేరీ శంఖార తాళరవ కాహళ నాద
జాలైః, పూర్ణం బభూవ ధరణీ గగనాంత రాళం పాణిగ్రహే
రఘుపతే ర్జనకాత్మజాయాః. ౮౪½

సర్వైశ్వర్య సమన్వితో దశరథ స్సభ్యాది సంభావనే, కల్పానో
కహ కామధేను సహితం చిన్తామణించేక్షతే, తే దివ్యాంబర రత్న
రాశి కనకాద్రీన్ దాస్తత్క్షణాత్తల్పయు న్నర్థిభ్యో హ్య మృతాన్న
షడ్రస యుతం భోజ్యం యథేష్టం దదుః॥ ౮౫½

నానుజ్ఞామాత్రం కృతం జ్యేష్ఠత్వాత్, ఉదకప్రక్షేపణంతు మాండవీశ్రుతకీర్త్యోః కుశధ్వజేనైవ. తదాహయజ్ఞవల్క్యః శ్లో॥ "పితా పితామహో భ్రాతా స్వకుల్యో జననీ తథా, కన్యాప్రదః పూర్వనాశే ప్రకృతిస్థః తరంతప" ఇతి.

---

1. శ్రీరామభాగవతే ౨౦ అ. 2. వాల్మీకి రా. ౭౩
3. హనుమద్రామాయణే.

౮౧. జనకునిమాటను విని శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నులు వశిష్ఠుని యనుమతినొంది రాజపుత్రికలనలువురి హస్తంబులను దమహస్తంబులచేఁ గ్రహించిరి.

౮౨. శ్రీరాముఁడు సీతా కరసంస్పర్శముచేఁ బులకిత సర్వగాత్రుండై తన్నుఁదానే మఱచిపోయెను. కాని సీతనుమాత్రముఁ జూచుచుండెను.

౮౩-౮౩½ ఇట్లు శాస్త్రప్రకారము వివాహముజేసికొనిరి. అప్పుడు శ్రీరామలక్ష్మణభరతశత్రుఘ్నులు సుందరములగు తమ తమ భార్యల హస్తములను బట్టుకొనఁగానే ఆకాశమునుండి పూలవాన గురిసెను.

౮౪½. సీతారాముల వివాహకాలమున మద్దెలలు భేరులు, శంఖములు, కాహళములు మొదలగు వాద్యధ్వనులచే భూమ్యాకాశములంతయు నిండిపోయెను.

౮౫½. దశరథుఁడు శ్రీరాముని వివాహసభామంటపమునఁ గూర్చొనియున్న సభ్యులను గౌరవించు నవసరమున, కల్పతరువును, కామధేనువును చింతామణినిఁజూచెను. అయ్యవి వెంటనే దివ్యవస్త్రములను, రత్నపు రాసులను, బంగారపుఁ గొండలను, అర్థులకిచ్చుటయే కాక వారికి, నమృతోపమానములగు షడ్రసోపేతములైన భోజనములను సైతము సమకూర్చెను.

గూర్చి యాజ్ఞవల్క్యుఁడిట్లు చెప్పెను. "కన్యాదానముచేయుటకుఁ దండ్రిగాని, తాతగాని, అన్నగాని, జ్ఞాతిగాని, తల్లిగాని తగుదురు. వీరిలో తండ్రిలేనిచోఁ దాత, ఆయనలేనిచో నన్న, యీరీతి నప్పటికున్నవారు అర్హులగుదురు" అని.

[1]అథోపకార్యాం జగ్ముస్తే సభార్యా రఘునందనాః, ౪౬
రాజాప్యనుయయౌ పశ్యన్ సర్షిసంఘః సబాంధవః ౪౬.౫

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే, బాలకాండే.
ఏక వింశ తస్సర్గః.

ద్వావింశస్సర్గః

[2]అథ రాత్ర్యాం వ్యతీతాయాం విశ్వామిత్రో మహామునిః
ఆపృష్ట్వా తౌ చ రాజానౌ జగామోత్తర పర్వతం. ౧
విశ్వామిత్రే గతే రాజా వైదేహం మిథిలాధిపం,
ఆపృష్ట్వాఽథ జగామాశు రాజా దశరథః పురీం. ౨
అథ రాజా విదేహానాం దదౌ కన్యాధనం బహు,
[3]దీనారాణాం కోటిశతం రథానా మయుతం తథా. 3
అశ్వానాం నియుతం ప్రాదా ద్గజానాం షట్శతం తథా,
పత్తీనా మేక లక్షం తు దాసీనాం త్రిసహస్రకం. ౪
అబ్రవీ జ్జనకో రామం ససీతం పరమేశ్వరం.
అద్య మే సఫలం జన్మ రామ త్వాం సహ సీతయా. ౫
ఏకాసనస్థం పశ్యామి భ్రాజమానం రవిం యథా. ౫.౫

1. వాల్మీకి రా. ౭౩ స.
2. వాల్మీకిరా. ౭౪ స. 3. ఆధ్యాత్మరా. స. ౬

౪౬-౪౬.౫. అంత నా శ్రీరామలక్ష్మణ భరతశత్రుఘ్నులు, విడిదికిఁ బోయిరి. దశరథుఁడును ఋషులతో బంధువులతోఁ గూడి భార్యాసమేతులగు తన పుత్రులను జూచుచు విడిదికి వెంబడించి వెళ్ళెను.

అని యిట్లు శ్రీరామాయణ సారోద్ధారమున బాలకాండయందు ఇరువదియొకటవ సర్గము.

ఇఱువది రెండవ సర్గము.

౧. ఆరాత్రి గడపి మఱుదినమున విశ్వామిత్రమహర్షి జనక దశరథుల యనుమతినిబొంది హిమాలయమును గూర్చి వెళ్ళెను.

౨. విశ్వామిత్రుఁడు వెళ్ళిన పిదప దశరథమహారాజు జనకమహారాజు నడిగి వెంటనే తనపురమునుగూర్చి పయనమయ్యెను.

౨.౫. అనంతరము జనకమహారాజు తనకొమరితలకు విశేష ధనము నిచ్చెను.

3-౪. శతకోటి సువర్ణనాణెములను, బదివేల రథములను, లక్షగుఱ్ఱములను, ఆరువందల యేనుఁగులను, నొకలక్షగోవులను, మూఁడువేలదాసీలను జనకుఁడు కొమార్తెలకుఁ ప్రత్యేకముగ కన్యాధనముగా నిచ్చె నని భావము.

౫-౫.౫. జనకమహారాజు సీతాదేవితోఁగూడిన శ్రీరామునిగూర్చి, ఓరామా! నాజన్మము నేఁడు సార్థకమైనది. సీతాదేవితోఁగూడ తేజస్సుతోఁ గూడిన సూర్యునివలె ప్రకాశించుచు, నీవు ఏకాసనమందుండఁగాఁ జూడగల్గితి' నని పలికెను.

యత్పాద పంకజ పరాగ సురాగ యోగి బృందై ర్జితం భవభయం జిత కాలచక్రైః, యన్నామ కీర్తన పరా జిత దుఃఖశోకా
దేవా స్తమేవ శరణం సతతం ప్రపద్యే। ౬½
(ఇత్యుక్త్వా జనక శ్శ్రీమాన్ రామం హృది నిధాయచ.) ౭
వసిష్ఠాదీ న్మునీన్ పూజ్య భరతం చ సలక్ష్మణం.
పూజయిత్వా యథా న్యాయం తథా దశరథం నృపం, ౮
ప్రస్థాపయామాస నృపో రాజానం రఘుసత్తమం. ౮½
ప్రయాణకాలే రఘునందనస్య భేరీమృదంగానక తూర్య ఘోషః
స్వర్గాపసి భేరీ ఘనతూర్య శబ్దై స్సమూర్ఛితో భూత భయంకరో౽భూత్. ౯½
[1]రాజా ప్యయోధ్యాధిపతి స్సహ పుత్రై ర్మహాత్మభిః. ౧౦
ఋషీన్ సర్వాన్ పురస్కృత్య జగామ సబలానుగః
[2](ఏతస్మిన్నంతరే చారము ఖాచ్ఛ్రుత్వా నృపాః పురా) ౧౧
స్వయంవరార్థ మాగతా నృపాః పరస్పరేణ తే, వినిర్గతాస్తతః పురైవ మంటపా న్మిథా సహ, రణే రఘూద్వహం జయేమ సంగతా వయం ముదా, నచాత్రయోద్ధు మాచితీ తి మార్గ మధ్య మాగతాః॥ ౧౨
పరేద్యు రేవ గండకీ నదీ తటే స్థితా స్సమే, తదా రఘూద్వహస్తు భార్గ వాగ్ని దగ్ధ రాజకం, పునః ప్రతిష్ఠితుం స్స్వయంహి గమ్యతాం నృపై, రుపాయ మార్గనైక తత్పరో భవ త్సరాత్పరః. ౧౩

1. వాల్మీకి. ౭౮ సర్గ. 2. శివరామాయణే

౬½-౭. ఏ శ్రీరామచంద్రుని చరణ కమలమహిమచే గాలచక్రమును జయించిన యోగిపుంగవులకు సంసారభయముపోయెనో, ఏదేవుని నామ సంకీర్తనముచే దేవతలు దుఃఖశోకములను బోగొట్టుకొనిరో! యాదేవుని శరణువేడుచున్నాను. అని యిట్లు పలికి శ్రీమంతుడగు జనకుడు శ్రీరాముని దన హృదయమందు నిలుపుకొని.

౮-౮½. వసిష్ఠాదులను బంధువులను, భరతాదులను బూజించి దశరథమహారాజునయోధ్యాపురికి పయనము జేసి బంపెను.

౯½. శ్రీరామచంద్రుడు బయలుదేరునప్పుడు భేరీమృదంగానకతూర్యములు మ్రోగినవి. ఆనినాద మాకసమున దేవదుందుభి నినాదములతోఁ జేరి సర్వభూత భయంకరముగా నుండెను.

౧౦-౧౧. అంత నయోధ్యాధిపతియగు దశరథమహారాజు మహాత్ములగు తన పుత్రులతోఁ బయనమై మహర్షులను ముందిడుకొని సైన్యసమేతుఁడై తనపురికేగ సాగెను. ఈవృత్తాంతమంతయు చారులుచెప్పగా విని నానాదేశరాజులు నంతకు పూర్వము,

౧౨. సీతా స్వయంవరార్థ మనేకులు రాజన్యులు వచ్చిరిగదా? శ్రీరాముడు ధనుర్భంగము సేయగనే నిరాశులై యారాముని పిమ్మట యుద్ధమున జయించెదముగాక. ఇచ్చట నేయుద్ధము సేయుట న్యాయముకాదు. కావున మార్గమధ్యమున వేచియుందమని యావివాహ మంటపము వదలిపోయి యుండిరి. మఱల శ్రీరామచంద్రుని ప్రయాణమును విని,

౧౩. "రెండవదినమున గండకీనదీతీరమున నారాజులందరుచేరియుండిరి. ఆసమయమున శ్రీరాముఁడు "రాజవంశములన్నియు పరశురామునిచే హతము చేయఁబడియున్నవి. ఈసమయమునందు నైతమీరాజులు నాతోయుద్ధము సేయనున్నారు యుద్ధములేక తమంత దామేపోవుటకుగాను ప్రస్తుత మెద్దియేని యుపాయముకలదా? యనియాలోచించుచుండెను.

1ఆలోక్యాథ రఘూద్వహస్సపరశుం రామం హ్యసదా సంస్మరన్,
పూర్వం దత్తవరానుగో జనకజా యుక్తస్స గచ్ఛన్ పథి,
స్మృత్వా భార్గవ ఏష శైవ ధనుషో భంగం విదేహాధిపా,
భ్యర్ణం శిష్యముఖేన పత్రమనయత్సం తాప్రసర్పన్ సత్వరః. ౧౪

తదా భార్గవ శిష్యేణ దత్తం పత్రం విదేహరాట్
పపాఠ తత్ర లిఖితం పద్యం భార్గవ భావితం. ౧౫

2పీత్వా కజ్జల కాలకూట మఖిల ప్రస్మాపాల నారీ దృశాం
నీత్వా కించ యశోట్ట హాస మహసా లోకత్రయం శుభ్రితాం,
చండీశం చన్త్రైకదేశ కలనా దద్యాపి యస్సేవతే,
హే వైదేహ స జామదగ్న్య పరశు స్త్వా మే తదా భాషతే. ౧౬

దేహి కన్యాం న చేత్తూష్ణీం తిష్ఠ భగ్నం కుతో ధనుః
ఇతి దృష్ట్వా పునః పత్రం లిలేఖ జనక స్తదా. ౧౭

త్వం మిత్రం మమ జామదగ్న్య పరశో తే నైతదా భాషసే,
సంప్రీత్యేవ యథా ప్రతిశ్రుతమియం కన్యా మయా దీయతే,

---

1. మంగళరామాయణే. 2. హనుమద్రామాయణే.

౧౪ ఈరాజులసన్నాహము నంతయుఁ దెలిసి రఘుకులతిలకుండగు శ్రీరామభ ద్రుండు పూర్వము పరశురామునకుఁ దాను సీతావివాహానంతరము సీతాసమేతుఁడనై దర్శనమీయఁగలను" అని వరమిచ్చియుండుటచే నాపరశురాముని మనంబున స్మరియించెను. వెంటనే పరశురాముని స్మృతిపథమునకు, హరధనుర్భంగము, సీతావివాహము మొదలగు విషయములు గోచరములాయెను. అంతట మహాకృద్ధుండై జనకరాజును బెదరించుచు నాపత్రము నొకదానిని వ్రాసి తనశిష్యునిద్వారా, జనకమహారాజునొద్దకుఁ బరశురాముఁడు బంపెను.

౧౫. ఆపరశురాముని శిష్యుఁడు జనకరాజునొద్దకేగి యాపత్రము నీయ, నా రాజాపత్రమునుఁ జదివెను అందిట్లు వ్రాయఁబడియున్నది.

౧౬. ఓ రాజా! నాపరశువును మరచితివి కాఁబోలు. ఇత్యాది శివునిఁ గొన్ని సందర్భములలో ననుకరించుచున్నది. శివుఁడు కాలకూటమునుఁ ద్రావెను. నాపరశువో శత్రువుల నశింపజేసి వారి భార్యలేడ్చుచుండ వారి కన్నులనుండి కాటుకచేన నల్లనైన కన్నీరుగారుచుండ నద్దానిని విషమువలె ద్రావెను. (అనగా) శత్రుస్త్రీలయొక్క కాటుకయను కాలకూటమునుఁ ద్రావి, కీర్తియను మహాట్టహాసముచే మూల్లోకములనుఁ దెల్లనివిగాఁ జేయుచుఁ జండీశ్వరు ననుకరించుచు, నాతనిప్పుడును, సేవించుచున్నది. అట్టి పరశువు నీతో నిట్లనుచున్నది.

౧౭. "నీకన్నియ నేరికిచ్చిన నిమ్ము లేక యూరకుండినఁ నుండుము. శివధనువును విరిపించుటకుఁ గారణమేమి?" అనియనుచున్నది. ఈపత్రమును సాంతముగాఁ జదివి జనకరాజు మరల పత్రము నిట్లు వ్రాసిపంపెను. అదియిది.

౧౮. "ఓపరశురాముని పరశువా! నేను శివభక్తుఁడను. నీవు శివునియాయుధమవు. కాన నీవు నాకు మిత్రమవు. అందుచే నిట్లు పలుకుచున్నావు. ఈ సీతావివాహ విషయమున శివధనువు నెక్కుబెట్టిన వానికి నా

తేనేహ స్వీయ మేత్యస్మూర్జటి ధనుర్ధ్వా రేయ దోస్సంపదో,
జామాతుః పురత శ్చిరాయ భవతా ధారాజలం త్యజ్యతాం. ౧౮

తత్పుత్రోం భార్గవో దృష్ట్వా రామాంతిక ముపాయయౌ. ౧౮½
1అథ గచ్ఛతి శ్రీరామే మైథిలా ద్యోజనత్రయం. ౧౯
నిమిత్తా న్యతిఘోరాణి దదర్శ నృప సత్తమః ౧౯½
నత్వా వసిష్ఠం పప్రచ్ఛ కి మిదం ముని పుంగవ. ౨౦
నిమిత్తా నీహ దృశ్యంతే విషమాణి సమంతతః. ౨౦½
వసిష్ఠ స్త మథ ప్రాహ భయ మాగామి సూచ్య తే. ౨౧
పున రప్యభయం తేఽద్య శీఘ్ర మేవ భవిష్యతి. ౨౧½
మృగాః ప్రదక్షిణం యాంతి పశ్య త్వాం శుభసూచకాః ౨౨

ఇత్యేవం వదత స్తస్య వవౌ ఘోరతరో నిలః,
ముష్ణం శ్చక్షూంషి సర్వేషాం పాంసువృష్టిభి రర్దయన్. ౨౩

2వసిష్ఠ శ్చర్షయ శ్చాన్యే రాజాచ ససుత స్తదా,
ససంజ్ఞా ఇవ తత్రాసన్ సర్వ మన్య ద్విచేతనం. ౨౪

3తతో వ్రజన్ దదర్శాగ్రే తేజోరాశి ముపస్థితం,
కోటిసూర్య ప్రతీకాశం విద్యు త్పుంజ సమప్రభం. ౨౫

1. అధ్యాత్మరా. ౭ స.
2. వాల్మీకిరా. ౭౪ స. 3. అధ్యాత్మరా. ౭ స.

కన్యాదానమిత్తునని ప్రతినఁజేసియుంటిని. అతఁడు మహాపరాక్రమ సంపన్నుఁడగుటచే నయ్యది విఱిచివైచెను. కావున నట్టి ధూర్జటి ధనుర్ధ్వారేయ దోస్సంపదగల నాయల్లునియొద్దకేగి నీధారాజలమును విడువుము. (అతనియెడ నీతని పరాక్రమమును జూపుమని భావము.)

౧౮½. ఈవిధముగా జనకమహారాజు వ్రాసిపంపిన యుత్తరమునుఁ జూచి పరశురాముఁడు శ్రీరామునొద్దకేతెంచెను.

౧౯-౧౯½. ఎప్పుడు శ్రీరామచంద్రుఁడు మిథిలాపురినుండి మూఁడుయోజనముల దూరము వెళ్లెనో యప్పుడు దశరథునకు మిక్కిలి ఘోరము లగు దుశ్శకునము లయ్యెను.

౨౦=౨౦½. అంత వశిష్ఠునకు నమస్కరించి దశరథుఁడీవిధముగ నడిగెను. ఓమునిశ్రేష్ఠుఁడా! నాలుగుదిక్కులయందును అపశకునము లెందు వలన కనుపడుచున్నవి.

౨౧-౨౧½. అనవిని వసిష్ఠుఁడు దశరథునితోఁ, ఓ రాజా! ఈ దుశ్శకునముల వలన ముందు రాఁబోయెడి భయము సూచింపఁబడుచున్నది. కాని వెంటనే సమస్తభయము తొలఁగిపోయి శుభముగలఁగును.

౨౨-౨౩. ఇదిగో చూడుము. మృగములన్నియు నీకుఁ బ్రదక్షిణముగా వెళ్ళుచున్నవి. ఇది శుభలక్షణము.- ఇట్లు వసిష్ఠుఁడు చెప్పుచున్నంతలో భయంకరమైన సుడిగాలివీచెను. ఆవాయువు రజోవర్షమును గురిపించుచు దృష్టిపీడను జేసివైచెను.

౨౪, వసిష్ఠుఁడును, ఇతర మహర్షులును, పుత్రసహితుఁడైన దశరథుఁడును చైతన్యముగలవారై యుండిరి. ఇతరులందఱు చైతన్యము లేనివారైరి.

౨౫. అంత కోటిసూర్య ప్రకాశముగలిగి మెఱుపులసమూహముతో సమానమైన కాంతికలిగిన జమదగ్ని పుత్రుఁడగు పరశురాముని దశరథమహారాజు తటాలున చూచెను.

తేజోరాశిం దదర్శాథ జామదగ్న్యం ప్రతాపవాన్,
నీలమేఘ నిభం ప్రాంశుం జటామండల మండితం. ౨౧

1స్కంధే చాసజ్య పరశుం ధను ర్విద్యుద్గణోపమం.
ప్రగృహ్య శరముఖ్యం చ త్రిపురఘ్నం యథా శివం. ౨౨

2తం దృష్ట్వా రాజశార్దూలో స్వాత్మన్యేవ మచింతయత్. ౨౩½

జటాం ధత్తే మూర్ధ్నా పరశు ధనుషీ బాహుశిఖరం,
*ప్రకోష్ఠే రుద్రాక్షం వలయ మిషుదండానపి కరః,
ప్రరూఢ ప్రౌఢా స్త్ర వ్రణ వికట రౌద్రాద్భుత మిదం,
ప్రశాంతా మైణేయీం త్వచ మపి చ వక్షః కలయతి. ౨౪½

సంగతా మునయ స్స ర్వే సం జజల్పు రథో మిథః. ౨౫
య ద్బభంజ కనకాత్మజా కృతే రాఘవః పశుపతే ర్మహద్ధనుః,

*ప్రకోష్ఠ ఇతి- హరివంశే ఉత్తరభాగారంభేపి పరశురామో శివభక్త ఇతి ప్రతిపాదితః. తథైవ బ్రహ్మవైవర్తే గణపతిఖండే 3౮ అధ్యాయే పి౨3శ్లో। రామస్తుత్వా శివం నత్వాఽదదే పాశుపతం మునే," ఇత్యాదినా పరశురామ శ్శివసాన్నిధ్యాత్పాశుపతం లబ్ధవానిత్యుక్త్వా ౪౦ అధ్యాయే, తేనైవ పాశుపతాస్త్రేణ కార్తవీర్యార్జున వధః పరశురామేణ కృత ఇత్యభివర్ణితః.

1, వాల్మీకిరా. ౭౪ స. 2. మహాకవికృతం.

౨౧-౨౨-౨౩½. తేజోవంతుఁడగు దశరథుండు, నీలమేఘముతో సమానమై పొడుగైన దేహము, జడలుగలిగి భుజమునందు గండ్రగొడ్డలియు మెఱుపుతో సమానమగు కాంతిగలిగిన ధనస్సును శ్రేష్ఠమగు బాణమును ధరించి త్రిపురసంహారార్థమై బయలుదేరిన శివునివలె నున్న తేజోనిధి యగు పరశురాముని ముందుభాగమునఁ జూచెను. ఆ పరశురాముని జూచి దశరథమహారాజు తన మనమునందిట్లు చింతించెను.

౨౪½. శిరస్సునందు జడలును, బాహువునందు గండ్రగొడ్డలియు, ధనుస్సును, *ముంజేతియందు రుద్రాక్షవలయములును, హస్తమునందు బాణదండములును, యుద్ధమునందు కాయలుకాచిన యస్త్రవ్రణములచే నొప్పు వక్షస్థలమున, శాంతాత్ములు ధరించు జింకచర్మము ధరింపఁబడి, వికట రౌద్రాద్భుత శాంతరసములతో నొప్పుచుండెను. ఈతఁడెవఁడై యుండనోపు నను కొనుచుండెను.

౨౫. ఆ, రౌద్రాద్భుతాదిరసములతో నొప్పుచున్న యావ్యక్తిని, రాజశ్రేష్ఠుని జూచి, మునులందఱు పరస్పరము రహస్యముగా నిట్లు సంభాషించుకొనిరి.

*ముంజేతియందు రుద్రాక్షవలయమును ధరించియుండెనని చెప్పుటచేత హరివంశమునందు నుత్తర భాగారంభమునందుఁ బరశురాముఁడు శివభక్తుఁడని ప్రతిపాదింపఁబడియుండెను. అట్లే బ్రహ్మవైవర్త పురాణమున, గణపతిఖండమున 3౮ అధ్యాయమున ౨3 శ్లోకమున" పరశురాముఁడు పరమశివునిఁ బ్రార్థించి యాతని యనుగ్రహమువలనఁ బాశుపతాస్త్రమునుఁ బొందెను" అనుచున్నగు వచనములచేఁ బరశురాముఁడు శివునియొద్దనుండి పాశుపతాస్త్రమునుఁ బొందెనని చెప్పి 40-వ అధ్యాయమున నాపాశుపతాస్త్రముచేతనే పరశురాముఁడు కార్తవీర్యార్జునిఁ జంపెనని యున్నది.

తద్ధ్వని శ్రుత్వా ఘోషిత స్త్వర న్నాజగామ జమదగ్నిజో
మునిః. ౩౦

[1]తచ్ఛ్రుత్వా భయ సంత్రస్తో రాజా దశరథ స్తదా,
అర్ఘ్యాది పూజాం విస్మృత్య త్రాహి త్రాహీతి చాబ్రవీత్. ౩౧

[2]విషణ్ణ వదనో దీనః ప్రాంజలి ర్వాక్య మబ్రవీత్,
క్షత్ర రోష ప్రశాంత స్త్వం బ్రాహ్మణశ్చ మహాయశాః. ౩౨
బాలానాం మమ పుత్రాణా మభయం దాతు మర్హసి. ౩౨½

మమ సర్వ వినాశాయ సంప్రాప్త స్త్వం మునీశ్వర. ౩౩
న చైకస్మిన్ హతే రామే సర్వే జీవామహే వయం. ౩౩½

[3]స్త్రీషు ప్రవీర జననీ జననీ తవైవ, దేవీ స్వయం భగవతీ ౩౪
గిరిజాపి యస్యై, త్వద్దోర్బలీకృత విశాఖ ముఖావలోక వ్రీళా వి
దీర్ణహృదయా స్పృహయాం చకార. ౩౪½

స్త్రీష్వితి– పరశురామస్య మాతా రేణుకా ఖ్యయా పద్మాను త్పన్నా ఽయోనిజా సతీతి, అనుశాసనిక పర్వణి ౪౩అ ౨౨ శ్లోకే వర్తతే. అస్యాః పతి ర్జమదగ్ని ర్నామ సప్తర్షిష్వేక తమః అస్యాః పోష కపితా ప్రసేనజిత్ ఇతివనపర్వణి అ 117 శ్లో॥ 2. తస్యాః స్త్రీభిస్సహ జలక్రీడాంకుర్వత శ్చిత్రరథనాక

---

1. అధ్యాత్మరా. ౭ స. 2. వాల్మీకిరా. ౭౫ స. 3. మహాకవికృతం.

౩౦. క్షీతాస్వయంవరమునిమిత్తము శ్రీరామచంద్రమూర్తి శివధనుస్సును భంగముచేయఁగా నాధ్వని వినుటచే రోషముఁ గలవాఁడై జమదగ్ని కుమారుఁడు త్వరగావచ్చుచుండెను. అని మునులు మాట్లాడుకొను చుండిరి.

౩౧. అతఁడిని పరశురాముఁ డని గ్రహించి దశరథుఁడు భయముగలవాఁడై యర్ఘ్యపాద్యాదులచేతఁ బూజించుటను మఱచి రక్షింపుము, రక్షింపు మని పలికెను.

౩౨-౩౨½. విషాద మొందిన ముఖముగలవాఁడై దశరథుఁడు చేతులు మోడ్చి పరశురామునిగూర్చి యివ్విధముగాఁ బలికెను. ఓ జామదగ్న్య మహా మునీ! నీవు మహాయశస్కుఁడవును బ్రాహ్మణుఁడవును గాన క్షత్రి రోషమువలన శాంతము నొందిన బాలురగు నా పుత్రులకు రక్షణము నొసంగు మని దశరథుఁడు పరశురాముని యాచించెను. మఱియును,

౩౩-౩౩½. ఓమునీశ్వరా! నాయొక్క సర్వనాశనమున కై నీవు సంప్రాప్తు డైతివని తలంచెదను. ఒక్క శ్రీరాముఁడు హతుడయ్యెనేని మే మెవ్వరము జీవింపము. (కాన నాకు సర్వనాశనము కలుగునని భావము.)

౩౪½. *ఓపరశురామా! స్త్రీలలో వీరమాత యనఁగా నీతల్లియే యనిచెప్ప నగును. నీదు భుజపరాక్రమము చేత జయింపఁబడిన కుమార స్వామి ముఖమును జూచుటకు లజ్జకలిగి భిన్నహృదయురాలై సాక్షాద్భగ వతి యగు పార్వతియును నీతల్లిని వీరమాతనుగాఁ గొనియాడుట వలన నిది నిశ్చయము.

---

*స్త్రీషుప్రవీరజననీ యనుశ్లోకవ్యాఖ్యానము. పరశురామునితల్లి రేణుక. ఈయమ యయోనిజయై పద్మమునఁ బుట్టెను. అని యనుశాసనపర్వమున ౪౩ అధ్యాయమున ౨౭-వ శ్లోకమునఁగలదు. సప్తర్షులలో నొక్కరుఁడగు జమ దగ్ని యను మహర్షి యీమెభర్త. ఈమెను బోషించినవాఁడు ప్రసేనజిత్తు అని వనపర్వమున 117 అ. 2. శ్లోకమున గలదు. తన భార్యలతోఁగూడి జల

భో బ్రహ్మన్ భవతా సమం న ఘటతే సంగ్రామ వార్తాపి న,
స్సర్వే హీనబలా వయం బలవతాం యూయం స్థితా మూర్ధని,
యస్మాదేకగుణం శరాసన మిదం రాజన్యకానాం బలం,
యుష్మాకం ద్విజజన్మనాం నవగుణం యజ్ఞోపవీతం బలం. ౩౫

1ఇతి బ్రువంతం రాజాన మనాదృత్య రఘూత్తమం. ౩౬

ఉవాచ నిష్ఠురం వాక్యం క్రోధా త్ప్రచలితేం ద్రియః.
2రామ భార్గవ సంవాద మేవ మాసీ త్తదాఽ ద్భుతం. ౩౭

రే రే క్షత్రకులాధమ, ప్రకటితం బ్రాహ్మణ్య మస్త్రేణ తే,
న స్త్వేకాం రజనీచరీం త్వ మవధీః, మాతా న మే తాటకా,

గంధర్వరాజస్యదర్శనేన కామవికారోత్పత్తిః ఇతి-వన-ప!౧౧౭-
౨. తత్పాతివ్రత్యభంగ రుష్ట జమదగ్ని ప్రేరితేన పరసు రామేణ.
తచ్ఛిరశ్ఛేదః వన, ప. ౧౧౭ వర్ణతః.

1. అధ్యాత్మరా. ౭ స. 2. బోధాయనరామాయణే.

౩౫. ఓ బ్రాహ్మణోత్తమా! బలవంతుండవగు నీతోడ మాకు యుద్ధమను మాటయైనను గూడదు. మేమందఱము హీనబలులము. మీరు మాతలపై నారు. ఎందువల్ల ననగా-ఏకగుణము (ఒకనారి) కలిగిన ధనుస్సు రాజులకు బలము. బ్రాహ్మణోత్తములగు మీకు నవగుణములు (తొమ్మిది పోగులు) గల యజ్ఞోపవీతము బలమైనది. (కావున) ఏకగుణముకల దానిని ధరించిన క్షత్రియులకంటె తొమ్మిదిగుణములుఁగలదానిని ధరించిన బ్రాహ్మణుల బలము మెండుఁగదా యనెను. యిచట, యజ్ఞోపవీతబలముఁగల మీబ్రాహ్మణులతో మాకు యుద్ధమేమిటియనియు, పరశురామునకు వ్యంగ్యార్థము సూచింపఁబడుచుండెను.)

౩౬-౩౭. ఈవిధముగాఁ జెప్పుచున్న దశరథుని నిర్లక్ష్యముగాఁజూచి శ్రీరామచంద్రమూర్తినిగూర్చి కోపముచేఁ గదలుచున్న యింద్రియములు కలవాఁడై పరశురాము డిట్లనెను. అపుడు శ్రీరామచంద్రమూర్తికిని పరశురామునకును నిట్లద్భుతమగు సంవాదము జరిగెను.

౩౮. ఓరీక్షత్రియాధముఁడా! యని పరశరాముఁడు శ్రీరాముని బిల్వఁగా, నీచేతియందలి యస్త్రముచేతనే నీబ్రాహ్మణ్యము ప్రకటిత మయ్యెనని శ్రీరాముఁడనెను.(అనఁగా నేను క్షత్రియాధముండను గాను, శస్త్రధారికవగు నీవు బ్రాహ్మణాధముఁడవని భావము.) ఓయీ! నీవేనా రాక్షస స్త్రీని జంపితివి? యని పరశురాముఁడు పరిహసింపఁగా, తాటక నాతల్లి కాదని శ్రీరాముఁడు సమాధానమొసఁగెను. (అనఁగా నీవు మాతృహంతకుఁడవు. అంతకంటె యెక్కుడు దోషము రాక్షసీ

క్రీడలాడుచున్న చిత్రరథుఁడను గంధర్వరాజును జూడఁగనె యీ మెకుఁ గామవికారము కలిగెను. అని వనపర్వతమున ౧౧౭ గలదు. ఆమెకు బాతివ్రత్య వ్రతభంగముగలుగుటచే జమదగ్నికి కోపమువచ్చి పరశురామునిఁ బ్రేరేపింప నాతఁడామె శిరంబును ఖండించెను. అని వనపర్వమున ౧౧౭ అధ్యాయము వర్ణింఁబడియున్నది.”

నిక్షత్రా పృథివీ కృతా ఖలు మయా, కోఽహం భవాన్ సత్యవాక్,
ఇత్థం భార్గవ రోషణ పటుః పాయాత్స నో రాఘవ. ౩౮

1పరశురామ ఉవాచః—

త్వం రామ ఇతి నామ్నా మే చరసి క్షత్రియాధమ,
ద్వంద్వయుద్ధం ప్రయచ్ఛాశు యది త్వం క్షత్రియోఽసి వై ౩౯

శ్రీరామ ఉవాచః—

2జాత స్సోఽహం దినకరకులే క్షత్రియే శ్రోత్రియేతు,
విశ్వామిత్రాదపి భగవతో దృష్ట దివ్యాస్త్రసారః,
అస్మిన్ వంశే కథయతు జనో దుర్యశో వా యశో వా,
విప్రే శస్త్రగ్రహణ గురుణః స్సాహసిక్యా ద్బిభేమి. ౪౦

హారః కంఠే విశతు యదివా తీక్ష్ణధారః కుఠారః,
స్త్రీణాం నేత్రా ణ్యధివసతు వా కజ్జలం వా, జలంవా,
సంపశ్యామో ధ్రువమపి ముఖం ప్రేతభర్తు ర్ముఖం వా,
యద్వా తద్వా భవతు న వయం బ్రాహ్మణేషు ప్రవీరాః. ౪౧

సహంతుం హంత గోవిప్రా న్న శూరా రాఘవా వయం.
అయం కంఠః కుఠార స్తే కురురామ యథో చితం, ౪౨
3రామం దాశరథిం రామో జామదగ్న్యోఽభ్యభాషత. ౪౨½

1. అధ్యాత్మరా. 2 స.   2. హనుమన్నాటకే.
3. వాల్మీకిరా. 2౫ స.

హాత్య, కాదని భావము.') భూమియందు క్షత్రియులు లేకుండఁ జేసినవాఁడనని యెఱుఁగవా యని పరశురాముఁడు పలుకఁగా, క్షత్రియులు లేక నేపోతే నేనెవ్వఁడను! చెప్పుమని శ్రీరాముఁడనెను. (ఇవ్విధముగఁ బరశురామునికి రోషమును వృద్ధిఁజేయుచున్న శ్రీరాముఁడు మనకు రక్షకుఁడగుగాక యని పార్వతితో శివుడనెనని భావము.) అంత పరశురాముఁడు శ్రీరామునిగూర్చి ఇట్లు పలికెను.

౩౯. ఓరీ క్షత్రియాధమా! నీవు రాముఁడను నా నామమును బెట్టుకొని తిరుగుచున్నావు. ఆ పేరును దీసివేసికొనుము. లేనియెడల నీవు క్షత్రియోత్తముఁడవే యయినచో నాతో ద్వంద్వయుద్ధమును జేయుము అనెను.

౪౦ శ్రీరాముఁడు చెప్పుచున్నాఁడు—సూర్యవంశమునందు శ్రోత్రియక్షత్రియ కులమునందు నేను బుట్టితిని. పూజ్యుఁడగు విశ్వామిత్రునివలన దివ్యాస్త్రముల, యంత్రమును జూచితిని. ఈవంశమునందు జనము దుర్యశమునో సుయశస్సుతో చెప్పుదురుఁగాక! బ్రాహ్మణుని విషయమై శస్త్రమును బట్టవలసివచ్చునని భయపడుచున్నాను. కాని మీకు భయపడి కాదు.

౪౧. హారము కంఠమున బ్రవేశించుఁగాక, లేక నీగండ్రగొడ్డలి కంఠమునందుఁ బ్రవేశించినను బ్రవేశింపనిమ్ము. స్త్రీల నేత్రములందుఁ గాటుకజలమైనను లేక కన్నీరైనను బ్రవేశించుఁగాక! ధ్రువునిముఖమునుగాని, యమ ముఖమునుగాని, చూచెదనుగాక! ఎట్లయిన నగుఁగాక! మేము బ్రాహ్మణుల విషయమై శూరులము కాము.

౪౨-౪౨½. ఓపరశురామా! గోవులను బ్రాహ్మణులను జంపుటకు రఘువంశీయులగు మేము శూరులము కాము. ఇదిగో కంఠము గండ్రగొడ్డలి నీ యొద్దనే యున్నది. నీయిష్టము వచ్చినట్లు చేయవచ్చును. అనవిని శ్రీరామచంద్రునితో పరశురాముడు, పరిహాసముగనిట్లనుచున్నాడు.

రామ! దాశరథే! వీర! వీర్యం తే శ్రూయతేఽద్భుతం, ౪౩
ధనుషో భేదనం చైవ నిఖిలేన మయా శ్రుతం,
తచ్ఛ్రుత్వా హ మనుప్రాప్తో ధనుర్గృహ్యాఽపరం శుభం. ౪౪
ఇమే ద్వే ధనుషీ శ్రేష్ఠే దివ్యే లోకాభి విశ్రుతే.
దృఢే బలవతీ ముఖ్యే సుకృతే విశ్వకర్మణా. ౪౫
అతిసృష్టం సురై రేకం త్ర్యంబకాయ యుయుత్సవే.
ఇదం ద్వితీయం దుర్ధర్షం విష్ణోర్దత్తం సురోత్తమైః, ౪౬
సమాన సారం కాకుత్స్థ రౌద్రేణ ధనుషా త్విదం. ౪౬½
శితికంఠస్య విష్ణోశ్చ బలాబల నిరీక్షయా, ౪౭
విరోధం జనయామాస తయోః సత్యవతాం వరః. ౪౭½
విరోధే చ మహద్యుద్ధ మభవ ద్రోమ హర్షణం, ౪౮
*తదాతు జృంభితం శైవం ధను ర్భీమ పరాక్రమం.
హుంకారేణ మహాదేవ స్తంభితోఽథ త్రిలోచనః. ౪౯
1దేవైస్తదా సమాగమ్య సర్షిసంఘై స్స చారణైః, ౫౦
యాచితౌ ప్రశమం తత్ర జగ్మతు స్తౌ సురోత్తమౌ. ౫౦½
2నత్త్వాం స్తద్ధను శ్శ్రీమాన్ దేవరాత కరే శివః. ౫౧

*తదేతి-ఏకేనైవ విష్ణుహుంకారేణ శైవం ధనుః జృంభితం జడీకృతం మహాదేవోఽపి స్తంభితః జడీకృతః.

1. వాల్మీకిరా ౭౫ స. 2. శ్రీరామభాగవతే కళ్యాణ ఖండే ౧౩ అ.

౪౩-౪౪. ఓదశరథపుత్రుఁడగు శ్రీరామచంద్రా! నీపరాక్రమము అద్భుతముగా శ్రుతమగుచున్నది. నీవు శివధనువును భంగముచేసిన వృత్తాంతము నంతయు నేను వింటిని. అది విని వైష్ణవధనుస్సును కైకొని నేను వచ్చితిని. యేలయందువా?

౪౫. ఆశివధనుస్సును, యీ వైష్ణవధనుస్సును, శ్రేష్ఠములైనవి. లోకవిశ్రుతములైనవి, దృఢములైనవి, బలవంతములైనవి. పూర్వమొకపర్యాయము విశ్వకర్మచే నిర్మింపబడినవి.

౪౬-౪౬½. విశ్వకర్మచే సృజింపఁబడిన ధనువులలో నొక ధనువును దేవతలు శివునికొఱకు ఇచ్చిరి. రెండవధనుస్సును దేవతలు విష్ణుమూర్తికిచ్చిరి. ఆవైష్ణవధనువే యిది. శ్రీరామా! శివధనువుతో సమానబలముకలదే, యీ వైష్ణవ ధనువు, మఱియును.

౪౭-౪౭½. శివవిష్ణువుల బలాబలములను పరీక్షింపఁదలచి వారిద్దరకును బ్రహ్మ, దేవతలకోరికచేత విరోధమును గల్గఁజేసెను.

౪౮-౪౯. ఇట్లు విరోధము సంభవింపగా శరీరము గగుర్పాటు చెందునట్లు వారిద్దరకు గొప్పయుద్ధము జరిగెను. * అప్పుడు శివధనుస్సు విష్ణుమూర్తి హుంకారముచే జడమయ్యెను. శివుడును, స్తంభితుడయ్యెను.

౫౦-౫౦½. ఆసమయమున దేవతలు ఋషులతోను చారణులతోను, గూడినవారై యచ్చటకేతెంచి యాశివకేశవుల యాచించి ప్రశాంతిచెందుడని వేడ. వారునట్లే శాంతిఁజెందిరి.

౫౧. శివుఁడు విష్ణుహుంకారము చేత జడుడై విడిచిపెట్టుచు, దేవరాతుడురా, నంత నాశివధనువును శివభక్తుడగు దేవరాతుడనునిమి వంశస్థునికి శివుడిచ్చెను.

* అప్పుడు, అనుష్ఠలమున నొక విష్ణు హుంకారముచేత శివధనువు జడమైనదనియును, మహాదేవుడును, జడీభూతుడయ్యెననియు భావము.

త్యక్త్వా సద్య స్స్వచాపం చ సానుతాప మనా హరిః.
శప్త్వా దేవా న్కుపిత్వాయ కౌటిల్యా త్ప్రభు వచకాన్. ౧౨
ఆలిలింగ హరం దోర్భి శ్చతుర్భిరపి శామయన్. ౧౨½
తచ్చ వామకర క్షిప్తం భృగూణా మాశ్రమే ఉపతత్. ౧౩
పూజ్యతే తత్కులే విష్ణో ర్ధను రత్యతి భక్తితః. ౧౩½
హరాం తేనాసిన శ్చాంతే మమా స్యా సీ చ్ఛరాసనం ౧౪
జృంభితం తద్దను ర్దృష్ట్వా శైవం విష్ణు పరాక్రమమైః.
*అధికం మేనిరే విష్ణుం దేవా స్సర్షిగణా. స్తదా ౧౫

---

*అధికమితి అధికం మేనిరే. తత్కాలావచ్ఛిన్నో త్కర్షవిశిష్టం. ఏవం కాలాన్తరే కార్య వశా చ్ఛివో౽పిభవేదితి తాత్పర్యం తథాహి- మహాభారతే ద్రోణపర్వణి శతరుద్రీయే-శ్లో॥ ఉ॥ వాచభగవాన్ బ్రహ్మశక్రాదీంశ్చ సురోత్తమాన్ చరాచరస్య జగతః ప్రభవశ్శంభవాన్ హరః తస్మా త్పరతరంనాన్య త్కించి దస్తి మహేశ్వరాత్ ఇత్యారభ్య "అయం శ్రేష్ఠ ఇతిజ్ఞాత్వా వవందే స పితామహః" ఇత్యంతేన సమ్యక్ప్రతిపాదితం.

నతుశివ కేవయోః శ్రుతివి ప్రపన్నపరత్వ సందేహో విష్ణుమాత్ర ధార్మిక పరత్వ తాత్పర్యకమేత ద్వాక్యం "బలాబల నిరిక్షయేతి బలమాత్ర ప్రశంసాయా ఏవప్రస్తావాత్ నతావతా

౧౨½. విష్ణుమూర్తి వెంటనే పశ్చాత్తప్తుఁడై తనచేతిధనువును పారవైచి త్రిభువంచకులగు దేవతలను వానరులు కావలసినదిగా శపించి శివుని శాంతింపజేయఁదలచి నాల్గుబాహువులచే నాలింగనము చేసికొనెను.

౧౩-౧౩½. వామకరముచే విసరి వేయబడిన యావైష్ణవధనువు భృగుమహర్షి యాశ్రమమునందు బడెను. వైష్ణవధనువు భృగుకులమునందు మిక్కిలి భక్తితోఁ బూజింపఁబడుచున్నది.

౧౪. తుదకు సాక్షాచ్ఛూలపాణి శివుఁడనగు నాకాచాపము స్వీయమయ్యెను.

౧౫. * విష్ణుపరాక్రమముచే జడమైన యాశైవధనుస్సునుఁ జూచి దేవతలును మహర్షులును విష్ణుమూర్తిని నధికునిగాఁ దలచిరి.

అదికంమేనిరేయను శ్లోకవ్యాఖ్యానము. అధికంమేనిరే (అధికునిగాఁ తలచిరి.) యనుచోట ఆసమయమునను సరించి యావిష్ణుమూర్తి యుత్కర్షము గలవాఁడని యనుకొనిరని యర్థము. ఇట్లే పరమశివుండును, కాలానుసారముగ నాయాకార్యములనుసరించి యుత్కర్షము నొందుచున్నాడఁని తాత్పర్యము. మహాభారతమున ద్రోణపర్వమున శతరుద్రీయమున "షడ్గుణైశ్వర్య సంపన్నుండగు నాబ్రహ్మదేవుఁ డింద్రాదిదేవతలనుఁగూర్చి యిట్లుచెప్పెను" స్థావరజంగమాత్మకమగు ప్రపంచమునకంతయు నీ శివుఁడే కారణభూతుఁడు. అతనికంటె పరతరమైన వస్తువేలేదు" అని ప్రారంభించి "యాపితామహుఁ డీశ్వరుఁడే పరమశ్రేష్ఠుఁడని నమస్కరించెను." అను నీభాగమువరకుఁగల గ్రంథముచే లెస్సగా జెప్పఁబడియున్నది.

వేదములయందే డొకచో శివుఁడు పరుఁడనియు, మఱియొకచో విష్ణువు పరుడనియుఁ జెప్పఁబడి యుండుటచే నిజముగ పరుఁడెవ్వండని సందియమువొడమ విష్ణువే పరుడని నిర్ణయించుట, యీవాక్యమున కభిప్రాయము కానేరదు. "బలాబలముల నిరీక్షించుటకు" అని బలమాత్రప్రశంసయుండుటచే నట్లుకాదని యెఱుంగనగును. అంతమాత్రముచే

విష్ణోః పరత్వ కల్పనా న్యాయ్యా. సగుణవాదే అత్యంతిక సుఖరూపముక్తి ప్రదత్వ రూప పరత్వస్యైవ తుల్యత్వ స్యేయత్త్వేన, హరి హరయోర్మిత భేదేన తదంశే విప్రతిపత్తేః, యుద్ధ మధ్యకాలే దేవప్రార్థనాయ్యుద్ధనివర్తన దర్శనాత్. తథాహి, దేవైస్తదా సమాగమ్య సర్షిసంఘైస్సచారణైః యాచితౌ ప్రశమం తత్రజగ్మతుస్తౌసురోత్తమా. ఇతి, స్మరణాత్, పూర్వోక్తస్పష్టః.

అత్రత్య దేవైస్తదాసమాగమ్యేత్యత్రాపి.తదా శివస్యమః శివస్యచ, విష్ణుహుంకారేణ జడీకరణానంతరం యాచితౌ స్వయత్నవైఫల్యేన శివస్యపునా రణోద్యోగః స్వశక్తిప్రత్యేన విష్ణో స్తదుద్యోగః. అత ఉభయోరపి పరాక్రమప్రవణత్వమాలక్ష్య యద్యనయోః పునర్యుద్ధం తదా రుద్రస్య సంహారకత్వేన విష్ణోరపి ప్రమాద స్స్యాత్. అథవా సమబలత్వేన యుద్ధాన్నివృత్తిర్న స్యాత్. తథాచ జగతా మకాలప్రలయస్స్యాదితి. యాచ్ఞాంచక్రురిత్యర్థః నత్వీశ్వరనిరోధనమాత్రేణ విష్ణోః పరత్వం తథాత్వే శివకర్మక యాచ్ఞాయాః అప్రసక్తేః.

అధికం మేనిరే విష్ణుమిత్యత్ర హుంకారేణేత్యత్రాపి చ కేచన శివద్వేష మావిష్కుర్వ్వ మహాదేవశబ్దో మహావృషాసమాఖ్యాయిత ఇతి, పుచ్ఛ మహాదేవ ఇతి, విడంబనగర్భమితి, ఘృతకోశాతకీ శబ్దవ దసర్థకో మహాదేవశబ్ద ఇతి, శివా ద్విష్ణోరుత్క-

విష్ణువే పరుండనుట యుక్తముకాదేదను. సగుణవాదమున నాత్యంతిక సుఖరూపమగు ముక్తినిచ్చుటయే పరత్వము. అది త్రిమూర్తులందు గలదు, హరిహరులకు అనూనత భేదస్థలమే నానుండఁజాలదు. విప్రతిపత్తి యుండుటచేతను, యుద్ధమధ్యకాలమున దేవతలు ప్రార్థించ యుద్ధము నిరమించుటచేతను నైయభిప్రాయము సువ్యక్తము. అదియే చెప్పఁబడుచున్నది. 'అప్పుడు దేవతలు ఋషులతోను చారణులతోను కూడి యా శివకేశవులను యాచించి శాంతింపఁజేసిరి. అంత వారిద్దరును శాంతినొందిరి.' అని.

అనగా (తదా) అప్పుడు అట్లు విష్ణుహుంకారముచేత శివుడు జడుడయిన యనంతరము తన యత్నము విఫలమగుటచేత శివుడు తిరిగి యుద్ధప్రయత్నముచేయుటయును, తన శక్తి వెలుఁగుటచేత విష్ణువు యుద్ధప్రయత్నము చేయుటయును, సంభవింపగా, వీరిద్దర పరాక్రమశాలిత్వము గాంచి వీరిద్దరకును తిరిగి యుద్ధము ప్రవర్తించినయెడల నప్పుడు రుద్రుడు సంహారకరూపమును ధరించినచో విష్ణువునకును ప్రమాదము సంభవించును. లేక సమబలులైనచో యుద్ధమునుండి మరలుటయే లేకపోవును. అట్లయినచో లోకముల కకాలప్రళయము కలుగును, అని దేవతలాలోచించి శాంతింపుడని వేఁడిరని భావము.

అందరును, యాచించిరని యర్థము. ఈశ్వరుని నిరోధించినంత మాత్రముచే విష్ణువునకుఁ బరత్వము లేదు. అట్లగుచో నీశ్వరుని యాచించుట యసంభవము.

ఈశ్లోకమునగల అధికంమేనిరే (అనగా) విష్ణుని నధికునిగా దలఁచిరనియు. హుంకారముచే శివుఁడు జడుడయ్యెననియెడి సందర్భములయందు, కొందఱు శివద్వేషమును బ్రకటనజేయుచు, మహాదేవశబ్దము, బాహుగవృషవాచక మనిరి. కొందరు మహాదేవశబ్దము హేళనచేయుటకనిరి. నేతిబీరకాయ

ర్షః ప్రతిపాదితః. తదయుక్తం. యుద్ధకాలజయాపజయయో రవ్యతరస్య తదసాధకత్వాత్. తత్త్వేతరజ్ఞానమే వేతి సిద్ధం. కిం చవకాలం దశకంఠస్యాపి స్వీయతపోవృద్ధికాలే సాక్షాద్వైకుంఠే విష్ణో రజయ్యత్వకథనే పరత్వం వ్యత్యయేన కల్ప్యేత.

అత్ర శివజడీకరణవర్ణనం దీపకాలంకారద్యోత్యాయా ముపమాయాంశివస్యోపమానత్వ సిద్ధ్యర్థం. ఉపమేయా దధికగుణ ముపమేయంభవతీతి కవిసమయః ముఖచంద్రాదౌ తత్ప్రసిద్ధం

ఏవం ప్రమాణబలాబలపర్యాలోచనయా చ బాధ్య భావ ఉక్తః. అన్యథా శ్రుతిః అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్స్థితః- ఇత్యాదినా విష్ణో రుత్కర్షాభినివేశినః ప్రతి అన్యే శివోత్కర్షాభినివేశినః శ్రు "ఏకఏకవ రుద్రో న ద్వితీయాయ తస్థే "సర్వోవైరుద్ర స్తస్మై రుద్రాయనమో అస్తు-" ఇత్యాది శ్రుతీర్నిర్దిశ్య భార్గవవర్ణితోపాఖ్యానస్య అన్యథాసిద్ధిం ప్రతిపాదయంతి- తద్యథా శివో నారాయణేన నిర్జిత ఇతి ఖల్వస్మిన్నుపాఖ్యానే భవదభిప్రాయః సోఽయమర్థ శ్శివేన కదాచిన్నారాయణాయ స్వదత్తవరం పరిపాలయితు మభినీత స్స్వస్య పరాజయః కథం భారతేహి- ద్రోణపర్వణి ౨౦౨ అధ్యా

అను శబ్దమువలె నీమహాదేవశబ్దమును, అనర్థకమగును. శివునికంటె విష్ణువునకుత్కర్షము ప్రతిపాదింపఁబడినదని. అదియయుక్తము. యుద్ధమునందలి జయాపజయములు వారల యుత్కర్షమును సాధింపఁజాలవు గాన అది యథార్థము కాదని సిద్ధము. కొంతకాలము దశకంఠుఁడును, తనతపోవృద్ధికాలమున వైకుంఠవాసి యగు శ్రీ విష్ణువునను జేయుండని చెప్పబడెను, దశకంఠుఁడును, ఉత్కృష్టుఁడు కావలసివచ్చును.

ఇచ్చట శివుని జడీభూతునిగాఁ జేయుటను వర్ణించుట దీపకాలంకారముచేఁ బ్రతీయమానమగు నుపమయందు శివునకుత్కర్షము గలుగుటకని యెఱుంగనగును." ఉపమేయమునకంటెను నుపమానమధికమగునని యని కవిసమయమునఁగలదు. ముఖచంద్రాద్యుదాహరణముల యందుపమేయమగు ముఖమునకంటె నుపమానమగు చంద్రుఁడుత్కర్షముగలవాఁడు. కదా! ఈ విధముగాఁ బ్రమాణ బలాబలపర్యాలోచనము సేయగా బాధ్యమని యెఱుంగనగును.

మఱియు విష్ణుభక్తిని పురస్కరించుకొని, "లోపలను వెలుపలను సర్వమును వ్యాపించి నారాయణుఁడుండె" నని చెప్పెడి శ్రుతులచే విష్ణువునకుత్కర్షమును జెప్పుటయం దభినివేశముగలవారిని గూర్చి శివోత్కర్షమును జెప్పుటయం దభినివేశముగలవారలిట్లు చెప్పసాగిరి. "రుద్రుఁడొకఁడే యనియు రెండవవాఁడు లేడనియు సర్వము రుద్రమయమేయనియు నారుద్రునకు నమస్కారమనియు" ననెడియర్థమును జెప్పెడి శ్రుతులను నిర్దేశించి భార్గవవర్ణితోపాఖ్యానమునకు, వ్యతిరేక సిద్ధినిఁ గల్పించుచున్నది. ఎట్లనఁగా, శివుఁడు నారాయణునిచే జయింపఁబడెననుటలో మీరభిప్రాయ మేమి యనిన, ఈవిషయమై చెప్పఁబడును వినుడు. శివుఁడు నారాయణుని కొఱకు తాను పూర్వమిచ్చిన వరమును బరిపాలించుటకు విష్ణుహుంకారముచే జడీభూతుఁడైనటుల నభినయించి తనకు పరాజయమును గలుగఁజేసికొనెను.

యే. ౮౮ శ్లోకాదౌ ద్రోణవధానంతరం అతి కుపితేనాశ్వత్థా
మ్నా అర్జునంప్రతి ప్రహితం నారాయణాస్త్రం భగవతా కృ
ష్ణేన వితథీకృత మాలక్ష్య వ్రీడితో ధిక్ ధిగితి శస్త్రం పరిత్యజ్య
దక్షిణాం దిశంప్రతి ప్రస్థితేన మధ్యేమార్గం కోమిల్లి ద్వైదవ్యా
సాత్. ఆకర్ణితం యదుపాఖ్యానం "పురానారాయణాయ షష్టి
వర్ష సహస్రాణి మైనాకే తపసా శివమారాధితవతే శివేన బల
వీర్య పరాక్రమాదికం సర్వత్రాప్రతిహతం దత్త మితి వర్ణితం,
తథాహి. "శ్లో॥ తతోవిశ్వేశ్వరం యోనింవిశ్వస్య జగతః పతిం.
దదర్శ భృశదుర్దర్శం సర్వదేవేశ మీశ్వరం. అణీయసమణుభ్యశ్చ
బృహద్భ్యశ్చమహత్తరం, తతో నారాయణో దేవంవవందే విశ్వ
తో భవం. అజ మీశానమవ్య గ్రకారణాత్మాన మచ్యుతం.
పద్మాక్షస్తం విరూపాక్షమభి తుష్టావభక్తిమాన్. "నారాయణః"
కాలేబ్రహ్మ బ్రహ్మచ బ్రాహ్మణాశ్చ, త్వత్సంభూతా భువనా
నీహవిశ్వా, సుదుర్లభాణి దేహివరాన్మమేష్టా నభిష్టుతః ప్రవి
కార్యశ్చమాయాం." భగవాను వాచ.

"మత్ప్రసాదా న్మనుష్యేషు దేవగంధర్వయోనిషు, అప్ర
మేయబలాత్మాచ నారాయణ భవిష్యసి. నకశ్చిత్త్వాంతుదే
వోఽపిసమరేషు విజేష్యతి. న శస్త్రేణ నవజ్రేణ నాగ్నినా నచ

ఎట్లనగా, భారతమునందు ద్రోణపర్వమున ౨౦౨ అధ్యాయమున ౮౮ శ్లోకా
దియందు, ద్రోణవధానంతరమున మిక్కిలి కోపముతోఁ గూడిన యశ్వత్థామ
యర్జునునిగూర్చి ప్రయోగించిన నారాయణాస్త్రమును భగవంతుఁడగు శ్రీకృష్ణుఁడు
వ్యర్థమునుగాఁ జేసినందున నాయశ్వత్థామ లజ్జితుఁడై తనను తానే నిందించుచు
శస్త్రమును విడిచి దక్షిణదిక్కునుగూర్చి పయనమై వెళ్ళుచున్న సమయ
మున మార్గమధ్యమున తటస్థించిన వేదవ్యాసునివలన నొక యుపాఖ్యాన
మును వినెను. (ఏమనగా) పూర్వమునందు నారాయణుఁడు షష్టిసహస్ర
సంవత్సరములు మైనాకపర్వతమునందుఁ దపముచేసి శివుని నారాధింపగా
శివుఁడు ప్రసన్నుఁడై బలవీర్య పరాక్రమములు సర్వత్ర యప్రతిహతములగు
నట్లు వరమిచ్చినటుల నచట వర్ణింపఁబడెను.

పిమ్మట విశ్వంబున కీశ్వరుండును, జగత్కారణ భూతుండును, జగ
త్పతియు. చూడ భయంకరుండును, సర్వదేవతలకుఁ బ్రభువును, పరమాణు
వులకంటెను సణుతముండును విశ్వతోభవుండును, పుట్టుకలేనివాఁడును
ఈశ్వరుండును, కారణస్వరూపుండును, నాశములేనివాఁడును, నగు విరూ
పాక్షునకా పద్మాక్షుండగు నారాయణుండు నమస్కరించెను. భక్తిసమే
తుండై యిట్లని స్తుతియించెను.

నారాయణునిస్తుతి.

"ఓ దేవా! సృష్టికాలమున నాబ్రహ్మయు, బ్రాహ్మణులగు సస్తం
లగు లోకంబులు నీవలననే పుట్టినవి. ఇతరులవలనఁ బొందుటకు సాధ్యములు
కానివియు, నాకు నిష్టములగు వరముల నిమ్ము అని, మాయాప్రవిష్టుండయ్యు
వికారమునుఁ జెందని నారాయణుండు శివుని బ్రార్థించెను. ఈశ్వరు డెప్పు
చున్నాఁడు. (ఏమనిన) ఓ నారాయణా! నాయనుగ్రహమువలన మనుష్యుల
యందును దేవగంధర్వులలోను నమితబలముగలవాఁడవు కాగలవు.

మఱియు. నీవు నాప్రసాదమువలన మనుష్య దేవ గంధర్వాదులలో
యుద్ధములయందెవ్వరిచేతను జయింపఁబడువాఁడవు కావు. అస్త్రములచేతను,

వాయునా, కశ్చిత్త్వ రుజాంకర్తా మత్ప్రసాదాత్కథంచన, అపిచే త్సమరం ప్రాప్య భవిష్యసి మమాధికః, ఏవమాదీ న్వరా న్లబ్ధ్వా ప్రసాదా దథ శూలినః. సఏవ దేవ శ్చరతి మాయయా మోహయ న్జగత్, స ఏషరుద్రభ క్తశ్చ కేశవో రుద్రసంభవః. సర్వరూపం భవంజ్ఞాత్వా లింగమర్చయతి ప్రభుం, కృష్ణ ఏవహియష్టవ్యో యజ్ఞైశ్చైవ సనాతనః. సర్వభూతభవం జ్ఞాత్వా లింగమర్చయతి ప్రభుం, తస్మిన్న ప్యధికాంప్రీతిం కరోతి వృషభధ్వజః. తస్య తద్వచనం శృత్వాద్రోణ పుత్రోమహారథః, నమశ్చకార రుద్రాయ బహుమానేన కేశవం. ఇతి.

అన్యచ్చ 'హరివంశేపి పారిజాతహరణసిద్ధ్యర్థం శివారాధ్య స్తువతే శ్రీకృష్ణాయ అయమేవ పురాదత్తో వరస్స్మారిత ఇతి వర్ణితం-తథాహి. శ్లో॥ "ఇతి సంస్తూయమా నస్తు భగవాన్ గోవృషధ్వజః, ప్రసార్య దక్షిణం హస్తం వాసుదేవ మథాఽబ్రవీత్. మనీషితానా మర్థానాం ప్రాప్తిస్తేఽస్తు సురోత్తమ, పారిజాతంతు హర్తాఽసి మాభూత్తే మనసో వ్యథా. పురా మైనాక మాశ్రిత్య తప స్త్వ మకరోర్యదా, తదా మమ వచః కృష్ణ సంస్మృత్య స్థైర్య మాప్నుహి. అవధ్య స్త్వ మజేయ స్త్వం మత్త శ్శూరతర స్తథా, భవితాసీ త్యవోచం యత్త త్త

...స్త్రాయుధములచేతనుఁ జంపఁబడవు. అగ్నియు వాయుదేవుఁడు నిన్నుఁ ...పఁ జాలకులు కానేరరు. వాయునుగ్రహముచే నీకు బాధఁగలిగించు వాఁడొకఁడుండును లేఁడు.

నీకును నాకును యుద్ధము సంభవించునెడల నీచే నాకంటె యధికుఁడవు కాఁగలవు. (నీకును నాకును యుద్ధము సంభవించిన, నిస్త్రధికుని కెవసని యర్థము) ఈ మొదలగు వరములను పొంది శివునియనుగ్రహమువలన నాదేవుఁడగు విష్ణుమూర్తి తనమాయచే లోకమును మోహింపఁజేయుచు సంచరించుచున్నాఁడు.

అట్లు రుద్రసంభవుండును, రుద్రభక్తుఁడునగు కేశవుండు భవుని సర్వస్వరూపుఁడని లింగమునుఁబూజించెను. యజ్ఞములచే సనాతనుఁడగు కృష్ణుఁడే యర్చనీయుఁడు. భవుని సర్వభూతభవుండగు వానినిగా నెఱింగి లింగమునుఁ బూజించెను. కావున కృష్ణరూపమునందును వృషభవాహనుఁడధిక ప్రేమనుఁ జూపుచున్నాడు. అని వ్యాసుడు చెప్ప ద్రోణపుత్రుడును మహారథుఁడునగు యశ్వత్థామమిక్కిలి యాదరముచే రుద్రునకును, కేశవునకును, నమస్కరించెను.

మఱియు, హరివంశమున పారిజాతాపహరణసిద్ధి కొఱకు శివునారాధించి స్తవముచేయుచున్న కృష్ణుని కొఱకు పూర్వమునందు దనచే నీయఁబడిన యీవరమే శివునిచే కృష్ణునకు జ్ఞాపకము చేయఁబడినది. అది యెట్లనఁగా, కృష్ణుఁడ స్తవముచేయఁగ్లు శంకరుడు కుడిచేతినిఁజాపి కృష్ణునిగూర్చి యివ్విధముగాఁ బలికెను. ఓకృష్ణా నీయభీష్టములన్నియు సిద్ధించుగాక, పారిజాతవృక్షమును హరించెదవు. నీవు మనమున వ్యథపడకుండువుగాక-పూర్వమునందు మైనాకపర్వతమున నీవు తపమునుఁ జేసినపుడు నేను ప్రసన్నుఁడనై నీకధికుండవైయజేయుఁడవై యవధ్యుఁడవై నాకంటె శూరుడవు కాగల వని నే నేదిచెప్పియుంటినో యావాక్యమును స్మరించి స్థైర్యము నొందుము. అది యవ్విధమున నే యగును మఱియొకవిధముగా జరుగదు. (అని

థాన తదన్యథా. ఇతి. తస్మాదన్యథా సిద్ధేపి తదుపాఖ్యానస్యోప
వేశః న కార్య ఇతి. యథా జయద్రథేన ఈశ్వరబలాదేకస్మి
దినే పాండవాః పరాభూతాః తథైవాత్రాపి, బాణాసురయుద్ధే
ఏవమేవ కల్పనీయ మితిచ, పునశ్చ శ్లో॥ "శ్రీమత శ్శితికణ్ఠస్య
కృత్యంహిదురతిక్రమ" మిత్యుత్తరకాండే శ్రీరామవచనేన, అత్ర
పూర్వం మహాదేవః ప్రసాదమకరోత్ ప్రభు, రితి యుద్ధకాణ్డే
ప్రతి ప్రయాణే శ్రీరామవచనేన చ, శివఏవ విష్ణోరధిక ఇతి
తథాహి. మహాభారతే ద్రోణపర్వణి- శ్లో॥ ఉవాచ భగవాన్
బ్రహ్మ శక్రాదీంశ్చ సురోత్తమాన్, చరాచరస్య జగతః ప్రభ
వశ్చ భవాన్ హరః తస్మాత్పరతరం నాన్యత్కించి దస్తి మహే
శ్వరాత్, నసం బుబుధిరే చైనం దేవా స్తం భువనేశ్వరం.
అథాఽభ్యేత్య తతో బ్రహ్మ దృష్ట్వాచ పరమేశ్వరం, అయం
శ్రేష్ఠ ఇతి జ్ఞాత్వా వవందే స పితామహః. ఇతి, రతరుద్రీయో
పన్యాసేపి, పూర్ణావతారస్య శ్రీకృష్ణస్య తపః ప్రసాదిత పరమే
శ్వరలబ్ధ మేవేమం మాహాత్మ్య మితి ప్రతిపాదనేన, తథాచార్జు
నంప్రతి సకల ధార్తరాష్ట్రానీకవధః త్వదగ్రియాయి త్రిశూల
ధారీ పరమేశ్వరఏవ కృత ఇతి వ్యాసవచనేన, దక్షయజ్ఞ విధ్వంస
త్రిపురదహన నరేంద్రహస్తస్తంభన ప్రతిపాదనేన, పునః జయద్ర
థవధేకృష్ణార్జునయోః నతిస్తుత్యాదినా ప్రసన్నాత్పరమేశ్వరాత్,
పాశుపతాస్త్ర ప్రాప్తికథనేన చ, పుత్రార్థం తప్యమానయా

శివుఁడు కృష్ణునితోఁదాను పూర్వమిచ్చిన వరమును గూడ జ్ఞాపకముచేసినట్లు
చెప్పఁబడెను.) ఆ హేతువువలన నన్యథా సిద్ధమగు తదుపాఖ్యానమం దభి
నివేశము చేయఁదగినదికాదు, ఈశ్వరుని యనుగ్రహబలమున సైంధవునిచే
పాండవులు నొకదినమున నెవ్విధముగా పరాభవింపఁబడిరో, యవ్విధమునవే
యిచ్చట నని తెలియనగును. బాణాసురయుద్ధమందు నివ్విధమునవే కల్పిం
చవలయును. మఱియు "శ్రీమంతుఁడగు శివునియొక్క కార్యములు నుదతిక్రమ
ములని" యుత్తరకాండమున శ్రీరామునివచనమువలనను "పూర్వమిచట మహా
దేవుడు అనుగ్రహముజేసె"నని యుద్ధకాండమునఁ ప్రతిప్రయాణసమయము
నందలి శ్రీరామవచనమువలనను, శివుఁడే విష్ణుమూర్తికంటె యధికుఁడని తేలును,
మహాభారతమునందు ద్రోణపర్వమునందు భగవంతుఁడగు బ్రహ్మదేవుఁడు.
ఇంద్రాదిదేవతలనుగూర్చి యిటులఁబలికెను. ఓ దేవతలారా! చరాచరాత్మక
మగు నీజగమున నంతకును శంకరుఁడు కారణభూతుఁడు. అతనికంటె నధిక
మేదియు లేదు. పూర్వము దేవతలు యిట్టిశంకరుని లోకేశ్వరునిగాఁ దెలిసి
కొనజాలరైరని చెప్పి యాబ్రహ్మదేవుఁడు, ఈశంకరుఁడు శ్రేష్ఠుఁడని తెలిసి
కొని వందనముచేసెను. మఱియు శతరుద్రీయోపన్యాసమునఁ నిట్లు చెప్పఁబడినది.
"పూర్ణవతారమైన శ్రీకృష్ణుఁడు తన తపస్సునకుఁ బ్రసన్నుఁడైన శంకరునివలన
లబ్ధమయినదే తనయైశ్వర్యమని యొప్పుకొని యుండుట వలనను, అర్జునినిగూ
ర్చి సమస్తధార్తరాష్ట్రులవధయు, నీముందఱనున్న త్రిశూలధారియగు పర
మేశ్వరకృతమైనదే; నను వ్యాసవచనమువలనను. దక్షయజ్ఞధ్వంసము, త్రిపుర
సంహారము, నరేంద్రహస్తస్తంభనమును, ప్రతిపాదించుటవలనను, సైంధవవధ
యందు కృష్ణార్జునులచే స్తవముచేయఁబడి శంకరుఁడు ప్రసన్నుఁడై పాశుప
తాస్త్రము నిచ్చినట్లును దానిని నర్జునుఁడు పొందినట్లును చెప్పుటవలనను, పుత్ర

రుక్మిణ్యా సంప్రార్థిత శ్శ్రీకృష్ణః పతగరాజ మారుహ్య కైలా
గమనం, తతో జపోపవాస హోమాదినియమా నాచర్యా
భిలషితం పుత్రం ప్రద్యుమ్న నామకం ప్రాప్తవానితి ప్రతిపా
నేనచ, ఉమా సంహితాయాం షష్ఠాధ్యాయే శ్లో॥ "దక్షస్య
వధేపూర్వం ధనురాదాయ వీర్యవాన్ వివ్యధే త్రిదశాన్ సర్వా
న్లీల యైవ మహేశ్వరః. నాశయిష్యామి వస్సర్వా నేత చ్ఛ్రుత్వా
ఖిలామరాః, ప్రసాదయన్తి దేవేశం నమస్తే రుద్ర మన్యవే. నమో
రుద్ర ధనుషస్తుభ్యముతోత ఇషవేనమః, బాహుభ్యాం తే నమ
ఇతిస్తుతి భిస్సంస్తుతోహరః. ప్రసాదితో మహాదేవః ప్రసాదమక
రోచ్ఛివః, రుద్రస్య యజ్ఞ భాగంచ విశిష్టం తేత్వ కల్పయన్.
భయేన త్రిదశాస్సర్వే శరణం తంప్రపేదిరే." ఇత్యుక్త్వాచ

అపిచాస్మిన్విషయే శ్రు॥ సర్వమిదం బ్రహ్మరుద్రేంద్రాస్తే
సంప్రసూయన్తే సర్వాణి చేంద్రియాణి సహ భూతైర్న కారణం
కారణానాంధాతాధ్యాతా కారణం తుధ్యేయస్సర్వై శ్వర్యసంప
న్న స్సర్వేశ్వర శ్శంభు రాకాశమధ్యే క్షణమేకం తం లబ్ధ్వాక్రతు
శతస్యాపి చతుస్సప్తత్యా యత్ఫలంతదవాప్నోతి. శివ ఏకోధ్యే
య శ్శివంకరస్సర్వమన్య త్పరిత్యాజ్య సమాప్తాథర్వశిఖా. ఇత్య
థర్వశిఖోపనిషది, శ్రు. యస్మాత్సర్వమిదం బ్రహ్మ విష్ణు
రుద్రేంద్ర పూర్వకంసహభూతేంద్రియై స్సర్వై. ప్రథమం
సంప్రసూయన్తే ఇత్యాదినా, శిరశ్శ్వేతా శ్వతర కైవల్యో పనిష

[illegible] ప్రార్థితుండై [illegible] శ్రీకృష్ణుండు [illegible]
గరుత్మంతుని నారోహించి కైలాసపర్వతము నధిష్ఠించి జపోపవాసహోమా
దుల నాచరించుచు నాభీష్టుండగు ప్రద్యుమ్న కుమారుని [illegible] చెప్పఁబడి
యుండుటవలనను, ఉమాసంహితయందు "పరమేశ్వరుండు దక్ష[illegible]
మునకుఁబూర్వము తనలీలచే దేవతలను జేధించెను. మఱియు [illegible]
"ఓ దేవతలారా? మిమ్ముల నందఱను జంపెదను" అనువాక్యము విని దేవతలం
దఱినిఁకముగా నాయనను స్తోత్రముఁ జేసిరి. రుద్రుని కోపమునకు నమ
స్కారము. ఓ రుద్రదేవా! నీకును రుద్రబాణమునకు నమస్కారము
ఓ దేవా! నీ బాహువులకు నమస్కారము" ఈవిధములగు స్తోత్రములచే
నా దేవుని స్తుతియించిరి. అంత నాశివుఁడు ప్రసన్నుఁడాయెను. ఆదే
వతలందరు యజ్ఞములయందు శివునకు విశిష్టమగు హవిర్భాగముఁ గల్పించిరి.
దేవతలందరు భయముపడి యాదేవుని శరణుఁజొచ్చిరనుటచేతను, మఱియు
శ్రు॥ "ఈ ప్రపంచమంతయు నీశ్వరునిచే సృజింపఁబడెను. బ్రహ్మ, విష్ణు,
మహేశ్వరులాతని సృజింపఁబడిరి. సర్వభూతంబులును, ఇంద్రియములు సృజిం
పఁబడెను. కారణమును, ధాతయు, ధ్యాతయు, సర్వకారణంబును, ధ్యేయ
మును, సర్వైశ్వర్య సంపన్నుఁడును, సర్వేశ్వరుండునగు నా శంభువు ఆకాశ
మధ్యమునఁగలఁడు. ఒకక్షణకాలమైన నాయీశ్వరుని సాక్షాత్కరించు
కొనినచో నేఁడు వేల నన్నూరు మారులు యజ్ఞములు చేసినంత ఫలమును
బొందుచున్నాఁడు. ఇతర పనుల నన్నిటిని వదలి శివుఁడొక్కఁడనే ధ్యానముఁ
జేయవలయును. ఆట్లొనర్చిన నతఁడు మంగళమునిచ్చును" అని యథర్వ
శిఖోపనిషత్తునందుఁ యుండుటచేతను. మఱియును

శ్రు॥ "ఏశివునివలన నీజగంబంతయు, బ్రహ్మవిష్ణు మహేశ్వరులును, సర్వ
భూతములును, సర్వేంద్రియములును, సృష్టింపబడినవో" అని మొదలగు
వచనములు శ్వేతాశ్వతర, కైవల్యోపనిషదాదులయందుఁ బ్రతిపాదింపఁబడి
యుండుటవలనను,

దాదిషుప్రతిపాదనాత్, పునశ్చ మహాభారతే ద్రోణపర్వణి శతరుద్రీయే బ్రహ్మోక్తిః శ్లో॥ ద్వేతనూ తస్యదేవస్య వేదజ్ఞా బ్రాహ్మణా విదుః, ఘోరాచాన్యాశివాచాన్యా తేతనూబహుధాపునః. ఘోరాతు యాతనుస్తస్యసోఽగ్నిర్విష్ణుస్సభాస్కరః, సౌమ్యాతుపునరేవాస్య ఆపోజ్యోతీంషి చంద్రమాః. వేదాఙ్గాన్యుపనిషదః పురాణా ధ్యాత్మనిశ్చయాః, యదత్ర పరమం గుహ్యం సవై దేవో మహేశ్వరః. ఈదృశశ్చ మహాదేవో భూయాంశ్చభగవానతః, సేంద్రాదిషుచ దేవేషు తస్యైశ్వర్యముచ్యతే. మహేశ్వరశ్చ భూతానాంమహతా మీశ్వరశ్చసః, సవిభుస్సప్రభుర్దేవో విశ్వంవ్యాప్నోతివై మహత్. ఇత్యాదినాశతరుద్రీయే శ్రీకృష్ణస్య తపః ప్రసాదితపరమేశ్వరలబ్ధమేవ మాహాత్మ్యమితి ప్రతిపాదనేన, పునశ్చానుశాసనిక పర్వణి ౧౪. అధ్యాయే శివసహస్రనామపీఠికాయాం యుధిష్ఠిరం ప్రతి భీష్మవచనం. శ్లో॥ "కోహిశక్తోభవం జ్ఞాతుంమద్విధః పరమేశ్వరం, ఋతేనారాయణాత్పుత్ర శంఖ చక్రగదా ధరాత్. రుద్రభక్త్యాతు కృష్ణేనజగద్వ్యాప్తం మహాత్మనా, తంప్రసాద్య తదా దేవంబదర్యాకిలభారత. ప్రాప్తవానేవ రాజేంద్ర సువర్ణాక్షాన్మహేశ్వరాత్, పూర్ణం వర్ష సహస్రంతుతప్తవానేష మాధవః యుగేయుగేతు కృష్ణేన తోషితోవై మహేశ్వరః. ఐశ్వర్యంయాదృశంతస్య జగద్యోనేర్మహాత్మనః, తదయం దృష్టవాన్సాక్షాత్పు

మఱియు మహాభారతమున, ద్రోణపర్వమున, శతరుద్రీయమున బ్రహ్మ చెప్పుచున్నాఁడు. "ఆశివునకు రెండు తనువులుఁగలవు. అని వేదవేత్తలు చెప్పుచున్నారు. 1. ఘోరము, 2. శివము. ఆదేవుని ఘోరతను వెయ్యది కలదో; యది యగ్ని విష్ణు సూర్యులస్వరూపము. జలములు, నక్షత్రములు, చంద్రుఁడాతని సౌమ్యతనువులు. వేదాంగములు, ఉపనిషత్తులు, పురాణములు, ఆధ్యాత్మ శాస్త్రములు మున్నగునాటియందు గోప్యమగు వస్తువుగా నెయ్యది ప్రతిపాదితమో యది యాపరమేశ్వరుఁడే మహాదేవుడిట్టివాఁడు. మఱియు నాతఁడు నానాస్వరూపుఁడు ఇంద్రాదిదేవతలయందుఁగల యైశ్వర్యమాదేవునిదియే యగుచున్నది. మహాభూతములకెల్ల నీశ్వరుఁడు విభుండును, ప్రభుండునగు నాదేవుఁడు విశాలమగు నీజగంబు నావరించి యున్నవాఁడు." అను మున్నగు వాక్యములచే శ్రీకృష్ణుఁడు తపమొనర్చి పరమేశ్వరుని యనుగ్రహంబు వలన మహాత్మ్యమునుఁ బొందెనని స్పష్టముగాఁ దెలియుచున్నది.

మఱియు, అనుశాసనికపర్వమునందు ౧౪ అధ్యాయమునందును, శివసహస్రనామ పీఠికయందు యుధిష్ఠిరుని గూర్చి భీష్ముడు చెప్పుచున్నాఁడు. "శంఖచక్రగదాధరుఁడగు నారాయణుఁడు తక్క తదితరులు నాఁబోటి యల్పబుద్ధులా పరమేశ్వరుని యథవుని నెట్లు గన్గొనఁగలరు? మహాత్ముఁడగు శ్రీకృష్ణుఁడును; రుద్రభక్తిచేతనే జగద్విభుత్వమునుఁబడసెను. ఈ కృష్ణుఁడు పూర్వము బదరికాశ్రమమున ఘోరమగు తపమాచరించి రుద్రునిఁ బ్రసన్నునిఁగాఁజేసి యాదేవుని యనుగ్రహంబు కతన స్వర్ణపద్మంబులఁ బోలిన నేత్రములనుఁబొందెను. ఈ మాధవుఁడు పూర్తిగా వేయిసంవత్సరములు తపమొనర్చెను. ప్రతియుగమునందు మాధవుఁడు పరమేశ్వరుని, సంతోషపరచి యాజగత్కారణభూతుఁడును, మహాత్ముఁడునగు పరమేశ్వరుని యైశ్వర్యమును ధరించుచున్నాఁడు. మఱియు నాపరమేశ్వరుని యైశ్వర్యము, శ్రీకృష్ణుడు

త్రిస్థేహాదిరచ్యుతః. ఏవశక్తో మహాబాహు ర్వక్తుం భగవతో గుణాన్. ఏవముక్త్వా తదాభీష్టో వాసుదేవో మహాయశాః. సురాసురగురో దేవ విష్ణోస్త్వం వక్తుమర్హసి. శివాయ విష్ణురూపాయ యన్మాం, పృచ్ఛత్యుధిష్ఠిరః, 'శ్రీవాసుదేవ ఉవాచ" నగతిః శక్యనాశక్యా వేత్తు మీశస్యతత్వతః, తస్యాహమసురఘ్నస్య శార్ఙ్గదృగవతో గుణాన్. భవతాం కీర్తయిష్యామి వ్రతేశాయ యథా తథా, ఇత్యాద్యుక్తేశ్చ. శివఏవ ఉత్కృష్టః. విష్ణు స్తద్భక్తాగ్రేసరః పూజక ఇతితే మన్యంతే.

ఏవమన్యతరోత్కర్షం వదతా మన్యతర గ్రంథా ప్రామాణ్యం ప్రసజ్యతే తత్తు శ్రుతి స్మృతిపురాణ ప్రామాణ్యాభ్యుపగంతృభిరాస్తికై రంగీకర్తుం నశక్యతే. అతః కృత్స్నప్రామాణ్యముపపాదయతాం పరస్పరావిరోధాయ శివవిష్ణ్వోరభేదాభ్యుపగమ మంతరా నాన్యాగతిః. తథాహి, విష్ణుపురాణే పంచమాంశే 33 అధ్యాయే- బాణాసురయుద్ధే శ్రీమహాదేవం ప్రతి శ్రీకృష్ణోక్తిః- శ్లో॥ "మత్తోవిభిన్నమాత్మానం ద్రష్టుం నార్హసి శంకర, యోఽహం సత్వం జగచ్చేదం సదేవాసురమానుషం. అవిద్యామోహితాత్మానః పురుషా భిన్నదృష్టయః, వదంతి భేదం వక్ష్యంతి చావయోరంతరం హరేతి." హరివంశేపి- బాణాసురయుద్ధే శివంప్రతి బ్రహ్మణో వచనం. శ్లో॥ "నచయుద్ధం మహాబాహో తవ కృష్ణేన రోచతే, నావబుధ్యసి కృష్ణం

లతోకైన చూచియున్నాఁడు. ఈమహానుభావుఁడు నారాయణుని పరమేశ్వర గుణములఁ జెప్పఁగలఁడు. అని యుధిష్ఠిరునితోఁ జెప్ప భీష్ముఁడు వాసుదేవునిగూర్చి మఱలనిట్లు చెప్పెను. "ఓ సురాసురగురూ! దేవా! నీవా పరమేశ్వరుని గుణములనుఁ జెప్పుము. ఈయుధిష్ఠిరుఁడు వ్యాపకుఁడగు శివుని విషయమునుగూర్చి నన్నడుగుచున్నాఁడు" తమాత్రుఁడవగు నీవ చెప్పుము. శ్రీ వాసుదేవుఁడు చెప్పుచున్నాఁడు. "ఆ పరమేశ్వరుని గతిశక్తిచే తెలిసికొనుటకు సాధ్యముకానేరదు. దుష్టరాక్షస సంహారకర్తయగు నా దేవదేవుని గుణములనుఁ గొన్నిటిని జెప్పుచున్నాను." అను మున్నగు వచనములననుసరించి విచారించుటవలనను; శివుఁడే యుత్కృష్టుఁడు. విష్ణువు తద్భక్తాగ్రేసరుఁడు పూజకుఁడును. అని శివభక్తులు తలఁచుచున్నారు.

ఇవ్విధముగా నన్యతరోత్కర్షము జెప్పువారియొక్క యన్యతర గ్రంథములు అప్రమాణములగును. అది శ్రుతిస్మృతి ప్రామాణ్యాంగీకర్తలైన యాస్తికులచే నంగీకరింపఁబడదు. కావున నంతకును; ప్రామాణ్యము నంగీకరించుటకై పరస్పరవిరోధాభావముకొఱకు, శివ విష్ణువులకభేద మంగీకరించుట తప్ప వేఱు గతిలేదు. విష్ణుపురాణమున పంచమాంశమున 33 అధ్యాయమున బాణాసుర యుద్ధమున మహాదేవునిగూర్చి శ్రీకృష్ణునివచనము ఏమనఁగా, "ఓశంకరా; నీవు నాకంటె భిన్నుఁడవని తలపవద్దు. నేనే నీవు. దేవాసుర మనుష్యసహితమగు నీజగమంతయు మనమే మనలకు భేదమును భిన్నదృష్టిగల యవిద్యామోహితులగు పురుషులు చెప్పుదురు." (అని చెప్పబడినది.) హరివంశమున బాణాసురుని యుద్ధమునందు శివునిగూర్చి బ్రహ్మవచనమేమనఁగా "ఓశంకరుఁడా నీకు కృష్ణునితో యుద్ధముతగదు. నీవును కృష్ణుఁడును ద్వివిధముగాఁ జేయఁబడిన యొకరూపమని యెఱుఁగవా అని బ్రహ్మ

త్వ మాత్మానంచ ద్విధాకృతం. శ్లో॥ తతః కృష్ణోఽథ రుద్రశ్చ పరిష్వజ్య పరస్పరం. పరాం ప్రీతి ముపాగమ్య సంగ్రామాన్నవథ జగ్మతుః" ఇతి

అపిచ మహాభారతే శతరుద్రీయే అర్జునం ప్రతి స్వవచన పర్యాలోచనయా శివేన భారతీ యానాం హననం కృత మితి ద్యోత్యతే. తదేవం గీతాయామర్జునం ప్రతి భగవద్వాక్యం. శ్లో॥ "కాలోఽస్మి లోకక్షయకృత్ప్రవృద్ధో లోకాన్సమాహర్తు మిహ ప్రవృత్తః, మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్. ద్రోణంచ భీష్మంచ జయద్రథంచ కర్ణం తథా న్యానపి యోధవీరాన్, మయాహతాన్‌త్వంజహి మావ్యథిష్ఠా యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్".

ఇత్యనేన భారతీయం సర్వసైన్యం శ్రీకృష్ణేన సంహృతమితి భగవతైవోక్తం. ఏవం శత రుద్రీయగీతావచనాభ్యా మితరాన్నివృత్తి పూర్వకం స్వేనైవ హత మిత్యవగమా చ్ఛివవిష్ణ్వోశ్చభేదే వచనవిరోధ పరిహారోఽతీవ దుర్ఘటః తస్మాత్సకలశ్రుతిశిరస్సమ్మతాఽభేదః సిద్ధః.

పునశ్చ ద్రోణపర్వణి- శ్లో॥ "తతః ప్రీత మనాః పార్థో గంధమాల్యైశ్చ మాధవం, అలంకృత్యోపహారం నైశం తస్మై న్యవేదయత్. తంచోపహారం స్వకృతం నైశం నైత్యకమాత్మనః, దదర్శ త్ర్యంబకాభ్యాసే వాసుదేవ నివేదితం".

చెప్పఁగాఁ కృష్ణుఁడును రుద్రుఁడును బరస్పరము కౌఁగిలించుకొని పరమసంతోషమునొంది సంగ్రామమును విరమించి వెడలిపోయిరి." అని యున్నది.

మహాభారతమునందు శతరుద్రీయమున నర్జునునిగూర్చి వ్యాసవచనమును నాలోచించిన శివుఁడే భారతీయులను హననముచేసినటుల స్పష్టమగును. గీతలయందర్జునునిగూర్చి భగవద్వాక్య మేమనఁగా; "నేను లోకములను సంహారము చేయుటకుఁ బయలుదేరిన రుద్రుఁడను నేనే వారలనందఱి నిదివరకే జంపితిని. ఓయర్జునా! నీవు నిమిత్తమాత్రముగా నిలువుము. ద్రోణాచార్యుని, భీష్ముని, సైంధవుని, కర్ణుని, ఇతర వీరయోధులను, నే నేముందుగాఁ జంపియుంటిని. కాన నిమిత్తముగ నిల్చి, వారలనుఁ జంపి యుద్ధమున విజయము నొందగలఁవు." భయపడవలదు. అని జెప్పియుండుటవలనను భారతసైన్యమంతయు, భగవంతునిచే సంహరింపఁబడినదియని భగవంతునిచేతనే చెప్పఁబడినది.- ఇవ్విధముగా శతరుద్రీయగీతావచనముల వలన నితరుల వ్యావృత్తి జేసి తానే చంపినట్లు దెలియుటవలన శివవిష్ణువులకు భేదముండినఁ జైవచనములకు విరోధపరిహారము దుర్ఘట మగును. ఆ కారణమువలన సకలశ్రుతి శిరస్సులగు నుపనిషదాదులకు సమ్మతమైన యభేదము సిద్ధించుచున్నది.

మఱల ద్రోణపర్వమునందు- అర్జునుఁడు సంతుష్టాంతరంగుఁడై గంధమాల్యాదులచేత మాధవునిబూజించి కృష్ణార్పణముగనే; ఫలాదులను నివేదనఁ జేసెను. (ఈశార్పణముగాఁ జేయలేదు. ఆయుపహారము ఈశార్పణముగాఁ జేయక వాసుదేవునకు నివేదించినను; శివుని సన్నిధానమున

ఇతి వచనాభ్యాముక్తత్వాత్ విష్ణుపూజాయాః శివశిరసి దర్శనప్రతిపాదనేన తయోరభేద స్సిద్ధః. హరివంశేఽపి బ్రహ్మాణం ప్రతి మార్కండేయః శ్లో॥ శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే, అథాంతరం నపశ్యామి తేనతౌ దిశతః శివం. అనాదిమధ్య నిధనమేతదక్షర మవ్యయం, తదేవ తే ప్రవక్ష్యామి రూపం హరిహరాత్మకం. ఏకమూర్తిస్త్రయోదేవా బ్రహ్మవిష్ణు పితామహాః, వరదా లోకకర్తారో లోకనాథాః స్వయంభువః, అర్ధనారీశ్వరాస్తేతు వ్రతం తీవ్రం సమాస్థితాః. యథాజలే జలంక్షిప్తం జలమేవ తుతద్భవేత్, రుద్రం విష్ణుః ప్రవిష్టశ్చ తథా రుద్రమయో భవేత్. కర్తారౌ చాపహర్తారౌ స్థావరస్య చరస్యచ జగతః శుభకర్తారౌ కర్తృకారణకారకౌ, భూతభవ్యభవౌ దేవౌ నారాయణమహేశ్వరౌ. ఏతత్పరతరం గుహ్యం కథితం తే పితామహ, రుద్రస్య ప్రభవో విష్ణుః విష్ణోశ్చ ప్రభవశ్శివః. తస్మాదేకత్వమాపన్నౌ రుద్రోపేంద్రౌ స్తుతౌ పురా, నమోరుద్రాయ కృష్ణాయ నమస్సంహిత చారిణే. నమష్షడర్ధ నేత్రాయ ద్వినేత్రాయ వైనమః, నమస్త్రిశూల హస్తాయ చక్రహస్తాయ వైనమః. నమోఽస్తు లక్ష్మీపతయే పార్వతీపతయే నమః, నమః

నుపహారమును . సాక్షుఁడు చూచెను. (అనఁగా నిత్యము శివపూజను నర్జునుఁడు శివునికే పూజచేయుచుండ నాదినమునందుఁ గృష్ణుఁడు తనకే యాపూజచేయు మన నవ్విధముగాఁ జేసెను. అట్టిపూజాద్రవ్యమంతయు శివుని సన్నిధానమున నర్జునుఁడు జూడఁగలిగెను. విష్ణుపూజను శివుని శిరమునందుఁ జూచుటవలన వారిద్దరకును భేదములేకపోవుట సిద్ధము. హరివంశమునందును, మార్కండేయుఁడు బ్రహ్మనుఁగూర్చి యిట్లు చెప్పెను. "శివుఁడు విష్ణుస్వరూపుఁడు. విష్ణువు శివస్వరూపుఁడు. వారిద్దరకును భేదములేదు. అనితలచుచున్నాను. కావున వారిద్దరు నాకు మంగళము నిత్తురుగాక. హరిహరాత్మకమగు స్వరూపము నాదిమధ్యాంతములులేనిది. ఆస్వరూపమును నీకుఁ జెప్పుచున్నాఁడను. ఒక శరీరము గలవాడయ్యు, బ్రహ్మవిష్ణు మహేశ్వరు లను నీముమ్మూర్తులఁ దాల్చెను. వారు వరములనిచ్చుచున్నారు. లోకమును సృజించుచున్నారు. తమంతఁ దామే పుట్టిరి. వారర్ధనారీశ్వరులు. తీవ్రవ్రతము నవలంబించియున్నవారలు. "జలము జలమునందుఁ జిన నదియంతయు నెట్లు జలమేయగునో" యట్లే విష్ణువు రుద్రునందుఁ బ్రవేశించి రుద్రతాదాత్మ్యముఁ బొందును. ఈ నారాయణమహేశ్వరులు జగత్కర్తలును, జగద్ధర్తలునగుచున్నారు. భూతభవ్యభవులగు నాదేవులు జగంబునకు శుభంకరులై కర్తృకారణకారకులగుచున్నారు. ఓ పితామహుఁడా! ఈ రహస్యమగు విషయమును నీకుఁ జెప్పితిని, రుద్రునకు విష్ణువు కారణభూతుఁడు. అట్లే విష్ణువునకు రుద్రుఁడు కారణభూతుఁడు. కావున నేకత్వమునుఁబొందిన యారుద్రోపేంద్రు లిట్లు స్తుతింపఁబడిరి. "రుద్రునకునమస్కారము. కృష్ణునకు నమస్కారము. కలిసి సంచరించు నాయిరువురకు నమస్కారము. మూఁడు కన్నులుగలవానికి నమస్కారము. రెండుకన్నులుగలవానికి నమస్కారము. త్రిశూలమును చేతియందు ధరించినవానికి నమస్కారము. చక్రహస్తునకు నమస్కారము.

పర్వతవాసాయ నమస్సాగర శాయినే. అయం స్తవస్తు రుద్రస్య విష్ణోశ్చైవ మహాత్మనః, సమేత్య ఋషిభిస్సర్వై స్సంస్తుతస్య మహాత్మభిః. వ్యాసేన వేదవిదుషా నారదేనచ ధీమతా, భరద్వాజేన గార్గ్యేణ విశ్వామిత్రేణ వైతథా. అగస్త్యేన పులస్త్యేన ధౌమ్యేనచ మహాత్మనా.” ఇత్యభేదేన రుద్రవిష్ణు ప్రతిపాదనాత్, హరిహరాభేద స్సిద్ధ ఏవ.

అన్యచ్చ విష్ణుపురాణే- శ్లో॥ “సృష్టిస్థిత్యంతకరణీం బ్రహ్మవిష్ణుశివాత్మికాం, స సంజ్ఞాం యాతి భగవా నేక ఏవ జనార్దనః. అవిద్యామోహితాత్మానః పురుషా భిన్నదర్శినః, ఇతి- అతఏవ శివవిష్ణ్వోః భేదస్యాఽపారమార్థికత్వ ప్రతిపాదన పూర్వకతయా ప్రవృత్తాని అభేదవచనాని. అన్యథా దాశరథిపరశురామయోః పరమార్థతః విష్ణుస్వరూపేణాభిన్నయో రుత్కర్షాపకర్ష ప్రతిపాదన మనుపపన్నం స్యాత్. స్వస్యైవ స్వాపేక్షయోత్కర్షాపకర్ష సంభవాత్. యదిచ దాశరథిపరశురామయోః సమయభేదేన తత్తత్కార్యవశాదే వోత్కర్షాపకర్షే. పరమార్థత స్త్వైక్యమేవేతి స్వీకర్తవ్యం, తథైవ శివవిష్ణ్వోః భేదస్యాపీతి జ్ఞేయం.

కించ- ప్రకృతే శ్రీరామాపేక్షయా పరశురామస్య న్యూనత్వ కథనేన, విష్ణ్వంశ స్యైవ న్యూనత్వ కథన మిత్యాపద్యేత. నచ పరశురామః కలావతారః, శ్రీరామస్తు పూర్ణావతారః. అతో నోక్త దోష ఇతివాచ్యం. కిం తావత్పూర్ణావతారత్వం నామ?

లక్ష్మీపతికి నమస్కారము పార్వతీపతికి నమస్కారము. కైలాసవాసికి నమస్కారము. పాలసముద్రమునఁ బరుండువానికి నమస్కారము. ఈ రుద్రవిష్ణుస్తవమును మహాత్ములగు ఋషులందరు కలసి చేసిరి. వేదవేత్తయగు వ్యాసుఁడు. బుద్ధిశాలియగు నారదుఁడు, భరద్వాజుఁడు, గార్గ్యుడు, విశ్వామిత్రుఁడు, అగస్త్యుఁడు, పులస్త్యుఁడు, మహాత్ముఁడగు, ధౌమ్యుఁడు మున్నగు ఋషిపుంగవులు కలిసి యీ స్తవమునుఁ జేసిరి. ఈవిధముగా జెప్పియుండుట వలన, హరిహరులక భేదము సిద్ధము.

మఱియు, నీవిషయమై; విష్ణు పురాణమున,- “సృష్టిస్థిత్యంతములను జేయునదియును, బ్రహ్మవిష్ణు శివాత్మకములగు రూపములను నొకే భగవంతుఁడగు జనార్దనుఁడే పొందుచున్నాఁడనియు నవిద్యామోహితులగు జనులు భేదభావమును జూచుచుండిరనియుఁ” జెప్పఁబడినది. కావుననే శివవిష్ణువుల భేదము తాత్వికము కాదని చెప్పుటకుఁ బ్రవర్తించినవి యభేదవచనములనుట సిద్ధము. అట్లు కానిచో శ్రీరామపరశురాములు పరమార్థమున విష్ణుస్వరూపముచే నభిన్నులేయైనను ఉత్కర్షాపకర్షములను జెప్పుట యనుపపన్నమగును. తనకు స్వాపేక్షచే నుత్కర్షాపకర్షములు సంభవింపవుగదా! శ్రీరామపరశురాములకు సమయభేదముచేతను, తత్తత్కార్యవశముచేతను నుత్కర్షాపకర్షములు సంభవించునని చెప్పినయెడలఁ బరమార్థమున నభేదము స్వీకరింపఁదగినదియై యున్నది. అవ్విధముననే శివవిష్ణువులకు భేదము తాత్త్వికము కాదని తెలియనగును.

మఱియుఁ బ్రకృతమున శ్రీరామునికంటెఁ బరశురాముఁడు తక్కువ యనుటచేఁ బరశురామునియందుగల్ల విష్ణ్వంశమునకే న్యూనత యేర్పడుచున్నది. పరశురాముఁడు కలావతారము. శ్రీరాముఁడు పూర్ణావతారము. కాన నా దోషములేదనుట యుక్తము. కానేరదు. పూర్ణావతారమన నేమి? ఇతరుల మతమున ననుసరించి విష్ణుశక్తులన్నియుఁ గలిగి యుండుట పూర్ణావతారత్వమని

పరాభిమత విష్ణుసంబంధరూపవద్భక్తి విశిష్టస్యేతరస్. సచవిష్ణుస్స్వరూపతో విద్యమానస్సన్ స్వీయరూపాన్తరాణ్యన్యత్రావేశయతివా? స్వయంసాక్షాత్ అనేకత్వేనతాదృశ రూప్యేణ పరిణమతివా? నాద్యః స్వసత్వం స్వశక్తిసాకల్యే భావేకథం? నాన్త్యః పరిణామిత్వేపరస్యానిత్యత్వ ప్రసంగ దోషాపత్తేః.

అతఏవ పూర్ణస్య పరమాత్మనః అనన్తశక్తయః కార్యవశాత్తత్రతత్ర తేతత్కృష్టాపకృష్ట రూపేణ ప్రదృశ్యన్తే. శ్రూయతేహి శ్రుతావపి” పరస్య పరమాత్మన స్సర్వముప్యుపాధి రూపమితి.

తథాచ శ్రుతయః- “ఏకో దేవో బహుధా నివిష్టః” “ఏక స్సన్బహుధా విచచార” “అజాయమానో బహుధా విజాయతే” “నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్” “ఏకం స ద్విప్రా బహుధా వదం త్యగ్నింయమం మాతరిశ్వాన మాహుః” “ఏకం సన్తం బహుధా కల్పయంతి” “ఏకో విమమే త్రిభి” రిత్యాదిశ్రుతి స్మృతిసూత్రాదిభి ర్భేదమాత్రనిషేధపూర్వక మభేదస్యైవ ప్రతిపాదనాత్॥ శివవిష్ణ్వో రభేదః సిద్ధః. ఉత్కర్షాపకర్ష ప్రతిపాదనంతు కార్యవశేనాధిక మితి సర్వమవదాతం.

ప్రకృతే ‘అధికం మేనిరే విష్ణుం’ ఇతి రామాయణ వచనంతు, అగ్రే కర్తవ్య సకల రాక్షసవధ హేతుభూత వైష్ణవ

...సచో మిమ్ములనీ ప్రశ్నలడుగవలయును. అవిష్ణువు సంపూర్ణముగా స్వస్వరూపమున నుండి తనయొక్క స్వతంత్రరూపములను ఇతరములయందు ప్రవేశపెట్టెనా? లేక సాక్షాత్తుగా తానే సంపూర్ణముగా నానారూపములుగా పరిణమించెనా? ఇందు మొదటిపక్షము కాదు. తనశక్తులన్నియుండగా తనను మాత్ర మెట్లు పోవును? రెండవపక్షమును; కాదు. పరిణమించుచో, బదులుగా నాతని కనిత్యత్వము కలుగును. కావున పూర్ణుడగు పరమాత్మయొక్క యనంతశక్తులే. ఆయాకార్యములననుసరించి ఉత్కృష్టాపకృష్టములుగా గనుపట్టుచున్నవి. “పరుడగు పరమాత్మకు సర్వము నుపాధిరూపము” అని వేదములందుగలదు.

అవ్విధమునే శ్రుతులు చెప్పుచున్నవి. “ఒక దేవుడు బహువిధములుగ నయ్యెను.” “ఒకడే యనేక విధములుగా సంచరించెను.” “జననములేనివాడయ్యును బహువిధములుగ జననముగలవాడయ్యెను.” “నిత్యులైనవారిలో నిత్యుడును, చేతనులలో చేతనుడును, నై అనేకులకు ఒకడే; కోర్కెలను దీర్చును.” “ఒకనినే అనేకవిధములుగా చెప్పుచున్నారు. “ఒకనినే బ్రాహ్మణులు యగ్ని యము వాయువులనుగా చెప్పుచున్నారు. “ఒకనినే యనేకవిధములుగా గల్పించుచున్నారు”— ఈ మొదలగు శ్రుతులచేతే భేదమాత్రమును నిషేధించుటపూర్వకముగా నభేదమును జెప్పుటవలనను శివవిష్ణువుల కభేదము సిద్ధము. ఉత్కర్షాపకర్షములను బ్రతిపాదించుట కార్యవశముచే నధికమని సర్వము సిద్ధము.

ప్రకృతమునందు విష్ణుమూర్తిని నధికునిగా దలచుచుండిరి. అని రామాయణవచనమైతే ముందు చేయదగిన సకలరాక్షసవధకు హేతుభూతమయిన వైష్ణవ ధనుస్సునకు ప్రాశస్త్యమును జెప్పుటకొరకుగాని హరిహరులకు భేదము

పురాణాం జర్ఝరం చాపం భఙ్క్త్వా త్వం కత్థసే ముదా. ౧౫
తచ్చాప మీశభుజపీడనవీతసారం, ప్రాగప్యభజ్యత భవాంస్తు
నిమిత్తమాత్రః, రాజన్యక ప్రధనసాధన మస్మదీయ, మాక
ర్ష కార్ముక మిదం గరుడధ్వజస్య. ౧౬
1నో చే త్సర్వా న్హనిష్యామి క్షత్రియాంతకరో హ్యహం,
2 పితు శ్శాసనహంతారం పితు ర్వధవిధాయకం. ౧౭
యో నహంతి మహామూర్ఖో రౌరవం స వ్రజే ద్ధ్రువం, ౧౮
3ఇతి బ్రువతి వై తస్మిం శ్చచాల వసుధా భృశం. ౧౯

ధనుషః ప్రాశస్త్యప్రతిపాదనపరమితి జ్ఞేయం. తదేవ ద్వైధయ
న్నాహ పద్మపురాణే మాఘమాహాత్మ్యే త్రయస్త్రింశాధ్యాయే,
శ్లో॥ "స్వబుద్ధి రచితై శ్శాస్త్రైర్మోహయిత్వా జడం జనం, నార
ర్హారస్య పాసిష్ఠాః కేచి ద్భేదం ప్రకుర్వతే. తేనతే నిరయం
యాంతి కల్పానా మేకవింశతిం, కర్మణా మనసా వాచా తస్మా
ద్భేదం వివర్జయేత్." ఇత్యాదివచనైః పాషండనిందాపూర్వకం
తత్త్వ ముపదిష్టం. విష్ణుపురాణేపి "శ్లో॥ వేణురంధ్రవిభేదేన భేద
షడ్జాదిసంజ్ఞితః, అభేదవ్యాపినో వాయో స్తథాఽస్య పర
పరమాత్మనః. ఏకస్స్వరూపభేదశ్చ బాహ్యకర్మ వృత్తిప్రజః,
దేవాదిభేదేఽ పధ్వస్తే నాస్త్యేవావరణోహి స." ఇత్యాదినా
అభేద ఏవ సర్వత్ర పరిదృశ్యత ఇతి, శం.

1. అధ్యాత్మ. రా ౭ స. 2. బ్రహ్మవైవర్తే గణపతిఖండే ౨౭ అధ్యా.
3. అధ్యాత్మ రా. ౭. స॥



పరశురాముఁడు "వైష్ణవధనువు నెక్కుఁబెట్టుమని"
శ్రీరామునితోఁ జెప్పుట.

౭౫-౧౮-౨౪. ఓ శ్రీరామా! నీవు, పాతదియై శిథిలమైన ధనుస్సును విరిచిన మాత్రముననే సంతోషముతో గర్వించుచున్నావు. ఆధనుస్సు శివునిచేతిలో నలిగి పటుత్వము తప్పి యిదివరకే విరిగియుండెను. ఇప్పుడు నీవు "విరిచితి" ననిపించుకొనుటకుఁ గారణమైతివి? నాకు రాజపుత్రులను జయించుటకు సాధనమైన యీ వైష్ణవధనుస్సు సాక్షింప్రము.

౭౬-౧౫-౧౮. లేనిచో క్షత్రియాంతకుఁడనగు నేను మిమ్ములనందఱను జంపెదను. తండ్రిగారి శాసనము నుల్లంఘించినవానిని, తండ్రిని జంపినవానిని, నెవఁడు చంపఁడో; యామూఢుఁడు రౌరవాదినరకములు బొందును. ఇట్లు పరశురాముఁడు పలుకుచుండఁగా భూమియంతయు గంపించెను.

చెప్పుట గాదని తెలియనగును. దానినే దృఢపరచుచుఁ బద్మపురాణమున మాఘమహాత్మ్యమున 33 అధ్యాయమున– "స్వబుద్ధిచే రచింపఁబడిన శాస్త్రములచేత జనులను మోహింపఁజేసి హరిహరులకు భేదమును పాపిష్టులుగల్పించుచుందురు. ఆభేదమును కల్పించుటచేత వారిరువదియొక్క కల్పముల వరకు, నరకము నొందుదురు. మనోవాక్కాయకర్మలచే భేదమును విసర్జింపవలయును." ఈ మొదలగు వచనములచే బాహ్యండనిందా పూర్వకముగాఁ దత్త్వముపదేశింపఁబడినది. విష్ణుపురాణమునందు "వెదురుతోఁ జేయఁబడిన పిల్లనగ్రోవియందలి రంధ్రముల భేదమువలన నభేదముగా వ్యాపించుచున్న వాయువునకు షడ్జమమధ్యమాదిస్వరముల ననుసరించి భేదము కలిగినట్లు నొకఁడైన పరమాత్మకు స్వరూపముచే నభేదమేయైనను బాహ్యకర్మల ననుసరించిన దేవతిర్యగాది భేదముచేత భేదముకలిగెను. దేవతిర్యగాదిభేదము తొలఁగిపోయిఁ నాయావరణము నశించి యభేదమే చూడఁబడుచున్నదని సిద్ధాంతము చేయఁబడుచున్న"దని, సిద్ధాంతము చేయఁబడినది.

అంధకారో బభూవా ఉథ సర్వేషామపి చక్షుషాం,
1శ్రుత్వా తజ్జామదగ్న్యస్య వాక్యం దాశరథి స్తదా, ౬౦
గౌరవా ద్యంత్రిత కథః పితూ రామ మథాబ్రవీత్, ౬౧
శ్రుతవా నస్మి యత్కర్మ కృతవా నసి భార్గవ,
అనురుంధ్యామహే బ్రహ్మన్ పితు రానృణ్య మాస్థితః. ౬౨
మమాస్పృష్టం నవాస్పృష్టం కార్ముకం పురవైరిణః,
భగవ న్నాత్మనైవేద మభజ్యత కరోమికిం. ౬౨
వీర్యహీన మివాశక్తం క్షత్రధర్మేణ భార్గవ,
అవజానాసి మే తేజః పశ్య మే ఉద్య పరాక్రమం. ౬౩
2ఇత్యుక్త్వా తత్ర వైష్ణవ్యా శక్త్యా తద్గతమానసః,
జగ్రాహ వైష్ణవం చాపం వినయేనచ లీలయా. ౬౪

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
ద్వావింశ స్సర్గః.

త్రయోవింశ స్సర్గః.

తతః పరశురామస్య దేహా న్నిర్గత్య వైష్ణవం,

---

1. వాల్మీకి రా. ౭౬ స., 2. పద్మపురాణే

౬౦. సమస్తమైనవారియొక్క నేత్రములకు చీఁకటిక్రమ్మెను. ఆపరశురాముని వాక్యమును విని శ్రీరాముఁడు తండ్రియందలి గౌరవముచే విశేషసంభాషణమును వదలి [illegible] పరశురాముని గూర్చి యిట్లనెను.

౬౧. ఓ పరశురాముఁడా! నీవు చేసినపనులను నేను వినియుంటిని. ఓ బ్రాహ్మణుఁడా! మేమింతవరకు నీవు బ్రాహ్మణుఁడవని గౌరవముతో నిన్ను ఎదిరించకున్నాము. ఇఁక మమ్ము [illegible] ఋణమును దీర్చికొనవచ్చును.

౬౨. ఓ భగవంతుఁడా! ఆ శివధనువును నేను స్పృశించితినో స్పృశింపకుంటినో, అంతమాత్రముననే, అయ్యది తనంతఁదానే విరిగిపోయెను. ఇందుకు నేనేమి సేయఁగలను?

౬౩. ఓ పరశురామా! వీర్యహీనునిగా, శక్తిరహితునిగా, నా తేజస్సును దలఁచుచున్నావు. నాపరాక్రమము నిపుడు చూడుము. అని,

౬౪. ఈప్రకారము చెప్పి శ్రీరామచంద్రుఁడు; వినయముతో విలాసముతోఁ బరశురాముని చేతియందున్న వైష్ణవధనుస్సును వైష్ణవశక్తితోఁగూడ నాకర్షించెను.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమందు,
ఇరువదిరెండవ సర్గము ముగిసెను.

ఇరువదిమూడవ సర్గము.

౧. పిమ్మట సమస్త దేవతలు చూచుచుండఁ బరశురాముని దేహమునుండి వైష్ణవతేజము శ్రీరామచంద్రమూర్తియందుఁ బ్రవేశించెను.

తేజో రామ ముపావిశత్.
పశ్యతాం సర్వదేవానాం ౧

1జామదగ్న్యవతారోఽయం హరే రేకాంశ సంభవః ।
పూర్ణావతారమాలోక్య శక్తిసంక్రమితాఽభవత్ ౨

రాత్రౌ దైవాకరం తేజో నిహితం హవ్యవాహనే
ప్రాత స్సూర్యం తథాగచ్ఛేద్వహ్నిం నిష్ఠం యథా తథా ॥ 3

2తచ్చాప మాకర్షతి తాటకారా వాకారగుప్తాపి విశాలనేత్రా,
సాసూయ మైక్షిష్ట విదేహకన్యా, కన్యాం కి మన్యాం
పరిణేష్యతీతి. ౪

3తూణీరా ద్బాణ మాదాయ సంధాయాఽఽ కృష్యవీర్యవాన్,
ఉవాచ భార్గవం రామం శృణు బ్రహ్మన్ వచో మమ. ౫

లక్ష్యం దర్శయ బాణస్య హ్యమోఘో మమ సాయకః. ౫½
4బ్రాహ్మణోఽసీతి పూజ్యో మే విశ్వామిత్రకృతేనచ. ౬

ఇమాం పాదగతిం రామ తపోబల సమార్జితా,
లోకానప్రతిమా న్వా తే హనిష్యామి యదిచ్ఛసి. ౭

---

1. ఉమాసంహితాయాం ౬ అధ్యాయే. 2. హనుమద్రామాయణే
3. అధ్యాత్మ రా. ౭ స. 4. వాల్మీకి రా ౭౬ స.

౧-3. ఈ పరశురామావతారము విష్ణువు యొక్క యే కాంశభూతము. పూర్ణావతారమును జూచి తన శక్తినిఁగూడ సంక్రమింపఁజేసెను. సూర్యునియొక్క తేజము రాత్రులయందగ్నిలో నుంచబడినదియై మరల సూర్యోదయము కాఁగనే సూర్యుని జేరునటుల శ్రీరామునియందుఁ బరశురాముని శక్తిసంక్రమించెను.

౪. పరశురాముని చేతియందలి ధనువును శ్రీరాముఁడాకర్షించగా నాకార గోపనము కలదయ్యును విశాలనేత్రములుగల జానకి యసూయతోఁ గూడినట్లుగానుండెను. ఎందువలన ననఁగా నీ శ్రీరాముఁడు మఱల ధనువు నాకర్షింపఁబోవుచున్నాడు. ఱిగి మఱియొక కన్యను వివాహము చేసికొనునేమో యని యసూయతోనుండెనని భావము (పరమార్థ మేమన రాద్రిమను కన్యను వరించుచున్నాఁడని లోక జనని యగు జానకి కసూయ.) అంత

౫. అమ్ములపొదినుండి బాణమును దీసి ధనువునందు సంధించి లాగి యా శ్రీరాముఁడు ఓ బ్రాహ్మణుఁడా! నావాక్యమును వినుమని పరశురాము నిగూర్చి యిటుల పలికెను.

౫½. ఓ పరశురామా! నాబాణ మమోఘమైనది కాన దీనికి లక్ష్యమును జూపించుమని పలికి మఱల నిట్లనియె.

౬-౭. ఓ పరశురామా! నీవు బ్రాహ్మణుఁడ వను హేతువువలనను, విశ్వామిత్రునకు నీకు నుండిన సంబంధబాంధవ్యమువలనను నీరెండు హేతువులవలన బూజ్యుఁడవని నీ పై ప్రాణహర మగు బాణమును వదలకపోయితిని. ప్రత్యక్షసిద్ధమగు నీపాదగమనశక్తిని కాని, లేక నీతపముచే సంపాదింపఁబడిన పుణ్యలోకమునకు సాధనమగు ధర్మమునుగాని సంహరించెదను. ఈ రెండిటిలో నేది నీకిష్టమో దానిని జెప్పుమని పరశురాముని శ్రీరాముడడిగెనని భావము.

ఏరాయుధ ధరం రామం ద్రష్టుం సర్షిగణా స్సురాః,
పితామహం పురస్కృత్య సమేతా స్తత్ర సంఘశః. ౮
1ప్రహసన్నివ విప్రేంద్రం రామో వచన మబ్రవీత్,
పశ్య మాం స్వేన రూపేణ దివ్యాక్షి వితరామ్యహం. ౯
ఇత్యుక్త్వా ప్రదదౌ తస్మై రామో దివ్యం దృశం తదా. ౯½
తతో రామశరీరే వై రామో౽పశ్యత్స భార్గవః. ౧౦
ఆదిత్యా న్వసూ న్రుద్రాన్ సాధ్యాంశ్చ సమరుద్గణాన్,
పితౄన్ హుతాశనాంశ్చైవ నక్షత్రాణి గ్రహాం స్తథా. ౧౧
2గంధర్వాన్ రాక్షసాన్యక్షా న్నదీ స్తీర్థాని యానిచ।
ఋషీంశ్చవాలఖిల్యాంశ్చ బ్రహ్మ భూతా న్సనాతనాన్ ౧౨
దేవర్షీంశ్చ తతః కృత్స్నాన్ సముద్రాన్ పర్వతాం స్తథా। ౧౨½
3వేదాంశ్చ సోపనిషదో వషట్కారా న్సహాధ్వరైః, ౧౩
విద్యుతో మేఘబృందాని వర్షాణిచ మహావ్రతః. ౧౩½
తథావిధం చ శ్రీరామం దృష్ట్వా ప్రోవాచ భార్గవః ౧౪
4ఉపసంహర విశ్వాత్మన్నేతద్రూపం మహాద్భుతం.
దర్శయస్వ మహానంద రామరూపం మనోహరం ౧౫
ఏవముక్త్వా చ శ్రీరామం భార్గవో వికృతాననః.
దృష్ట్వారామం రమానాథం శాంతం పరమపూరుషం, ౧౬

1. అద్భుతరామాయణోత్తరకాండే ౯ సర్గే.
2. మహాభారతే అనుశాసనిక ప ౯౦ అధ్యాయే.
3. అద్భుత రామాయణోత్తరకాండే ౯ స.
4. శివరామాయణే



శ్రీరామ పరశురాముల సమాగమము.

౮. దివ్యమైన వైష్ణవధనువు ధరించిన శ్రీరామచంద్రుని జూచుటకు మహర్షులును, దేవతలును, బ్రహ్మయు, అగ్నిహోత్రులు సంభ్రమముగా నాకాశమున జేరిరి.

౯-౯½. శ్రీరామచంద్రమూర్తి విష్ణుస్వరూపుడగు పరశురామునితో నవ్వుచు నీవాని వలె నిటులఁ బలికెను.— ఓ పరశురామా! నేను నీకు దివ్యచక్షువుల నిచ్చెదను. స్వకీయరూపముతో నున్న నన్నుఁ జూడుము. అని చెప్పి శ్రీరాముడా పరశురామునకు దివ్యదృష్టినిచ్చి విశ్వరూపముఁ జూపెను.

౧౦-౧౧. పిమ్మట శ్రీరామచంద్రమూర్తి శరీరములోఁ బరశురాముఁడు ఆదిత్యులను, వసువులను, రుద్రులను, సాధ్యులను, మరుద్గణములను, పితృదేవతలను, అగ్నులను, నక్షత్రములను, గ్రహములను,

౧౨-౧౨½. గంధర్వులను, రాక్షసులను, యక్షులను, నదులను, తీర్థములను ఋషులను, వాలఖిల్యులను, బ్రహ్మస్వరూపులయిన సనాతనులగు దేవర్షులను సమస్తములయిన సముద్రములను, పర్వతములనుఁ

౧౩-౧౩½. వేదములను, నుపనిషత్తులను, వషట్కారములను, యజ్ఞములను, విద్యుత్తులను, మేఘబృందములను, వర్షములను జూడఁగలిగెను.


౧౪-౧౫-౧౬-౧౬½. అటువంటి శ్రీరామునిఁ జూచి పరశురాముఁడు రామునితో బలికెను.— ఓ రామచంద్రా! మహాద్భుతమగు నీరూపము నుపసంహరింపుము. మహానందకరమగు మనోహరమైన పూర్వరూపమును జూపింపుము. అని యివ్విధముగాఁ జెప్పి పరశురాముఁడు విశ్వరూపమునుఁ జూపి లక్ష్మీనాథుఁడును, శాంతించిన పరమపురుషుఁడగు శ్రీరామునిఁజూ

[1]సంస్మరన్ పూర్వవృత్తాంత మిదం వచన మబ్రవీత్. ౧౬½
[2]అక్షయ్యం మధుహంతారం జానే త్వాం పరమేశ్వరం, ౧౭
ధనుషోఽస్య పరామర్శా త్స్వస్తి తేఽస్తు పరంతప.
ఏతే సురగణా స్సర్వే నిరీక్షంతే సమాగతాః. ౧౮
[3]♦సర్వం దేవ్యైవ మే పూర్వం శ్రావితం శివ సన్నిధౌ
తవైవ మాయయా సర్వం విస్మృతం మే పరాత్పర ౧౯
విస్మృత్య వీరమాత్రం త్వాం మత్వా యోద్ధు మిహాగతః
భూతభావన భూతేశ సర్వభూత ప్రియోవయ ౨౦
భూతాత్మన్ భూతభవ్యేశ రామచంద్ర నమోస్తు తే ౨౦½

♦ సర్వమిత్యత్ర। అస్మిన్నర్థే చానందరామాయణే సారకాం 3 సర్గే పార్వతీ పరమేశ్వర సంవాద ఏవమాసీత్॥ తథాహి॥ పార్వత్యువాచ "శ్రీవిష్ణోస్తుచిదంశేన జామదగ్న్యస్త్వయాస్మృతః తద్వచ్చాయం రాఘవఃకిం నుద మే సంశయంప్రభో, శ్రీశివ ఉవాచ "అష్టావింశస్తు విధృతా అవతారాశ్చ విష్ణునా, రామకృష్ణావతారాచ పూర్ణరూపేణ తౌధృతౌ. వరిష్ఠౌ సకలేష్వేవమవతారేషుతావుభౌ, తయోరపివరగ పూర్వస్సత్యంథోజితేంద్రియః జ్ఞేయోరామావతారోహి నానేన సదృశః పరః. కృష్ణః కృష్ణరుచి ర్జ్ఞేయ శ్శ్రీరామో రుక్మసం రుచిః ॥ఇతి.॥

---

1. అధ్యాత్మ. ౭ స. 2. వాల్మీ. ౭౭ స.
3. శ్రీరామ భాగవతే కళ్యాణఖండే ౨౨ అ.



శాంతుఁడై పరశురాముఁడు శ్రీరామచంద్రునిఁ
బ్రార్థించుట.

చి, పూర్వవృత్తాంతమును స్మరించుచు శ్రీరామునితో నిట్లు పలికెను.

౧౭-౧౮. ఇతరులకు నెక్కు పెట్టుటకు శక్యముకాని యీ ధనుస్సును నెక్కు పెట్టుటవలన నీవు మధువిరోధి నిరసనశీలుఁడవనియు, పరమేశ్వరుడవనియు నే నెఱుఁగుదును. ఓ పరంతపుఁడా! నీకు శుభమగుఁగాక! ఈ దేవతలందరును వచ్చి నిన్నుఁ జూచుచున్నారు. ఇందుకు వీరే సాక్షులు.

౧౯-౨౦-౨౧. ¹ఓపరాత్పరుఁడా! పూర్వము శివసన్నిధానమునఁ బరమేశ్వరియే నాకీవృత్తాంతమును వినిపింపఁజేసెను. నీమాయచేతనే యది యంతయు మఱచిపోయితిని. ఈ విధముగా నావృత్తాంతమును మఱచి నీవు సామాన్య వీరుఁడవని తలచి యిటకు యుద్ధము సేయ వచ్చితిని. ఓభూతభావనా? భూతేశా! సర్వభూతంబులకుఁ బ్రియంకరమగు నుదయముకలవాఁడా! భూతాత్మా! భూతభవ్యా! ఈశా! ఓరామచంద్రా! నీకు నమస్కారము.

---

1 ఈ యర్థమున నానందరామాయణమున సారకాండమున మూఁడవ సర్గయందుఁ బార్వతీపరమేశ్వర సంవాదమున నిట్లుగలదు. పార్వతి యడుగుచున్నది. "శ్రీమహావిష్ణువుయొక్క చిదంశమునఁ బరశురాముఁడు పుట్టెనని వచించియుంటిరిగదా? అట్లే శ్రీరాముఁడును శ్రీమహావిష్ణు కలావతారమేనా? నా యీ సంశయము మహాదేవా! పోఁగొట్టుమనఁ శివుడు "శ్రీమహావిష్ణువిరువది యెనిమిదవతారములెత్తెను. అందు శ్రీరామ, శ్రీకృష్ణావతారములు మాత్రము పూర్ణావతారములు అన్ని యవతారములలో నీరెండవతారములు వరిష్ఠములు. ఆ రెండవ తారములలోను శ్రీరామావతారము మిక్కిలి శ్రేష్ఠము. శ్రీరాముఁడు సత్యసంధుఁడు. జితేంద్రియుఁడు. ఈ శ్రీరామావతారముతో సమానమగు మఱియొకయవతారము లేదని తెలియవలయును. శ్రీకృష్ణుఁడు నల్లనికాంతిగలవాఁడు. శ్రీరాముడు బంగారువన్నెయగలవాడు. అని శివుడుపార్వతికి జెప్పెననియున్నది.

1రామ రామ మహాబాహో జానే త్వాం పరమేశ్వరం. ౨౧
పురాణపురుషం విష్ణుం జగత్సర్గలయోద్భవం. ౨౧½
బాల్యేఽహం తపసా విష్ణుమారాధయితుమంజసా. ౨౨
చక్రతీర్థం శుభం గత్వా తపసా విష్ణుమవ్యహం.
అతోషయం మహాత్మానం నారాయణమనన్యధీః. ౨౩
తతః ప్రసన్నో దేవేశః శంఖచక్రగదాధరః
ఉవాచ మాం రఘుశ్రేష్ఠ ప్రసన్నముఖపంకజః ౨౪
ఉత్తిష్ఠ తపసో బ్రహ్మన్ ఫలితం తే తపో మహత్
మచ్చిదంశేన యుక్తస్త్వం జహి హైహయపుంగవమ్, ౨౫
కార్తవీర్యం పితృహణం యదర్థం తపసః శ్రమః. ౨౫½
తతస్త్రిస్సప్తకృత్వస్త్వం హత్వా క్షత్రియమండలం, ౨౬
కృత్స్నాం భూమిం కశ్యపాయ దత్త్వా శాంతిమవాప్నుహి ౨౬½
త్రేతాయుగే దాశరథిర్భూత్వా రామోఽహమవ్యయః, ౨౭
ఉత్పత్స్యే పరయా శక్త్యా తదా ద్రక్ష్యసి మాం తతః.
మత్తేజః పునరాదాస్యే త్వయి దత్తం మయా పురా ౨౮
తదా తపశ్చర లోకే తిష్ఠ త్వం బ్రహ్మణో దినం
ఇత్యుక్త్వాఽన్తర్దధే దేవస్తథా సర్వం కృతం మయా. ౨౯

1 అధ్యాత్మ. 2 స.

౨౧-౨౧½. ఓ రామచంద్రా! నిన్నుఁ బరమేశ్వరునిగాను, పురాణపురుషుని గాను, సృష్టిస్థితిలయకారణభూతునిగాను, విష్ణుమూర్తినిగాను నెఱుఁ గుదును.

౨౨-౨౩. నేను బాల్యమునందుఁ దపముఁజేసి విష్ణుమూర్తి నారాధించు టకు శుభప్రదమగు చక్రతీర్థమునకు వెళ్ళి యనన్యమనస్కుఁడనై యచట తపముఁజేసి విష్ణుని సంతోషపెట్టితిని.

౨౪. పిమ్మట నావిష్ణుమూర్తి శంఖచక్రగదాపద్మములను ధరించిన రూప ముతోఁ బ్రత్యక్షుఁడై యనుగ్రహసూచకమగు ముఖపద్మముగలవాఁడై నన్నుఁ గూర్చి యిట్లు పలికెను.

౨౫-౨౫½. ఓ బ్రహ్మర్షీ! తపమునుండి లెమ్ము. మహత్తరమగు నీతపస్సు ఫలించినది. నాయంశములతోఁ గూడినవాఁడవై కార్తవీర్యార్జునుని జంపుము. ఎందునిమిత్తము శ్రమపడి తపముచేయుచుంటివో యా శ్రమము సఫలమగునట్లు నీపితృహంతకుఁడగు కార్తవీర్యుని జంపుము.

౨౬-౨౬½. పిమ్మట నిరువదియొక పర్యాయము నీవు దుష్టక్షత్రియులను జంపి సమస్తభూమిని గశ్యపున కిచ్చి శాంతిని బొందుము.

౨౭-౨౮. త్రేతాయుగమునందు నేను దశరథునకుఁ బుత్రుఁడనై శ్రీరాముడను పేరుతోఁ బరాశక్తితోఁగూడ నవతరించెదను. తిరిగి నన్నపుడు చూడఁగలవు. మరియు నపుడు నీయం దుంచబడిన నాతేజము నేను, తిరిగి గ్రహింపఁగలను.

౨౯. అప్పటినుండియుఁ దపములను జేయుచు బ్రహ్మకొకదిన మగు నంతదనుక భూమియం దుండెదవు-అని విష్ణుమూర్తి చెప్పి యంతర్ధా నమయ్యెను. శ్రీరామచంద్రా! యవ్విధముననే నే నాచరించితిని.

సఏవ విష్ణు స్త్వం రామ జాతోఽసి బ్రహ్మణాఽర్థితః.
మయి స్థితంతు త్వత్తేజ స్త్వయైవ పున రాహృతం. ౩౦
అద్య మే సఫలం జన్మ ప్రతీతోఽసి మమ ప్రభో.
బ్రహ్మాదిభి రలభ్య స్త్వం ప్రకృతేః పారగో మతః. ౩౧
1త్వమాదిపురుష స్సాక్షా త్పరం బ్రహ్మచ్యుతోఽవ్యయః.
స్రష్టా ధాతాచ సంహర్తా త్వమేవ పరమేశ్వర ౩౨
త్వం యజ్ఞ స్త్వం వషట్కార స్త్వ మోంకార స్త్వయిత్రయీ
వ్యక్తావ్యక్త స్వరూపస్త్వం గుణభృ న్నిర్గుణః పరః. ౩౩
అత స్త్వత్పాదయుగళే భక్తిర్మే జన్మ జన్మని.
స్యా త్త్వ ద్భక్తిమతాం సంగోఽవిద్యా యాభ్యాం వినశ్యతి ౩౪
నమోఽస్తు జగతాం నాథ నమ స్తే భక్తిభావన.
నమః కారుణికానంత రామచంద్ర నమోఽస్తుతే ౩౫
దేవ యద్య త్కృతం పుణ్యం మయా లోక జిగీషయా
తత్సర్వం తవ బాణాయ భూయా ద్రామ నమోఽస్తుతే ౩౬
2తథేతి రాఘవ శ్శ్రీమాం శ్చిక్షేప శర ముత్తమం
స హతాన్-దృశ్య-రామేణ-స్వాన్ లోకాం-స్తపసార్జితాన్.
౪౫౪
జామదగ్న్యోపి శ్రీరామం పరిక్రమ్య ప్రణమ్య తం,
పూజిత స్తదనుజ్ఞాతో మహేంద్రాచల మన్వగాత్. ౩౭

1. పద్మపురాణే ఉ ఖం 272 అ. 2. భారద్వాజ రామాయణే.

30. ఓ శ్రీరామా! ఆవిష్ణుమూర్తివగు నీవు బ్రహ్మాదులచేఁ బ్రార్థింపఁ
బడి భూమియం దవతరించితివి. నాయందు నీచేత నుంచఁబడిన తేజ
మును దిరిగి తీసికొంటివి.

3౧. నాజన్మము నేటికి సఫలమయ్యెను. నాకుఁ బ్రభువవని తెలిసి
కొంటిని. బ్రహ్మాదుల కలభ్యుఁడవు ప్రకృతికంతము నతిగిన
వాఁడవు.

3౨-33. నీవాదిపూరుషుండవు నీవే పరబ్రహ్మవు చ్యుతిరహితుం
డవు. నాశములేనివాఁడవు. నీవే సృష్టికర్తవు. ధరించువాఁడవు.
సంహరించువాడవు. నీవే యజ్ఞము. నీవే వషట్కారము. నీవోంకా
రము. నీయందు వేదములున్నయని. నీవు గుణభర్తవయ్యు గుణరహి
తుండవు. నీవుపరుఁడవు.

3౪. ఈహేతువువలన అవిద్యను నశింపఁజేయు నీపాదములయందు భక్తియు,
నీభక్తుల సంగమును నాకుఁ బ్రతిజన్మమునందు నుండుగాక.

3౫. ఓజగన్నాథుఁడా! ఓభక్తిభావనుడా! నీకు నమస్కారము!
ఓ దయామయుఁడా! అనంతుఁడా! ఓ రామచంద్రా! నీకు నమ
స్కారము.

3౬. ఓదేవా! పుణ్యలోకజయేచ్ఛచేత నే నేపుణ్యమును జేసితినో
యాపుణ్యమునంతియును నీబాణమునకు లక్ష్యమునుగా సమర్పించు
చున్నాను. ఓ శ్రీరామచంద్రా! నీకునమస్కారము.

3౭-3౮. అలాగేయని శ్రీరాముఁడు మహత్తరమగు నాబాణమును విడి
చిపెట్టెను. అంతదన తపముచే నార్జింపఁబడిన స్వకీయములైన లోక
ములను నాబాణము నశింపఁజేసినట్లుఁ జూచి పరశురాముఁడు శ్రీరామ
చంద్రమూర్తికిఁ బ్రదక్షిణనమస్కారమును జేసి శ్రీరామునిచేఁ బూజి
తుండై వారియనుజ్ఞ నొంది మహేంద్రపర్వతమునుగూర్చి తపము
జేసికొనుటకు వెళ్లెను.

పూర్వం రాజ్ఞో విజిత్వాఽథ భార్గవో ధనుషాం గణాన్.
అకరో ద్రాశివత్తాని శేషః శిష్యధనో ఉచ్ఛినత్. ౩౯

1తతో వితిమిరా స్సర్వా దిశ శ్చోపదిశ స్తథా.
సురా స్సర్షిగణా రామం ప్రశశంసు రుదాయుధం. ౪౦
2గతే రామే ప్రశాన్తాత్మా రామో దాశరథి ర్ధనుః.
వరుణాయా ప్రమేయాయ దదౌ హస్తే ససాయకం ౪౧
3విజితం భార్గవం దృష్ట్వా రామేణ విదితాత్మనా
యథాగతం భయాత్సర్వే మద్రుపు ర్నృప సత్తమాః ౪౨
గతో రామ ఇతి శ్రుత్వా హృష్టః ప్రముదితో నృపః.
పునర్జాతం తదా మేనే పుత్ర మాత్మాన మేవచ. ౪౩
4ఆలింగ్యాలింగ్య హర్షేణ నేత్రాభ్యాం జల ముత్సృజత్
తతః ప్రీతేన మనసా స్వస్థచిత్తః పురం యయౌ. ౪౪
పతాకాధ్వజినీం రమ్యాం తూర్య ఘోష నినాదితాం.
రాజప్రవేశ సుముఖైః పౌరై ర్మంగళ వాదిభిః, ౪౫
సంపూర్ణాం ప్రావిశ ద్రాజా జనౌఘై స్సమలంకృతాం.
5[1]ప్రవివేశ గృహం రాజా హిమవత్సన్నిభం పునః. ౪౬

[1]అత్రత్య ప్రవివేశ గృహం రాజా ఇతి వచనేన పాణిగ్రహణానన్తరం క్రియమాణ గృహ-ప్రవేశ ఉక్తః

1. వాల్మీకి. ౭౬ స. 2. వాల్మీకి ౭౭ స. 3. శివ రామాయణే
4. అధ్యాత్మ ౭ స. 5. వాల్మీకి ౭౭ స.

౩౯. పూర్వము పరశురాముఁడు రాజులను జయించి ధనువులను రాశిగాఁ జేయుఁగా వానిని శిష్యరూపమున నున్న శేషుఁడు తునియలుగాఁ జేసెను.

౪౦. పిమ్మట దిక్కులు విదిక్కులు అంధకారశూన్యము లయ్యెను. దేవతలును మహర్షులును శ్రీరాముని బ్రశంసించిరి.

౪౧. పరశురాముఁడు వెళ్ళిన పిదప శాంతచిత్తుఁడగు శ్రీరామచంద్రమూర్తి మహత్తరమగు వైష్ణవధనువును బాణసహితముగా నప్రమేయుఁడగు వరుణుని హస్తమునం దుంచెను.

౪౨. జ్ఞానాత్ముఁడగు శ్రీరామునిచేఁ బరశురాముఁడు జయింపఁబడినట్లు దెలిసికొని రాజపుంగవులు వచ్చినదారి వచ్చిన త్రోవనే బయలుదేరి కొని వారివారి దేశములకుఁబోయిరి.

౪౩. పరశురాముఁడు వెళ్ళిపోయెడి వృత్తాంతమును విని మహానందమును బొందిన దశరథుఁడు తనను, దనపుత్రుఁడగు శ్రీరాముని, దిరిగి పుట్టినట్లుగాఁ దలఁచెను.

౪౪. శ్రీరామచంద్రమూర్తిని దశరథుఁడు కౌఁగిలించుకొని సంతోషముచేత నేత్రములనుండి కన్నీరువిడుచుచు పిదప సంతుష్టాంతరంగుఁడై స్వస్థచిత్తుఁడై తన పురమునుగూర్చి వెళ్ళెను.

౪౫–౪౬. *చిన్నజండాలు పెద్దజండాలు కట్టబడి; సుందరమై నట్టిదియు, వాద్యధ్వనులచేఁ బ్రతిధ్వని గలిగినట్టిదియు, దశరథమహారాజు ప్రవేశించుటచే వికసన్ముఖులై మంగళములను జెప్పుచున్న పౌరులచే నిండినట్టిదియు, హిమవత్పర్వత సదృశమై యొప్పుచున్నఁ దనగృహము దశరథమహారాజు పుత్రులతోఁ బ్రవేశించెను.

*ఇచ్చటగల "రాజు గృహమునుఁబ్రవేశించెను" అనువచనముచే వివాహానంతరము జేయఁదగిన గృహప్రవేశము చెప్పఁబడినది.

కౌసల్యా చ సుమిత్రా చ కైకేయీ రాజయోషితః.
స్వర్ణపాత్రే మహాదివ్యై నానారత్నైశ్చ పూరితే ౪౭
దీపం స్వర్ణమయం తత్ర గోఘృతేన సమన్వితం.
సీతయా సహితం రామం నీరాజన మకుర్వత ౪౮
తత్రైవ లక్ష్మణాదీంశ్చ సదారాన్ ప్రవివేశితాః ౪౮½
తత స్సీతాం మహాభాగా మూర్తిం శాంచ యశస్వినీం, ౪౯
కుశధ్వజ సుతే చోభే జగృహు ర్నృప పత్నయః ౪౯½
♦మంగళా లంభనై శ్చైవ శోభితాః క్షౌమ వాససః ౫౦
దేవతాయతనా న్యాశు సర్వాస్తాః ప్రత్యపూజయన్. ౫౦½

♦మంగళాలంభనై శ్చైవేత్యాదివచనేన స్త్రీకర్తృకమంగళాన్యుక్తాని. దేవతాయతనాన్యాశుసర్వాస్తా ఇత్యనేన, దేశకులధర్మాః బ్రాహ్మణసంతర్పణ స్వస్త్య యనాదికం ప్రతిపాదితమిత్యవగమ్యతే.

అనేన మంగళాలంభ నైరిత్యాది వచనేన వివాహానంతర ముపసంవేశనాత్పూర్వం కర్తవ్యత్వేన ప్రతిపాదిత బ్రహ్మచర్యాది వ్రతాచరణమిత్యవగమ్యతే. తథాచబోధాయనః. సూ॥ అథసంవేశనం॥ ఇతో ఆరభ్య "బ్రాహ్మణేన బ్రాహ్మణ్యా ముత్పన్నః ప్రాగుపనయా జ్జాత ఇత్యభిధీయతే. ఉపనీతమాత్రో వ్రతచారీ. వేదానాంకించి దధీత్య బ్రాహ్మణః ఏకాంశాఖామధీత్య శ్రోత్రియోభవతిఅంగాధ్యాయ్యనూ చానః. కల్పాధ్యా యీ

౪౭-౪౮-౪౮½. కౌసల్య కైకేయీ సుమిత్రాది రాజభార్యలు నానావిధ రత్నఖచితములగు బంగరు పళ్లెరములందు నేతితో వెలిగింపఁబడిన దీపములుంచుకొని శ్రీ సీతారాములకు నీరాజన మొసర్చిరి. అట్లే లక్ష్మణాదులకును నీరాజన మొసర్చి భార్యాసహితులగు వారలనందఱిని గృహమునఁ బ్రవేశింపఁజేసిరి.

౪౯-౪౯½. పిమ్మట సద్భాగ్యవంతురాలగు సీతాదేవిని, యశస్వినులగు కుశధ్వజ పుత్రికలగు మాండవీశ్రుతకీర్తులను, రాజపత్నులు దగ్గరకు తీసికొనిరి.

౫౦-౫౦½. *మంగళాలంభములచే శోభితులగునట్టియు, దుకూలధారులగునట్టియు నా స్త్రీలందఱును దేవతాగృహంబులను బూజించిరి.

---

* మంగళమనుస్థలమున వివరణము—"మంగళాలంభనైశ్చైవ" మొదలగువానిచే స్త్రీలుచేయు మంగళాచరణము జెప్పబడియె. "దేవతాయతనాన్యాశుసర్వాస్తాః" అనువచనముచే దేశధర్మములు, కులధర్మములు, బ్రాహ్మణసంతర్పణము, మున్నగునవి జెప్పబడెనని తెలియవలయును. ఈ మంగళాలంభనైరిత్యా దివచనముచే; వివాహానంతరముఁజేయఁదగిన నుపసంవేశమునకుఁ బూర్వముఁజేయఁదగిన,బ్రహ్మచర్య వ్రతమునుఁజేయుచున్నారని తెలియుచున్నది. బోధాయనుఁడిట్లు చెప్పియున్నాఁడు. పిమ్మట సంవేశము, ఇదిమొదలు "బ్రాహ్మణునిచే బ్రాహ్మణ స్త్రీ యందుఁ బుట్టింపబడినవాఁడు ఉపయనమునకుఁ బూర్వము "జాతుఁడ"ని పిలువఁబడుచున్నాఁడు. ఉపనయనము కాఁగనే "వ్రతచారి" యనఁబడును. వేదములలోఁ గొంత భాగమునుఁజదివిన బ్రాహ్మణుఁడగును. ఒక శాఖనంతయుఁజదివిన శ్రోత్రియుఁడగును. వేదాంగములనుఁజదివిన ననూచానుఁడగును. కల్పాధ్యయన

స్వంస్వం గృహ మథాసాద్య కుబేర భవనోపమం,
‡రేమిరే ముదితా స్సర్వా భర్తృభి స్సహితా రహః. ౧౧

ఋషి కల్పః. సూత్రప్రవచనాధ్యాయీ భ్రూణః. చతుర్వేదాధ్యాయీ ఋషిః. అతఊర్ధ్వం దేవః. యదికామయేత శ్రోత్రియం జనయేయ మిత్యృతుమత్యుపస్థానాంతం కృత్వా త్రిరాత్ర మక్షార లవణాశినా వధశ్శాయినా బ్రహ్మచారిణా వాసాతే ఆహతానాంచ వాససాం పరిధానం సాయంప్రాత శ్చాలంకరణం. ఇషుప్రత్తోదయోశ్చధారణ మగ్ని పరిచర్యాచ, చతుర్థ్యాం పక్వహోమ ఉపసంవేశనంచ. అథయదికామయేతా నూచానం జనయే యమితిద్వాదశ రాత్రమే తద్వ్రతంచరేత్. అథ యది కామయేత ఋషికల్పం జనయేయ మితి మాసమేత ద్వ్రతం చరేత్. భ్రూణకామో చతురో మాసాన్ ఋషికామో షణ్మాసాన్ దేవకామో సంవత్సర మేతద్వ్రతం చరే ద్వ్రతాన్తే పక్వహోమ. ఇత్యుక్తత్వా త్పూర్వోక్తం దృఢం భవతి.

‡రేమిరే ఇతివచనేన వివాహ సమనంతర మేవ యత్సంవేశనం భగవతా వాల్మీకినా ఉక్తం తత్సర్వం శాస్త్రసమ్మత సంస్కార మాత్రమేవ. "శ్లో॥ మంగళాలాభనైశ్చేతి" వచనబలాత్, స్త్రీకృతమంగళా చారాఇతిజ్ఞేయం. తథాచాపస్తంబః - "మంగళా న్యావృతశ్చ ఆస్త్రీభ్యః ప్రతీయేరన్," ఇతి "స్త్రీభ్యస్సర్వవర్ణేభ్యో ధర్మశేషాన్ ప్రతీయాత్" ఇతి. "ఏతేన దేశకులధర్మా

౧౧. *సీత మొదలగు స్త్రీలందరు తమభర్తలతో సంభోగములతో క్రీడించుచుండిరి.

మొనర్చిన ఋషి కల్పుడగును. సూత్రప్రవచనాధ్యేత భ్రూణుఁడునాఁగ వేదములు జదివిన ఋషియగును. అంత కంటెఁనైన దేవుఁడగును.

"వధూవరులు శ్రోత్రియుని గనవలయునని కామించిన; యఋతుపస్థానాంతరమును జేసి మూఁడురాత్రులు క్షారలవణములను విసర్జించి భూమియందు శయనించి బ్రహ్మచర్యమును జరుపుచుండవలయును. చింపనివగు వస్త్రములను ధరించుటయు సాయంప్రాతఃకాలములయందు నలంకారములను జేసుకొనుటయు, బాణమును, కొరడాను, ధరించుటయు, జేసి నాల్గవదివసమున పక్వహోమము, అగ్ని సేవయు, ఉపసంవేశనమునుఁ జేయవలయును. అనూచానునిఁ గనవలయునని కోరినయెడలఁ బండ్రెండురాత్రులీ వ్రతము నాచరించవలయును. ఋషిసదృశుని గనవలయునని కామించిన యీవ్రతమును నొకమాసము చేయవలయును. భ్రూణ (సూత్రప్రవచన) కాముడు నాలుగు మాసములును, ఋషికాముడు ఆఱుమాసములును, దేవకాముడొక సంవత్సరము నీవ్రతము చరింపవలయును. వ్రతాంతమందు పక్వహోమము చేయవలయు"నని చెప్పబడిన వ్రతాదులు చేసిరనియర్థము.

‡రేమిరే? అని చెప్పుటచేత వివాహానంతరముప సంవేశనమునే భగవంతుఁడగు వాల్మీకి చెప్పియుండెను. అది; శాస్త్రసమ్మతములగు సంస్కారములు మాత్రమే. మంగళాలంభములచేత ననియెడి వచనబలముచే, స్త్రీకృతములగు మంగళాచారము లని యెఱుగునది. మఱియు "అన్నివర్ణములవారును; స్త్రీలు చెప్పినట్లు ధర్మవిశేష సంస్కారములనుఁ జేయవలయును" అనియు, "దీనిచే దేశధర్మములు కాలధర్మములు వ్యాఖ్యాతములు" అనియుగలదు. అశ్వలా

బ్రాహ్మణ్యశ్చ వ్యాఖ్యాతాః" ఇతిచ "ఆశ్వలాయనోఽపి" "బ్రాహ్మణ్యశ్చ వృద్ధా జీవపత్న్యో జీవప్రజా యద్యుపాదిశేయు స్తత్తత్కుర్యుః ఇతి. అస్మిన్నేవవిషయే, కవికుల తిలకః కాళిదాసోఽపి "ప్రాయేణైవం విధేకార్యే పురంధ్రీణాం ప్రగల్భతా" ఇతి కుమారసంభవే షష్ఠసర్గే సప్తర్షిసందేశే అరుంధత్యా అవశ్యకతాయా మవోచత్" ఇత్యాద్యుక్త్యా కులధర్మత్వేన శ్రీరామాదేశానుసారేణ గర్భాధాన పుత్రోత్పత్త్యాదికం కేవల మంత్ర సంస్కార యుతం లీలయా, ప్రవర్తిత మిత్యర్థః "శ్లో॥ యస్మిన్ దేశేయ ఆచారః పారంపర్యక్రమాగతః, శ్రుతిస్మృత్యవిరోధేన సదాచార స్సఉచ్యతే" ఇతి స్మరణాత్.

నను రజోదర్శనానంతరమేవ సీతాదీనాం వివాహః కృతః. తతః వధూగృహప్రవేశే సమావేశనమపి కృత మితిచేన్న. స్మృతిభిః రజోదర్శనానంతరం వివాహస్య కన్యాప్రదానస్యచ నిందితత్వాత్ "ప్రాగ్రజోదర్శనా"దితి వచనేన ప్రథమరజోదర్శనాత్పూర్వం సమావేశనమపి ప్రతిషిధ్యతే తథాహి, శ్లో॥ ప్రాగ్రజోదర్శనాత్పత్నీం మోహాద్గత్వా పతత్యధః॥ వ్యర్థకారేణ శుక్లస్య బ్రహ్మహత్యాం సమాప్నుయాత్" ఇతి రజోదర్శనాత్ప్రాక్ సంవేశనం నిందితం స్మృతిషు, అపిచ, అథయథామలవద్వాసా స్యాత్॥ ఇత్యాదినా. సర్వాణ్యుపగమనాని మంత్రవంతి భవన్తీతి బోధాయనః॥ యచ్ఛాదా యచ్ఛార్తా

యనుఁడును "భర్త బ్రదికియుండి, బిడ్డలందఱును బ్రదికియుండి, ముదుసలులైన బ్రాహ్మణస్త్రీలా నాకబలిలోనే తంత్రము జెప్పిన నదంతయు గ్రాహ్యము." అని వక్కాణించియున్నాఁడు. ఈ విషయమునందే కవికులాలంకారుఁడగు కాళిదాసు "తఱచుగా నిట్టిపనులయందు ముత్తయిదువులకు గరము సామర్థ్యముగలదు" అని కుమారసంభవ మహాకావ్యమున నారవ సర్గమునందు, సప్తర్షి సందేశమున నరుంధతివచ్చుట ముఖ్యమను నవసరమునఁ జెప్పియున్నాఁడు. ఈ మున్నగు ప్రమాణములచే ముత్తయిదువలు కులధర్మములని యేయేపనులు చెప్పినను పురోహితులు బసులుచెప్పకనాయా, వేడుకల కృత్యములు లీలగాఁ బ్రవర్తింపజేయవలయునని యర్థము. ఆపస్తంబుఁడిట్లే చెప్పియుండెను. "ఏదేశమునం దేయాచారము పారంపర్యక్రమాగతమైనదో యది శ్రుతిస్మృతులకు విరోధమేమాత్రము లేనిచో, నా యాచారమే సదాచారమని." ఇంతియ.

ఓయీ? రామాయణమందలి వచనముచే, రజోదర్శనానంతరమునందే సీతాదేవి మొదలగువారికి వివాహమయినది. నూతన వధూగృహ ప్రవేశమునందు సమావేశనము చేయబడినది యని యనఁగూడదు. రజోదర్శనానంతరమునందు వివాహము (కన్యాదానము) స్మృతులయందు నిషేధింపఁబడుచున్నదువనట్లనఁగూడదని భావము. రజోదర్శనమునకుఁ బూర్వము సమావేశనము నిషేధింపబడినది. పుష్పవతికానిభార్య నజ్ఞానముచే ననుగమించిన పురుషుడు అధఃపతితుఁడగుటయేకాక, తన వీర్యమును వ్యర్థముచేయుటచే బ్రహ్మహత్యాపాతకమునుఁ బొందుచున్నాడు". అనిస్మృతులయందు రజోదర్శనమునకుఁ బూర్వము భార్యాసంగమము నిందితమైయున్నది. మఱియు," అథయథామలవద్వాసాస్యాత్" మున్నగువానిచే సర్వోపగమనములు మంత్రవత్తులగుచున్నవి అని బోధాయనుఁడు చెప్పియున్నాడు. "యచ్ఛాదా యచ్ఛార్తా" అని

వితి శాలీకిః. అనేన వివాహాంగ భూతగృహప్రవేశ స్థాలీపాక శేష హోమానన్తరం, రజోదర్శనాత్ప్రాక్ మన్త్ర సంస్కారేణ సంవేశనం, తతో ఋత్వనంతరం ప్రాప్తి కరసంవేశనం చేతి ద్విధా సంవేశన సంస్కారః। శ్రుతిస్మృతి సూత్రాదీనాం తాత్పర్య మితి జ్ఞేయం. "తథా చాపస్తంబః। వివాహచతుర్థ దివసరాత్రికృత్య ప్రసంగే సూ "చతుర్థ్యా మపరరాత్ర" ఇత్యుపక్రమ్య "జయాది ప్రభృతి పద్యతే పరిషేచనాన్తం కృత్వా, ఉత్తరాస్తిస్రో జపిత్వా, శేషగ్ం సమావేశనే జపేత్." ఇతిసూత్రితం, శేషమిత్యత్రాను వాక శేషం, విష్ణుర్యోనిం కల్పయదిత్యాది, "సమావేశనే" ఇత్య నేనార్తవ సమావేశన ఇత్యర్థః॥ అనేన వివాహచతుర్థదినే౽ పర రాత్రే బ్రాహ్మముహూర్తే మన్త్రసంస్కారమాత్ర సంవేశన ప్రతిపాదనేన నేదం ఋతుకాలానన్తర సమావేశన మితి సిద్ధ్యతి.

తత్ర "రజోదర్శన మారభ్య షోడశాహోరాత్రా ఋతుః, తత్రాద్యాశ్చ తస్రో వర్జ్యాః, తథైవైకాదశీ త్రయోదశీ చ, శేషా దశ" ఇత్యేవమాదిరూపః। తత్ర దివాన కర్తవ్యత్వేనోచ్యతే ప్రశ్నోపనిషది "శ్రుతిః॥" ప్రాణం వా ఏతే ప్రస్కన్దతి, తే దివా రత్యా సంయుజ్యన్తే" ఇతి. ఆపస్తంబోక్తిస్తు। "నియమశ్చతుర్థీ ప్రభృతి షోడశీ ముత్తరా ముత్తరాం యుగ్మాం ప్రజానిశ్రేయసమృతుగమన ఇత్యుపది శన్తి" ఇతి. తత్ర చ ఉత్తరాముత్తరామితి వచనాత్ షోడశ్యాం రాత్రౌ। చతుర్థ్యామవమః। సమవిరోధాత్పంచమ్యామ

శాలీకియుఁ జెప్పియున్నాఁడు. ఇందుచే వివాహాంగభూతములగు గృహప్రవేశ, స్థాలీపాక, శేషహోమము లైనపిదపఁ బుష్పవతి కాకముందుఁజేయు సంవేశనము మంత్రసంస్కారముచేతనే చేయవలయును. పిమ్మట ఋతువతి యైనపిదప ప్రాప్తి, కరసంవేశనముఅని సంవేశనసంస్కారములు రెండువిధము లగు శ్రుతిస్మృతి సూత్రాదులయొక్క తాత్పర్యమని తెలియవలయును. ఇట్లే యాపస్తంబుఁడు వివాహముయొక్క నాల్గవదినము రాత్రి చేయఁదగిన కార్యములనుఁ బ్రస్తావించునవసరమున "నాల్గవదినము రాత్రియందు" అనియుపక్రమించి "జయాదులుకలవు. పరిషేచనాంతమువరకుఁజేసి, తరువాతనందు మూఁడుమంత్రములను జపించవలయును. శేషించినదానిని సమావేశనమున జపించవలయును" అని సూత్రమునఁజెప్పియున్నాఁడు. శేషమనగా అనువాకశేష మనియర్థము. "విష్ణుర్యోనింకల్పయత్" అనుమంత్రములని తెలియవలెను. "సమావేశనే" అనుటచే నార్తవానంతర సమావేశమునందలి యర్థము. వివాహచతుర్థదివసమున నపరరాత్రియందు బ్రాహ్మీముహూర్తమున మంత్రసంస్కార మాత్రసంవేశనము మాత్రము జేయవలయునని యుండుటచే నియ్యది ఋతుకాలానంతర కర్తవ్యసమావేశము కానేరదని సిద్ధించుచున్నది.

"ఆర్తవము గన్పించినదినము మొదలుకొని పదునారురాత్రులు ఋతుకాలము. అందు మొదటి నాల్గురాత్రులు వర్జింపఁదగినవి. అట్లే పదునొకండవ రాత్రియు, పదిమూడవ రాత్రియు వర్జనీయము. మిగిలిన పదిరాత్రులుయుక్తములు." మరియుపగలు సంగమము జేయరాదని ప్రశ్నోపనిషత్తునందుఁగలదు. "ఎవ్వఁడు దివారతముఁజేయుచున్నాఁడో వానికి ప్రాణహానికలుగును." అనియున్నది. "నాల్గవదినము మొదలు పదునారువరకుఁగల రాత్రులలో భార్యాసంగమనము సంతానకారణమును, మోక్షప్రదమునగుచున్నది. అని యాపస్తంబుఁడుపదేశించుచున్నాఁడు" అందు "ఉత్తరాముత్తరాం" అనియుండుటచేఁ బదునారవ రాత్రియందును, నాల్గవరాత్రియందును అవమ. సమవిరోధముచే నైదవరాత్రియందును కూడదు. ఇట్లు మధ్యమునఁ బదునొకండు పది

పూర్వమః ఏవంమధ్యే ఏకాదశీం త్రయోదశీం విహాయయుగ్మా
సు రాత్రిషు తత్ప్రకల్ప్యమితిద్యోతనాత్, సర్వమనవద్యం.

తథాచేత్క్రమర్థ మత్రత్య గర్భాధాన పుత్రోత్పత్త్యా
దిరూప సమంత్రసంస్కారలీలేతి ప్రశ్నః కేషాంచిత్. తత్సమా
ధాన ముచ్యతే-సూ॥ "జాయా మవాప్య దశమేఽహ న్యగ్నీ
నాదధీత" ఇతి బోధాయనవచనేన, వివాహానంతరం దశమదిన
ఏవ అగ్న్యాధానస్య విహితత్వాత్. ఆధానాధికారవిషయే
తావత్. సూ। "జాతపుత్రః కృష్ణకేశోఽగ్నీనాదధీతేతి" వచనేన
పుత్రోత్పత్త్యనంతరమేవ అగ్న్యాధానం కర్తవ్య మితి ద్యోత
నాచ్చ. పాణిగ్రహణానంతరం గృహప్రవేశే మంత్రమాత్ర సం
స్కారేణ సంవేశనం పుత్రోత్పత్త్యాది స్త్రీకృతమంగళ దేశకుల
ధర్మాద్యంగయుక్తో వివాహః కల్పసూత్రకారైః ప్రతిపాదిత
ఇత్యుక్తశ్చేత్ సర్వ మనవద్యం.

కథం తర్హి-కుంతీ సత్యవత్యాదిషు అధర్మోఽపి పుత్రోత్ప
త్త్యనంతరో వివాహః ఇతిచేచ్ఛృణు దోషాభావస్య, కన్యా
కాత్వస్య చానుగ్రహేణ తేజోవిశేషేణచ ప్రత్యవాయదాయ
కో నభవతి. ఇతరేషాం ప్రత్యవాయకర ఏవ తథా చాపస్తంబః॥
సూ॥ "దృష్టోహితధర్మవ్యతిక్రమః సాహసంచ పూర్వేషాం
తేషాం తేజోవిశేషేణ ప్రత్యవాయో నవిద్యతే తదన్వీక్ష్య
ప్రయుంజానః సీదత్యవర" ఇతి.

మూడవ రాత్రులనువదలి సమరాత్రులయందు అయ్యది చేయదగినది. అని
స్ఫురించుచున్నది. అటులైనచో నిస్పృహ గర్భాధానము మొదలగునవి సమం
త్రికముగా లీలగా నేలఁజేయవలయు? నని సందేహము, కొందఱి కుండ
వచ్చును. అందుకు సమాధాన మొసంగబడుచున్నది—భార్యను వివాహ
మాడిన పదియవదినమునందు నగ్న్యాధానము జేయవలయునని యెడి బోధా
యనవాక్యమువలన వివాహానంతరము దశమదినమునందే యగ్న్యాధానము
విహితమగుటవలనను, ఆధానాధికారి విషయమున పుత్రులుకలవాడు వెంట్రు
కలు నెరియనివాడును, అగ్న్యాధానము జేయవలయునని నెడి వచనముచేతను;
పుత్రోత్పత్త్యనంతరమే; యాధానమును జేయవలయునని తోచుటవలనను;
పాణిగ్రహణానంతరమున గృహప్రవేశమునందు మంత్రమాత్రసంస్కారము
గల సంవేశనము పుత్రోత్పత్త్యాది స్త్రీకృతమంగళ దేశకులధర్మాద్యంగ
యుక్తమగు వివాహము కల్పసూత్రకారులచే ప్రతిపాదింపబడినది యని
చెప్పిన, సర్వము నిర్దుష్టము.

అటులైనచో కుంతి సత్యవతి మొదలగు స్త్రీలకు నధర్మమయిన
దైనను పుత్రోత్పత్త్యనంతర వివాహము నిర్దుష్టమెట్లైన దనిన, మహర్షులు కన్య
కాత్వదోషాభావత్వము ననుగ్రహించుటవలనను వారికిగల తేజోవిశేషమువలన
నావివాహము ప్రత్యవాయజనకము కానేరదు. ఇతరులకు ప్రత్యవాయజనకమే
యగును. ఆ విధమునే యాపస్తంబుఁడును జెప్పియున్నాఁడు. "పూర్వు
లందు ధర్మవ్యతిక్రమము చూడఁబడుచున్నది. సాహసమును జూడబడు
చున్నది యని చెప్పి వారలకు తేజోవిశేషమువలన ప్రత్యవాయములేదు.
పూర్వులు చేసినారని దానిని జూచి యాధునికులైన యల్పులుగా నుండు
వారు చేసినయెడలఁ జెడిపోదురు" అని చెప్పెను.

కస్యచి త్త్వథ కాలస్య రాజా దశరథ స్సుతం,
భరతం కైకయీపుత్ర మబ్రవీ ద్రఘునందనః. ౫౨
త్వాం నేతు మాగతో వీర యుధాజి న్మాతుల స్తవ,
ప్రార్థిత స్తేన ధర్మజ్ఞ మిథిలాయా మహం తథా. ౫౩
ఋషిమధ్యేతు తస్య త్వం ప్రీతిం కర్తు మిహార్హసి. ౫౩½
శ్రుత్వా దశరథ స్యైత ద్భరతః కైకయీసుతః. ౫౪
అభివాద్య గురుం రామం పరిష్వజ్యచ లక్ష్మణం,
మాతౄంశ్చాపి నరశ్రేష్ఠ శ్శత్రుఘ్నసహితో యయౌ. ౫౫
గతేతు భరతే రామో లక్ష్మణశ్చ మహాబలః,
పితరం దేవసంకాశం పూజయామాసతు స్తదా. ౫౬
1తత్ర ద్వాదశ వర్షాణి రాఘవ స్సహ సీతయా,
రమయామాస ధర్మాత్మా నారాయణ ఇవ శ్రియా. ౫౭
2పండితైస్తు వసిష్ఠాద్యై ర్బోధితోఽసౌ నిజం మహః,
బ్రహ్మాఖ్యం బుబుధే రామో మానుషత్వం విడంబయన్. ౫౮
తయాఽథ విద్యయా సార్ధం దేవదేవో జగత్పతిః,
ఉగ్రే తపసి లీనోఽసౌ విష్ణుః పరమ మంగళః ౫౯
కౌసల్యా శుశుభే దేవీ రామేణ సహ సీతయా,
దేవమాతేవ పౌలోమ్యా శచ్యా శక్రేణ శోభనా. ౬౦

1. పాద్మే ఉ॥ ఖం-౮౨ అ॥ 2. నారదపు ఉ॥ ఖం-౫౨ అ॥

౫౨. వివాహానంతరము కొంతకాలము గడచినపిదప దశరథమహారాజు కైకయీపుత్రుఁడును రఘునందనుఁడు నగు భరతునితో నీచెప్పఁబోవు రీతిగా బలికెను.

౫౩-౫౩½. “ఓభరతుఁడా! నీమేనమామ యగు యుధాజిత్తు నిన్ను దన పురమునకుఁ దీసికొనిపోవుటకు వచ్చి మిథిలాపురమున మహర్షిమధ్యమున నన్నుఁ బ్రార్థించెను. నీ వచటకు వెళ్లి యతనికి సంతసము నొనరింపుము” అని దశరథుడు పలికెను.

౫౪-౫౫. దశరథుఁడు చెప్పినమాటలను భరతుఁడు విని తండ్రికి నమస్కరించి యానంతరము శ్రీరామునికి నమస్కరించి పిదప తమ్ముఁడైన లక్ష్మణుని గౌఁగిలించుకొని తల్లులకు వందనము చేసి శత్రుఘ్నునితోఁగూడ మేనమామయింటికి వెళ్లెను.

౫౬. భరతుఁడు శత్రుఘ్నసమేతుడై మేనమామయింటికి వెళ్లినపిదప మహాబలులగు శ్రీరామలక్ష్మణులు దేవతుల్యుఁడగు తండ్రినిఁ బూజించిరి.

౫౭. అయోధ్యాపురమునందుఁ బండ్రెండు సంవత్సరములు శ్రీరామచంద్రమూర్తి సీతాదేవితోఁగూడ లక్ష్మీదేవితో నారాయణుఁడు సుఖించినట్లు సౌఖ్యముగానుండెను.

౫౮. జ్ఞానులగు వసిష్ఠాదిమహర్షులచేత బోధింపఁబడి తన తేజస్సును బ్రహ్మతేజస్సునుగాఁ దెలిసికొని సామాన్యమానవునివలె నటించుచుండెను.

౫౯. అట్టిబ్రహ్మవిద్యయగుసీతతో దేవదేవుఁడును, పరమమంగళుఁడును, లోకేశ్వరుఁడునగువిష్ణ్వంశజుఁడైన శ్రీరాముఁడు మహోగ్రమగు స్వధర్మతపమునందు లీనుఁడైయుండెను.

౬౦. దేవమాతయగు నదితి శచీపురందరులచే నానందించుచుండినట్లు, కౌసల్యాదేవి సీతారామాదులతో శోభించుచుండెను.

ఏవం రామో రమానాథో విజహార సదైవహి,
3పురవం రామో రమానాథో విజహార సదైవహి,
మాతరం పితరం భ్రాతౄన్ పౌరాన్ భృత్యాన్ సఖీంస్తథా. ౬౧
మాతరం పితరం భ్రాతౄన్ పౌరాన్ భృత్యాన్ సఖీంస్తథా.
ప్రీణయా మాస తాన్ రామోవినోదై ర్మంగళప్రదైః,
సాకేతనగరం రమ్యం నానారత్నై ర్విరాజితం. ౬౨
సత్యా చ విమలా చైవ పురీ చాద్యా ప్రకీర్తితా,
అయోధ్యానామ విఖ్యాతా వేదే లోకే తథైవచ. ౬౩
4హిమవద్వింధ్యయోర్మధ్యే భూవైకుంఠోఽపిదృశ్యతే,
నామ్నాఽయోధ్యేతి విఖ్యాతాహ్య జేయా సకలైరపి. ౬౪
అయోధ్యావాసిన స్సర్వే జగన్నాథస్య మూర్తయః,
త్ర్యంబకేన పురాప్రోక్తం పార్వత్యై తత్రచై కదా. ౬౫
5అయోధ్యేయం మహాపుణ్యా విష్ణోరాద్యా పురీశుభా,
అస్యాం జాతో హరిస్సాక్షా త్పరమాత్మా నరాకృతిః. ౬౬
యత్రేయం సరయూర్దివ్యా నదీనా ముత్తమానదీ, ౬౬½
6సాకేతే లోకనాథః ప్రథితగుణగణో లోకసంగీతకీర్తిః శ్రీరామ స్సీతయాఽఽస్తే ఽఖిలజన నికరానంద సందోహ మూర్తిః, నిత్యశ్రీ ర్నిర్వికారో నిరవధివిభవో నిత్యమాయానిరాసః. మాయాకార్యానుసారీ మనుజఇవ సదా భాతి దేవోఽఖిలేశః. ౬౭½

3 మార్కండేయ రా॥ ఉ-భా ౭౫ అ॥
4. మార్కండేయ రామాయణే ౧౨ అ
5. మార్కండేయ రామాయణే ౧౭ అ. 6. అధ్యాత్మ రా॥ ౭ స॥

౬౧-౬౨. ఈవిధముగా రమానాథుండగు శ్రీరామచంద్రుండు విహరించుచుండెను. పలువిధముల నా శ్రీరాముండా యావినోదములచే, దశతల్లిదండ్రులను, సోదరులను, పురవాసులను, సేవకులను, మిత్రులను సంతోషింపఁజేసెను. అయోధ్యానగరము నానారత్నములచే శోభిల్లుచుండెను.

౬౩. సత్యయనియు, విమలమనియు, మొదటిదనియు యయోధ్యకు పేర్లు గలవు. ఇయ్యది యయోధ్యయని లోకమునందును వేదమునందును విఖ్యాతిఁగాంచెను.

౬౪-౬౫. హిమవత్పర్వతము. వింధ్యపర్వతములయొక్క మధ్యభాగమున భూలోక వైకుంఠముకలదు. ఇయ్యది యెల్లవారలచే నదేయుంబగుటచే "అయోధ్య" యనిపిలువఁబడుచున్నది. అయోధ్యానగరవాసులెల్లరు విష్ణుమూర్తులే. ఈవిషయము త్రిలోచనుఁడు పూర్వము పార్వతికిఁ జెప్పియున్నాడు.

౬౬-౬౬½. ఈ అయోధ్యానగరము మిక్కిలి పుణ్యమైనది. ఈపట్టణమునందు సాక్షాత్పరమేశ్వరుఁడు నరరూపధారియై యవతరించియున్నాఁడు. ఈపట్టణసమీపమునందు సరయూనది ప్రవహించుచున్నది.

౬౭½. లోకనాయకులచే నియాడబడిన గుణగణ కీర్తులు గలవాఁడును సకలజనసంతోషదాయకమగు నాకారముగలవాఁడును నిత్యమైనలక్ష్మిగలడును నిర్వికారుఁడును నిరవధికవైభవముగలవాఁడును మాయానిరాసకుఁడును నగు శ్రీరాముఁడు మాయాకార్యముల ననుసరించు మనుజునివలె సర్వదా యయోధ్యాపురియందు బ్రకాశించుచుండెను.

1శ్లో॥ పఠన్ద్విజో వాగ్వృషభత్వ మీయాత్
క్షత్రాన్వయో భూమి పతిత్వ మీయాత్
వణిగ్జనః పుణ్య ఫలత్వ మీయాత్
శృణ్వన్హి శూద్రోఽపి మహత్వ మీయాత్. ౬౮౪

ఇతి శ్రీరామాయణసారోద్ధారే బాలకాండే
త్రయోవింశ స్సర్గః.

ధ్యానం॥ కాకపక్షధరం దేవం వనమాలావిభూషితం,
శ్రీరామం బాలకం ధ్యాయే బాలకాండే మునీశ్వర.

గద్య

ఇతి శ్రీ సీతారామచంద్ర కృపాకటాక్షవీక్షా సమాసాదిత విద్యాన్వితేన, కాశ్యపసగోత్ర సంభూతేన, ములుకుట్లవంశాంబుధినిశాకరేణ, శ్రీలక్ష్మణావధాని లక్ష్మ్యంబా గర్భశుక్తి ముక్తాఫలస్య, శ్రీశంకర నారాయణావధానినః, వెంకట సుబ్బమాంబాయాశ్చ, ద్వితీయసూనునా; పౌరాణిక విశారద, రామాయణ సుధాసాగర, అభినవ వాల్మీకి, విమర్శకాగ్రేసర, ఇత్యాది బిరుదాంకితేన; పండిత నరసింహావధాని శర్మణా, సంగ్రథితే, చతుర్వింశతి అర్ధ రామాయణసారభూతే,
"శ్రీరామాయణసారోద్ధారే"
బాలకాండే, త్రయోవింశ స్సర్గః
బాలకాణ్డ సమాప్తమ్.

1! అద్భుతరామాయణే-ఉ-కాం ౧. సర్గః.

౬౮౪. ఈరామాయణమును బ్రాహ్మణుఁడు చదివిన వాక్కులచే నుత్తముఁడగుచున్నాఁడు. క్షత్రియవంశమునందు బుట్టినవాఁడు చదివినచో భూపతి కాఁగలఁడు. వైశ్యుఁడుచదివిన పుణ్యఫలమునుఁ బొందుచున్నాఁడు. శూద్రుఁడు వినినయెడల వాడును మహాత్ముఁడగును.

ఇట్లు శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమునఁ
ఇరువదిమూఁడవసర్గము ముగిసెను.

ధ్యానము:— జుట్టుజులపాలను ధరించినవాఁడును వనమాలచే నలంకరింపఁబడినవాఁడును బాలుఁడు నగు శ్రీరాముని బాలకాండమున ధ్యానము చేయుచున్నాను.

ఇ త్యాది.

గద్యము

శ్రీసీతారామచంద్ర కృపాకటాక్షవీక్షణముచే సంపాదింపబడిన విద్యలుగలవాఁడును కాశ్యపసగోత్రయుతమగు ములుకుట్లవంశ మనెడి సముద్రమునకుఁ జంద్రుఁడగు లక్ష్మణావధానికిని లక్ష్మ్యంబకును పుత్రుఁడగు శంకరనారాయణావధానికిని వెంకటసుబ్బమాంబకును ద్వితీయపుత్రుడగువాఁడును, పౌరాణికవిశారద - రామాయణసుధాసాగర - అభినవ వాల్మీకి విమర్శకాగ్రేసర - ఇది మొదలగు బిరుదములచే నొప్పువాఁడునునగు పండిత నరసింహావధానులచే సంగ్రథనముజేయఁబడిన చతుర్వింశత్యర్ధ రామాయణసారమైన శ్రీరామాయణసారోద్ధారమున బాలకాండమున
నిరువదిమూఁడవ సర్గము.
బాలకాండము సర్వము సమాప్తము.

ఫలశ్రుతిః

స్కాందే, బ్రహ్మాండే, బ్రహ్మరామాయణేచ,
శ్లో. తప స్స్వాధ్యాయ నిరత మితి శ్లోకస్య వై శ్రుతేః
తపసాం సిద్ధి మాప్నోతి స్వాధ్యాయస్య చ మానవః. ౧
మా నిషాద ప్రతిష్ఠాం త్వ మితి శ్లోకస్య వై శ్రుతేః,
వాగ్మినాం ప్రథమో మర్త్యో లోకే భూత్వా చరిష్యతి. ౨
అయోధ్యావర్ణనం శ్రుత్వా ముచ్యేత సకలాఘతః. ౨½
మంత్రిణాం మహిమాం శ్రుత్వా మన్త్రీ ముచ్యేత కిల్బిషాత్ 3
సనత్కుమారోపాఖ్యానం మన్త్రిప్రవర భాషితం
శ్రుత్వా నరో మోక్షకామీ కైవల్య పదమాప్నుయాత్ ౪
శృణోతి యా స్త్రీ పుత్రం సా లభతే నచిరా దిహ.
రామాదీనాం ప్రసూతింతు శ్రుత్వా రామపదం వ్రజేత్, ౫
ఋషేః పూజాం సమాకర్ణ్య ఋణా న్ముక్తో భవే న్నరః
తాటకావధ మాకర్ణ్య హ్యవిద్యానాశ మాప్నుయాత్ ౬
స హత్వా రాక్షసా న్సర్వా నితిశ్లోకాది వర్తినః,
శ్రవణేన స కారస్య దూరతో యాతి పాతకం. ౭
యశ్శృణ్వన్తి హరేః ప్రశ్నం విశ్వామిత్రమునిం ప్రతి
నిర్ధూతపాపా స్తే యాన్తి శ్రీమన్నారాయణా శ్రయం ౮

ఫలశ్రుతి.

స్కాందపురాణమునను, బ్రహ్మాండపురాణమునందును, బ్రహ్మరామాయణమందును, చెప్పఁబడియున్న. ఫలము ఏమన,

౧ తపస్స్వాధ్యాయ మనుశ్లోకమును శ్రవణము జేయుటవలన తపస్సిద్ధిని స్వాధ్యాయసిద్ధిని మానవుఁడు పొందును.

౨. మానిసాద-యను శ్లోకమును వినుటవలన మానవుఁడు వక్తలలోఁ బ్రథముఁడై సంచరింపఁగలఁడు.

౨½. అయోధ్యాపురీవర్ణనము విని సకలపాపవిముక్తుఁడు కాఁగలఁడు.

3. మంత్రియగువాఁడు మంత్రులయొక్క మహిమను వినినచోఁ బాపము నుండి విముక్తుఁడగుచున్నాఁడు.

౪- మంత్రిప్రవరుఁడగు సుమంత్రునిచేఁ జెప్పఁబడిన సనత్కుమారోపాఖ్యానమును వినిన మోక్షకామియగునరుఁడు కైవల్యపదమునుఁ బొందుచున్నాఁడు.

౫. దశరథుఁడు తనభార్యలకుఁ బాయసమును విభజించి యిచ్చిన కథను స్త్రీ వినినచో వెంటనే యాస్త్రీ పుత్రప్రాప్తికలది యగును. రామలక్ష్మణుల భరతశత్రుఘ్నుల జననవృత్తాంతమును వినినవారు రామచంద్రమూర్తి నివాసమును బొందఁగలరు.

౬. విశ్వామిత్రమహర్షిని బూజించినకథను వినిన ఋణవిముక్తుఁడగును. తాటకావధ కథను వినిన మనుజుని యవిద్య నశించును,

౭. సహత్వా రాక్షసాన్- అనుశ్లోకమందలి సకారమును వినుటచేతనే పాతకములు దూరమగును.

౮. ఎవ్వఁడేని విశ్వామిత్రునిఁ గూర్చి శ్రీరాముని ప్రశ్నమును వినినచో నాతఁడు పాపరహితుఁడై శ్రీమన్నారాయణస్థానమునుఁ బొందుచున్నాఁడు.

శాపముక్తించ భార్యాయాః శ్రుత్వా చే గౌతమస్య హి
సర్వః పాపాద్విముచ్యేత నారీవా వ్యభిచారజాత్, ౯
ఇమౌ కుమారా విత్యాది జనకేన సుభాషితం,
హారే స్తవం సమాకర్ణ్య ముచ్యతే సర్వబంధనాత్. ౧౦
విశ్వామిత్రస్య ధర్మాత్మేత్యాద్యక్షర సంగ్రహాత్,
నష్టకామో విదోషస్సన్ సోమలోకే మహీయతే. ౧౧
శ్రుత్వా గోదాన కథనం గోదాన ఫల మాప్నుయాత్ ౧౧½
ప్రిహామధ్యే త్యుపక్రమ్య జానక్యా మంగళోత్సవం, ౧౨
శ్రుత్వా వివాహసమయే భర్తా దీర్ఘాయు రాప్నుయాత్.
దంపత్యో స్సతతం ప్రీతి రనయో ర్జాయతే యథా ౧౩
తస్మాత్కళ్యాణ సమయే శ్రోతవ్యం భూతిమిచ్ఛతా ౧౩½
రామ దాశరథే వీర వీర్యం శ్రూయతే ఉద్భుతం, ౧౪
ఇత్యాదిశ్రవణా త్పుంసాం బ్రహ్మతేజో వివర్ధతే. ౧౪½
కాండాంతం శ్రావయేద్వాపి శ్రుణుయా ద్వా నరర్షభః, ౧౫
ఉపేత భార్యాం హృద్యాంచ రమతే ప్రీతిపూర్వకం. ౧౫½
సంసార తాపయుక్తానాం జంతూనాం హతచేతసాం, ౧౬
శ్రీమద్రామాయణాఖ్యాన పీయూషం భేషజం స్మృతం. ౧౬½
ధర్మార్థ కామమోక్షాణాం సాధనంచతథోత్తమం, ౧౭
శ్రోతవ్యంచ తథా భక్త్యా రామాయణ రసామృతం. ౧౭½

---

౯. గౌతమభార్యయగు నహల్యశాపవిముక్తిని వినినయెడల వ్యభిచారజన్యమయిన పాపమువలన స్త్రీపురుషులు విముక్తులగుదురు.

౧౦-౧౦½. "ఇమౌ కుమారౌ" అను జనకునిచే భాషింపఁబడినవాక్యస్తవమును వినిన మానవుఁడు సమస్తబంధములవలన విముక్తుఁడగును.

౧౧. విశ్వామిత్రస్సధర్మాత్మా- అను శ్లోకమునందలి యాద్యక్షరముల గ్రహణము చేయుటవలన నిష్కాముఁడును నిర్దోషుఁడునై సోమలోకమునఁ బూజింపఁబడును.

౧౧½. గోదానకథనమును వినిన గోదానఫలమునుఁ బొందుచున్నాఁడు.

౧౨-౧౩-౧౩½. "ప్రిహామధ్యే" అను సీతాపరిణయోత్సవమును వినిన స్త్రీ యొక్క భర్తకు దీర్ఘాయురారోగ్యము కలుగును. శ్రీసీతారాములవలె నిరంతర నీతిమంతులుగా నా దంపతులగుచున్నారు. కావున కల్యాణసమయములందు ఐశ్వర్యము గోరువారు నీ సీతాకల్యాణ సర్గమును వినవలయును.

౧౪-౧౪½ 'రామదాశరథేవీర' మొదలగు శ్లోకముల వినుటచేత పురుషులకు బ్రహ్మతేజస్సు వృద్ధినొందును.

౧౫-౧౫½. బాలకాండమును దుదివరకు వినినను వినిపించినను మనోహరమగు భార్యతో ప్రీతిపూర్వకముగ సుఖించును.

౧౬-౧౬½. సంసార తాపముతోఁగూడిన హతచేతస్కులగు జంతువులకు శ్రీమద్రామాయణ మన నమృతముగా మందుగాఁ జెప్పఁబడినది.

౧౭-౧౭½. ధర్మార్థకామమోక్ష ప్రదమగు శ్రీరామాయణ రసామృతమును భక్తితో వినవలయును.

—* మంగళశ్లోకాః *—

౧ సర్వలోకశరణ్యాయ సాకేతపురవాసినే,
సత్సేవితాయ రామాయ సీతారామాయ మంగళం॥

౨ కౌసల్యాయాం దశరథాజ్జాతాయ పరమాత్మనే,
సీతాభరత సౌమిత్రి శత్రుఘ్నేశాయ మంగళం॥

౩ కౌశిక క్రతు రక్షార్థం కృత మారీచ మర్దినే,
అహల్యా శాప నాశాయ రఘునాథాయ మంగళం॥

౪ భిత్వా శైవం పురాచాపం ప్రాప్య సీతా మనంతరం,
అయోధ్యా మాగతాయాస్తు గుణపూర్ణాయ మంగళం॥

౫ మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాత్మనే,
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం॥

(శ్లో॥ సర్వేషాంగ్రంథ భావానాం లేఖకోఽహం
న కల్పకః, లిఖితాన్యత్ర తైర్యాని లిఖ్యన్తేతాన్యతోమయా ౬
దోషజ్ఞైః పండితవరైః భక్త్యా చాయం ప్రగృహ్యతామ్.
సర్వ దేవాత్మకో రామః ప్రసన్నోస్తు సదామమ.) ౭

—* మంగళశ్లోకములయర్థము *—

౧. సర్వలోకరక్షకుడును నయోధ్యాపురవాసియును సజ్జనసేవితుడు నగు శ్రీరామునికొఱకు మంగళమగుగాక.

౨. కౌసల్యయందు దశరథునివలన జన్మించినవాడును, పరమాత్మస్వరూపుడును, సీతాభరతశత్రుఘ్నలక్ష్మణులకు పాలకుడు నగు శ్రీరామునికొఱకు మంగళమగుగాక.

౩. విశ్వామిత్రయాగరక్షార్థమై మారీచాదిరాక్షసులను మర్దించినవాడును అహల్యాశాపమోక్షకుడగు రఘునాథునికొఱకు మంగళమగుగాక.

౪. మొదట శివధనువును విరిచి యనంతరము సీతను వివాహమాడి యయోధ్యాపురికేతెంచిన గుణనిధియగు శ్రీరామునికొఱకు మంగళమగుగాక!

౫. కోసలదేశాధిపతియు, మహనీయగుణనిధియును, చక్రవర్తిపుత్రుడును సార్వభౌముడు నగు శ్రీరామునికొఱకు మంగళమగుగాక.

౬. ఓ రామచంద్రా! మధ్యను అక్షరములు భ్రష్టమయినను మాత్రలు హీనమైనను కలిగెడు దోషమునంతయును క్షమింపుము. శ్రీరామచంద్రా! నీకు నమస్కారము.

౬.౭. (ఆయాగ్రంథస్థములగు వారివారి భావములను చేర్చికూర్చి వ్రాసి వ్రాసితిని నేను కల్పింపలేను. కావున దోషజ్ఞులగు పండితులు భక్తిచే నీగ్రంథమును గ్రహింతురుగాత! సర్వదేవాత్మకుడగు శ్రీరామచంద్రమూర్తి సదాప్రసన్నుడై యుండుగాత.)

అపదా మపహర్తారం దాతారం సర్వ సంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహం ౯

శ్లో॥ య దక్షర పదభ్రష్టం మాత్రాహీనంతు య ద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవ శ్రీరాఘవ నమోఽస్తుతే.
కాయేన వాచా మనసేంద్రియైర్వా 'బుద్ధ్యాత్మనావా
ప్రకృతేస్స్వభావాత్' కరోమి యద్య త్సకలం పరస్మై,
నారాయణా యేతి సమర్పయామి. ౧౦

ఏతత్సర్వం సాంగపరివార శ్రీ సీతారామచంద్ర
దేవతా ర్పణమస్తు

మంగళమహత్

౯. ఆపదల నపహరించువాడును, సర్వసంపదల నిచ్చువాడును, లోకాభి
రాముడగు శ్రీరామచంద్రునిగూర్చి మఱలమఱల నమస్కరించు
చున్నాడను.

౧౦- మనోవాక్కాయకర్మలచేతగాని బుద్ధిచేతగాని ప్రకృతిస్వభావముచేత
గాని, దేనిని నేను చేయుచున్నానో దానినంతయు శ్రీనారాయణు
నకే సమర్పించుచున్నాను.

ఇదియంతయు సాంగపరివారుడగు చిన్మయుండగు శ్రీసీతారామ
చంద్రుని కర్పణ మగుగాక!

గొప్ప మంగళ మగుగాక!

ప్రభాత ముద్రణాలయము,
నెల్లూరు.

శ్రీరామశ్శరణంమమ.

శ్రీరామాయణ సారోద్ధారమున,

బాలకాండ యందలి, ద్వితీయ భాగమున,

దోషాదోష పత్రిక.

పత్రము	పంక్తి	దోషము	అదోషము
371	20	నోపిటుల	తోపిటుల
	23	వానావాక్య	వావాక్య
372	2	ప్రిసాదాశ్చ	ప్రిసాదాప్చ
	20	వురాణే	పురాణే

పత్రము	పంక్తి	దోషము	అదోషము
374	16	శైంద్రి	స్వైంద్రి
376	13	ద్వితీస్య	ద్వితీయ
380	6	దుస్త	మస్త
,,	13	నంపతే	కంపతే
382	16	సహాయ్యం	సాహాయ్యం
384	3	ద్వ్యానీషు	ర్వ్యావీషు
	9	గృహె	గృహే
385	6	యాండు	యాందు
387	15	వైశత్ర	వైవస్త్ర
389	4	మథర	మంథర
390	18	శ్శివాంశస	శివాంశస్సం
381	7	సైశము	సైతము
392	8	సమాస్తేన	సమాసేన
	10	ఋష	ఋక్ష
398	1	వత్తం	వంతం
	12	కాిహ్యాం	గ్రాహ్యాం
	12	రిత్యా	రీత్యా.
	17	ఉత్తత	ఉత్తర
395	14	విచాంచి	విచారించి
496	3	పృష్ఠే	పృష్టే
	16	కళేభర	కళేబర
397	19	తమం	మతం
400	9	నిశ్చియ్యతే	నిశ్చియత్తే
	14	అథా	అథా

పత్రము	పంక్తి	దోషము	అదోషము
401	6	సాహాయ్య	సాహాయ్యము
404	7	తిది	దితి
406	,,	వద	పద
	17	బారత	భారత
407	8	జదేవు	జనువు
408	9	దివం	దివం
411	17	నిరీక్షించ	నిరీక్షించు
412	4	ఖ్యే	ఖ్యేచ
	13	కశ్మి	కశ్చి
414	17	దశధాయెవ	దశరథాయైవ
415	23	అకేవ	అనేక
416	19	జోశ్టే	జేష్ఠ
420	11	వపిష్టేతి	వసిష్ఠేతి
	19	వరారోహ	వరారోహం
422	3	సుస్పష్టే	సుస్పష్ట
	11	స్వప్రతీక్	స్వప్రతీక్
424	8	పార్థయా	పార్థియా
	12	క్షాళితాని	త్రాళితాని
426	9	బహిష్కిత్వా	బహిష్కృత్వా
	14	కుత్వా	కృత్వా
428	1	త్వనాం	త్వనాక్
430	1	శ్రుతేః	శృతేః
,,	16	మేదికా	మేధకా
482	6	త్వమోజత్వం	త్వమోజస్త్వం

పత్రము	పంక్తి	దోషము	అదోషము
	13	పాప	పాపి
434	9	వర్ణయ	వర్షయ
436	9	మూ	మూచ
	17	సారంకాం	సారకాం
446	15	రామాయణ	రాయణ
	15	రామాయాం	మాయాం
450	13	మీమాసం	మీమాంసం
452	6	జఘ్రితి	జిఘ్రితి
	9	గ్రితు	క్రితు
	10	సంపార్థనా	సంప్రార్థనా
	16	గంధ	గ్రంథ
454	14	ష్ఠూయ	ష్ఠూయ
455	10	యోగముసు	యాగముసు
458	3	బ్యాగతం	భ్యాగతం
,,	4	పార్థివ	పార్థివ
	8	మహుః	ముహుః
	9	శ్రీమహా	శ్రీమహా
459	10	లిచ్ఛల	విచ్ఛల
	12	మామాయా	మాయా
	20	మాషా	మానుషా
460	14	అనుచింత	అనుచింత్య
,,	15	దద్యా	దదా
461	12	గలుపుటకై	గలుగుటకై
462	2	కైకేయయ్యై	కైకేయ్యై

పత్రము	పంక్తి	దోషము	అదోషము
	12	విచకిత్సాయాం	విచికిత్సాయాం
463	16	మయంతయా	మంతయా
	17	ఆంత	అంత
464	8	మావమావరే	మావతారే
	14	శశస్తు	శస్తు
467	15	ాతుర్భామని	చతుర్భాగమని
	17	ర్భామని	ర్భాగమని
	19	బాగ	భాగ
468	9	ఖండాంన్తతా	ఖండాన్తగతా
474	10	ద్గాంశస్యార్థం	ద్ధాంశస్యార్ధం
	19	మపితి	మపి
476	4	తయోస్య	తయోస్స్వ
	6	తామస్యా	తామసస్యా
	13	విష్ణోద్గ్దం	విష్ణోరర్ధం
	17	చెన్న	చేన్న
	21	నిర్ధుష్టం	నిర్దుష్టం
477	16	స్తురియ	స్తురీయ
478	1	ప్రకాకారస్తు	ప్రకాశికాకారస్తు
479	6	సుమిత్త్రాయొ	సుమిత్రాయై
480	2	దోమప్య	ధోదుష్య
	5	సుప్టాక్తత్వాత్	సుప్తాక్తత్వాత్
480	8	ప్రిడాదావస్య	ప్రదావస్య
	18	తదా	దదౌ
481	14	ౖకొని	ౖకొని

పత్రము	పంక్తి	దోషము	అదోషము
482	9	భోజి	భోజ
	13	దానాంతర	దానాఽంతర
	16	పరిహార	పరిహార
484	2	శిష్టాద్గాంశం	శిష్టార్ధాంశం
	9	గృహీతవాక్	గృహీతవాక్క
	10	భక్షితవతి	భక్షితవతీ
	12	భాగమమపి	భాగమపి
	21	స్వర్వ	త్స్వర్వ
485	3	యామును	యామెను
	15	త్పత్తియు	త్పత్తియునా
486	14	పాయశే	పాయసే
488	13	సర్యత్రా	సర్వత్రా
488	19	పండిట	పండితు
490	3	చతుర్విధ	చతుర్విధ
	6	శబ్ధస్య	శబ్దస్య
	8	ఏకై ైవ	ఏకైకస్యైవ
494	8	పూర్వవృక్షో	పూర్ణవృక్షో
	21	ఫేన	ఫేన
496	2	రామన్య	రామస్య
	4	స్త్రీపుం	స్త్రీపుం
498	22	జనకుల	జనకపుల
498	10	విష్ణ్వరతా	విష్ణ్వవతార
	16	భ్రమివ్యం	భ్రమితవ్యం
500	8	స్సంరేంద్ర	స్సురేంద్ర

పత్రము	పంక్తి	దోషము	అదోషము
501	21	కేలియ	దెలియు
	25	తేలినది	తేలినది
502	1	నివృత్తేతు	నిర్వృత్తేతు
	5	సుఖతః	సుఖితః
	10	ద్వ్యధ్యత్తీతి	వ్యధ్వ్యతీతి
504	3	సత్రగత్వా	స్తత్రిగత్వా
	9	స్వైవ	స్త్వైవ
506	6	గర్భరుమాహ్యై	గర్భమాసుహ్యై
508	1	,,	సగ్గః
509	1	౯	౧౦
510	4	౫౦౩	౫౩
511	3	సంతయు	వంతయు
	9	సంవస్సరము	సంవత్సరము
	12	ముమయోగ	మనుయోగ
	17	నక్షత్రి	నక్షత్రి
512	1	పూర్వాభాద్ర	పూర్వాభాద్రి
	20	తృదీయా	తృతీయా
516	5	బుదుడు	బుధుడు
	7	బగుమూడవ	బదమూడవ
521	23	గతను	గలను
522	14	హస్త్వాశ్రి	హస్తాశ్రి
523	21	భదతుడను	భరతుడను
525	14	తైమాస	చైత్రమాస
528	2	ధాయాశ్చ	సుభాషాశ్చ

పత్రము	పంక్తి	దోషము	అదోషము
529	12	దుఃఖంచు	దుఃఖించు
530	4	తచ్చాపా	తచ్చాపా
	9	యూపాశ్చ	రూపాశ్చ
	14	నూత	నూత
531	17	మాతులకు	మాతులకు
535	4	బబ్ధార్థము	శబ్దార్థము
536	5	స్నంయోజవ	స్సంయోజవ
	13	అగ్యంశో	అగ్న్యంశో
537	4	ద్వంపదార్థ	త్వంపదార్థ
538	9	వృత్పత్వా	వృత్పత్వాత్
539	13	విర్య	వీర్య
541	6	౯త	భీత
546	3	మూర్చితః	మూర్ఛితః
	14	జానుచః	జానుచరః
	15	రాభభేనాత్	లాఘభేదాత్
543	10	నరమున	నగరమున
544	11	బోక్ష్యమాణో	ఖోక్ష్యమాణో
548	6	స్వర్గ్లోకం	స్వర్గ్లోకం
	17	త్సక్షిరూప	తృప్తిరూప
	19	నైలాసికాద్రైణ	వైలాసికాస్త్రైణ
550	1	వసస్థం	వసిష్ఠం
	12	రాకేయ్యువాచ	కైకేయ్యువాచ
	18	మాకా	మారికా
		బాదస్తే	బాధస్తే

పత్రము	పంక్తి	దోషము	అదోషము
552	1	పత్నినాం	పత్నీనాం
554	1	పరాన్వృత్య	పరావృత్య
	4	శిఘ్రిం	శీఘ్రిం
557	7	మాతిమున	మాత్రిమున
	12	విచాంత	విచారింప
558	3	వరదోన్ముఖం	వరదోన్ముఖం
	12	హ్యాహ్వాగ్నె	హ్యాగ్నె
559	10	పతి	నృపతి
		యన	యాని
560	17	లక్ష్మీం	లక్ష్మీం
561	2	దేహ	దేహము
563	20	నారద	నారదః
564	11	స్నస్మాత్	స్నస్మా
565	19	గవిర్యై	గలవిర్యై
566	16	వైదేహీ	వైదేహీం
567	1	నారణ	నారాయణ
	2	సంధగార	సంధకార
568	4	బ్రిహ్మనాం	బ్రిహ్మణాం
568	15	దీనా	దీనాం
570	11	తత్త్రైవ	తత్త్రైవ
	17	దృష్ట్వా	దృష్టే
574	16	క్రియాః	క్రియాః
575	17	తద్వదృష్ట్వా	తందృష్ట్వా
70	2	గుర్జన	గుర్జన

పత్రము	పంక్తి	దోషము	అదోషము
580	11	మాపాద్య	మాసాద్య
	13	విఘ్న	విష్ణు
583	3	సుంధ	సుగంధ
584	7	తద్దైవా	తద్దైవా
590	9	మర్త్తమర్హాసి	మర్హాసి
595	25	బ్రహ్మ	బ్రిహ్మ
598	17	శ్రీమాౕ	క్రీమాౕ
601	21	నిత్యదుణః	నిఖేకుణః
602	17	దిదిం	దిదం
603	8	పన్నగం	పన్నగం
605	,,	కర్త్యత్ర	కర్త్యాత్వ
609	13	వశద	విశద
610	11	పేప్లా	పేప్లా
620	4	హృనయో	హృదయో
	6	తదనుపాత్వ	తదనుష్టాత్వ
	11	ఆదిత్యసేవ	ఆదిత్యస్యేవ
	18	ప్రభాతాచాచ	ప్రభాతాచ
624	1	మలదాళ	మలదళ్ళ
	9	సరయో	సుమాగధో
	14	మండిలాం	మండలాం
625	1	దేశ	అంగదేశ
627	14	ధర	మంధర
628	1	తథాహీ	తథాహి
	1	పృష్టే	పృష్టే

పత్రము	పంక్తి	దోషము	అదోషము
	13	మారేణ	మార్గేణ
6[illegible]	9	త్రారాఘుకా	త్రారఘువా
	16	ధృలత	ద్ధత
634	1	పవసం	వసం
	6	భా్రియ	ఘూ్రియ
	9	గామామాహ	రామమాహ
636	12	రక్ష్మణాయ	లక్ష్మణాయ
638	1	మసయ	మునయ
639	9	సన్నద్ధులై	సన్నద్ధులై
	18	కిలీటము	కిరీటము
640	9	షోడశశ	షోడశ
647	7	పస్త్రం	భ్రష్టం
650	2	వతితం	పతితం
	19	తద్త్రవోక్తం	తదేవోక్తం
	24	శాసని=క	శాసనిక
661	4	యాకెతో	యామెతో
	23	వరే	వలె
662	6	కామకాద్వి	కామకారాద్వి
	10	క్షయః	పరిక్షయః
	20	వాశర	వాగర
664	14	ఆత్రై	ఆత్తై
666	2	సప్రవ్లేవ	సప్రవ్లేవ
	6	రూత	రూప
	10	వాసనం	వాసనం

పత్రము	పంక్తి	దోషము	అదోషము
	11	గదా	గదాం
7	15	ద్యాణ	ర్యాం
	18	స్పృతి	స్మృతి
9	4	పాద	పాద
0	8	శ్రీశంకరా	శ్రీశంకరా
	10	దూషించుట	దూషించుట
1	18	పంక్తి మొదలు	[illegible]
	21	వపంక్తి వరకు	
3	14	శేయస్కర	శ్రేయస్కర
6	7	నాసదం	వాసవం
8	2	గంటకీ	గండకీ
	13	క్యాసి	వ్యాసి
0	11	పాతర్త్రా	పాత్రా
	14	గృహాణమి	గృహ్ణామి
2	4	తాంగుత్తరాం	పాంగుత్తరాం
	18	నాల్మీకి	వాల్మీకి
	15	ర్వవహారః	వ్యవహారః
4	7	త్రణిపత్వా	త్రిణిపత్యా
		పూజియామాస	పూజయామాస
6	6	ద్వపః	ద్విప
	7	దిష్వాకు	దిష్వాకుః
	15	తేత్తే	తేషై
	20	బ్రిహదర్థా	బృహదర్థా
7	10	ఇషాకుని	ఇక్ష్వాకుని

పత్రము	పంక్తి	దోషము	అదోషము
		వైరి	వైరి
	19	కృతాః	కృత్వా
688	4	హస్తశ్వం	హర్యశ్వం
	11	తమఃస్య	తమస్య
690	12	నియక్తా	నియుక్తా
694	12	దత్వాంగుళి	దత్వాంగుళీ
		శిష్యైః	శిష్యైః
696	10	స్త్రీలు	స్త్రీలు
697	10	ర్మంజావ	ర్మంజావ
699	15	స్వజ్యాం	పజ్యాం
702	17	లవెను	లవెను
705	21	రాజురారా	రాజులారా
	22	జతువు	ధనువు
707	24	జను	జిను
709	17	య్యస్నం	యస్నం
712	12	విపశ్యతాం	విపశ్యతాం
714	4		
714	6	హస్తాశ్వస్తం	ఏతత్స్నానస్థ ౧౧ ౧౬ ౧౬౪ శ్లోకా పఠితవ్యాః
715	8	సుపంక్తి తత్వాత	ఈపన్గాంత ముప్పగల ౧౧ ౧౬ ౧౬౪ శ్లోకములను పఠింపవలెను.
	9	వైదేహీం	వైదేహీం
714	14	దర్శణం	దర్శనం

పత్రము	పంక్తి	దోషము	అదోషము
716	15	ఉత్తిర	ఉత్తర
	18	ఇధ్యాత్మ	అధ్యాత్మ
717	14	కృకుడను	కృతుడను
719	17	నూహించు	నూహించు
720	3	ర్యాప్రహర్యాః	ర్యాప్రహర్యా
	7	మహితవే	మహితకే
	16	కింత్స్వద	కించిత్స్వద
	19	కలిమ్యతి	కలిమ్యతి
721	16	చెప్పునే	చెప్పుటకే
724	3	మామాంతిక	మమాంతిక
725	3	యగు	యను
726	1	పరిరదాస్యామి	పరిదాస్యామి
728	12	స్వయమా	స్వయశా
	13	లక్షవ	లక్షణ
	16	మాహత్మం	మాహాత్మ్యం
730	1	చేత	చైత
	8	సహితో	సహితో
731	[illegible]	యథేచ్చముగ	యథేచ్ఛముగ
	8	మహాను	మహాను
732	2	మున	ముని
	6	గృహాంతు	గృహాంతు
	9	స్త్రీ	శ్రీ
	14	సాక్షాత్భ	సాక్షాద్భ
733	9	పాత	పాత్రః

పత్రము	పంక్తి	దోషము	అదోషము
	16	దేశాదిపు	దేశాధిపు
734	6	పధి	పథి
		వయొ	వయో
		దృశ్యాశ్చ	వృధాశ్చ
	9	ఖ్యార్త్రైశ్చ	ఖ్యాత్రైశ్చ
	11	ర్వణ్యాక్	వృణ్యాక్
	13	ధీశస్య	ధీశస్య
735	11	వువుల	పూవుల
736	5	ఖేరీ	ఖేరీ
	9	రాఘువః	రాఘవః
	13	పూజతో	పూజితో
	17	త్వ్యక్త్వామ	త్వ్యక్త్వాతు
737	6	వమునగా	వయసగా
	8	సమస్కరించి	నమస్కరించి
	9	జసక	జనక
,,	11	వేమదాదు	వేమధారు
,, 788	1	వాగ్రిమధ్యే	పరిపామధ్యే
	5	వాతీత్రిభి	పాత్రీభీ
789	3	ధి	ఛిద్రి
	8	పాఖింభించు	శోభించు
	17	పాదము	పాదము
740	1	పాలోద్దారే	పాలోద్ధారే
	8	నామనామ	నామ
	13	కృపాః	కృరపాః

పత్రము	పంక్తి	దోషము	అదోషము
741	2	నిచ్చి	నిచ్చి
	11	తలంచే	తలచే
742	9	ధృత్వ	ధృత్య
743	19	యజ్ఞము	యజ్ఞియ
	21	వే	వేక
744	5	ఖ్యాయాం	ఖల్యాయాం
	12	జకకః	జనకః
745	3	యుది	యన్నది
	5	వయో	స్నదో
	11	స్త్రథ	స్తంభ
	17	మము	మనము
	21	శీరా	శ్రీనా
	22	నీవ	నీయ
,,	25	నిర్గలించి	నిర్దళించు
746	14	వ్యాతర్కం	వ్యావర్తకం
747	4	తలి	తల్లి
	18	తము	తము
748	1	దగ్గన	దర్శన
	4	మగత్రిణి	మగత్రిణీ
		పాత్రిహా	పాత్రిహే
	7	నైఘంటు	నైఘంటి
	9	యద్ధార్వ	యథాపూర్వ
		తూప్యత్వపిత్యాక్	పత్రిత్యాక్
749	1	శ్లైషిన	శ్లేషిన

పతము	పంక్తి	దోషము	అదోషము
	17	మా్గంను	మార్గమందు
	21	అవ	అనవ
750	1	నస్య్తే	మన్యతే
	14	అహాస్తు	అహస్తు
		ఎవ	ఏవ
751	4	ఆపేకి	అపేక్షి
	19	కపిత	పిత
753	19	రాక్యా	వాక్యా
754	9	నైషుంటు	నైఘంటి
755	6	యీామె	యీామెను
	17	వర్తిపః	వర్తింప
756	12	ధర్మరీ	ధర్మచరీ
	13	చ్చెదః	చ్ఛేదః
	18	ణితి	ణీతి
757	15	వరీ	చరీ
	19	నిషాగరిష్టు	నిష్ఠాగరిష్టు
758	5	స్త్రదై	స్త్రథై
	19	పాపిషో	పాపిష్ఠో
		శ్చాప్టయో	శ్చాప్టమో
759	1	ప్రతీచ్ప	ప్రతీచ్ఛ
760	2	దుక్త	ఉక్త
	14	పత్నభి	పత్న్యభి
761	16	నిషిధ	నిషిద్ధ
762	1	అతరిత్యహా	అతిరిత్యసహా

పత్రము	పంక్తి	దోషము	అదోషము
763	14	యగుగు	యగును
764	4	దాన్యదనతః	ధాన్యధనతః
	17	సాందర్య	సౌందర్య
	18	బావా	భావా
765	4	విర్య	వీర్య
	5	బ్రిహ్మణుము	బ్రాహ్మణుడు
	7	శేషు	శ్రేష్ఠు
	16	నా్థము	నార్థము
	21	రోషము	దోషము
766	11	ఇచ్ప	ఇచ్ఛ
	17	లక్ష్మ్రం	లక్ష్మీం
767	8	దగినిది	దగినది
,,	9	న్యాన్వము	న్యూనత్వము
	13	[illegible]	[illegible]
	,,	సాప్రిచీన	ప్రాచీన
768	20	దీయ	దీయతే
769	16	దృష్టి	దృష్టి
770	11	గభ్ణామి	గృభ్ణామి
	14	దిదా్య	దిత్యా
771	32	నటు	నట్లు
772	11	అకోక్త్ర	అర్థోక్త్ర
	18	స్పృశ	స్పృశ
	19	కుర్యత్యక్ష	కుర్వత్యర్థ
774	2	పాక్షిప	ప్రాక్షిప

పత్రము	పంక్తి	దోషము	అదోషము
		పూత	పూతం
	6	జ్ఞనతో	జ్ఞనతో
	9	త్కృష్ట	త్కృష్ట
776	4	పాద్యత్యతే	పాద్యతే
	11	మార్కి	మూర్కి
	19	ధ్యజ	ధ్వజ
777	10	నాకె	నామె
	19	సుధ	సుదర్శ
781	18	లేత్వ్యబు	వేత్వ్యబు
782	13	తల్ప	కల్ప
783	16	నైత	నైత
783	20	దాత	తాత
784	1	384	784
	11	దీనాంరాణాం	దీనారాణాం
	12	గ్గజానాం	ద్గజానాం
	16	బ్రాజమానం	భ్రాజమానం
786	4	ఇత్యుక్త్వ్య	ఇత్యుక్త్వా
	13	భాచ్ఛ్రుత్వా	ఖాచ్ఛృత్వా
787	6	మలను	దులను
788	1	హ్యదా	హ్వసా
	8	దనుషో	ధనుషో
	9	చంత్రైక	చరిత్రైక
	11	వచే	నచే
	14	నసైన	పల్లసైవ

పత్రము	పంక్తి	దోషము	అదోషము
790	8	పగ్నగ్రిం	తత్సత్రిం
	12	పాకు	పాంకు
	16	ప్రకాశం	ప్రతీకాశం
796	4	జమగ్ని	జమదగ్ని
	19	వర్ణతః	వర్ణిరః
798	1	నిష్టాత్రి	నిఃష్టాత్రి
	3	రోషణ	రోషభీషణ
	13	పేరితతేర్తు	పేరితభర్తు
800	14	సక్తిం	సక్తి
801	18	కేశవును	కేశవులను
802	1	చాంపం	చాపం
	7	క్రిమమైః	ప్రమైః
		తద్దను	తద్ధను
	14	శేష్ఠ	శేష్ఠ
	16	ప్రపన్న	ప్రతిపన్న
803	4	దనువు	ధనువు
805	12	వరాక్రిమ	పరాక్రిమ
808	4	తామిళిద్వ	మిళితాద్వ
	17	భవిభ్యసి	భవివ్యసి
809	3	క్నఘుడు	కృష్ణుడు
	7	మున	మును
	9	వీద్య	వీర్య
	18	సస్తం	సమస్తంబు
	25	యుద్ధ	యుద్ధ

పత్రిపు	పంక్తి	దోషము	అదోషము
810	10	శిమా	శివమా
811	2	సలంతులు	సలంతులు
	23	జలై	దలై
812	6	ప్రిసామ	ప్రిసాద
	13	రత	శత
813	1	ముచ్చిన	మిచ్చిన
	3	సైథవు	సైంధవు
	6	జ్రిమ	జయ
	7	చిట	చట
813	12	శంశకుని	శంకరున
	14	నొన	కొన
	15	వన్యాసము	పన్యాసము
	17	పూర్ణపతార	పూర్ణావతార
815	14	లాతని	లాతనిచే
817	12	యున్నది	యుచున్నది
818	18	వంరేపి	వంశేన
819	1	బావు	భావు
	2	యుద్ధిష్ఠ	యుధిష్ఠి
821	7	నిలుప్రము	నిలువుము
823	8	రిపుప్రకు	రిపువుకు
	8	నికు	నీకు
	23	ప్కాసము	ప్కారము
825	4	ద్వాధుడు	ద్వాజుడు
	9	శివాకము	శివాత్మకము

శ్రీరామశ్శరణం మమ

వాల్మీక్యాది 23 అష్టరామాయణముల సారము ఏకత్రి సంగ్రి
ధనము గావింపబడి దేశ దేశాంతరములందు పండిత
పామర పౌగడ్తల నందిన—

శ్రీ రామాయణ సారోద్ధారము

అను సంపూర్ణ రామాయణము షట్కాండములును 8 సంపుటములుగ విభజింపబడినది. ఇందు కేవల సంస్కృతము సంపుటం ౧ కి రూ 1-12-0; ఆంధ్రి తాత్పర్య సహితం ౧ కి రు 2-8-0.

వరా: ఇందు బాల యుద్ధకాండములు రెండేసి సంపుటములుగను మిగతా అయోధ్య, అరణ్య, కిష్కింధ సుందర కాండములు ప్రత్యేక సంపుటములుగను విభజింపబడినవి. విడిగా ఏ భాగమైనను రూ 3-8-0 కే కావలసినవారికివ్వబడును. మొత్తం రు 28-0-0 లు.

ఇక అరణ్యకాండయందలి భూగోళవిన్యాసము ప్రిత్యేక గ్రింథము ఆంధ్రితాత్పర్య సహితము ,, 0-8-0

కిష్కింధా కాండయందలి వాలివధ సంశయ నివారణ ఘట్టము; ప్రిత్యేక గ్రంథము- ఆంధ్రితాత్పర్య సహితము ,, 0-4-0

కిష్కింధా కాండానుబంధమగు శ్రీరామోత్సవ కల్పలతా ప్రథమగుచ్ఛము- (దీనిలో శ్రీరామోత్సవ విధులన్నియునుగలవు) ,, 1-0-0